# బి.ఎ చరిత్ర - మధ్యయుగ భారతీయ చరిత్ర - సంస్కృతి
## 1వ సంవత్సరం - 2వ సెమిస్టర్


**పాఠ్య రచయితలు**

**డా. డి.వెంకటేశ్వర రెడ్డి**
అసిస్టెంట్ ప్రొఫెసర్, చరిత్ర విభాగం,
ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,
నాగార్జున నగర్, గుంటూరు.

**డా. ఐ.ఎల్.ఎన్. చంద్ర శేఖర్ రావు**
చరిత్ర అధ్యాపకులు,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల,
రాజంపేట, కడప జిల్లా.

**శ్రీ. బి. గంగాధర్**
ప్రభుత్వ డిగ్రీ కళాశాల
వేంపల్లి, కడప జిల్లా

**డా. జి. సురేంద్ర**
చరిత్ర అధ్యాపకులు,
SKR ప్రభుత్వ డిగ్రీ కళాశాల, గూడూరు, నెల్లూరు జిల్లా.

***ఎడిటర్***

**డా. డి.వెంకటేశ్వర రెడ్డి**
అసిస్టెంట్ ప్రొఫెసర్, చరిత్ర విభాగం
ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, నాగార్జున నగర్, గుంటూరు

***అకడమిక్ కోఆర్డినేటర్***

**ప్రొఫెసర్ ఎస్. మురళి మోహన్**
విభాగాధిపతి, చరిత్ర మరియు పురావస్తు శాఖ,
ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం

**డైరెక్టర్**

**డా. నాగరాజు బట్టు**
M.HRM., MBA., LLM., M.A. (Phy), MA., (Soc), M.Ed., M.Phil., Ph.D.
దూరవిద్యా కేంద్రం,
ఆచార్య నాగార్జున యూనివర్సిటీ, నాగార్జున నగర్ - 522510

ఫోన్ నెం.0863-2346208, 0863-2346222 సెల్ నెం.9848477441,
0863-2346259 (స్టడీ మెటీరియల్)
వెబ్‌సైట్: www.anucde.info, ఇమెయిల్:anucdedirector@gmail.com

# BA HISTORY – MEDIEVAL INDIAN HISTORY & CULTURE

## 1st Year - 2nd Semester

First Edition: 2022

No. of Copies :-

(C) Acharya Nagarjuna University

This book is exclusively prepared for the use of students of **BA HISTORYMEDIEVAL INDIAN HISTORY & CULTURE (1206 A.D to 1764 A.D), 1st Year - 2nd Semester** Centre for Distance Education, Acharya Nagarjuna University and this book is mean for limited circulation only

Published by

**Dr.Nagaraju Battu**

Director

Centre for Distance Education

Acharya Nagarjuna University

Nagarjuna Nagar-522510

Printed at

Sainath Printers, Vijayawada

## *FOREWORD*

***Since its establishment in 1976, Acharya Nagarjuna University has been forging aheadin the path of progress and dynamism, offering a variety of courses and researchcontributions. I am extremely happy that by gaining 'A' grade from theNAAC in the year 2016, Acharya Nagarjuna University is offering educationalopportunitiesattheUG,PGlevelsapartfromresearchdegreestostudentsfromover 443affiliatedcollegesspreadoverthetwodistrictsofGuntur andPrakasam.***

***The University has also started the Centre for Distance Education in 2003-04 with the aimof taking higher education to the door step of all the sectors of the society. The centre will be a great help to thosewho cannot join in colleges, those who cannot afford the exorbitant fees as regularstudents, and even to housewives desirous of pursuing higher studies. AcharyaNagarjunaUniversityhas started offering B.A., and B. Com courses at the Degree level and M.A., M.Com.,M.Sc., M.B.A., and L.L.M., courses at the PG level from the academic year 2003-2004onwards.***

***To facilitate easier understanding by students studying through the distancemode, these self-instruction materials have been prepared by eminent and experiencedteachers. The lessons have been drafted with great care and expertise in the stipulatedtime by these teachers. Constructive ideas and scholarly suggestions are welcome fromstudents and teachers involved respectively. Such ideas will be incorporated for thegreater efficacy of this distance mode of education. For clarification of doubts andfeedback, weekly classes and contact classes will be arranged at the UG and PG levelsrespectively.***

***Itis my aimthatstudents gettinghigher educationthrough the Centre forDistanceEducationshouldimprovetheirqualification,havebetteremploymentopportunities and in turn be part of country's progress. It is my fond desire that inthe years to come, the Centre for Distance Education will go from strength to strengthintheformofnewcoursesandbycateringtolargernumberofpeople.Mycongratulationstoallthe Directors,AcademicCoordinators,EditorsandLesson-writersoftheCentre whohavehelpedintheseendeavours.***

***Prof.P.RajaSekhar***
***Vice-Chancellor (FAC)***
***AcharyaNagarjunaUniversity***

# బి.ఎ చరిత్ర - మధ్యయుగ భారతీయ చరిత్ర - సంస్కృతి

1

తురుష్క దండయాత్రల ప్రభావం – బాల్బన్, అల్లాఉద్దీన్ ఖిల్జి, మహమ్మద్ బీన్ తుగ్లక్ – ఢిల్లీ సుల్తానుల కాలం నాటి పరిపాలన, సాంఘిక, ఆర్థిక, మత మరియు సాంస్కృతిక అభివృద్ధి (క్రీ.శ 1206 నుండి 1764 వరకు)

2

భారతదేశ సమాజం, సంస్కృతులపై ఇస్లాం ప్రభావం – భక్తి ఉద్యమం విజయనగర పాలకుల పరిపాలన, సమాజము, ఆర్థిక వ్యవస్థ, మతం మరియు సాంస్కృతిక అభివృద్ధి

3

మొఘల్ సామ్రాజ్య స్థాపన – బాబర్ – షేర్షా – మొగల్ సామ్రాజ్య విస్తరణ – ఏకీకరణ – అక్బర్, జహంగీర్, షాజహాన్, ఔరంగజేబు

4

మొగలుల పాలన, సాంఘిక, ఆర్థిక, సాంస్కృతిక పరిస్థితులు– మొగల్ సామ్రాజ్య క్షీణత – శివాజీ నాయకత్వంలో మహారాష్ట్రుల విజృంభణ.

5

వలసరాజ్య ఆధిపత్యం క్రింద భారతదేశం– ఐరోపా వాసుల స్థావరాలు – ఆంగ్ల, ఫ్రెంచ్ పోరాటం – ఈస్టిండియా కంపెనీ బెంగాల్ ఆక్రమణ.

# మధ్యయుగ భారతదేశ చరిత్ర మరియు సంస్కృతి
## ( క్రీ.శ 1206 నుండి 1764 వరకు)

ఈ కోర్సును విజయవంతంగా పూర్తి చేసిన అనంతరం విద్యార్థి క్రింది విషయాలను అవగాహన చేసుకోగలగాలి.

–భారతదేశంపై విదేశీ దండయాత్రలు మరియు వాటి పర్యవసానాలను తెలుసుకోగలగడం.

–మధ్యయుగ భారతదేశ సాంఘిక ఆర్థిక మరియు సాంస్కృతిక పరిస్థితులను అవగాహన చేసుకోవడం.

–భారతదేశంలో ఇస్లాం ప్రవేశం మరియు తురుష్కుల ఆఫ్ఘన్ల రాజకీయ, సాంస్కృతిక విస్తరణను అధ్యయనం చేయడం

–విజయనగర, మొగల్ పాలకుల పరిపాలన, కళలు & వాస్తు శిల్పం అభివృద్ధిని వివరించడం మరియు మహారాష్ట్రుల ఆవిర్భావం, శివాజీ పాత్రను విశ్లేషించడం.

–భారతదేశంలో ఆంగ్ల పాలన స్థాపనను మూల్యాంకనం చేయడం మరియు అన్ని స్థాయిలలో నెలకొన్న అనైక్యత యొక్క ప్రమాదకరమైన పరిణామాలు అర్థం చేసుకోవడం.

–భారతదేశంలో మిశ్రమ సంస్కృతి ఆవిర్భావన్ని విశ్లేషించడం

–భారతదేశ పటంలో సంబంధించిన ప్రదేశాలను గుర్తించగలగడం.

# మధ్యయుగ భారతదేశ చరిత్ర మరియు సంస్కృతి

## విషయ సూచిక


| | |
|---|---|
| 1. ఢిల్లీ సుల్తానేట్ వంశపాలన (1206-1526) రాజకీయ చరిత్ర | 1.1 - 1.25 |
| 2. ఢిల్లీ సుల్తానత్ పతనానికి కారణములు | 2.1 - 2.7 |
| 3. ఢిల్లీ సుల్తానుల పరిపాలనా వ్యవస్థ | 3.1 - 3.9 |
| 4. ఢిల్లీ సుల్తానుల కాలం నాటి సాంఘిక, మత, ఆర్థిక, సాంస్కృతిక పరిస్థితులు | 4.1 - 4.15 |
| 5. భక్తి ఉద్యమం | 5.1 - 5.10 |
| 6. సూఫీ ఉద్యమం | 6.1 - 6.6 |
| 7. భారతీయ సంస్కృతిపై ఇస్లాంమత ప్రభావం, | 7.1 - 7.6 |
| 8. విజయనగర సామ్రాజ్యం | 8.1 - 8.9 |
| 9. విజయనగర యుగ విశేషాలు | 9.1 - 9.12 |
| 10. మొగల్ సామ్రాజ్యస్థాపనా కాలంనాటి భారతదేశ పరిస్థితులు | 10.1 - 10.8 |
| 11. బాబర్ - హుమాయూన్ | 11.1 - 11.10 |
| 12. షేర్ షా | 12.1 - 12.10 |
| 13. మొగల్ సామ్రాజ్య విస్తరణ - అక్బర్ | 13.1 - 13.13 |
| 14. జహంగీర్ - నూర్జహాన్ | 14.1 - 14.8 |
| 15. షాజహాన్- మొఘల్ స్వర్ణయుగం | 15.1 - 15.8 |
| 16. మొఘలుల పరిపాలన విధానం | 16.1 - 16.8 |
| 17. మొఘల్ యుగం నాటి సాంఘిక, ఆర్థిక, సాంస్కృతిక పరిస్థితులు | 17.1 - 17.10 |
| 18. మొగలు సామ్రాజ్యం - క్షీణత, పతనం | 18.1 - 18.10 |
| 19. మహారాష్ట్రులు-శివాజీ | 19.1 - 19.12 |
| 20. శివాజీ పరిపాలన | 20.1 - 20.8 |
| 21. భారత దేశానికి ఐరోపా వాసుల రాక | 21.1 - 21.8 |
| 22. ఆంగ్లో ఫ్రెంచి సంఘర్షణ - కర్ణాటక యుద్ధాలు | 22.1 - 22.6 |
| 23. బెంగాల్‌లో ఆంగ్లేయ అధికార స్థాపన | 23.1 - 23.7 |

**పాఠము - 1**

## ఢిల్లీ సుల్తానేట్ వంశపాలన (1206–1526) రాజకీయ చరిత్ర

విషయక్రమం

1. లక్ష్యాలు

1.1 ఢిల్లీ సుల్తానేట్ వంశపాలనకు ఆధారాలు

1.2 ఢిల్లీ సామ్రాజ్యస్థాపన

1.3 బానిసవంశ అధికారస్థాపన

1.4 కుతుబ్ ఉద్దీన్ ఐబక్ (క్రీ.శ.1206 - 1210)

1.5 ఇల్‌టుట్ మిష్ (1211–1236)

1.6 ఇల్‌టుట్ మిష్ సాధించిన విజయాలు

1.7 సుల్తానా రజియా (క్రీ.శ1236 –1240)

1.8 ఘియాజుద్దీన్ బాల్బన్ (1266 –1287)

1.9 ఖిల్జీ వంశము (1290–1320)

1.10 అల్లావుద్దీన్ ఖిల్జీ (1296 –1316)

1.11 గుజరాత్ పై దండయాత్ర (క్రీ.శ 1297)

1.12 రణతంబోర్ పై దండయాత్ర (క్రీ.శ. 1298)

1.13 మేవార్ (చిత్తోడ్) పై దండయాత్ర (1303)

1.14 దక్షిణ భారతదేశ దండయాత్రలు

1.15 దేవగిరి పాలకుడు రామచంద్రుని పై దండయాత్ర (క్రీ.శ 1307)

1.16 కాకతీయ రాజ్యం వరంగల్ పై దండయాత్ర (క్రీ.శ. 1310)

1.17 ద్వారసముద్రంపై దాడి (క్రీ.శ. 1311)

1.18 పాండ్యరాజ్యంపై దాడి (క్రీ.శ. 1311)

1.19 విదేశీ దండయాత్రలను సమర్థంగా ఎదుర్కొనుట

1.20 రాజధర్మ స్వరూపం

1.21 మార్కెటింగ్ సంస్కరణలు

1.22 సైనిక సంస్కరణలు

1.23 సాంఘీక సంస్కరణలు

1.24 తుగ్లక్ వంశము (క్రీ.శ. 1320 - 1413)
1.25 మహ్మద్ బీన్ తుఘ్లక్ (క్రీ.శ.1325-1351)
1.26 గంగా యమునా అంతర్వేది (దోబ్) లో పన్నుల పెంపకం
1.27 రాజధాని మార్పిడి (1327 -1335)
1.28 రాగి నాణెముల ముద్రణ (1329 -30)
1.29 ఫిరోజ్ షా తుఘ్లక్ (1351 -88)
1.30 దండయాత్రలు
1.31 ఫిరోజ్ షా తుఘ్లక్ పరిపాలన విధానము
1.32 తైమూర్ దండయాత్ర : (1398)
1.33 సయ్యద్ వంశము (1414 -1451)
1.34 లోఢీ వంశము : (క్రీ.శ. 1451 - 1526)
1.35 ఇబ్రహింలోడి (1517 -1526)
1.36 ఢిల్లీ సుల్తానత్ వంశ పతనం

## 1. లక్ష్యాలు

**ఈ పాఠ్యాంశం అథ్యాయనానంతరము విద్యార్థులు క్రింది విషయాలను తెలుసుకుంటారు**

* ఢిల్లీ సుల్తానేట్ వంశ ప్రారంభానికి దారితీసిన పరిస్థితులు
* ఢిల్లీ సుల్తానేట్ సామ్రాజ్య అధ్యయనానికి గల ఆధారాలు
* ఢిల్లీ సుల్తానేట్ పాలనలోని వివిధ రాజవంశాలు
* పాలకుల వివిధ దండయాత్రలు - వారు ప్రవేశపెట్టిన సంస్కరణలు
* హిందూమతం, మహ్మదీయ మత సమ్మేళనం
* సుల్తాన్‌ల పాలన పతనమునకు వివిధకారణాలు
* సుల్తాన్‌ల పాలన భారతదేశంనకు మిగిల్చిన వారసత్వం గుణపాఠాలు.

## 1.1 ఢిల్లీ సుల్తానత్ సామ్రాజ్య పాలనకు ఆధారాలు

భారతదేశంలో మొదటిగా స్థాపించబడిన ముస్లిం రాజ్యం ఢిల్లీ సామ్రాజ్యంను గురించి తెలుసుకోవడానికి మనకు అనేక ఆధారాలు సాహిత్యరూపంలో, పురావస్తు రూపంలో ఉన్నాయి. వాటిలో సద్రుద్దీన్ - మహ్మద్ - హసన్ రచించిన 'తాజ్ -ఉల్ - మాసిర్, మిన్హజ్ - ఉస్ - సిరాజ్ రచించిన తబాకత్ - ఇ - నాసిరి, ప్రఖ్యాత అమీర్ ఖుస్రూ రచించిన చారిత్రక 'మస్నవీ', జియాఉద్దీన్ బరానీ రచించిన తారిఖ - ఇ - ఫిరోజ్ షాహీ, ఖ్వాజా - అబ్దుల్లా - మాలిక్ - ఇసామి రచించిన 'రెహ్లా ' మొదలగు ముఖ్యమైనవి. వాటితోపాటు ఢిల్లీ సుల్తానులు జారీచేసిన ఫర్మానాలు, ఫత్వాలు, సమకాలీన హిందూ రాజుల ఆస్థానాల్లో, రాజ్యాలలో కవులు,పండితులు రచనలు కూడ ఢిల్లీ సుల్తాన్‌ల యుగంనాటిచరిత్రను అధ్యయనం చేయడానికి ఉపయోగపడుతున్నాయి. ఇంకను వారికాలంలో నిర్మించిన అనేక కట్టడాలు కూడ వారిని గురించి తెలుసుకోవడానికి దోహదపడుతున్నాయి.

## 1.2 ఢిల్లీ సామ్రాజ్యస్థాపన

క్రీ।।శ 1206 లో స్థాపించబడి క్రీ।।శ 1526 వరకు భారత దేశాన్ని పాలించిన సామ్రాజ్యం ఢిల్లీ సుల్తానత్ వంశం. 326 సంవత్సరముల సుదీర్ఘపాలనలో ఢిల్లీ కేంద్రంలో భారతదేశాన్ని అయిదు రాజవంశాలు పరిపాలించాయి. అవి బానిసవంశము, ఖిల్జీవంశం, తుఘ్లక్‌వంశము, సయ్యద్ వంశం మరియు లోడి వంశము. బానిస వంశం పాలకులయిన కుతుబుద్దీన్ ఐబక్ చే ప్రారంభించిన ఢిల్లీ సుల్తానత్ వంశం ఇల్ టుట్ మిష్, బాల్బన్‌ల కాలంలో సుస్థిర సామ్రాజ్యంగా అల్లావుద్దీన్ పాలన ద్వారా అత్యున్నత స్థితికి చేరింది. అయితే మహ్మద్‌బీన్ తుఘ్లక్ ప్రవేశపెట్టిన పలు సంస్కరణలతో ఢిల్లీసుల్తానుల సామ్రాజ్యం క్షీణత ప్రారంభమయి, 1526 నాటికి భారతదేశంలో అంతరించింది. మనం ఇప్పుడు ఢిల్లీ కేంద్రంలో పాలించిన అయిదు రాజవంశాల పాలన మరియు వారికాలంలో జరిగిన ముఖ్య సంఘటనలను అధ్యయనం చేద్దాం.

## 1.3 బానిసవంశ అధికారస్థాపన - కుతుబుద్దీన్ ఐబక్ (క్రీ.శ.1206 - 1210)

మహ్మద్‌బీన్ ఖాశిం, మహ్మద్ ఘజనీలు భారతదేశంలో ముస్లిం రాజ్యం స్థాపించబడడంలో విఫలమయిన విషయం మనం ఇదివరకే చదివాం. అయితే వీరి తదనంతరం ఘోర్ రాజ్య స్థాపకుడయిన 'షహబుద్దీన్' మహ్మద్‌ఘోర్‌గా ప్రసిద్ధుడై భారతదేశంపై ముస్లింల దండయాత్రలను కొనసాగించడమేగాక, అందులో సఫలుడై క్రీ.శ.1192 నాటికి భారతదేశంలో అనేక ప్రాంతాలను ఆక్రమించాడు. అందులో ఢిల్లీ, అజ్మీర్ పాలకుడయిన పృధ్వీరాజ్ చౌహాన్‌తో చేసిన రెండు స్థానేశ్వర్ (తరైన్) యుద్ధాలు చారిత్రాత్మకమైనవి. మహమ్మద్ ఘోర్ తాను సాధించిన ప్రాంతాలకు కుతుబుద్దీన్ ఐబక్ ను ప్రతినిధిగా నియమించిన విషయం మనకు తెలుసు. అయితే మహమ్మద్ ఘోర్ 1206లో మరణించడం అతనికి మగ సంతానం లేనందువలన ఐబక్ ఢీల్లీలో స్వతంత్రతను ప్రకటించడంతో ముస్లిం రాజ్యస్థాపన ప్రారంభమయింది. వీరు ఢిల్లీ కేంద్రంగా, సుల్తాన్ అనే బిరుదుతో పాలించడం ద్వార వీరిపాలన ఢిల్లీ సుల్తానత్ పాలనగా ప్రసిద్ధికెక్కింది. అదేవిధంగా ఐబక్‌ను ఢిల్లీసుల్తాన్ వంశస్థాపకునిగా మనం చెప్పవచ్చును. కుతుబుద్దీన్ ఐబక్ బానిసగా కొనసాగాడు కాబట్టి ఈ వంశమును బానిస వంశంగా మనం చెప్పుకుంటున్నాము.

## 1.4 కుతుబ్ ఉద్దీన్ ఐబక్

నేటి టర్కీస్తాన్‌లో జన్మించిన కుతుబ్ ఉద్దీన్ బాలుడుగా ఉన్నప్పుడే షాపూర్ కు చెందిన కాజీకి తల్లిదండ్రులు అమ్మేశారు. అక్కడనే విద్యాబుద్దులు పొందడం ఐబక్ అదృష్టం. తదనంతరం వర్తకుడు చివరకు మహ్మద్‌ఘోర్‌కు బానిసగా మారాడు. ఇక్కడే బానిసైన ఐబక్ జీవితం మలుపు తిరిగింది. తన నిజాయితీ, ధైర్యం, నేర్పు, దయాగుణాలతో ఐబక్ తన యజమాని అభిమానాన్ని పొంది ఐబక్ అనే బిరుదును పొందాడు. అతని సైన్యంలో ముఖ్య అధికారిగా నియమింపబడ్డాడు. తదనంతరము ఐబక్, ఘోర్ మహ్మద్ భారతదేశ దండయాత్రలలో ప్రముఖపాత్ర నిర్వహించాడు. తరైన్ యుద్దాలనంతరం ఐబక్‌ను హిందుస్దాన్ వైశ్రాయ్‌గా నియమించాడు.

వైశ్రాయ్‌గా (1292 - 1206) కొనసాగిన రోజులలోనే ఐబక్ అనేక దండయాత్రల ద్వారా ముస్లిం పాలనను పఠిష్ట పరిచాడు. అందులో 1192లో అజ్మీర్, మీరట్‌లలొ చెలరేగిన అల్లర్లను అణచడం,

క్రీ.శ 1197లో గుజరాత్ పాలకుడు భీమదేవుని శిక్షించి, రాజధానిలోని ధనరాసులను సేకరించడం, 1202లో కలింజర్ దుర్గాన్ని వశపరుచుకోవడం మరియు బదౌని నగరం, బీహార్, బెంగాల్‌లోని కొన్ని ప్రాంతాలను ఆక్రమించుకోవడం ముఖ్యమైనవి.

క్రీ.శ 1206 న సుల్తాన్ ఘోర్ దుర్మరణం పాలైన తర్వాత అతనికి కొడుకులు లేనందున రాజప్రతినిధులే స్వతంత్రాన్ని ప్రకటించడంతో, ఐబక్ భారతదేశంలోని ప్రాంతాలకు తనే పాలకుడని ప్రకటించుకొని, ఢిల్లీ సుల్తానత్ వంశ పాలనకు శ్రీకారం చుట్టెను.

భారతదేశ పాలకునిగా (1206-10) సుల్తాన్ ఎన్నో బాలారిష్టాలను ఎదుర్కోవలసివచ్చెను. గజనీ పాలకుడు తాజ్‌ఉద్దీన్ యల్‌దజ్, బెంగాల్ పాలకుడు ఆలీమర్దీఖాన్‌ల ప్రతిఘటనలు ఐబక్ కు ఎంతో శ్రమను మిగిల్చాయి. ఇలాంటి సందర్భములో ఐబక్ ఎంతో దౌత్య నీతిని ప్రదర్శించెను. యల్‌దజ్ కుమార్తెను వివాహం చేసుకొనెను. అంతేకాకుండా తన కుమార్తెను ఇల్‌టుట్‌మిష్ అనే సేనానికి, తన సోదరిని సింధుపాలకుడు నాసిరుద్దీన్ కుబాచాకు ఇచ్చి వివాహం చేసి తన బలాన్ని చాటుకొనెను. చందేలులు, గహద్వాలులు, ప్రతీహారులు మొదలగు రాజపుత్రవీరులు జరిపిన దాడులను సమర్ధవంతంగా ఎదుర్కొనెను. ఇలాంటి సందర్భంలో క్రీ.శ 1210లో లాహోర్‌లో చౌగాన్(polo) ఆట ఆడుతూ ప్రమాదవశాత్తు గుర్రంమీద నుంచి పడి మరణించెను.

తొలి సుల్తాన్‌గా స్వల్పకాలం అనగా 5 సంవత్సరాలు మాత్రమే పరిపాలించినప్పటికీ నిరంతరం శ్రమతో గొప్ప సైనిక వేత్తగా, గొప్ప కళారాధికుడిగా వాసికెక్కెను. భారతదేశంపై ఇస్లాం విజయానికి ఇస్లాం మత వ్యాప్తికి చిహ్నంగా ఢిల్లీలో కుతుబ్ మీనార్ నిర్మాణానికి పునాదులు తీసెను. ఢిల్లీలో కువ్వత్-ఉల్ ఇస్లాం, అజ్మీర్‌లో అర్వలిన్-కా-జోఫ్రా మసీదులను నిర్మించాడు. మెహరౌలి నగర నిర్మాత కూడా ఈయనే. అనేక దానధర్మాలను చేసి 'లాక్‌బక్ష్' గా కీర్తింపబడెను.

## 1.5 ఇల్‌టుట్ మిష్ (1211-1236)

ఐబక్ అకాలమరణం తర్వాత అతని కుమారుడైన "ఆరాంషా' రెండవ సుల్తాన్‌గా సింహాసన మధిష్టించాడు. కాని ఆరాంషా బలహీనుడు, అసమర్ధుడు కావడం వలన అత్యధిక సర్దారులు, తురుష్క అమీర్‌లు బదౌని రాష్ట్రపాలకుడు మరియు ఐబక్ అల్లుడయిన ఇల్‌టుట్‌మిష్‌ను ఆహ్వానించడంతో ఇల్‌టుట్‌మిష్ మూడవ సుల్తాన్‌గా బాధ్యతలు చేపట్టెను.

ఇల్‌టుట్ మిష్ ఇల్బారి తెగకు చెందిన వాడు. తెలివితేటలు, అందంతో అసూయ చెందిన సోదరులు ఇతనిని బానిసగా అమ్మివేశారు.

కుతుబ్ ఉద్దీన్ ఐబక్ ఇతనిని కొన్న తర్వాత, అతడి శక్తిసామర్ధ్యాలకు మెచ్చి తన అంతరంగకునిగా చేసుకొని, బదౌని అనే రాష్ట్రానికి గవర్నర్‌గా నియమించాడు. అంతేకాదు తన కుమార్తెను కూడా ఇచ్చి వివాహం చేశాడు.

## 1.6 ఇల్‌టుట్ మిష్ సాధించిన విజయాలు

శిశుప్రాయంలో వున్న ఢిల్లీ సుల్తానత్ (బానిసవంశాన్ని) వంశాన్ని పతిష్ఠ స్థితికి చేర్చిన వాడు ఇల్‌టుట్ మిష్. ఇతడు రాజధానిని లాహోర్ నుండి ఢిల్లీకి మార్చాడు. ఇతని దండయాత్రలలో ప్రముఖమైనది గజనీ పాలకుడయిన తాజుద్దీన్ యల్‌దోడ జ్‌ను తరైన్ దగ్గర బంధించి వధించుట. తదనంతరం ముల్తాన్ పాలకుడయిన నాసిర్ ఉద్దీన్ కుబాచాను రెండు పర్యాయములు బంధించి, ఆక్రమించెను. క్రీ.శ 1255లో బెంగాల్ పాలకుడయిన ఇవాజ్‌ఖాన్ ను సైతం బంధించి తమ స్వాధీనంలోనికి తీసుకొనెను. రసపుత్ర వీరులయిన గ్వాలియర్, రణతంబోర్, మాండు, భిల్సా, ఉజ్జయినీ రాజ్యాల పాలకులతో పోరాడి ఘనవిజయం సాధించెను. ఇతని రాజనీతి, సమయస్ఫూర్తితో మంగోళుల దండయాత్ర నుండి భారతదేశాన్ని కాపాడెను.

మంగోళుల నాయకుడయిన చెంగిజ్‌ఖాన్, భొఖరా, బాల్క్, సామర్‌ఖండ్‌లను 1221లో దోచుకొనడంతో జలాలుద్దీన్ మంగబార్ని తెముచిన్ పారిపోయి ఇల్‌టుట్‌మిష్ ను ఆశ్రయించాడు. అయితే ఇల్‌టుట్‌మిష్ ఆయనకు సహాయం చేయక నిరాకరించెను. దానితో చెంగిజ్‌ఖాన్ భారతదేశంపై దృష్టి మళ్ళించలేదు. ఉజ్జయినీలోని సుప్రసిద్ధ "మహాకాళి దేవాలయాన్ని " నాశనం చేసినది ఈయనే.

### పరిపాలనా సంస్కరణలు

ఇల్‌టుట్‌మిష్ గొప్ప యోధుడే గాక, గొప్ప పాలానాదక్షుడు కూడా. ఢిల్లీలో తురుష్క సామ్రాజ్యానికి నిజమైన పునాదులు వేసిన వాడు ఇల్‌టుట్‌మిష్. శైశవ దశలో ఉన్న ఢిల్లీ సుల్తానత్ పాలనను పటిష్టింపచేయడానికి అనేక సంస్కరణలను చేపట్టెను.

పరిపాలన సౌలభ్యం కొరకు రాజ్యాన్ని 'ఇక్తాలు' అనే సైనిక రాష్ట్రాలుగా విభజించి, వాటిని 'ఇక్తాదార్' లనే ప్రభుత్వ ఉద్యోగుల ఆధీనంలో ఉంచి, వీరికి జీతాలకు బదులుగా కొంత భూమి నిచ్చి వాటి నుంచి వచ్చే ఆదాయంను వారు పొందేటట్లు చేసెను. ఇంకను ముస్లిం మత పెద్దలకు ఇనాం, అనే భూములను ఇచ్చి వారి అభిమానాన్ని పొందెను.

దేశంలోని ప్రముఖ 40మంది ఇక్తాదార్‌లు కలిసి 'చిహల్‌గనీ' లేక 40మంది తురుష్కుల కూటమి ఈ కూటమిగా ఏర్పడ్డారు. తర్వాత కాలంలో సుల్తాన్‌లను తమ చెప్పుచేతులలో ఉంచుకున్నారు. ముస్లింల మత గురువు అయిన ఖలీఫా నుంచి మన్సూర్ ను పొందిన మొదటి భారతదేశ ముస్లిం చక్రవర్తి ఇల్‌టుట్‌మిష్ కావడం గమనార్హం. రాజధానిని లాహోర్ నుంచి ఢిల్లీ కి మార్చడమే గాకుండ, కొత్తగా టంకా (వెండి), మరియు జితాల్ (రాగి) నాణెములను ప్రవేశపెట్టిన ఘనతను సాధించెను. ఇంకను తన యజమాని ఐబక్ ప్రారంభించిన 50 అడుగుల కుతుబ్‌మీనార్ (క్వాజా కుతుబ్ ఉద్దీన్ పేరిట) నిర్మాణాన్ని పూర్తి చేశాడు. ఇల్‌టుట్‌మిష్ ఏప్రిల్ 30, క్రీ.శ 1236లో మరణించాడు.

## 1.7 సుల్తానా రజియా (క్రీ.శ1236 -1240)

ఇల్‌టుట్‌మిష్ కుమారులు అసమర్థులు కావడంతో స్వయంగాతన కుమార్తె సుల్తానా రజియాను వారసురాలిగా ప్రకటించెను. అయితే పెద్ద కుమారుడు రుక్నుద్దీన్ ఫిరోజ్‌షా తనే సుల్తాన్‌గా ప్రకటించుకోవడంతో

వారసత్వ తగాదా ప్రారంభమయ్యెను. దురుదృష్టవశాత్తు రుక్నుద్దీన్ అకాలమరణం పొందడంతో సుల్తానా రజియా మొదటి ముస్లిం మహిళగా సంహాసన మధిష్టించెను. అయితే చిహల్ఘనీ సర్ధారుల కూటమి ముస్లిం సాంప్రదాయానికి విరుద్దమని ఈమెను పదవీచ్యుతురాలను చేయడానికి కంకణం కట్టుకుంది. చిహల్గనీ ముఠా సభ్యుల్లో బాల్బన్ కీలకపాత్ర పోషించారు. కాని ధైర్యవంతురాలయిన రజియా చిహల్ఘనీ ముఠాను ధ్వంసము చేయడానికి ప్రయత్నించి, తురుష్కేతర ముస్లింలను ఉన్నత పదవులలో నియమించింది. అబిసీనియా ముస్లిం మాలిక్ జమాలుద్దీన్ యాకుత్‌ను అశ్వ దళాధిపతిగా నియమించడం వ్యతిరేక వర్గానికి మరింత కోపాన్ని తెప్పించింది. వీటితో అనేక చోట్ల అలజడులు చెలరేగడంతో, సుల్తానారజియా ఢిల్లీని వదలి భటిండాకు పారిపోయి, ఆ రాజ్య పాలకుడయిన అల్తూనియాను వివాహమాడింది. అతని సహాయంతో పెద్ద సైన్యాన్ని సమకూర్చుకొని ఢిల్లీపై దండెత్తింది. కాని వారి చేతిలో చిక్కి దంపతులిద్దరూ ప్రాణాలు కోల్పోవడంతో మొదటి ముస్లిం మహిళాపాలన ముగిసింది.

## 1.8 ఘియాజుద్దీన్ బాల్బన్ (1266 -1287)

రజియా సుల్తానా హత్యానంతరం ఆమె సోదరులు బహరాంషా (1240-42), మసూద్‌షా (1242-45) కొంతకాలం పరిపాలించారు.అయితే చిహల్ఘనీ నాయకుడయిన బాల్బన్, నాసిరుద్దీన్‌ను (1245- 63) (ఇల్టుట్‌మిష్ మనుమడు) ఢిల్లీ సుల్తాన్ గా నియమించి, తనే సర్వాధికారాలు చెలాయించాడు. 1265 సం॥లో నాసరుద్దీన్ మరణించిన తర్వాత బాల్బన్ ఢిల్లీ సింహాసన మధిష్టించెను.

### 1. బాల్బన్ బాల్యం

బానిస వంశ పాలకులలో అగ్రగణ్యుడుగా పేరు పొందిన బాల్బన్ 'ఇల్బారి' తెగకు చెందినవాడు. సంస్థానాదీశుడు కుమారుడయిన బహఉద్దీన్ (మొదటిపేరు) ను మంగోళులు ఎత్తుకొనిపోయి క్వాజా జమాలుద్దీన్ కు బానిసగా అమ్మారు. చివరకు బహఉద్దీన్ క్రీ.శ.1230లో ఇల్టుట్‌మిష్ కొలువులో చేరి స్వశక్తితో ఖాన్‌దార్, అమీర్-ఇ-షకార్ హెూదాకు రజియా సుల్తాన్ కొలువులో ఎదిగాడు. చిహల్ఘనీ కూటమితో క్రియాశీలక పాత్రను పోషించి రజియా సుల్తానాను పదవీతుత్యుని చేయడంలో కృత కృత్యుడయ్యాడు. ఇంకను తన తెలివి తేటలతో చిహల్ఘని ముఖ్యుడై నాసిరుద్దీన్ సుల్తాన్ గా ప్రకటించి, అతనిని నామ మాత్రుని చేసి పరిపాలనను చేజిక్కించుకొన్నాడు. క్రీ.శ.1249లో నాసిరుద్దీన్ కుమార్తెను వివాహమాడి ఉప ప్రధాని పదవిని పొందాడు. నాటి నుంచి దాదాపు 20సంవత్సరాలు అంతరంగిక విధానంలో, బహిరంగ విధానాలలో ప్రముఖ పాత్ర పోషించి, 1266 సంవత్సరంలో నాసిరుద్దీన్ మరణానంతరం ఢిల్లీ సుల్తాన్‌గా సింహాసనమధిష్టించాడు.

### 2. బాల్బన్ సాధించిన విజయాలు

నసరుద్దీన్ కాలంలోనే ఎంతో అనుభవాన్ని సంపాదించుకున్న బాల్బన్, చక్రవర్తిగా అనేక ఘనవిజయాలు సాధించిపెట్టి ఢిల్లీ సుల్తానత్ సామ్రాజ్యానికి సుస్థిరత చేకూర్చెను.

బాల్బన్ సాధించిన విజయాలలో అతిముఖ్యమైనది, ఇల్టుట్‌మిష్ కాలం నుంచి ఢిల్లీ సుల్తానత్

రాజకీయాలలో ముఖ్యపాత్ర వహించిన చిహల్‌ఘనీ నిర్మూలన. ఈ ముఠాలో స్వయంగా సభ్యుడయిన బాల్బన్ అందులోని లోపాలను బాగా తెలిసిని వ్యక్తి. సుల్తాన్ స్వతంత్ర పాలనకు ప్రధాన అడ్డంకి గా మారిన ఈ కూటమి విచ్ఛిన్నతకు నడుము బిగించి వారి జాగీర్లను రద్దుచేసి, వారి మధ్య అంతరంగక వివాహాలు నిషేధించి, గూఢచారుల ద్వారా వారి వివరాలను సేకరించి, అతిస్వల్ప కాలంలోనే అనేకమందిని వధించి చిహల్‌ఘనీని నిర్వీర్యంచేశారు. బాల్బన్ సాధించిన మరో అద్భుత విజయం, దిగజారిపోయిన సుల్తాన్ పదవికి గౌరవ ప్రతిష్టలు సాధించిపెట్టడం. బాల్బన్ దైవదత్తాధికార సిద్ధాంతమును విశ్వసించాడు. సుల్తాన్ దేవుని ప్రతినిధియని కావున ప్రతి ఒక్కరు సుల్తాన్‌ను దేవుని లాగా పూజించాలని భావించాడు. అందుకని అనేక విధానాలు జారీచేశాడు. మొదటగా ప్రజలలో సుల్తాన్ పట్ల గౌరవం పెరగడానికి జిల్లీఇలా (భగవంతుని నీడ) బిరుదును ధరించాడు. నాణెములపైన ఖలీఫా పేరును ముద్రించాడు. సుల్తాన్ హెూదాను పెంచడంలో భాగంగా దర్బార్‌లో పర్షియన్ చక్రవర్తుల ఆస్థానంలో ఆచారంలో వున్న జమిన్‌బోస్, పాయ్‌బోస్ అనగా సుల్తాన్‌కు సాష్టాంగ నమస్కారం లేదా సుల్తాన్ పాదాలను గాని, సింహాసనాన్ని ముద్దు పెట్టుకోవడం లాంటి పద్దతులు ప్రవేశపెట్టారు. ఎల్లప్పుడు రాజఠీవిని ప్రదర్శిస్తూ రాజ దుస్తుల్లో కనపడేవాడు. తన హెూదాకు తగని అధికారులతో మాట్లాడేవాడు కాదు. నలుగురిలో నవ్వేవాడు కాదు. దర్బార్‌లో మద్యం సేవించడం, జూదం ఆడడం నిషేధించాడు.

మంగోళుల దాడులను అణచి భారతదేశంను వారినుంచి కాపాడడం బాల్బన్ సాధించిన మరో ఘనవిజయం. మంగోళుల దాడులను ముందుగానే పసికట్టిన బాల్బన్ సరిహద్దు రాష్ట్రాలలో అప్రమత్తమైన చర్యలు చేపట్టారు. కుమారుడు మహ్మద్, షేర్‌ఖాన్, బుగ్రాఖాన్‌ల సారథ్యంలో శక్తివంతమైన సైన్యాన్ని తయారుచేసి, కొత్త కోటలను నిర్మించి, కావల్సిన ఆయుధాలను సమకూర్చాడు. క్రీ.శ 1286 వరకు కూడ మంగోళులు దాడులను సమర్ధంగా ఎదుర్కొనడానికి ఈ ఏర్పాట్లే ప్రధానకారణం. మంగోళుల దాడులలో రాకుమారుడు మహ్మద్ వీరమరణం పొందడం ఇక్కడ మనం గమనించాలి. పుత్రశోకంలో ఆరోగ్యం కుంటుపడి బాల్బన్ మరణించడం గమనార్హం.

ఢిల్లీ సుల్తానత్ మనుగడకు సురక్షితమైన, పఠిష్టమైన, క్రమశిక్షణ కల్గిన సైన్యం అవసరమని భావించిన మొదటి పాలకుడు బాల్బన్. అందుకనే సైనిక వ్యవహారాల మంత్రిగా (దివాన్-ఇ-అరీజ్) ఇమద్ ఉల్ మల్క్‌ను నియమించి, అధిక సంఖ్యలో సైన్యాన్ని నియమించి, వారికి సక్రమంగా జీతాలు అందేట్లు చూశారు. సైనికాధికారులకు ఇచ్చే జాగీర్లను రద్దుచేసి వారిని చక్రవర్తికి లోబడి వ్యవహరించునట్లు చేసెను. తన పఠిష్టమైన సైనిక వ్యవస్థ ద్వార మంగోల్ దాడుల నుండి భారతదేశాన్ని కాపాడి, బెంగాల్, ఔద్, రాజస్థాన్ ల్లో చెలరేగిన అంతర్గత తిరుగుబాట్లను కఠినంగా అణచివేశారు.

బాల్బన్ కాలంలో విద్య, కళలు కూడా గొప్ప ఆదరణ పొందాయి. భారతదేశ చిలుకనని తనకు తానే సగర్వంగా చెప్పుకున్నా ప్రముఖ పర్షియా దేశ కవి 'అమీర్ ఖుస్రు" ఇతని కొలువులో ఆదరించబడినవాడే. బాల్బన్ 1287 సం॥లో మరణించిన తర్వాత అతని కుమారుడు బుగ్రాఖాన్ కుమారుడు కైకుబాద్ మూడేళ్ళపాటు పాలించాడు. కాని తదనంతరం సైన్య నిర్వహణాధికారి (మస్టర్ -మాస్టార్) అయిన జలాలుద్దీన్ ఖిల్జీ కైకుబాద్‌ను వధించి, 1290లో ఖిల్జీవంశ స్థాపనకు పునాదులు వేయడం జరిగింది.

## 1.9 ఖిల్జీ వంశము (1290–1320)

ఖిల్జీ వంశానికి చెందిన జలాలుద్దీన్ ఫిరోజ్‌ఖిల్జీ భారతదేశానికి వలస వచ్చి బాల్బన్ కొలువులో చేరి అనతికాలంలోనే 'సమాన' రాష్ట్ర గవర్నర్‌గా నియమింపబడెను. తదనంతరం కైకుబాద్‌ను వధించి ఢిల్లీలో అధికారం చేపట్టెను.

జలాలుద్దీన్ కాలంలో కారాగవర్నరు మాలిక్ చజ్జా తిరుగు బాటు చేయగా, దానిని సులభంగా అణచిన అల్లావుద్దీన్ ఖిల్జీని ఆ రాష్ట్ర గవర్నర్‌గా నియమించెను. 1292 సం॥లో మంగోళులు అబ్దుల్లా నాయకత్వంలో జరిపిన దాడులను సమర్ధవంతంగా ఎదుర్కొని తిప్పిగొట్టి, వేలాది మంది మంగోళులను బంధించి, ఇస్లాం మతంలోకి మార్చారు. వారే చరిత్రలో నయాముస్లింలుగా ప్రసిద్ధిగాంచారు. వారి నాయకుడయిన ఉలూగ్ కు తన కుమార్తెనిచ్చి వివాహం చేశాడు. అనేకమంది ఉన్నత పదవులను పొందారు. మాల్వాపై దండెత్తి ఖిల్సాను ఆక్రమించాడు. అనంతరం దేవగిరి రాజు రామచంద్రుడిని బంధించాడు. ఈ విజయంలో ఘనవిజయం సాధించిన అల్లావుద్దీన్ ను అభినందించడానికి జలాలుద్దీన్ స్వయంగా మానిక్‌పూర్ వెళ్ళగా, అల్లుడు అల్లా ఉద్దీన్ ఖిల్జీ చేత హత్యకావించబడ్డాడు. జలాలుద్దీన్ స్వతాహాగా దయామయుడు. ఎంతోమంది శత్రువులను కూడా క్షమించి వదలివేశాడు. దారిదోపిడి దొంగలు థగ్గులను సైతం బంధించి, వారిపట్ల ఉదారంగా వ్యవహరించాడు.

## 1.10 అల్లావుద్దీన్ ఖిల్జీ (1296 –1316)

ఢిల్లీ సుల్తానత్ వంశీయులలోనే గాక మధ్యయుగంలో భారతదేశాన్ని పాలించిన పాలకులలో అగ్రగణ్యుడు, రాజనీతి దురంధరుడు, సువిశాల సామ్రాజ్య నిర్మాత, సైనికవేత్త, సంస్కర్త అల్లావుద్దీన్ ఖిల్జీ. ఇతను ప్రవేశపెట్టిన అనేక సంస్కరణలు, ముఖ్యంగా మార్కెటింగ్ సంస్కరణలు, ధరల నియంత్రణ విధానము, సైనిక సంస్కరణలు ఆధునిక పాలకులకు ఎంతో మార్గదర్శకంలో నిలిచాయనడంలో సందేహంలేదు.

### అల్లావుద్దీన్ ఆశయాలు

అల్లావుద్దీన్ గొప్ప ఆశయాలున్న సుల్తాన్. తన పేరును ప్రపంచ చరిత్రలో శాశ్వతం చేసుకోవాలని, అలెగ్జాండర్ వలె ప్రపంచాన్ని జయించాలనేది అతని ఆశయం. తనకున్న సైనిక శక్తితో, ప్రపంచాన్ని జయించి, బలవంతంగా అయినా కొత్తమతం స్థాపించాలని ఆశించాడు. అయితే తనకు అత్యంత సన్నిహితుడయిన కాజీ ఉల్‌ముల్క్ సలహాతో తన దృక్పథాన్ని మార్చుకున్నారు. ప్రపంచం జయించడం కంటే మొదట భారతదేశ సంపూర్ణ ఆక్రమణపై దృష్టిపెట్టమని అతడు సలహాఇచ్చాడు. ఆదేవిధంగా రాజు రాజ్యాలను జయించేలేకాని, మతవిషయాలలో తలదూర్చరాదని, అది కేవలం ప్రవక్తలకే తగునని, దానిని బలవంతంగా ప్రజలపై రుద్దకూడదని హితబోధచేయడంతో మతాన్ని రాజకీయాలనుంచి దూరం వుంచి లౌకిక రాజ్యాన్ని స్థాపించడానికి పూనుకున్నాడు.

అల్లావుద్దీన్ తన 25 సంవత్సరాల పాలనకాలంలో అనేక దండయాత్రలనుచేసి ఉత్తర భారతదేశమే గాక దక్షిణ భారతదేశంలో చాలాప్రాంతాలను తన సామ్రాజ్యంలో విలీనం చేసెను. తను తలపెట్టిన దండయాత్రల కు సమర్ధులయిన ఉలూగ్‌ఖాన్, నస్రత్‌ఖాన్, అలప్‌ఖాన్, జాఫర్‌ఖాన్, మాలిక్–అలా–ఉల్‌ముల్క్, మాలిక్ ఫక్రుద్దీన్ మాలిక్ మొదలయిన సైన్యాధికారులను నియమించి, అనేక విజయాలను సాధించెను.

## 1.11 గుజరాత్ పై దండయాత్ర (క్రీ.శ 1297)

సుల్తాన్‌గా అల్లావుద్దీన్ ఖిల్జి చేపట్టిన మొదటి దండయాత్ర గుజరాత్ పాలకుడు వాఘేలకర్ణ దేవుడు పైన కావడం విశేషం. సేనా నాయకులు ఉల్లుఖాన్, నస్రత్‌ఖాన్ నాయకత్వంలో సైన్యాన్ని పంపగా, కర్ణదేవుడు కూతురు దేవలదేవి శత్రువులనుంచి తప్పించుకోగా, భార్య కమాలాదేవి వారికి దొరకగా అల్లావుద్దీన్ ఆమెను వివాహమాడి రాణిగా చేసుకొన్నాడు. ఈ దండయాత్రల్లో మాలిక్‌కపూర్ అనే సైనికుడు లభించాడు. అతడే తరువాత కాలంలో దక్షిణదేశ దండయాత్రల్లో నిర్ణాయకమయిన పాత్ర పోషించాడు. ఈ దండయాత్రల్లో సోమనాథ్ మెదలగు దేవాలయాలను దోచుకొనడం జరిగింది.

## 1.12 రణతంబోర్ పై దండయాత్ర (క్రీ.శ. 1298)

గుజరాత్ ఆక్రమణ ధనరాసుల పంపక విషయంలో అసంతృప్తులయిన నయాముస్లింలు కు రాణాహంవీర దేవుడు ఆశ్రయమివ్వడంతో అల్లావుద్దీన్ కోపం చెంది నస్రత్‌ఖాన్, ఉలూగ్‌ఖాన్‌ల నేతృత్వంలో రణతంబోర్ పై సైన్యాన్ని పంపెను. అయితే ఈ దండయాత్రలో నస్రత్‌ఖాన్ ప్రాణాలు కోల్పోయాడు. దానితో స్వయంగా అల్లావుద్దీన్ రంగంలోకి దిగి రణముల్లుని వశపరుచుకొనడంతో, హంవీరుడు కొంతవరకు ప్రతిఘటించినప్పటికీ రణతంబోర్ అల్లావుద్దీన్ వశమయ్యెను.

## 1.13 మేవార్ (చిత్తోడ్) పై దండయాత్ర (1303)

అల్లావుద్దీన్ దండయాత్రలలో మరో ముఖ్యమైనది రాజపుత్రుల నాయకుడయిన రాణారతన్ సింగ్ పై జరిపిన పోరాటం. ఈ దండయాత్రలో 7 నెలలు వీరోచితంగా పోరాడిన రతన్‌సింగ్ వీరమరణం పొందెను. అయితే రతన్‌సింగ్ భార్య అయిన పద్మావతిని వశపరుచుకోవాలనే అల్లావుద్దీన్ కోరిక నెరవేరక, ఆమె తన అంత:పురస్త్రీలతో జౌహార్ చేసుకుంది. దానితో చిత్తోడ్‌ను ఆక్రమించి, ఆరాజ్యాన్ని ఖిజిరాబాద్ గా పేరు మార్చి, తన కుమారుడయిన ఖిజిర్‌ఖాన్ ను పాలకునిగా నియమించెను.

అల్లావుద్దీన్ ఖిల్జీ చిత్తోడ్ పతనానంతరం తన దృష్టి మరొక రాజపుత్ర రాజ్యమయిన మాల్వా పై మళ్ళించి, మహాలక దేవుడిని బంధించెను. ముఖ్యపట్టణాలయిన ఉజ్జయినీ, ధార్, చందేరి ప్రాంతాలను వశపరుచుకొని వాటిపై అయిన్ –ఉల్ ముల్క్‌ను నియమించెను. తదనంతరం క్రీ.శ1308లో పారామార రసపుత్ర రాజ్యం పై దండెత్తి, శీతల దేవుడిని ఓడించిరి. ఇంకనూ క్రీ.శ 1311 లో చౌహాన్ వంశం జాలోర్, రాజ్యం పై దండెత్తి దాని పాలకుడు రాజా కన్హైరాదేవుని హత్యచేసి, తమ సామంతున్ని నియమించిరి. పై విధంగా ఉత్తర, మధ్య భారతదేశంలోని బలవంతులయిన అనేక రాజపుత్ర రాజ్యాలను వశపరుచుకొని తన ఆధిపత్యాన్ని కొనసాగించెను. అల్లావుద్దీన్ రాజపుత్రులపై సాధించిన విజయాలకు రాజపుత్రుల అనైక్యత ప్రధానకారణమని చెప్పవచ్చును.

## 1.14 దక్షిణ భారతదేశ దండయాత్రలు

ఉత్తర భారతావని ఆక్రమించుటలో సఫలుడయిన అల్లావుద్దీన్ ఖిల్జీ, దక్షిణ భారతదేశంను సైతం ఆక్రమించాలనే సంకల్పించాడు. వాస్తవంగా ఇంతవరకు ఏ ముస్లిం పాలకుడు దక్షిణ భారతదేశంపై దృష్టిపెట్టినట్లు

కన్పించదు. దక్షిణ భారతదేశంలోని రాజకీయ అనిశ్చితి దీనికి ముఖ్యకారణంగా చెప్పవచ్చు. దక్షిణ భారతదేశంలోని సిరిసంపదలు కూడా అతనిని దక్షిణాపథంపై దాడిచేయడానికి సమాయత్తం చేశాయి. వీటన్నింటికంటే కూడ వాఘేలరాజు కర్ణదేవునికి దేవగిరి రాజు ఆశ్రయమివ్వడం, కమలాదేవి తన కూతురును చూడాలని అల్లావుద్దీన్‌ని కోరడం ఈ దండయాత్రలకు తక్షణ కారణమని చెప్పవచ్చును. అల్లా ఉద్దీన్ దక్షిణ దేశ దండయాత్రలకు మాలిక్ కాఫర్ నాయకత్వం వహించాడు.

## 1.15 దేవగిరి పాలకుడు రామచంద్రుని పై దండయాత్ర (క్రీ.శ 1307)

యాదవరామచంద్రుడు చాలా కాలం నుంచి ఢిల్లీ సుల్తాన్‌కు కప్పం కట్టకపోవడంతో క్రీ.శ.1307లో మాలిక్ కపూర్ నాయకత్వంలో సైన్యాన్ని పంపగా, అతను రామచంద్రుడిని బంధించి సామంత రాజుగా ఒప్పించాడు. కాని ఈయన కుమారుడు శంకరదేవుడు ఈ ఒప్పందమును ఉల్లంఘించగా, మాలిక్‌కపూర్ క్రీ.శ. 1313లో మరోసారి దండెత్తి శంకరదేవుడును వధించి, దేవగిరిని ఢిల్లీ సామ్రాజ్యంలో విలీనం చేసెను.

## 1.16 కాకతీయ రాజ్యం వరంగల్ పై దండయాత్ర (క్రీ.శ. 1310)

దేవగిరిని ఆక్రమించిన తర్వాత అల్లావుద్దీన్ ఖిల్జీ మరొక దక్షిణదేశ రాజ్యమయిన కాకతీయ సామ్రాజ్యం పై దృష్టిమరల్చెను. మరొక్కసారి మాలిక్ కపూర్ నాయకత్వంలో దండయాత్రను నియమించెను. చివరి కాకతీయ రాజైన ప్రతాపరుద్రుడు తీవ్రంగా ప్రతిఘటించినప్పటికి మహ్మదీయ సైన్యం చేతిలో ఘోర ఓటమిని చవిచూడక తప్పలేదు. క్రీ.శ. 1310లో ప్రతాపరుద్రుడు ఓడిపోయి అవమానకరమయిన సంధిని కుదుర్చుకొని, అనేక ధనరాశులను ఢిల్లీ సుల్తాన్‌కు ఇచ్చి, ప్రతి సంవత్సరం కప్పం చెల్లిస్తూ సామంతుడుగా ఉండుటకు అంగీకరించెను.

## 1.17 ద్వారసముద్రంపై దాడి (క్రీ.శ. 1311)

మాలిక్‌కపూర్ నాయకత్వంలో అల్లావుద్దీన్ సైన్యం హొయసాల రాజ్య రాజధానియైన ద్వారసముద్రం పై క్రీ.పూ. 1311లో దాడి జరుపగా, పాలకుడు మూడవ భల్లాలుడు ఓడిపోయి సంధి కుదుర్చుకొనెను. దీని ప్రకారం ఢిల్లీ సుల్తాన్‌కు సామంతుడిగా ప్రతి సంవత్సరం కప్పం చెల్లించడానికి అంగీకరించెను.

## 1.18 పాండ్యరాజ్యంపై దాడి (క్రీ.శ. 1311)

ద్వారసముద్ర విజయంతో మాలిక్ కపూర్ పాండ్య రాజ్యంలో జరుగుతున్న అంతర్యుద్ధంలో జోక్యం చేసుకోవడానికి మొగ్గు చూపెను. సింహాసనం కోసం సుందర పాండ్యుడు మరియు వీర పాండ్యుల మధ్య పోరాటంలో సుందర పాండ్యుని పక్షం వహించి, ఆయన పాండ్యరాజుగా గెలవడానికి కృషిచేసెను. దీనికి ప్రతిఫలంగా సుందర పాండ్యుడు వారితో సంధికి అంగీకరించెను. దీనితోపాటు మాలిక్‌కపూర్ మధురను నిలువుదోపిడి చేయడంతో పాటు శ్రీరంగం, రామేశ్వర ఆలయాలను కొల్లగొట్టి ఏ దండయాత్రలలో పొందని అపార ధనరాశులను ఢిల్లీ ఖజానాకు చేర్చెను.

అల్లావుద్దీన్ దక్కన్ దండయాత్రల అపూర్వ విజయాలకు హిందూ పాలకులలో లోపించిన అనైక్యత, పరస్పర కలహాలు, మరియు సైనిక బలహీనతలు కారణాలు కావడం గమనార్హం.

## 1.19 విదేశీ దండయాత్రలను సమర్థంగా ఎదుర్కొనుట

అల్లావుద్దీన్ కాలంలో జరిగిన ముఖ్య సంఘటన విదేశీయులయిన మంగోళుల దాడులు. వీరు 1296 నుంచి 1306 వరకు దాదాపు 7 సార్లు తీవ్రదాడులు జరిపి భారతదేశ భౌగోళికతకు, ఐశ్వర్యానికి తీవ్రనష్టం జరపడానికి ప్రయత్నించారు. మంగోళులు పంజాబ్, ముల్తాన్, సింధూ, ఢిల్లీ, గంగా – యమునా అంతర్వేదీల పై నిరాటంకంగా జరిపిన దండయాత్రను అల్లావుద్దీన్ సైన్యం వీరోచితంగా పోరాడి వారి దాడులను ఎదుర్కొని నిలిచాయి. అల్లావుద్దీన్ సేనాధిపతులు జాఫర్‌ఖాన్, ఉలుఘ్‌ఖాన్, నసత్ర్‌ఖాన్, ఘాజీమాలిక్ ల నాయకత్వంలో మంగోళులను ఎదుర్కొన్న తీరు అమోఘం. వీరియొక్క కృషి ఫలితంగానే మంగోళులు ఏ ఒక్క అడుగు భూభాగాన్ని కూడ ఆక్రమించుకోలేకపోయారు. ఘాజీ మాలిక్ వాయవ్య ప్రాంతానికి రాష్ట్రపాలకునిగా నియమించడం కూడా అల్లావుద్దీన్ సైనిక వ్యూహంలో భాగమే.

### పరిపాలన విధానము / సంస్కరణలు :

అల్లావుద్దీన్ ఖిల్జీ గొప్ప సైనిక యోధుడేగాక గొప్ప పరిపాలన దక్షుడు, దార్శనికుడు, అంతకుమించి సమయస్ఫూర్తి కలవాడు. నాటి పాలన విధానంలోని లోపాలను తొలగించడమేగాక పరిపాలన వ్యవస్థలో సరికొత్త సంస్కరణలను, నేటికినీ ఆధునిక పాలకులు ఆచరించే అనేక దీర్ఘకాలిక సంస్కరణలను నాటి ప్రజలకు అందించిన దార్శనికుడు అల్లావుద్దీన్ ఖిల్జీ. ప్రజలు తిరుగుబాట్లకు గల కారణములను వివిధ వర్గాల ద్వార తెలుసుకున్నాడు. పాలకునకు, ప్రజలకు మధ్య ప్రత్యక్ష సంబంధం లేకపోవడం, స్థానిక అధికారులపై తగిన పర్యవేక్షణ లేకపోవడమని భావించి, సుస్థిర ప్రభుత్వం రూపొందించడానికి కఠినమైన శాసనాలు జారిచేసి, అమలుపరిచిన కార్యశీలి అల్లావుద్దీన్.

### 1. కేంద్రీకృత ప్రభుత్వము :

అల్లావుద్దీన్ బలమైన కేంద్రప్రభుత్వమును ఏర్పాటు చేశాడు. కేంద్ర ప్రభుత్వ పరిపాలనకు అధినేత సుల్తాన్. అతడే సర్వాధికారి, అత్యున్నత న్యాయాధికారి. ఇంతవరకు సుల్తాన్ పై పెత్తనం చేసిన ఉలేమాలు, ప్రభుత్వవర్గాల ప్రాబల్యాన్ని పూర్తిగా తిరస్కరించాడు. అయితే పరిపాలనలో తనకు సహకరించడానికి, సన్నిహితులు, సమర్థులయిన వారిని అనేక శాఖల అధిపతులుగా నియమించినాడు. వారి సలహాను సుల్తాన్ పాటించాలనే నియమం లేదు. వారిలో ముఖ్యులు:

1. వజీర్ – చక్రవర్తి తర్వాత అత్యున్నత సివిల్, సైన్యాధికారి – ఆర్థికశాఖాధిపతికూడ
2. కాజీ ఉల్ కజత్ – న్యాయాశాఖామంత్రి.
3. అరీజ్– ఇ– మమాలిక్ – రక్షణ శాఖామంత్రి
4. మీర్ – అరీజ్ – వినతి పత్రాల అధికారి
5. దివాని ఆశ్రప్ – గణాంక శాఖాధిపతి
6. బషిపౌజ్ – సైనికులకు వేతనములు చెల్లించువాడు
7. కొత్వాల్ – శాంతి భద్రతలను కాపాడే పోలీస్ అధికారి.
8. అమీర్ కౌహి – వ్యవసాయ సంచాలకుడు

## పాలనా విభాగాలు :

పరిపాలన సౌలభ్యం కొరకు, సామ్రాజ్యాన్ని వివిధ పరిపాలన విభాగాలుగా విభజించెను. పరిపాలన వికేంద్రీకరణ దీని ఆశయంగా కనిపిస్తుంది. సామ్రాజ్యం వివిధ రాష్ట్రాలు, రాష్ట్రాలను షిక్‌లుగా, షిక్‌లను పరగణాలుగా, పరగణాలను గ్రామాలుగా విభజించిరి. రాష్ట్రాలపై అధికారి ముక్తి. రాష్ట్రాలు కేంద్రప్రభుత్వ నమూనా. పరిపాలన వ్యవస్థ, సైన్యానికి కూడా తన పరిధిలో అతడే సర్వాధికారి. కేంద్రంలో సుల్తాన్ మాదిరి వలే ఇతడు కూడ దర్బార్‌ను నిర్వహించేవారు. షిక్‌లపై అధికారి షిక్‌దార్ తన ఆధీనంలోని ప్రాంతంలో శాంతిభద్రతలను కాపాడడం ఇతని ప్రధానవిధి. తర్వాత విభాగమయిన పరగణాను 'కస్బా' అని కూడా అంటారు. దీనిపై అనిల్, ముస్రఫ్, ఖజానాదార్ ఖాజీలు అధికారులు. పాలన విభాగంలో చివరిభాగం గ్రామం. గ్రామాలు గ్రామాధికారుల ఆధీనంలో ఉన్నప్పటికి పన్ను వసూలుకు సుల్తాన్ కొంతమంది అధికారులను నియమించారు.

## భూమి శిస్తు విధానం:

రెవిన్యూవిధానంలో అల్లావుద్దీన్ కాలంలో నూతనశకము ప్రారంభమయినదని చెప్పవచ్చును. ప్రభువర్గం అనుభవిస్తున్న ఈనాము భూములను రద్దు చేయడం అందులో మొదటిది. భూమిని సర్వేచేయించి పంట దిగుమతి అధ్యయనానికి 'ముస్తఖ్రుజ్" అనే అధికారిని నియమించెను. భూమిశిస్తు పంటలో సగభాగంగా నిర్ణయించాడు. అవినీతి నిర్మూలనకు కఠినమైన చర్యలను తీసుకున్నారు. ఇంకనూ అధికారులలో అవినీతి నిర్మూలనకు వారి జీత భత్యాలను పెంచెను.

అల్లావుద్దీన్ కాలంలో నాలుగు రకాలయిన పన్నులు వసూలు చేసెను. అవి 1.జకత్ – తోటి మహామ్మదీయుల సంక్షేమం కోసం మహమ్మదీయుల నుంచి వసూలు చేసే పన్ను. ఆదాయంలో 2 1/2%

2. కరజ్ – సంపన్నులయిన వారి నుంచి వసూలు. ఆదాయంలో 10% – 50% వరకు

3. ఖమ్స్ – యుద్ధం నుంచి సంపాదించిన మొత్తంలో భాగం – ఇది 4/5 భాగం

4. జిజియా – హిందువులపై మతపరమైన పన్ను. దీనితోపాటు హిందువులపై, వారి అనేక ఆచార వ్యవహారాలపై ఆంక్షలు విధించి, పలు అవమానాలకు గురిచేసెను.

ఢిల్లీ సుల్తానుల కాలంలో అభివృద్ధి చెందిన మరొక వ్యవస్థ 'ఇక్తా' వ్యవస్థ. అనగా యుద్ధ కాలంలో తమకు సహాయపడిన సామంతులకు దానం చేసే భూములు. వీటిని అనుభవించేవారే ఇక్తాదార్‌లు. పేరుపొందిన ప్రాంతాలలో తమ యాజమాన్యంలో పరిపాలన కొనసాగించేవారు. వీరికి వారసత్వ హక్కులు కూడా కల్పించారు.

## 1.20 రాజధర్మ స్వరూపం

అల్లావుద్దీన్ ఖిల్జీ పాలనలో మనం గమనించాల్సిన అంశము నిరంకుశ రాజరికస్థాపన. రాజు దైవాంశ సంభూతుడనే విశ్వసించి బాల్బన్‌లాగే పాలించారు. ఇస్లాంమత సాంప్రదాయానికి విభిన్నంగా ఖురాన్‌ను సైతం ధిక్కరించి మత గురువులు ఉతేమాల ప్రాబల్యం లేకుండా పాలన సాగించారు. అయితే ఇస్లాం మీద విశ్వాసాన్ని కొనసాగించాడు. రాజ్యంలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా తిరుగుబాట్లను అణచడానికి అనేక చర్యలు

చేపట్టారు. నవాబులు అనుభవించే భరణాలు, ఇనాములను రద్దు చేశారు. మత్తు పదార్ధాలు విక్రయాన్ని, సేవించాడాన్ని నిషేధించాడు. సర్దారుల కార్య కలాపాలపై ప్రత్యేక గూఢాచారి శాఖను ఏర్పాటు చేశారు. చక్రవర్తి అనుమతితోనే సర్దారులు ఒకరికొకరు చర్చలు, సమావేశాలు, వివాహాలను జరపాలని శాసించారు.

## 1.21 మార్కెటింగ్ సంస్కరణలు:

అల్లావుద్దీన్ మధ్యయుగ భారతదేశ చరిత్రలో సుస్థిర స్థానం సంపాదించడానికి దోహదపడిన సంస్కరణలే ఈ మార్కెటింగ్ సంస్కరణలు. మార్కెటింగ్ సంస్కరణలు ఒక అద్భుత ప్రయోగమని చాలామంది చరిత్ర కారులు ప్రశంసించారు. కనీస రహదారులు, కమ్యూనికేషన్లు, సదుపాయాలు లేని రోజులలో ఇలాంటి మార్కెట్‌లో ధాన్యపు ధర స్థిరీకరణ నాటి  సమకాలీన ప్రపంచంలోనే అద్భుతాలందొకటి అని బరాని  అనడంలో ఎలాంటి అతిశయోక్తిలేదు.

"సామాన్య సైనికుడు, సాధారణ పౌరుడు తన జీతంతో, సంపాదనతో సుఖజీవనం గడపడానికి ప్రభుత్వం కృషిచేయాలనేది" అల్లావుద్దీన్ ప్రధాన లక్ష్యంగా చెప్పవచ్చు. (నిత్యావసర వస్తువులను సరసమైన ధరలకు అందించుటకు) అల్లావుద్దీన్ మార్కెట్ ధరలను నియంత్రించడానికి చేపట్టిన సంస్కరణలలో ముఖ్యమైనవి..

* నిత్యావసర వస్తువుల, విలాసవస్తువుల ధరలను నిర్ణయించి, ధరలపట్టికను తయారుచేసి, వ్యాపారులు విధిగా పాటించమని ఆజ్ఞాపించడం.
* దొంగవ్యాపారం, ధాన్యం నిల్వలను నిషేధించి, అతిక్రమించిన వారిని కఠినంగా శిక్షించడం.
* విపత్కర పరిస్థితులను (ముఖ్యంగా క్షామ సమయం) ఎదుర్కొనడానికి ధాన్యాలు నిలువచేయడం, ధాన్యాగారం ఏర్పాటు చేయడం.
* తూకాల సమయాలలో ఎలాంటి తేడా కన్పించినా ఆ తేడాను వ్యాపారుల శరీరం నుంచి వసూలు చేయడం.
* వ్యాపారస్థుల పేర్లతో కూడిన రిజిష్టర్ నియమించడం, సరామ్ అదిల్ లో వారు నమోదు చేసుకోవాలి.
* నిబంధనలను అమలు జరుపుటకు దివాన్-ఇ-రియాసత్, దివాన్-ఇ- మండి అనే ప్రత్యేక ఉద్యోగులను నియమించడం. ప్రారంభంలో ఈ ధరల స్థిరీకరణ సైనికరంగంలో సైనికులకే ప్రవేశపెట్టినప్పటికి, కాలక్రమేణా దీనిని సామాన్య ప్రజలకు కూడ వర్తింపచేశారు.

## 1.22 సైనిక సంస్కరణలు

అల్లావుద్దీన్ సంస్కరణలలో మరో కలికితురాయి సైనిక సంస్కరణ. పటిష్టమైన సైనిక వ్యవస్థ లేనిదే సువిశాల భారతదేశంలో విదేశీరాజ్యం మనుగడ అసాధ్యం అని భావించిన  పాలకుడు అల్లావుద్దీన్. దానికితోడు తను అధికారంలోనికి రావడానికి కారణమయినది తనబలమైన సైనిక వ్యవస్థే కావున దాని పటిష్టతకు అనేక చర్యలను చేపట్టెను. సర్దారులు సరఫరాచేయు సైన్యం మీద పూర్తిగా ఆధారపడడం విజ్ఞతగాదని భావించి, స్థిరసైన్యాన్ని (చక్రవర్తి ఆధీనం) తయారుచేయ సంకల్పించాడు. ఈ స్థిర సైన్యానికి సర్వసేనాధిపతి సుల్తాన్. ఫెరిస్టా రచనల ప్రకారం అల్లావుద్దీన్ దాదాపు 4,70,000 అశ్వీక దళాన్ని పోషించాడు.

* సైనికులకు జాగీరులిచ్చు విధానాన్ని రద్దుచేసి, వారికి జీతాలు నగదురూపేనా ఇచ్చు సాంప్రదాయాన్ని ప్రారంభించాడు.
* సైనికుల ఎన్నికలో కేవలం సమర్ధత, యోగ్యతలను మాత్రమే అర్హతలుగా నిర్ణయించాడు.
* అశ్వీకుల జాబితాను రూపొందించి, హాజరు సందర్భంలో గుర్రాల మార్పిడిని నిరోధించడానికి ప్రభుత్వ గుర్రాలపై రాజముద్రలు వేయించాడు.
* సైనికుల ఆనవాళ్ళతో కూడిన జాబితాలు తయారుచేయుట ద్వారా కవాతు సమయంలో దొంగ హాజరును అరికట్టడం జరిగింది.
* సైనికాధికారుల ప్రవర్తన, సైనిక నిర్వహణ, దాని ప్రగతిని తెలుసుకొనుటకు సైనిక విభాగంలో గూఢచారులను నియమించెను.
* సైనిక రంగంలో అశ్వికదళం, పదాతిదళం, గజదళం అను మూడురకాలు సైన్యాలను పోషించాడు.

## 1.23 సాంఘీక సంస్కరణలు :

అల్లావుద్దీన్ నాటి సమాజంలోని అనేక దుస్సాంప్రదాయాలను రూపుమాపడానికి అనేక చర్యలు చేపట్టారు. జూద గృహాలను నిషేధించడం, మద్యపానాన్ని నిషేధించడం, ప్రజల మూఢ విశ్వాసాలతో ఆడుకునే మాంత్రికులను కఠినంగా శిక్షించడం, వ్యభిచార గృహాలపై కఠిన పద్దతులతో అణచివేయడంలాంటి చర్యల ద్వారా సుల్తాన్, ఇస్లాం మతతత్వవాదుల నుంచి కూడా సహకారం, గౌరవం సంపాదించాడు.

**సారస్వత పోషణ:**

అల్లావుద్దీన్ నిరక్ష్యరాస్యుడయినప్పటికి గొప్ప సాహిత్య ప్రియుడు, కళాపోషకుడు. తారీఖీ-ఇ-అలై గ్రంథరచయిత అమీర్‌ఖుస్రూ గొప్ప రచయిత. ఇతను తూతి-ఇ-హింద్ (భారతదేశ చిలుక) గా పేరు సంపాదించాడు. పారశీక కవి అమీర్ హుసన్, చరిత్రకారులయిన అమీర్ కోహి కబీరుద్దీన్‌లు, వేదాంత తాత్త్వికులయిన షేక్ నిజాముద్దీన్, షేక్ రుక్నుద్దీన్, కాజీమొగిన్ ఉద్దీన్ లాంటి ప్రముఖులు అల్లావుద్దీన్ కొలువులో పోషింపబడినవారే.

అల్లావుద్దీన్ గొప్ప భవననిర్మాత కూడ. ఇతను నిర్మాణాలకోసం దాదాపు 70,000 మంది కూలీలను నియమించారని జియాఉద్దీన్ బెరూని రచనల ద్వార తెలియుచున్నది. ఆయన అనేక దుర్గాలను మసీదులను, సుందర భవనాలను నిర్మించాడు. ఢిల్లీలో అలాయ్‌కోట (అలాయ్‌దర్వాజ) లేదా కోశక్-ఇ-సిరి, హజర్ సితూన్ (వేయిస్తంభాల భవనం), జామా మసీదులను నిర్మించెను.

క్రీ.శ. 1316 సంవత్సరములో అల్లావుద్దీన్ మరణంతో అతని 25 సంవత్సరాల పాలన ముగిసింది. దానితో సైన్యాధికారి "మాలిక్‌జాఫర్" ప్రాబల్యం పెరిగింది. సుల్తాన్ "శిహబుద్దీన్ ఉమర్", పరిపాలకుడు మాలిక్ జాఫర్ చేతిలో కీలుబోమ్మకావడంతో అనేక చోట్ల తిరుగుబాట్లు ప్రారంభమయ్యెను. తిరుగుబాటుల్లో భాగంగా మాలిక్ కాఫర్ కూడ తమ అనుచరుల చేతిలో హతుడయ్యాడు. ఇలాంటి సందర్భంలో నాసిర్ ఉద్దీన్ ఖుస్రూ షా పాలనను వ్యతిరేకించిన దీపల్‌పూర్ రాష్ట్రపాలకుడు 'ఘాజీ మాలిక్' ఖుస్రూలను వధించి క్రీ.శ. 1320లో

ఘియాజుద్దీన్ తుగ్లక్ పేరుతో కొత్త వంశాన్ని స్థాపించెను.

## 1.24 తుగ్లక్ వంశము (క్రీ.శ. 1320 – 1413)

తుఘ్లక్ వంశస్థాపకుడు ఘియాజుద్దీన్ తుఘ్లక్ కరౌనా జాతికి చెందిన వాడు. సాధారణ సైనికునిగా అల్లావుద్దీన్ ఖిల్జీ సైన్యంలో చేరి, స్వశక్తితో సుల్తాన్ అభిమానాన్ని పొంది, మంగోళులను బంధించటంలో క్రియశీలక పాత్ర పోషించెను. తర్వాత పంజాబ్ గవర్నర్‌గా నియమించబడ్డాడు. అల్లావుద్దీన్ మరణానంతరము ఏర్పడిన పరిస్థితులను అవకాశంగా మలుచుకొని ఢిల్లీ సుల్తాన్‌గా సింహాసన మధిష్టించెను.

ఘియాజుద్దీన్, అల్లావుద్దీన్ సామ్రాజ్య విస్తరణనే కొనసాగించి అనేక సైనిక విజయాలు సాధించాడు. అందులో కుమారుడు జూనాఖాన్ నాయకత్వంలో కాకతీయ పాలకుడయిన రెండవ ప్రతాప రుద్రుడును ఓడించి, రాజధాని వరంగల్‌ను సుల్తాన్‌పూర్ గా మార్చడం, ఒరిస్సా రాజ్యంపై దండెత్తి అపార ధనరాశులను ఆక్రమించడం జరిగింది. సుల్తానే స్వయంగా నాసరుద్దీన్ ఆహ్వానం మీద బెంగాల్ పై దండెత్తి బహదూర్‌ను బంధించి, నాసిరుద్దీన్‌ను బెంగాల్ నవాబ్‌ను చేసి, అతనిని సామంతునిగా చేసుకున్నాడు. మార్గమధ్యంలో తిర్హాత్ ను జయించి రాజాహరసింగ్ దేవుని సామంతునిగా చేసెను. మంగోళుల దండయాత్ర (క్రీ.శ. 1324) ను సైతం సమర్ధంగా ఎదుర్కొని భారతదేశ సమగ్రతను కాపాడెను.

ఘియాజ్ ఉద్దీన్ దండయాత్రలతో పాటు అనేక సంస్కరణలను కూడ ప్రవేశపెట్టారు. సర్దారుల అభిమానాన్ని పొందడానికి అల్లావుద్దీన్ ఖిల్జీ స్వాధీనం చేసుకున్న భూములను తిరిగి వారికిచ్చి, వారి అభిమానాన్ని పొందారు. భూమిశిస్తును 1/10 వంతు కంటే ఎక్కువ పెంచరాదని శాసించాడు. బంజరు భూములను సాగులోనికి తెచ్చి, సాగుకు అనేక కాలువలను తవ్వించి, రెవిన్యూ ఆదాయాన్ని పెంచెను. అనేకమంది కవులను, ముఖ్యంగా అమీర్‌ఖుస్రూ, హసన్ దౌహిత్యలను పోషించి, సాహిత్య అభివృద్ధికి కృషి చేసెను. తుఘ్లకాబాద్ అనే నగరాన్ని నిర్మించాడు.

## 1.25 మహ్మద్ బిన్ తుఘ్లక్ (క్రీ.శ.1325–1351)

తండ్రి మరణానంతరం జూనాఖాన్ మహ్మద్‌బిన్ తుఘ్లక్ పేరులో ఢిల్లీ సింహాసనం అధిష్టించాడు. మహ్మద్‌బిన్ తుఘ్లక్ బహుభాషాకోవిదుడు, వాదనా పటిమ, లలితకళల పట్ల ఆసక్తి. వేటాడుటలో బహునేర్పరి. అయితే నిరాడంబరుడు, దయార్ధ్రహృదయుడు, పరమతసహనశీలి మరియు మహెూన్నత న్యాయమూర్తి. “సృష్టి వైపరిత్యం మహ్మద్ బిన్ తుఘ్లక్” అని బరనీ అన్న మాటలు ఎంతో సమంజసమని చెప్పవచ్చును. ఇన్ని మంచి లక్షణములు వున్నా మహ్మద్‌బిన్ తుఘ్లక్ లో కొన్ని లోపాలున్నాయి. కోపంలో వివేకం కోల్పోడము, చిన్న తప్పుచేసినా కఠినంగా వ్యవహరించడం, గర్విష్టితనం, సంకుచిత స్వభావం, తొందరపాటు తనం లాంటి స్వభావంతో ‘దురదృష్ట జాతకుడయిన ఆదర్శవాదియని, సైతాన్ హృదయం కలిసిన సాధు పురుషుడు’ అని అభివర్ణించారు. మరికొంతమంది పిచ్చితుఘ్లక్‌యని ప్రస్తావించారు. కాని ఇది సత్యదూరం.

**పరిపాలన సంస్కరణలు :**

మహ్మద్‌బీన్ తుఘ్లక్ మతాధికారుల జోక్యం లేకుండ తన ఆశయాల కనుగుణంగా పరిపాలనలో అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టెను. వాటిలో ముఖ్యమైనవి

## 1.26 గంగా యమునా అంతర్వేది (దోబ్) లో పన్నుల పెంపకం

ఢిల్లీ కోశాగారం పటిష్టం చేయడానికి ఆలోచించన తుఘ్లక్ యావత్ భారత్‌దేశంలోనే సారవంతమయిన గంగా - యమునా అంతర్వేదిలోని వ్యవసాయ భూములపై భూమి శిస్తును పెంచుతూ నిర్ణయం చేసెను. భూమిశిస్తు ఎన్నిరెట్లు పెంచాడనే విషయంలో చరిత్రకారులలో భిన్నాభిప్రాయాలున్నప్పటికి ప్రజలలో మాత్రం సంతృప్తి ఉంది. కాని అదే ఏడాది దురదృష్టవశాత్తు ఆ ప్రాంతంలో అనావృష్టితో భయానక క్షామం ఏర్పడి ప్రజలు పన్ను చెల్లించే స్థితిలో లేకుండపోయారు. దీనికితోడు భూమిశిస్తు అధికారులు నిర్ధాక్షిణ్యంగా పన్నులు చెల్లించాలని పట్టు పట్టడంతో ప్రజలు వలసలను చేయక తప్పలేదు. అయితే సుల్తాన్ చేపట్టిన సంస్కరణలు సత్ఫలితాలు ఇవ్వకపోవడంతో అనేకమంది ప్రజలు ఆకలిమంటలతో చనిపోయారు. అంతర్వేదిలో అనేక గ్రామాలు జనసంచారము లేక వెలవెల పోయాయి. దీంతో ప్రజల దృష్టిలో సుల్తాన్ గౌరవం క్షీణించింది.

## 1.27 రాజధాని మార్పిడి (1327 -1335)

క్రీ.శ. 1211 నుంచి కూడా ఢిల్లీ, సుల్తానుల రాజధానిగా ఉండింది. కాని అనేకమార్లు ఈ నగరం మంగోళుల దాడులకు, విదేశ దోపిడి దార్లకు, రాజకీయ కుట్రదారులకు కేంద్రంగా మారింది. కావున ఇది రాజధానికి క్షేమకరమైనది కాదని భావించి, క్రీ.శ. 1327 లో రాజధానిని దేవగిరి కి మార్చి, దీనికి దౌలతాబాత్ అని నామకరణం చేశారు. అయితే రాజధాని మార్చడంలో తుఘ్లక్ విజ్ఞతను ప్రదర్శించలేకపోయాడు. ఢిల్లీలోని పౌరులందరిని తమ ఆస్తులతో పాటు దౌలతాబాద్‌కు తరలించాడు. ప్రయాణసౌకర్యాలు లేని రోజులలో 700 మైళ్ళు ప్రయాణం చేయడం ప్రజలకు చాలా భారమయింది. వేలాదిమంది ప్రాణాలు కోల్పోయారు. దీనికితోడు ఢిల్లీ నిర్మానుష్యమైంది. రాజధాని ఢిల్లీనుంచి మారిన తరువాత సరిహద్దు రాష్ట్రాలపై శత్రువుల దాడులు ఎక్కువయ్యాయి. దానితో సుల్తాన్ రాజధానిని క్రీ.శ. 1335లో తిరిగి దౌలతాబాద్ నుండి ఢిల్లీకి మార్చడం తో ప్రభుత్వ ఖజానా దివాలా తీసింది. సుల్తాన్ పై ప్రజలలో మరింత ద్వేషం ఏర్పడింది.

## 1.28 రాగి నాణెముల ముద్రణ (1329 -30)

మహ్మద్‌బీన్ తుఘ్లక్ నూతన ఆలోచనలో భాగంగా రాగి నాణెముల ముద్రణ దేశంలో ప్రారంభించారు. 'ప్రిన్స్ ఆఫ్ మానిటైజర్' గా పేర్కొనబడిన తుఘ్లక్ రాగి లోహంతో నాణెములు ముద్రించాలని ఆదేశించాడు. అయితే ఇవి సుల్తాన్ గుర్తింపు పొందిన ప్రభుత్వ టంకశాలల్లో మాత్రమే ముద్రించాలని ఆదేశించలేదు. దానితో దేశంలోని ప్రతి కంసాలి ఇల్లును టంకశాలగా మార్చి కావలసిన స్థానంలో నాణెములను ముద్రించడంతో ద్రవ్యం విలువ పూర్తిగా పడిపోయింది. సుల్తాన్ అప్రమత్తం అయ్యేటప్పటికి పరిస్థితులు చేయి దాటాయి. మార్కెట్‌లో ఉన్న దొంగ (నకిలి) రాగి నాణెములకు బదులుగా వెండి, బంగారు నాణెములు ఇచ్చి రాగి నాణెములను తిరిగి

తీసుకునే పథకం ప్రారంభించాడు. దీనితో కోశాగారం దివాలాతీసింది. సుల్తాన్ గౌరవం మరింత దిగజారింది. తన సమకాలీన చైనా చక్రవర్తి కుబ్లైఖాన్, పర్షియా చక్రవర్తి, గైభటూఖాన్ కాగితపుడబ్బు ను ప్రవేశపెట్టారని, తాను రాగి నాణెములు ప్రవేశపెట్టడంలో అర్ధముంది. కాని వాటిని అమలు పరిచిన తీరు ప్రభుత్వ ఖజానాకు, సుల్తాన్‌కు తీవ్ర నష్టంను తెచ్చిపెట్టింది. నాణెముల విలువ పడిపోయింది. వర్తక వ్యాపారాలు స్ధంభించాయి. నాణెముల ముద్రణ ప్రవేట్ వ్యక్తులకు ముద్రించడానికి అవకాశమివ్వడం, నాణెములను ముద్రణ చేసే అనధికారులను శిక్షించకపోవడం, సుల్తాన్ ఆలోచన అమలు కాకపోవడానికి ముఖ్యకారణములని చెప్పవచ్చును.

## ఇతర సంస్కరణలు

మహ్మద్ బీన్ తుఘ్లక్ గొప్ప పండితుడు మరియు సారస్వతాభిమాని. కితబ్-ఉల్-రెహ్లా రచించిన ఇబన్ బటూటా, తారీఖ్-ఇ-ఫిరోజ్-షాహి గ్రంధరచయిత జియా-ఉద్దీన్ బరాని ఇతని కొలువులోనివారే. తుఘ్లక్ స్వయంగా అరబిక్, పర్షియన్ భాషలలో మంచి ప్రావీణ్యం సంపాదించారు. తత్వశాస్త్రం,గణాంకశాస్త్రం, జ్యోతిష్యశాస్త్రం లపై మంచి పట్టువుంది. హిందూ, జైన మతాలు జరిపే చర్చలలో పాల్గొన్నారు. అజ్మీర్‌లోని మొయినుద్దౌలా చిస్తి దర్గాను సందర్శించిన మొదటి సుల్తాన్ అల్లావుద్దీన్ కావడం గమనార్హం.

తఘ్లక్ మతసహనం పాటించి హిందువులను ముస్లింలతో సమానంగా ఆదరించాడు. సాంఘీక దురాచారమైన సతీసహగమనం ను రూపుమాపుటకు ప్రయత్నించాడు.

ప్రభుత్వం ఆదాయాన్ని పెంచుటకు అనేక చర్యలను చేపట్టాడు. అందులో ప్రత్యేకంగా 'దివాన్-ఇ-కోహి' అనే వ్యవసాయశాఖను ఏర్పాటు చేసి భూములు లేనివారికి బంజరు భూములను ప్రవేశపెట్టాడు. పేద రైతులకు ఋణ సౌకర్యం కల్పించాడు. అయితే ఈ సంస్కరణలన్నీ సత్ఫలితాలు ఇవ్వకపోవడం గమనార్హం.

## తిరుగుబాట్లు :

మహ్మద్ బీన్ తుఘ్లక్ ప్రారంభించిన అనేక ప్రయోగాత్మక సంస్కరణలతో దేశంలోని పలువర్గాలు అసంతృప్తి చెందడంతో అనేక ప్రాంతాలలోని పాలకులు, దీనిని ఆసరాగా తీసుకొని తిరుగబాట్లను చేశారు. వాటిలో ముఖ్యమైనవి:

మహ్మద్‌బీన్ తుఘ్లక్ కాలంలో జరిగిన మొదటి తిరుగుబాటు సాగర్‌రాష్ట్ర పాలకుడయిన, తన మేనల్లుడు బహవుద్దీన్ గుర్శప్ నాయకత్వంలో జరిగింది. సుల్తాన్ స్వయంగా దండెత్తి అతని ఓడించడమేగాక ఆశ్రయమిచ్చిన ఆనెగొంది పాలకుడు కంపిల దేవుడు ను వధించి, తర్వాత ద్వార సముద్రం పాలకుడు బల్లాలదేవుడు ను కూడ ఓడించెను. బంధీయైన బహవుద్దీన్ దారుణంగా చంపబడెను.

టర్మాషరివ్‌ఖాన్ నాయకత్వంలో మంగోళులు మొదటిగా 1328-1329లో దండయాత్రలను ప్రారంభించారు. అయితే తుఘ్లక్ సైన్యం వారి దండయాత్రలను సులభంగా తిప్పి కొట్టడం తో మంగోళుల బెడద తప్పింది.

క్రీ.శ. 1327లో సింధూ ముల్తాన్ పాలకుడు కిష్లూ ఖాన్ తిరుగుబాటు చేయగా అణచబడింది. అలాగే

1335 లో ముబార్ నవాబ్ జియాఉద్దీన్ హసన్‌షా తిరుగుబాటు చేయగా సుల్తాన్ మరొక్కసారి దండయాత్ర నాయకునిగా సారధ్యబాధ్యతలు చేపట్టెను. అయితే ఓరుగల్లు ప్రాంతంలో కలరావ్యాధి వ్యాపించడంతో సుల్తాన్ అర్ధాంతరంగా విరమించుకొనెను.

ఇంకను బెంగాల్ పాలకుడు ఫకృద్దీన్, అయోధ్య పాలకుడు లెనుల్‌ముల్క్, మాల్వా పాలకుడు అజీజ్ ఖుమ్మర్‌లు కూడ సుల్తాన్ అసమర్ధతను గుర్తించి తిరుగుబాటు చేశారు.

మహ్మద్ బీన్ తుఘ్లక్ పాలన కాలంలో దక్షిణ భారత దేశంలో అతిముఖ్యమైన రెండు సంఘటనలు చోటు చేసుకున్నాయి. అందులో ఒకటి 1336 సం॥లో హరిహర, బుక్కరాయల నాయకత్వంలో జరిగిన విజయనగర సామ్రాజ్యం కాగా, రెండవది 1347 సం॥ గుల్బార్గాలో 'అల్లావుద్దీన్ హసన్ గంగూ నాయకత్వంలో స్థాపించబడిన బహుమనీ సామ్రాజ్యస్థాపన. ఈ రెండు సామ్రాజ్యాలు మహ్మద్‌బీన్ తుఘ్లక్ కాలంలో ఏర్పడినప్పటికి వాటిని అణచలేకపోవడం ఆయన సైనిక బలహీనతకు నిదర్శనంగా చెప్పవచ్చును.

## 1.29 ఫిరోజ్ షా తుఘ్లక్ (1351 –88)

మహ్మద్ బీన్ తుఘ్లక్‌కు పురుష సంతానం లేకపోవడంతో వరుసకు సోదరుడయిన ఫిరోజ్ షా తుఘ్లక్ క్రీ.శ. 1351లో ఢిల్లీ సింహాసన మధిష్టించెను. ఫిరోజ్ షా హిందువుల పట్ల క్రూరంగా వ్యవహరించి, తన సామ్రాజ్య విచ్చిన్నతను మరింత త్వరితంగా నాశనమవడానికి కారణమయినాడు. ఇతను పూర్తిగా ఇస్లాం మత సిద్ధాంతాలను నమ్మి, షరియత్ కు అనుగుణంగా పరిపాలించాడు. ఖలీఫాను గౌరవించి అతని ద్వారా నాయబ్–ఇ–అమీర్–ఉల్–ఫిరోజ్" అనే బిరుదుపొందాడు.

## 1.30 దండయాత్రలు

శాంతికాముకుడయిన ఫరోజ్ తప్పనిసరి పరిస్థితులలో మాత్రమే యుద్ధంనకు ఒడిగట్టెను.

మహ్మద్‌బీన్ తుఘ్లక్ మరణానంతరం బెంగాల్ పాలకుడు స్వతంత్రుడై స్వతంత్రతను ప్రకటించెను. దీనితో క్రీ.శ.1353లో దండెత్తి అతడిని ఓడించాడు. తర్వాత అతని కుమారుడు సికిందర్‌షా బెంగాల్ పాలకుడయి సుల్తాన్‌ను ధిక్కరించడంతో, సుల్తాన్ మరొక్కసారి బెంగాల్ పై దండెత్తి ఓడించి, సికిందర్‌షాతో సంధి చేసుకున్నాడు. ఈ దండయాత్రలో భాగంగానే మహ్మద్‌బీన్ తుఘ్లక్ జ్ఞాపకార్ధం జాన్‌పూర్ ను నిర్మించాడు.

* బెంగాల్ నుండి ఢిల్లీకి బయలుదేరిన సుల్తాన్ జాజ్‌నగర్ (ఒరిస్సా) పై దండెత్తి అనేక దేవాలయాలను ధ్వంసం చేసి ధనరాశులను కొల్లగొట్టెను.

* క్రీ.శ. 1360 నాగర్‌కోటపై దండెత్తి జ్వాలాముఖి దేవాలయంలో ప్రవేశించి అనేక విగ్రహాలను ధ్వంసం చేసి, విజయ జ్ఞాపకాలుగా కొన్నింటిని మదీనా కు పంపించాడు. అనేక సంస్కృత గ్రంథాలను దలాఇల్ ఫిరోజ్ షాహీ అనే పేరుతో పారశీక భాషలోకి అనువదించెను.

* ఫిరోజ్ జరిపిన దండయాత్రలలో ముఖ్యమైనది సింధూ రాజధానియైన ధట్టా దండయాత్ర. కాని ఈ దండయాత్ర సమయంలో విషపూరితమైన రోగం సంభవించడంతో ఫిరోజ్ సైన్యంలో 1/4 వంతు నశించింది. కాని పట్టువదలని సుల్తాన్ నజీర్ ఖాన్–ఇ–జహాన్–మక్బుల్ ద్వార సైన్యాన్ని పోగుచేసుకొని, సింధూ పాలకుని పదవీచ్యుతుని చేసి, అతని సోదరుని సుల్తాన్‌గా నియమించడం జరిగింది.

## 1.31 ఫిరోజ్ షా తుఘ్లక్ పరిపాలన విధానము

సైనిక దండయాత్రలలో విఫలమయినప్పటికి పరిపాలన రంగంలో ఫిరోజ్ షా మంచి పేరు సంపాదించాడని చెప్పాలి. మహ్మద్‌బీన్ తుఘ్లక్ కాలంలో అనేక విధాల బాధితులయిన ప్రజలకు ఉపశమనం కలిగించడానికి అనేక చర్యలను చేపట్టినాడు. ప్రజలకు సుఖశాంతలను ప్రసాదించడమే ఇతని ధ్యేయమని చరిత్రకారులు ఈశ్వరీప్రసాద్, బదౌనిలు కొనియాడారు.

**రెవిన్యూ సంస్కరణలు :** ప్రజలను అనేక కష్టాల నుంచి విముక్తులను చేయడానికి అనేక చర్యలను చేపట్టెను. మహ్మద్‌బీన్ తుఘ్లక్ పెంచిన శిస్తును తగ్గించి, అనవసరమయిన పన్నులను రద్దు చేసెను. కేవలం నాలుగు పన్నులను మాత్రమే ప్రజల నుంచి వసూలు చేసెను. అవి:

1. **ఖారజ్** : రైతులు ప్రభుత్వానికి చెల్లించు భూమిశిస్తు. ఇది 1/10 వంతు
2. **జకత్** : సంపన్నులయిన ముస్లింలు చెల్లించే పన్ను. ఇది 2.5% మాత్రమే. పేదలకు సహాయం చేయడానికి వసూలు చేసే పన్ను.
3. **ఖామ్స్** :- యుద్ధంలో కొల్లగొట్టిన సంపదలో 1/5 వంతు.
4. **జిజియా పన్ను :** మహమ్మదేతరుల నుంచి ముస్లిం రాజ్యాలు వసూలు చేసే మత పరమైన పన్ను.
   దీనితోపాటు ఆధా, బిక్ అనే వెండి, రాగి మిశ్రమంతో తయారు చేయబడిన నాణెములను ప్రవేశపెట్టారు. దొంగ నాణెముల చలామణిని అరికట్టారు. వ్యవసాయాభివృద్ధికి 4 ముఖ్యమైన కాలువలను త్రవ్వించాడు.

* 150 మైళ్ళ పొడవుతో జమునానది నుంచి హిస్సార్ నగరం వరకు కాలువ
* 96 మైళ్ళతో సట్లెజ్ నది నుంచి ఘాఘర్ వరకు
* మాందలీ నది నుంచి హిస్సార్ వరకు
* ఘాఘర్ నుంచి హిరన్, ఖేరా గ్రామం వరకు. వీటితో పాటు 150 బావులను కూడ త్రవ్వించడం జరిగింది.

## జాగిర్దారీ విధానము

అల్లావుద్దీన్ ఖిల్జీ రద్దు చేసిన జాగీర్దారీ విధానాన్ని తిరిగి ప్రవేశపెట్టాడు. సైనికులకు జీతాలు బదులు భూములిచ్చాడు. ప్రతి సంవత్సరము జాగీర్‌దారుల సైన్యాన్ని తనిఖీ చేస్తుండేవాడు. సుల్తాన్ వృద్ధులపై దయ చూపించాడు. ఇది కొంతవరకు జాగీర్‌దారులకు సుల్తాన్ కు మధ్య సత్ సంబంధాలను నెలకొల్పినప్పటికి చివరకు జాగీర్‌దారీ వ్యవస్థ లోని లోపాలు మరొక్కసారి బహిర్గతమయి, సుల్తానత్ బలహీనపడడానికి కారణమయ్యింది.

## సైనిక సంస్కరణలు

జాగీర్దారి విధానం మాదిరి సైనిక రంగంలోకూడ సైనికులకు జీతాలు బదులు, జాగీర్‌లను ఇచ్చాడు. అనగా సైనికులలో వారసత్వ సాంప్రదాయాలను ప్రవేశపెట్టాడు. ఈ విధానము మరొక్కసారి సైన్యంలో క్రమశిక్షణ నైపుణ్యం కొరవడి శక్తి హీనుడయ్యాడు.

## ప్రజాహిత సంస్కరణలు

ఫిరోజ్ షా అనేక ప్రజాహిత సంస్కరణలను ప్రవేశపెట్టెను. అందులో ముఖ్యమైనవి.

* నిరుద్యోగ సమస్యను పరిష్కరించడానికి ప్రధానమంత్రి మాలిక్ మక్బూల్ ఆధ్వర్యంలో ప్రత్యేక శాఖను ఏర్పాటు చేయడం జరిగింది.
* బీదలకు సహాయం చేయడానికి దివాని-ఇ-కైరత్, బానిసలకు సహాయంగా దివాని-ఇ-బందగామి అను ప్రత్యేక శాఖలు ఏర్పాటు చేయబడ్డాయి.
* రైతులను ఆదుకోవడానికి 'టక్కవి' రుణాలను మాఫీ చేయుట
* పేదల ఆరోగ్య నిమిత్తం 'దార్-ఉల్-షిఫా అనే శాఖను ఏర్పాటు చేయడం
* దాదాపు 1200 సుందర ఉద్యాన వనాలు నిర్మించడం
* భారతదేశంలోనే మొదటి స్వీయచరిత్ర "పతుహత్-ఇ-ఫిరోజ్ షాహీ తో పాటు 1200 సంస్కృత పుస్తకాలను దలైలి ఫిరోజ్ షాహీ అనే పేరుతో సంకలనం చేశాడు.
* ప్రఖ్యాత నగరాలయిన ఫిరోజాబాద్ (ఢిల్లీ), జాన్‌పూర్ (ఉత్తరప్రదేశ్), హిస్సార్ (హర్యానా) ల నిర్మాణం చేపట్టాడు.
* ఖలీపా నుంచి రెండుసార్లు మాన్సూర్ అనే బిరుదులను పొందిన సుల్తాన్‌గా ప్రసిద్ధికెక్కారు.

ఫిరోజ్ షా తుఘ్లక్ మరణానంతరం తుఘ్లక్ వంశము బలహీనపడి, చివరకు నసీరుద్దీన్ మహమ్మద్ తుఘ్లక్ (1394 -1414) మరణానంతరం సయ్యద్ ఖిజిర్‌ఖాన్ తుఘ్లక్ సామ్రాజ్యాన్ని వశపరుచు కోవడంతో భారతదేశంలో తుఘ్లక్ వంశం అంతరించింది.

## 1.32 తైమూర్ దండయాత్ర : (1398)

తుఘ్లక్ వంశపాలకుడు నసీరుద్దీన్ మహ్మద్ కాలంలో జరిగిన ముఖ్య సంఘటన, తైమూర్ దండయాత్ర. తైమూర్ పర్షియా, మెసపొటేమియా, అఫ్ఘనిస్తాన్‌లను జయించిన తర్వాత తన దృష్టిని భారతదేశంపై మరల్చెను. తన సామ్రాజ్య కాంక్ష, మత విస్తరణ కాంక్షతో పాటు భారత దేశంలోని అనిశ్చితి, అపార సిరి సంపదలు ప్రధానంగా తైమూర్‌ను భారత దేశం పై దండెత్తడానికి పురికొల్పాయి.

తైమూర్ 1398, డిశంబర్ లో దాదాపు 70,000 సైన్యంతో ఢిల్లీలో ప్రవేశించడంతో నాటి సుల్తాన్ నసరుద్దీన్ మహమ్మద్, మంత్రి మల్లు ఇక్బాల్ లు ఎదిరించి ఓడిపోయి పారిపోయారు. దానితో తైమూర్ ఢిల్లీని ఆక్రమించుకొని దాదాపు 150 రోజులు ఢిల్లీని దోచుకొని సర్వనాశనం చేసి దాదాపు లక్షమంది హిందువులను వధించాడు. ఇంకనూ వేలమందిని బంధించి సామర్‌ఖండ్‌లో భవన నిర్మాణానికి కూలీలుగా పంపాడు. తిరుగు

ప్రయాణంలో మీరట్, హరిద్వార్, జమ్మూ ప్రాంతాలను దోచుకున్నాడు. తన ప్రతినిధిగా తైమూర్, ఖిజిర్‌ఖాన్ ను నియమించెను.

నాటికి అనేక సమస్యలతో తలమునకలయిన ఢిల్లీ సుల్తానత్ పాలనకు తైమూర్ దండయాత్ర మూలిగే నక్క పై తాటి పండు పడ్డట్టయ్యెను. ఉత్తర భారతదేశం తీవ్ర అశాంతికి గురైంది. దీనికి తోడు ఢిల్లీలో ఏర్పడిన క్షామం, భయంకరమైన అంటువ్యాధి వ్యాపించడంతో ఢిల్లీ దిక్కులేనిది అయ్యింది. ఈ విధంగా మారిన ఢిల్లీని ఖిజిర్‌ఖాన్ తన ఆధీనంలోనికి తీసుకొని సయ్యద్ వంశానికి శ్రీకారం చుట్టాడు.

## 1.33 సయ్యద్ వంశము (1414 –1451)

సయ్యద్ వంశము కేవలం 37 సంవత్సరాలు మాత్రమే ఢిల్లీ కేంద్రంగా పాలించారు. అందులో స్థాపకుడు ఖిజిర్‌ఖాన్ 1414 నుంచి 1421 వరకు పాలించాడు. ఇతను స్వతంత్ర పాలకునిగా గాక, తైమూర్ ప్రతినిధిగా పాలన సాగించాడు. కతేహార్, బదౌని, కంపిలి పాలకులను ఓడించినప్పటికి మాళ్వా, గుజరాత్, జాన్‌పూర్ పాలకుల స్వతంత్రతను అడ్డుకోలేకపోయారు. ఖిజిర్‌ఖాన్ అనారోగ్యంతో 1421 లో మరణించిన తర్వాత కుమారుడు ముబారక్ షా సింహాసన మధిష్టించి 1431 వరకు పాలించెను. ఇతడు దయామయుడు గా పేరొందెను.

ముబారక్‌షా అనంతరం "మొహమ్మద్ షా" ను సుల్తాన్‌గా ప్రకటించెను. ఇతను అసమర్థుడు విషయలోలుడు కావడంతో అనేక మంది స్వతంత్రతను ప్రకటించుకొనిది. మహ్మద్‌షా మరణానంతరం అతని కుమారుడయిన "అల్లావుద్దీన్ ఆలమ్‌షా" ఢిల్లీ సుల్తాన్ గా సింహాసనమధిష్టించెను. తండ్రిలాగానే ఇతను కూడ అసమర్దుడు, మూర్ఖుడు, విషయలోలుడు. ఇతని అధికారం కేవలం ఢిల్లీకే పరిమితమయింది. ఈయన అసమర్థతను ఆసరాగా తీసుకున్న వజీర్ హమీద్‌ఖాన్ ఆఫ్ఘన్ నాయకుడు బహలాల్ లోడీని భారతదేశంపై ఆహ్వానించెను. దానితో బహలాల్ లోడి భారతదేశం పై దండెత్తి సయ్యద్ వంశాన్ని నాశనం చేసి భారతదేశంలో లోడీ వంశాన్ని ప్రారంభించెను.

## 1.34 లోఢీ వంశము : (క్రీ.శ. 1451 – 1526)

లోఢీ వంశపాలకులు ముగ్గురు. వారు 75 సంవత్సరములు ఢిల్లీ సుల్తానత్ చక్రవర్తులుగా భారతదేశాన్ని పాలించారు. ఢిల్లీ సుల్తానేట్ వంశంలో చివరి వంశము ఇది. దీని చివరి పాలకుడు ఇబ్రహీంలోడి.

బహలాల్‌లోడి క్రీ.శ. 1451లో ఢిల్లీ సింహాసన మధిష్టించి 39 సంవత్సరాలు పరిపాలించి క్రీ.శ. 1489లో మరణించాడు. రోజురోజుకు క్షీణిస్తున్న ఢిల్లీ సుల్తానత్ వంశప్రతిష్టను, పాలనను పునరుద్ధరించడానికి బహలాల్ సర్వశక్తులు వడ్డాడని చెప్పడంలో ఎంతో సత్యముంది. నిరంతరం యుద్ధాలలో నిమగ్నమయినందువలన పరిపాలన వ్యవహారాలలో సమయం కేటాయించలేక పోయాడు. అయినప్పటికి బీదలకు సహాయం చేయడంలో, విద్యా వ్యాప్తికి, ఇతర ప్రజాహిత కార్యక్రమాలు చేపట్టడంలో శ్రద్ధ వహించి, ప్రసిద్ధి చెందిన విజయవంతమైన సుల్తాన్ గా పేరుగాంచాడు.

బహలాల్ లోడి అనంతరం సికిందర్ షా లోడి అనే బిరుదుతో ఢిల్లీ సింహాసనాన్ని చేజిక్కించుకొనెను. తండ్రికి తగ్గ తనయుడిగా సికిందర్ షా అనేక విజయాలను నమోదు చేసెను. యమునా అంతర్వేది ప్రాంతాలను

అదుపులోనికి తేవడానికి క్రీ.శ 1504 యమునా నది ఒడ్డున బలిష్టమైన ఆగ్రా కోటను నిర్మించడం ద్వారా ఢిల్లీ సుల్తానత్ ప్రతిష్ఠను పెంచెను. ఆగ్రాకు రెండవ రాజధాని హెూదాను కూడా కల్పించెను. సికిందర్ లోధి కాలంలో దేశం శాంతి, సౌభాగ్యాలతో ఉంది అని చెప్పవచ్చును. సికిందర్ లోడి క్రీ.శ.1517 లో సహజమరణం పొందాడు.

## 1.35 ఇబ్రహింలోడి (1517 –1526): ఢిల్లీ సుల్తానత్ వంశ పతనం


సికిందర్ లోడి మరణానంతరం జేష్ఠ కుమారుడు ఇబ్రహిం ప్రభువుల ఆమోదంతో క్రీ.శ 1517లో ఇబ్రహీం షా అనే బిరుదుతో ఢిల్లీ సింహాసన మధిష్టించాడు. ఇబ్రహిం స్వతహాగా అసమర్ధుడు, అనుమాన స్వభావం కలవాడు. దానితో నిరంకుశ రాజరిక వ్యవస్థ ద్వార అందరిని తన అదుపులో ఉంచుకోవాలని అనేక ఆంక్షలు విధించాడు. సర్దారులు, సామాన్యులందరూకూడా తన ఎదుట నిలబడే మాట్లాడాలని, శిరస్సు వంచి మాట్లాడాలని ఆదేశాలు జారిచేసి, ఎదిరించిన వారిని క్రూరంగా శిక్షించాడు. దీనితో సర్దారులలో అలజడి ప్రారంభమయింది.


ఇబ్రహీంలోడి దౌర్జన్యాలు ఎక్కువవడంతో పంజాబ్ పాలకుడయిన దౌలత్‌ఖాన్, ఇబ్రహీం పినతండ్రి ఆలంఖాన్ లోడిలు కాబూల్ పాలకుడయిన బాబర్‌ను భారతదేశంపై దండెత్తవలసిందిగా ఆహ్వానించారు. దీనితో బాబర్ ఇబ్రహింలోడీ పై దండెత్తి, 1526 సంగలో పానిపట్ దగ్గర జరిగిన యుద్ధంలో ఓడించి, వధించెను. దీనితో బాబర్ భారతదేశ పాలకుడయి ఢిల్లీ వంశాన్ని అంతంచేసి, మొగల్ వంశమునకు శ్రీకారం చుట్టెను. యుద్ధంలో వధించబడిన మొదటి సుల్తాన్‌గా ఇబ్రహిం లోడి చరిత్రలో నిలిచిపోయాడు.

## 1.36 ఉపయుక్త గ్రంథాలు :


1. Iswari Prasad : History of Medieval India from 647 to 1526 A.D
2. Majumdar, RC : History and Culture of the Indian People
3. Mehta, J.C : Advanced Study in the History of Medieval India,
4. Pannikkar K.M. : A Survey of India
5. Qureshi, I.H : The Administration of the Sultanate of Delhi
6. Srivastsava, A.L. : Sultanate of Delhi
7. Tarachand : Influence of Islam on Indian Culture
8. Yousuf Hussain : Glimpses of Indian Culture
9. వారణాసి యశోదాదేవి, బి.యస్.యల్. హనుమంతరావు : భారతదేశ చరిత్ర సంస్కృతి ప్రథమ భాగం, తెలుగు అకాడమి ప్రచురణ.


బి. గంగాధర్


ALLAUDDIN KHILJI
EMPIRE
1315 A.D
QUNDUZ
AFGHANISTAN
GHOR
GHAZNI
KASHMIR
PESHAWAR
KANDAHAR
MONGOLS
SIALKOT
BHERA
KANGARA
TIBET
JALANDAR
DEPALPUR
KALAT
MULTAN
BALUCHISTAN
DELHI
AMAROHA
NEPAL
BHAKKAR
JAISALMER
AJMIR
LUCKNOW
AYODHYA
AMARKOT
CHITTOR
GWALIOR
KAMA
THATTA
VASSALS
CHANDERI
PATNA
GAYA
UJJAIN
BHILSA
BAGLANA
DHAR
JABALPUR
BENGAL
KATHIA-WAR
ASIRGARH
ELLICHPUR
JAJNAGAR
DAMAN
YADAVAS
TELINGANA
ORISSA
BOMBAY
CHAUL
KAKATIYAS
DEOGIRI
INDEPEDENT
DABHOL
WARANGAL
SEMI
ARABIAN SEA
BAY OF BANGAL
GOA
HOYASALAS
KAMPILI
CALICUT
PANDYA
CEYLON
INDIAN OCEAN


EMPIRE OF
MAHAMMAD-BIN-
TUGHLUQ
1350 A.D
AFGHANISTAN
KASHMIR
KABUL
GHAZNI
MONGOLS
KANDHA
-HAR
SRINAGAR
SIALKOT
LAHORE
KANGARA
MULTAN
DIPALPUR
BARHIND
KALAT
UCH
HISAR
SAMBHAL
TIRHUT
DELHI
TIBET
NAGAUR
INDEPENDENT
AJMER
JALOR
THATTA
CHITTOR
GUJARAT
UJJAIN
GWALIOR
CHANDERI
ALLAHABAD
KHAJURAHO
BHILSA
PATNA
GAYA
LAKHANAUTI
BENGAL
KAMA
RUPA
SATGAON
SORATH
SOMA
NATH
ASIRGARH
ILLICHPUR
ORISSA
JAJNAGAR
PURI
DAULTABAD
THANA
BOMBAY
CHAUL
POONA
BAHAMANI KING DOM (1347)
WARANGAL
KAMPILI
INDEPENDENT
GOA
BAY
OF
BANGAL
ARABIAN
SEA
VIJAYANAGAR
EMPIRE
DWARA
SAMUDRA
MALABAR
TANJORE
MADURAI
HOYASALAS
CEYLON
BOUNDARY OF TH
EMPIRE
TERRITORY
INHERITED
INDIAN OCEAN

**పాఠము - 2**

## ఢిల్లీ సుల్తానత్ పతనానికి కారణములు

**2.1 లక్ష్యం**

**2.2 ఉపోద్ఘాతము**

**2.3 ఢిల్లీ చక్రవర్తుల నిరంకుశ పరిపాలన విధానము**

**2.4 చిహాల్ ఘనీ ఆధిపత్యం**

**2.5 తైమూర్ దండయాత్ర**

**2.6 మంగోళుల దండయాత్రలు**

**2.7 సయ్యద్ - లోడి వంశపాలకుల బలహీన పరిపాలన**

**2.8 బాబర్ దండయాత్ర**

**2.9 సారాంశము**

**2.10 విద్యార్థుల అవగాహనకు ప్రశ్నలు**

**2.11 ఉపయుక్త గ్రంథాలు**

### 2.1 లక్ష్యం

1206లో ఐబక్‌చే ప్రసాదించబడిన ఢిల్లీ సుల్తానత్ 1526లో పతనమయ్యింది. అందుకు గల కారణాలను విశ్లేషించడమే ఈ పాఠం ప్రధానలక్ష్యం.

### 2.2 ఉపోద్ఘాతము

బానిస వంశ పాలకుడయిన కుతుబ్-ఉద్-దీన్ ఐబక్‌చే 1206లో ప్రారంభించబడిన ఢిల్లీ సుల్తానేట్ వంశము అదే వంశమునకు చెందిన ఇల్ టుట్ మిష్, బాల్బన్‌లచే పటిష్టం చేయబడింది. తర్వాత ఢిల్లీ సుల్తానత్ ను పాలించిన ఖిల్జీ వంశానికి చెందిన అల్లావుద్దీన్ ఖిల్జి కాలంలో అత్యున్నత స్థాయికి చేరి, ఫిరోజ్-షా-ఖిల్జీ కాలం వరకు కొనసాగింది. అయితే తుఘ్లక్ వంశానికి చెందిన మహ్మద్ బీన్ తుఘ్లక్ ప్రవేశపెట్టిన వివిధ వినూత్న సంస్కరణలతో పతనం ప్రారంభమయి, లోడి వంశస్థుడయిన ఇబ్రహీంలోడి, జలాలుద్దీన్ మహ్మద్ బాబర్ చేతిలో మొదటి పానిపట్ యుద్ధంలో 1526లో ఓడిపోవడంతో ఢిల్లీ సుల్తానత్ వంశము భారతదేశంలో అంతము అయింది. ఈ సామ్రాజ్యపతనానికి అనేక కారణములున్నాయి. వాటిలో ముఖ్యమైనవి.

## 2.3 ఢిల్లీ చక్రవర్తుల నిరంకుశ పరిపాలన విధానము

ఢిల్లీ సుల్తానుల పాలన, అధికారాలు అన్నీ చక్రవర్తి చేతిలో కేంద్రీకృతమైనాయి. ప్రభుత్వ సామర్థ్యం సుల్తాన్ సైనిక బలంపై ఆధారపడి ఉండేది. బలమైన చక్రవర్తులు పాలించినంతకాలం శాంతి భద్రతలకు ముప్పు వాటిల్లలేదు. కాని బలహీన చక్రవర్తులు అధికారం చేపట్టడంతో అనేక సమస్యలు ఉత్పన్నమయి పతనం ప్రారంభమయ్యింది. ముస్లిం పాలకులు అధిక జనాభా వున్న హిందువులను ముస్లింలలో కలిపి ఒక జాతిగా నిర్మించలేకపోయారు. దానికి బదులుగా సంకుచిత మత విధానంతో హిందువులను, హిందూదేవాలయాలను ధ్వంసం చేయడంతో హిందువులు ఢిల్లీ సుల్తానత్ పాలనకు వ్యతిరేకంగా మారారు.

హిందూ సాంప్రదాయంలాగే ఇస్లాం మతంలో జ్యేష్ఠ పుత్రుడే వారసత్వ పాలకుడు అనే వారసత్వచట్టం లేక పోవడం కూడ ఢిల్లీ సుల్తానేట్ సామ్రాజ్యం పతనంనకు మరొక కారణమయ్యెను, దానితో ప్రతి సుల్తాన్ మరణానంతరం సుల్తాన్ కుమారులు, సామంతులు, ప్రభువులు వారసత్వం కొరకు పోరాడే బలవంతుడే హక్కు దారుడు అనే విధంగా మారి, అనేక వారసత్వ యుద్ధాలు జరిగి ఢిల్లీ సామ్రాజ్యం బలహీనపడింది. సుల్తాన్ సైన్యం వివిధ వర్గాలుగా విడిపోయింది.

## 2.4 చిహాల్ ఘనీ ఆధిపత్యం

ఢిల్లీ సామ్రాజ్యం బలహీనమవడానికి మరొక కారణం ఇల్ టూట్ మిష్ కాలంలో ఆవిర్భవించిన చిహల్ఘనీ 40 మంది సర్ధారుల కూటమి ఏర్పాటు. తన స్ధానాన్ని సుస్ధిరం చేసుకోవడానికి మరియు ఢిల్లీ సుల్తానత్ స్ధాపనకు కారకులయిన కొంతమంది సర్ధారులను సంతృప్తి పరచడానికి ఏర్పాటుచేసిన ఈ కూటమి తర్వాత కాలంలో స్వార్ధ బుద్దితో సుల్తానులను సైతం తమ గుప్పెట్లో ఉంచుకొనేస్థాయికి ఎదిగింది. అందులో భాగంగా సుల్తానా రజియాను పదవీచ్యుతురాలని చేసింది. దానితో చక్రవర్తులు, చక్రవర్తి సైన్యం బలహీనమై ఢిల్లీ సుల్తానత్ సామ్రాజ్యమనుగడ ప్రశ్నార్ధకమయింది. అయితే దీని నాయకుడయిన బాల్బన్ ఎంతో చాకచక్యంతో దీన్ని అంత మొందించడంతో కొంతవరకు ఈ సామ్రాజ్యం ఊరట పొందింది.

తుఘ్లక్ వంశీయుడయిన మహ్మద్బీన్ తుఘ్లక్ ప్రయోగాత్మకంగా చేపట్టిన రాజధాని మార్పిడి, రాగి నాణెముల ముద్రణ లాంటి సంస్కరణలు ఆర్ధిక, సైనిక రంగాలు కుదేలయి అనేక తిరుగుబాట్లకు దారి తీసి ఢిల్లీ సామ్రాజ్య బలహీనత బహిర్గతమయ్యింది.

ఢిల్లీ సుల్తానత్ వంశం పతిష్టతకు, ఉన్నత స్ధితికి చేరుకోవడానికి అల్లావుద్దీన్ దండయాత్రలు, సంస్కరణలు ప్రధానకారణం అనేది సత్యం. అయితే అతని సామ్రాజ్య కాంక్షకు అనేక హిందూ దేశాలు స్వాతంత్ర్యం కోల్పోయి తీవ్ర నిరాశ, తీవ్ర కోపంతో సమయం కోసం వేచి వున్నాయి. అలాంటి సందర్భములో బలహీన చక్రవర్తులు సింహాసన మధిష్టించడంతో వారి సామ్రాజ్యంలో తిరుగుబాట్లు దేశం నలుమూలలా చెలరేగెను. అందులో భాగంగానే దక్షిణ భారతదేశంలో హిందూ రాజ్య స్ధాపన, ఉత్తరభారత దేశంలో రాజపుత్రులు విజృంభణ చేయడంతో ఢిల్లీ సుల్తానేట్ వంశం పతనం ప్రారంభమయ్యెను.

ఢిల్లీ సామ్రాజ్యం బలహీనపడడానికి మరొక కారణం తుఘ్లక్ వంశ పాలకుడు ఫిరోజ్ షా తుఘ్లక్

మరియు అతని సంస్కరణలు. దయార్థ్రహృదయంతో సైనిక సర్దారులకు జీగీర్‌లనివ్వడం, వారు తిరుగుబాట్లకు పాల్పడినప్పుడు వాటిని సమర్థవంతంగా అణచలేకపోవడం ఫిరోజ్‌షా తప్పిదం. అందునే మహ్మద్‌బీన్ తుఘ్లక్ కాలంలో ప్రారంభమయిన తిరుగబాట్లు ఇతని కాలంలో మరింత బలోపేతమయ్యెను. ఇతని బానిస విధానం కూడ ఆర్థిక రంగంతోపాటు, శాంతి భద్రతల రంగాన్ని నిర్వీర్యం చేసింది. అదేవిధంగా ఇతని మత దురహంకారము కూడా హిందువులను సుల్తానత్ పాలనకు దూరం చేసింది.

## 2.5 తైమూర్ దండయాత్ర

ఉభయ తుఘ్లక్ ల విధానాలలో నాటికే పతనం ప్రారంభమయిన ఢిల్లీ సామ్రాజ్యంపై 1398వ సంవత్సరంలో తైమూర్ జరిపిన దండయాత్ర మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్లయ్యెను. దీనితో ఢిల్లీ సుల్తాన్‌ల సైనిక బలహీనత బహిర్గతం కావడమే గాక ఆర్థిక వ్యవస్థ చిన్నా భిన్నమై వ్యవసాయం, వ్యాపారం తీవ్రంగా నష్టపోయాయి. దాదాపు 82,000 సైన్యంతో ఢిల్లీపై కాలుమోపిన తైమూర్ సంపదలకు నిలయంగా ఉన్న వందలాది దేవాలయాలను నేలమట్టంచేసి, భారతదేశానికి ఏ విదేశీయుడు చేయని విపరీత నష్టాన్ని చేకూర్చి ఢిల్లీ సుల్తానుల సామ్రాజ్య పునాదులనే కదిలించివేశాడు.

## 2.6 మంగోళుల దండయాత్రలు

ఢిల్లీ సుల్తానేట్ వంశ స్థాపన నుంచి కూడా మధ్య ఆసియా వీరులు మంగోళులు నిరంతరం చేసిన దండయాత్రలు కూడ ఈ వంశ పతనానికి ప్రముఖ కారణమని చెప్పవచ్చు. వారి దండయాత్రల కొరకు అప్రమత్తంగా ఉన్న ఢిల్లీ సుల్తానులు సరిహద్దు ప్రాంతాలలో నిరంతరం సైన్యాన్ని ఉంచాల్సి రావడంతో వారు మిగతా ప్రాంతాన్ని నిర్లక్ష్యం చేయాల్సి వచ్చింది. అంతరంగిక శాంతి భద్రతల నిర్వహణ విషయంలో వీరు శ్రద్ధ వహించక పోవడానికి ప్రధాన కారణం వీరి దండయాత్రలనే చెప్పవచ్చును.

## 2.7 సయ్యద్ – లోడి వంశపాలకుల బలహీన పరిపాలన

ఢిల్లీ సుల్తానేట్ వంశ పతనానికి తైమూర్ దండయాత్ర అనంతరం సింహాసన మధిష్టించిన సయ్యద్, లోడి వంశపాలకుల సామర్థ్యంలోపం కారణం. నిజంగానే సయ్యద్ వంశపాలకులు బాల్బన్, అల్లావుద్దీన్ ఖిల్జీ లాంటి సమర్దులు అయి వున్నట్లయితే ఢిల్లీ సుల్తానత్ చరిత్ర మరో రకంగా ఉండేది. కాని దురదృష్టవశాత్తు వారిలో ఏ ఒక్కరు సమర్ధులు కాకపోవుటచే ఢిల్లీ సుల్తానేట్ వంశం పతనం కాక తప్పలేదు.

## 2.8 బాబర్ దండయాత్ర

అనేక కారణములతో సతమతమవుతూ అష్టకష్టాలలో కునారిల్లుతున్న ఢిల్లీ సుల్తానేట్ అంతరించడానికి కారణం బాబర్ దండయాత్ర. అటు తైమూర్ ఇటు చెంగజ్ ఖాన్ ల మిశ్రమ లక్షణాల మధ్య అసమానవీరులలోనే ఒకడుగా పేరు పొందిన జలాలుద్దీన్ మహ్మద్ బాబరు లాంటి వీరుని ఇబ్రహీం లోడి లాంటి అసమర్థులు ఎదుర్కొవడం శక్తికి మించిన పనే కాబట్టి ఢిల్లీ సుల్తానేట్ పానిపట్ యుద్ధంలో వీరునికి తలవంచక తప్పలేదు.

దీనితో భారతదేంలో ఢిల్లీ సుల్తానేట్ చరిత్ర ముగిసింది.

## 2.9 సారాంశము

కుతుబుద్దీన్ ఐబక్ 1206లో ఢిల్లీ లో స్వతంత్ర ముస్లిం రాజ్యాన్ని స్థాపించాడు. దీనిని బానిసవంశం అని లేదా ఢిల్లీ సుల్తానేట్ సామ్రాజ్యం అని అంటారు.

ఐబక్ మరణానంతరం ఆయన కుమారుడు ఆరామ్‌షా స్వల్ప కాలపాలన తర్వాత ఇల్‌టుట్ మిష్ ఢిల్లీ సుల్తాన్ గా బాధ్యతలు చేపట్టి అనేక దండయాత్రలు, సంస్కరణల ద్వారా ఢిల్లీ సుల్తానేట్ సామ్రాజ్య స్థాపకుడుగా ప్రసిద్ధికెక్కెను. రాజధాని ఆగ్రా నుండి ఢిల్లీకి మారింది ఈ కాలంలోనే.

* ఇల్‌టుట్ మిష్ మరణానంతరం సుల్తానా రజియా సింహాసనాన్నిధిరోహించి, మొదటి మహిళా పాలకురాలిగా ప్రసిద్ధికెక్కెను.

* సుల్తానా రజియా అనంతరం బానిస వంశ పాలకులలో సుప్రసిద్ధుడు బాల్బన్ క్రీ.శ. 1266 లో సింహాసన మధిష్టించి 1287 వరకు పాలించి, బానిస వంశాన్ని ఢిల్లీ సుల్తానేట్ వంశాన్ని బలోపేతం చేసి భవిష్యత్ మనుగడకు దారిని ఏర్పాటు చేసెను.

* బానిస వంశం అనంతరం ఖిల్జి వంశ పాలకులు ఢిల్లీ సుల్తానత్ వంశ పాలకులై దాన్ని పటిష్టం చేసిరి. అలాంటి వారిలో అల్లావుద్దీన్ ఖిల్జీ ముఖ్యుడుగా చెప్పవచ్చును. ఈయన ఖిల్జీ వంశంలోనే గాక ఢిల్లీ సుల్తానేట్ వంశంలోనే అగ్రగణ్యుడు. చారిత్రాత్మకంగా అల్లాఉద్దీన్ ఖిల్జీ చేపట్టిన దండయాత్రలు, పాలనా విభాగాలు, రెవిన్యూ విధానం, మార్కెటింగ్ సంస్కరణలు, సైనిక సంస్కరణలు అతనికి భారతదేశ చరిత్రలోనే గొప్ప స్థానాన్ని సాధించి పెట్టాయి. దీనితో ఢిల్లీ సుల్తానేట్ వంశం ఉన్నత స్థానానికి చేరుకుంది.

ఢిల్లీ సుల్తానేట్ పాలనలో మూడవ వంశం తుఘ్లక్ వంశము. వీరిలో ముఖ్యులు మహ్మద్‌బీన్ తుఘ్లక్, ఫిరోజ్ షా తుఘ్లక్. మహ్మద్ బీన్ తుఘ్లక్ వినూత్నంగా చేపట్టిన రాజధాని మార్పిడి, రాగినాణెముల ముద్రణ, ఆదాయం సమకూర్చదానికి సంపన్న ప్రాంతమయిన గంగా - యమున అంతర్వేదిలో పన్నుల పెంపు లాంటి సంస్కరణలు ప్రజలో మంచి అభిప్రాయాన్ని కల్పించలేకపోయాయి. అనేక తిరుగుబాట్లు చెలరేగి ఢిల్లీ సుల్తానేట్ వంశ పతనం ప్రారంభమయింది. ఫిరోజ్ షా తుఘ్లక్ (1351-88) కాలంలో చేపట్టిన విధానాలు సైతం ఢిల్లీ సుల్తానేట్ వంశ పతనానికి కారణమయి, అది శీఘ్రగతికి చేరింది. వీరికాలంలోనే తైమూర్ దండయాత్ర (1398) జరిగి భారతదేశం సైనికంగా, ఆర్థికంగా విపరీత నష్టం జరిగి ఢిల్లీ సుల్తానేట్ వంశపతనం ను ఖరారు చేసింది.

* తుఘ్లక్‌ల పాలన అనంతరం ఢిల్లీ సుల్తానేట్ వంశ పాలకులయిన సయ్యద్ వంశం, లోడి వంశ పాలకులు ఏ ఒక్కరు బలవంతులు కాకపోవడంతో ఢిల్లీ సుల్తానేట్ వంశపాలన భారతదేశంలో నామమాత్రమయి దేశమంతటా తిరుగుబాట్లు, ప్రజలలో అసంతృప్తి విలయతాండవం చేసెను. అలాంటి పరిస్థితులలో భారతదేశం సిరిసంపదలపై కన్నేసిన మధ్య ఆసియా వీరుడు బాబర్ 1526 సం॥లో దండెత్తి నామ మాత్రుడుగా ఉన్న ఇబ్రహింలోడీని ఓడించి, వధించి ఢిల్లీ సుల్తానేట్ వంశమును నిర్మూలించి, మొగల్ వంశపాలనకు భారతదేశంలో శ్రీకారం చుట్టెను.

## 2.10 విద్యార్థుల అవగాహనకు ప్రశ్నలు

1. కుతుబుద్దీన్ ఐబక్ ఏ పాలకునికి బానిస, ఆయన పేరేమిటి?
2. కుతుబ్ మీనార్ నిర్మాణాన్ని ఎవరు ప్రారంభించారు, ఎవరు నిర్మాణాన్ని పూర్తిచేశారు?
3. చిహల్ ఘనీ అనగా ఏమిటి ?
4. మాలిక్ చజ్జూ ఎవరు?
5. అమీర్ ఖుస్రూ రచించిన గ్రంథము ఏది?
6. ఘాజీ మాలిక్ గా పిలువబడ్డ ఢిల్లీ సుల్తాన్ ఎవరు?
7. మహ్మద్ బీన్ తుఘ్లక్ అసలు పేరు ఏమిటి ?
8. సుల్తాన్‌పూర్ గా మార్చబడిన దక్షిణ భారతదేశ పట్టణం ఏది?
9. దివాన్–ఇ–కోహీ అనే వ్యవసాయ శాఖను ఏర్పాటుచేసిన ఢిల్లీ సుల్తాన్ ఎవరు?
10. తైమూర్ 1398లో భారతదేశంపై దండెత్తిన నాడు ఢిల్లీ సుల్తాన్ ఎవరు?

## మాదిరి ప్రశ్నలు

### ఎ) వ్యాసరూప ప్రశ్నలు

1. ఇల్ టుట్ మిష్ సాధించిన విజయాలను తెల్పండి?
2. బానిసవంశపాలకులలో బాల్బన్ గొప్పవాడు ఎట్లు ? వివరించుము?
3. అల్లావుద్దీన్ ఖల్జి ఢిల్లీ సుల్తానత్ వంశపాలకులలో గొప్పవాడు ? ఎట్లు?
4. మహ్మద్ బీన్ తుఘ్లక్ సంస్కరణలను వివరించండి ?
5. ఢిల్లీ సుల్తానత్ సామ్రాజ్య పతనమునకు గల కారణములను వివరించండి?

### బి) లఘుప్రశ్నలు

1. కుతుబుద్దీన్ ఐబక్, 2) సుల్తానా రజియా, 3) చిహాల్‌ఘనీ, 4) ఫిరోజ్ షా తుఘ్లక్, 5) ఘయాజుద్దీన్ తుఘ్లక్
6) ఇబ్రహిం లోడి, 7) కుతుబ్‌మీనార్, 8) తైమూర్ దండయాత్రలు

### సి) క్రింది ఖాళీలను పూరింపుము

1) లక్‌బక్ష్, మెహ్‌రౌలి తో సంబందమున్న సుల్తాన్ ...................
2) చౌగాన్ తో సంబంధమున్న సుల్తాన్ ...............
3) ఇక్తాలను ప్రవేశపెట్టిన సుల్తాన్..............
4) చిహల్ ఘనీ అనగా...............
5) ఛెంఘీజ్ ఖాన్ ఏ సుల్తాన్ కాలంలో భారతదేశంపై దండెత్తెను...............
6) రజియా సుల్తానా సైన్యాధికారిగా నియమించిన అభిసీనియాకు చెందిన బానిస.........

7) Sizda, Paibos లు అనగా ...............

8) బాల్బన్ కొలువులోని ఆస్థాన చరిత్రకారుడు...........

9) అల్లావుద్దీన్ అసలు పేరేమిటి?.............

10) అల్లావుద్దీన్ గుజరాత్ దండయాత్రలో లభించిన ఆణిముత్యం ఎవరు............

11) మాలిక్ జహాన్ గా పేరొందిన హిందూ రాణి ఎవరు?..............

12) జౌహర్........... అనగా............

13) అల్లావుద్దీన్ దక్కన్ దండయాత్రలో ప్రధానపాత్ర పోషించిన సైన్యాధికారి.....

14) అజ్మీర్‌లోని మొయినుద్దీన్ చిస్తీ దర్గాను సందర్శించిన మొదటి సుల్తాన్.........

15) మహ్మద్‌బిన్ తుఘ్లక్ దోఆబ్‌లో విధించిన కొత్త పన్నులు ఏవి?

16) లోడి వంశ స్థాపకుడు.....

17) ఆగ్రా నిర్మించిన సుల్తాన్ ఎవరు...........

18) బాబర్ పానిపట్ యుద్ధంలో ఓడించిన ఢిల్లీ సుల్తాన్.............

## బి) జతపరుచుము

| | | |
|---|---|---|
| I. 1) బానిసవంశం | (     ) | ఎ) బహలాల్ లోడి |
| 2) ఖిల్జీ వంశం | (     ) | బి) సయ్యద్ ఖిజిర్‌ఖాన్ |
| 3) తుఘ్లక్ వంశం | (     ) | సి) ఘియాజుద్దీన్ తుఘ్లక్ |
| 4) సయ్యద్ వంశము | (     ) | డి) జలాలుద్దీన్ ఖిల్జీ |
| 5) లోడి వంశము | (     ) | ఇ) కుతుబుద్దీన్ ఐబక్ |

| | | |
|---|---|---|
| II.1) బానిస వంశం | (     ) | ఎ) 1451 – 1526 |
| 2) ఖిల్జీ వంశం | (     ) | బి) 1414   1451 |
| 3) తుఘ్లక్ వంశం | (     ) | సి) 1320 – 1414 |
| 4) సయ్యద్ వంశం | (     ) | డి) 1290 – 1320 |
| 5) లోడీ వంశం | (     ) | ఇ) 1206 – 1290 |

| | | |
|---|---|---|
| III. 1) కుతుబ్ ఉద్దీన్ ఐబక్ | (     ) | ఎ) తైమూర్ |
| 2) సికిందర్ లోతి | (     ) | బి) ఫిరోజాబాద్ |
| 3) అల్లావుద్దీన్ | (     ) | సి) దివాన్–ఇ–ముస్తక్ రాజ్ |
| 4) ఫిరోజ్ షా | (     ) | డి) ఆగ్రా |
| 5) నసీరుద్దీన్ | (     ) | ఇ) కుతుబ్ మీనార్ |

| | | |
|---|---|---|
| Iv 1) ఖరజ్ | (     ) | ఎ) భూమిశిస్తు |

| | | |
|---|---|---|
| 2) షర్బ్ | (   ) | బి) నీటిపన్ను |
| 3) జఖత్ | (   ) | సి) బీదల సహాయం సంపన్న ముస్లింల పన్ను |
| 4) జిజియా | (   ) | డి) హిందువుల పై పన్ను |
| 5) చారి | (   ) | ఇ) పశుగ్రాసం పన్ను |

## 2.11 ఉపయుక్త గ్రంథాలు


1. Iswari Prasad : History of Medieval India from 647 to 1526 A.D
2. Majumdar, RC : History and Culture of the Indian People
3. Mehta, J.C : Advanced Study in the History of Medieval India,
4. Pannikkar K.M. : A Survey of India
5. Qureshi, I.H : The Administration of the Sultanate of Delhi
6. Srivastsava, A.L. : Sultanate of Delhi
7. Tarachand : Influence of Islam on Indian Culture
8. Yousuf Hussain : Glimpses of Indian Culture
9. వారణాసి యశోదాదేవి, బి.యస్.యల్. హనుమంతరావు : భారతదేశ చరిత్ర సంస్కృతి ప్రథమ భాగం, తెలుగు అకాడమి ప్రచురణ.


**బి. గంగాధర్**

**పాఠము - 3**

# ఢిల్లీ సుల్తానుల పరిపాలనా వ్యవస్థ

**విషయక్రమం**


**3.0. లక్ష్యాలు**

**3.1. పాఠ్యాంశ పరిచయం**

**3.2. పరిపాలన**

**3.2.1. కేంద్రప్రభుత్వం - సుల్తాన్**

**3.2.2. మంత్రిమండలి**

**3.2.3. పరిపాలన విభాగాలు**

**3.3 భూమిశిస్తు విధానము.**

**3.4. సైనిక వ్యవస్థ.**

**3.5. న్యాయ వ్యవస్థ**

**3.6. సారాంశము**

**3.7. అవగాహనకు ప్రశ్నలు**

**3.8. మాదిరి ప్రశ్నావళి**

**3.8.1. వ్యాసరూప ప్రశ్నలు**

**3.8.2 లఘు ప్రశ్నలు**

**3.8.3 బహులైచ్ఛిక ప్రశ్నలు**

**3.8.4. జతపరుచు ప్రశ్నలు**

**3.9. ఉపయుక్తగ్రంథాలు**


## 3.0. లక్ష్యాలు

**ఈ పాఠ్యాంశం చదివిన తర్వాత విద్యార్థులు**

* ఢిల్లీ సుల్తాన్‌ల అధికారాలు, కేంద్రప్రభుత్వం పనితీరు
* ఢిల్లీ సుల్తాన్ ల మంత్రిమండలి విధులు, పనితీరు
* పరిపాలన సౌలభ్యం కొరకు విభజించిన పాలనా విభాగాలు
* ఢిల్లీ సుల్తానేట్ పరిపాలనలో వివిధ భూమిశిస్తు విధానాలు
* ఢిల్లీ పాలకుల సైనిక వ్యవస్థ నిర్మాణం, దాని పనితీరు.
* ఢిల్లీ సుల్తానేట్ పాలకుల న్యాయవ్యవస్థ, వాటి పనితీరును తెలుసుకుంటారు.

## 3.1. పాఠ్యాంశ పరిచయము

ఢిల్లీ సుల్తానుల సామ్రాజ్యం సుమారు మూడు శతాబ్దాలపాటు భారతదేశంలో కొనసాగింది. సుల్తానత్ పాలకులు అనేక దండయాత్రలతో ఉత్తర భారతదేశాన్ని యావత్తు మరియు దక్షిణ భారతదేశంలో కొంత భాగాన్ని ఆక్రమించుకొని రాజకీయ ఐక్యతకు పరోక్షంగా దోహదపడ్డారు. అంతేగాకుండా సామ్రాజ్య సుస్థిరతకు కూడా పూనుకొని అనేక పాలన సంస్కరణల ద్వారా పాలనా సుస్థిరతకు తమ వంతు కృషి చేశారు. అందువలననే మొదటి మహ్మదీయ రాజ్య స్థాపకులుగా భారతీయుల మనస్సును చూరకొనడంలో కొంతవరకు సఫలం అయ్యారనే చెప్పవచ్చు. భారతదేశ సిరిసంపదలు, ఇస్లాం మత వ్యాప్తి కొరకై అడుగు పెట్టినప్పటికి, భారతదేశ పాలకులుగా స్థిరపడాలనే నిర్ణయం కూడా వారు పాలన పట్ల శ్రద్ధ వహించడానికి కారణమయ్యెను. ఇల్‌టుట్‌మిష్ చే ప్రారంభమయిన సంస్కరణల పరంపర బాల్బన్ అల్లావుద్దీన్ ఖిల్జీ, ఫిరోజ్ షా తుఘ్లక్, సికిందర్ లోడీలు కొనసాగించడంతో పాలన సామర్థ్యం కుదుటపడింది. మహ్మద్‌బిన్ తుఘ్లక్ చేపట్టిన ప్రయోగాత్మక, వినూత్నమైన సంస్కరణలు నేటికిని చర్చనీయంగా వుంటాయి. అల్లావుద్దీన్ చేపట్టిన మార్కెట్ సంస్కరణలు సైనిక మరియు భూమిశిస్తు సంస్కరణలు ఆయనకు భారతదేశ చరిత్రలో చిరస్మరణీయమైన స్థానాన్ని తెచ్చిపెట్టడమే గాక తర్వాతి కాలంలో షేర్షా, అక్బర్ లాంటి వారికి ఆదర్శంగా నిలిచాయి. నేటికిని అల్లావుద్దీన్ సంస్కరణలు భారతీయులకు ఆదర్శంగా వుంటాయి అనడం లో ఆశ్చర్యం లేదేమో అనిపిస్తుంది.

సుల్తానేట్ పాలకులు అందరూ సుల్తాన్ ప్రతినిదులు (ఖలీఫా) గా వ్యవహరించి నిఖ్ఖచ్చిగా ఇస్లాం సాంప్రదాయాలను పాటించారు. అయితే అల్లావుద్దీన్ ఖిల్జీ, కుతుబుద్దీన్ ఐబక్ లాంటి వారు దీనికి మినహాయింపు అత్యధిక జనాభా, స్థానికులయిన హిందూ ప్రజల మనోభావాలను గుర్తించకపోవడం, వారిని ప్రభుత్వంలో భాగస్వామ్యం కల్పించకపోవడం చాలా ముఖ్యమైన అంశము.

## 3.2 పరిపాలనా సంస్కరణలు :

## సుల్తానుల పరిపాలనలోని ముఖ్యాంశాలు

### 3.2.1 కేంద్ర ప్రభుత్వం – సుల్తాన్ :

సుల్తానుల కాలంనాటి పరిపాలన కేంద్రీకృతమైనది. వారి ఆధీనంలోని ప్రాంతానికి సుల్తాన్ సర్వోన్నత అధికారి. అన్ని అధికారాలు అతనిలో కేంద్రీకరించబడియుండేవి. అతని ఇష్టమే చట్టం అతని ఆజ్ఞలను శిరసావహించుట ప్రతివారి కర్తవ్యం. అయితే సుల్తాన్ వ్యక్తిగత సామర్థ్యాల మీద వారి అధికారాలు ఆధారపడి ఉండేవి. సుల్తాన్ మరణించిన తర్వాత జ్యేష్ఠ కుమారుడు అతనికి వారసుడని నిర్ణయించే సాంప్రదాయం కాని, చట్టంకాని ఆరోజుల్లో లేవు. బలవంతుడే హక్కుదారుడు అనే సూత్రాన్ని పాటించారు. ప్రజలందరిని ఇస్లాం మతంలోనికి (దార్–ఉల్–హర్బ్ నుంచి దార్–ఉల్ ఇస్లాం) మార్చడం సుల్తాన్ లక్ష్యం. సుల్తాన్ పరిపాలన అతని సైనిక శక్తిపైనే ఆధారపడి ఉండేది. ఢిల్లీ సుల్తాన్ ఆస్థానం ఆడంబరాలతో వైభవోపేతంగా విలసిల్లి ప్రసిద్ధమయింది.

### 3.2.2 మంత్రిమండలి :

"ధైర్యవంతునికి ఆయుధం తెలివిగల రాజుకు మంత్రులు అవసరం" అనే అరబ్బీ నానుడి ఢిల్లీ సుల్తాన్‌లకు చక్కగా వర్తిస్తుంది. పరిపాలనలో సలహా ఇవ్వడానికి మంత్రిమండలి సభ్యులను నియమించుకున్నారు. వారందరూ కూడ సుల్తాన్ చే నియమింపబడి ఆయన ఆశీస్సులు ఉన్నంతవరకే పదవిలో కొనసాగుతారు. అందువలననే చరిత్రకారులు వీరిని కార్యదర్శులుగా అభివర్ణించిరి. అయితే మంత్రులు సుల్తాన్‌కు సలహాలనిచ్చి పరిపాలనలో తోడ్పడేవారు. కాని వారి సలహాలను తప్పకుండ పాటించవలసిన అవసరం సుల్తాన్‌కు లేదు. ఆనాటి పరిపాలనతో ముఖ్య పాత్ర వహించిన వారిలో ముఖ్యులు.

1. వజీల్ – ప్రధానమంత్రి – ప్రజలకు సుల్తాన్‌కు మధ్య వారధిలాంటివాడు. మంత్రివర్గంలో అతిముఖ్యుడు. సాధారణంగా సుల్తాన్ తన బంధువులను అత్యంత సన్నిహితులను ఈ పదవిలో నియమించుకునేవారు.
2. దివాన్ – ఇ– రిసాలత్ – విదేశాంగ మంత్రి
3. సదర్ – ఉస్ – సదర్ – ఇస్లాం మత వ్యవహారాలు చూసుకునే మంత్రి
4. దివాన్ – ఇ– ఇన్షా – రాజరికంనకు సంబంధించి ఉత్తర ప్రత్యుత్తరాల మంత్రి. వివిధ రాజ్యాలలో కొనసాగే వ్యవహారాలను చూసుకోవాల్సి ఉంది.
5. అరీజ్ – ఇ – మమాలిక్– రక్షణ శాఖమంత్రి. సైనికుల మీద పూర్తి పరిపాలన అధికారాలు సైనిక నియామకం వారి జీతాల నిర్ణయం వారికి అవసరమయిన యుద్ధ సామాగ్రిని సమకూర్చడం మొదలగు విధులు నిర్వర్తించేవాడు.
6. దివాన్–ఇ– ఖాజా : న్యాయవ్యవహారాల మంత్రి.
7. వకీల్ – ఇ – దర్ : అంత:పుర వ్యవహారాల మంత్రి. సుల్తాన్‌ను కలవడానికి ఈయన అనుమతి పొందాల్సివుంది.
8. బరీద్– ఇ – ముమాలిక్ – వార్తా విభాగానికి అధిపతి.

### 3.2.3 పరిపాలనా విభాగాలు

పరిపాలన సౌలభ్యంకొరకు ఢిల్లీ సుల్తానులు తమ సామ్రాజ్యాన్ని వివిధ విభాగాలుగా విభజించి, వాటిపై అధికారులను నియమించిరి. వాటిలో ముఖ్యమైనది:

**ఇక్తాలు :**

కేంద్రప్రభుత్వాన్ని వివిధ ఇక్తాలు గా విభజించి వాటిపై ఇక్తాదార్‌లను అధికారిగా నియమించారు. ఇవి నేటి రాష్ట్రాలతో పోల్చవచ్చును. ఇది కేంద్ర ప్రభుత్వానికి నమూనా. రాష్ట్రస్థాయిలో ఇక్తాదార్ పరిపాలన వ్యవస్థకు సైన్యానికి కూడ అధిపతి. సుల్తాన్ మాదిరే ఇక్తాదార్ .వలీ కూడ దర్బార్‌ను నిర్వహించేవాడు. ఇక్తాల సంఖ్య సుల్తాన్ ఇష్ట ప్రకారం వుండేది. ఇక్తాలను తిరిగి షిక్‌లుగా విభజించారు. వీటిపై అధికారి షిక్‌దార్. షిక్‌లను తిరిగి పరగణాలుగా విభజించి వాటిని ఫౌజ్‌దార్, అమీల్ ముష్రిల్ కానుంగోల ఆధీనంలో ఉంచారు. ఢిల్లీ సుల్తానేట్ పరిపాలనతో చివరి విభాగం గ్రామాలు వీటిని మాత్రం చౌదరి, పట్వారి, ముఖద్దమ్ మరియు చౌకీదార్‌ల సంరక్షణలో ఉంచారు.

## 3.3 భూమిశిస్తు విధానము

ఢిల్లీ సుల్తానుల కాలంలో భూమిశిస్తు విధానం ఒకేవిధంగా లేదని చెప్పవచ్చు. అయితే వీరికాలంలో కూడ ప్రభుత్వ ప్రధాన ఆదాయం భూమిశిస్తు అనడంలో సందేహం లేదు. భూమిశిస్తు సంస్కరణలలో అల్లావుద్దీన్ ప్రత్యేకశ్రద్ధ కనబరిచి భూమిని సర్వే చేయించి పంట దిగుమతిని అంచనా వేయడానికి ముస్త్రఖుజ్ లను నియమించాడు. అధికారుల జీతాలను పెంచి అవినీతిని అరికట్టాలని భావించారు. జాగీర్దారి విధానం, ప్రభువర్గం అనుభవించే ఈనామ్‌లను రద్దుచేసి భూమిశిస్తు పంటలో 1/2 భాగంగా నిర్ణయించెను. కాని జాగీర్దారి విధానం ను ఫిరోజ్‌షా తుఘ్లక్ తిరిగి పునరుద్ధరించెను.

భూమిశిస్తు తో పాటు సుల్తాన్ మరికొన్ని పన్నులను కూడ వసూలు చేసెను. అవి జకత్, ఖరజ్, ఖమ్స్, జిజియా.

**జకత్ :**

తోటి మహ్మదీయుల సంక్షేమం కోసం చెల్లించే మతపన్ను జకత్. ప్రతి మహ్మదీయుడు తనకున్న ఆస్తి లేక ఆదాయంలో 2 1/2 శాతాన్ని జకత్ గా చెల్లించేవారు ఖురాన్‌లోని షరియత్ ఆచారాలలో భాగాలయిన బీదలపట్ల లేక తోటి మానవులపట్ల కరుణ కలిగివుండాలనే ఆలోచనలో భాగమే ఈ జకత్.

**ఖరజ్ :**

ఇది వ్యవసాయ భూమిపై విధించే పన్ను. ఉత్పత్తిలో 1/10 నుంచి 1/2 వరకు సుల్తాన్ పాలకులు వసూలుచేశారు. ధనరూపంగా ధాన్యరూపంగా దీనిని వసూలు చేసేవారు. సాధారణంగా మహమ్మదీయేతరులు నుంచి ఈ పన్ను వసూలు చేసేవారు.

**ఖమ్స్**

ఇది ఉత్పత్తిలో 1/5 వంతుగా వసూలు చేసేవారు. యుద్ధకాలంలో సేకరించిన దోపిడి సంపద నుంచి ఈ పన్నును సుల్తాన్ పాలకులు వసూలు చేశారు. అల్లావుద్దీన్ ఖిల్జీ కాలంలో 1/4 వంతును వసూలు చేశారు.

**జిజియా**

జిజియా అనేది మతపరమైన పన్ను ఇది తలపన్ను లేదా పోల్ టాక్స్‌గా కూడ ప్రసిద్ధికెక్కింది. ముస్లిం పాలకులు ఇతర మతస్థులపై బలవంతంగా విధించిన పన్ను.

పై వాటితోపాటు ఢిల్లీ సుల్తానేట్ పాలకులు 'ఇక్తా వ్యవస్థ' ను ఏర్పాటు చేశారు. యుద్ధంలో జయించిన ఇక్తా ప్రాంతాలను జయించడానికి సహయపడిన సామంతులకు సుల్తాన్‌లు దానం చేసేవారు. ఆ ఇక్తాలను పొందిన వారినే ఇక్తాదార్ అనేవారు. ఈ ఇక్తాదారులు సుల్తాన్‌ల ప్రతినిధులుగా ఆయా ప్రాంతాలలో పరిపాలన సాగించారు. ఇందులో వారసత్వ చట్టం అమలులో వుండేది. దానితో భవిష్యత్తులో ఇక్తా దారులు మంచి సంపదను సంపాదించి బలవంతులుగా మారారు. వీరిలో కొంతమంది సుల్తానులు బలహీనంగా వున్నప్పుడు రాజకీయాలలో ముఖ్య పాత్ర వహించడం విశేషం.

## 3.4 సైనిక వ్యవస్థకు పటిష్టతకు తీసుకున్న చర్యలు

ఢిల్లీ సుల్తానుల సామర్థ్యం వారి సైనిక వ్యవస్థ మీదే ఆధారపడేది కావున ప్రతి సుల్తాన్ సైనిక వ్యవస్థపై ప్రత్యేక శ్రద్ధ కనపరిచాడు. విదేశీ పాలకులు ఇతర మతస్థులయిన సుల్తాన్‌లు భారతదేశంలోని స్థానిక పాలకులు ముఖ్యంగా రాజపుత్రులు నుంచి మంగోళులు నుంచి తీవ్ర ప్రతిఘటనను ఎదుర్కోవలసి వచ్చింది. దానికి తోడు అంతరంగిక శత్రువులు కూడ నిరంతరము సుల్తాన్ కు వ్యతిరేకంగా చేసే కుట్రల నుంచి బయట పడడానికి బలమైన సైనిక వ్యవస్థపై ఆధారపడ్డారు.

ఢిల్లీ పాలకుల సైనికవ్యవస్థ చాలా కేంద్రీకృతమైనది. ముఖ్యంగా అల్లావుద్దీన్ సైనికరంగంలో చేపట్టిన సంస్కరణలు భారతదేశ చరిత్రలోనే అతనికి ప్రత్యేక స్థానాన్ని తెచ్చి పెట్టినాయి. సుల్తానులు అశ్వికదళం, కాల్బలం, గజదళం లను పోషించారు. ఇందులో అశ్వికబలం ప్రధానపాత్ర పోషించి అనేక విజయాలను సుల్తాన్‌లకు తెచ్చి పెట్టాయి. దండయాత్రలకు కొన్ని సందర్భములలో సుల్తానులే స్వయంగా చేపట్టేవారు. మిగతా సమయంలో ప్రతి దండయాత్రకు సేనాధిపతిని నియమించేవారు. యుద్ధకాలంలో లభించిన మొత్తంలో కొంత ఇక్తాదారులకు పంచేవారు. అల్లావుద్దీన్ కాలంలో ఇది రద్దయినప్పటికీ మిగతా సుల్తానులు ఈ వ్యవస్థనే కొనసాగించారు.

## 3.5 న్యాయవ్యవస్థ

న్యాయరంగంలో సుల్తాన్ సర్వాధికారి దివాన్-ఇ- ఖాజీ అనే న్యాయశాఖ మంత్రిని నియమించుకున్నప్పటికి, సుల్తానే అత్యున్నత న్యాయాధికారి. ఆయనమాటే శాసనం. సుల్తాన్ నిర్వహించే దర్బార్ రాజ్యంలో అత్యున్నత న్యాయస్థానం పరిపాలన నిర్వహణలో పాలనాధిపతులను నియామకంలో సైనిక నిర్వహణలో చక్రవర్తిదే తుది నిర్ణయం. రాష్ట్రాలలో న్యాయాధికారాలు రాష్ట్ర ఖాజీల ఆధీనంలో ఉండే పరగణాలో న్యాయాధికారాలు ఖాజీ ఆధీనంలో ఉంటాయి. న్యాయస్థానాలలో తీర్పులు, శిక్షలు మహ్మదీయ చట్టమైన షరియత్ ఆచారం ప్రకారం విధించారు. శిక్షలు అతి కఠినంగా ఉండేవి. ఉరిశిక్ష, శారీరక చిత్రవధలు, అంగవైకల్యం, అంగచ్ఛేదం లాంటి అమానుష శిక్షలను విధించేవారు.

## 3.6 సారాంశము

ఢిల్లీ సుల్తానేట్ పాలకులు పరమత ద్వేషంతో దార్-ఉల్-హర్బ్‌ను దార్-ఉల్-ఇస్లాంగా మార్చాలని ప్రయత్నించారు. వారిపాలన కేంద్రీ కృతంగా సాగి సుల్తాన్ చేతిలో అన్ని అధికారాలు ఉండేవి.వారసత్వ చట్టం గాక బలవంతులలే హక్కుదారుడు అను సిద్ధాంతం అమలుపరచి, సుల్తాన్ మరణానంతరం వారసత్వ యుద్ధాలు జరిగేవి.

పరిపాలనలో సుల్తాన్‌కు సహాయపడడానికి మంత్రి మండలిని నియమించుకొనిరి. వారిలో వజీర్, రిసాలత్, సదర్-ఉన్-సదర్, లివాన్-ఇ-ఇన్షా, ఖ్వాజా, బరద్-ఇ-ముమాలిక్

నాడు ప్రభుత్వానికి ప్రధాన ఆదాయ వనరు భూమిశిస్తు. జాగీర్ దారి విధానం ప్రత్యక్షంగా ఆదాయంలో

1/2 వంతు లాంటి పన్నులను వసూలు చేశారు. జకత్, ఖరజ్, ఖమ్స్, జిజియా నాడు వసూలు చేస్తున్న పన్నులలో ముఖ్యమైనవి.

1. ఢిల్లీ పాలకులు సుల్తాన్ సైన్యం సామంతుల సైన్యం అను రెండు రకాల సైన్యంను పోషించిరి.
2. సైన్యంలో అశ్వికదళం ప్రధానపాత్ర పోషించగా, కాల్బలం, గజబలంపై కూడ శ్రద్ధ వహించారు.
3. పాలన సౌలభ్యం కొరకు సుల్తానులు సామ్రాజ్యాన్ని ఇక్తాలు, షిక్‌లు, పరగణాలు, గ్రామాలుగా విభజించి వాటిపై వరుసగా ఇక్తాదార్, షిక్‌దార్, ఫౌజ్‌దార్ మరియు చౌదరి, పట్వారి ఆధీనంలో పాలించిరి.
4. అల్లావుద్దీన్ సైనిక వ్యవస్థ పతిష్టతకు చాల కట్టుదిట్టమైన చర్యలను చేపట్టారు.

యుద్ధ సైనికులకు జాగీర్‌లు కాకుండా జీతాలచ్చే విధానం, గుర్రాల మార్పుల నివారణకు ముద్రలు వేయించడం హాజర్ పట్టీలను ఏర్పాటుచేయడం అందులో ముఖ్యమైనవి.

న్యాయవ్యవస్థలో సుల్తాన్ సర్వాధికారి. మంత్రి వర్గ సభ్యుడు బీల్–ఇ–ఖ్వజీ తో పాటు రాష్ట్రాలు పరగణాలలో ఖాజీలు ఇతర న్యాయాధికారుగా వ్యవహరించారు.

## 3.7 అవగాహన ప్రశ్నలు

1. ఢిల్లీ సుల్లానేట్ సుల్తానుల మంత్రిమండలిలోని ముఖ్యులు ఎవరు?
2. ఢిల్లీ సుల్తానేట్ పరిపాలన విభాగాలు ఏవి?
3. ఢిల్లీ సుల్తానేట్ సుల్తానుల కాలం నాటి ముఖ్య పన్నులు ఏవి?
4. ఢిల్లీ సుల్తానేట్ వంశంలోని సైనిక వ్యవస్థలోని వివిధ రకాల సైన్యాలు ఏవి?

### సమాధానాలు

1. వజీర్, దివాన్–ఇ–రసాలత్, సదర్–ఉస్–సదర్, దివాన్–ఇ–ఇన్షా, అరీజ్–ఇ–మమాలిక్, దివాన్–ఇ–ఖ్వాజా
2. ఇక్తాలు, షిక్‌లు, పరగణాలు, గ్రామాలు
3. జకత్, ఖరజ్, ఖమ్స్, జిజియా మరియు భూమిశిస్తు
4. అశ్వాలు, కాల్బలం, గజబలం

## 3.8. మాదిరి ప్రశ్నావళి

### 3.8.1. వ్యాసరూప ప్రశ్నలు.

1. ఢిల్లీ సుల్తానత పాలనా కాలంనాటి ముఖ్య లక్షణాలను వివరించండి?
2. ఢిల్లీ సుల్తానేట్ వంశ పాలనలో వున్న భూమిశిస్తు విధానం, వివిధ పన్నులను వివరింపుము?

3. ఢిల్లీ సుల్తానేట్ కాలంలో నాటి సైనిక విధానం ను వివరింపుము?

### 3.8.2. లఘుప్రశ్నలు

1. ఇక్తాలు వాటి విధులను వివరింపుము?
2. ఈనామ్ భూములను గురించి వ్రాయండి?
3. ఢిల్లీ సైనిక వ్యవస్థలోని లోపములను వివరించండి?
4. ఢిల్లీ సుల్తానేట్ పాలనలోని ముఖ్య లోపములు ఏవి?

### 3.8.3 బహుళైచ్ఛిక ప్రశ్నలు

1. బలవంతుడే హక్కుదారుడు సిద్ధాంతము అనగానేమి? ( )

ఎ) హిందూ వారసత్వ సాంప్రదాయం

బి) వారసత్వం విషయంలో ఎలాంటి సాంప్రదాయాలు పాటించక బలమున్న వారే అధికారం చేజిక్కించుకోవడం

సి) పారశీక సాంప్రదాయం

డి) అరబ్బీ సాంప్రదాయం

2. దార్ –ఉల్–హర్బ్ అనగా ( )

ఎ) పవిత్ర ముస్లిం రాజ్యం బి) పవిత్ర పారశిక రాజ్యం

సి) పవిత్ర హిందూ రాజ్యం డి) విగ్రహారాధనతో కూడిన రాజ్యం

3. బరీద్–ఇ–ముమాలిక్ అనగా ( )

ఎ) విదేశాంగ మంత్రి బి) ఇస్లాం మత వ్యవహారాల మంత్రి

సి) న్యాయవ్యవహారాల మంత్రి డి) వార్తా విభాగానికి అధిపతి

4) భూమి సర్వే పంట దిగుమతిని అంచనావేయడానికి అల్లావుద్దీన్ ఖిల్జి నియమించిన ఉద్యోగి ఎవరు? ( )

ఎ) ఖ్వాజా బి) ముస్త్రఖుజ్ సి) ఇక్దాదార్ డి)షిక్‌దార్

5.) ధైర్యవంతునికి ఆయుధం, తెలివి గల రాజుకు మంత్రులు అవసరం అనేది ఏ దేశ సామెత ? ( )

ఎ) అరబ్బీ బి) పారశీకం సి) హిందీ డి) సంస్కృతం

## 3.8.4. జతపరుచు ప్రశ్నలు

**ఎ)**

| | | |
|---|---|---|
| 1) ఇక్తాలు | (    ) | ఎ) కేంద్రప్రభుత్వం |
| 2) షిక్‌లు | (    ) | బి) చౌదరి, పట్వారీ |
| 3) పరగణాలు | (    ) | సి) ఫౌజ్‌దార్ |
| 4) గ్రామాలు | (    ) | డి) షిక్‌దార్ |
| 5) సుల్తాన్ | (    ) | ఇ) ఇక్తాదార్ |

**బి)**

| | | |
|---|---|---|
| 1) వజీర్ | (    ) | ఎ) రక్షణ శాఖామంత్రి |
| 2) దివాన్–ఇ–ఖాజా | (    ) | బి) ఉత్తర ప్రత్యుత్తరాలు (అంతరంగిక) |
| 3) దివాన్–ఇ–రసాలత్ | (    ) | సి) విదేశాంగ మంత్రి |
| 4) దివాన్–ఇ–ఇన్షా | (    ) | డి) న్యాయ శాఖామంత్రి |
| 5) అరీజ్–ఇ–మమాలిక్ | (    ) | ఇ) ప్రధానమంత్రి |

**సి)**

| | | |
|---|---|---|
| 1) జకత్ | (    ) | ఎ) సహాయపడిన సామంతులకు ఇచ్చేవాడు |
| 2) ఖరజ్ | (    ) | బి) హిందువులపై విధించేపన్ను |
| 3) ఖమ్స్ | (    ) | సి) యుద్ధంలో లభ్యమైన సంపద నుంచి పన్ను |
| 4) జిజియా | (    ) | డి) భూమిశిస్తు 1/10 నుంచి 1/2 వరకు |
| 5) ఇక్తా | (    ) | ఇ) తోటి మహ్మదీయుల సంక్షేమం కోసం ఆస్తిలో పన్ను |

## 3.9 ఉపయుక్త గ్రంథాలు


1. Iswari Prasad : History of Medieval India from 647 to 1526 A.D
2. Majumdar, RC : History and Culture of the Indian People
3. Mehta, J.C : Advanced Study in the History of Medieval India,
4. Pannikkar K.M. : A Survey of India
5. Qureshi, I.H : The Administration of the Sultanate of Delhi
6. Srivastsava, A.L. : Sultanate of Delhi
7. Tarachand : Influence of Islam on Indian Culture
8. Yousuf Hussain : Glimpses of Indian Culture
9. వారణాసి యశోదాదేవి, బి.యస్.యల్. హనుమంతరావు : భారతదేశ చరిత్ర సంస్కృతి ప్రథమ భాగం, తెలుగు అకాడమి ప్రచురణ.


**బి. గంగాధర్**

**పాఠము - 4**

# ఢిల్లీ సుల్తానుల కాలం నాటి సాంఘిక, మత, ఆర్థిక, సాంస్కృతిక పరిస్థితులు

**పాఠ్యాంశ విషయ క్రమము**

**4.1 లక్ష్యాలు**
**4.2 పాఠ్యాంశ పరిచయం**
**4.3 సాంఘిక పరిస్థితులు**
**4.4 మత పరిస్థితులు**
**4.5 ఆర్థిక పరిస్థితులు**
**4.6 వాస్తు కళాభివృద్ధి**
**4.7 విద్య, సాహిత్యాభివృద్ధి**
**4.8 సారాంశము**
**4.9 అవగాహనకు పరీక్షలు -**
**4.10 మాదిరి ప్రశ్నావళి**
**4.11 వ్యాసరూప ప్రశ్నలు**
**4.12 లఘు ప్రశ్నలు**
**4.13 బహుళైచ్ఛిక ప్రశ్నలు**
**4.14 జతపరుచు ప్రశ్నలు**

## 4.1 లక్ష్యాలు:

ఈ పాఠ్యాంశం అధ్యాయనానంతరము విద్యార్థులు ఈ కింది విషయాలను తెలుసుకుంటారు.

1. ఢిల్లీ సుల్తానుల కాలం నాటి సమాజ పరిస్థితి, హిందువుల పరిస్థితి, స్త్రీ పరిస్థితులను తెలుసుకుంటారు.
2. నాటి పాలనలో కొనసాగిన మత విధానాలు, ప్రజల మత విధానం
3. ఢిల్లీ పాలనలో కొనసాగిన ఆర్థిక వ్యవస్థ
4. ఢిల్లీ పాలకులు వాస్తు కళాభివృద్ధికి చేపట్టిన కృషి
5. ఢిల్లీ పాలకులు మహమ్మదీయ విద్యావ్యాప్తికి, ఇతర భాషల అభివృద్ధికి తీసుకున్న చర్యలు

## 4.2 పాఠ్యాంశ పరిచయం

ఢిల్లీ సుల్తానుల పాలన భారతదేశంలో దాదాపు మూడు శతాబ్దాల పైనే కొనసాగింది. ఈ మూడు శతాబ్దాలలో 5 రాజ వంశాలు పాలించాయి. నాడు సామ్రాజ్య విస్తరణతో పాటు పరిపాలనా రంగానికి కూడా అత్యంత ప్రాముఖ్యత ను ఇచ్చి మొదటి ముస్లిం రాజ్యమును ఇంతకాలం కొనసాగటానికి కృషి చేశారు. దానితోపాటు విగ్రహారాధన తో కూడి ఉన్న హిందూ సమాజాన్ని కాపాడటమే కాకుండా, వారి నుంచి ప్రతిఘటనను కూడా ఎదుర్కొని ఇస్లాం మతాన్ని మహమ్మదీయ సాంప్రదాయాలను మన దేశంలో వ్యాప్తి కావడానికి ఎంతో కృషి చేయాల్సి వచ్చింది. మహమ్మదీయ మత సాంప్రదాయాలు నాడు దేశంలో ఉన్న హిందూ ప్రజల భావాలకు, సాంప్రదాయాలకు పూర్తిగా భిన్నంగా ఉన్నాయి. అలాంటి పరిస్థితులలో మత విధానం ఎలా కొనసాగించారు అనే విషయం వివరంగా తెలుసుకోవాలి. ఆర్థిక సంపద పై మక్కువతో మనదేశంలో అడుగుపెట్టిన మహమ్మదీయులు ఏ విధంగా దానిని చేజిక్కించుకున్నారు అనే విషయం కూడా మనం తెలుసుకోవాలి. ఆంగ్లేయుల మాదిరి ఆర్థిక సంపద తరలింపు గాకుండా ఇక్కడనే దానిని ఉపయోగించాలని భావించడంతో, అది మనకు మంచి జరిగిందా లేదా శాపం అయిందా అని కూడా అధ్యయనం చేయాలి. అనేకమంది సుల్తానులు స్వయంగా విద్యావంతులవడంతో ఆ విద్యా తృష్ణ భారత దేశ అభివృద్ధికి ఉపయోగపడిందా లేదా భారతీయ భాషల అభివృద్ధి కుంటుపడిందా అనే విషయం కూడా మనం వివరంగా తెలుసుకోవాలి. ముస్లిం పాలకులు వాస్తవంగా మహమ్మదీయ భాషలు సాహిత్యాభివృద్ధికి తోడ్పడిన నేపథ్యంలో భారతీయ భాషలు, సాహిత్యం, సాంస్కృతిక అభివృద్ధికి భారతీయ పాలకులు చేసిన కృషిని కూడా మనం ఈ పాఠ్యాంశంలో అధ్యయనం చేస్తాం.

ఒకవైపు ముస్లింలు వారి ఆచారాలను, సాంప్రదాయాలను పాటిస్తూనే హిందూ సాంప్రదాయాలను, ఆచారాల ప్రభావమునకు పూర్తిగా లోనుకాకుండా ఎలా ఉండగలిగారు. నేటికిని హిందూ ముస్లిం లు భారతదేశంలో సహజీవనం చేస్తున్నప్పటికీ మిగతా విదేశీయులు వారి ఆచార సాంప్రదాయాలు లాగా హైందవ వ్యవస్థలో కలిసిపోకుండా ఎలా వారి స్వతంత్రతను కాపాడుకుంటున్నారు. అయినప్పటికీ భిన్నత్వంలో ఏకత్వానికి అప్పుడప్పుడు మాత్రమే ఆటంకములు కలగడానికి ప్రజలు కారకులు కాదా లేదా కారణాలు ఏమైనా ఉన్నాయా అనే కోణంలో కూడా మనం అధ్యయనం చేయాలి.

## 4.3 సాంఘిక పరిస్థితులు

ఢిల్లీ సుల్తానులు పాలించిన పన్నెండవ శతాబ్దం నుంచి 16వ శతాబ్దం వరకు సాంఘిక రంగంలో గణనీయమైన మార్పులు చోటుచేసుకున్నాయి. మొదటిసారిగా హిందూ సమాజం హిందువులు, హిందూ యేతరులు అనే శాఖలుగా విడిపోయింది. ఎలాగూ హిందూమతంలోని చతుర్వర్ణాల మధ్య అగాధము కొనసాగుతున్నది. బ్రాహ్మణులకు ఎంతో గౌరవం ఇవ్వబడింది. క్షత్రీయులకు కూడా మంచి గౌరవం దక్కింది. వైశ్యులు, శూద్రులు, వర్తకం, వాణిజ్యం, వ్యవసాయంపై ఆధారపడినారు. నేటి వలె నాడు కూడా జనాభా ఎక్కువ భాగం గ్రామాలలో నివసించే వారు. నగరాలు పట్టణాలలో చాలా తక్కువ మంది నగర జీవనం చేసేవారు. అప్పుడప్పుడు అతివృష్టి, అనావృష్టి తో బాధపడుతూ సాధారణంగా పంటలు బాగా పండేవి. ఆహార ధాన్యాలు సమృద్ధిగా సాంప్రదాయమైన వ్యవసాయ విధానం ద్వారా రైతులు పండించే వారు. గ్రామ వ్యవస్థ బలోపేతం గా ఉండి స్వయం సమృద్ధిగా

ఉన్నాయని చెప్పవచ్చు. తమ కనీస అవసరాలకై వేరే ప్రాంతాలపై ఆధారపడాల్సిన అవసరం లేకుండా ఉంది. ఉమ్మడి కుటుంబ వ్యవస్థ ద్వారా వ్యక్తుల వ్యక్తిగత భద్రతకు ఎలాంటి ఆలోచన లేదు. గ్రామ పంచాయతీల ద్వారా వారి కలహాలను, సాధకబాధలను పరిష్కరించుకునే వారు. చిన్న చిన్న వినోదాలు మత, రుతు సంబంధమైన పండుగలతో నాటి గ్రామ ప్రజలు ఎంతో కాలక్షేపం చేసేవారు.

ముస్లింలు భారతదేశంలో అడుగిడిన తర్వాత భారతీయ సమాజం ప్రధానంగా రెండు వర్గాలుగా చీలిపోయిందని ఇబన్ బటూటా పేర్కొన్నాడు. అవి హక్కులతో కూడిన వర్గం, హక్కులు లేని వర్గం. రాజు, అనంతపురం వాసులు, అంతరంగికులు, ఆస్థాన సభ్యులు, ప్రభువులు, పాలకులు, ఇస్లాంమత విద్వాంసులు, ఉలేమాలు, తదితరులు మొదటి వర్గం గా ఉండి పరిపాలన లో ఉన్నత పదవులను అనుభవించి, అనేక హక్కులను అనుభవించారు. రెండవ వర్గం లో భారతదేశం నుంచి ఉద్భవించిన ముస్లింలు, హిందువులు హక్కులను గాక అనేక బాధ్యతలను, బాధలను అనుభవించారు. భారతదేశంలోని ముస్లింలలో ఎక్కువమంది హిందూ మతం నుంచి వచ్చిన వారే. యుద్ధకాలంలో బంధీలుగా చిక్కిన హిందువులు, జిజియా పన్ను నుండి మినహాయింపు పొందుటకు మరియు ఇతర సదుపాయాలను అనుభవించుటకు ముస్లిం మతాన్ని స్వీకరించారు. దేశీయ, విదేశీయ ముస్లింల మధ్య అధికారం కొరకు అనేక సందర్భాలలో సంఘర్షణలు జరిగాయి. విజ్ఞానవంతులు అయినా బ్రాహ్మణులకు ఎంతో గౌరవం ఇచ్చినప్పటికీ, ముస్లిం పాలకులు వీరికి సముచిత గౌరవం ఇచ్చిన పాపానికి పోలేదు. అనేక సందర్భాలలో బలవంద మతమార్పిడులు, అల్లర్లు జరిగిన సంఘటనలు కోకొల్లలు.

ఢిల్లీ సుల్తానుల కాలంలో స్త్రీ స్థానం చాలా దీనావస్థలో ఉంది. పరదా పద్ధతి లో కునారిల్లుతున్న ముస్లిం పాలకులు ముస్లిం స్త్రీలకు ఎటువంటి ప్రాముఖ్యతను ఇవ్వలేదు
దీనికి కారణం స్వశక్తితో ఎదిగిన సుల్తానా రజియా ను అర్ధాంతరంగా పదవి నుంచి తొలగించడం. అలాంటప్పుడు హిందూ స్త్రీలకు ఎలాంటి ఉన్నత స్థానాన్ని వారి నుంచి ఆశించలేక పోయారు. సతీసహగమనం, బాల్య వివాహాలు, స్త్రీ శిశు హత్య, జౌహార్, బహుభార్యత్వం యథేచ్ఛగా కొనసాగాయి. దానికి తోడు హిందూ ముస్లిం లిద్దరూ శకునాలు, జాతకాలు, తాయత్తులు లాంటి మూఢ విశ్వాసాలకు విపరీతంగా ప్రాధాన్యం ఇవ్వడంతో సాంఘిక సుస్థిరత పొంద లేకపోయింది.

ముస్లిం పాలకులు అనేక సందర్భాలలో హిందువులను 'కాఫర్' లుగా హిందువులు మహమ్మదీయులను 'మ్లేచ్ఛ' లు, జిమ్మీ లుగా అభివర్ణించడం గమనించినట్లయితే హిందూ ముస్లింల మధ్య ఐక్యత లేదనిపిస్తోంది. ముస్లింలు సైతం ప్రధానంగా షియాలు, సున్నీ లు గా విడిపోవడం, దీనికితోడు సూఫీలు, బొహరా, ఖోజా లుగా విడిపోవడంతో సామాజిక విచ్ఛినం జరిగిందని చెప్పవచ్చును. అయితే సూఫీ ఉద్యమకారులు తమ బోధనల ద్వారా హిందూ, ముస్లిం మతాల మధ్య ప్రజల మధ్య సఖ్యత కొరకు కృషి చేయడం అభినందనీయం. తద్వారా ఇరువర్గాల సఖ్యత పెరిగి హిందూ ముస్లిం ఐక్యత బలపడింది. ముస్లింల పండుగలు అయిన మొహరంలో హిందువుల పాల్గొనడం, శబ్-ఇ-బరత్ లాంటి ముస్లింల పండుగలలో టపాసులు కాల్చడం లాంటి సంఘటనలతో హిందూ ముస్లింల మధ్య సయోధ్య జరిగిన సంఘటనలు మనం గమనిస్తున్నాం. నాటి సమాజంలో పేర్కొనదగ్గ మరొక అంశం బానిస వ్యవస్థ ప్రబలంగా ఉండటం. స్వతహాగా బానిస వృత్తి నుండి సుల్తాన్ల స్థాయికి ఎదిగిన పాలకులు రూపుమాపడంకు ఎలాంటి చర్యలు చేపట్టలేదు. బానిసల అమ్మకాలు, కొనుగోళ్లు బహిరంగ క్షిపణులలో

జరిగేవి. పాలకులు ఉన్నత స్థాయి అధికారులు బానిసలను పెద్ద సంఖ్యలో నియమించుకొని, వారిని జంతువుల కంటే హీనంగా చూనారు. వీరిలో హిందూ బానిసల పరిస్థితి మరింత ఘోరం. అయితే బానిసలకు వివిధ విషయాలపై తగిన తర్ఫీదును ఇచ్చి, వారి ప్రతిభను బట్టి ఉన్నత ఉద్యోగాలు ఇవ్వడం మనం గమనించవచ్చు.

## 4.4 మత పరిస్థితులు

రాజకీయ రంగంతో పాటు హిందూ సమాజం తీవ్రంగా ప్రభావంనకు గురైన రంగం ఈ మత వ్యవస్థ. దీనికి ప్రధాన కారణం భారతదేశం దార్ -ఉల్ -హర్బ్ కాగా, పాలకులైన ఢిల్లీ సుల్తాన్‌లు దార్ ఉల్ ఇస్లాం ను ఉద్దేశించి పాలించడం. అంటే విగ్రహారాధన తో ముడిపడి ఉన్న హిందూ దేశంలో పవిత్ర ఇస్లాం రాజ్య విస్తరణకు కంకణం కట్టుకున్న ముస్లిం పాలకులు అరంగ్రేటం చేయడం అన్నమాట. దానితో మత పరిస్థితులలో విప్లవాత్మకమైన మార్పులు చోటు చేసుకున్నాయి. ఢిల్లీ సుల్తానేట్ వంశం ప్రారంభమైనది మొదలు, చివరిదాకా భారతదేశాన్ని ముస్లిం రాజ్యంగా మార్చాలని ప్రయత్నించారు. బలవంతంగా మతమార్పిడులు, మతపరంగా జిజియా పన్ను విధించడం యుద్ధకాలంలో బందీలయిన ఖైదీలను మహమ్మదీయులుగా మత మార్పిడి మరియు హిందూమత కేంద్రాలుగా ఉన్న హిందూ దేవాలయాలను నేలమట్టం చేయడం, హిందూ మత ఆచార సాంప్రదాయ నాగరికతల పై దాడులను కొనసాగించడం నిత్యకృత్యాలయినాయి . దానితో భారతదేశంలో మతపరంగా మరొక్కసారి రెండుగా చీలి శాశ్వతంగా భిన్న వర్గాలుగా విడిపోయాయి. ఈ రెండు వర్గాల మధ్య సయోధ్యకు సూఫీ ఉద్యమకారులు చేసిన ప్రయత్నాలు విఫలమవడంతో, నేటికిని భారతీయ సమాజం దీని దుష్ఫలితాలను అనుభవిస్తుంది.

## 4.5 ఆర్థిక పరిస్థితులు

ఢిల్లీ సుల్తానులు భారతదేశంపై దండెత్తడానికి ప్రముఖ కారణం భారతదేశ సిరి సంపదలు, ఆర్థిక సౌభాగ్యం. వారి పాలన ప్రారంభం నాడు ఆర్థిక వ్యవస్థ ఎంతో సుభిక్షంగా ఉంది. వాటిని అనుభవించి, అభివృద్ధి చేయడానికి సుల్తాన్‌లు ఎంతో పాటు పడ్డారు.

ఆర్థిక వ్యవస్థలో ముఖ్య భాగమైన గ్రామాలు స్వయం సమృద్ధిగా విలసిల్లాయి. జాగీర్దారీ (భూస్వామ్య) వ్యవస్థ కొనసాగినప్పటికా వారు సంపదను కూడపెట్టుకుని సమాజంలో గొప్ప హోదాను అనుభవించారు. అల్లాఉద్దీన్ ఖిల్జీ ఆర్థిక విషయాల్లో అత్యంత శ్రద్ధచూపాడు అనే విషయం విధితమే. నాటి ప్రభుత్వం. ప్రజలు కూడా ఎక్కువగా వ్యవసాయం మీదే ఆధారపడి ఉన్నారు. వ్యవసాయాభివృద్ధికి నీటిపారుదల వ్యవస్థను బాగా అభివృద్ధి చేశారు. అనేక కాల్వలను తవ్వించారు. ఇందులో యమునా నది నుండి హిస్సార్ పట్టణం వరకు 150 మైళ్ళ పొడవు గల కాలవ ప్రధానమైంది. ఇంకను 150కి పైగా బావులను తవ్వించారు. నిరుపయోగంగా ఉన్న భూములను వ్యవసాయ యోగ్యం చేశారు.

వ్యవసాయంతో పాటు ఢిల్లీ సుల్తానుల కాలంలో గొప్ప పారిశ్రామిక అభివృద్ధి జరిగిందని మార్కోపోలో వివరించారు. గుజరాత్ బెంగాల్ కాలికట్ ప్రాంతాలు నాడు ముఖ్య పారిశ్రామిక కేంద్రాలుగా విలసిల్లాయి. గుజరాత్‌లోని కాంబే నాణ్యమైన వస్త్రాల ఉత్పత్తికి పేరొందగా, బెంగాల్ ప్రాంతం సిల్క్, చేతి రుమాళ్ళు, నగిషి పాత్రలు, బంగారు జరీతో తయారైన టోపీలు, తుపాకులు, కత్తులు, కత్తెర లకు ప్రసిద్ధి చెందింది. ఐరోపావాసులు

శిరస్సు అలంకరించే సర్ బంద్ అందులో చాలా ముఖ్యమైనది. కాలికట్ దగ్గర షలిమత్ పట్టణం నూలు వస్త్రాలు ఉత్పత్తికి పేరు మోసింది. వజ్రాలతో విలువైన రాళ్లతో ఆభరణాలు తయారు చేయడం జరిగింది. వజ్రాలు, ముత్యాలు, ఏనుగు కోరలు, గంధపు చెక్కలు, లవంగాలు, మిరియాలు, హారతి కర్పూరం, పట్టుచీరలు, కొబ్బరికాయలు మొదలగునవి నాడు భారతదేశం నుంచి ఎగుమతి అయ్యే వస్తువులు. ఉత్పత్తి అయిన వస్తువులను ఓడరేవుల ద్వారా ఎగుమతి చేసేవారు. దేబాల్, బ్రోచ్, కాంబే, ఠానా, కాలికట్, క్విలన్, కేప్, కామెరిన్ నాటి ముఖ్యమైన ఓడరేవులు. అదేవిధంగా విదేశాలనుంచి అశ్వాలు, ఎండు పండ్లు, రాగి, విలాస వస్తువులను దిగుమతి చేసుకునేవారు. జితల్ (రాగి), టంక (వెండి), నాణెములు నాడు వాడుకలో ఉండేవి. దేశ సంపద అంతా అల్పసంఖ్యాకులయిన ప్రభు వర్గం చేతులలో ఉండగా, అత్యధికులు సాధారణ జీవితం ను గడిపారు. ధనికులు పేదవారు కి చాలా అంతరం కొనసాగింది. అయితే ఢిల్లీ సుల్తానులు కళలను, సాహిత్యంపై దృష్టిని మళ్ళించడం తోపాటు అనేక భవనములు నిర్మించటం గమనించదగ్గ విషయం.

## 4.6 వాస్తు కళ అభివృద్ధి

ఢిల్లీ సుల్తాన్ పాలకులు భారతదేశంలో తాము సంపాదించిన సంపదను వాస్తు కళాభివృద్ధికి బాగా వెచ్చించారని మనకు ఆధారాలు వివరిస్తున్నాయి. మినార్‌లు, మసీద్‌లు, కమానులు, ప్రాసాదాలు మరియు సమాధులు వారి నిర్మాణాలలో ముఖ్యమైనవి. అలంచిత వృత్త బంధాలతో కూడిన ద్వారాలు, కమానులు, గుమ్మాలు, పెంకులు, ఇటుకలు వాడడం ఢిల్లీ సుల్తానుల వాస్తు శిల్పకళ లోని ముఖ్య లక్షణాలు. వారి శిల్పకళకు సంబంధించి చిత్రకారులలో అనేక భిన్న అభిప్రాయాలు కలవు. వాటి ఆధారంగా ఢిల్లీ సుల్తానుల వాస్తు కళలను 3 రకాలుగా విభజించవచ్చును.

1. ఢిల్లీ శైలి,
2. రాష్ట్ర వాస్తు శిల్ప కళ,
3. హిందూ వాస్తు కళ (పఠాన్ శైలి).

## 1. ఢిల్లీ శైలి

ఢిల్లీ సుల్తానుల పోషణలో అభివృద్ధి చెందిన శైలి ఢిల్లీ శైలి. ఢిల్లీ సుల్తానులు కట్టించిన అనేక భవనములలో ముఖ్యమైనవి. కుతుబుద్దీన్ ఐబక్ నిర్మించిన ఢిల్లీ లోని కువ్వత్ –ఉల్ – ఇస్లాం (1195) , అజ్మీర్ లో నిర్మించిన దామ్–దిన్ కా–జోప్రాలు. ఈ రెండు నిర్మాణాలు హిందూ–ముస్లిం కళల మిశ్రమం. కుతుబ్ మినార్ నిర్మాణం ఐబక్ ప్రారంభించగా ఇల్ టుట్ –మిష్ పూర్తి చేశాడు. నాలుగవ అంతస్తును ఫిరోజ్ షా తుగ్లక్ ఇల్ టుట్ – మీష్ సుల్తాన్ – ఘరి, హౌజ్ – ఇ – షమీమ్, హంసీ ఈద్గా, జామా మసీద్, బాల్బన్ నిర్మించిన ఢిల్లీ లోని రెడ్ ప్యాలెస్, అల్లాఉద్దీన్ ఖిల్జీ నిర్మించిన అలై దర్వాజా, జమైత్ ఖాన్ మసీదు, సెరి నగరం, హౌల్ – ఇ – అలామ్ తటాకం మొదలగునవి ఈ రకం కు చెందినవే.

ఫిరోజ్ షా తుగ్లక్ , జాన్ పూర్, ఫతే బాద్, హిస్సా ర్ ఫరోజా, ఫరోషా అను పట్టణాలను నిర్మించాడు. ఘియాజుద్దీన్ తుగ్లక్, తుఘ్లకాబాద్ అనే నగరాన్ని నిర్వహించడంతోపాటు, అతని సమాధి లో 'ఆమలకం కలశం' నిర్మించాడు. ఇనాసర్ ఉద్దీన్ మహమ్మద్ షా కాలంలో నిర్మించిన కబీర్ – ఉర్ – దిన్ – ఔలియా సన్యాసి సమాధి 'లాల్ గుంబర్ ' గా ప్రసిద్ధి చెందింది. ఇది తుగ్లక్ సమాధిని పోలి ఉంది. సికిందర్ లోధి ప్రధానమంత్రి నిర్మించిన మోతీకి మస్జిద్, మరియు సికిందర్ లోడి తరతరుల సమాధులు కూడా సుల్తానులు నిర్మించిన కట్టడాలలో ముఖ్యమైనవి.

## రాష్ట్రాల శైలి

ఢిల్లీ సుల్తానులు పాలనా సౌలభ్యం కొరకు తమ సామ్రాజ్యాన్ని వివిధ పాలనా విభాగాలు గా నియమించి వాటిపై అధికారులను నియమించిన విషయం తెలిసిందే. ఈ పాలన విభాగాల అధిపతులు కూడా అనేక భవనములను నిర్మించినారు. వాటినే మనం రాష్ట్రాల శైలి భవనములు గా పేర్కొంటున్నాము. వీరి భవన నిర్మాణం కొంతవరకు ఢిల్లీ పాలకుల శైలితో జరిగినప్పటికీ, ఎంతోతేడా ను కూడా మనం గమనించవచ్చు. అయితే వీరు ఢిల్లీ శైలి, ఢిల్లీ పాలకుల నుండి స్ఫూర్తిని పొందడం గమనార్హం. ఈ నిర్మాణాలలో హిందు వాస్తుకళ కూడా మనం గమనించవచ్చు.

ముల్తాన్ లో మహమ్మద్ బీన్ ఖాసీం నిర్మించిన దేశంలోని మొదటి మస్జిద్ (పర్షియా – వాస్తు శైలి), పాండువాలో సికిందర్ షా నిర్మించిన అదీనా మజీద్, శత గుంబర్ మసీదు, గౌర్ లోని తంతి పర మసీదు, 84 అడుగులు ఎత్తు గల ఫిరోజ్ మినార్‌లు ఇందులో చాలా ముఖ్యమైనవి. గుజరాత్ పాలకుడు మహమ్మద్ బెగర్ హ చంపా వీర్ లో నిర్మించిన జామా మసీదు, రాణి సిఫారీ మసీదు, అహ్మద్ షా నిర్మించిన అహ్మదాబాద్ నగరంలు చాలా ముఖ్యమైనవి. మాళ్వా పాలకులు మాండు నగరంలో నిర్మించిన అనేక కట్టడాల 'మాళ్వా శైలి' గా ప్రసిద్ధికెక్కాయి. ఇందులోని హుశంగా ప్రారంభించిన జామా మసీదు, హిందోలా మహల్ (ఊయల మందిరం) లను మహమ్మద్ ఖిల్జీ పూర్తిచేశాడు. ఇంకను మహమ్మద్ ఖిల్జీ జహాజ్ మహల్, నర్మదా నదిని చూస్తున్నట్లు నిర్మించిన బాజ్ బహదూర్ రూపమతి భవనాలు నిర్మించాడు. హుశంగా సమాధి తెల్లని పాలరాతితో నిర్మించిన మొదటి సమాధి కావడం గమనార్హం. జాన్పూర్ పాలకులు సైతం ఆటల మసీదు (ఆటల దేవి దేవాలయం ధ్వంసం అనంతరం), 1377 లో ఇబ్రహీం షా షర్కి నిర్మించాడు. కాశ్మీర్ ప్రాంతంలో కూడా అనేక దేవాలయాలను మసీదులు, సమాధులు గా మార్చడమైనది. అందులో మంధాని స్థానంలో నిర్మించిన జైన్ –ఉల్ –అబిదిన్ సమాధి కాశ్మీర్ వాస్తు కళకు ఒక మచ్చుతునక.

## హిందూ– ముస్లిం వాస్తుకళ:

ఢిల్లీ సుల్తాన్‌ల సమకాలికులైన హిందూ దేశ పాలకులు రాజపుత్ర, విజయనగర పాలకులు అనేక కట్టడాలను నిర్మించిరి. వీటిలో హిందూ వాస్తు కళ లే ఎక్కువగా ఉన్నప్పటికీ, వాటిలో అక్కడక్కడ ఇస్లామిక్ వాస్తు కళ ను కూడా ఉపయోగించడం జరిగింది. ఇదియే చరిత్రలో 'ఇండో –ఇస్లామిక్ వాస్తు కళ ' గా ప్రసిద్ధి కెక్కింది. వీటిలో హిందూ ముస్లిం సాంప్రదాయాలు మిళితం అయ్యాయి. ముస్లిం పాలకులు తమ వాస్తు నిర్మాణం లో

హిందూ శిల్పులను, పని వాండ్ర ను ఉపయోగించడం ద్వారా ఈ మార్పు చేసుకున్నదని చరిత్రకారుల విశ్లేషణ. ఈ వాస్తుకళ ప్రత్యేకంగా హిందువులకు గానీ ముస్లింలకు గాని చెందినది కాదు. కావున రెండు జాతుల ప్రభావంతో నూతన శైలి 'భారతీయ - ముస్లిం వాస్తుకళ' ఆవిర్భవించింది. కుతుబ్‌మినార్, జాన్పూర్, బెనారస్, మాళ్వ, కాశ్మీర్ మొదలగు ప్రాంతాలలో ముస్లిం పాలకులు నిర్మించిన భవనాలలో ఈ హిందూ వాస్తు కళా సంస్క ృతి ప్రభావం మనం గమనించవచ్చు.

## 4.7 విద్య - సాహితీ అభివ ృద్ధి

ఢిల్లీ సుల్తానుల సుదీర్ఘ పాలనలో దేశంలో సారస్వత రంగం కూడా బాగా అభివృద్ధి చెందింది. పాలకులు స్వదేశీ భాషలపై ద ృష్టి మరల్చనప్పటికీ పారశీక అరబిక్ భాషలలో ఎంతో సాహిత్యం అభివ ృద్ధి చెందింది. దానితోపాటు ఉర్దూ భాష నూతనంగా పుట్టుకొచ్చి తర్వాత కాలంలో సాహిత్యం ను వెలికి తీయడం లో ప్రముఖపాత్ర పోషించింది. ఢిల్లీ, లాహోర్, జోన్ పూర్ లు ప్రముఖ విద్యా కేంద్రాలుగా పని చేశాయి. ఇస్లాంమత విద్య పెరిగి, ఇస్లాం మతం దేశంలో నిలదొక్కుకోవడానికి కారణం అయింది. ఢిల్లీ సుల్తానుల కంటే ముందు భారత దేశాన్ని పాలించిన అరబ్ లు సింధూనాక్రమించి స్వల్పకాలంలో ఫిరదౌసి, ఆల్ బెరూని లాంటి కవులను పోషించడం బహుశా వారికి ప్రేరణగా ఉండవచ్చు. ఫిరదౌసి మహమ్మద్ ఘజిని చే పోషింపబడి పారశీకం లో 'షా నామ 'ను రచించగా ఆల్ బెరూనీ తహకీమా - ఇ - హింద్ అనే గ్రంథాన్ని రచించాడు. ఇతను గొప్ప గణిత శాస్త్రజ్ఞుడు, చరిత్రకారుడు, వేదాంతి మరియు సంస్క ృతంలో కూడా గొప్ప పండితుడు.

కుతుబ్ ఉద్దీన్ ఐబక్ తోనే విద్యాభివృద్ధికి శ్రీకారం జరిగింది. ఐబక్ కొలువులో పోషింప బడిన ఫక్రుద్దీన్, హసన్- నిజామి లు వరుసగా తరీఖ్ - ఇ- ముబారక్ షాహి, తాజ్ - ఉల్ - మస్సిర్ గ్రంథాలను రాయగా, మిన్ మోజ్ సిరాజ్ అని మరొక రచయిత ఇతని కొలువులో దరింపబడినాడు. ఇతను తబ్ కత్ - ఇ - నాసరి అనే గ్రంథాన్ని రచించాడు. బానిస వంశ సుస్థిరత కారకుడైన ఇల్ టుట్ మిష్ ఆస్థాన చరిత్ర కారుడు మిన్హాజుద్దీన్ తో పాటు ప్రసిద్ధ కవులు రహాని మాలిక్, తాజుద్దీన్ రెజాబ్ లు పోషింపబడినారు.

ఢిల్లీ పాలకులలో అగ్రగణ్యుడు గా పేరొందిన అల్లా ఉద్దీన్ ఖిల్జీ అనేక మంది కవులను పోషించి తన కళాత్మకత తృష్ణను వెల్లడించాడు. పాలకులలో అల్లావుద్దీన్ అగ్రగణ్యుడయితే, ఇతను పోషించిన కవులలో ఒకరైన అమీర్ ఖుస్రు కవులలో అగ్రగణ్యుడు కావడం గమనించదగ్గది. బాల్బన్ కాలం నుండి ఘయాతతజుద్దీన్ తుగ్లక్ కాలం వరకు జీవించిన అమీర్ ఖుస్రు మొదటిగా బాల్బన్ కుమారుడు మహమ్మద్ ఖాన్ కింద ఒక కవి గా ప్రవేశించాడు. అతని మరణానంతరం తన అపార జ్ఞానం తో పాలకులను అందరిని ఒప్పించి వారి ఆదరణతో అనేక గ్రంథాలను రచించాడు. తన జీవితం చరమాంకం లో షేక్ నిజాం ఉద్దీన్ ఔలియకు శిష్యుడయ్యాడు. అమీర్ ఖుస్రు హిందీ పదాలను వాడిన మొదటి ముస్లిం రచయిత. ఉర్దూ భాషలో నాలుగు లక్షలకు పైగా 'దోహా' (రెండు పద్య పంక్తులు) లను రాశాడు. ఇతడు ఉర్దూలో మొదట కవి కూడా.

అమీర్ ఖుస్రు రచించిన గ్రంథాలలో తరీఖ్ ఇ అలామీ, తుగ్లక్ నామా, ఖజ్ యన్ - ఉల్ - ఫుతూహ్, అషికా లు ముఖ్యమైనవి. ఇతను గొప్ప రచయితే గాక, గొప్ప నాయకుడు కూడా. అందుకే ఇతని తుంతి -ఇ- హింద్ (భారతదేశ రామచిలుక) గా అభివర్ణించారు.

విశిష్ట పాలనకు గుర్తింపు పొందిన మహమ్మద్ బిన్ తుగ్లక్ బహుభాషా కోవిదుడు. టర్కీ , పారశీకం, అరబిక్ భాషలందు గొప్ప పండితుడు. తర్క శాస్త్రం, గణిత శాస్త్రం, ఖగోళ శాస్త్రం, వైద్య శాస్త్రం, భౌతిక శాస్త్రం, తత్వశాస్త్రం లలో విశేష పాండిత్యం, గొప్ప వాక్ పటిమ గలవాడు. తరీబ్ – ఇ – ఫిరోజ్ షాహి, ఫత్వా – ఇ – జహాంద్రి గ్రంధాల రచయిత జియావుద్దీన్ బదౌని, ఇతని సాహిత్య ప్రేమకు నోచుకున్న వాడే. మొదటి గ్రంథం బాల్బన్ కాలం నుండి ఫిరోజ్ షా తుగ్లక్ వరకు జరిగిన రాజకీయ చరిత్రను మనకు విపులంగా తెలియజేస్తున్నది. ఫిరోజ్ తుగ్లక్ చరిత్రను తెలిపే మరొక గ్రంథం షమ్స్– ఇ –సిరాజ్ బదౌనీ రాశాడు. మరొక రచయిత ఐన్ – ఉల్ – ముల్క్ ముల్తానీ, ఐన్ – ఉల్ – ముల్క్ మరియు మున్ షత్ – ఇ – మహ్రూ అను రెండు గ్రంథాలను రచించాడు. ఇతను అల్లావుద్దీన్ ఖిల్జీ, మహమ్మద్ బిన్ తుగ్లక్, ఫిరోజ్ షా తుగ్లక్ ల కొలువులులో పోషింప బడ్డారు. ఫిరోజ్ షా తుగ్లక్ కూడా గొప్ప పండితుడు. "ఫతూహత్ –ఇ –ఫిరోజ్ షాహి" అనే తన ఆత్మ కథను వ్రాసుకున్నాడు.

ఢిల్లీ సుల్తానులు దేశీయ భాషలను ఆదరించలేదు అనేది మనం ఇదివరకు తెలుసుకున్నాం. అయితే అనేకమంది స్వదేశీయులు తమ వ్యక్తిగత అభిరుచిని చూపించడంతో వివిధ దేశీయ భాషలలో సాహిత్యం బాగా అభివృద్ధి చెందింది. హిందూమతములో చైతన్యం నింపిన రామానుజాచార్యుడు విశిష్టాద్వైత సిద్ధాంతమును ప్రతిపాదించింది వీరి కాలంలోనే కావడం గమనార్హం. ఇతను బ్రహ్మ సూత్రాల మీద సంస్కృతంలో శ్రీ భాష్యం రచించి ముస్లిం పాలనలో హిందూ మతం పై జరిగే దాడులను ఎదుర్కొనే ధైర్యం కల్పించాడు. క్రీస్తుశకం 12వ శతాబ్దంలో బెంగాల్ (నవద్వీపం), మిథిలా ప్రముఖ సంస్కృత విద్యా కేంద్రాలుగా ఖ్యాతి కెక్కాయి. యోగ, న్యాయ, వైశేషిక విధానాలపై నాడు అనేక రచనలు వెలువడ్డాయి. పార్థసారథి మిశ్రుడు రచించిన శాస్త్ర దీపిక, జయదేవుని గీతగోవిందం, కల్హణుడి రాజతరంగిణి మొదలగునవి నాడు వెలువడ్డ గ్రంధాలు.

అభినవ 'పంపకవి' బిరుదాంకితుడైన నాగ చంద్రుడు, 'పంప రామాయణం', భాస్కరాచార్యుడు 'ఖగోళ శాస్త్ర విద్య', జీవ గోస్వామి సంస్కృతంలో రచించిన 12 రచనలు ముస్లిం పాలనలో వెలువడ్డాయి. పృథ్వీ రాజ్ చౌహాన్ ఆస్థానకవి ' చాంద్ బర్దాయి ' హిందీ భాషలో రచించిన పృథ్వీ రాజ్ రసో గ్రంధము, సారంగధరుడు రచించిన హామ్మీర్ రాసో, హమ్మీర్ కావ్యం లు కూడా ఈ కాలానికి సంబంధించినవే. గుజరాత్ గాయకుడు నర్సి మొహంతి అనేక దేశభక్తి పాటలను రచించి హిందూమత ఐక్యతకు కృషి చేశాడు. సంస్కృత రామాయణంను 'కృత్తి వాసుడు' బెంగాల్ భాషలోకి అనువదించగా, మహాభారతం ను కూడా బెంగాల్ భాషలోకి అనువదించి మహాభారతంలోని ఇతివృత్తాలను ప్రజలకు వివరించి వారికి నాటి సాంప్రదాయాల తో పాటు నైతిక ధర్మాలను బోధించడానికి ప్రయత్నించారు.

ఢిల్లీ సుల్తానేట్ పాలకులు భారతీయ భాషల అభివృద్ధికి తోడ్పడక పోగా ఇస్లాం మత వ్యాప్తికి అనేక విద్యా కేంద్రాలను ఏర్పాటు చేశారు. వాటిలో ముక్తబ్ లు, మదరసాలు ముఖ్యమైనవి. మదరసా లలో అనేక విద్యలను బోధించేవారు. మతబోధన తోపాటు సాహిత్యం, చరిత్ర, రాజనీతి, న్యాయ శాస్త్రాలు, ఖురాన్, పార్శీ తదితర విద్యలను బోధించేవారు. ముస్లిం విద్యార్థులకు ఉచితంగా విద్యాబోధన జరుగుతుండేది. గ్రామాలలో ప్రాథమిక విద్య అందుబాటులో ఉండేది. ఎక్కువమంది గ్రామీణులు విద్యను అభ్యసించడానికి అవకాశాలు తక్కువగా ఉన్నాయి. అయితే హిందూ ముస్లింలు ఇద్దరూ మమేకం కావడం గమనార్హం. ఆచారాలు, విశ్వాసాలు, కట్టుబాట్లలో విభేదాలు ఉన్నప్పటికీ హిందూ ముస్లింల సన్నిహితం గా మారి నూతన జీవన విధానమునకు

శ్రీకారం చుట్టిరి.

## 4.8 సారాంశం

1. హిందూ వ్యవస్థ లో కుల వ్యవస్థ నాలుగు వర్గాలుగా విడిపోయింది. అదనంగా పంచ వర్ణం, మహమ్మదీయ మతస్థులు కూడా చేరారు.
2. బలవంతంగా మత మార్పిడులు జరిగి, మతపరమైన ఘర్షణలు చెలరేగాయి.
3. హిందువులపై మతపరమైన 'జిజియా పన్ను' విధించారు.
4. ముస్లిం పాలకులు హిందువులను కాఫర్ లు గా అభివర్ణించేవారు. వారిని 'మ్లేచ్ఛు' లుగా భావించేవారు.
5. సమాజంలో స్త్రీ స్థానం చాలా దయనీయంగా ఉండేది.
6. విగ్రహారాధన తో కూడి ఉన్న హిందూ దేశాన్ని, పవిత్ర ముస్లిం రాజ్యంగా మార్చాలని పూనుకోవడం.
7. హిందూ దేవాలయాలను ధ్వంసం చేయడం, ఏ ఒక్క పాలకుడు హిందు ప్రజలను ఏకం చేయడానికి ప్రయత్నించలేదు. దీనితో శాశ్వతంగా భారతదేశం రెండు భిన్న వర్గాలుగా విడిపోయాయి.
8. ఆర్థిక సంపదపై కన్నేసిన ముస్లిం పాలకులు సంపద కేంద్రాలైన దేవాలయాలు, పట్టణాలను నిర్మూలించి, సంపదను కూడబెట్టారు.
9. సమాజంలో ఆర్థికంగా ధనికులకు, పేదవారికి చాలా వ్యత్యాసం పెరిగింది.
10. గ్రామాలు ఆర్థిక వ్యవస్థలో ముఖ్య పాత్ర వహించి, స్వయం సమృద్ధిగా వెలసిల్లినాయి. వ్యవసాయం నాడు గ్రామీణ ప్రజల ముఖ్యవృత్తి.
11. వ్యవసాయంతో పాటు గుజరాత్, బెంగాల్, కాలికట్ ప్రాంతాలు ముఖ్య పారిశ్రామిక కేంద్రాలుగా ఉన్నాయి.
12. పట్టు, నూలు వస్త్రాలు, వజ్రాల తో విలువైన అలంకరణ వస్తువులు నాడు భారతదేశంలో ఎక్కువగా ఉత్పత్తి అయ్యాయి.
13. వజ్రాలు, ముత్యాలు, ఏనుగు కోరలు, గంధపు చెక్కలు, లవంగాలు, మిరియాలు, పట్టు చీరలు నాడు ముఖ్యమైన ఎగుమతి వస్తువులు.
14. అశ్వాలు, ఎండు పండ్లు, రాగి, ఇతర విలాస వస్తువులు నాడు దిగుమతి చేసుకునే వస్తువులు.
15. దేబాల్, బ్రోచ్, కాంబే, ఠాణా, కాలికట్, క్విలన్ లు నాటి ముఖ్యమైన ఓడరేవులు.
16. ఢిల్లీ పాలకులు ఆర్థిక సంపద ను వాస్తు కళాభివృద్ధి కి వెచ్చించి మినార్ లు, మసీదులు ప్రాసాదాలు, సమాధులను నిర్మించారు.
17. ఢిల్లీ శైలి, రాష్ట్ర వాస్తు శిల్ప కళ, హిందూ వాస్తు కళ గా నాటి సుల్తాన్ పాలకుల కాలం లో వాస్తు కళాభివృద్ధి జరిగింది.
18. కువ్వత్ ఉల్ ఇస్లాం, దామ్ - దిన్ కా - జోంప్రా, కుతుబ్ మినార్, అలైధరాజాలు నాటి ఢిల్లీ శైలి లో నిర్మించిన కట్టడాలు.
19. కుతుబ్ మినార్, జాన్పూర్, బెనారస్, మాళ్వా, కాశ్మీర్ ప్రాంతాలలో నిర్మించిన కట్టడాలలో హిందూ

ముస్లిం వాస్తు కళ ను మనం గమనించవచ్చును.

20. విదేశీ భాషలైన పారశీకం, అరబ్బీ భాషలతో పాటు కొత్తగా ఉర్దూ భాష వీరికాలంలో ఆవిర్భవించింది.
21. ఢిల్లీ, లాహోర్, జాన్ పూర్ ప్రాంతాలు ప్రముఖ విద్యా కేంద్రాలు గా ప్రసిద్ధి చెందాయి.
22. ఫక్రుద్దిన్, మినహ్జుద్దీన్, రోహాని మాలిక్, తాజుద్దీన్ రేజాబ్ లు బానిస వంశం లో పోషింప బడిన రచయితలు.
23. ఢిల్లీ సుల్తానేట్ వంశ పాలనలో పేరుమోసిన కవి గాయకుడు అమీర్ ఖుస్రు. ఇతను రచించిన తుగ్లక్ నామా మంచి గ్రంథం ఇతడు తుతి – హింద్ గా ప్రసిద్ధికెక్కాడు.
24. జియావుద్దీన్ బరౌనీ మహమ్మద్ బీన్ తుగ్లక్ కాలంలో లో పోషించే బడినాడు.
25. ఆత్మకథ ఫతు హత్ – ఇ – ఫిరోజ్ షాహి ని రాసుకున్న పాలకునిగా ఫిరోజ్ షా తుగ్లక్ పేరు సంపాదించాడు.
26. ముస్లిం సాహిత్యం తో పాటు దేశీయ సాహిత్యం కూడా నాడు బాగా అభివృద్ధి చెందింది.
27. అభినవ పంప కవి నాగ చంద్రుడు, జీవ గోస్వామి, జయదేవుడు, కల్హణుడు, చాంద్ బర్థాయ్, సారంగధరుడు లాంటి కవులు నాటి సాహిత్యాభివృద్ధికి ఎంతో కృషి చేశారు.
28. కృత్తి వాసుడు రామాయణం ను బెంగాల్ భాషలోకి అనువదించాడు.
29. మహమ్మదీయ విద్యావ్యాప్తికి నాడు మదరసాలు ప్రముఖ పాత్ర వహించాయి.
30. చరిత్ర, రాజనీతి, న్యాయశాస్త్ర లతోపాటు ఖురాన్, పార్శి తదితర విద్య లను బోధించేవారు.
31. హిందువులను ముస్లిం పాలకులు విద్యాపరంగా అభివృద్ధి చేయడానికి ఎక్కువ చర్యలు చేపట్టక పోయినప్పటికీ ప్రజల మధ్య సఖ్యతను గమనించవచ్చు.

## వ్యాస రూపమాదిరి ప్రశ్నలు

1. ఢిల్లీ సుల్తానుల పాలనా కాలంలో లో ఉత్తర భారతదేశంలో ఉన్న సామాజిక పరిస్థితులు గురించి రాయండి ?
2. ఢిల్లీ సుల్తానుల పాలనా కాలంనాటి ఆర్థిక పరిస్థితులను వివరించండి?
3. ఢిల్లీ సుల్తానేట్ పాలకులు వాస్తు కళ అభివృద్ధి చేసిన సేవలను సవివరంగా వివరించండి?
4. ఢిల్లీ సుల్తానేట్ పాలకులు సాహిత్య అభివృద్ధికి చేసిన కృషి వివరించండి?

## లఘు ప్రశ్నలు:

1. ఢిల్లీ సుల్తానేట్ కాలంలో స్త్రీ పరిస్థితులను వివరింపుము?
2. ఢిల్లీ సుల్తానేట్ కాలం నాటి మత పరిస్థితులను వివరింపుము?
3. ఢిల్లీ శైలికి చెందిన వివిధ నిర్మాణాలను తెలపండి?
4. అమీర్ ఖుస్రూ

## బహులైచ్ఛిక ప్రశ్నలు

1. కాఫర్ లు అనగా ( )

ఎ) ముస్లిం పాలకులు హిందువులను అభివర్ణించిన వారు

బి) నయా ముస్లింలు

సి) టర్కీలు

డి) హిందూ ముస్లిం ల కలయికతో ఏర్పడిన నూతన వర్గం

2. ఢిల్లీ సుల్తానేట్ కాలంలో భారతదేశంలో ఉండిన వివిధ శాఖలు ( )

ఎ) షియా లు, సూఫీ లు

బి) సూఫీ లు

సి) బొహర, ఖోజా

డి) పై అన్నియు.

3. జిజియా పన్ను అనగా ? ( )

ఎ) హిందువులపై పన్ను

బి) భూమి శిస్తు

సి) దేవాలయాల పై పన్ను

డి) బందిపోటు దారులపై పొన్ను

4. కుతుబ్ మినార్ నిర్మాణంతో సంబంధమున్న పాలకులు ఎవరు ? ( )

ఎ) ఐబక్

బి) ఇల్ టూట్ మిష్

సి) ఫిరోజ్ షా తుగ్లక్

డి) పై అందరూ

5. ఇండో - ఇస్లామిక్ వాస్తు కళ అనగానేమి ? ( )

ఎ) ఢిల్లీ శైలి

బి) రాష్ట్రాల శైలి

సి) అరబిక్ వాస్తు కళ

డి) హిందూ-ముస్లింల వాస్తు కళ

6. హిందూ ముస్లిం వాస్తు కళకు పేరుగాంచిన నగరాలు? ( )

ఎ) జాన్ పూర్

బి) బెనారస్

సి) మాల్వా, కాశ్మీర్

డి) పై అన్నియు

7. ప్రముఖ విద్యా కేంద్రాలు గా ఢిల్లీసుల్తాన్ ల ఏకకాలంలో పేరుగాంచినవి ? ( )

ఎ) ఢిల్లీ

బి) లాహోర్

సి) జాన్పూర్

డి) పై అన్నియు

8. ఫిరదౌసి రచించిన గ్రంథం ఏది? ( )

ఎ) షహనామా

బి) పాదుషా నామా

సి) బాబర్ నామా

డి) జహీర్ నామా

9. ఇల్ టూట్ మిష్ కొలువులో పోషింప బడిన రచయితలు ఎవరు? (      )

ఎ) మినహా జుద్దీన్

బి) రొహానీ మాలిక్

సి) తాజుద్దీన్ రెజాబ్

డి) పై వన్నియు

10. తరీబ్ – ఇ – ఫిరోజ్ – షాహి గ్రంథ రచయిత జియావుద్దీన్ బరౌని ఎవరి కొలువులో పోషింపబడినాడు ? (      )

ఎ) ఫిరోజ్ షా తుగ్లక్

బి) మహ్మద్ బీన్ తుగ్లక్

సి) ఘిమాజుద్దీన్ తుగ్లక్

డి) బాల్బాన్

11. దళమాల్ – ఇ – ఫిరోజ్ – షాహి అనే అముద్రిత పుస్తకం ను పారశీక భాష లో తర్జుమా చేయించిన ఢిల్లీ సుల్తాన్ ఎవరు ? (      )

ఎ) ఫిరోజ్ షా తుగ్లక్

బి) మహమ్మద్ బీన్ తుగ్లక్

సి) ఘయాజుద్దిన్ తుగ్లక్

డి) అల్లా ఉద్దీన్ ఖిల్జి

12. బ్రహ్మ సూత్రాల మీద శ్రీ భాష్యం రాసిన వారు ఎవరు ? (      )

ఎ) రాజా రామ్మోహన్ రాయ్

బి) దయానంద సరస్వతి

సి) వివేకానంద

డి) రామానుజాచార్యుడు

13. పార్థసారథి మిశ్ర రచించిన గ్రంథం ? (      )

ఏ) గీతా గోవిందం

బి) రాజ తరంగిణి

సి) శాస్త్ర దీపిక

డి) అర్థ శాస్త్రం

14. పృథ్వీరాజ్ రాసో రచయిత చాంద్ బర్ధాయ్ ఏ భాషలో రాయబడింది? ( )
ఎ) హిందీ
బి) పారశీకం
సి) అరబ్బీ
డి) సంస్కృతం

15. ముక్తబ్ మదరసాలు ఏవి ? ( )
ఎ) హిందూ దేవాలయాలను ధ్వంసం చేసే సంస్థలు
బి) ముస్లిం విద్య వ్యాప్తికి, మత వ్యాప్తికి కృషి చేసే సంస్థలు
సి) మత సంస్థలు
డి) హిందూ మతాన్ని అణచి వేసే సంస్థలు

**క్రింది వాటిని జతపరుచుము**

**I**

| | | |
|---|---|---|
| 1. ఉలేమాలు | ( ) | ఎ) హిందువులు మహమ్మదీయులకు చేసిన నామకరణం |
| 2. మదరసాలు | ( ) | బి) ముస్లింలు హిందువులు కు చేసిన నామకరణం |
| 3. జిజియా పన్ను. | ( ) | సి) హిందువుల పై విధించిన మత పన్ను |
| 4. కాఫర్‌లు | ( ) | డి) మత విద్యా సంస్థలు |
| 5. మ్లేచ్ఛులు | ( ) | ఇ) మత గురువులు |

**II**

| | | |
|---|---|---|
| 1. దార్–ఉల్–ఇస్లాం | ( ) | ఎ) వెండినాణెం |
| 2. దార్–ఉల్–హర్బ్ | ( ) | బి) రాగినాణెం |
| 3. సర్–బంద్ | ( ) | సి) ఐరోపావాసులు శిరస్సును అలంకరించుకొను పద్ధతి |
| 4. జితాల్ | ( ) | డి) విగ్రహారాధనతో కూడిన హిందూ దేశం |
| 5. టంక | ( ) | ఇ) పవిత్రమైన ముస్లిం రాజ్యం |

**III**

1. కువ్వత్–ఉల్–ఇస్లాం ( ) ఎ) ఘియాజుద్దీన్ తుఘ్లక్
2. కుతుబ్ మీనార్ ( ) బి) అల్లావుద్దీన్ ఖిల్జీ
3. ఢిల్లీలోని రెడ్ ప్యాలెస్ ( ) సి) బాల్బన్
4. అలైదర్వాజా ( ) డి) ఇల్‌టుట్‌మిష్
5. అమలకలశం ( ) ఇ) కుతుబుద్దీన్ ఐబక్

## ఉపయుక్త గ్రంథాలు :

1. Iswari Prasad : History of Medieval India from 647 to 1526 A.D
2. Majumdar, RC : History and Culture of the Indian People
3. Mehta, J.C : Advanced Study in the History of Medieval India,
4. Pannikkar K.M. : A Survey of India
5. Qureshi, I.H : The Administration of the Sultanate of Delhi
6. Srivastsava, A.L. : Sultanate of Delhi
7. Tarachand : Influence of Islam on Indian Culture
8. Yousuf Hussain : Glimpses of Indian Culture
9. వారణాసి యశోదాదేవి, బి.యస్.యల్. హనుమంతరావు : భారతదేశ చరిత్ర సంస్కృతి ప్రథమ భాగం, తెలుగు అకాడమి ప్రచురణ.

**బి. గంగాధర్**

## పాఠము - 5

# భక్తి ఉద్యమం

5.0 లక్ష్యాలు

5.1 పరిచయం

5.2 భక్తి ఉద్యమ కారణాలు

5.3 భక్తి ఉద్యమ లక్షణాలు

5.4 భక్తి ఉద్యమ కారులు - భావనలు

5.4.1 రామానుజాచార్యుడు

5.4.2 నింబార్కుడు

5.4.3 మద్వాచార్యుడు

5.4.4 రామానందుడు

5.4.5 వల్లభాచార్యుడు

5.4.6 నామదేవుడు

5.4.7 చైతన్యుడు

5.4.8 కబీర్

5.4.9 గురునానక్

5.5 భక్తి ఉద్యమ ప్రాముఖ్యత

5.6 సంగ్రహంగా

5.7 పరీక్షనమూనా ప్రశ్నలు

5.8 ఉపయుక్తగ్రంథాలు

## 5.0 లక్ష్యాలు :

**ఈ పాఠ్యాంశాన్ని చదవడం వలన, మీరు క్రింది విషయాలను తెలుసుకోగలగాలి.**

1. మధ్యయుగ భక్తి ఉద్యమ కారణాలు, లక్షణాలు.
2. మధ్యయుగ ఉద్యమకారుల భోదనలు.
3. భక్తి ఉద్యమము యొక్క ప్రాముఖ్యత
4. సమకాలీన సమాజం పై భోదనల ప్రభావం

## 5.1 పరిచయం :

మధ్యయుగ కాలంలో జరిగిన మతోద్యమాలలో భక్తి ఉద్యమం ముఖ్యమైనది. ఈ ఉద్యమం సమాజోద్ధరణను భక్తి మార్గం ద్వారా సంస్కరించుటకు ప్రయత్నించింది. భగవంతుని పట్ల నిరంతర, అసమాన్యమైన ప్రేమే భక్తి మధ్యయుగ భక్తి. ఉద్యమానికి భగవద్గీత, భాగవత పురాణములు, మహ్మదీయ మతం ముఖ్య ఆధారములుగా చెప్పవచ్చును. రామానుజాచార్యుడు, నింబార్కర్, మద్వాచార్యుడు, రామానందుడు, వల్లభాచార్యుడు. చైతన్యుడు, నామదేవుడు, కబీర్, గురునానక్ లు భక్తి మార్గం ద్వారానే భగవంతుని చేరగలము అని ప్రభోదించారు. వీరి బోధనలు సులువుగా, ఆచరించడానికి ప్రయాస లేక పోవడం చేత అన్ని వర్గాల వారు భక్తి ఉద్యమం వలన నైతికతను పెంపొందించు కొనుటకు ప్రయత్నం చేసారు. సమాజంలోని అంతరాలను, కుల మత వైషమ్యాలను మధ్యయుగ భక్తి ఉద్యమం కొంతమేర రూపుమాపుటకు కృషిచేసినది అని చెప్పవచ్చును.

## 5.2 భక్తి ఉద్యమ కారణాలు

మధ్యయుగ భారత దేశంలోని భక్తి ఉద్యమం విశిష్టమైనది. హైందవ మతంలోని కర్మకాండకు, కుల వ్యవస్థకు, వ్యతిరేకంగా ప్రభవించిన జైన, బౌద్ధ మతాలవలె, భక్తి ఉద్యమం కూడా ఒక సంస్కరణోద్యమం. ఈ ఉద్యమానికి గల కారణాలను క్రింది విధంగా పేర్కొనవచ్చును..

1. ఇస్లాం మత ఆదర్శాలు అనగా సర్వమానవ సౌభ్రాతృత్వం, సమాజంలోని కుల వ్యవస్థను, అస్పృశ్యతను ఖండించడం, విగ్రహారాధనను వ్యతిరేకించడం, ఏకేశ్వరోపాసనను ప్రభోదించడం వంటివి హిందూమత సూత్రాలకు సవాలుగా మారాయి.

2. హిందూ మతంలోని బహు దేవతారాధన, అర్థరహిత కర్మకాండలు, వర్ణవ్యత్యాసాలు మొదలగు లోపాల వలన హిందువులు తమ మతాన్ని సంస్కరించు కొనుటకు భక్తి మార్గం కు పూనుకొన్నారు.

3. సమాజంలో సమతను ప్రవేశ పెట్టడంలో ఇస్లాం మతం ముందు వరుసలో వుండేది. అందువలన అట్టడుగు వర్గాల వారు, నిమ్న వర్ణాల వారు అగ్రవర్ణాల వారితో పాటూ సమాన గౌరవం పొందుటకు ఇస్లాం మతాన్ని స్వీకరించారు. ఈ మత మార్పిడులను అరికట్టుటకు హిందువులు భక్తి ఉద్యమము ద్వారా హిందూ మతాన్ని సంస్కరించు కొన్నారు.

4. హిందూ మతంలోని వైష్ణవ, శైవ శాఖల మధ్య ఉన్న బేధాభిప్రాయాలు, అనైక్యతను రూపమాపడం కూడా భక్తి ఉద్యమానికి ఒక కారణంగా పేర్కొన వచ్చును.

## 5.3. భక్తి ఉద్యమ లక్షణాలు

క్రీ.శ. 11వ శతాబ్దం నుండి 14 వ శతాబ్దం వరకు కొనసాగిన భక్తి ఉద్యమం కొన్ని ప్రత్యేక లక్షణాలను సంతరించుకొన్నది. ఈ లక్షణాలు ప్రతి భక్తి ఉద్యమ కారుని ప్రబోధనలలో స్పష్టంగా గోచరిస్తాయి. వాటిలో కొన్నింటిని స్వయంగా ఆచరించి, అనుభవపూర్వకంగా సామాన్య ప్రజలకు అర్థం అయ్యే మాధ్యమములో బోధించారు.

1. దేవుడు ఒక్కడే. దేవుడి అనుగ్రహం, కృప, దయ ను పొందుటకు భక్తి మార్గం సరైనది. ఈ మార్గం ద్వారా భగవంతున్ని చేరుకోవచ్చు.
2. భక్తి ఉద్యమ మత గురువులు అందరూ విగ్రహారాధనను, తీర్థయాత్రలను, మత కర్మ కాండలను, ఆడంబరాలను ఖండించారు.
3: భక్తి ఉద్యమ మత గురువులు అందరూ వారి వారి స్థానిక భాషల్లో ప్రచారం చేసారు.
4. సమాజంలోని హిందూ, ముస్లింల ఐక్యత కోసం కృషి చేయడం భక్తి ఉద్యమం యొక్క ముఖ్య లక్షణం.
5. సర్వమానవ సమానత్వాన్ని చాటి, సమాజంలోని అంతరాలను, తరతమ భేదాలను తొలగించడము.
6. మత ఆచారాలను సులభతరం చేయడం, సామాన్య ప్రజలు కూడా సులువుగా ఆచరించ గల నియమ నిబంధనలను బోధించడం మొదలగునవి భక్తి ఉద్యమ లక్షణాలు.

## 5.4 భక్తి ఉద్యమకారులు - భావనలు

భక్తి ఉద్యమాన్ని ప్రచారం చేసిన మత గురువులను, తత్వవేత్తలను, సిద్ధాంతకర్తలను "భక్తి ఉద్యమకారులు" అని అంటారు. వెబర్, గ్రియర్సన్ వంటి పండితులు భక్తిని కైవల్యానికి మార్గమనీ, భారతీయులు ఏకేశ్వరోపాసన అనగా 'దేవుడు ఒక్కడే' అనే భావనను క్రైస్తవ మతం నుంచి గ్రహించారని భావించారు. కానీ ఈ భావన సరైనది కాదు. రామానందుడు, శంకరుడు మొదలగు వారు ఏ కేశ్వరోపాసన భావన ఇస్లాం ప్రభావం వలన వచ్చిందని భావించారు. ఈ భావన కూడా సరైనదికాదు. ఎందుకంటే భారతదేశంలో క్రీ..పూ 6 వ శతాబ్ధం నాటికి ముందే వచ్చిన భాగవత మతం, తైత్తిరేయ అరణ్యకంలలో నారాయణ, విష్ణు అనే భావనను ప్రతిపాదించడం జరిగింది. కర్మ, జ్ఞాన, భక్తి, వైరాగ్యాలనే నాలుగు మార్గాలలో భక్తి మార్గాన్ని ఎక్కువ మంది స్వీకరించారు.

రాముడు, కృష్ణుడు, శివుడు, అల్లా పేరేదైనా దివ్యత్వం, దైవం, దైవతత్వం ఒక్కటే. ఉప నిషద్వేదాంత సంప్రదాయానికి ఒక కర్మపరమైన గమ్యం భక్తి. దీనినే రామానుజాచార్యులు దక్షిణాదినీ, రామానందుడు ఉత్తరాదిన స్వీకరించి ప్రచారం చేసారు. "దేహమే దేవాలయం, జీవుడే సనాతనుడు" అనే నమ్మకం ప్రబలి రాళ్ళతోనూ, ఇటుకలతోనూ కట్టిన దేవాలయం కంటే, పాంచ భౌతికమైన శరీరం అనే ఆలయంలో తమ ఇష్టదేవున్ని ప్రతిష్ఠించుకొనే పద్ధతే భక్తి. గురు శిష్య పరంపరగా కొనసాగిన భక్తి భావన సంవాదాలుగా, కీర్తనలుగా, కథనాలుగా, మూలతత్వాన్ని ప్రతిపాదించింది.కొంతమంది భక్తులు తమ నియమాల ద్వారా, స్వీయ కఠోర నియమాల ద్వారా, తమ జీవితాన్ని నియంత్రణలోకి తెచ్చుకొని, తమ ఇష్టదైవానికే కైంకర్యం చేసారు. వీరి స్ఫూర్తితో భక్తి భావన నలు దిశలా విస్తరించింది.

రామానుజాచార్యులు శూద్రులతో సహా అందరికీ వైష్ణవ దీక్ష ఇవ్వడం ద్వారా సగుణాత్మకుడైన భగవంతుడికి, భక్తుడికి భక్తి భావనే అనుసంధానంగా పేర్కొన్నారు. క్రీ.శ 12వ శతాబ్దానికి చెందిన నించార్కుడు కృష్ణపారమ్యతను, కృష్ణభక్తిని ప్రతిపాదించాడు. క్రీ.శ 14వ శతాబ్దానికి చెందిన రామానందుడి నుంచి భక్తి ఉద్యమం కబీరు, నానక్, వల్లభాచార్యుడు, చైతన్యుడు, నామదేవుడు, వంటివారి క ృషి ద్వారా విస్తరించింది. అలహాబాద్‌కు చెందిన రామానందుడు సీతారాముల భక్తిని హిందీ భాషలో, స్త్రీ పురుష, కుల విచక్షణ లేకుండా భోదించాడు. రామానందుడికి గల 12 మంది గొప్ప శిష్యులలో అన్ని కులాలకు చెందిన ప్రముఖ భక్తి ప్రబోధకులు గలరు. ఉదాహరణకు మంగలివాడైన సైన్‌దాస్, మాదిగ కులానికి చెందిన రైదాస్, నేత పనివారల కులానికి చెందిన కబీరు ప్రముఖులు.

## 5.4.1 రామానుజాచార్యుడు

రామానుజాచార్య మధ్యయుగంలో భక్తి మార్గాన్ని ప్రచారం చేసిన మొదటి సంస్కర్త, వేదాంతి మరియు మతగురువు. ఇతను క్రీ.శ..1017 సంవత్సరము లో తమిళనాడు రాష్ట్రంలోని చెన్నై పట్టణ సమీపాన గల శ్రీ పెరంబూరు గ్రామంలో జన్మించాడు. రామానుజాచార్యుల మామగారైన తిరుమల నంచి వద్ద రామాయణం నేర్చుకోవడానికి తిరుమలకు వచ్చి ఒక సంవత్సరము పాటు తిరుమలలో గడిపాడు. ప్రస్తుతం తిరుమల ఆలయంలో నిర్వహిస్తున్న వైఖానస, ఆగమ పూజా విధానాలు రామానుజాచార్యులు రూపొందించినవే. రామానుజుడు తిరుపతిలోని శ్రీ గోవిందరాజస్వామి వారి విగ్రహాన్ని క్రీ.శ 1130 ఫిబ్రవరి 24 వ తేదీన ప్రతిష్టించినట్లు మనకు ఆధారాలు గలవు. భగవంతుని నిర్గుణ రూపంలో కాకుండా, సగుణ రూపంలో పూజించడాన్ని ప్రోత్సహించాడు. భక్తి ఒక్కడే మోక్షానికి మార్గమని, మోక్ష సాధనలో ధన్యత లేదని, ఏ కులం వారైనా మోక్షానికి అర్హులేనని రామానుజుడు బోధించాడు. ఇతని బోధనలు విశిష్టాద్వైత సిద్ధాంతంగా ప్రాచుర్యంలోకి వచ్చాయి.

## 5.4.2 నింబార్కుడు

రామానుజాచార్యుల సమకాలీనుడైన నింబార్కుడు కూడా భక్తి మార్గాన్ని ప్రచారం చేసాడు. ఇతని బోధనలు " ద్వైతా-ద్వైత" సిద్ధాంతంగా ప్రచారం పొందాయి. ఇతడు దక్షిణ భారతదేశం నుండి ఉత్తర భారత దేశం కు వెళ్ళి అక్కడ తన ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించాడు. నింబార్కుడు కృష్ణ భగవానుడి పరమ భక్తుడు. కృష్ణ భగవానుని పాద పద్మములను చేరుకోవడానికి సులువైన మార్గం భక్తి మార్గమేనని నింబార్కుడు బోధించాడు.

## 5.4.3 మధ్వాచార్యుడు

మధ్వాచార్యుడి అసలుపేరు వాసుదేవుడు. ఆనంద లౌర్దుడు అనేపేరు కూడా కలదు. మధ్యయుగానికి చెందిన (క్రీ.శ. 1198 1275) మధ్వాచార్యుడు దక్షిణ కనరా జిల్లాలోని ఉడిపిలో జన్మించాడు. భక్తిద్వారా జ్ఞానాన్ని సాధించిన వారికి మోక్షప్రాప్తి కలుగుతుందని, జీవాత్మ పరమాత్ముడు వేరని భోదించాడు. ఇతన ద్వైత సిద్ధాంత భావనను ప్రకటించాడు. ఋగ్వేదంలోని తొలి భాగాలకు, దశోపనిషత్తులు, భగవద్గీతకు భాష్యాలు లాంటి 35 గ్రంధాలను రచించాడు.

## 5.4.4 రామానందుడు

భక్తి ఉద్యమకారుల్లో అగ్రగణ్యుడు రామానందుడు. ఉత్తర భారత దేశంలో భక్తి ఉద్యమాన్ని విశేష వ్యాప్తిలోకి తెచ్చాడు. ఆర్.జి. భండార్కర్ అనే చరిత్ర కారుని మాటల్లో రామానందుడు క్రీ.శ 1299–1300 ప్రాంతంలో జన్మించి, క్రీ.శ 1411 వరకు జీవించాడని పేర్కొన్నాడు. ఇతని జీవిత కాలాన్ని గురించి చాలా వివాదముంది. అలహాబాదు (ప్రయాగ) రామానందుని జన్మస్థానం. రామానందుడు కుల, మత భేదాలు మానవుల – సృష్టి అని, అవి తాత్కాలికమని, వాటిని త్యజించనిదే సమాజ ప్రగతి సాధ్యపడదని బోధించాడు. సమాజంలో సమతా భావ వ్యాప్తికి గొప్ప కృషి చేసాడు. అన్ని కులాలకు చెందిన వారు రామానందుని శిష్యులుగా ఉండేవారు. స్త్రీలకు పురుషులతో సమానంగా స్థానాన్ని కల్పించి, విప్లవాత్మక సంస్కరణలను చేసాడు. రామానందుని శిష్యుల్లో అందరి కంటే గొప్పవాడు కబీర్.

## 5.4.5 వల్లభాచార్యుడు

వల్లభాచార్యుడు వారణాశిలో క్రీ.శ.1479 లో ఒక తెలుగు బ్రాహ్మణ కుటుంబంలో జన్మించాడు. ఇతని తండ్రి లక్ష్మణ భట్టు ఆంధ్ర ప్రాంతానికి చెందిన వాడు అయినప్పటికీ మీరు వారణాశి (కాశీ) లో స్థిరపడ్డారు. వల్ల భాచార్యుడు చిన్నతనంలోనే తల్లిదండ్రులను కోల్పోయాడు. బాల్యంలోనే వేద వేదాంగాలను అభ్యసించి వేదాధ్యయనంలో ప్రవీణ్యత చెందాడు దక్షిణ భారత దేశంలోని శ్రీకృష్ణదేవరాయుల ఆస్థానం ను సందర్శించి శైవ ప్రతిపాదనలను ఖండించాడు. ఇతను శుద్ధాద్వైతం అనే సిద్ధాంత భావన ను ప్రచారం గావించాడు. ఆత్మ పరమాత్మల భేదాన్ని అంగీకరించాడు. శ్రీ కృష్ణ భక్తి తత్వాన్ని బహుళవ్యాప్తిలోకి తెచ్చారు. శ్రీకృష్ణుని ఆరాధించే వారికి మోక్షం సులభసాధ్యం అని ప్రబోధించాడు.

వల్లభాచార్యుడు రచించిన మత గ్రంథాల్లో 'సంబోధిని', 'సిద్ధాంత రహస్యం' అనేవి బహుళ వ్యాప్తి లోనికి వచ్చాయి. వల్లభాచార్యుడు పరమపదించిన తర్వాత ఇతని భార్య మహాలక్ష్మి, కుమారుడైన విఠలనాథుడు కృష్ణ భక్తి తత్వాన్ని విశేషంగా ప్రచారం చేసారు. మొఘల్ చక్రవర్తి అయిన అక్బర్ విఠలనాథునికి రాజస్థాన్ లోని జైత్పూర్, గోక్లా జాగీరులిచ్చి గౌరవించాడు. వల్లభాచార్యుని కృష్ణ భక్తి తత్వం ఉత్తర భారతదేశమంతా, ప్రత్యేకించి గుజరాత్ లో విశేషంగా వ్యాప్తి చెందింది.

## 5.4.6 నామ దేవుడు

నామ దేవుడు మహారాష్ట్ర కు చెంది భక్తి ఉద్యమ కారుడు. ఇతను క్రీ.శ 1426 లో జన్మించాడు. మహారాష్ట్రలో భక్తి ఉద్యమాన్ని ప్రచారం చేసిన మత గురువు లలో ఇతను మొదటివాడు. వర్ణవ్యవస్థ విగ్రహారాధనను, మతాచారాలను ఖండించాడు. ఇతని భావాలను సామాన్య ప్రజల హృదయాలకు హత్తుకునేటట్లు, సులభ శైలిలో పద్యాల రూపంలో వ్యక్తంచేసాడు. దేవుని దృష్టిలో హిందూ, ముస్లిం, బ్రాహ్మణ, చందాలురు అంతా సమానమే అని పేర్కొన్నాడు.

## 5.4.7 చైతన్యుడు

వల్లభాచార్యుని సమకాలీనుడు చైతన్యుడు. ఇతను బెంగాల్ దేశపు ప్రసిద్ధి చెందిన వైష్ణవ మత సంస్కర్త. పశ్చిమ బెంగాల్‌లోని 'నాడియాలో' క్రీ.శ 1485 వ సంవత్సరమున జన్మించాడు. ఈశ్వరి అనే గురువు వద్ద కృష్ణమంత్రాన్ని గ్రహించి, తన 25 వ ఏట సన్యాసాశ్రమాన్ని స్వీకరించి, దేశంలోని అనేక ప్రాంతాల్లో పర్యటించాడు. పరమాత్ముడైన కృష్ణ భగవానుని చేరుకోవడానికి భక్తి మార్గం తప్ప ఇంకొక మార్గం లేదని చైతన్యుడు ప్రకటించారు. సంకీర్తనల ద్వారా, భక్తి గేయాల ద్వారా, కృష్ణ భక్తిని ప్రచారం చేసాడు. కులవ్యవస్థను విమర్శిస్తూ, విశ్వమానవ సౌభ్రాతృత్వాన్ని ప్రభోధించాడు. కర్మకాండలను కూడా చైతన్యుడు తీవ్రంగా విమర్శించాడు. విశ్వాన్నంతటిని నడిపిస్తున్న సూత్రం ప్రేమ అని, చైతన్యుడు విశ్వసించాడు. ఆ విశ్వాసమే అతని బోధనలకు శక్తి నిచ్చింది. కుల తారతమ్యాలను పాటించకుండా, అంటరాని వారితో సహా ప్రజలందరికీ కృష్ణభక్తిని బోధించాలని చైతన్యుడు తన శిష్యులకు ఉపదేశించాడు. స్మరణ, మనన, సంకీర్తనలు విగ్రహారాధన కంటే గొప్పవి అని నమ్మాడు. జయదేవుడు, చండీదాసు రచించిన భక్తి గేయాలు రాధాకృష్ణుల ప్రేమతత్వాన్ని చక్కగా వివరిస్తూ విరివిగా ప్రచారం చేసాడు.

## 5.4.8 కబీర్ 1.4.8. కబీర్

రామానందుని శిష్యులలో ప్రముఖుడు, మధ్య యుగానికి చెందిన మత సంస్కర్తలలో అందరికంటే గొప్పవాడు కబీర్. కబీర్ పుట్టుకకు సంబంధించిన ఒక కథ బాగా ప్రచారంలో వున్నది. ఆ కథ ప్రకారం బెనారస్ కు చెందిన ఒక బ్రాహ్మణ విధవరాలు కు క్రీ.శ 1398 కబీర్ జన్మించాడు. సంఘ బహిష్కరణ నుండి తప్పించు కోవడానికి ఆమె తన శిశువును చెఱువులో వదిలి వేసిందని, ఆశిశువును "నీరు", "నీమ" అనే నేత పని చేసే దంపతులు చేరదీసి పెంచుకొన్నారు. ఆ బాలునికి కబీర్ అని నామకరణం చేసారు. యుక్త వయస్సుకు వచ్చిన కబీర్ కు "లోయ్" అనే మహిళతో వివాహం అయింది. వివాహం తరువాత కబీర్ సంసారిక జీవితంలో సంతృప్తి చెందక అతని ఆలోచనలలో విప్లవాన్ని తెచ్చుకొన్నాడు.

మతం పేరుతో జరుగుతున్న అన్యాయాలను, హింసను అతడు ఖండించాడు. కబీర్ ముస్లీం మతానికి చెందిన వాడైనా తన గురువు రామానందుని నుండి అహింస, నైతిక విలువలు, భక్తి ప్రపత్తిని గ్రహించాడు. అలాగే సూఫీ సన్యాసుల మార్మిక భావాలను అర్థం చేసుకొన్నాడు. సొంత సాధన, ధ్యానం ద్వారా ఏర్పరుచుకొన్న ఆధ్యాత్మిక భావాలే కాక, ఇతరుల నుండి విన్న వాటిని కూడా కలుపుకొని సామాన్య ప్రజలకు అర్థం అయ్యే భాషలో తన బోధనలను కొనసాగించాడు.

కబీర్ బోధనలను 'రమణీస్' 'సబీస్' 'సబద్' లుగా విభజించి, వీటిని మొత్తాన్ని కలిపి "బిజక్" అని అంటారు.

కబీర్ బోధనలు ఆనాటి హిందూ మహమ్మదీయ భావ సమైక్యతను ప్రతిబింబిస్తాయి. "హిందువులు మహమ్మదీయులు ఒకే మట్టితో తయారైన కుండలు" అని కబీర్ వ్యాఖ్యానించాడు. విశ్వమానవ సౌభాతృత్వాన్ని బోధించే మతాన్ని కబీర్ బోధించాడు. రామ్, రహీమ్, అల్లా, ఖుదా, హరి, గోవింద్ అనే అనేక పేర్లతో పిలువబడుతున్నప్పటికీ దేవుడొక్కడే అని కబీర్ ప్రచారం చేసాడు. కబీర్ శిష్యులను 'కబీర్ పంథి' అని అంటారు

కె. ఎస్. లాల్ అనే పండితుని అభిప్రాయంలో, కబీర్ "హిందూ మహమ్మదీయులందరూ భగవంతునికి ఒక్కటే, సమానమే", అనే సిద్ధాంతాన్ని నిస్సంశయంగా పదే పదే ప్రకటించిన బహుశా మొట్టమొదటి సంస్కర్త.

## 5.4.9 గురునానక్

సిక్కు మత స్థాపకుడైన నానక్, కబీర్ వలె, గొప్ప సాంఘిక మత సంస్కర్త. క్రీ.శ. 1469 వ సంవత్సరం నవంబర్ 26వ తేదీన ప్రస్తుత పాకిస్థాన్‌లోని లాహొూర్‌కు సమీపంలోని తల్వండి( ప్రస్తుతం దీనిని నాన్ కానా సాహెబ్ అని అంటారు) లో జన్మించాడు.

ఆధ్యాత్మిక చింతన వలన చేస్తున్న ఉద్యోగాన్ని, సంసార కుటుంబాన్ని, వదిలి సన్యాసంను స్వీకరించాడు. పంజాబ్ లోని కర్తార్ పూర్ లో స్థిర నివాసమేర్పరుచుకొని అక్కడ తన భావాలను తన అనుచరులకు బోధించాడు.

భారత ఉప ఖండంలోని అనేక ప్రాంతాలను సందర్శించి తన బోధనలతో హిందూ- మహమ్మదీయ సమైక్యత ను పెంపొందించి, వీరి మధ్య గల విభేదాలను తగ్గించడానికి ప్రయత్నం చేసాడు. పేద ప్రజల కొరకు ఆశ్రమాలను ఏర్పాటు చేసి, పేదవారికి ఆహారాన్ని సమకూర్చారు. గురునానక్ బోధనలను ' ఆదిగ్రంథ్ " గా సంకలనం చేసారు. కబీర్ వలె నానక్ కూడా కర్మకాండలను, తీర్థయాత్రలను, విగ్రహారాధనను ఖండించి, పరమాత్ముడిని చేరుకోవడానికి, భక్తి, ప్రేమ యే ఉపయోగపడుతాయని వక్కాణించాడు. నానక్ బోధనల ఆధారంగా ఆవిష్కరించిన మతాన్ని సిక్కు మతం అని అంటారు. నానక్ 'ఖల్సా వ్యవస్థ' ను స్థాపించి చాలా మంది వెనుకబడిన వర్గాలను సిక్కు మతంలో చేరమని ప్రభోదించాడు. ఖల్సాలు అనగా పవిత్రమైన అని అర్థం. "ఆది గ్రంధ్" సిక్కుల పవిత్ర గ్రందంగా ప్రకటించబడింది. పంజాబీభాషలో సిక్ అనగా శిష్యుడు అని అర్థం.

## 5.5 భక్తి ఉద్యమ ప్రాముఖ్యత - ఫలితాలు

భక్తి సిద్ధాంతాన్ని ప్రబోధించిన ఉద్యమ కారులు అందరూ తమ భావాలను, బోధనలను ప్రజల భాషల్లో ప్రచారం చేసారు. దీనివలన స్థానిక భాషలు అభివృద్ధి చెందాయి. హిందీ, మరాఠా, బెంగాలీ, ఒరియా, తెలుగు, కన్నడ మొదలగు భాషలలో అనేక భక్తి గీతాలు, రచనలు, భక్తి సాహిత్యం ప్రాచుర్యంలోకి వచ్చాయి. రామాయణ, భాగవతాది రచనలు అనేక భాషలలోకి తర్జుమా చేయబడ్డాయి.

భక్తి ఉద్యమము విచక్షణను, మూఢ నమ్మకాలను ఖండించి మహమ్మదీయ పాలకుల విధానాల పట్ల మౌనమైన నిరసనను తెల్పింది. భక్తి ఉద్యమం వలన హిందూమత విధానాలు సంస్కరించడం, హిందూ మహమ్మదీయుల మధ్య సఖ్యతతో కూడిన సభ్యత పొందడం జరిగాయి.

స్వార్థ చింతనతో కూడిన పౌరోహితుల జోక్యం ఉన్న కులాలకు చెందినవారు, తక్కువ కులాలకు చెందిన వారు అనే భేదాభిప్రాయాలు లేకుండా ప్రజలందురూ భగవంతున్ని ఆరాధించి మోక్షం పొందదానికి భక్తి ఉద్యమం ఉపయోగపడింది.

మత రంగంలో కంటే సాంఘిక రంగంలో ఆనాటి సంస్కర్తలు గొప్ప పరిణామాలను కొంతవరకు సాధించగలిగారు. సమానత్వం, ఐక్యత అనే భావాలతో భారతీయ సమాజాన్ని విప్లవాత్మకంగా మార్చగలిగారు. భక్తి ఉద్యమ ఫలితంగా సమాజంలో బహుభార్యత్వం, సతి, శిశుబలి, మత్తు పానీయాల సేవనం మెదలగు. దురలవాట్లు చాలా వరకు తగ్గిపోయాయి.

భక్తిఉద్యమం సాంప్రదాయ బద్దులైన ఉన్నతకులాలలోని ప్రజలను ప్రభావితం చేయలేకపోయింది. సంస్కర్తలు

కాలం చేయగానే అనతికాలంలోనే వారి భావాలను మరచి పోవడం వలన, తిరిగి పూర్వపు అసమానత్వం, హిందూ–మహమ్మదీయుల మధ్య సంఘర్షణలు. ప్రారంభమైనాయి.

## 5.6 సంగ్రహంగా

మధ్యయుగ కాలంలో జరిగిన మతోద్యమాలలో భక్తి ఉద్యమం ముఖ్యమైనది. భగవంతుని పట్ల గల అసమానమైన ప్రేమను భక్తి అంటారు. హైందవ మతంలోని కర్మకాండలకు, కులవ్యవస్థకు వ్యతిరేకంగా ప్రభవించిన జైన, బౌద్ధ మతాలవలె, భక్తి ఉద్యమం కూడా ఒక సంస్కరణోద్యమం. భక్తి ఉద్యమ మత గురువులు అందరూ వారి బోధనలను ప్రాంతీయ భాషల్లో ప్రచారం చేసారు. కర్మ, జ్ఞాన, భక్తి, వైరాగ్యాలనే నాలుగు మార్గాలలో భక్తి మార్గాన్ని ఎక్కువ మంది స్వీకరించారు. ఇస్లాం మతంతో సంపర్కం భారత దేశంలో గొప్ప సంస్కరణోద్య మాలకు దారి తీసింది. ఇస్లాంలోని ఏ కేశ్వరోపాసన, నిర్గుణోపాసన, నిరాడంబర పూజావిధానం, సాంఘిక సమతాభావం, హిందువులను ఆలోచనా పరులనుగావించింది. ఫలితంగా ఇస్లాంలోని మంచిని గ్రహించి, హిందూ మత సమాజాలను భక్తి ద్వారా సంస్కరించుటకు ప్రయత్నాలు జరిగాయి.

రామానుజాచార్యుడు, నించార్కుడు, – మధ్యాచార్యుడు, రామానందుడు, వల్లభాచార్యుడు, నామదేవుడు, చైతన్యుడు మొదలగు వారి ప్రబోధనలు ఆదర్శప్రాయమైనవి. రామానందుడు వర్ణ వ్యత్యాసాలను ఖండించి, భగవతారాధనకు అందురూ అర్హులే అని చెప్పాడు. రామానందుడి శిష్యులతొ కబీర్, భక్తి ఉద్యమ కారుల్లో అగ్రగణ్యుడు. కబీర్ ఆనాటి మధ్యయుగ సమాజంలో పాతుకుపోయిన వర్ణవ్యత్యాసాలను, అర్థ రహిత కర్మకాండలను ఘాటుగా విమర్శిస్తూ తన బోధనలతో భారతీయ సమాజాన్ని మేల్కొలిపాడు. పంజాబ్లో నానక్ నైతిక విలువలకు అధిక ప్రాధాన్యతను ఇచ్చాడు. భక్తి ఉద్యమం చాలా మంది అట్టడుగు వర్గాల వారిని ప్రభావితం చేసింది. సామాజిక, మత, సాంస్కృతిక రంగాల్లో అద్వితీయమైన ప్రభావాన్ని కనబరిచింది.

## 5.7 పరీక్ష నమూనా ప్రశ్నలు

**I ఈ క్రింది ప్రశ్నలకు వ్యాసరూప సమాధానములు వ్రాయుము.**

1. భక్తి ఉద్యమానికి గల కారణాలు మరియు లక్షణాలను వివరించండి?
2. భక్తి ఉద్యమకారుల బోధనలు గురించి వ్రాయండి?
3. కబీర్ జీవితమును, అతని బోధనలను వివరిస్తూ భక్తి ఉద్యమమునకు కబీర్ చేసిన సేవను శ్లాఘించండి

**II ఈక్రింది ప్రశ్నలకు సంక్షిప్త సమాధానములు వ్రాయుము?**

1. భక్తి ఉద్యమమునకు రామానందుడు చేసిన సేవ ఎట్టిది?
2. రామానుజాచార్యుడు గురించి వ్రాయుము
3. వల్లభార్యుడు భక్తి ఉద్యమానికి చేసిన కృషిని తెలపండి?
4. గురునానక్ సిక్కుత స్థాపనను, విశిష్టతను పేర్కొనండి?
5. భక్తి ఉద్యమ ఫలితాలను పేర్కొనండి?

**III ఈక్రింది ఖాళీలను పూరింపుము ?**

1. ఏకోశ్వరోపాసన అనగా..................
2. రామానుజుడు ప్రతిపాదించిన సిద్ధాంతము పేరు..............
3. కబీర్ బోధనలను మొత్తాన్ని కలిపి.....................అని అంటారు
4. గురునానక్ బోధనలను .......................గ్రంథంగా సంకలనం చేసారు
5. ఖల్సా అనగా.........................అని అర్థం

**IV బహుళైచ్ఛిక ప్రశ్నలు**

1. విశిష్టాద్వైతాన్ని బోధించిన వారు ఎవరు?

1) శంకరుడు 2) మధ్వాచార్యుడు 3) రామానుజాచార్యులు 4) చైతన్యుడు

2. శ్రీకృష్ణదేవరాయుల ఆస్థానాన్ని సందర్శించిన భక్తి ఉద్యమకారుడు క్రింది వారిలో ఎవరు?

1) రామానందుడు 2) వల్లభాచార్యుడు 3) నామదేవుడు 4) చైతన్యుడు

3. చైతన్యుని గురువుపేరు

1) ఈశ్వర్‌పూరి 2) శ్రీనాథ దత్త 3) శ్రీరామ్‌దత్త 4) శంకర్‌దత్తా

4) సిక్ అనగా అర్థం

1) దేవుడు 2) శిష్యుడు 3) సిద్ధాంతి 4) వేదాంతి

5. శుద్ధాద్వైతంను ప్రతిపాదించినది

1) రామానందుడు 2) మధ్వాచార్యుడు 3) వల్లభాచార్యుడు 4) కబీర్

## 1.6 ఉపయుక్త గ్రంథాలు:


| | | |
|---|---|---|
| 1. Carpernter, J.E. | : | Theism in Medieval India |
| 2. Iswari Prasad | : | History of Medieval India from 647 to 1526 A.D |
| 3. Sen, K.M | : | Medieval Mysticism in India |
| 4. వారణాసి యశోదాదేవి మరియు బి.యస్ యల్. హనుమంతరావు | : | భారతదేశ చరిత్ర – సంస్కృతి, తెలుగు అకాడమీ ప్రచురణలు |


**డా. జి సురేంద్ర**

**పాఠము - 2**

# సూఫీ ఉద్యమం

6.0 లక్ష్యాలు
6.1 పరిచయం
6.2 భారతదేశంలో సూఫీ మతం
6.3 సూఫీ మత శాఖలు
6.3.1 చిస్తీశాఖ
6.3.2 సుహ్రావర్ది శాఖ
6.3.3 ఖాదిరీ శాఖ
6.3.4 నీక్షా బందీశాఖ
6.4 సూఫీ మత ప్రాముఖ్యత - ఫలితాలు
6.5 సారాంశము
6.6 పరీక్ష నమూనా ప్రశ్నలు
6.7 ఉపయుక్త గ్రంధాలు

## 6.0 లక్ష్యాలు

**ఈ పాఠ్యభాగాన్ని అధ్యయనం చేయడం వలన క్రింది విషయాలను గ్రహించగలరు.**

(1) హిందూ ముస్లిం మతం మధ్య ఐక్యతను తీసుకురావడం కొరకు సూఫీ మతం చేసిన కృషి.

(2) భారత దేశంలో ఇస్లాం మతవ్యాప్తి, సూఫీశాఖలు.

(3) సూఫీ బోధకుల బోధనలు

## 6 1 పరిచయం

అరేబియాలో ప్రారంభమైన సూఫీ మతం భారతదేశానికి వ్యాప్తి చెందింది. సూఫీమతాన్ని భారతదేశానికి తెచ్చిన ఘనత అరబ్బులకే దక్కుతుంది. క్రీ.శ.10 వ శతాబ్ధం కంటే పూర్వం సూఫీ మతం అరేబియా, పర్షియా ప్రజల సాంఘిక, మత జీవనాన్ని బాగా ప్రభావితం చేసింది. భగవంతుడిని ప్రేమతో ఆరాధించడమే భగవంతున్ని చేరే ప్రధాన మార్గమని సూఫీ గురువుల దృఢ నమ్మకం. సూఫీలు ప్రేమకు ప్రాధాన్యతను ఇవ్వడం వలన, ఇతర మతస్థుల పట్ల వారు సహనంతో వ్యవహరించారు.

మహమ్మదీయమతం లోని కొన్ని సంప్రదాయాలకు వ్యతిరేకంగా సూఫీమతం ప్రారంభమైంది. "ఉలేమాలు" అనబడే మహమ్మదీయ మత గురువులు ఖురాన్ ను వక్రీకరించి, వక్ర భాష్యం చెబుతున్నారని, ఖురాన్ బోధించిన మానవత్వపు విలువలకు వ్యతిరేకంగా ఉలేమాలు ప్రచారం చేస్తున్నారని కూడా సూఫీలు ఉలేమాలను విమర్శించారు.

సూఫీలు 'పీర్' లేక 'షేక్'ల నాయకత్వంలో వివిధ వర్గాలుగా ఏర్పడ్డారు. ఈ సూఫీ వర్గాల్లోని వ్యక్తులను

'ఫకీర్లు' లేక 'దర్వీష్'లు అనిపిలిచేవారు.సూఫీ అనే పదం 'తసావూఫ్' అనే ఇస్లాం గ్రంథంలో వుంది. సఫా' అనే పదం నుంచి సూఫీ ఆవిర్భవించిందని కొందరు పండితులు అభిప్రాయపడ్డారు. మరికొందరు 'సుఫా అనేపదం నుంచి ఆవిర్భవించిందని పేర్కొన్నారు. "సుఫా" అంటే మసీదు వెలుపల మహ్మద్ ఆయన శిష్యులు కలసి మత సమావేశాలను నిర్వహించే అరుగు (వేదిక) అని అర్థం. బస్రాకు చెందిన జహీజ్ మొదటిసారిగా 'సూఫీ ' అనే పదాన్ని ఉపయోగించాడు. సూఫీ బోధకులు హిందూ, జైన, బౌద్ధ, క్రైస్తవ, జొరాస్ట్రియన్ మతాల వల్ల ప్రభావితులైనారు.

## 6.2 భారతదేశంలో సూఫీ మతం

సాధు, సన్యాసులను, అనేకమతాలను విశ్వసించి, గౌరవించే భారతదేశం సూఫీ సిద్ధాంతాల అభివృద్ధికి బాగా అనుకూలించింది కాలక్రమంలో సూఫీలు పలు శాఖలుగా, లేక సిల్ సిలాలుగా విడిపోయారు. భారత దేశ చరిత్రలో (క్రీ. శ 1200-1500 మధ్య కాలాన్ని సూఫీ ఉద్యమ వికాసయుగం గా పేర్కొనవచ్చును.

మొగలుల కాలంనాటి భారతదేశంలో 14 సిల్ సిలాలు ఉన్నట్లు అబుల్ ఫజల్ తన 'ఐనీ అక్బరీ' అనే రచనలో పేర్కొన్నాడు.

## 6.3. సూఫీ మత శాఖలు

భారత దేశంలో ప్రధానమైన సూఫీశాఖలు నాలుగు. అవి 1) చిస్తీ శాఖ 2) సుహ్రావర్ది శాఖ 3) ఖాదిరి శాఖ 4) నక్షబందీశాఖ

### 6.3.1 చిస్తీ శాఖ

పర్షియాలో చిస్తీ శాఖ స్థాపకుడు. ఖ్వాజా అబ్దుల్ చిస్తీ. క్రీ.శ 12 వ శతాబ్దంలో ఖ్వాజా మెయినుద్దీన్ చిస్తీ, ఈశాఖను భారతదేశంలో ప్రవేశపెట్టాడు. క్రీ.శ 1193 లో ఖ్వాజామొయినుద్దీన్ తన కేంద్ర స్థావరాన్ని లాహోర్నుండి అజ్మీర్కు మార్చాడు. హిందూ సమాజంలోని తక్కువ కులాల వారికి ఇస్లాం మత సూత్రాలను ప్రబోధించాడు. ఖ్వాజా మొయినుద్దీన్ హిందూ సన్యాసుల వలె జీవితం గడిపేవాడు. అతని నిస్వార్థత, నిరాడంబరత, భగవంతుని పట్లగల విశ్వాసం, అనేక మందిని ప్రభావితం చేసాయి. ఇతని మరణానంతరం శిష్యులైన కుతుబుద్దీన్ భక్తియార్ కాకి, షేక్ హమీదుద్దీన్ లు చిస్తీ శాఖ బోధనలను కొనసాగించారు. భక్తియార్ కాకి, రాజాదరణను నిరసించాడు. సంగీతమంటే భక్తియార్ కాకి కి అధిక ప్రేమ. మరొక శిష్యుడైన షేక్ హమీదుద్దీన్ ఒక సాధారణ భారతీయ గ్రామీణ రైతువలె జీవనాన్ని కొనసాగించాడు.

భక్తియార్ కాకి శిష్యుడైన షేక్ ఫరీద్ మరొక సూఫీబోధకుడు. ఇతను కూడా వివాహ జీవనం నుండిడ విముక్తి పొంది, దైవ సేవకు సిద్ధమయ్యాడు. సుల్తాన్ బాల్బన్ షేక్ ఫరీద్ భక్తుడు. షేక్ ఫరీద్ శిష్యుల్లో హజ్రత్ నిజాముద్దీన్ సుప్రసిద్ధుడు. ఇతడు దర్బార్ విలాసాలకు, రాజాదరణకు వ్యతిరేకి. తన బోధనలచే హిందూ-ముస్లిం వర్గాలలోని ఎందరో అనుచరుల్ని పొందాడు. వీరిలోముఖ్యంగా నసీరుద్దీన్ చిరాగ్, షేక్ సలీం చిస్తీలు ప్రధానమైనవారు. షేక్ సలీంచిస్తీ అక్బర్ చక్రవర్తి ని విశేషంగా ప్రభావితం చేసాడు. భారతీయుల జీవన స్రవంతిలో చిస్తీ శాఖ కు చెందిన సూఫీ సన్యాసులు కీలక పాత్ర పోషించారు. వీరు అందరూ నిరాడంబరమైన, నిస్వార్థపూరితమైన

జీవితాన్ని గడిపారు. ఈశాఖ వారు హిందూ ముస్లీం వర్గాల నుండి అనేకమంది అనుచరులను పొందారు.

## 6.3.2 సుహ్రావర్దీ శాఖ

భారతదేశంలో బహుళ ప్రజాదరణ పొందిన సూఫీ శాఖల్లో రెండవది, సుహ్రావర్దీ శాఖ. దీనిస్థాపకుడు, బాగ్దాద్ వాస్తవ్యులైన షేక్ షహోబుద్దీన్ సుహ్రావర్దీ ఇతని ముఖ్య శిష్యుల్లో ఒకడైన బహోబుద్దీన్ జకారియా సుహ్రావర్దీ భారతదేశంలో సుహ్రావర్దీ శాఖను స్థాపించాడు. జకారియా సమకాలీన రాజకీయాల్లో సైతం, ప్రత్యేక శ్రద్ధను చూపాడు. జకారియా సాధ్యమైనంతవరకు శ్రీమంతులతో, సర్దార్లతో సన్నిహిత సంబంధాలను ఏర్పరుచుకొన్నాడు. వారినుండి బహుమానాలు సైతం స్వీకరించాడు. విలాసవంతమైన జీవితాన్ని గడపడం సుల్తాన్ భగవంతునితో సమానమనే సిద్ధాంతాన్ని బలపరిచారు. షేక్ బహోవుద్దీన్ జకారియా మరణానంతరం సుహ్రావర్దీ శాఖ అనేక ఉపశాఖలుగా చీలిపోయింది. ఇతని కుమారుడైన బద్రుద్దీన్ అరీఫ్ ముల్తాన్ శాఖకు అధిపతి అయ్యాడు. ఈశాఖకు చెందిన ఖావ్క్వాలు విశాలంగానూ, వసతులతోనూ, ఐశ్వర్యంతోనూ ఉండేవి.

## 6.3.3. ఖాదిరీశాఖ

ఖాదిరీశాఖను బాగ్దాద్ నివాసైన షేక్ అబ్దుల్ ఖాదిర్ జిలానీ స్థాపించాడు. భారతదేశంలో ఖాదిరీశాఖను క్రీ.శ.15వ శతాబ్దంలో షానియామతుల్లా ముఖ్ దమ్ మహమ్మద్ జిలానీ స్థాపించాడు. క్రీ.శ. 1482లో ఇతను భారతదేశానికి వచ్చి ఉచ్ లో ఖాదిరీశాఖ సిద్ధాంతాలను ప్రచారం చేసాడు. ఇతని కుమారుడైన అబ్దుల్ ఖాదిరీ కూడా, ఈశాఖ అభివృద్ధికి కృషిచేసాడు. ఖాదిరీశాఖ కు చెందిన సన్యాసులు విలాసవంతమైన, గౌరవప్రదమైన జీవితాన్ని గడిపారు. సంగీతాన్ని ఆదరించలేదు. ప్రారంభదశలో ఉచ్, సింధ్ ప్రాంతాలకు పరిమితమైన ఈశాఖ తరువాత కాలంలో ఆగ్రా, ఆజ్మీర్ వంటి ప్రాంతాలకు వ్యాపించింది.

## 6.3.4 నక్షాబందీ శాఖ

భారతదేశంలో నక్షాబందీశాఖ అక్బర్ పరిపాలనా చివరిదశలో బాగా ప్రాచుర్యంలోకి వచ్చింది. ఖ్యాజా బిక్విబిల్లా ఈశాఖ వ్యాప్తికి కారకుడు.

ఈశాఖవారు పరమత సహనాన్ని వ్యతిరేకించారు. బిక్విబిల్లా శిష్యుడైన షేక్ అహ్మద్ సర్హిందీ నాయకత్వంలో నక్షాబందీ శాఖ అత్యున్నత దశకు చేరుకొంది. సూఫీ సన్యాసులు బోధనలను, షియా మతస్థులను, హిందువులను వ్యతిరేకించాడు. హిందూ – ముస్లీంల సయోధ్య అసంభవం అని భావించాడు. నక్షాబందీ శాఖ సన్యాసుల బోధనలకు ఔరంగజేబు విశేషంగా ప్రభావితుడైనాడు.

## 6.4 సూఫీ మత ప్రాముఖ్యత – ఫలితాలు

సూఫీ మత గురువులను సూఫీ మార్మికవాదులు అని కూడా అంటారు. భారత దేశంలోని సామాన్య ప్రజలను ఇస్లాం సంస్కృతి వైపు ఆకర్షించడం సూఫీ మత సన్యాసులు అద్వితీయమైన పాత్ర పోషించారు. సూఫీ సన్యాసులు తమ బోధనల ద్వారా హిందూ–ముస్లీం, మతాల మధ్య గల అగాధాన్ని, సంకుచిత భావాలను

రూపుమాపడానికి కృషి చేసారు.

సూఫీ ఉద్యమం హిందూసంస్కృతికి విశేషమైన సేవ చేసింది. హిందు– ఇస్లాం మతాల మధ్య సామరస్యాన్ని నెలకొల్పడమే కాకుండా భారతీయ భాషల సాహిత్యాభివృద్ధికి ఇతోధికంగా కృషిచేసింది. సూఫీ మత గురువులు ఖాన్‌క్వాలు స్థాపించి విద్యావ్యాప్తి కై కృషి చేసారు.

## 6.5 సారాంశము

ఢిల్లీ సుల్తాను ల అధికార స్థాపన కు ముందే సూఫీలు మన దేశంలో ప్రవేశించారు. ఈ మతం సాంఘిక, మత రంగాలలో ప్రజలను ఎక్కువగా ప్రభావితం చేసింది. సూఫీలు రసమయ, భక్తిమయ, ప్రేమ మయ జీవితానికి ప్రాముఖ్యత ఇచ్చారు.

సూఫీ బోధకులు హిందూ, జైన, బౌద్ధ, క్రైస్తవ, జోరాష్ట్రియన్, మతాల వల్ల ప్రభావితులైనారు. భారతదేశంలో సూఫీ–శాఖలు నాలుగు కలవు – అని చిస్తీశాఖ, సుహ్రావర్ధిశాఖ, ఖాదిరి శాఖ, నక్ష బందీశాఖ. ఈ శాఖలను "సిల్ సిలాలు" అని కూడా పిలిచేవారు. సూఫీ మత గురువుల వలన మొఘల్ పాలకులు విశేషంగా ప్రభావితమయ్యారు. ఖాన్‌క్వాలు ఏర్పాటు చేసి సూఫీమత గురువులు సామాన్య ప్రజలకు విద్య, వసతిని కల్పించి, సమాజంలో సమానత్వంను తీసుకువచ్చారు.

## 6.6. పరీక్ష నమూనా ప్రశ్నలు

**I ఈ క్రింది ప్రశ్నలకు వ్యాసరూప సమాధానములు వ్రాయుము.**

1. సూఫీమతాన్ని నిర్వచించి, భారతదేశంలోని శాఖలను గురించి వ్రాయుము?
2. భారతదేశంలో సూఫీమత ఆవిర్భావాన్ని, సూఫీమత ప్రాముఖ్యత, ఫలితాలు గురించి వ్రాయుము?

**II ఈక్రింది ప్రశ్నలకు సంక్షిప్త సమాధానములు వ్రాయుము?**

1.సుహ్రావుద్దీన్ సిల్‌సిలా గురించి వ్రాయండి

2. చిష్టిసూఫీ బోధకుల విజయాలను పేర్కొనండి

**III ఈక్రింది ఖాళీలను పూరింపుము ?**

1. ఉలేమాలు అనగా.......................
2. సూఫీల శాఖలను .................అంటారు
3. మొఘల్ కాలం నాటికి భారతదేశంలో వున్న సూఫీశాఖలు ఎన్ని...........
4. క్రీ.శ.1193లో ఖ్వాజా మొయినుద్దీన్ తన కేంద్రస్థావరాన్ని .............నుండి................కు మార్చాడు.
5. భారతదేశంలో నక్షబంధి శాఖను వ్యాపింపజేసినవాడు................

**IV బహుళైచ్ఛిక సమాధాన ప్రశ్నలు**

1.సుహ్రావద్ది శాఖ కేంద్రస్థానం

ఎ) కాశ్మీర్ బి) లాహోర్ సి) ముల్తాన్ డి) ఢిల్లీ

2. సూఫీమతాన్ని భారతదేశంనకు తెచ్చినది

ఎ) తురుష్కులు బి) అరబ్బులు సి) మొఘలులు డి) బ్రిటీష్‌వారు

3.సంగీతమంటే అధికప్రేమను కనబర్చే సూఫీ బోధకుడు

ఎ) ఖ్వాజా మొయినుద్దీన్ బి) భక్తియార్‌కాకి

సి) షేక్ ఫరీద్ డి) షేక్ సలీం

4. అక్బర్ చక్రవర్తిని విశేషంగా ప్రభావితం చేసిన సూఫీ బోధకుడు

ఎ) షేక్ ఫరీద్ బి) షేక్ సలీం

సి) హజ్రత్ నిజాముద్దీన్ డి) నసీరుద్దీన్ చిరాగ్

5. ఔరంగజేబును విశేషంగా ప్రభావితం చేసిన సూఫీశాఖ

ఎ) చిస్తీ శాఖ బి) సుహ్రావర్ది శాఖ

సి) ఖాదిరాశాఖ డి) నక్షాబందీ శాఖ

**V. క్రింది వాటిని జతపరుచుము**

| | | |
|---|---|---|
| 1) చిస్తీ శాఖ | (    ) | ఎ) షేక్‌బహబుద్దీన్ జకారియా |
| 2) సుహ్రావర్ది శాఖ | (    ) | బి) ఖ్వాజాబిక్వి బిల్లా |
| 3) ఖాదిరీశాఖ | (    ) | సి) మదర్సాలు |
| 4) నక్షాబందీ శాఖ | (    ) | డి) ఖ్వాజామొయినుద్దీన్ |
| 5) ఖాన్‌క్వాలు | (    ) | ఇ) దర్విష్‌లు |
| 6) ఫకీర్లు | (    ) | ఎఫ్) షానియామతుల్లా |

## 6.7 ఉపయుక్త గ్రంథాలు

1. Eswari Prasad : History of Medieval India from 647 to 1526 A.D
2. Panikkar, K.M. : A Survey of Indian History
3. Tarachand : Influence of Islam on Indian Culture
4. Yoursuf Hussain : Glimpses of Indian Culture
5. వారణాసి యశోదాదేవి మరియు
బి.యస్.యల్. హనుమంతరావు : భారతదేశ చరిత్ర సంస్కృతి, ప్రథమ భాగం, తెలుగు అకాడమి ప్రచురణ

**డా. జి. సురేంద్ర**

## పాఠం - 7

# భారతీయ సంస్కృతిపై ఇస్లాంమత ప్రభావం

**7.1 పరిచయం**
**7.2 సామాజిక ప్రభావం**
**7.3 రాజకీయ ప్రభావం**
**7.4 ఆర్థిక ప్రభావం**
**7.5 సాహిత్య ప్రభావం**
**7.6 సాంస్కృతిక ప్రభావం**
**7.7 సారాంశము**
**7.8 పరీక్ష నమూనా ప్రశ్నలు**
**7.9 ఉపయుక్త గ్రంథాలు**

## 7.1 పరిచయం

భారత దేశానికి ఇస్లాం మతమును పరిచయం చేసిన ఘనత అరబ్బులకు దక్కుతుంది. క్రీ.శ 713 నాటికి అరబ్బులు భారతదేశం పై దండయాత్ర చేసి సింధురాష్ట్రాన్ని, ముల్తాన్ ను, పంజాబ్‌ను ఆక్రమించారు. అరబ్బులు రాక పూర్వమే భారత దేశంలో జైన, బౌద్ధ, శైవ, వైష్ణవ మత శాఖలు సిద్ధాంత పరంగా, ఆచారపరంగా వైవిధ్యాలను కలిగి వుండేవి. వీటితో బాటు మహమ్మదీయ మతంలోని సున్నీ, షియా వంటి శాఖలు కూడా భారతీయ మత సంస్కృతికి తోడు అవుటచే మతపరంగా భిన్న దృక్పథాలను గమనించ వచ్చును. మనదేశం పైకి మహమ్మదీయులు దండెత్తి రాక పూర్వం, ప్రాచీన కాలంలో కూడా గ్రీకులు, సిథియన్లు, పార్థియన్లు, హూణులు దండెత్తి వచ్చారు. వీరు మనదేశంలో హిందువులు, జైనులుగానో, బౌద్ధులు గానో మారి, మన సమాజంలో విలీనమయ్యారు. కానీ మహమ్మదీయులు భారతీయ సమాజంలో తమ ప్రత్యేకతను నిలుపు కొన్నారు. అరబ్బులు తర్వాత తురుష్కులు, మంగోలులు, ఆఫ్ఘన్లు, పారశీకులు భారతదేశానికి వచ్చి నివశించారు. హిందూ-ముస్లీం సంస్కృతులు విభిన్నమైనవి అయినా, ఒక దాని మీద ప్రభావం ఇంకొక దాని మీద తప్ప కుండా వుంటుంది. సామాజిక, రాజకీయ, సాహిత్య, కళారంగాలలో ఈ ప్రభావం కనిపిస్తుంది. కానీ మహమ్మదీయులు రాకవలన భారతీయ సమాజంలో, సంస్కృతిలో చాలా మార్పులు చోటు చేసుకొన్నాయి.

## 7.2. సామాజిక ప్రభావం

భారత దేశంలో హిందువులు, మహమ్మదీయులు కలసి జీవించడం వలన ఒకరి ప్రభావం మరొకరిపై ఉండటం సహజం. చాలా మంది హిందువులు సమాజంలో గౌరవప్రదమైన జీవితాన్ని పొందుటకు, సుల్తాన్లు విధించే పన్నుల నుండి మినహాయింపు కొరకై, ఇస్లాం మతాన్ని స్వీకరించారు. మహమ్మదీయుల దాడులను ఎదుర్కొని లేక కూడా చాలా మంది హిందువులు మతమార్పిడి ద్వారా ఇస్లాంను స్వీకరించారు. సాంఘిక ఉ

చ్ఛస్థితిని కోరిన హిందువుల్లోని అట్టడుగు వర్గాల వారు, యుద్ధఖైదీలు, అధికారుల అభిమానాన్ని కోరినవారు కూడా ఇస్లాం మతం వైపు ఆకర్షితులయ్యారు. ఇస్లాం మతస్థులు కూడా కాలక్రమేణా హిందూ మత ఆచార వ్యవహారాలపై మొగ్గు చూపి అనుసరించసాగారు. ఉదాహరణకు రాజపుత్రుల లోని "జౌహార్" ను అనుకరిస్తూ ముస్లీం సర్దారులు యుద్ధ సమయాల్లో 'జనానా' స్త్రీలు ఆత్మహుతి చేయడాన్ని ప్రారంభించారు. హిందువులకున్న శకునాలు, జాతకాలు, లగ్నాల నమ్మకాన్ని ముస్లింలు ఆచరించారు.

హిందూ సాధువులను అనుసరించి ముస్లింలతో బైరాగులు వెలసినారు. హిందువులు అనుసరించే పాదాభివందనం, కొన్ని సంస్కారాలను ముస్లింలు కూడా అనుసరించారు. సమాజంలో ఉన్నత వర్గాల వారు ముస్లిం పరిపాలకులు వేష ధారణనను అనుకరించారు. వారి ఆహారపు అలవాట్లు కూడా ముస్లిమ్ అలవాట్లకు అనుగుణంగా మారాయి. హిందూ స్త్రీలు కూడా పరదా పద్ధతిని పాటించడం మన సమాజంలో మహమ్మదీయుల ప్రభావం వలన జరిగి ఉండవచ్చు. సమాజంలోని కుల వ్యవస్థ కొంత మరుగున పడినా, సమాజంలో అంతరాలు చాలా ఎక్కువగా ఉండేవని చరిత్రకారుల అభిప్రాయం. మధ్యయుగంలో హిందూ ముస్లిం వర్గాల వారు కుటుంబ పెద్దగా తండ్రి నే గుర్తించి, గౌరవించారు. అయితే హిందువుల్లో కుటుంబ పెద్దగా తండ్రి మాటకు వుండే గౌరవం ముస్లిం కుటుంబంలో కనిపించదు. హిందువులలో వారసత్వపు హక్కుకు స్థానం వుంటే, ముస్లింలలో వుండదు. ముస్లీం ధర్మ సిద్ధాంతం ప్రకారం బలవంతుడిదే రాజ్యం. హిందూ–ముస్లీం ల మిశ్రమ వివాహాల ఫలితంగా ఇరువర్గాల మధ్య సామరస్య భావం పెంపొందింది.

## 7.3 రాజకీయ ప్రభావం

భారతదేశంలో మహమ్మదీయుల ప్రభుత్వ పరిపాలనా విధానం ను పరిశీలిస్తే, పాలకులు గొప్పవారు పాలితులు తక్కువ వారు అనే భావం ప్రస్ఫుటంగా కనిపిస్తుంది. భారతదేశంపై దండయాత్ర చేసిన మహమ్మదీయులు భారతీయుల అనైక్యతను, కాలం చెందిన యుద్ధ పద్ధతులను, పురాతన సాంప్రదాయాలకు కట్టుబడి వుండటం లాంటి విషయాలను గమనించి, విజయం సాధించారు. రాజపుత్రులు కొన్ని ప్రాచీన యుద్ధ నియమ నిబంధనలకు కట్టుబడి యుద్ధ ధర్మాన్ని పాటించగా, మహమ్మదీయ సైనికులు పవిత్రమైన మతం కోసం ధైర్యంతో, పట్టుదలతో, తెగింపుతో యుద్ధం చేసి గెలిచారు. ఈ విధంగా ఇస్లాం మతాన్ని ఒక రాజకీయ శక్తిగా మార్చి భారత దేశాన్ని జయించి, దేశంలో మహమ్మదీయుల పాలనను ప్రారంభించిన ఘనత గజనీ, ఘోరీ పరిపాలకులకే దక్కుతుంది. మహమ్మద్ గజనీ తరువాత భారతదేశం పై మహమ్మద్ ఘోరీ దాడులను ప్రారంభించాడు. మహమ్మద్ ఘోరీ కాలంలో వాయువ్య భారతావనికి పరిమితమైన ముస్లిం రాజ్యం క్రమేణా పలు దిశలకు విస్తరణ చెందుతూ వచ్చింది. దేశంలో అధిక సంఖ్యలో గల హిందువులు ద్వితీయ శ్రేణి పౌరులుగా వ్యవహరించ బడ్డారు. వీరు ఇస్లామిక్ రాజ్య రక్షణలో జిజియా పన్నును చెల్లించి, జీవించటానికి అనుమతించబడ్డారు.

## 7.4 ఆర్థిక ప్రభావం

ముస్లిం పాలనా ప్రభావం వలన భారతదేశం ఆర్థికంగా అనేక మార్పులకు లోనైంది. సంపదను సృష్టించడానికి పారిశ్రామిక, వ్యవసాయాభివృద్ధికి ఇతోధికంగా సహాయ పడ్డారు. రాజ్యంలో కార్ఖానాలను స్థాపించడం,

వ్యవసాయాభివృద్ధికి నీటిపారుదల వసతి సౌకర్యాలను కల్పించడం మొదలగు కార్యక్రమాలను ప్రోత్సహించారు. సంచార, రహదారుల వ్యవస్థను అభివృద్ధి చేయడం వలన ఆర్థిక జీవనం వేగం పుంజుకొంది. రైతులు వర్తకానికి ఉపయోగపడే పంటలు, కూరగాయల తోటలు, పండ్ల తోటలను సాగు చేసారు. దేశంలోని సంపద అంతా ధనిక వర్గం చేతిలోవుండేది. తక్కువ వర్గాలకు చెందిన కార్మికులు, కూలీలు, ఆర్థికంగా చాలా ఇబ్బందులకు గురైనారు. సమాజంలో ధనవంతులు, బీదవారు అనే రెండు వర్గాలు మాత్రం వుండేవి. మధ్యతరగతి వర్గం లేదనే చెప్పాలి. వ్యాపార ప్రభావం వలన భారతదేశం ఆసియా దేశాలతో వ్యాపార సంబంధాలు ఎక్కువగా వుండేవి. భారతదేశంలోని చేతి వృత్తుల వారిని, కళా నైపుణ్యకారులను, ముస్లిం దేశాలకు ఖైదీలుగా తీసుకొని వెళ్ళారు. భారతదేశంలో తరతరాలుగా సంక్రమిస్తూ వచ్చిన కళా నైపుణ్యాన్ని మరింత పదును పెట్టారు. వర్తక వాణిజ్య కార్యకలాపాలు ఊపందుకోవడంతో పట్టణాల ప్రాధాన్యత బాగా పెరిగింది.

## 7.5 మత ప్రభావం

ఇస్లాం మత ప్రభావం వలన భారతదేశం సమాజంలో గొప్ప సంస్కరణోద్యమాలకు దారి తీసాయి. ఇస్లాం మతం లోని ఏకేశ్వరోపాసన నిర్గుణోపాసన, నిరాడంబర పూజా విధానము, సాంఘిక సమతా భావము హిందువులను ఆలోచనాపరులను చేసినాయి. ఆర్థిక బలహీనతల కారణంగా ఎక్కువ మంది ఇస్లాం మతం పుచ్చుకొంటే తమ స్థితి మెరుగుపడుతుంది అని భావించి ఇస్లాంలోకి చేరారు. అయితే బహు కొద్ది మంది స్థితే బాగు పడింది. ఇస్లాం మతం సూఫీ సిద్ధాంతం వలన కొద్ది మార్పులకు లోను అయింది. సూఫీలు మార్మిక వాదులు గనుక వారు కర్మ, పునర్జన్మలను విశ్వసించారు. ఈ విధమైన అనుభావాల వలన ఇస్లాం మరియు హిందూ మతములో భక్తి ఉద్యమము ప్రారంభమైంది. భారత సమాజంలో ఇస్లాం ప్రభావం వలన బ్రాహ్మణుల ప్రాముఖ్యం తగ్గింది. బ్రాహ్మణులు హిందూరాజ్యంలో అనుభవించిన ప్రత్యేక సదుపాయాలు కోల్పోయారు. హిందూమత పరోక్ష ప్రభావం వలన ఇస్లాం మత మసీదులకు, గోరీలకు (సమాధులు) ఎక్కువ పవిత్రత ఏర్పడింది. మతాంతర వివాహాలు, ఇతర మతస్తులతో కలవ కూడదన్న మత పరమైన ఆంక్షల వలన ఇరువర్గాలు ఒకరికొకరు సామాజిక దూరం ఏర్పరుచుకొన్నారు. మహమ్మదీయులు తమ మత వ్యాప్తికి పూనుకొని హిందువులను 'కాఫర్ల'ని నిందిస్తే, హిందువులు స్వమత రక్షణ కొరకు ముస్లింలను 'మ్లేచ్ఛు'లని వ్యవహరించారు.

## 7.6 సాహిత్య ప్రభావం

మధ్య ఆసియా నుండి భారతదేశానికి వచ్చిన పాలకులు ఈ దేశ సంస్కృతిలో విలీనమై పోయారు. అరబ్, పార్శీ సంస్కృతి ముస్లిం దేశాలైన మొరాకో నుండి స్పెయిన్ వరకు ఇరాన్ నుండి పొరుగు ప్రాంతం వరకు శిఖర స్థాయిలో ఉండేది. శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం, నౌకాయానం, సాహిత్య రంగాల అభివృద్ధికి ఆప్రాంత ప్రజలు విశేష కృషి చేసారు. మహమ్మద్ ప్రవక్త భాష అయిన అరబిక్ లోనే ముస్లిం సాహిత్యం ఎక్కువగా వెలువడింది. అయితే తురుష్కలు, పార్సీ భాష పట్ల అభిమానాన్ని పెంచుకొని, పార్శీ భాషనే వినియోగించారు. పార్శీ భాషలో చరిత్ర రచన కూడా భారత దేశంలో గణనీయంగా పెరిగింది. ప్రసిద్ధ చరిత్రకారులుగా జియాఉద్దీన్ బరౌనీ, ఆఫీఫ్, ఇసామి ఉండేవారు. పార్శీ భాష బాగా అభివృద్ధి చెందడంతో భారత దేశం ఇరాన్, మధ్య

ఆసియా దేశాలతో సాంస్కృతిక సంబంధాలను మెరుగు పరుచు కోగలిగింది. దేశ రాజకీయాలలో, మత వ్యవహారాల్లో, తాత్విక చింతనలో పార్శీ సంస్కృత భాషలు సాహిత్య ఉత్పత్తికి సాధనాలుగా పనిచేసాయి.

పర్షియన్, అరబిక్, హిందూస్థానీ భాషల కలయిక వలన ఉర్దూ బాష ఉద్భవించింది. సాహిత్యంలో ఉర్దూ భాష పుట్టుక, హిందూ–ముస్లింల సమన్వయాన్ని సూచిస్తుంది. అలాగే ప్రాంతీయ భాషలు హిందీ, మైథిలీ బెంగాలీ, గుజరాతీ, గురుముఖి, మరాఠి, తమిళం, తెలుగు మొదలైన భాషల్లో కూడా కొన్ని గొప్ప సాహిత్య కృతులు వెలువడ్డాయి. మత సంస్కరణాభిలాషుల రచనల వలన సారస్వతం వర్ధిల్లింది. ప్రాంతీయ భాషలు అభివృద్ధి పొంది ప్రజలు విద్యావంతులు కావటానికి వసతులు ఏర్పడినవి. ప్రాంతీయ భాషలలో సంస్కృత కావ్యాల అనువాదం జరిగి, స్వతంత్ర గ్రంథాలు వెలువడి, భాషాభివృద్ధి జరిగింది. రాజ్యసహాయంతో సూఫీ బోధకులు కూడా కొందరు విద్యాలయాలను నడిపారు.

ఈ విద్యాలయాలలో వేదాంతం, తర్కం, మొదలైన వాటటిని ఎక్కువగా భోధించారు. హిందూ విద్యా సంస్థలకు సుల్తానులు సహాయం చేస్తే, హిందూ మతానికి సాయం చేసినట్లేనని భావించి అదొక పాపకార్యంగా సహాయ పడలేదు. తురుష్కుల పాలనలో నలంద, విక్రమశిల మొదలగు విశ్వవిద్యాలయాలు ధ్వంసం అయినవి. నగరాలలో, పట్టణాలలో అక్కడక్కడ సంస్కృత పాఠశాలలు నడిచేవి. విద్యలో వెనుకబడిన దిగువ తరగతివారు, పేదలు దయ్యాలలో, భూతాలలో నమ్మకం పెంచుకొని తావీజుల ప్రభావానికిలోనయ్యారు.

## 7.7 సాంస్కృతిక ప్రభావం

మహమ్మదీయుల రాకతో భారతదేశ వాస్తు రీతులలో కొన్ని విశిష్టమైన మార్పులు వచ్చాయి. మహమ్మదీయుల కాలంలోని వస్తు శిల్పం ఇరాన్, మెసపొటోమియా, మధ్య ఆసియా, ఈజిప్టు, ఉత్తర ఆఫ్రికా, ఆగ్నేయ ఐరోపా, ఆఫ్ఘనిస్థాన్ వంటి దేశాలలోని వస్తుశిల్ప శైలులు ప్రభావానికి లోనయ్యాయి. భారతదేశంలోని పనివాళ్ళను, సాంకేతిక నైపుణ్యకారులను ఉపయోగించు కోవడం వలన తొలి రోజుల్లో మహమ్మదీయ నిర్మాణాలకు విధ్యంసమైన దేవాలయాల శిలలు, ఇతర ఆలయ వస్తు సామగ్రి వాడటం వలన నమూనా వేరైనా హిందూ–మహమ్మదీయ వాస్తుశిల్పం ఒక విభిన్నతను పొందింది. పాలకులకు మౌళికంగా అవసరవమైన నివాసాల కొరకు ప్రార్థనా మందిరాలను, ఇతర కట్టడాలను నిర్మించడంలో పోటీ పడ్డారు. ఈకట్టడాలలో దేవాలయాలు, మసీదులు, కోటలు, సమాధులు అధిక సంఖ్యలో వున్నాయి.

భారత దేశంలో ముస్లీం కట్టడాలలో రాతి సున్నపు తాపనం మీద రేఖా రూపకమైన చిత్రాలను లోతుగా చెక్కి, దానిలో రంగు రాళ్ళను పొదిగేవారు. ఈవాస్తు శైలిని ఇండో సార్సనిక్ శైలి అని అంటారు. సంగీతం, నాట్యం, చిత్ర లేఖనం, ఇస్లాం మతం ప్రశంసించని కళలు అయినా రాజకుమారులు, సూఫీసన్యాసులు, భానిస వ్యాపారులు సంగీతాన్ని ప్రోత్సహించి, పోషించడం వలన సంగీతం భారతావనిలో వర్ధిల్లింది.

## 7.8 సారాంశం

భారతదేశ మతాలైన హిందూ, జైన మతములకు ఇస్లాం మతం తోడవటం వలన భారతీయ సంస్కృతిలో భిన్న దృక్పథాలను గమనించ వచ్చును. భారత దేశంలోని సామాజిక, రాజకీయ, ఆర్థిక, సాహిత్య మరియు

సాంస్కృతిక రంగాలలో, ఇస్లాం ప్రభావం కనిపిస్తుంది. అలాగే హిందూ మత ప్రభావం కూడా ఇస్లాం మతం పై ప్రభావం చూపిందని గమనించవచ్చును. హిందువుల కున్న ఆచారాలు, శకునాలు, సాంప్రదాయాలను ఇస్లాం మతస్థులు, ఇస్లాం మత కట్టుబాట్లు, ఆనవాయితీలను హిందువులు ఆచరించారు. ముస్లిం పాలనలోని ప్రభుత్వ విధానాలు, యుద్ధ పద్దతులు, ఇంకా అనేక పాలనా సంస్కరణల ప్రభావం భారత దేశ పాలకులు అలవర్చుకొన్నారు. దేశంలోని సంపద అంతా ధనిక వర్గం అయిన ముసల్మానుల ఆధీనంలో వుండుట వలన, భారతీయులు పేదవారుగా, కేవలం సంపదను సృష్టించే కార్మికులుగా మిగిలిపోయారు. వర్తక, వాణిజ్యాలు ఊపందుకోవడంతో నగరాల నిర్మాణం ఎక్కువై, పారిశ్రామిక వాడలతో పట్టణీకరణ రూపాంతరం చెందినది.

ఇస్లాంమతంలో, హిందూమతంలో తమ తమ మతాల ఉనికిని చాటుటకు, మతాల మధ్య ఐక్యత పెంపొందించుటకు మతగురువులు ఆధ్యాత్మిక చింతనను ప్రజలలో రేకెత్తించారు. పార్శీ భాష బాగా అభివృద్ధి చెందడంతో భారతదేశం, ఇరాన్ మధ్య ఆసియా దేశాలతో సాంస్కృతిక సంబంధాలను మెరుగు పరచుకోగలిగింది. పర్షియన్, అరబిక్, హిందుస్థానీ భాషల కలయిక వలన నూతన భాష అగు ఉర్దూ ఉద్భవించింది. సాహిత్యంలో ఉర్దూ భాష పుట్టుక, హిందూ ముస్లిం సమన్వయాన్ని సూచిస్తుంది. ఇస్లాం మత ప్రభావం వలన భారతీయ కట్టడాలల్లో కమానులు, అర్ధగోళాకృతి నిర్మాణాలు, అలంకరణలు వాడకం ఎక్కువైనది. భారతదేశంలో ముస్లీం కట్టడాలలో రాతిసున్నపు తాపడం మీద రేఖా రూపకమైన చిత్రాలు లోతుగా చెక్కి, దానిలో రంగురాళ్ళను పొదిగేవారు. ఈరకమైన శైలిని ఇండో-సార్సానిక్ శైలిగా పిలుస్తారు.

## 7.9 పరీక్ష నమూనా ప్రశ్నలు

**I ఈ క్రింది ప్రశ్నలకు వ్యాసరూప సమాధానములు వ్రవాయుము.**

1. మహమ్మదీయుల పాలనాకాలంలో భారతదేశంలోని వివిధ రంగాలను ఇస్లాం మతం ఏవిధంగా ప్రభావితం చేసిందో తెలుపుము?
2. హైందవ సాంఘిక ఆచారాలపై ఇస్లాం మతం కనబర్చిన ప్రభావమెట్టిది.

**II ఈక్రింది ప్రశ్నలకు సంక్షిప్త సమాధానములు వ్రాయుము?**

1. ఇస్లాంమత ప్రభావం భారతీయ మతాలపై చూపిన ప్రభావంను వ్రాయుము.
2. మహమ్మదీయుల పాలనాకాలంనాటి సాహిత్య ప్రభావం ఎట్టిదో వివరించుము?
3. ఇండో-సార్సానిక్ వాస్తు శిల్పకళను గురించి వ్రాయుము?

**III ఈక్రింది ఖాళీలను పూరింపుము ?**

1. ఇస్లాంపాలనా కాలంలో భారతదేశంలో రాజభాష..............
2. ముస్లిం సాహిత్యం ఎక్కువగా వెలువడిన భాష....................
3. అరబిక్, పర్షియన్, హిందుస్థానీ భాషల కలయిక వలన ఏర్పడిన నూతన భాష...............
4. మహ్మదీయ - హిందూ మిశ్రమ శైలిని..........................గా వ్యవహరిస్తారు

## 7.10 ఉపయుక్త గ్రంథాలు


Basaham A.L (Ed) : A Cultural History of India

Srivastava, A.L : Medieval Indian Culture

Tarachand : Influence of Islam on Indian Culture

డా.పి. రామలక్ష్మీ : భారత సామాజిక ఆర్థిక చరిత్ర క్రీ.శ. 1000-1707, తెలుగు అకాడమి ప్రచురణ, హైదరాబాద్

ఆచార్య సరోజని రేగానీ : భారతీయ వారసత్వం-సంస్కృతి, తెలుగు అకాడమీ ప్రచురణ, హైదరాబాద్


**డా. జి. సురేంద్ర**

**పాఠము - 8**

## విజయనగర సామ్రాజ్యం

8.0 విషయక్రమం

8.1 లక్ష్యం

8.2 ఉపోద్ఘాతం

8.3 సామ్రాజ్యస్థాపన

8.4 పాలించిన రాజవంశాలు

8.5 సంగమ వంశం

8.6 సాళువ వంశం

8.7 తుళువ వంశం

8.8 శ్రీకృష్ణ దేవరాయలు నాటి పరిస్థితులు

8.9 పోర్చుగీస్ వారితో సంధి

8.10 దిగ్విజయ యాత్రలు

8.11 బహమనీలతో యుద్ధం

8.12 దక్షిణదేశ దండయాత్రలు

8.13 తూర్పు దిగ్విజయ యాత్ర

8.14 అంతర్వేది పునరాక్రమణ

8.15 రాయలపాలన

8.16 రాయల ఆస్థాన వైభవం

8.17 విషాదాంత జీవితం

8.18 రాక్షసి-తంగడి యుద్ధం

8.19 ఆరవీటి వంశం

8.20 సారాంశము

8.21 ప్రశ్నలు

8.22 ఉపయుక్తగ్రంథాలు

## 8.1 లక్ష్యం

1336 లో దక్షిణ భారతదేశంలో ఆవిర్భవించిన విజయనగర సామ్రాజ్యస్థాపనను, పాలించిన నాలుగు వంశాలను, శ్రీకృష్ణదేవరాయలు గొప్పతనాన్ని వివరించడమే ఈ పాఠం ప్రధాన లక్ష్యం.

# విజయనగర సామ్రాజ్యం

## 8.2 ఉపోద్ఘాతము

దక్షిణాపథంలోనే గాక యావద్భారతదేశంలోనే పరిపాలన, సామాజిక, ఆర్థిక, సాహిత్య రంగాలలో ఒక నూతన ఒరవడిని స ృష్టించిన పాలకులు విజయనగర రాజులు. వీరు లలిత కళలను, వాస్తు శిల్పాలను ఆదరించి, పోషించారు. మూడు శతాబ్దాల కాలం కొనసాగి, సువిశాల ప్రాంతంలో వెలసిల్లిన రాజ్యాలు భారతదేశ చరిత్రలో అరుదు. అందులో విజయనగర రాజ్యం ప్రముఖమైంది.

దక్షిణ భారతదేశంలోని మహమ్మదీయ దండయాత్రలను అడ్డుకోవడానికి విజయనగర రాజ్యం కంచుకోట లాగా నిలచిందని కృష్ణశాస్త్రి తెలిపాడు. హిందూమతాన్ని, సంస్క ృతిని పునరుద్ధరించిన రాజ్యం విజయనగర రాజ్యమనే అభిప్రాయం కూడా ఉంది. దక్షిణ భారతదేశ చరిత్రలో విజయనగర చరిత్ర ఉజ్వలమైన తుది అధ్యాయమని ఆచార్య నీలకంఠశాస్త్రి అభిప్రాయపడ్డాడు.

మహమ్మద్ బీన్ తుగ్లక్ పాలనాకాలంలో స్వతంత్ర్యం ప్రకటించుకున్న రాజ్యాలలో విజయనగర రాజ్యం ఒకటి. క్రీ.శ. 1336లో విద్యారణ్య స్వామి ఆశీస్సులతో, తుంగభద్రానదికి దక్షిణ తీరాన విద్యానగరం ఏర్పడింది. అదే విజయనగరంగా చరిత్రలో ప్రసిద్ధికెక్కింది.

## 8.3 సామ్రాజ్యస్థాపన

హరిహరరాయలు, బుక్కరాయలు ఈ రాజ్య స్థాపకులు. వీరు తెలుగువారని కొందరు, కన్నడవారని మరికొందరు చరిత్రకారులు భిన్నరకాల అభిప్రాయాలను వెలిబుచ్చారు. సాలెటోర్ అనే కర్ణాటక ప్రాంతానికి చెందిన చరిత్రకారుడు విజయనగర స్థాపకులైన హరిహర బుక్కరాయలు హొయసాలరాజైన మూడో వీర బల్లాలుడి ఆస్థానంలో ఉండే వారని, హొయసాల రాజ్యాన్ని మహమ్మదీయులు ధ్వంసం చేసిన అనంతరం, విజయనగర రాజ్యాన్ని స్థాపించారని తెలిపాడు. అయితే ఈ అభిప్రాయాన్ని నేలటూరి వెంకట రమణయ్య అంగీకరించలేదు. హరిహరబుక్కరాయలు ఓరుగల్లులో రెండో ప్రతాపరుద్రుడి ఆస్థానంలో ముఖ్యపదవులలో ఉండేవారని, ప్రతాపరుద్రుణ్ణి, మహమ్మద్ బిన్ తుగ్లక్ సైనికులు ఓడించి, బందీగా తీసుకొని వెళ్ళిన తరవాత హరిహర బుక్కరాయలు ఆనెగొందిలో విజయనగర రాజ్యాన్ని స్థాపించారని పేర్కొన్నాడు.

## 8.4 పాలించిన రాజవంశాలు:

విజయనగర రాజ్యాన్ని నాలుగు రాజవంశాలు పరిపాలించాయి. అవి వరసగా సంగమ, సాళువ, తుళువ, ఆరవీటి రాజవంశాలు.

## 8.5 సంగమ వంశం ( క్రీ.శ 1336–1485)

విజయనగర రాజ్యాన్ని పాలించిన ప్రథమ రాజవంశం సంగమ వంశం. విజయనగర రాజ్యస్థాపకులైన హరిహర, బుక్కరాయల తండ్రి సంగముడు. అందువల్ల ఆ వంశానికి సంగమ వంశమనే పేరు వచ్చింది. ఈ వంశం సుమారు ఒకటిన్నర శతాబ్దం పాటు విజయనగర రాజ్యాన్ని పాలించింది. ఈ వంశ పాలనలో రాజ్యం కృష్ణాకావేరి నదుల మధ్య, తూర్పుపశ్చిమ సముద్రాల మధ్య విస్తరించింది. హరిహరరాయలు హొయసాల రాజ్యాన్ని ఆక్రమించి, రాజ్యాన్ని విస్తరించాడు. ఇతడి కాలంలోనే కృష్ణాతుంగభద్ర అంతర్వేది కోసం బహమనీ సుల్తాన్లతో వైరం ప్రారంభమయ్యింది.

హరిహర రాయల పాలనానంతరం అతని సోదరుడు బుక్కరాయలు అధికారాన్ని స్వీకరించి, బహమనీ రాజ్య పతనానికి కృషి చేశాడు. ఇతడి కాలంలో మధుర రాజ్య ఆక్రమణ జరిగింది. బుక్కరాయల తరువాత రెండో హరిహరరాయలు రాజ్యాధికారాన్ని చేపట్టాడు. ఇతడి కాలంలో సింహళ విజయనగర రాజ్యాల మధ్య ఘర్షణ ప్రారంభమైంది. రెండో హరిహరరాయల అనంతరం మొదటి దేవరాయలు అధికారానికి వచ్చాడు. ఇతడు రెడ్డి రాజుల నుంచి మోటుపల్లి, ఉదయగిరి ప్రాంతాలను ఆక్రమించాడు. మొదటి దేవరాయలు తరవాత కొంతకాలానికి అతని మనుమడు రెండో దేవరాయలు అధికారాన్ని చేపట్టాడు.

## 8.6 సాళువ వంశం (క్రీ.శ. 1486–1505)

సాళువ మంగు, సాళువ నరసింహునికి పూర్వీకుడు. సాళువ మంగు కుమారుడు గౌతరాజు. గౌతరాజు పుత్రుడు గుండరాజు. గుండరాజు కుమారుడు సాళువ నరసింహరాజు, ఇతడు దండనాయకుడిగా విజయనగర రాజులను సేవించి, విజయనగరాన్ని ( క్రీ.శ 1485–86) ఆక్రమించాడు. ఇతని కాలంలో జరిగిన అనేక తిరుగుబాట్లను సమర్థంగా అణచి, క్రీ.శ.1490 వరకు పాలించాడు. నరసింహుని మరణానంతరం అతని మంత్రి తుళువ నరసరాజు, సాళువ తిమ్మను సింహాసనం అధిష్టింపజేశాడు. తిమ్మరాజు పాలకుడైన కొద్దికాలానికే అకాలమృత్యువాతకు గురయ్యాడు. దాంతో ఇమ్మడి నరసింహరాయులు రాజై క్రీ.శ.1491 నుంచి క్రీ.శ.1505 వరకు పాలించాడు. అసమర్థుడైన ఇమ్మడి నరసింహుని తొలగించి, నరసరాజు విజయనగర సింహాసనాన్ని ఆక్రమించాడు. కానీ ఇతడు కూడా మరణించడంతో తుళువ నరసింహరాయలు రాజయ్యాడు. దీంతో తుళువ వంశపాలన ప్రారంభమైంది.

## 8.7 తుళువ వంశం (క్రీ.శ 1505–1576)

మైసూర్ లోని తుళువ నాడు వీరి జన్మస్థలం కావడంవల్ల ఈ వంశానికి తుళువ వంశం అనే పేరు వచ్చింది. తిమ్మరాజు ఈ వంశానికి మూలపురుషుడు. అయితే తుళువ వంశాధికారానికి నాంది పలికింది. మాత్రం వీరనరసింహరాయలే. ఇతడు క్రీ.శ. 1505–1509 వరకు పరిపాలించాడు. వీరనరసింహరాయల పై నాటి బీజాపూర్ సుల్తాన్ యూసఫ్ ఆదిల్ షా దండెత్తగా, రాయల సామంతులు అతడిని ఓడించారు. ఉమ్మత్తూరు, శివసముద్ర రాష్ట్ర పాలకులు తిరుగుబాట్లు చేయగా, వాటిని అణచే ప్రయత్నంలో వీరనరసింహరాయలు వీర మరణం పొందాడు. దీంతో తమ్ముడైన శ్రీ కృష్ణదేవరాయలు అధికారానికి వచ్చాడు.

## 8.8 శ్రీకృష్ణదేవరాలయుల నాటి పరిస్థితులు

### 1. రెండో దేవరాయలు (1424–1446)

ప్రౌఢ దేవరాయలుగా ప్రసిద్ధి చెందిన రెండో దేవరాయలు (1424–1446) సంగం వంశంలో అగ్రగణ్యుడు. ఇతడి కాలంలోనే పారశీక రాయబారి అబ్దుల్ రజాక్ క్రీ.శ. 1443లో విజయనగరాన్ని దర్శించాడు. ప్రౌఢదేవరాయల సైన్యంలో రెండు వేల మంది ముస్లింలు, 60 వేల మంది హిందువులు, 80 వేల అశ్వదళం, 2 లక్షల కాల్బలమున్నట్లు విదేశీయులు పేర్కొన్నారు. ఇటలీ యాత్రికుడు నికోలో కాంటి విజయనగరాన్ని సందర్శించి, దాని వైభవాన్ని వర్ణించాడు. ప్రౌఢదేవరాయలు బహమనీ సుల్తాన్లతో, కొండవీడు, గజపతిరాజులతో నిరంతర యుద్ధాలు కొనసాగించాడు. టినాసరం, పెగూ(బర్మా) పాలకులు సైతం రాయలుకు పన్ను చెల్లించినట్లుగా తెలుస్తుంది. ఇతడి కాలంలో 300 ఓడరేవులున్నట్లుగా రజాక్ పేర్కొన్నాడు. ప్రౌఢ దేవరాయలు మహానాటక సుధానిధి, వృత్తి, గ్రంథాలను స్వయంగా రచించి, తన సాహిత్యాభిమానాన్ని చాటుకొన్నాడు. ఇతడి ఆస్థాన కన్నడ కవి చామరసు. సంస్కృత కవి డిండిముడ్ని, కొండవీటి విద్యాధికారి శ్రీనాథుడు ఓడించి, దేవరాయలచే కనకాభిషేకం చేయించుకున్నాడు. ఇతడి కాలంలో హంపిలో విఠలస్వామి ఆలయం నిర్మించడం జరిగింది.

ప్రౌఢ దేవరాయల అనంతరం సంగమ వంశ పతనం ప్రారంభమైంది. చివరి సంగమ పాలకుడైన విరూపాక్షరాయలను పెనుగొండకు చెందిన సాళువ నరసింహుడు ఓడించడంతో సంగమ వంశం అంతరించి, సాళువ వంశపాలన ప్రారంభమైంది.

### 2. శ్రీ కృష్ణదేవరాయలు (క్రీ.శ. 1509–1529)

తుళువ వంశంలోనే గాకుండా విజయనగర చరిత్రలో అద్వితీయుడైన శ్రీకృష్ణదేవరాయలు, దేశచరిత్రలో ఉన్నత శిఖరాలందుకొన్న చక్రవర్తుల్లో ఒకడుగా విశిష్టస్థానాన్ని సంపాదించుకొన్నాడు. శ్రీకృష్ణదేవరాయలు రాజనీతిలో, యుద్ధాల్లో సమర్థుడు. ఇతడు సంస్కృత, ఆంధ్ర భాషల్లో సాహితీ స్రష్ట. సంస్కృత, సాహిత్య ప్రియుడు. సాళువ తిమ్మరుసు రాయల ప్రధానమంత్రి.

### 3. నాటి పరిస్థితులు

శ్రీకృష్ణదేవరాయలు క్రీ.శ.1509లో విజయనగర సింహాసనాన్ని అధిష్టించే నాటికి రాజ్యం అల్లకల్లోల పరిస్థితుల్లో ఉంది. ఉత్తరాన బహుమనీ రాజ్యం విచ్ఛిన్నమై అయిదు స్వతంత్ర ముస్లిం రాజ్యాలుగా విడిపోయింది. అవి విజయనగర రాజ్యానికి బెడదగా తయారయ్యాయి. అంతేగాక సామంత ప్రభువులు తిరుగుబాటుకు సన్నాహాలు ప్రారంభించడం జరిగింది. దీనితోపాటు కళింగాధిపతులు విజయనగరం పై దండయాత్రలు చేయనారంభించారు. ఈ విధంగా రాజ్యబాహ్యంతర శత్రువులు విజృంభించడం జరిగింది.

## 8.9 పోర్చుగీసు వారితో సంధి

ఇలాంటి విపత్కర పరిస్థితులలో రాయలు రాజనీతిని ప్రదర్శించి, క్రీ.శ 1510లో పోర్చుగీసు వారితో సంధికుదుర్చుకొని, అశ్విక దళాన్ని పటిష్టం చేసుకున్నాడు.

## 8.10 దిగ్విజయ యాత్రలు

సైన్యాన్ని పటిష్టం చేసుకొన్న శ్రీకృష్ణదేవరాయలు, రాజ్యవిస్తరణ కోసం అనేక దిగ్విజయ యాత్రలను కొనసాగించాడు.

## 8.11 బహమనీలతో యుద్ధం

క్రీ.శ 1510–11 ప్రాంతంలో బహమనీ రాజ్యం పై దండెత్తి రాయచూర్, ముద్గళ్ ప్రాంతాలనాక్రమించాడు. అప్పటికే బహుమనీ రాజ్యం క్షీణించి, బీరార్, బీజాపూర్, బీదర్, అహమ్మద్ నగర్, గోల్కొండ అనే అయిదు స్వతంత్ర రాజ్యాలుగా విడిపోయింది. క్రీ.శ 1510లో బీదర్ పై దండెత్తి, గుల్బర్గా వరకు నడిచి సుల్తాన్ మహమ్మద్ షాను ఖైదు నుంచి విడిపించి, సింహాసనాన్ని అధిష్టింజేసి "యవనరాజ్య స్థాపనాచార్య" బిరుదు ధరించాడు. ఈ సందర్భంలోనే రాయలు కృష్ణా, తుంగభద్ర అంతర్వేదిని ఆక్రమించాడు.

## 8.12 దక్షిణదేశ దండయాత్రలు

దక్షిణ దేశ దండయాత్రలలో భాగంగా రాయలు క్రీ.శ 1512–13 ప్రాంతంలో పెనుగొండ, ఉమ్మత్తూరు, శివసముద్ర దుర్గాలను నేలమట్టం చేశాడు. అనంతరం శ్రీరంగపట్టణాన్ని పట్టుకొన్నాడు. ఆ తరవాత కన్యాకుమారి వరకు జయించి, సింహళంపై కూడా దండెత్తి కొంత భూభాగాన్ని ఆక్రమించి "దక్షిణ సముద్రాధీశ్వర" బిరుదును పొందాడు.

## 8.13 తూర్పు దిగ్విజయ యాత్ర

శ్రీకృష్ణదేవరాయల తూర్పు దిగ్విజయ యాత్ర క్రీ.శ. 1513లో ఉదయగిరి ఆక్రమణతో ప్రారంభమై క్రీ.శ. 1519లో ముగిసింది. ఈ దండయాత్రలో కొండవీడు, కొండపల్లి, రాజమహేంద్రవరం ప్రాంతాలను వశపరచుకొని, గజపతుల రాజధాని కటకాన్ని పట్టుకొన్నాడు. దీనితో ప్రతాపరుద్రగజపతి, తన కుమార్తె అన్నాపూర్ణాదేవిని. రాయల కిచ్చి వివాహం జరిపించి, అతడితో సంధి కుదుర్చుకొన్నాడు. తిరుగు ప్రయాణంలో సింహాచలం, పొట్నూరుల వద్ద విజయస్తంభాలను నాటించాడు.

## 8.14 అంతర్వేది పునరాక్రమణ

రాయలు తూర్పు దిగ్విజయ యాత్రలో నిమగ్నుడై ఉండగా బీజపూర్ సుల్తాన్ ఇస్మాయిల్ ఆదిల్ షా, రాయచూర్ అంతర్వేదిని ఆక్రమించుకొన్నాడు. దీంతో రాయలు క్రీ.శ. 1520లో బీజపూర్ పై దండెత్తి ఆదిల్ షాను ఓడించి, అంతర్వేదిని తిరిగి ఆక్రమించుకున్నాడు. తిరిగి క్రీ.శ. 1523 బీజాపూర్ పై దండెత్తి బీజపూర్, గుల్బర్గాలను ఆక్రమించి, సాగర్ వరకు నడచి ప్రాంతాలన్నింటినీ కొల్లగొట్టాడు. చివరికి బహుమనీ సుల్తాన్లు

రాయల అధికారాన్ని గుర్తించి, అతడిని మధ్యవర్తిగా ఎంచుకొన్నారు. దీంతో విజయనగర ప్రతిష్ట మరింత ఇనుమడించినట్లయింది. ఆ విధంగా శ్రీకృష్ణదేవరాయలు దక్షిణ హిందూదేశానికి తిరుగులేని సార్వభౌముడయ్యాడు.

## 8.15 రాయలపాలన

శ్రీ కృష్ణదేవరాయలు గొప్ప యోధుడు. మంచి పాలనా దక్షుడు, మహామంత్రి సాళువ తిమ్మరుసు సహాయంతో రాజ్యంలో మంచి పాలనా వ్యవస్థను నెలకొల్పాడు. పోర్చుగీసు ఇంజనీర్ల సహాయంతో అనేక చెరువులు, బావులు, కాలువలు తవ్వించి, సాగునీటి వసతి కల్పించి, వ్యవసాయాభివృద్ధికి కృషి చేశాడు.

## 8.16 రాయల ఆస్థాన వైభవం

రాయలకాలంలో విజయనగర ఆస్థానంలో వసంతోత్సవాలు జరిగేవి. అంతేకాకుండా రాయలు గొప్ప సాహిత్యాభిమాని, సాహిత్య పోషకుడు. ఇతడికి సాహిత్య సమరాంగణ సార్వభౌముడు అనే బిరుదు ఉంది. రాయల ఆస్థానానికి 'భువన విజయం' అని పేరు. ఇతడి ఆస్థానంలోనే "అష్టదిగ్గజాలు" అనే కవులుండేవారని ప్రతీతి. సంస్కృతి, ఆంధ్ర, తమిళ, కన్నడ సాహిత్యానికి వీరు చేసిన సేవ అపూర్వం. రాయల పాలనా కాలం తెలుగు భాషా సాహిత్యానికి స్వర్ణయుగం. ఇతడు కన్నడ రాయలైనా, తెలుగు భాషలోని మాధుర్యాన్ని గ్రహించి, "దేశభాషలందు తెలుగు లెస్స" అని పలికాడు. సంస్కృత సాహిత్యానికి మిహిరభోజుడు ఎంత సేవ చేశాడో, కృష్ణరాయలు సేవ చేసి, 'ఆంధ్రభోజుడనే పేరు పొందాడు. అల్లసాని పెద్దన రాయల ఆస్థానకవి. తెలుగు భాషా చరిత్రలో విజయనగర యుగాన్ని స్వర్ణయుగమని చెప్పవచ్చు. ఈ యుగంలో తెలుగు భాష పునరుజ్జీవనం పొందింది. తెలుగు సాహిత్య చరిత్ర బుక్కరాయల నాటి నాచన సోమునితో ప్రారంభమై ప్రౌఢరాయల కాలంలో ఉన్నత శిఖరాలకు చేరుకొంది. శ్రీ కృష్ణదేవరాయలు తెలుగులో ఆముక్తమాల్యద అనే గొప్ప కావ్యాన్ని రచించాడు. ఇది పంచకావ్యాలలో ఒకటిగా ప్రసిద్ధి చెందింది. పెద్దన 'సార్వోచిషమనుసంభవాన్ని' రచించి, రాయలవారికి అంకితమిచ్చాడు. ఆంధ్రకవితాపితామహుడు అనే బిరుదును కూడా పొందాడు. నంది తిమ్మన, దూర్జటి, మాదయ్య గారి మల్లన అనే తెలుగు కవులు శ్రీకృష్ణదేవరాయల పోషణనందుకున్నారు.

రాయలు వైష్ణవ మతాభిమాని, అద్వైత మతాచార్యుడైన వ్యాసరాయలు ఇతడి గురువు. విజయనగరంలోని కృష్ణాలయం, హజారా రామాలయం నిర్మాత ఇతడే. రాయలు తిరుపతి, కంచి, కాళహస్తి, సింహాచలం, అహోబిలం ఆలయాలకు గోపురాలను, మండపాలను నిర్మించాడు. విజయనగరం, రోమ్ వంటి మహానగరంతో తీసిపోనంత సుందరంగా ఉన్నట్లు రాయల ఆస్థానాన్ని దర్శించిన పోర్చుగీసు యాత్రికుడు డోమింగో పేస్ వర్ణించాడు.

## 8.17 విషాదాంత జీవితం

అయితే రాయలు కడపటి రోజులలో వికల మనస్కుడై విషాదాంత జీవితాన్ని గడపవలసి వచ్చింది. క్రీ.శ. 1526లో తన కుమారుడైన తిరుమల రాయలకు చిన్నతనంలోనే యువరాజుగా పట్టాభిషేకం జరిపించి తన వారసుడుగా ప్రకటించాడు. అయితే కొద్దికాలానికి అతడు మరణించాడు. దీనికి తిమ్మరుసు కుట్రే కారణమని భావించి, తిమ్మరుసును బంధించి, కనుగుడ్లు తీయించాడు. అనంతరం తిమ్మరుసు నిర్దోషి అనే నిజం తెలుసుకొని

తన తమ్ముడు అచ్యుతదేవరాయలను తన వారసుడిగా ప్రకటించి క్రీ.శ 1529లో రాయలు మరణించాడు.

విజయనగర పాలకులనేగాక దక్షిణభారతదేశాన్ని పాలించిన చక్రవర్తులలో అగ్రగణ్యుడు శ్రీకృష్ణదేవరాయలు. ఇతడు గొప్ప యోధుడేగాక పాలనా దక్షుడు, సంస్కృతీ ప్రియుడు. సాళువ తిమ్మరసు మంత్రి సాయంతో రాజ్యపాలన చేపట్టి విజయనగరాన్ని వైభవోపేతంగా పాలించాడు.

శ్రీ కృష్ణదేవరాయల అనంతరం అచ్యుతరాయలు, శ్రీరంగ రాయలు, సదాశివరాయలు విజయనగర రాజ్యాన్ని వరసగా పరిపాలించారు. సదాశివరాయల పాలనలో ఆళియరామరాయలు విడిపోయిన బహమనీ సుల్తానులతో దౌత్యక్రీడ జరిపాడు. కానీ వారు అనతికాలంలోనే ఏకమయ్యారు.

## 8.18 రాక్షసి - తంగడి యుద్ధం (క్రీ.శ. 1565)

భారతదేశ చరిత్ర గతిని మార్చిన యుద్ధాలలో రాక్షసి తంగడి (తళ్ళికోట) యుద్ధం ఒకటి. ఈ యుద్ధానికే బన్నిహట్టి యుద్ధం అనే పేరు కూడా ఉంది. దక్కన్ సుల్తాన్ లోని అంతఃకలహాలను అవకాశంగా తీసుకొని రామరాయలు వారి అంతర్గత వ్యవహారాలలో తలదూర్చాడు. అహమ్మద్ నగర్, గోల్కొండ సుల్తాన్ కు సహాయంగా బీజపూర్ పై దండెత్తాడు. అనంతరం బీజపూర్ తో కలిసి అహమ్మద్ నగర్ ను ధ్వంసం చేశాడు. చివరకు రామరాయల కుట్రను గ్రహించిన సుల్తానులు విభేదాలను మరచి, ఏకమై ఒక కూటమిగా ఏర్పడి క్రీ.శ. 1565లో విజయనగర రాజ్యం పై దండెత్తారు. విజయనగరానికి 10 మైళ్ళు దూరంలో ఉన్న రాక్షసి తంగడి అనే గ్రామాల మధ్య ఉభయ పక్షాలు తారసిల్లాయి. యుద్ధ ప్రారంభంలో విజయం ఈ రామరాయలకే లభించింది. కానీ, ముస్లిం సైన్యాలు 20 మైళ్ళు వెనకకు వెళ్ళి, నిర్లక్ష్యంగా ఉన్నప్పుడు విజయనగర సైన్యం పై మెరుపుదాడి చేశాయి. రామరాయలు క్రూరంగా హతమార్చబడ్డాడు. విజయనగరంలో ప్రవేశించిన ముస్లిం సైన్యాలు రాజప్రసాదాలను, ఆలయాలను ధ్వంసం చేశాయి. విజయనగరం స్మశానంగా మారింది.

## 8.19 ఆరవీటి వంశం:

తుళువ వంశం పతనమైన తరవాత అరవీటి వంశం క్రీ.శ 1680 వరకు పాలించింది. ఆరవీటివంశ స్థాపకుడు తిరుమలరాలు. ఇతడు పెనుగొండను రాజధానిగా చేసుకొని పరిపాలించాడు. ఆరవీటివంశ పాలకులలో రెండో వెంకట తిరుమల అగ్రగణ్యుడు. ఇతడి కాలంలో విజయనగర రాజ్యపూర్వ వైభవం పునరుద్ధరింపబడింది. అనంతరం తిరుగుబాట్లు అంతర్యుద్ధాల కారణంగా తన వైభవాన్ని కోల్పోయింది. మూడోవెంకటపతిరాయలు ఆరవీటి వంశంలో చివరివాడు. అతడి మరణంతో విజయనగర సామ్రాజ్యం అంతమైంది.

## 8.20 సారాంశము:

దక్షిణ భారతదేశంలోనేగాక యావత్ భారతదేశంలోనే విజయనగర సామ్రాజ్యానికి విశిష్టస్థానం ఉంది. 1336లో విద్యారణ్యస్వామి ఆశీస్సులతో హరిహర, బుక్కరాయలు అనే ఇరువురు సోదరులచే విజయనగర సామ్రాజ్యం స్థాపించబడింది. ఈ సామ్రాజ్యాన్ని సంగమ, సాళువ, తుళువ, ఆరవీటి వంశాలు వరుసగా పాలించాయి. విజయనగర పాలకులలో శ్రీకృష్ణదేవరాయలు సుప్రసిద్దుడు. 1565లో జరిగిన రాక్షసి తంగడి యుద్ధంలో ఓడిన విజయనగర సామ్రాజ్యం తన వైభవాన్ని కోల్పోయింది.

### 8.21 ప్రశ్నలు

1. విజయనగర సామ్రాజ్య రాజకీయ చరిత్రను వ్రాయండి?
2. శ్రీకృష్ణదేవరాయల గొప్పతనాన్ని అంచనావెయ్యండి.
3. రెండవ దేవరాయల గురించి తెలపండి.


### ఖాళీలను పూరించండి

1. విజయనగర సామ్రాజ్యం.............సంవత్సరంలో స్థాపించబడింది.
2. ఆంధ్రభోజుడనే బిరుదు కలిగిన పాలకుడు...................
3. రాక్షసి తంగడి యుద్ధం..................సంవత్సరంలో జరిగింది
4. రెండోదేవరాయల ఆస్థానాన్ని సందర్శించిన ఇటలీ యాత్రికుడు...............

### 8.22 ఉపయుక్తగ్రంధాలు:


| | | |
|---|---|---|
| 1. Ayyangar S.K. | : | A Little Known Chapter of Vijayanagar |
| 2.Bhandarkar R.G. | : | The Early History of South India |
| 3. Gopalachary K. | : | The Early History of South India |
| 4.Heeras | : | The South India Under the Vijayanagara |
| 5.Krishna Swamy .A | : | The Tamil Country under Vijayanagara |
| 6. Mahalingam T.V. | : | Administration and social life under Vijayanagar |
| 7. Mahalingam T.V. | : | Economic life in the Vijayanagar Empire |
| 8. Ramachandraiah.O | : | Studies on Krishnadevaraya of Vijayanagara |
| 9. Salatone B.A | : | Social and Economic Life in Vijayanagara Empire |
| 10. Salatore B.A | : | Vijayanagara Art. |
| 11. Sarma M.S. | : | A Forgotten Chapter of Andhra History |
| 12. Seewel Robert | : | A Forgotten Empire |


**డా. డి. వెంకటేశ్వరరెడ్డి**


VIJAYANAGARA EMPIRE
1446 - 1520
N
MONGOLS
Lahore
Indus
Jhelum
Chenab
Ravi
Beas
Sutlej
Kaithal
JATS
MING DYNASTY
Yarlung (Brahmaputra)
Kapilvastu
Lalitapatna
Brahmaputra
Mathura
Yamuna
Ganges
Chambal
Banas
Sarnath
Son
Bodh Gaya
Ujjain
Tamralipti
Ganges
GUJARAT
Narmada
Tapi
Mahanadi
Godavari
BAHMANI SULTANATE
KALINGA
Arabian Sea
Bay of Bengal
Krishna
Bijapur
Godavari
Krishna
Tungabhadra
VIJAYANAGARA
HOYSALA
Cauvery
Calicut
Quilon
Anuradhapur
Vijayanagara Empire
Capital city
Current Country Boundaries
Map not to Scale
Copyright © 2012 www.mapsofindia.com
(Updated on 9th April 2012)
INDIAN OCEAN

పాఠము - 9

# విజయనగర యుగ విశేషాలు

**విషయక్రమం**

**9.1 లక్ష్యం**

**9.2 ఉపోద్ఘాతం**

**9.3 రాజకీయ పరిస్థితులు**

**9.4 అమరనాయంకర విధానం**

**9.5 ఆర్థిక పరిస్థితులు**

**9.6 మత పరిస్థితులు**

**9.7 సారస్వతం**

**9.8 సంగీతం - చిత్రలేఖనం**

**9.9 వాస్తు కళానైపుణ్యం**

**9.10 సారాంశం**

**9.11 ప్రశ్నలు**

**9.12 ఉపయుక్త గ్రంథాలు**

## 9.1 లక్ష్యం

విజయనగర సామ్రాజ్యం రాజకీయ, ఆర్థిక, సాంఘీక, మత, సాంస్కృతిక పరిస్థితులను వివరించడమే ఈ పాఠం ప్రధాన లక్ష్యం.

## 9.2 ఉపోద్ఘాతం

దక్షిణ భారతదేశంలోనేగాక భారతదేశ చరిత్రలో విజయనగరయుగం మహోజ్వలమైన ఘట్టం. విజయనగర సామ్రాజ్యం సుమారు మూడు శతాబ్దల కాలం కృష్ణానదికి దక్షిణ భాగాన ఉన్న దక్షిణ భారతదేశాన్ని రక్షించి, హిందూ సంస్కృతీ పరిరక్షణకు, సముద్దరణకు కృషి చేయడం జరిగింది. వారి ఆదరణలో తెలుగుభాషను, సంస్కృతికి, సంగీత సాంప్రదాయాలకు విశేష ఆదరణ లభించింది.

## 9.3 రాజకీయ పరిస్థితులు

విజయనగర పాలకులు సంప్రదాయ బద్ధమైన పాలనా విధానాన్ని అవలంభించారు. రాజులు ధర్మ

బుద్ధులమని ప్రకటించుకున్నారు. సింహాసనం వారసత్వంగా లభించినా రాజ్యరక్షణ కోసం అసమర్థులు, వ్యసనపరులైన రాజులను తొలగించడం జరిగింది. రాజ్యానికి రాజే అత్యంత ప్రధానమనే భావనను విజయనగర రాజులు నమ్మారు.

రాజులు నిరంకుశులైనా ప్రధాన సమస్యల విషయంలో మంత్రిమండలి సలహాలను తీసుకునేవారు. రాజు మంత్రి మండలి సలహాలను పాటించాలనే నిబంధన ఏదీ లేదు. బలవంతులైన రాజులు తమ సొంత నిర్ణయాల ప్రకారమే కార్యాలను నిర్వహించేవారు. శ్రీకృష్ణదేవరాయలు తన ఆముక్తమాల్యదలో రాజు ఏ విధంగా రాజ్యాన్ని పాలించాలి. ప్రజా సంక్షేమానికి ఏ విధంగా కృషి చేయాలనే విషయాలను పేర్కొన్నాడు. ప్రజలను కాపాడడం, ధర్మ రక్షణ గావించడం, ఆర్థికాభివృద్ధికి పాటుపడడం,సత్వర న్యాయాన్ని ప్రసాదించడం, శక్తివంతమైన విదేశాంగ విధానాన్ని కొనసాగించడం రాజు ప్రధాన విధులుగా భావించడం జరిగింది.

రాజు నిరంకుశుడు అయినా అతడికి అనేక పరిమితులు ఉండేవి. ప్రాచీన ధర్మ శాస్త్రాలు, ఆచార వ్యవహారాలు, ప్రజాభిప్రాయం, మంత్రి మండలి లాంటి సంస్థలు రాజును అదుపు చేయడం జరిగింది. రాజుకు రాజ్య నిర్వహణలో సలహాలు ఇవ్వడానికి మంత్రి మండలి ఉండేది. ప్రధాని, ఉపప్రధాని, రాజ భాండారికుడు, దళాధికారి, మహాసామంతాధిపతి మంత్రి మండలిలో ముఖ్యులు. మంత్రి మండలి సమావేశాలు రహస్యంగా జరిగేవి. వీటికి రాజే అధ్యక్షత వహించేవాడు. ఒక్కొక్క మంత్రి ఒక్కొక్క శాఖకు బాధ్యత వహించేవారు.

పరిపాలనా సౌలభ్యం కోసం విజయనగర రాజులు తమ రాజ్యాన్ని రాష్ట్రాలుగా విభజించారు. రాష్ట్రాన్ని రాజ్యమని వ్యవహరించేవారు. రాజ్యం తరవాత కొట్టం, నాడు, పర్రు, విషయ, సీమ, స్థల, గ్రామ అనే భాగాలు ఉండేవి. కొన్ని గ్రామాల కూటమిని “స్థల” అన్నారు. స్థలాన్ని “ఫిర్కా”తో పోల్చవచ్చు. రాష్ట్ర లేదా రాజ్య అధిపతి దుర్గదండ నాయకుడు: సాధారణంగా రాజ కుమారులను దుర్గదండ నాయకులుగా నియమించేవారు. ‘సీమ’ ముఖ్య అధికారిని పారుపత్యగాడు అని పిలిచేవారు. ఇతడిని రాజ్య ప్రతినిధి నియమించేవారు. పన్నులు విధించి, వసూళ్ళు చేయడం, ప్రభుత్వానికి చెల్లించడం, అదనంగా ఆదాయం వచ్చేటట్లు చూడడం ఇతడి పని. స్థలం మీద గౌడ, కరణం అధికారులు. వారి ప్రధాన కేంద్ర కార్యస్థానం ‘చావడి’.

పరిపాలన వ్యవస్థలో చివరి భాగం గ్రామం. విజయనగర సామ్రాజ్యంలో భండార వాడ గ్రామాలు, అమర గ్రామాలు, మాన్య గ్రామాలు అనే రకాల గ్రామాలు ఉండేవి. గ్రామాధికారులను ఆయగాండ్రు అనేవారు. వీరిలో 12 మంది గ్రామాధికారులున్నట్లు తెలుస్తుంది. వీరు కరణం, గౌడ లేదా రెడ్డి, తలారి, చాకలి, చెప్పులు తయారుచేసేవారు. మంగలి, వడ్రంగి, స్వర్ణకారుడు, పురోహితుడు, నీళ్ళు మోసేవాడు, కుమ్మరి, కమ్మరి. ఆయగార్లకు ఇచ్చిన భూములను “మిరాశీ” భూములంటారు. రైతులు ఆయగార్లకు ఇచ్చిన భాగాన్ని ‘మేర’ అనే వారు.

విజయనగర పాలకుల ఆదాయం అనేక ఆధారాలు నుంచి లభించేది. ఈ ఆదాయాన్ని ధాన్యాదాయం, స్వర్ణాదాయం అనే రెండు రకాలుగా పేర్కొనవచ్చు. వ్యవసాయదారుల నుంచి పన్నులు వసూలు చేయడానికి వీలుగా భూమిని కొలిపించి సర్వే చేయించేవారు. పండిన పంటలో 1/3 వరకు పన్ను వసూలు చేసేవారు. పన్నులు ధన, ధాన్య రూపాలలో చెల్లించే అవకాశాన్ని ప్రజలకు ఇవ్వడమైంది. సువర్ణ రూపంలో వచ్చిన ఆదాయాన్ని సిద్ధాయం అనే వారు. రాజ్యానికి ప్రధాన ఆదాయ మార్గం భూమిశిస్తు. దీనితో పాటుగా వివిధ వృత్తుల వారు చాకళ్ళు, మంగళ్లు, బెస్తవారు, గొర్రెల కాపర్లు, చివరికి వేశ్యలు కూడ వృత్తి పన్ను చెల్లించేవారు. పుల్లరి, ఇల్లరి,

దుర్గ నివర్తనం, కావలి కట్నం వంటి పన్నులు కూడా ఉండేవి. అయితే పన్నులు భారం ఎక్కువైనా కరువు కాటకాలు, ప్రకృతి సంబంధమైన సంక్షోభాలు సంభవించి, పంటలు పాడైనప్పుడు రైతులకు పన్నుల భారం ఉండేది కాదని శాసనాలవల్ల తెలుస్తుంది. భూమి శిస్తుతో పాటు అనేక రకాల పన్నులను వసూలు చేయడం జరిగింది. మొత్తం మీద ఈ కాలంలో పన్నుల భారం ఎక్కువే అని చెప్పవచ్చు. తమ ఆదాయాన్ని విద్య, వైద్య సదుపాయాలకు ఖర్చు చేయలేదు. అంతఃపుర ఖర్చు, సైనిక పోషణ, దేవాలయ నిర్మాణాలకు, నీటి పారుదల సౌకర్యాలకు, కళా సాహిత్య పోషణకు, దాన ధర్మాలకు తమ ఆదాయాన్ని వినియోగించేవారు.



**విరుపాక్షా దేవాలయం, హంపి.**

## 9.4 అమరనాయంకర విధానం

విజయనగర సైన్యంలో ప్రధానంగా రెండు శాఖలుండేవి. అవి 1.చక్రవర్తి సొంత సైన్యం 2. అమర నాయక సైన్యం. రాజులే స్వయంగా జీతం ఇచ్చి పోషించే కైజీతం వారు ఉండేవారు. రాజు స్వయంగా జీతాలు ఇచ్చి పోషించే సిద్ధ సైన్యంలో 500 ఏనుగులు, 1,20,000 గుర్రాలు, ఒక లక్ష కాల్బలం ఉన్నట్లు తెలుస్తుంది. ఆటవిక జాతులు అయిన చెంచు, కోయ, బోయ వాళ్ళను సైన్యంలో చేర్చుకున్నారు. వారి కాలంలో శాంతి భద్రతల కోసం కావలి వారు, తలార్లు అనే రెండు రకాల ఉద్యోగులు ఉండేవారు. రెండోదేవరాయల కాలంలో 12,000 మంది తలార్లు ఉన్నట్లుగా తెలుస్తుంది. రాజ్యానికి సరిహద్దు ప్రాంతాలలో పాలెగాళ్ళు శాంతి భద్రతలకు బాధ్యత వహించే వారని అబ్దుల్ రజాక్, న్యూనిజ్ రచనవల్ల తెలుస్తుంది. వీరి సైన్యంలో కాల్బలం, అశ్వ, గజ విభాగాలుండేవి. విల్లంబులు, కత్తి, ఈటె వీరి ఆయుధాలు, కాల్బలంలో తుపాకీ దళం ఉంది. సైన్యంలో రెండో

విభాగం అమరనాయంకర సైన్యం. సైన్యాన్ని పోషించే షరతు పై భూములను పొందేవారు అమరనాయంకరులు. రాజ్యాన్ని అమరాలుగా విభజించి, కోరినప్పుడు సైన్యాన్ని సరఫరా చేసే నిబంధనకు, విశ్వాసంగా ఉండే నాయకులకు పంచి ఇవ్వడం జరిగింది. ఈ విధానం జాగీర్దారి విధానం లాంటిదని చరిత్రకారుల అభిప్రాయం. వీరిని నాయకులు లేదా అమర నాయకులు అనే పేరుతో పిలిచేవారు. రాజుకు అవసరమైనప్పుడు సైన్యాన్ని సహాయం చేయడమే కాకుండా, రాజుతో పాటుగా వీరు యుద్ధభూమిలో ముందుండి సైన్యానికి నాయకత్వం వహించేవారు. విజయనగర రాజులకు, బహమని సుల్తానులతో ఎడతెగని యుద్ధాలు సంభవించడంవల్ల, సైనిక అవసరం ఎక్కువగా ఉండేది. సైనిక సహాయానికి జీతానికి బదులు భూములను ఇచ్చేవారు. ఆ భూముల నుంచి వచ్చే ప్రతిఫలంతో అమరనాయకులు సైన్యాన్ని పోషించేవారు. ఆ కాలంలో దాదాపుగా 200 మంది నాయక ఉద్యోగులున్నట్లు. న్యూనిజ్ పేర్కొన్నాడు. శ్రీ కృష్ణదేవరాయల కాలంలో అమరనాయంకర బలంలో 2 లక్షల కాల్బలం, 2400 గుర్రాలు, 12 ఘటాల ఏనుగులు ఉన్నట్లుగా తెలుస్తుంది. ఆనాడు దుర్గాలకు ఎక్కువ ప్రాముఖ్యం ఇవ్వడమైంది. నాడు గిరి, స్థల, జల, వన దుర్గాలుండేవి. గూఢచారి శాఖ కూడా ఉందని 'ఆముక్తమాల్యద' పేర్కొంది.

విజయనగర రాజ్యంలో రాజే ఉన్నత న్యాయాధికారి. రాజస్థానమే ఉన్నత న్యాయస్థానం. ప్రాడ్వివాకుల సహాయంతో చక్రవర్తులు న్యాయవిచారణ చేసేవారు. రాజు జారీ చేసిన ఆదేశాన్ని ధిక్కరించడాన్ని గొప్ప నేరంగా పరిగణించేవారు. ఆనాడు ధనోద్భవ, హింసోద్భవ అనే రెండు రకాల న్యాయస్థానాలుండేవి. రెండు లేదా మూడు గ్రామాలకు ఒక 'ధర్మాసనం' అనే న్యాయ స్థానం ఉండేది. ఇవి స్థానిక నేరస్తులను విచారించి, శిక్షించేవి. న్యూనిజ్ రాతలవల్ల శిక్షలు కఠినంగా ఉన్నట్లు తెలుస్తుంది. దివ్యపరీక్షలు అమల్లో ఉండేవి. అయితే బ్రాహ్మణులకు మరణశిక్ష నుంచి మినహాయింపు లభించింది. ధర్మశాస్త్రాలు, సాంప్రదాయల ఆధారంగా న్యాయపాలన సాగింది.

## 9.5 ఆర్థిక పరిస్థితులు

విదేశీ యాత్రికులైన అబ్దుల్ రజాక్, డోమింగ్ పేస్, న్యూనిజ్‌లు విజయనగర వైభవాన్ని, ఆర్థిక సౌష్టవాన్ని వేనోళ్ల కొనియాడారు. బహమనీ పాలకులు నిరంతరం విజయనగరం పై దండెత్తడానికి కారణం అది సుభిక్షమైన ఐశ్వర్యంతో, సిరిసంపదలతో తులతూగడమే. శ్రీకృష్ణదేవరాయలు తనకొచ్చే ఆదాయంలో సైనిక ఖర్చులకు అంతఃపుర ఖర్చులకు పోగా లక్షమాడలు దాచేవాడని పోర్చుగీసు యాత్రికులు పేర్కొన్నారు. వ్యవసాయాభివృద్ధి ద్వారా దేశ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడానికి అరణ్యాలను నరికించి వృధాగా ఉన్న వేలాది ఎకరాల భూమిని సాగులోకి తెచ్చారు. ఈ రాజ్యపాలకులు వ్యవసాయాభివృద్ధికోసం నీటి పారుదల ఏర్పాట్లపై తగిన శ్రద్ధ వహించారు. రెండో బుక్కరాయలు తుంగభద్ర మీద పెద్ద ఆనకట్టను కట్టించాడు. చెరువులు, కాలువలు, బావుల వంటి వనరులను పెద్ద ఎత్తున చేపట్టారు. పోర్చుగీసు ఇంజనీర్ల సహాయంతో శ్రీకృష్ణదేవరాయలు కొరగల్లు దగ్గర ఒక ఆనకట్ట కట్టించాడు. విజయనగర ప్రభువులు రైతులకు మిరాశీ లిచ్చి మొదటి మూడు సంవత్సరాలు పన్నులు లేకుండా చేసి, వ్యవసాయాన్ని ప్రోత్సహించారు. స్త్రీ, పురుషులిరువురు కూడా వ్యవసాయ భూముల్లో పనిచేసేవారు. భూమి లేని వ్యవసాయ కూలీలు కొందరు దినవేతనంపై, మరికొందరు సేద్య బానిసలుగా జీవనాన్ని కొనసాగించేవారు. ప్రభువుల, సామంతుల, ఉద్యోగుల, సామాన్య ప్రజల చొరవవల్ల దేశం అంతటా నీటి పారుదల సౌకర్యాల విస్తరించాయి. వరి, జొన్న, రాగులు, మినుములు, పెసలు, శెనగలు, నువ్వులు, ఆముదాలు పుష్కలంగా పండాయి. సుగంధద్రవ్యాలు, తీగమల్లెలు, ఖర్జురాలు, సంపెంగలు, రాజనాలు, కుసుములు అనే వివిధ రకాల

ధాన్యాన్ని పండించేవారు. వరిధాన్యం విశేషంగా పండినా, వరి అన్నం తినడం సామాన్య మానవులు విలాసంగానే పరిగణించేవారు.

నాటి పరిశ్రమలలో లోహ, చేతిపనుల, వస్త్ర, చేపల పరిశ్రమలు ప్రధానమైనవి. పంచదార, నూనె, నీలిమందు, కొబ్బరి సంబంధ వస్తువులు పెద్ద ఎత్తున తయారయ్యేవి. పంచాణం వారు లోహ పరిశ్రమలను సాగించారు. చెరుకు విస్తారంగా పండడంతో బెల్లం, నువ్వులు పండడంతో నూనె పరిశ్రమ అభివృద్ధి చెందింది. స్త్రీలు రాట్నాల పై నూలు తీసేవారు. బట్టల నేత ప్రతి గ్రామంలో ఉంది. నేత వేయడం ఆనాడు సాలె, పద్మశాలి, జాంద్ర, కురుబ కులాల వారి చేతుల్లో ఉందని తెలుస్తోంది. అద్దకం పరిశ్రమ వస్త్ర పరిశ్రమకు అనుబంధంగా ఉంది. కలంకారీ వస్త్రాలకు విదేశీ మార్కెట్లో మంచి గిరాకీ ఉండేది. ఇనుము పుష్కలంగా లభ్యమైంది. కాబట్టి విజయనగర రాజ్యం పోషించే సైన్యానికి సరిపడే ఆయుధాలు, కవచ శిరస్త్రాణాలు, స్థానికంగా తయారయ్యేవి. రాయలసీమలోని రామళ్ళ కోట, వజ్రకరూరుల్లో వజ్రాలు తవ్వేవారు.

నగరాలకు రహదారులు నిర్మించి వాణిజ్యాన్ని ప్రోత్సహించడం జరిగింది. వాణిజ్యాభివృద్ధికి ఈ రోడ్లు ఎంతగానో దోహదం చేశాయని పేస్, న్యూనిజ్ పేర్కొన్నారు. గుర్రాలు, గాడిదలు, ఎద్దులు, పల్లకీలు, బండ్లు నాటి ప్రయాణ సాధనాలు. ఎద్దులను, గుర్రాలను బండ్లను అద్దెకిచ్చేవారు. దొంగల భయం ఉండడం వల్ల వర్తకులు బిడారులుగా ప్రయాణం చేసేవారు. శెట్టి బలిజ, తురకలకు వర్తక రంగంలో మంచి ప్రావీణ్యం ఉండేది. నాటి సమాజంలో జరిగే సంతలలో రత్నాలు, ముత్యాలు సైతం రాశులుగా పోసి అమ్మవారు అని విదేశీయుల రచనలు పేర్కొంటున్నాయి. బార్బోసా, పేస్ లు విదేశీ వాణిజ్యం గురించి అనేక రకాలుగా వర్ణించారు. విదేశీ వర్తకం అరబ్బులు, పోర్చుగీసువారి హస్తగతమైంది. విజయనగర రాజ్యంలో 300 ఓడరేవులున్నట్లు అబ్దుల్ రజాక్ పేర్కొన్నాడు. కాలికట్ ఈ కాలం నాటి ప్రధాన ఓడరేవు పట్టణం. బట్టలు, బియ్యం, ఇనుము, చక్కెర, సుగంధ ద్రవ్యాలు, నూలు బట్టలు, రత్నకంబళ్ళు, దంతపు సామాన్లు, వజ్రాలు నాటి ఎగుమతుల్లో ప్రధానమైనవి. గుర్రాలు, ఏనుగులు, ముత్యాలు, రాగి, ముత్యపు చిప్పలు, పాదరసం, కుంకుమ, చినాపట్లు, ముఖ్మల్ ముత్యాలు, మణులు, పారశీక వనితలు, పచ్చకర్పూరం దిగుమతి అయ్యేవి. వారానికి ఒకసారి జరిగే సంతలు గ్రామాలకు నగరాలకు వారధులుగా మారాయి. విదేశీ వ్యాపారం ఎక్కువ కావడంవల్ల అమ్మకాలు, కొనుగోళ్ళలో డబ్బు వాడకం ఎక్కువైంది. విదేశీ వ్యాపారం భారతదేశానికి అనుకూలంగా ఉండేది. గుర్రాలను పర్షియా పరిసర దేశాల నుంచి దిగుమతి చేసుకొనేవారు. విదేశీ వ్యాపారంలో అంతకు ముందున్న అరబ్బుల ప్రాముఖ్యం తగ్గి, పోర్చుగీస్ వారి ప్రాబల్యం పెరిగింది. వర్తకులు, వృత్తి పనివారు చేతి పనులవారు, శ్రేణులుగా ఏర్పడి, తమ వృత్తులను క్రమబద్ధం చేసుకొన్నారు. నికొలోకాంటి అనేయాత్రికుడు పట్టణాలలో ప్రభువులు ఐశ్వర్యాలతో, విలాసాలతో తులతూగుతూ ఉండగా సామాన్య ప్రజలు దుర్భర దారిద్ర్యం అనుభవించేవారని చెప్పినమాట నిజయనగరానికి వర్తిస్తుందని చెప్పవచ్చు.

## 9.6 సాంఘిక పరిస్థితులు

నాటి సమాజంలో అష్టాదశ కులాలు ఏర్పడ్డాయి. కానీ వర్ణధర్మాలు నశించాయి. బ్రాహ్మణులు రాజోద్యోగ వృత్తినే కాకుండా విభిన్న వృత్తులననుసరించడం జరిగింది. బ్రాహ్మణులకు నాటి సమాజంలో ఉన్నత స్థానం

ఉంది. వారికి పన్ను మినహాయించిన గ్రామాలను, అగ్రహారాలను దానంగా ఇచ్చేవారు. వీరు అర్చకులు, లేఖకులు, కరణాలుగా కింది స్థాయి ఉద్యోగాలను కూడా నిర్వహించేవారు. విజయనగర ప్రభువులు అవలంభించిన మత సామరస్య విధానాన్ని బట్టి సామాజిక వ్యవస్థపై మత ప్రభావం తక్కువేమో అనిపిస్తుంది. నాటి కులాల శాఖలు, ఉపశాఖలు ఎక్కువగా పెరిగిపోయాయి. మూడో కులస్థులు వైశ్యులు, బార్బోసా వైశ్యులు చాలా ధనికులని, రత్నాలు, ముత్యాలు, పగడాలు మొదలైన వస్తువులతో వ్యాపారం చేసేవారని పేర్కొన్నాడు. నాలుగో వర్ణం శూద్రులు. వీరు రెండు ప్రధాన శాఖలై, ఒక్కొక్కటి 98 ఉపశాఖలుగా ఉండేవి. శూద్రులు ప్రధాన వృత్తి వ్యవసాయం. రెడ్లు, వక్కలిగలు, వెల్లాళులు ప్రధానంగా వ్యవసాయదారులు. ప్రధాన ఉత్పత్తిదారులు వీరే. రాజ్యానికి వెన్నెముక ఈ వర్గమే. సమాజంలో అధిక సంఖ్యాకులు శూద్రులు, భూమి సాగు, పశుపోషణ, వీరి వృత్తులుగా ఉండేవి. రెడ్డి, కమ్మ, వెలమ, శూద్రకులంలో ఉపశాఖలు. దళితులలో మాల, మాదిగ అనే తెగలు ఉండేవి. మాలలు నేతపనిలోనూ, వ్యవసాయ కూలీలగానూ జీవించేవారు. మాదిగలు చెప్పులు కుట్టి, తాళ్లు పేని, జీవించేవారు. ధనికులు అనేక అంతస్తులు గల భవనాలల్లో, ఉద్యోగులు డాబా ఇండ్లల్లో, సామాన్య ప్రజలు పూరిండ్లల్లో నివసించేవారు. మల్లయుద్ధాలు, కుస్తీ పందాలు, గుర్రం స్వారీ, చదరంగం ప్రజల ముఖ్యమైన ఆటలు. రాజులు ఏనుగుల వేటలో ఎక్కువ ఆసక్తిని కనబరిచేవారు. సంగీతం, నాట్యం, ప్రజలకు వినోదాన్ని కలిగించేవి. తాంబూలం పొందడం ప్రత్యేక గౌరవంగా భావించేవారు. ఉన్నత వంశాల వారు జరీ దుస్తులను, పట్టువస్త్రాలను, పొడవైన అంగీలను, ఎత్తైన టోపీలను ధరించేవారు. ధనిక వర్గానికి చెందిన స్త్రీలు పాపడ, బిగువైన కంచుకం, విలువ గల పైట, కాళ్లకు మెత్తని తోళ్లతో చేసిన పాదరక్షలు ధరించేవారు. ధనవంతులు వెండి, బంగారు నగలను, రవ్వల ఉంగరాలను ముత్యాలహారాలను ధరించేవారు. అన్ని వర్గాల వారూ వివాహాలను ఆడంబరంగా జరుపుకునేవారు. కన్యాశుల్కం, వరశుల్కం, అమల్లో ఉండేవి. బ్రాహ్మణ వర్ణంలో బాల్య వివాహాలు ఎక్కువగా జరిగేవని ఫెరిస్తా రచనలవల్ల తెలుస్తుంది. సతీసహగమనం అమల్లో ఉంది. జూదం, మద్యపానం, ధూమపానం, జనసామాన్యంలో పెరిగి పోయాయి. వితంతువులకు ఆనాటి సంఘంలో గౌరవం లేదు.

నాటి సమాజంలో స్త్రీకి ఉన్నతమైన స్థానం ఉండేది. స్త్రీలు అనేక కార్యకలాపాల్లో పాల్గొనేవారని విదేశీ యాత్రికుల రచనలు పేర్కొంటున్నాయి. వేశ్యా వృత్తికి ప్రభుత్వ పరంగా గుర్తింపు ఉండేది. వేశ్యావృత్తి పై వచ్చే ఆదాయంతో పోలీసు ఉద్యోగులకు వేతనాలు ఇచ్చేవారని రజాక్ పేర్కొన్నాడు. స్త్రీలు ఆటపాటలు, వాద్య సంగీత నాట్యాల్లో ప్రవీణులే కాకుండా కవయిత్రులు, గొప్ప విద్యావంతులుగా కూడా పేరు తెచ్చుకున్నారు. నాటి స్త్రీలలో గంగాదేవి, తిరుమలాంబ వంటి కవయిత్రులు చెప్పుకోదగినవారు. గంగాదేవి “మధురావిజయాన్ని”, తిరుమలాంబ “వరదాంబికా పరిణయం” అనే గ్రంథాన్ని రచించారు. నాటి సమాజంలో దేవదాసీ వ్యవస్థ ఉండేది. ఆర్థిక అంతరాలు సమాజంలోని విభిన్న వర్గాల మధ్య వైషమ్యాలకు దారితీశాయి. ఈ వైషమ్యాలే విజయనగర సామ్రాజ్యం క్షీణిస్తున్న కాలంలో బయటపడి ఉండవచ్చు. ఆర్థిక పన్నుల భారం, సాంఘిక దురాచారాలు, మూఢ విశ్వాసాలు, మహ్మదీయుల దాడులు పేద ప్రజలను శాంతి, సౌభాగ్యాలకు దూరం చేశాయని భావించవచ్చు.



### 9.7 మత పరిస్థితులు

హిందూ మతాన్ని, సంస్కృతిని పరిరక్షించే లక్ష్యంతో విజయనగర సామ్రాజ్యాన్ని స్థాపించడమైంది. అద్వైత, విశిష్టాద్వైత, ద్వైత సిద్ధాంతాలు, శైవ వైష్ణవ మతాలు విజయనగరంలో ప్రచారం పొందాయి. విజయనగరం ప్రభువులు మతం దృష్ట్యా ప్రజల సంక్షేమాన్ని విస్మరించలేదు. నాటి మతాలలో శైవం, వైష్ణవం ప్రధానమైనవి. జైన మతావలంబకులు కూడా నాటి సమాజంలో ఉండేవారు. హంపీలో కొన్ని జైన కట్టడాలు ఉండేవి. జైనులకు, వైష్ణవులకు నిరంతరం ఘర్షణలు జరుగుతుండేవి. వాటిని బుక్కరాయలు నిర్మూలించడానికి ప్రయత్నం చేశాడు. విజయనగర రాజులు హిందూ మతాభిమానులైనా, మత సామరస్యాన్ని ప్రదర్శించారు. రెండో దేవరాయలు మహమ్మదీయులపట్ల కూడా ఆదరణ చూపించడం వారి పరమత సహనానికి నిదర్శనం. మహమ్మదీయులను తన సైన్యంలోకి తీసుకొని, వారికి జాగీరులు ఇచ్చి తన రాజ్యంలో వారికి మసీదులను నిర్మించే అవకాశం కూడా అతడు కల్పించాడు.

కృష్ణదేవరాయల మత గురువు అయిన వ్యాసరాయలు సుప్రసిద్ధ ద్వైతమత ప్రవక్త. ఆరవీటి వంశరాజులు రామానుజ వైష్ణవాన్ని అభిమానించారు. శైవులకు వైష్ణవులకు ఘర్షణలు జరిగేవి. అయితే దాదావుగా విజయనగర రాజులందరూ మతసహనాన్ని అనుసరించారని చెప్పవచ్చు. వీరు వేదం కంటే శైవాగమాలకే ప్రాధాన్యం ఇచ్చారు. విజయనగర రాజుల కుల గురువు క్రియాశక్తి పండితుడు. మొదటి రాజవంశాల వారికి విరూపాక్షుడే కులదైవం. విద్యారణ్యుడు శైవమతాభిమాని, ఇతడు హరిహరరాయలుకు, మొదటి బుక్కరాయలకు ఉపదేశకుడుగా ఉండేవాడు. విజయనగర రాజ్యపరిధిలోని కన్నడ భూభాగంలోని వీరశైవం ప్రజాభిమానం పొందింది. వీరశైవులు వైదిక కర్మకాండను, మత సాంఘిక జీవన విధానాలలో బ్రాహ్మణ ఆధిక్యాన్ని తిరస్కరించారు. జంతుబలి కూడా ఉండింది. వల్లభాచార్యుడు కృష్ణదేవరాయలకు సమకాలికుడు. వల్లభాచార్యుడు రాధాకృష్ణుల పూజా విధానాన్ని పేర్కొన్నాడు. కన్నడ ప్రాంతంలో హరిదాసుడు మధ్యద్వైత సిద్ధాంతాన్ని విస్తృతంగా ప్రచారం చేశాడు. సాళువ,

తుళువ వంశాలు వైష్ణవాన్ని ఆదరించడం జరిగింది. తుళువ, ఆరవీటి రాజుల కాలంలో తిరుపతి వెంకటేశ్వరుని కులదైవంగా భావించి, ఆరాధించారు. ప్రజలు మత, సాంస్కృతిక జీవనాలలో కీలకపాత్ర పోషించేవారు. దేవాలయాలు, మఠాలు, కర్మకాండలను దేవాలయాల్లో సక్రమంగా నిర్వహిచండానికి పన్ను మినహాయింపుతో పంట భూములను దేవాలయాలకు సమర్పించారు. స్థానికులయిన ధర్మకర్తలు దేవాలయ కార్యకలాపాలను నిర్వహించేవారు. తమ శాఖ సిద్ధాంతాలను, వాటిలో సారాంశాన్ని ప్రజల్లో ప్రచారం చేయడమే మఠాల ప్రథమ కర్తవ్యం. మఠాలలో సన్యాసులు జీవించేవారు. వాటిలో శృంగేరి మఠం, పుష్పగిరి మఠం, వ్యాసరాయమఠం శక్తివంతమైనవిగా భావించడం జరిగింది. ప్రౌఢ దేవరాయలు స్మార్తుడు, శైవమతాభిమాని. ఆళియ రామరాయలు మతాన్ని రాజకీయ ప్రయోజనాలకు వాడుకోవడం వల్ల తళ్లికోట యుద్ధం జరిగిందనే ఒక అభిప్రాయం ఉంది. కృష్ణ దేవరాయలు స్మార్త, వైష్ణవ భేదం లేకుండా విరాళాలు ఇచ్చి ఆదరించాడు. రాజ్య ఉత్తర భాగంలోని సింహాచలం, దక్షిణ భాగంలోని తిరుపతి, అహోబిలం దేవాలయాలు శ్రీకృష్ణదేవరాయల ఆదరాన్ని చూరగొన్నాయి. విజయనగరపాలకులు అత్యంత ఘనంగా జరుపుకొనే మహర్నవమి అనే తొమ్మిది రోజుల పండుగకు మతంతో పాటు సాంఘిక, రాజకీయ ప్రాధాన్యం కూడా ఎంతో ఉందని చెప్పవచ్చు. పండుగను ప్రభుత్వమే నిర్వహించేది. నికోలోకాంటి వసంతోత్సవాన్ని తన రచనల్లో వర్ణించాడు.

ఆరోజుల్లో దక్షిణ దేశంలో దేవాలయాల్లోకి ప్రసిద్ధి చెందింది తిరుపతి వెంకటేశ్వర స్వామి ఆలయం. ఈ దేవాలయ ప్రాముఖ్యతకు ముఖ్యకారణం, ఆనాటి రాజులు, ఈ దేవాలయానికి విరివిగా విరాళాలు ఇవ్వడం. రాజుల సహాయంతో ఈ దేవాలయం గొప్ప యాత్రాస్థలమైంది. ఈ దేవాలయానికి రాజులే కాకుండా, వ్యాపారస్తులు, బ్రాహ్మణులు తదితరులు కూడా ఎక్కువగా విరాళాలు ఇచ్చారు. ఆవిరాళాలన్నిటినీ వ్యవసాయానికి, సాగునీటి సదుపాయాలు కల్పించడం కోసం వినియోగించారు. ఆ కాలంలో మఠాలు కూడా మత రంగంలో ప్రముఖపాత్ర వహించాయి. ఈ మఠాలు, సంపదకు కేంద్రాలుగా ఉండి, స్వతంత్రంగా వ్యవహరించేవి. మఠాధిపతులను రాజులు, సామాన్య ప్రజలు గౌరవించే వారు. తిరుపతిలోని శ్రీవైష్ణవమఠం, శ్రీశైలంలోని వీరశైవ మఠం, ఆనాటి మఠాలలో ప్రముఖమైనవి. ఇంచుమించు ప్రతి గ్రామానికి, గ్రామంలోని వివిధ ప్రాంతాలకు కూడా స్థానిక రక్షక దేవతలకు దేవాలయాలుండేవి. గ్రామప్రజలు, స్థానికులు తమ యోగక్షేమాలను స్థానిక దేవతలు కాపాడతారని విశ్వసించి పూజించేవారు. స్థానిక దేవతలకు, జాతరలు, ఉత్సవాలు జరిగేవి. పోర్చుగీసు వారి రాకతో క్రైస్తవమత వ్యాప్తి ప్రారంభమయింది. రెండో వెంకటపతి చంద్రగిరి, వెల్లూర్లలో చర్చిల నిర్మాణానికి అనుమతి మంజూరు చేశాడు. విజయనగర కాలంలో భూస్వాములు, ప్రభుత్వ ఉద్యోగులు, వర్తక శ్రేణులు, వృత్తి పనివారు పోటీపడి దేవాలయాల నిర్మాణానికి విరివిగా దానాలు చేశారు. తిరుపతి, శ్రీశైలం, అహోబిలం, కాళహస్తి ఆనాటి ప్రసిద్ధ దేవాలయాలు. చిదంబరం, విరూపాక్షం, కాళహస్తి, తిరుపతి, కంచి, శ్రీశైలం, తిరువణ్ణముల్లై, అహోబిలం, సంగమేశ్వరం, శ్రీరంగం, కుంభకోణం, మహానంది, తీర్థ, గోకర్ణ, రామేశ్వరం తీర్థయాత్రాస్థలాలుగా ప్రసిద్ధి చెందాయి. ప్రభువులు పల్లకీలలో, గుర్రాల పై తీర్థయాత్రలకు వెళ్ళగా, సామాన్యులు కాలినడకన ప్రయాణం చేసేవారు. విజయనగర పాలకులు అనుసరించిన మత సామరస్య విధాన ఫలితంగా హిందూ, మహమ్మదీయ మతాల మధ్య దృఢమైన సంబంధాలు ఏర్పడ్డాయి.



హంపి దేవాలయం, లేపాక్షి

## 9.8 సారస్వతం

విజయనగర కాలంలో జరిగిన సాహిత్యసృష్టి మరే యుగాల్లో జరగలేదన్నది చరిత్రకారుల అభిప్రాయం. వీరి కాలంలో సంస్కృతం, తెలుగు, కన్నడ, తమిళ భాషలలో గొప్ప సాహిత్య సృష్టి జరిగింది. ఈ రాజులు అనేక మంది కవి, పండితులను పోషించారు. ప్రౌఢ దేవరాయలు, శ్రీకృష్ణదేవరాయులు స్వయంగా కవులు. రెండో దేవరాయలు సంస్కృతంలో మహానాటక సుధానిధి, వృత్తి అనే గ్రంథాలను రచించాడు. అలాగే శ్రీ కృష్ణదేవరాయలు కూడ కవి, పండిత పోషకుడు. ఇతడికి సంగీత సాహిత్యసమరాంగణ సార్వభౌముడనే' బిరుదు ఉంది.

సంస్కృతంలో వేదాంత మాదవాదేశికుడు రచించిన మాదవాభ్యుదయం, హంస సందేశం, విద్యారణ్యులు రచించిన అనుభూతి ప్రకాశిక, అపరోక్షానుభూతి దీపిక మొదలయినవి వేదాంత గ్రంథాలు. మాధవాచార్యులు పరాశర స్మృతివ్యాఖ్య, కాలమాధవీయం నాటి రచనల్లో గుర్తించదగినవి. కంపరాయల భార్య గంగాదేవి రాసిన మధురా విజయంలో కంపరాయల మధురరాజ్య విజయాన్ని ప్రస్తావించింది. తిరుమలాంబ వరదాంబికా పరిణయం సంస్కృత రచనల్లో చెప్పుకోదగినవి. సాళువ తిమ్మరుసు, తాతాచార్యులు, అప్పయ్య దీక్షితులు నాడు ప్రసిద్ధి చెందిన సంస్కృత కవులు. వేదాంత దేశికులు వైష్ణవ మతం మీద, శ్రీకర పండితుడు శైవ సిద్ధాంతం మీద, జాయతీర్థులు ద్వైత సిద్ధాంతం మీద గ్రంధాలు రచించారు. విద్యారణ్యుడు రాసిన పరావశర మాధవీయం, జైమినీ న్యాయమాల అనే గ్రంథాలు ప్రసిద్ధి చెందినవి. సాయణాచార్యుడు నాలుగు వేదాలకు బాష్యం రాశాడు.

రెండో దేవరాయల ఆస్థానంలో ప్రముఖ కవి శ్రీనాధుడికి కనకాభిషేకం జరిగింది. ఇతడు ప్రౌఢ దేవరాయల ఆస్థాన కవి డిండిమ భట్టును ఓడించి, కవి సార్వభౌముడనే బిరుదు పొందాడు. సాళువ నరశింహారాయలు ప్రఖ్యాత సంస్కృత పండితుడు. రామాభ్యుదయం అనే గ్రంథం స్వయం విరచితం. శ్రీకృష్ణదేవరాయలు సంస్కృతంలో జాంబవతీ పరిణయం, మదాలస చరిత్ర, సత్యవధూపరిణయం గ్రంథాలను రచించాడు. ఆరవీటి వంశం కాలంలో

కూడా సంస్కృతీ సాహిత్యాభివృద్ధి జరిగింది. సంస్కృతంలోనే కాకుండా ప్రాంతీయ భాషలైన కన్నడం, తెలుగు, తమిళం, విజయనగర రాజుల ఆదరణపొందాయి. కృష్ణదేవరాయలు ఆంధ్రభోజ బిరుదాంకితుడై తెలుగు భాషను, దాని ఔన్నత్యాన్ని పోషించి 'దేశ భాషలందు తెలుగు లెస్స' అని పలికాడు. భువన విజయమనే సభలో అష్టదిగ్గజాలుగా ప్రసిద్ధి చెందిన ఎనిమిది మంది తెలుగు కవులను ఆదరించాడని పండితుల అభిప్రాయం. తెలుగు భాషా చరిత్రలో విజయనగర యుగాన్ని స్వర్ణయుగమని చెప్పవచ్చు. ఈ యుగంలో తెలుగు పునరుజ్జీవనం పొందింది. తెలుగు సాహిత్య చరిత్ర బుక్కరాయల నాటి నాచన సోమునితో ప్రారంభమై ప్రౌఢరాయల కాలంలో ఉన్నత శిఖరాలకు చేరుకొంది.

కృష్ణదేవరాయలు తెలుగులో ఆముక్తమాల్యద అనే గొప్ప కావ్యాన్ని రచించాడు. పంచకావ్యాలలో ఒకటిగా ఇది ప్రసిద్ధి చెందింది. పెద్దన 'సార్వోచిషమనుసంభవాన్ని' రచించి రాయలవారికి అంకితమిచ్చాడు. ఆంధ్రకవితా పితామహుడు బిరుదును కూడా పొందాడు. నంది తిమ్మన, మాదయ్యగారి మల్లన అనే తెలుగు కవులు శ్రీకృష్ణ దేవరాయల పోషణనందుకున్నారు. వినుకొండ వల్లభరాయుడు వీధి నాటకంగా ప్రసిద్ధి చెందిన క్రీడాభిరామాన్ని రచించాడు. నరసింహరాయల కాలంలో 'రామాభ్యుదయం' అనే కృతి వెలువడింది. పిల్లలమర్రి పినవీరభద్రుని 'జైమిని భారతం' ప్రశస్తమైనది. నందితిమ్మన 'పారిజాతాపహరణం', భట్టుమూర్తి 'వసుచరిత్ర' అనే ప్రబంధం అనాడు ఎంతో ప్రసిద్ధిగాంచాయి. పింగళిసూరన 'కళాపూర్ణోదయం' 'ప్రభావతీ ప్రద్యుమ్నము', రాఘువ పాండవీయం' రాశాడు. తెనాలి రామకృష్ణుడు 'పాండురంగ మహాత్మ్యాన్ని రాశాడు. మొల్ల కమ్మరి కులానికి చెందినా తన విజ్ఞతతో కవయిత్రిగా రామాయణాన్ని రచించింది. యోగి వేమన ఈ యుగానికి చెందినవాడని కొందరి అభిప్రాయం. సంగీతానికి పురుషులైన అన్నమయ్య, క్షేత్రయ్యలాంటి వాగ్గేయకారులు ఈ యుగం వారే.

## 9.9 సంగీతం– చిత్రలేఖనం

విజయనగర పాలనా కాలంలో సాహిత్యంతో పాటు చిత్రలేఖనం కూడా అభివృద్ధి చెందాయి. విద్యారణ్య మహర్షి రాగాలను తన సంగీతసారంలో పేర్కొన్నాడు. కృష్ణదేవరాయలు వీణను  కృష్ణ అనే విద్యాంసుడి  వద్ద అభ్యసించినట్లు తెలుస్తుంది. రామయమంత్రి రాసిన 'స్వరమేళకళానిధి' కర్ణాటక సంగీతానికి వేద గ్రంథంగా గుర్తింపు పొందింది. సంగీత గ్రంథాలల్లో విద్యారణ్యుని సంగీతసారం' తో పాటుగా ప్రౌడదేవరాయల మహానాటక సుధానిధి పేర్కొనదగినది. వసంతోత్సవ సంధర్భాలలో నాటక కళలకు విశేష ఆదరణ లభించింది. కూచిపూడి, యక్షగానం, భాగవతం ఆనాటివే. స్త్రీలు చిత్రలేఖనం అభ్యసించి తమ ఇండ్లగోడల మీద భారతగాధలు, చిత్రించుకునేవారు. లేపాక్షిలో వీరభద్రాలయంలో నాటి చిత్రకళలు చూడవచ్చు. రామాయణంలో కొన్ని ఘట్టాలు, విష్ణువు అవతారమూర్తులను లేపాక్షిలో చిత్రించారు.

## 9.10 వాస్తుకళానైపుణ్యం

విజయనగరాధీశుల తమ రాజధానిలోనే కాకుండా అహోబిలం, కాళహస్తి, తిరుపతి, కాంచీపురం, లేపాక్షిలలో అనేక దేవాలయాలను నిర్మించారు. ఎత్తైన గోపురాలతో కూడిన శిలా ప్రాకారాలు, విశాల రంగమండపాలు వీరు నిర్మించిన ఆలయాల్లో ముఖ్య లక్షణాలు. హంపీలోని విఠలస్వామి ఆలయంలో ఏకశిలారథం,

అక్కడే సప్తస్వరాలు పలికే స్తంభాలున్న మండపం ఏక శిల్పానికి తలమానికం. వైష్ణవాలయాల్లో నరసింహస్వామి విగ్రహం కనిపిస్తుంది. “విజయనగర వాస్తుకళ ద్రావిడ సంప్రదాయం పరిపక్వత చెందిన స్థితి నాటిదని” పెర్సీ బ్రౌన్ పేర్కొన్నాడు. హంపీ, పెనుకొండ, గుత్తి, చంద్రగిరి, కొండవీడు వంటి చోట్ల దుర్గాలు విజయనగర నిర్మాణ సంప్రదాయాన్ని, దుర్గ నిర్మాణాన్ని తెలియజేస్తున్నాయి. ఈ కాలంనాటి గోపురాన్ని రాయగోపురం అని అంటారు..

విజయనగర ప్రభువులు నిర్మించిన ఉపమండపాలలో కల్యాణ మండపం పేరెన్నికగలది. విఠలస్వామి ఆలయంతో పాటుగా కృష్ణస్వామి ఆలయం, హజారారామాలయం వారి వాస్తుకళా నైపుణ్యానికి తార్కాణం. వీరి శిల్పం చాళుక్య, హొయసాల శిల్ప సంప్రదాయానికి పరాకాష్ట.విజయనగర రాజ్యకాలంలో యుద్ధాలు ఎక్కువగా జరగడంవల్ల ఆ కాలంలో అభివృద్ధి ఎక్కువగా జరగలేదనే ఒక అభిప్రాయం ఉంది. కానీ ఆకాలంలో అన్ని రంగాలలో ఆర్థిక, సాంస్కృతిక, సాహిత్య కళారంగాలలో జరిగిన అభివృద్ధిని గమనిస్తే ఆ అభిప్రాయం వాస్తవాలకు దూరమైందని చెప్పవచ్చు. గతించిన మధ్యయుగ పరిస్థితుల నుంచి ఆధునిక భవిష్యత్తులోనికి వెళ్ళడానికి అవసరమైన పరిమాణాలు, విజయనగర రాజ్యకాలంలో ఏర్పడ్డాయని బర్టన్ స్టీన్, ఆనాటి ప్రాముఖ్యాన్ని వివరించారు.

## 9.11సారాంశం

కృష్ణానదికి దక్షిణంగా ఉన్న ప్రాంతాలను సమైక్యం చేసి దాదాపు మూడు శతాబ్దాల కాలం భారతీయ మత సంస్కృతులకు రక్షణ, పోషణ కల్పించిన రాజ్యం విజయనగర సామ్రాజ్యం. తెలుగు వారి శిల్ప, సంగీత, కవితా రీతులు దక్షిణాది ప్రజలందరికీ ఆదర్శమయ్యాయి. విజయనగర పాలకుల పాలనలో దక్షిణ భారతదేశం, అందులోని ప్రజలు సుఖసంతోషాలతో జీవనం సాగించారు.

## 9.12 ప్రశ్నలు

**1. విజయనగర సామ్రాజ్య రాజకీయ పరిస్థితులను వివరించండి.**

**2. విజయనగర రాజుల కాలం నాటి సాంఘీక, ఆర్థిక పరిస్థితులను వివరించండి.**

**3. కళలు, సాహిత్యానికి విజయనగర రాజుల సేవలను తెల్పండి.**

## 9.13 ఉపయుక్తగ్రంధాలు:


| | | |
|---|---|---|
| 1. Ayyangar S.K. | : | A Little Known Chapter of Vijayanagar |
| 2.Bhandarkar R.G. | : | The Early History of South India |
| 3. Gopalachary K. | : | The Early History of South India |
| 4.Heeras | : | The South India Under the Vijayanagara |
| 5.Krishna Swamy .A | : | The Tamil Country under Vijayanagara |
| 6. Mahalingam T.V. | : | Administration and social life under Vijayanagar |
| 7. Mahalingam T.V. | : | Economic life in the Vijayanagar Empire |
| 8. Ramachandraiah.O | : | Studies on Krishnadevaraya of Vijayanagara |
| 9. Salatone B.A | : | Social and Economic Life in Vijayanagara Empire |
| 10. Salatore B.A | : | Vijayanagara Art. |
| 11. Sarma M.S. | : | A Forgotten Chapter of Andhra History |
| 12. Seewel Robert | : | A Forgotten Empire |


డా.డి. వెంకటేశ్వరరెడ్డి

**పాఠం - 10**

## మొగల్ సామ్రాజ్యస్థాపనా కాలంనాటి భారతదేశ పరిస్థితులు

**10.0 విషయక్రమం**

**10.1 లక్ష్యం**

**10.2 ఉపోద్ఘాతం**

**10.3 మొగల్ సామ్రాజ్య స్థాపనాకాలం (క్రీ.శ. 1526) నాటి భారతదేశ పరిస్థితులు**

**10.4 రాజకీయ పరిస్థితులు**

**10.5 మొదట రాజకీయ మండలం**

**10.6 సింధ్ – సుల్తాన్**

**10.7 పంజాబ్**

**10.8 ఢిల్లీ**

**10.9 రెండో రాజకీయ మండలం**

**10.10 గుజరాత్**

**10.11 మాళ్వా**

**10.12 ఖండేష్**

**10.13 బహమనీ రాజ్యం**

**10.14 మూడో రాజకీయ మండలం**

**10.15 నాలుగో రాజకీయ మండలం**

**10.16 విజయనగర సామ్రాజ్యం**

**10.17 ఒరిస్సా**

**10.18 ఆర్థిక పరిస్థితులు**

**10.19 సాంఘీక పరిస్థితులు**

**10.20 మతం**

**10.21 సైనిక స్థితి**

**10.22 సారాంశము**

**10.23 ప్రశ్నలు**

**10.24 ఉపయుక్త గ్రంథాలు.**

### 10.1లక్ష్యం

భారతదేశంలో మొగల్ సామ్రాజ్యం స్థాపనాకాలం నాటి రాజకీయ, ఆర్థిక, సాంఘీక, మత, సైనిక పరిస్థితులను అధ్యయనం చేయడమే ఈ పాఠం ప్రధాన లక్ష్యం.

## 10.2 ఉపోద్ఘాతం

పదహారవ శతాబ్ది తొలి దశకాలంలో భారతదేశ పరిస్థితి అన్ని రంగాలలో అస్తవ్యస్తంగా ఉంది. రాజకీయ అనైక్యతతో పాటు సైనికంగా కూడా దేశం బలహీనంగా ఉంది. పరస్పర వైరుధ్యాలు, అసమర్థపాలన విదేశీయుల దండయాత్ర చేయడానికి అనుకూల వాతావరణాన్ని ఏర్పరచాయి. ఈ అవకాశాన్ని వినియోగించుకొని బాబర్ భారతదేశంపై దండెత్తి 1526లో మొగల్ రాజ్యస్థాపన చేయడం జరిగింది.

## 10.3మొగల్ సామ్రాజ్య స్థాపనాకాలం (క్రీ.శ.1526) నాటి భారతదేశ పరిస్థితులు

మొగల్ సామ్రాజ్యస్థాపనకు ఆనాటి భారతదేశ పరిస్థితులు అనేక విధాలుగా అనుకూలించాయి. ఆనాడు భారతదేశాన్నంతటిని ఏకంచేసి పాటించగల బలమైన చక్రవర్తిగానీ, రాచరిక వ్యవస్థగానీ లేదు. దేశంయావత్తు స్వతంత్ర రాజ్యాలుగా విడిపోయింది. అందుకే ప్రముఖ చరిత్రకారుడు ఈశ్వరీప్రసాద్ “16వ శతాబ్దం ప్రారంభంలో భారతదేశం చిన్నచిన్న రాజ్యాల సముదాయంగా ఉండటం వల్ల పరాక్రమం, పట్టుదలగల విదేశీయులు దండెత్తిరావడానికి అవకాశం ఏర్పడింది” అని వ్యాఖ్యానించాడు.

## 10.4 రాజకీయ పరిస్థితులు

ఆనాడు దేశం రాజకీయంగా నాలుగు మండలాలుగా విభజింపబడి ఉంది. వాటిలో మొదటిది సింధూనది ముఖద్వారం నుండి బంగాళాఖాతం వరకు విస్తరించి ఉంది. గుజరాత్, మాళ్వా మరియు బహమనీ సుల్తానుల క్రింద ఉన్న దక్కన్ రెండో రాజకీయ మండలం. పై రెండు మండలాల మధ్య ఉన్న రాజపుత్రస్థానం మూడో రాజకీయమండలం. దక్షిణ భారతదేశంలో హైందవమతాన్ని, సంస్కృతిని పరిరక్షించడానికి ఏర్పడ్డ విజయనగర సామ్రాజ్యం నాలుగో రాజకీయ మండలం. వీటిలో మొదటి రెండు రాజకీయ మండలాలు ముస్లిం మండలాలు కాగా, చివరి రెండు హిందూ మండలాలు.

## 10.5 మొదటి రాజకీయ మండలం

పశ్చిమాన సింధూనది ముఖద్వారం నుండి, తూర్పున బంగాళాఖాతం వరకు విస్తరించి ఉన్న మొదటి రాజకీయ మండలంలో సింధ్-ముల్తాన్, పంజాబ్, ఢిల్లీ రాజ్యాలు ప్రధానమైనవి. ఇవన్నీ ముస్లిం రాజ్యాలు.

## 10.6 సింధ్-ముల్తాన్

మహమ్మద్‌బిన్ తుగ్లక్ మరణం తర్వాత సింధ్ సుమ్రా వంశస్థుల నాయకత్వంలో స్వతంత్ర రాజ్యంగా అవతరించింది. అయితే సింధ్‌లో ఏర్పడ్డ అశాంతి అలజడులను అవకాశంగా తీసుకొని కాందహార్ పాలకుడైన షాబేగ్ అర్ఘున్ సుమ్రాలనోడించి 1520లో సింధ్‌ను వశపరచుకోవడం జరిగింది. 1526 నాటికి షాబేగ్ కుమారుడైన షాహుస్సేన్ ముల్తాన్‌ను కూడా ఆక్రమించి, పాలించడం ప్రారంభించాడు.

## 10.7 పంజాబ్

పంజాబ్, ఢిల్లీలో అంతర్భాగం. దౌలత్ ఖాన్‌లోడి పంజాబ్ గవర్నర్. ఢిల్లీ సుల్తాన్ ఇబ్రహీంలోడి పాలనపట్ల వ్యతిరేకతతో అనేక మంది గవర్నర్‌లు తిరుగుబాటు చేయడం జరిగింది. ఆవిధంగా తిరుగుబాటుచేసిన గవర్నర్‌లలో ముఖ్యుడు దౌలత్‌ఖాన్‌లోడి. ఇబ్రహీంలోడి మేనమామ మరియు దీపాల్‌పూర్ ఫౌజ్‌దార్ ఆలంఖాన్‌లోడి సైతం ఢిల్లీ సింహాసనంపై ఆశలు పెట్టుకున్నాడు. అందువల్ల వీళ్ళిద్దరూ భారతదేశంపై దండెత్తిరమ్మని బాబర్‌ను ఆహ్వానించడం జరిగింది.

## 10.8 ఢిల్లీ

మహ్మద్ బిన్ తుగ్లక్ కాలం నుంచి ఢిల్లీ సుల్తానుల పతనం ఆరంభమైంది. అల్లాఉద్దీన్ ఖిల్జీ కాలంలో ఉచ్ఛస్థితికి చేరుకున్న ఢిల్లీ సుల్తానత్ సయ్యద్‌లోడి వంశజ్ఞుల పాలనాకాలంలో పతనావ్యవస్థకు చేరుకుంది. లోడిలలో చివరివాడు ఇబ్రింలోడి. 1517లో సింహాసనానికి వచ్చిన ఇబ్రహీంలోడి అసమర్ధుడు. రాజ్యాన్ని పాలించే అర్హత అతడికేమాత్రం లేదు. ఢిల్లీ, ఆగ్రా, జాన్‌పూర్‌లకు. బీహార్, బయానా, చందేరీలలో కొంతభాగానికి మాత్రమే అతడి అధికారం పరిమితమైంది. ఎటువంటి సామర్ధ్యం లేకపోయినా తాను దైవాంశ సంభూతుడునని ప్రకటించుకున్నాడు. ఇతడు శక్తివంతులైన ఆస్థాన ప్రభువులను అమిత అప్రతిష్టకు, అవమానానికి గురిచేశాడు. తన పూర్వ అధికారాన్ని పున:ప్రతిష్టించుకోవడానికి ఆఫ్ఘన్ ప్రభువులు ప్రయత్నించినప్పుడు వారిని తీవ్రమైన దండనలకు గురిచేశాడు. తత్ఫలితంగా లోఢీలో హని, ఫార్మాలి, నియాజి, ఆఫ్ఘన్ ప్రభువులు తిరుగుబాట్లు లేవదీశారు. వారిని అణచడానికి ఇబ్రహీం బలప్రయోగానికి దిగాడు. ఈ పరిస్థితి విపత్కర పరిణామాలకు దారితీసింది. పంజాబ్ రాష్ట్ర పాలకుడు దౌలత్‌ఖాన్ లోడి, ఢిల్లీ సుల్తాన్ అధికారాన్ని సవాలుచేసి, స్వతంత్రపాలకుడుగా వ్యవహరించసాగాడు. ఇదే పరిస్థితి బీహార్, జాన్‌పూర్‌లలో కూడా నెలకొంది.

జాన్‌పూర్‌లో ఇబ్రహీలోడి సర్దారులు నజీర్‌ఖాన్‌లోహనీ, మారుఫ్ ఫర్మాలి,, బీహార్‌లో బహర్‌ఖాన్ స్వాతంత్ర్యాన్ని ప్రకటించుకొని పరిపాలించడం ప్రారంభించారు. అలాగే బెంగాల్ నస్రత్‌షా పాలనలో ఉంది. నస్రత్‌షా బాబర్ సమకాలకుడు. ఇతడి నాయకత్వంలో ఒరిస్సా, కూచ్, బీహార్, అస్సాం వరకు బెంగాల్ రాజ్యం విస్తరించింది.

## 10.9 రెండోరాజకీయ మండలం

ఈ మండలంలోని గుజరాత్, మాళ్వా, ఖండేష్, బహమనీ రాజ్యాలు రెండవ మహమ్మదీయ రాజ్యకూటమి.

## 10.10 గుజరాత్

అల్లాఉద్దీన్ ఖిల్జీ 1297లో గుజరాత్‌ను ఆక్రమించి ఢిల్లీ సుల్తానుల రాజ్యంలో విలీనం చేశాడు. అయితే ముజాఫర్‌షా పాలనలో తిరిగి స్వతంత్ర రాజ్యంగా గుజరాత్ అవతరించింది. బాబర్ దండ యాత్రాకాలం నాటికి గుజరాత్‌ను రెండో ముజఫర్ షా పాలిస్తుండేవాడు. 1526లో రెండో ముజఫర్‌షా మరణించడంతో బహదూర్ షా గుజరాత్ సింహాసనానికి వచ్చాడు.

## 10.11 మాళ్వా

బాబర్‌కాలం నాటికి రెండో మహమ్మద్ మాళ్వాను పరిపాలిస్తుండేవాడు. అతడు బలహీనుడు కావడంతో అతడి ప్రధాని మెదినీరాయ్ అనే రాజపుత్రుడు సర్వాధికారాలు చెలాయిస్తుండేవాడు. అది నచ్చని ముస్లిం కులీనులు చేసిన కుట్రలను రాణాసంగా అండదండలతో మెదినీరాయ్ భగ్నం చేశాడు.

## 10.12 ఖండేష్

తపతీనదీలోయ ప్రాంతంలోని ముస్లిం రాజ్యం ఖాదేష్. బాబర్ కాలం నాటికి మొదటి మహ్మద్ ఖండేష్ పాలకుడుగా ఉన్నాడు.

## 10.13 బహమనీ రాజ్యం

1347 లో అల్లా ఉద్దీన్ హసన్‌గంగా బహమన్‌షా చే స్థాపించబడ్డ బహమనీ రాజ్యం 1481 లో ప్రధాని మహ్మద్ గవాన్ మరణంతో విచ్ఛిన్నమైంది. బీదర్ అహ్మద్‌నగర్, బీజాపూర్, బీదర్, గోల్కొండ అనే ఐదు స్వతంత్ర ముస్లిం రాజ్యాలుగా ఏర్పడింది. ఈ రాజ్యాలన్నీ తమలో తాము కలహించుకుంటూ ఉమ్మడి శత్రువైన విజయనగర సామ్రాజ్యంతో నిత్యం పోరాడుతుండేవి.

## 10.14 మూడో రాజకీయ మండలం

రాజపుత్ర స్థానమైన మూడో రాజకీయ మండలం అనేక చిన్న రాజ్యాలుగా విభజింపబడి ఉంది. రాజపుత్ర రాజ్యాలైన మార్వార్, మేవాడ్‌లు మూడవ రాజకీయమండలంలో ప్రధాన రాజ్యాలు. ఇవి హిందూ రాజ్యాలు. వీటిలో ఐక్యత లోపించింది. మేవాడ్ రాజ్యప్రతిష్టను పేరు ప్రఖ్యాతులను వ్యాప్తి చేసిన వారిలో రాణాకుంభా (1433 68) ముఖ్యుడు. రాజపుత్రవీరులందరిలో అగ్రగణ్యుడు రాణాసంగ్రామ్‌సింగ్ (1509–1528). ఇతడు మహాపరాక్రమవంతుడు. మరియు రాజనీతిజ్ఞుడు. ఇబ్రహీంలోడీ సైన్యాన్ని ఓడించి, రాజపుత్రస్థానాన్ని ఢిల్లీ సుల్తానులనుండి కాపాడాడు. ఢిల్లీలో హిందూ రాజ్యాన్ని స్థాపించడమే రాజాసంగ్రామ్‌సింగ్ ఆశయం.

## 10.15 నాలుగోరాజకీయ మండలం

నాలుగో రాజకీయ మండలంలో దక్షిణ భారతదేశంలోని విజయనగర సామ్రాజ్యం మరియు ఒరిస్సా అనే హిందూ రాజ్యాలున్నాయి.

## 10.16 విజయనగర సామ్రాజ్యం

దక్షిణ భారతదేశంలోని ప్రముఖ రాజ్యాలలో విజయనగర సామ్రాజ్యం ఒకటి. తుళువ వంశానికి చెందిన శ్రీకృష్ణదేవరాయలు (1509 –1529) పాలనలో విజయనగరం వైభవోపేతంగా పాలించబడుతుంది. శ్రీకృష్ణదేవరాయలు బాబర్ సమకాలికుడు. బాబర్ ఆత్మకథ తుఘక్–ఇ–బాబరీలో పేరు పేర్కొనకుండా బిర్జా నగర రాజు వైశాల్యంలోను, సైనిక శక్తిలోను గొప్పశక్తివంతుడని వ్రాసుకున్నాడు. ఈ రాజ్యం మహమ్మదీయ రాజ్యం విస్తరణకు అడ్డగానిలిచి ప్రాచీనమత సంస్కృతులను పరిరక్షించింది.

## 10.17 ఒరిస్సా

హిందూ పాలకుల రక్షణలో ఉన్న ఒరిస్సా, ఉత్తరభారతదేశ రాజకీయాలకు దూరంగానే కొనసాగింది. 1526 నాటికి ఒరిస్సాను ప్రతాపరుద్ర గజపతి పాలిస్తుండేవాడు.

## 10.18 ఆర్థిక పరిస్థితులు

సమకాలిన చరిత్రకారుల రచనలను పరిశీలించినట్లయితే రాజకీయ అస్తవ్యస్తం ఏర్పడినప్పటికీ, భారతదేశం ఆర్థికంగా సౌష్టవంగా ఉన్నట్లు తెలుస్తుంది. ఇది విదేశీయులకు కన్ను కుట్టే పరిస్థితి. గ్రామాల స్వయం సమృద్ధి ఆనాటి ప్రత్యేకలక్షణం. వ్యవసాయం నాటి ప్రజల ముఖ్యవృత్తి. వరి, గోధుమ, బార్లీ, పప్పుధాన్యాలు, నూనెగింజలు, చెరకు నాటి ప్రధాన పంటలు. రవాణాసౌకర్యాలు, మార్కెట్ సౌకర్యాల లేమి, రాజకీయ అస్థిరత, విదేశీదండయాత్రలు కారణంగా వాణిజ్యీకరణ జరగలేదు. అయితే ఆర్థికస్థితి మొత్తం మీద మెరుగ్గా ఉన్నట్లు తెలుస్తుంది. అయితే మెరిసేదంతా బంగారం కాదన్నట్లు ప్రజలందరూ భోగభాగ్యాలు అనుభవించలేదు. ధనికవర్గం విలాస జీవితం గడపగా, సామాన్యులు బీదరికంలో ఉన్నట్లు చెప్పక తప్పదు.

## 10.19 సాంఘీక పరిస్థితులు

నాటి సమాజాన్ని పరిశీలిస్తే కుల వ్యవస్థ బలపడి, కట్టుబాట్లు పెరిగినట్లు తెలుస్తుంది. అంటరానితనం, బానిసత్వం వ్యాపించాయి. బాల్యవివాహాలు ఎక్కువయ్యాయి. వితంతువుల పరిస్థితి దయనీయమయ్యింది. ఉన్నత వర్గాల ప్రజలలో బహు భార్యత్వం అమలులో ఉంది. సతీసహగమన దురాచారం రాజప్రత్ర స్త్రీలలో ప్రబలంగా ఉంది. శత్రువుల బారి నుండి తమ ప్రాణాల రక్షణకొరకు రాజపుత్ర స్త్రీలు మూకుమ్మడిగా అగ్నికి ఆహుతయ్యే ఆచారం ఉంది. దీనినే జౌహర్ అనే వారు. సామాన్య ప్రజలు ఏక పత్నీవ్రతులు. సూఫీ భక్తి ఉద్యమాల వల్ల ప్రజల మధ్య సామాజికంగా ఎలాంటి అసమానతలు, ఘర్షణలు తలెత్తలేదు. ప్రజలందరూ సుహృద్భావంతో కలిసిమెలిసి జీవించారు.

## 10.20 మతం

16వ శతాబ్దం నాటికి భారతీయ సమాజం హిందూ ముస్లిం అనే రెండు ప్రధాన వర్గాలుగా విభజింపబడి ఉండేది. ఢిల్లీ సుల్తానులు పాలనా కాలంలో కొంతమంది ప్రముఖులు హిందువుల పట్ల పక్షపాత వైఖరి ప్రదర్శించడం జరిగింది. కొన్ని సందర్భాలలో బలవంతపు మత మార్పిడులు జరిగాయి. పాలనా వ్యవహారాలలో ఉద్యోగ నియామకాలలో హిందువుల పట్ల వివక్షత ప్రదర్శించబడింది. అయితే కాలక్రమేణా తమ అధికారాన్ని సుస్థిర పరచడానికి సమర్థ పాలనకు హిందూ సమాజంలోని అగ్రవర్ణాల వారికి పాలనా యంత్రాంగంలో స్థానం కల్పించడం జరిగింది. ఇస్లాం మతంలోకి మారినవారు హిందూస్థానీ ముస్లింలుగా పిలువబడ్డారు.

అనేక దశాబ్దాలుగా కలిసి జీవించడం వల్ల ఒకరిపై మరొకరి ప్రభావంతో ఒక విధమైన మిశ్రమ సంస్కృతి ఏర్పడింది. సూఫీ, భక్తి ఉద్యమం వల్ల మత సామరస్యం ఏర్పడి, హిందూ ముస్లింఐక్యత ఏర్పడింది. 16వ శతాబ్దంలో పై రెండు వర్గాల మధ్య మత ఘర్షణలు గాని, మత వైషమ్యాలు గాని ఉన్నట్లు కనిపించదు.

## 10.21 సైనిక స్థితి

బాబర్ భారత దేశ దండయాత్ర కాలం నాటికి దేశంలోని సైనిక బలహీనత కొట్టొచ్చినట్లు కనపడింది. దేశ రక్షణ కోసం ఉత్తర భారతదేశంలో ఎటువంటి ప్రయత్నం ఏ పాలకుడు చేసి ఉండలేదు. సైనిక పరిస్థితి యుద్ధతంత్రం, ఆయుధ సామాగ్రి చాలా అధ్వాన్న స్థితిలో ఉన్నాయి. చిన్న రాజ్యాలైన ఇరాన్, ఆఫ్ఘనిస్తాన్ లు సైతం పాశ్చాత్య దేశాల శతఘ్ను లను పోలిన ఆయుధాలను సమకూర్చుకొన్నాయి. అటువంటి చొరవ అటు ముస్లిం పాలకులు గాని హిందూ రాజులు ప్రదర్శించి ఉండలేదు. లోడీలు పాలనా కాలంలో ఢిల్లీ సుల్తానుల సైన్యం జాతీయ స్వరూపాన్ని కోల్పోయింది. సైనికులు తమపై అధికారుల ఆజ్ఞకు లోబడి ఉన్నారే గాని ఢిల్లీ సుల్తానులు అధికారం వారిపై చాలావరకు నశించింది.

రాజపుత్రస్థానంలోని మార్వార్, మేవాడ్‌లలో కూడా సైన్యం స్థితి ఇదేవిధంగా ఉంది. భారతదేశ సరిహద్దుల ఆవల వివిధ దేశాలల్లో వస్తున్న సైనిక మార్పులు భారతదేశంలో ప్రవేశించలేదు. పాతబడ్డ యుద్ధ వ్యూహాలనే పాలకులు పరిమితమై ఉన్నారు. కొద్దిలో చెప్పాలంటే మొగల్ సామ్రాజ్య స్థాపనాకాలానికి భారతదేశం అధోగతిలో ఉంది. అన్నిటికి మించి వాయువ్య సరిహద్దులను సైనికంగా నిర్లక్ష్యంచేయడం భారతదేశపాలకుల పెద్ద తప్పిదం. వాయవ్య సరిహద్దులోని సైనిక కోటలు, బురుజులు, రక్షణ స్థావరాలు చెప్పలేనంత నిర్లక్ష్యానికి గురయ్యాయి.

## 10.22 సారాంశము

దేశంలోని రాజకీయ అస్తవ్యస్థత, సాంఘిక గందరగోళం, అనైక్యత, సైనిక బలహీనతల వల్ల భారతదేశంలో విదేశీయులు దండ యాత్రలకు రంగం సిద్ధమయ్యింది. భారతదేశంపైకి దాడి చేయడానికి ఎదురు చూస్తున్న బాబర్ ఈ పరిస్థితులను చక్కగా వినియోగించుకొని, 1526 లో మొగల్ సామ్రాజ్య స్థాపన చేయడం జరిగింది.

## 10.23 ప్రశ్నలు

1. 1526 నాటి భారతదేశ రాజకీయ పరిస్థితులను అంచనావేయండి.
2. బాబర్ భారతదేశంపై దండయాత్ర కాలంనాటి సాంఘిక, మత పరిస్థితులను వివరించండి?
3. భారతదేశంలో మొగల్ సామ్రాజ్యస్థాపనకు దోహదం చేసిన పరిస్థితులేవి?

## 10.24 ఉపయుక్త గ్రంథాలు

1. Chandra. S. : History of Medieval India (800-700)
2. Chattopadyay. B.D : The Making of Early Medieval India.
3. Sarma .S.R : The Mughal Empire in India
4. Srivastava A.L. : The Mughal Empire
5. Iswari Prasad : Medieval India

డా. డి. వెంకటేశ్వర రెడ్డి



Samarkand
Kashgar
RUSSIAN EMPIRE
Amu Darya
REPUBLIC OF CHINA
HINDU KUSH
Herat
Kabul
AFGHANISTAN
Srinagar
KUNLUN SHAN
TIBET
Amritsar
Lahore
Quetta
PUNJAB
HIMALAYA
NEPAL
MTS
Lhasa
Kathmandu
Punakha
BHUTAN
Delhi
Ganges
OUDH
PERSIA
Indus
BRITISH INDIA
Patna
Karachi
Brahmaputra
Bhamo
Ahmadabad
Jabalpur
BENGAL
Calcutta
BURMA
Mahanadi
Mandalay
Surat
Nagpur
FRENCH INDOCHINA
Godavari
Bombay
WESTERN GHATS
EASTERN GHATS
Irrawaddy
Arabian Sea
Hyderabad
Rangoon
Bay of Bengal
SIAM
Krishna
GOA
(to Portugal)
Bangkok
ANDAMAN ISLANDS
Bangalore
Madras
Kaveri
CEYLON
(SRI LANKA)
Colombo
0
500
1000 km

## పాఠం - 11

## బాబర్ - హుమాయూన్

11.0 విషయక్రమం

11.1 లక్ష్యం

11.2 బాబర్ తొలి జీవితం

11.3 ఫర్గానా ప్రభువు

11.4 సామర్‌ఖండ్ ఆక్రమణ

11.5 దౌలత్‌ఖాన్ ఆహ్వానం

11.6 మొదటి పానిపట్ యుద్ధం (1526, ఏప్రిల్ 21)

11.7 ఫలితాలు

11.8 బాబర్ విజయానికి కారణాలు

11.9 కాణ్వాయుద్ధం (1527, మార్చి 17)

11.10 చందేరి ఆక్రమణ (1528)

11.11 గోగ్రా యుద్ధం (1529, మే 16)

11.12 రాజ్యవిస్తీర్ణం

11.13 ఘనత

11.14 హుమాయూన్ (1540-45 మరియు 1555-56)

11.15 రాజ్యపంపకం

11.16 కలంజర్ దండయాత్ర (1530)

11.17 దౌరాయుద్ధం

11.18 చునార్‌యుద్ధం

11.19 గుజరాత్ పై యుద్ధం

11.20 షేర్‌ఖాన్‌తో పోరాటం

11.21 చౌసా యుద్ధం (1539)

11.22 కనౌజ్ యుద్ధం (1540)

11.23 మొగల్ రాజ్యపున:స్థాపన

11.24 మరణం

11.25 ముగింపు

11.26 సారాంశము

11.27 ప్రశ్నలు

11.28 ఉపయుక్తగ్రంథాలు

## 11.1 లక్ష్యం

బాబర్ 1526లో భారతదేశంలో మొగల్ రాజ్యస్థాపనను, రాజ్యవిస్తరణను మరియు హుమాయున్ రాజ్య భ్రష్టత తిరిగి పున:ప్రతిష్టించుకొన్న విధానాన్ని తెలియజేయడమే ఈ పాఠం ప్రధాన లక్ష్యం.

## 11.2 బాబర్ తొలి జీవితం (1526-1530)

### ఉపోద్ఘాతము

భారతదేశంలో నెలకొన్న పరిస్థితిని ఆసరాగా తీసుకొని, ఢిల్లీ సుల్తనత్‌ను అంతం చేసి మొగల్ సామ్రాజ్య స్థాపన చేసినవాడు బాబర్. ఇతడి అసలు పేరు జహీరుద్దీన్ మహమ్మద్ బాబర్. 1483 ఫిబ్రవరిలో జన్మించాడు. తల్లివైపు చెంఘీస్ ఖాన్ వంశానికి, తండ్రి వైపు తైమూర్ వంశానికి చెందిన వాడు. అందువల్ల ఆసియా ఖండాన్ని గడగడలాడించిన ఈ ఇద్దరు మహా ఉపద్రవకారుల, మహావిజేతల రక్తం బాబర్ నాళాల్లో ప్రవహించింది. మంగోలుల కర్కశత్వం, టర్క్ ల శక్తి సామర్థ్యాలు బాబర్ లో ఇనుమడించాయి అని చరిత్రకారులు అంటారు.

## 11.3 ఫర్గానా ప్రభువు

ఫర్ఘానా పాలకుడు ఉమర్ షేక్ మీర్జా, బాబర్ తండ్రి. కేవలం పన్నెండేళ్ళ లేబ్రాయంలోనే తండ్రి మరణించడంవల్ల బాటర్ ఫర్గానా సింహాసనాన్ని 1494లో అధిష్టించాడు. కానీ, బాబర్ దాయాదుల, బంధువుల ఈర్ష్యా, ద్వేషాలకు గురయ్యాడు. పిన్న వయస్కుడైన బాబర్‌ను సింహాసనం నుంచి తొలగించడానికి అనేక ప్రయత్నాలు జరిగాయి. సామర్ఖండ్ పాలకుడైన అహమ్మద్ మీర్జా 1494లోనే బాబర్ పై దాడి చేశాడు. కాని, అహమ్మద్ మీర్జా ప్రయత్నం ఫలించలేదు. మరు సంవత్సరమే అతడు మరణించాడు.

## 11.4 సామర్ఖండ్ ఆక్రమణ

సామర్ఖడ్ మీద బాబర్ మనసు పెట్టుకొన్నాడు. 1497లో సామర్ఖండ్ బాబర్ వశమైంది. కాని అది కేవలం వంద రోజులు మాత్రమే అతని ఆధీనంలో ఉంది. బాబర్ దురదృష్టవశాత్తు అనారోగ్యానికి గురికాగా, అతని మంత్రులు జహంగీర్ అనే బాబర్ సోదరుణ్ణి ఫర్గానాకు రాజుగా ప్రకటించారు. జబ్బునుంచి కోలుకున్న బాబర్, సమయం వృధా చేయకుండా ఫర్గానాకు బయలుదేరాడు. ఫర్గానా తిరిగి సంపాదించుకోలేక పోవడమే కాకుండా అతడు సామర్ఖండ్ ను సహితం చేజార్చుకున్నాడు. దీని ఫలితంగా 1498 నాటికి బాబర్ రాజ్యభ్రష్టుడై ఒక సంవత్సర కాలం పాటు అగమ్యగోచర జీవితం గడిపాడు. స్వభావ సిద్ధంగా ఆశావాది గనుక ఏదో ఒక అవకాశం వస్తుందని, దాన్ని సద్వినియోగ పరచు కొని తిరిగి రాజు నౌతానని బాబర్ గట్టిగా విశ్వసించాడు. తనకు పట్టిన దురదృష్టం పట్ల బాబర్ నవ్వుకున్నాడే గానీ, దుఃఖించలేదు. తిరిగి తనకు అదృష్టం పడుతుందని, యుద్ధభూమిలో శక్తి సామర్థ్యాలను ప్రదర్శించుకుంటాననే ఆశ అతడిని ఎన్నడూ విడనాడలేదని చరిత్రకారుడు కెనడి అభిప్రాయం వెలిబుచ్చాడు.

1499లో ఫర్గానాను, 1500లో సామర్కండ్ ను బాబర్ తిరిగి ఆక్రమించ గలిగాడు. కాని ఉజ్బేగ్ ల వైషమ్యం వల్ల సామర్కండ్ తిరిగి అతడి చేజారిపోయింది. అదే సంవత్సరం ఫర్గానా రాజ్యాన్ని కూడా అతడు పోగొట్టుకున్నాడు. 1502 నాటికి తిరిగి అతడు రాజ్యభ్రష్టుడయ్యాడు. స్వదేశం మీద అతడు ఆశలు వదులుకొని, ఇతర రాజ్యాలపైన తన దృష్టిని కేంద్రీకరించడం మొదలుపెట్టాడు.

**కాబూల్ ఆక్రమణ (1504)**

1501 నాటికి కాబూల్ తీవ్ర రాజకీయ సంక్షోభంలో చిక్కుకొని ఉంది. దాన్ని అదనుగా తీసుకొని 1504లో కాబూల్ ను బాబర్ ఆక్రమించాడు. అప్పటినుంచి అతడు తన దృష్టిని భారతదేశం పై సారించాడు. 1519 నాటికి అతడు చీనాబ్ వరకు చొచ్చుకొని రాగలిగాడు. 1520లో బదక్షాన్ ను ఆక్రమించి, దాన్ని హుమాయూన్ కు అప్పగించాడు. 1522లో కాందహార్ ను స్వాధీనపరచుకొని, దాన్ని కమ్రాన్ కు అప్పగించాడు.

## 11.5 దౌలత్ ఖాన్ ఆహ్వానం

ఇటువంటి సమయంలో భారతదేశానికి రమ్మని లాహోర్ రాష్ట్రపాలకుడు దౌలత్ ఖాన్, బాబర్ కు ఆహ్వానం పంపించాడు. ఇది బాబర్ కు సదవకాశమైంది. స్థానిక సహకారంవల్ల, బాబర్ తన సైన్యాన్ని సర్ హింద్ మీదకు నడిపించగలిగాడు. కానీ అంతకన్నా ముందుకు అతడు పురోగమించలేకపోయాడు. దౌలత్ ఖాన్ తన సహకారాన్ని ఉపసంహరించుకొన్నందువల్లనే ఇటువంటి పరిస్థితి ఏర్పడింది.

## 11.6 మొదటి పానిపట్ యుద్ధం (1526 ఏప్రిల్ 21)

భారతదేశ ఆక్రమణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు బాబర్ చేసుకొన్నాడు. 1525 నవంబర్ లో కాబూల్ నుంచి సైన్యాన్ని నడిపిస్తూ త్వరలోనే పంజాబ్ ను స్వాధీనపరచుకొన్నాడు. భయకంపితుడైన దౌలత్ ఖాన్ మిలావత్ దుర్గంలో తలదాచుకున్నాడు. వెంటనే బాబర్ ఆకోటను చుట్టుముట్టాడు. లొంగిపోవడం తప్ప దౌలత్ ఖాన్ కు ప్రత్యామ్నాయం లేకపోయింది. బాబర్ అతడిని వదిలివేసి, భేరాకు పంపించాడు. మార్గమధ్యలో దౌలత్ ఖాన్ మరణించాడు. ఈ విధంగా పంజాబ్ సునాయాసంగా అతడి వశమైంది.

సర్ హింద్ మీదగా బాబర్ ఢిల్లీ పైకి సైన్యాన్ని నడిపించాడు. దారిలో అతడికి ఢిల్లీ ప్రభువుల అండదండలు లభించాయి. ఇదే సమయంలో చిత్తోడ్ పాలకుడు రాణా సంగా కూడా బాటర్ తోపాటు ఇబ్రహీం లోడి పైకి దండెత్తడానికి తన సంసిద్ధతను ప్రకటించాడు. ఇబ్రహీంలోధి పెద్ద సైన్యాన్ని సమకూర్చుకొని పంజాబ్ వైపు ప్రయాణం కట్టాడు. దీనికి ముందే అతడు రెండు సైన్యాలను హిస్సార్ వైపు నడిపించాడు. ఒక సైన్యం హుమాయూన్ చేతుల్లో పూర్తిగా ఓడిపోయింది. రెండోది కూడా ఓడి వెనకకు మళ్ళవలసి వచ్చింది. బాబర్ పానిపట్ చేరుకొని, సైనిక శిబిరాన్ని ఏర్పాటు చేసుకున్నాడు. ఇబ్రహీంలోడి ఒక లక్ష సైన్యంతో బాబర్ పైకి నడిచాడు. బాబర్ కు కేవలం 12 వేల సైన్యం మాత్రమే ఉంది. ఇరు సైన్యాలు చారిత్రాత్మకమైన పానిపట్ మైదానంలో మోహరించాయి. శతఘ్నిదళం ఉండటం మూలాన బాబర్ సైనిక పరిస్థితి మెరుగ్గా ఉంది. 1526 ఏప్రిల్ 21న ఇరుపక్షాలకు భీకర

పోరాటం జరిగింది. బాబర్ శతఘ్నిదళం లోడి సైన్యం పైన కాల్పులు ప్రారంభించింది. ముందువైపు కాల్పులు, ఇరువైపులా, వెనుక భాగం నుంచి బాణాలు లోడి సైన్యాన్ని తునాతునీయలు చేశాయి. ఈ యుద్ధం ఉదయం తొమ్మిది గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం వరకు సాగింది. ధైర్యంగా పోరాడుతూ ఇబ్రహీంలోడి యుద్ధభూమిలో చివరి శ్వాస వదిలాడు. 1500 మంది లోడీ సైనికులు అతడితో పాటు మరణించారు. మరణించిన వారిలో గ్వాలియర్ పాలకుడు రాజా విక్రమజిత్ కూడా ఉన్నాడు. ఇబ్రహీం మరణంతో ఢిల్లీ సైన్యం నామరూపాలు లేకుండా పోయింది. మొగల్ సైన్యం లోడి సైన్యాన్ని వెన్నాడుతూ, ఢిల్లీలో ప్రవేశించింది. దారిలోను, ఢిల్లీలోను వేలమంది మొగల్ కత్తులకు బలయ్యారు.

## 11.7 ఫలితాలు

మొదటి పానిపట్ యుద్ధం చారిత్రాత్మకమైంది. లోడీ సైనిక పాటవం సర్వనాశనమైంది. దీనివల్ల హిందూస్థాన్ సార్వభౌమత్వం ఆఫ్ఘన్ ల నుంచి మొగలుల చేతుల్లోకి పోయింది. ఒక 15 సంవత్సరాలు మినహాయిస్తే భారతదేశంలో మొగలుల పాలన రెండు వందల సంవత్సరాల పాటు సాగింది. మొగల్ వంశానికి చెందిన చక్రవర్తులు చాలా రంగాలలో తమ ప్రతిభను ప్రదర్శించుకొన్నారు. మొగల్ పరిపాలనవల్ల భారతదేశంలో హిందూ, ముస్లిం సంస్కృతులు సంగమం చెంది మిశ్రమ సంస్కృతి విరాజిల్లింది. మొదటి పానిపట్ యుద్ధంలో బాబర్ విజయం సాధించినా అతడికి ఇంకా బలమైన శత్రువులే ఉన్నారు. కాని ఉత్తర భారతదేశంపై సార్వభౌమత్వాన్ని స్థాపించుకోడంలో పానిపట్ విజయం పెద్ద మెట్టుగా పరిణమించింది.

## 11.8 బాబర్ విజయానికి కారణాలు

బాబర్ విజయానికి అనేక పరిస్థితులు దోహదం చేశాయి. వాటిలో ఇబ్రహీంలోడీ అనుసరించిన అనుచిత రాజకీయ విధానం ప్రధానమైంది. అతడు ఆఫ్ఘన్ ప్రభువులను అమితంగా అవమానించాడు. దీనివల్ల అతడి శక్తి కుంటుపడింది. అతడికి ప్రజాభిమానం కూడా లోపించింది. బాబర్ విజయానికి అతడి యుద్ధ వ్యూహం, శతఘ్నిదళం ప్రధాన భూమిక నిర్వహించాయి. ఆ కాలం నాటి యుద్ధ వ్యూహ రచయితలలో బాబర్ అగ్రగణ్యుడిగా ఖ్యాతి నార్జించాడు. ఇబ్రహీంలోడి అతడికి భిన్నంగా ఎటువంటి సైనిక శిక్షణగాని, యుద్ధతంత్ర నిపుణతగాని లేనటువంటివాడు. అనుభవంగాని, నైపుణ్యంగాని లేనివాడు ఇబ్రహీంలోడి, అని బాబర్ తన ఆత్మకథలో రాసుకొన్నాడు. భారతీయ సైనికులకు మరణించడం మాత్రమే తెలుసుగాని, పోరాటం చేయడం అసలు తెలియదని కూడా బాబర్ రాసుకొన్నాడు. బాబర్ సైన్యం ప్రదర్శించిన క్రమశిక్షణ, ఉత్సాహం ఇబ్రహీంలోడి సైన్యంలో ఏమాత్రం కనపడలేదు. రాణా సంగా సహాయంగాని, ఇతర రాజపుత్రుల సహాయంగాని తీసుకొని ఉండి ఉంటే ఇబ్రహీంలోడి విజయం సాధించి ఉండే వాడే! కానీ అది సాధ్యపడనందువల్ల బాబర్ కు మొదటి పానిపట్ యుద్ధంలో సంపూర్ణ విజయం ప్రాప్తించి ఢిల్లీ, ఆగ్రాలు వశమయ్యాయి.

## 11.9 కాణ్వా యుద్ధం (1527 మార్చి, 17)

ఢిల్లీ, ఆగ్రాలను ఆక్రమించిన తర్వాత బాబర్, తన దృష్టిని ఇబ్రహీంలోడిని మించిన శత్రువు మేవార్

పాలకుడైన రాణా సంగ్రామసింహుని పైకి మరల్చాడు. ఇతడిని రాణా సంగా అని కూడా అంటారు. ఢిల్లీ సింహాసనం అదిష్టించే ఆలోచన కూడా సంగాకు ఉంది. రాజస్థాన్‌కు చెందిన పాలకులను సంఘటిత పరచడమే కాకుండా ఇతడు ఇబ్రహీంలోడి సోదరుడు మహమ్మద్ లోడిని కూడా తనవైపుకు తిప్పుకొన్నాడు. కాని, ఆఫ్ఘన్ ప్రభువులందరు ఈ కీలకమైన సమయంలో రాణా సంగాతో చేతులు కలపలేదు. అదే జరిగి ఉన్నట్లయితే భారతదేశ చరిత్ర మరో విధంగా ఉండేదని, కొందరు చరిత్రకారులు అభిప్రాయపడ్డారు. ఎనిమిది లక్షల ఆశ్విక దళంతో, 500 గజబలంతో, 120 మంది సైనిక నాయకులతో రాణా సంగ్రామసింహుడు బాబర్ తో తలపడడానికి సిద్ధపడ్డాడు. మార్వార్, అంబర్, గ్వాలియర్, అజ్మీర్, చందేరి పాలకులు, మహమ్మద్ లోడీ అతడితో చేతులు కలిపారు.

రాజపుత్ర శౌర్యాన్ని తెలుసుకొన్న బాబర్, యుద్ధ వ్యూహాన్ని పటిష్టంగా రూపొందించాడు. ఆగ్రా సమీపంలో ఉన్న కాణ్వా వద్ద 1527 మార్చి, 17న రాజపుత్రులకు, మొగలులకు పోరాటం జరిగింది. రాజపుత్రుల ధైర్యసాహసాలు, వారి పరాక్రమాన్ని తెలుసుకొన్న బాబర్ సైన్యంలో ధైర్యం సన్నగిల్లింది. దాంతో వారు తాత్కాలికంగా నిర్వీర్యులయ్యారు. తన సైనికులను ఉత్తేజపరచడానికి బాబర్ హిందువులపై పవిత్ర మత యుద్ధాన్ని ప్రకటించాడు. ఇకపై మద్యం ముట్టనని, అపఖ్యాతితో బతకడం కన్నా గౌరవంతో మరణించడమేలని ప్రకటించి, తన సైనికులను పోరాటానికి ప్రోత్సహించాడు. తన సైనికులను తన వాగ్దాటితో ముగ్ధులను చేశాడు. ఇనుమడించిన ఉత్సాహంతో, మొగల్ సైన్యం తన ఫిరంగిదళంతో రాజపుత్రులమీద విరుచుకుపడింది. యుద్ధభూమిలో రాణా సంగా తీవ్రంగా గాయపడి యుద్ధరంగం నుంచి నిష్క్రమించాడు. అవమానభారంతో కృంగిపోయి రెండు సంవత్సరాల తరువాత అతడు మరణించాడు.

### 11.10 చందేరి ఆక్రమణ (1528)

కాణ్వా యుద్ధ ఫలితంగా, రాజపుత్ర శక్తి కుంటుపడిందేగాని పూర్తిగా నేలమట్టం కాలేదు. రాజపుత్ర కూటమికి చందేరి బలమైన కేంద్రంగా ఉంది. మేదినీ రాయ్ దీనికి నాయకుడు. 1528 జనవరి 20న బాబర్ చందేరి పై దండయాత్ర చేశాడు. రాజపుత్రులు వీరోచితంగా పోరాడారు. కానీ, ఫలితం లేకపోయింది. బాబర్ చందేరి దుర్గాన్ని వశపరచుకున్నాడు. రాజపుత్ర సైన్యానికి అపార నష్టం సంభవించింది. రాజపుత్ర స్త్రీలు అధిక సంఖ్యలో అగ్ని గుండంలోకి దూకి ఆత్మాహుతి చేసుకొన్నారు. దీనినే 'జౌహార్' అంటారు. ఈ విజయానంతరం బాబర్ ను ఎదిరించగల రాజపుత్ర నాయకుడు లేకుండా పోయాడు. ఇది జరిగిన కొద్ది కాలానికి రాజపుత్ర వీరులకు మరో కేంద్రమయిన రణతంబోర్ కూడా బాబర్ వశమైంది.

## 11.11 గోగ్రా యుద్ధం (1529 మే, 6)

రాజపుత్రులను అణచి వేసిన తరవాత బాబర్ ఆఫ్ఘన్‌లను ఎదుర్కొన్నాడు. బెంగాల్, బీహార్ లోని ఆఫ్ఘన్లు, ఇబ్రహీంలోడి సోదరుడు మహమ్మద్ లోడీ నాయకత్వంలోనూ, బెంగాల్ సుల్తాన్ నస్రత్ షా నాయకత్వంలోనూ బాబర్ను భారతదేశం నుంచి తరిమివేసి, ఆఫ్ఘన్ రాజ్య పునరుద్ధరణకు సిద్ధమయ్యారు. అందువల్ల, బాబర్ ఆఫ్ఘన్ లపై యుద్ధాన్ని ప్రకటించి, గోగ్రా వద్ద 1529 మే 6న వారిని ఓడించాడు. మహమ్మద్ లోడీ బర్మాకు పారిపోయాడు. ఆ తరవాత బాబర్ బెంగాల్ నవాబు నస్రత్ షా తో సంధి చేసుకొన్నాడు.

## 11.12 రాజ్యవిస్తీర్ణం

ఈ విజయాల వల్ల బాబర్ సామ్రాజ్యం పంజాబ్ నుంచి బెంగాల్ వరకు, హిమాలయాల నుంచి గ్వాలియర్ వరకు విస్తరించింది.తరచు యుద్ధాలు చేయడంవల్ల, బాబర్ ఆరోగ్యం క్షీణించి 1530 డిసెంబర్ 26న తన 48వ ఏట మరణించాడు.

## 11.13 ఘనత

భారతదేశ చరిత్రలోనే గాక ఆసియాఖండ చరిత్రలోనే బాటర్ కు ప్రత్యేక స్థానం ఉంది. ఇతడు గొప్ప విజేత, యుద్ధ వ్యూహ రచనా చతురుడు. అనేక ఒడుదుడుకులకు లోనై కూడా తన శక్తియుక్తులతో బాబర్ గొప్ప సామ్రాజ్యాన్ని భారతదేశంలో స్థాపించాడు. ఎప్పుడూ యుద్ధాలలో నిమగ్నమై ఉన్నందువల్ల, కాలరాహిత్యంవల్ల పరిపాలన యంత్రాంగాన్ని నిర్మించలేకపోయాడు.

బాబర్ సారస్వతాభిమాని. తుర్కీ, పారశీక భాషలలో మంచి పాండిత్యం సంపాదించుకొన్నాడు. బాబర్ తన ఆత్మకథ తుజుక్–ఇ–బాబరి ని తుర్కీ భాషలో రాసుకొన్నాడు. ఇది సమకాలీన పరిస్థితులకు దర్పణం పడుతుంది. అందువల్ల మధ్య యుగాలనాటి ఆత్మకథల్లో దీనికి గణనీయమైన ప్రాశస్త్యం ఉంది. బాబర్ ఇస్లాం మతాభిమాని. సున్నీ తెగకు చెందినవాడు. అయినా సమకాలీన పరిస్థితుల ద ృష్ట్యా ,పరిశీలిస్తే, ఇతడు మత సహనాన్ని ప్రదర్శించాడనే చెప్పవచ్చు.

## 11.14 హుమాయూన్ (1540–45, 1555–56)

హుమాయూన్ పూర్తి పేరు నాసిరుద్దీన్ హుమాయూన్, హుమాయూన్ అనగా అదృష్టవంతుడని అర్థం. కాని దీనికి భిన్నంగా అతడి జీవితం గడిచింది.

హుమాయూన్, బాబర్ జ్యేష్ఠ కుమారుడు. 1508 మార్చి 6న జన్మించాడు. హుమాయూన్ అంటే బాబర్ కు అమితమైన మక్కువ. బాబర్ మరణానంతరం 1530లో హుమాయూన్ మొగల్ సింహాసనాన్ని అధిష్టించాడు.

## 11.15 రాజ్య పంపకం

తన తండ్రి కోరిక మేరకు హుమాయూన్ మొగల్ రాజ్యాన్ని సోదరుల మధ్య పంపకం చేశాడు. సంభాల్ ను అస్కరికి ఆల్వార్ను హిందాల్ కు, కాబూల్, కాందహార్లను కమ్రాన్ కు ఇవ్వడం జరిగింది. ఈ పంపకమే హుమాయూన్ కష్టాలకు మూలమయింది. కమ్రాన్ కాబూల్, కాందహార్లతో తృప్తి పడక పంజాబ్ ను ఆక్రమించుకున్నాడు. సామ్రాజ్యాన్ని తన సోదరుల మధ్య పంపకం చేసినందువల్ల ఆర్థికంగా, సైనికంగా హుమాయూన్ బలహీనపడ్డాడు.

పానిపట్, గోగ్రా యుద్ధాలలో బాబర్ చేతిలో ఓటమి పాలయిన ఆఫ్ఘన్ లు తమ సార్వభౌమత్వాన్ని పునః ప్రతిష్టించుకోడానికి తీవ్రమయిన ప్రయత్నాలు మొదలు పెట్టారు. జాన్పూర్లో మహమ్మద్ లోడీ, బెంగాల్ లో నస్రత్ షా, బీహార్ లో షేర్ ఖాన్ బలం పుంజుకొని, భారతదేశం నుంచి మొగలులను పారదోలడానికి చర్యలు ప్రారంభించారు. వీటికి తోడు, హుమాయూన్ కు ఉన్న కొన్ని వ్యక్తిగత బలహీనతలు కూడా అతని పతనానికి కారణమయ్యాయి. హుమాయూన్ కు రాజకీయ చతురత, కార్యదీక్ష, సమయస్ఫూర్తి లేవు. మితిమీరిన భోగలాలసత్వానికి లోనయ్యాడు.

## 11.16 కలంజర్ దండయాత్ర (1530)

కలంజర్ పాలకుడు తన శత్రువులైన ఆఫ్ఘన్‌లకు సహాయం చేశాడనే కారణంతో, హుమాయూన్ 1530లో కలంజర్ పై దండెత్తి, విజయం సాధించాడు. కాని, దాన్ని స్వాధీన పరచుకొనక, నష్టపరిహారం మాత్రమే వసూలు చేసుకొన్నాడు. ఇది రాజనీతిజ్ఞత లేని చేష్ట.

## 11.17 దౌరా యుద్ధం

కలంజర్ పై హుమాయూన్ దండెత్తినప్పుడు బీహార్ లోని ఆఫ్ఘన్లు మహమ్మద్ లోడీ నాయకత్వం క్రింది మొగల్ రాష్ట్రమైన జాన్ పూర్ పై దాడిచేసి, ఆక్రమించారు. కాని, కొద్దికాలంలోనే హుమాయూన్ ఆఫ్ఘన్లను దౌరా యుద్ధంలో ఓడించి, దాన్ని తిరిగి స్వాధీనపరచుకొన్నాడు. మహమ్మద్ లోడి బీహార్ కు పలాయనం చిత్తగించాడు.

## 11.18 చునార్ యుద్ధం

బీహార్ లో షేర్ ఖాన్, చూనార్ కోటను స్థావరంగా చేసికొని తన సైనిక చర్యలను ముమ్మరం చేశాడు. షేర్ ఖాన్ ను అణచాలనే ఉద్దేశంతో హుమాయూన్ చూనార్ కోటను ముట్టడించాడు. కానీ, చూనార్ను ఆక్రమించుకొనే సమయంలో షేర్ ఖాన్ రాజకీయ చతురత ప్రదర్శించి హుమాయూన్ తో సంధి కుదర్చుకున్నాడు. అనంతరం హుమాయూన్ ఆగ్రా వెళ్ళి దాదాపు ఒక సంవత్సరం పైగా విందులు, వినోదాలతో కాలం వ ృథా చేసుకొన్నాడు. దీంతో బీహార్ లో షేర్ ఖాన్, గుజరాత్ లో బహదూర్షా శక్తిని పుంజుకొని, హుమాయూన్ పై దాడికి సిద్ధమయ్యారు.

## 11.19 గుజరాత్ పై యుద్ధం

బహదూర్‌షా వల్ల తన సామ్రాజ్యానికి ముప్పు ఏర్పడుతుందనే భయంతో హుమాయూన్ 1535లో గుజరాత్ పైకి దండిత్తాడు. బహదూర్ షా దయ్యూకు పారిపోయాడు. హుమాయూన్ మాళ్వా గుజరాత్ లను ఆక్రమించి, అక్కడ తన సోదరుడైన అస్కరీని గవర్నర్ గా నియమించాడు. అస్కరి అసమర్థుడైనందువల్ల బహదూర్ షా తిరిగి గుజరాత్ ను తన ఆధీనంలోకి తెచ్చుకున్నాడు.

## 11. 20 షేర్ ఖాన్ తో పోరాటం

గుజరాత్ పై హుమాయూన్ దాడి చేస్తున్న తరుణంలో, షేర్ ఖాన్ బీహార్ లో తన బలాన్ని పెంచుకొని 1537 నాటికి బెంగాలను ఆక్రమించి, హుమాయూన్ కు కప్పం కట్టడం మానేశాడు. షేర్ ఖాన్ విజ ృంభణ తన సామ్రాజ్య మనుగడకు ప్రమాదకరమని భావించిన హుమాయూన్, షేర్ ఖాన్ పై యుద్ధానికి సిద్ధపడ్డాడు. షేర్ ఖాన్ బెంగాల్ లో ఉన్నందువల్ల హుమాయూన్ సులభంగా బీహార్ను ఆక్రమించుకోగలిగేవాడు. అలాగాక, చునార్ దుర్గ ముట్టడిలో హుమాయూన్ చాలాకాలం వ ృథా చేసుకొన్నాడు. అనంతరం బెంగాల్ రాజధాని గౌర్ పైకి నడిచి, దాన్ని తన ఆధీనంలోకి తెచ్చుకొన్నాడు. గౌర్ ఆక్రమణానంతరం హుమాయూన్ ఎనిమిది నెలలు విలాసాలలో మునిగి తేలాడు. ఈ లోపు షేర్ ఖాన్ హుమాయూన్ కు నిత్యావసర వస్తువులేవీ చేరకుండా ఢిల్లీ, బెంగాల్ మధ్య

రాకపోకలకు అడ్డంకులు కలిగించాడు. ఈ అరాచక పరిస్థితుల్లో హిందాల్, తనను తాను మొగల్ చక్రవర్తిగా ప్రకటించుకొన్నాడు. ఈ పరిస్థితుల్లో హుమాయూన్ రాజధానికి తిరుగు ప్రయాణం కట్టాడు.

## 11.21 చౌసాయుద్ధం (1539)

రాజధాని చేరడానికి ప్రయాణంలో ఉన్న మొగల్ సైన్యం పైన షేర్ ఖాన్, గంగానది ఒడ్డున ఉన్న చౌసా వద్ద 1539లో మెరుపుదాడి చేసి, విజయం సాధించాడు. ఎట్లాగో, తప్పించుకొని హుమాయూన్ రాజధానికి చేరుకున్నాడు. ఆ తరవాత షేర్ ఖాన్ బీహార్, బెంగాల్ లను పూర్తిగా తన ఆధీనంలోకి తెచ్చుకొని, వాటి స్వతంత్ర పాలకుడుగా ప్రకటించుకొన్నాడు. ఈ విజయాలతో ఉత్తేజితుడయిన షేర్ ఖాన్, తన దృష్టిని ఢిల్లీ, ఆగ్రాల పై సారించాడు. ఇదే సమయంలో తన పేరును షేర్ షాగా మార్చుకున్నాడు.

## 11.22 కనౌజ్ యుద్ధం (1540)

ఆగ్రావైపు వస్తున్న షేర్ ఖాన్ ను ఎదుర్కోవడానికి, హుమాయూన్ రెండులక్షల సైన్యంతో కనౌజ్ చేరుకొన్నాడు. 1540లో జరిగిన యుద్ధంలో హుమాయూన్ కు పరాజయం సంభవించింది. షేర్ షా ఢిల్లీ, ఆగ్రాలను ఆక్రమించాడు. ఇది భారతదేశ చరిత్రలో కనౌదీ యుద్ధంగా ప్రసిద్ధికెక్కింది. పారిపోతున్న మొగల్ సైన్యాన్ని షేర్ షా, లాహోర్ వరకు తరిమాడు. ఇటువంటి దైన్యావస్థలో కూడా అతడి సోదరులు హుమాయూన్ కు ఏ విధమైన సహాయం అందించలేదు.

ఈ విధంగా రాజ్యభ్రష్టుడై, హుమాయూన్ కాబూల్ కు పలాయనం చిత్తగించాడు. ఈ నికృష్ట పరిస్థితుల్లో హుమాయూన్ కు పుత్రోదయమయ్యింది. కుమారుడికి అతడు జలాలుద్దీన్ మహమ్మద్ అక్బర్ అని నామకరణం చేశాడు. అక్బర్ తరవాత కాలంలో భారతదేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ పాత్ర పోషించాడు.

## 11.23 మొగల్ రాజ్య పునఃస్థాపన

హుమాయూన్ 1544లో కాబూల్ నుంచి పర్షియా చేరుకొన్నాడు. పర్షియా చక్రవర్తి పాతమస్ప హుమాయూన్ కు షరతులతో కూడిన ఆశ్రయం ఇచ్చాడు. పాతమస్ప సహాయంతో హుమాయూన్ కాబూల్, కాందహార్లను వశపరచుకొన్నాడు. ఆ తరువాత పెషావర్, లాహోర్లను సహితం ఆక్రమించాడు. అనంతరం సూర్ వారసుల మధ్య జరుగుతున్న వారసత్వ తగాదాలను ఆసరాగా తీసుకొని, 1555లో ఢిల్లీ పాలకుడు సికిందర్ షాను ఓడించి, ఢిల్లీ, ఆగ్రాలను హుమాయూన్ తిరిగి ఆక్రమించాడు. ఈ విధంగా మొగల్ అధికారాన్ని భారతదేశంలో హుమాయూన్ పునః ప్రతిష్టించినట్లయింది.

## 11.24 మరణం

తాను సంపాదించిన అధికారాన్ని హుమాయూన్ ఎంతోకాలం అనుభవించలేదు. 1556లో హుమాయూన్ తన గ్రంథాలయం మెట్ల మీదనుంచి దిగే సమయంలో ప్రమాదవశాత్తు కాలుజారి పడి ప్రాణం కోల్పోయాడు.

## 11.25 ముగింపు

హుమాయూన్ పండితుడు. పరమత సహనం కలవాడు. కాని పరిపాలనాదకుడుగా, సైనికుడుగా అతడు రాణించలేకపోయాడు. రాజనీతిజ్ఞత కొరవడి, అతడు ఎన్నో పొరపాట్లు చేశాడు. నల్లమందు అలవాటు, విందులు, వినోదాల జీవితం అతడి సామర్థ్యాల మీద దెబ్బతీశాయి. అతడి జీవితం యావత్తు అపజయాల సంకలనం. పాలకుడుగా, సైనికుడిగా హుమాయూన్ ఎదగలేకపోయాడు. కానీ పోగొట్టుకున్న సామ్రాజ్యాన్ని తిరిగి సంపాదించుకొని, కొంతవరకు తన ప్రతిష్టను పునః ప్రతిష్టించుకొన్నాడు.

## 11.26 సారాంశము

భారతదేశంలో నెలకొన్న అస్థిర రాజకీయ పరిస్థితులను ఆసరాగా తీసికొని 1526లో భారతదేశం పై దాడిచేసి మొదటి పానిపట్ యుద్ధంలో ఢిల్లీ సుల్తానత్ చివరి పాలకుడు ఇబ్రహీం లోఢీని ఓడించి మొగల్ సామ్రాజ్య స్థాపనచేసినవాడు బాబర్. అనంతరం అనేక యుద్ధాల ద్వారా రాజ్యాన్ని విస్తరింపజేయడం జరిగింది. బాబర్ అనంతరం అతడి కుమారుడు హుమయూన్ పదవిని అధిష్టించి పరిపాలించాడు. హమయూన్ వ్యక్తిగత లోపాలు, షేర్‌ఖాన్ విజృంభణవల్ల అతడు రాజ్యాన్ని కోల్పోయి, అనంతరం కోల్పోయిన రాజ్యాన్ని తిరిగి పొందడం జరిగింది.

## 11.27 ప్రశ్నలు

1. బాబర్ భారతదేశంలో మొగల్ సామ్రాజ్యాన్ని ఏవిధంగా స్థాపించాడో తెలియజేయండి?
2. హుమయూన్ జీవితాన్ని, అతడి వ్యక్తిగత లోపాలను వివరించండి?
3. షేర్‌ఖాన్‌తో హుమయూన్ పోరాటాలను చర్చించండి?

### జతపరచండి

| | | |
|---|---|---|
| 1. మొగల్ సామ్రాజ్యస్థాపన | ( ) | ఎ) 1529 |
| 2. గొగ్రాయుద్ధం | ( ) | బి) 1530 |
| 3. కాణ్వాయుద్ధం | ( ) | సి) 1526 |
| 4. చందేరి యుద్ధం | ( ) | డి) 1527 |
| 5. బాబర్ మరణం | ( ) | ఇ) 1528 |

## 11.28 ఉపయుక్త గ్రంథాలు


1. Chandra. S. : History of Medieval India (800-700)
2. Chattopadyay. B.D : The Making of Early Medieval India.
3. Sarma .S.R : The Mughal Empire in India
4. Srivastava A.L. : The Mughal Empire
5. Iswari Prasad : Medieval India


డా. డి. వెంకటేశ్వర రెడ్డి

పాఠము - 12

## షేర్‌షా

12.0 విషయక్రమం

12.1 లక్ష్యం

12.2 ఉపోద్ఘాతం

12.3 షేర్‌షా తొలి జీవితము

12.4 ససరామ్ జాగీర్ నిర్వహణ

12.5 బహీర్‌ఖాన్ కొలువులో చేరిక

12.6 దక్షిణ బీహార్ పాలకుడు

12.7 చునార్ దుర్గం హస్తగతం

12.8 హుమయూన్ తో యుద్ధాలు

12.9 సూర్ వంశపాలన

12.10 సైనిక చర్యలు

12.11 షేర్‌షా పరిపాలనా సంస్కరణలు

12.12 మంత్రిమండలి

12.13 పరిపాలనా వికేంద్రీకరణ

12.14 అధికారుల బదిలీ

12.15 భూమి శిస్తు విధానం

12.16 రైతు సంక్షేమ చర్యలు

12.17 సైనిక సంస్కరణలు

12.18 న్యాయ సంస్కరణలు

12.19 పోలీస్ సంస్కరణలు

12.20 గూఢచారి సంస్కరణలు

12.21 వర్తక వాణిజ్యాలు - రహదార్లు

12.22 సరాయిలు

12.23 ఇతర ప్రజాహిత కార్యక్రమాలు

12.24 భవన నిర్మాణం

12.25 మత విధానం

12.26 ముగింపు

12.27 సారాంశము

12.28 ప్రశ్నలు

12.29 ఉపయుక్తగ్రంథాలు

## 12.1 లక్ష్యం

షేర్‌షా తొలి జీవితాన్ని సూర్ వంశస్థాపనను అతడి పరిపాలనా విధానాన్ని తెలియజేయడమే ఈ పాఠం ముఖ్య లక్ష్యం.

## 12.2 ఉపోద్ఘాతం

సామాన్య కుటుంబంలో జన్మించి, కేవలం స్వయం శక్తి వల్ల, సహజమైన మేధస్సు వల్ల పైకి వచ్చి, ఉత్తర భారతదేశంలో ఎదురులేని సార్వభౌమత్వం సంపాదించుకొన్నవాడు షేర్ షా.

## 12.3 షేర్‌షా తొలి జీవితము

షేర్‌షా అసలు పేరు ఫరీద్. ఇతడి తండ్రి హసన్, రాత ఇబ్రహీం ఖాన్ సూర్. ఉపాధి కోసం ఆఫ్ఘనిస్తాన్ నుంచి ఇబ్రహీం ఖాన్ సూర్ భారతదేశానికి వచ్చి పంజాబ్ లో స్థిరపడ్డాడు. ఫరీద్ 1472లో పంజాబ్ లో జన్మించాడు. తాత, తండ్రి పంజాబ్ లో కొంతకాలం స్థిరపడ్డారు. తరవాత వారు జాన్ పూర్ కు తరలి వెళ్ళారు. సికిందర్ లోడీ, హసన్ కు బీహార్ లోని ససరామ్, కవాస్ పూర్, తండా జాగీర్ను ప్రదానం చేశాడు.

హసన్ కు నలుగురు భార్యలు, ఎనిమిదమంది కుమారులు. మొదటి భార్య కుమారుడే ఫరీద్. హసన్ కు నాల్గో భార్య మీద విపరీతమైన ప్రేమానురాగాలు ఉండేవి. దీని ఫలితంగా, ఫరీద్ తండ్రి నిర్లక్ష్యానికి గురయ్యాడు. ససరామ్ లో ఫరీద్ కు జీవితం దుర్భరమై జాన్ పూర్ వెళ్ళాడు. అక్కడ కష్టించి విద్య నభ్యసించాడు. అరబ్బీ, పారశీక గ్రంధాలను అధ్యయనం చేసి, వాటి మీద మంచిపట్టు సంపాదించాడు. ఈ సందర్భంలో గులిస్థాన్, బోస్టాన్, సికిందర్ నామాలను ప్రస్తావించుకోవాలి.

## 12.4 ససరామ్ జాగీర్ నిర్వహణ

ప్రతిభావంతుడైన ఫరీద్, జాన్ పూర్ రాష్ట్ర పాలకుడు జమాల్ ఖాన్ దృష్టిని ఆకర్షించాడు. జమాల్ ఖాన్ జోక్యంతో తిరిగి ససరామ్ వెళ్ళి, అక్కడి జాగీర్ నిర్వహణ బాధ్యతలను 21 సంవత్సరాల పాటు సమర్థవంతంగా నిర్వహించాడు. రెవెన్యూ వ్యవహారాలను చక్కబరచి, హేతుబద్ధమైన భూమిశిస్తు విధానాన్ని, పక్షపాత రహిత న్యాయపాలనను ప్రవేశపెట్టి, శాంతి భద్రతలను అమలు జరిపి, జాగీర్లోని అన్ని వర్గాల వారి ప్రశంసలను ఫరీద్ సంపాదించుకొన్నాడు. ససరామ్ లో లభించిన అనుభవం తరవాత కాలంలో అతనికి చాలా ఉపకరించింది.

## 12.5 బహర్ ఖాన్ కొలువులో చేరిక

ఫరీద్ కు లభించిన కీర్తి ప్రతిష్టలు అతడి సవతి తల్లిలో ఈర్ష్యాద్వేషాలు రగిలించాయి. తిరిగి అతడి జీవితం దుర్భరమైంది. అందువల్ల, ఫరీద్ మరో మారు ససరామ్ జాగీరును వదలి వెళ్ళిపోవలసి వచ్చింది. దక్షిణ బీహార్ పాలకుడయిన బహర్ ఖాన్ లోహాని కొలువులో చేరి, తన సహజ తెలివితేటలు, చొరవ, ససరామ్ లో

సంపాదించుకొన్న అనుభవంతో ఫరీద్, లోహానీ మెప్పు పొందాడు. బహర్‌ఖాన్ లోహాని ఒకసారి వేటకై అడవిలో తిరుగుతున్నపుడు పులివాత పడ్డాడు. ఎలాంటి ఆయుధం లేకుండానే ఫరీద్ ఆ పులిని హతమార్చి బహర్ ఖాన్ ప్రశంసకు పాత్రుడయ్యాడు. బహర్ ఖాన్, ఫరీద్ కు 'షేర్ ఖాన్' అని బిరుదునిచ్చి దక్షిణ బీహార్ ఉపరాష్ట్ర పాలకునిగా నియమించాడు.

## 12.6 దక్షిణ బీహార్ పాలకుడు

1527-28 మధ్య కాలంలో బహర్ ఖాన్ విశ్వాసం కోల్పోయి, షేర్ ఖాన్ మొగల్ కొలువును ఆశ్రయించాడు. ఒక సంవత్సరం తరవాత తిరిగి బహర్ ఖాన్ చెంతకు చేరి, అతడి కుమారుడు జలాల్ ఖాన్ కు సంరక్షకుడవడమేగాకుండా, దక్షిణ బీహారు కు ఉపరాష్ట్ర పాలకుడయ్యాడు. ఈ కాలంలో మొత్తం బీహార్ లోనే తన అధికారాన్ని చెలాయించాడు. తనకు అనుకూలమైన వారిని ఉన్నత పదవులలో నియమించాడు. దీంతో అతడి అధికారం ఇనుమడించింది. 1529లో బెంగాల్ పాలకుడు నస్రత్ షా, దక్షిణ బీహార్ పై దాడి చేశాడు. కాని షేర్ ఖాన్ ఆ దాడిని విజయవంతంగా తిప్పికొట్టాడు. దీంతో షేర్ ఖాన్ పలుకుబడి, అధికారం ఇంకా పెరిగింది. షేర్ ఖాన్ ను అధికారం నుంచి తొలగించడానికి అమీర్లు కుట్రపన్నారు. వారి ప్రయత్నాలు ఫలించకపోవడం వల్ల, షేర్ ఖాన్ చేతిలో తమకు ముప్పు తప్పదని భయకంపితులై, జలాల్ ఖాన్ తో సహా వారందరూ బెంగాల్ కు పారిపోయారు. ఈ పరిణామం వల్ల 1530 నుంచి షేర్ ఖాన్ దక్షిణ బీహార్ కు పాలకుడయ్యాడు.

## 12.7 చునార్ దుర్గం హస్తగతం

చునార్ పాలకుడు తాజ్ ఖాన్ 1531 లో మరణించగా, షేర్ ఖాన్, అతడి భార్య లాడ్ మాలికను వివాహమాడి, దుర్భేద్యమైన చునార్ దుర్గాన్ని, అక్కడ ఉన్న అపార ధనరాశులను హస్తగతం చేసుకున్నాడు. అనంతరం సైన్యాన్ని కట్టుదిట్టం చేసుకొని, 1537లో బెంగాల్‌ను ఆక్రమించుకొన్నాడు.

## 12.8 హుమయూన్‌తో యుద్ధాలు

షేర్ ఖాన్ విజృంభణ మొగల్ సామ్రాట్టు హుమాయూన్ లో కలవరం పుట్టించింది. హుమాయూన్ బెంగాల్ పై దండెత్తి చునార్ దుర్గాన్ని ముట్టడించాడు. కానీ, ఈలోపే షేర్ ఖాన్ అక్కడి ధనరాశులను రోహ్‌టాస్ దుర్గానికి తరలించాడు. షేర్ ఖాన్, హుమాయూన్ ను చౌసా (1539), కనౌజ్ (1540) యుద్ధాల్లో ఓడించి ఢిల్లీ, ఆగ్రాలను ఆక్రమించాడు.

## 12.9 సూర్ వంశపాలన

ఈ విజయాలతో ఉత్తేజం పొంది షేర్ ఖాన్, షేర్ షా బిరుదు స్వీకరించి, హిందూస్థాన్ కు పాలకుడయ్యాడు. దీంతో, మొగల్ పాలన తాత్కాలికంగా అంతమై, సూర్ వంశ పాలన ప్రారంభమైంది.

## 12.10 సైనిక చర్యలు

షేర్ షా తన సైనిక చర్యలను ఆపక, మరికొన్ని యుద్ధాలు చేసి సామ్రాజ్య సరిహద్దులను పెంచాడు. 1542లో మాళ్వా పై దాడి జరిపి, గ్వాలియర్ ను ఆక్రమించాడు. 1543లో రైహాన్ రాజ్యం పై దాడి చేసి, దాన్ని స్వాధీనపరచుకొన్నాడు. అనంతరం పంజాబ్ ను ఆక్రమించాడు. 1545లో షేర్ షా తన చివరి దండయాత్రను జరిపాడు. అదే బుందేల్ ఖండ్ లోని కలంజర్ దుర్గం ముట్టడి. ఇది ఒక సంవత్సరంపాటు జరిగింది. అయినా అది షేర్ షా వశం కాలేదు. చివరకు దుర్గాన్ని పేల్చివేసే ప్రయత్నంలో, షేర్ షా క్షతగాత్రుడై 1545లో మరణించాడు.

## 12.11 షేర్ షా పరిపాలన సంస్కరణలు

మధ్యయుగాల నాటి భారతదేశ పరిపాలనా దక్షులలో అగ్రశ్రేణికి చెందినవాడు షేర్ షా. గొప్ప యుద్ధ వీరుడుగానేగాక, సమర్ధవంతమైన పాలకుడిగా కూడా ఇతడు చరిత్రపుటల్లో కెక్కాడు. షేర్ షా రాజ్యం చేసింది కేవలం ఐదు సంవత్సరాలు మాత్రమే. అయినా, ఈ కొద్దికాలంలోనే పరిపాలనలో మంచి సంప్రదాయాలను ప్రవేశపెట్టి, రానున్న 'అక్బర్ చక్రవర్తికి మార్గదర్శకుడయ్యాడు. పౌర పరిపాలన విధానానికి రూపకల్పన చేసిన తొలి భారతీయ ముస్లిం చక్రవర్తి ఇతడేనని కచ్చితంగా చెప్పవచ్చు.

## 12.12 మంత్రిమండలి

షేర్ షా తనకు సహకరించడానికి గాను నలుగురు మంత్రులను నియమించుకొన్నాడు. అయితే, వీరు సర్వస్వతంత్రులు కాదు, రాజాజ్ఞలను అమలు జరిపే వారు మాత్రమే. అందువల్ల ఈ మంత్రుల వ్యవస్థను మంత్రిమండలి అనడం కన్నా రాజు సలహా మండలి అనడం ఉచితమవుతుంది. వారు:

1. దివాన్-ఇ-వజీర్: ఇతడు రాజ్య ఆదాయ, వ్యయాలను నియంత్రించాడు. తతిమ్మా ప్రభుత్వ శాఖల పై కూడా అజమాయిషీ చేసే అధికారం ఇతడికి ఉంది.
2. దివాన్-ఇ-అరీజ్: ఇతడు సైనికుల నియామకం వారి శిక్షణ, జీత భత్యాలు పర్యవేక్షించే అధికారి. ఇతడు నేటి రక్షణ మంత్రిని పోలినవాడు.
3. దివాన్-ఇ-రసాలత్: ఇతడు విదేశీ వ్యవహారాల పర్యవేక్షకుడు. విదేశాలతో సంబంధాలు నెలకొల్పడం, రాయబారులతో, దౌత్యవర్గాలతో సంబంధాలు జరపడం, ఇతర రాజ్యాలతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరపడం ఇతడి విధులు.
4. దివాన్-ఇ-ఇన్షా: ఆంతరంగిక వ్యవహారాల శాఖ అధినేత ఈ ఉద్యోగి. రాజ శాసనాలను, ఆజ్ఞలను, అధికార ప్రకటనలు జారీ చేయడం, రాష్ట్రాలతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరపడం ఇతడి ముఖ్య విధులు.
   ఈ నలుగురు మంత్రులే కాకుండా న్యాయ విషయాలను పర్యవేక్షించేందుకు దివాన్-ఇ-ఖాజా, గూఢచార వ్యవహారాలను నడిపేందుకు దివాన్-ఇ-బరీద్ అనే ఉద్యోగులను కూడా నియమించడం జరిగింది.

కేంద్ర ప్రభుత్వ శాఖలన్ని షేర్ షా పర్యవేక్షణ కింద ఉన్నాయి. తనకు అత్యంత విశ్వాస పాత్రులను మాత్రమే ముఖ్యశాఖల్లో అతడు నియమించాడు. ఏదైనా విషయం పై పాలకుడికి, శాఖాధిపతికి భేదాభిప్రాయం వస్తే, తుది నిర్ణయం షేర్ షాదే.

## 12.13 పరిపాలన వికేంద్రీకరణ

పరిపాలన సౌలభ్యం కోసం షేర్ షా రాజ్యాన్ని 47 భాగాలుగా విభజించాడు. వీటికి సర్కార్ లని పేరు. సర్కార్ వ్యవహారాలను చూసేందుకు షిక్ దార్-ఇ-షిక్ దారాన్, మున్సిఫ్-ఇ-మున్సిఫాన్ అనే ఉన్న తోద్యోగులను షేర్ షా నియమించాడు, సర్కార్ లో శాంతి భద్రతల పర్యవేక్షణాధికారి షేక్ దార్-ఇ-షిక్ దారాన్. మున్సిఫ్-ఇ మున్సిపాన్ ప్రధానంగా న్యాయనిర్ణేత. ఇతడు సివిల్ వ్యవహారాలను విచారించేవాడు. అందువల్ల పిక్ దార్-ఇ-షిక్ దారాన్ సర్కార్ లో సైనికాధికారి అయితే, మున్సిఫ్-ఇ-మున్సిఫాన్ పౌర అధికారని చెప్పవచ్చు.

ప్రతి సర్కార్, పరగణాలుగా విభజించడం జరిగింది. కొన్ని వందల గ్రామాల సముదాయమే పరగణా. పరగణాలో శాంతి భద్రతలు పర్యవేక్షించేందుకు షిక్ దార్ రెవెన్యూ, సివిల్ వ్యవహారాలను పర్యవేక్షించేందుకు అమీన్, ఆర్థిక వ్యవహారాలను నియంత్రించేందుకు పౌజ్‌దార్ అనే అధికారులు ఉండేవారు. వీరుగాక శిస్తు వ్యవహారాలను పర్యవేక్షించేందుకు ఇద్దరు గుమాస్తాలను నియమించేవారు. వారిలో సామాన్యంగా ఒక గుమస్తా హిందువైతే, మరొకరు ముస్లిం.

షేర్ షా పరిపాలన వ్యవస్థలో కింది మెట్టు గ్రామం. గ్రామపాలనను నిర్వహించడానికి గ్రామ పెద్దలతో కూడిన గ్రామ పంచాయితీ ఉంది. గ్రామాధికారులలో పట్వారీ, చౌకీదార్ ముఖ్యులు.

## 12.14 అధికారుల బదిలి

షేర్ షా అధికారుల నియామకంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నాడు. రెండు, మూడు సంవత్సరాలకొకసారి ప్రభుత్వ అధికారులను బదిలీ చేసే పద్ధతిని షేర్ షా మొదటిసారిగా ప్రవేశ పెట్టాడు. ఉద్యోగులు ఒకచోటే ఉండిపోతే, వారు స్థానికంగా బలపడి లంచగొండులు కావడమో, రాజ్యాధికారాన్ని ధిక్కరించేంత శక్తివంతులు కావడమో జరుగుతుందని షేర్ షా భావన. అందువల్ల, దూరదృష్టితో ప్రభుత్వోద్యోగులను బదిలీ చేసే పద్ధతిని అతడు ప్రవేశపెట్టాడు.

## 12.15 భూమిశిస్తు విధానం

షేర్ షా ప్రవేశ పెట్టిన సంస్కరణలన్నింటిలో అతడికి శాశ్వత కీర్తి ప్రతిష్టలు తెచ్చి పెట్టింది భూమిశిస్తు విధానం. ప్రభుత్వ ఆదాయ వనరులలో ప్రధానమైంది భూమిశిస్తు. షేర్ షా రాజ్యంలోని సాగు కింద ఉన్న భూమినంతటిని సర్వేచేయించి, సారాన్ని బట్టి భూమిని ఉత్తమ, మధ్యమ, అధమ అనే మూడు తరగతులుగా విభజించాడు. పండిన పంటలో 1/3 వ వంతు శిస్తుగా నిర్ణయించడం జరిగింది. శిస్తును ధనరూపంలోగాని, వస్తురూపంలోగాని చెల్లించవచ్చు. ఇది రైతులకు మేలు కలిగించింది. భూమి శిస్తును నిర్ణయించేటప్పుడు ఉదారంగా ఉండాలని, శిస్తు వసూలు చేసేటప్పుడు కచ్చితంగా ఉండాలని షేర్ షా అధికారులను ఆజ్ఞాపించాడు. భూమిశిస్తు వసూళ్ళలో మధ్యవర్తులకు స్థానం లేదు. రైతులు శిస్తును ప్రభుత్వాధికారులకే నేరుగా చెల్లించాలి. దీనివల్ల అటు రైతులకు, ఇటు ప్రభుత్వానికి దళారీలపీడ వదిలిపోయింది. జమీందారీ వ్యవస్థకు దీనివల్ల మంగళం పాడినట్లయింది. దీనినే 'రైత్వారీ పద్ధతి' అంటారు. తొలి బ్రిటీష్ పాలకులు కూడా షేర్ షా రెవెన్యూ విధానాన్ని చాలావరకు అమలు పరిచారంటే దాని ఘనత అర్థమవుతుంది.

షేర్ షా రైతులకు 'పట్టా'లిచ్చే పద్ధతిని ప్రవేశ పెట్టాడు. ఇది రైతులకు తమ భూమి విస్తీర్ణం, భూమి పై తమ హక్కును తెలియపరుస్తుంది. రైతుల నుంచి పాలకుడు 'కబూలియత్' పత్రాలను స్వీకరించాడు. తాము సక్రమంగా, పన్ను చెల్లిస్తామని అధికారులకు రైతులు ఇచ్చిన వాగ్దాన పత్రాలే 'కబూలియత్'లు.

## 12.16 రైతు సంక్షేమ చర్యలు

రాజ్య సంపద రైతు సంక్షేమం మీదే ఆధారపడి ఉంటుందనే సత్యాన్ని గుర్తించిన మొదటి భారత ముస్లిం పాలకుడు షేర్ షా, రైతుల సంక్షేమానికి అతడు ఎన్నో చర్యలు తీసుకొన్నాడు. యుద్ధ సమయాల్లో పంటలు ధ్వంసం చేయవద్దని సైనికులకు షేర్ షా స్పష్టమయిన ఆదేశాలిచ్చాడు. కరవు కాటకాలు, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు భూమిశిస్తు మాఫీ చేసి రైతుకు అతడు వెన్నుదన్నుగా నిలిచాడు. అవసరకాలాల్లో రైతులకు రుణాలను మంజూరు చేశాడు. వ్యవసాయ ఉత్పత్తులు పెంచడానికి అనేక పంటకాలువలను తవ్వించాడు. రైతులను పీడించే అధికారులను షేర్ షా కఠినంగా శిక్షించాడు. సంక్షేమ పథకాల వల్ల షేర్ షా రైతు బాంధవుడయ్యాడంటే అతిశయోక్తి కాదు.

## 12.17 సైనిక సంస్కరణలు

సామ్రాజ్య పటిష్టతకు షేర్ షా సైనిక విషయాల్లో ప్రత్యేక శ్రద్ధ చూపించాడు. సైనిక పాలనలో ఇతడు అల్లా ఉద్దీన్ ఖిల్జీ పద్ధతులను కొన్నింటిని అవలంభించాడు. సామంతుల సైన్యాలపై పూర్తిగా ఆధారపడక, సిద్ధ సైన్యాన్ని నిర్మించాడు. షేర్ షా సైన్యంలో 1,50,000 ఆశ్వికదళం, 25,000, కాల్బలం, 500 గజబలంతో బాటు ఫిరంగిదళం కూడా ఉంది.

సైనికుల నియామకాలలో, వారి శిక్షణలో, జీతభత్యాల విషయాలలో షేర్ షా శ్రద్ధ వహించాడు. సైనిక విధానంలో జాగీర్దారీపద్ధతి రద్దయి, సైనికులకు జీతాలిచ్చే విధానం వచ్చింది. యుద్ధ అశ్వాల అక్రమమార్పిడి నిరోధానికి, వాటిపై ముద్రలు వేసే అల్లాఉద్దీన్ ఖిల్జీ పద్ధతిని అతడు పునః ప్రవేశపెట్టాడు. ప్రతి సైనికుని ఆనవాళ్ళను రికార్డు చేయించాడు. సైన్యంలో ముస్లింలతోపాటు, హిందువులకు కూడా మంచి అవకాశాలు దొరికాయి. హిందువులు సైన్యాధికారులుగా కూడా ఎదిగారు.

## 12.18 న్యాయ సంస్కరణలు

న్యాయపాలనలో చక్రవర్తిది తుదితీర్పు. కొన్ని సందర్భాలలో తొలితీర్పు, మరి కొన్నింటిలో తుదితీర్పు. షేర్ షా, న్యాయపాలనలో విచక్షణకు తావులేదు. షేర్ షా తరవాత దివాన్–ఇ–ఖాజీ ఉన్నత న్యాయాధికారి,.న్యాయ నిర్వహణలో ఇతడికి అనేకమంది అధికారులు సహకరించారు. షేర్ షా కాలంలో శిక్షలు కఠినంగా ఉండేవి. అంగవిచ్ఛేదన, కొరడాదెబ్బలు సాధారణంగా విధించినటువంటి శిక్షలు. ఉరిశిక్ష కూడా అమలులో ఉంది. షేర్ షా కాలంలో న్యాయపాలనకు ఇస్లాం మతసూత్రాలు ప్రాతిపదిక. కానీ, హిందువుల్లో సంభవించిన వివాదాల పరిష్కారానికి వారి ఆచార, సంప్రదాయాలను గణనలోకి తీసుకొనే పద్ధతిని షేర్ షా అనుసరించాడు.

## 12.19 పోలీస్ సంస్కరణలు

షేర్ షా కాలంలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రత్యేకసంస్థ అంటూ ఏదీలేదు. సైనికులే దేశంలో శాంతిభద్రతలను కాపాడే వారు. సర్కార్ లో షిగ్దార్–ఇ–షిగ్దారన్. పరగణాలో షిక్దార్ శాంతి భద్రతలను కాపాడారు. ఈ అధికారులు వారి ప్రాంతాలలో జరిగిన నేరాలకు బాధ్యత వహించవలసి ఉండేది. నేరస్తులను పట్టుకొనే బాధ్యత వారిదే. నేరస్తుని పట్టుకోవడంలో విఫలమైతే, అధికారులకు శిక్షలు పడేవి. షేర్ షా కాలంలో దేశంలో శాంతి భద్రతలు నెలకొన్నాయి. ఎడారిలో ప్రయాణం చేస్తున్న వారికి సహితం చోరభయం లేదని, ముదుసలి కూడా బంగారు ఆభరణాలతో నిండిన గంపనెత్తిన పెట్టుకొని ఎంత దూరమైనా షేర్ షా కాలంలో వెళ్ళగలిగేదని అబ్బాస్ షేర్వాని రాశాడు.

## 12.20 గూఢచారి వ్యవస్థ

షేర్ షా కాలంలో, అల్లా ఉద్దీన్ ఖిల్జీ కాలంలో మాదిరి, గూఢదారి వ్యవస్థ ఉంది. ఈ గూఢచారి శాఖద్వారా పాలకునికి దేశం నలుమూలల నుంచి అక్కడి పరిస్థితిని గురించిన సమాచారం సకాలంలో అందేది.

## 12.21 వర్తక వాణిజ్యాలు, రహదార్లు

షేర్ షా వర్తకుల పై ఉన్న అనేక సుంకాలను రద్దుచేసి వాణిజ్యానికి మంచి ప్రోత్సాహం కలిగించాడు. వస్తువుల ఖరీదులో 2% పన్నుగా వసూలు చేశాడు. నాణేల్లో షేర్ పా కొన్ని మార్పులు చేశాడు. పాత నాణేలను రద్దుచేసి బంగారు, వెండి, రాగి నాణేలను చెలామణిలోకి తెచ్చాడు. షేర్ షా ప్రవేశపెట్టిన నాణేలన్నింటిలో 'డామ్' ప్రత్యేకత సంతరించుకొంది. షేర్ షా ప్రవేశపెట్టిన నాణేల పద్ధతి మొగల్, ఇంగ్లీష్ తూర్పు ఇండియా వర్తక సంఘం వారి కాలంలో కూడా కొనసాగిందంటే దాని విలువ ఎంతో అర్ధమవుతుంది.

వర్తక వ్యాపారాల అభివృద్ధికి రహదార్లు ఎంతో అవసరమని గ్రహించిన షేర్ షా ఆ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొన్నాడు. పాత రహదార్లను మరమ్మతులు చేయించి అనేక కొత్త రహదార్లను నిర్మింపజేశాడు. షేర్ షా కాలంనాటి నాల్గు ప్రధాన రహదార్లు గురించి ప్రస్తావించుకోవాలి :

1. తూర్పు బెంగాల్ లోని సోనార్గామ్ నుంచి ఆగ్రా, ఢిల్లీ, లాహోర్ మీదుగా సింధు వరకు గల 1500 కి.మీ. రహదారి. ఇది షేర్ షా కాలంలో అతి పెద్ద రహదారి,
2. ఆగ్రాను బుర్హాన్ పూర్ తో కలిపిన రహదారి
3. ఆగ్రా నుంచి జోధ్‌పూర్ మీదుగా చిత్తోడ్ వరకూ పడిన రహదారి
4. లాహోర్–ముల్తాన్ రహదారి.

## 12.22 సరాయిలు

షేర్ షా ఈ రహదారుల వెంట ప్రయాణీకుల సౌకర్యార్థం 1700 సత్రాలను నిర్మింపజేశాడు. వీటికి 'సరాయి' అనే పేరు వచ్చింది. వీటిలో హిందువులకు, ముస్లింలకు వేరువేరు సదుపాయాలను కల్పించడం

జరిగింది. ఈ సత్రాలు షేర్ షా ప్రవేశ పెట్టిన 'అంచె తపాలా పద్ధతి'లో డాక్ చౌకీలు (Post Offices)గా ఉపకరించాయి. షేర్ షా వేసిన రహదారులు రాజ్యానికి రక్తనాళాలుగా ఉపయోగపడ్డాయి.

## 12.23 ఇతర ప్రజాహిత కార్యక్రమాలు

షేర్ షా అనేక ప్రజాహిత కార్య క్రమాలను చేపట్టాడు. విద్యాభివృద్ధికి మదరసాలను నిర్మించి, విద్యార్థులకు ఉపకార వేతనాలు మంజూరు చేయించాడు. మతాచార్యులకు, విద్యార్థులకు షేర్ షా ఉదారంగా సహాయం అందించాడు. ప్రజల సౌకర్యార్థం ఉచిత వైద్యశాలలను నిర్మింపజేశాడు. కళాకారులు, సాహితీవేత్తలను షేర్ షా ఆదరించి, గౌరవించాడు.

## 12.24 భవన నిర్మాణం

షేర్ షా భవన నిర్మాతగా కూడా ఘనత వహించాడు. ఇతడి కాలంలో ఇండో సార్సనిక్ వాస్తు శాస్త్రం ఉచ్చస్థితికి చేరుకొంది. ఢిల్లీ లోని పురానా ఖిల్లా, జీలం నది ఒడ్డున నిర్మింపబడిన రోహటస్ దుర్గం, ససరామ్ లో తన జీవిత కాలం లోనే నిర్మించుకొన్న గుంబది షేర్ షా భవన నిర్మాణ వైదుష్యానికి దర్పణం పడతాయి.

## 12.25 మతవిధానం

షేర్ షా సున్నీ ఇస్లాంలో విశ్వాసం ఉన్నవాడు. కానీ, పరమతాల పట్ల సహనం ప్రదర్శించాడు. ఇస్లాం మత విధులను అతడు తు.చ. తప్పకుండా పాటించాడు. రోజుకు ఐదు సార్లు నమాజ్ చేసేవాడు. కానీ మతాన్ని రాజకీయాలతో ముడివేయకుండా అతడు విజ్ఞత, దూరదృష్టి ప్రదర్శించాడు. హిందువుల పట్ల స్నేహం ప్రదర్శించడమేగాక, వారికి ఉన్నత పదవులనిచ్చి మత విషయాల్లో అక్బర్ చక్రవర్తికి మార్గదర్శకుడయ్యాడు.

## 12.26 ముగింపు

షేర్ షా తన ప్రత్యేక విశిష్టతను అన్ని రంగాల్లో ప్రదర్శించాడు. ఇతడు బాబర్, అక్బర్ మధ్య వారధిలాంటివాడు అని చరిత్రకారులంటారు. ప్రజల శ్రేయస్సే పాలకుని శ్రేయస్సని గ్రహించిన తొలి ముస్లిం పాలకుడు షేర్ షా. ఢిల్లీ సల్తానత్ కాలంలో బాల్బన్, అల్లా ఉద్దీన్ ఖిల్జీలు కూడా పాలనా దక్షతను ప్రదర్శించారు. కానీ, వారిది పౌర పరిపాలన అని అనలేం. ప్రజల శ్రేయస్సుకు కృషి చేసి షేర్ షా వారి మన్ననలకు పాత్రుడయ్యాడు. అక్బర్ అంతటి మహాపాలకుడికి కూడా షేర్ షా ఆదర్శప్రాయుడయ్యాడంటే అతడి ఘనత ప్రకటితమవుతుంది. ప్రజల శ్రేయస్సనే పునాదిపై ప్రభుత్వ నిర్మాణం జరగాలనేది షేర్ షా అభిమతం. శ్రేయోరాజ్యాన్ని నిర్మించడానికి అతడు అన్ని విధాల కృషి చేశాడు. అందువల్లనే, భారతదేశాన్ని పాలించిన వారిలో షేర్ షా కు ప్రత్యేక స్థానం ఉంది.

## 12.27 సారాంశము

భారతదేశంలో మొగల్ సామ్రాజ్య పాలనను తాత్కాలికంగా అంతం చేసిన పాలకుడు షేర్‌షా. మొగల్ రాజ్య పాలకుడు హుమాయూన్‌ను చౌసా, కనౌజ్ యుద్ధాలలో ఓడించి, సూర్ వంశపాలన భారతదేశంలో ప్రారంభించడం జరిగింది. గొప్ప సామ్రాజ్యాన్ని స్థాపించడమే కాకుండా అందులో చక్కని పరిపాలనా విధానాన్ని ప్రవేశపెట్టిన ఘనత షేర్‌ఖాన్‌కే దక్కుతుంది. నిజానికి అనేక సంస్కరణలు ప్రవేశపెట్టి అక్బర్ అంతటి చక్రవర్తికి మార్గదర్శకుడయ్యాడు షేర్ షా.

## 12.28 ప్రశ్నలు

1. షేర్‌షా భారతదేశంలో రాజ్యాన్ని ఏ విధంగా స్థాపించాడు?
2. షేర్‌షా పరిపాలనపై వ్యాసం రాయండి?

## 12.29 ఖాళీలను పూరించండి

1. షేర్‌షా తన రాజ్యాన్ని ................సర్కార్‌లుగా విభజించాడు.
2. షేర్‌షా ప్రవేశపెట్టిన భూమిశిస్తు విధానానికి .................అనిపేరు.
3. షేర్‌షా ప్రవేశపెట్టిన నాణేలతో.....................ప్రధానమైనది.
4. షేర్‌షా ప్రవేశపెట్టిన తపాలా పద్ధతికి................అనిపేరు.
5. షేర్‌షా ...................చక్రవర్తికి మార్గదర్శకుడు.

## 12.30 ఉపయుక్త గ్రంథాలు :

1. Edwards & Garert : Mughal Rule in India
2. Majumdar, H.C. Roy Chaudhari & Datta : Advanced History of India
3. Sarma L.P. : The Mughals
4. Srivastava, A.L. : Mughal Empire
5. Sarkar, Jadhunath : History of Aurangazeb.
6. ఝాన్సీ లక్ష్మీ, పాటిబండ వైదేహి, అల్లాడి : భారతదేశ చరిత్ర, సంస్కృతి, ద్వితీయ భాగం

డా. డి. వెంకటేశ్వర్‌రెడ్డి

## పాఠము - 13

# మొగల్ సామ్రాజ్య విస్తరణ - అక్బర్


13.0 విషయ క్రమం
13.1 లక్ష్యం
13.2 ఉపోద్ఘాతం
13.3 అక్బర్
13.4 పట్టాభిషేకము
13.5 రెండోపానిపట్ యుద్ధం
13.6 బైరాంఖాన్ సంరక్షకత్వం
13.7 అక్బర్ దండయాత్రలు
13.8 మాళ్వాదండయాత్ర
13.9 గోండ్వానా
13.10 రాజపుత్ర రాజ్యాలు
13.11 గుజరాత్
13.12 బీహార్, బెంగాల్, ఒరిస్సా
13.13 దక్షిణదేశ ఆక్రమణలు
13.14 సామ్రాజ్య విస్తీర్ణం
13.15 అక్బర్ రాజపుత్ర విధానము
13.16 అక్బర్ రాజపుత్రవిధానం అనుసరించడానికి కారణాలు
13.17 అక్బర్ రాజపుత్రులతో అనుసరించిన పద్ధతులు
13.18 వివాహసంబంధాలు
13.19 ఉన్నత పదవులు
13.20 యుద్ధాలు
13.21 రాజపుత్ర విధానం ఫలితాలు
13.22 అక్బర్ మతవిధానము
13.23 అక్బర్ మతవిధానాన్ని ప్రభావితం చేసిన అంశాలు
13.24 ఇబాదత్‌ఖానా
13.25 అమోఘుత్వ ప్రకటన
13.26 దిన్-ఇ-ఇల్లాహి
13.27 మత సూత్రాలు
13.28 సారాంశము
13.29 ప్రశ్నలు
13.30 ఉపయుక్త గ్రంధాలు

## 13.1 లక్ష్యం

అక్బర్ మొగల్ సామ్రాజ్య విస్తరణను అతడు అనుసరించిన రాజపుత్ర విధానాన్ని మరియు అక్బర్ మత విధానాన్ని తెలియజేయడం ఈ పాఠం ప్రధాన లక్ష్యం.

## 13.2 ఉపోద్ఘాతం

## 13.3 అక్బర్ (1556-1605)

భారతదేశాన్ని పాలించిన మొగల్ చక్రవర్తులందరిలో జలాలుద్దీన్ మహమ్మద్ అక్బర్ గొప్పవాడు. హుమాయూన్, హమీదాబాను బేగంలకు అక్బర్ 1542లో అమర్ కోటలో జన్మించాడు. తండ్రి హుమాయూన్ కు అనేక యుద్ధాలలో ఇతడు సహకరించాడు. 1555లో ఢిల్లీని తిరిగి ఆక్రమించిన తరువాత, అక్బర్ ను హుమాయూన్ తన వారసునిగా ప్రకటించి పంజాబ్ పాలకుడిగా నియమించాడు. 1556లో హుమాయూన్ మరణించే నాటికి అక్బర్ పంజాబ్ లో సికిందర్ సూర్ తో తలపడుతున్నాడు.

## 13.4 పట్టాభిషేకం (ఫిబ్రవరి 14, 1556)

హుమాయూన్ మరణించేనాటికి అక్బర్ వయస్సు కేవలం 14 సంవత్సరాలు మాత్రమే. గురుదాస్ పూర్ జిల్లాలోని 'కలనౌర్' వద్ద అక్బరుకు తన తండ్రి మరణవార్త తెలిసింది. వెంటనే అతడి సంరక్షకుడైన బైరంఖాన్ 1556, ఫిబ్రవరి 14న కలనౌర్ వద్ద ఇటుకలతో తాత్కాలికంగా నిర్మించిన వేదికపై అక్బరుకు పట్టాభిషేకం చేసి పాదుషాగా ప్రకటించాడు. బైరంఖాన్ ను అక్బర్ ప్రధానమంత్రిగా నియమించుకున్నాడు.

## 13.5 రెండో పానిపట్ యుద్ధం (నవంబర్ 5, 1556)

అక్బర్ పట్టాభిషేకానంతరం అనేక క్లిష్ట పరిస్థితులను ఎదుర్కోవలసి వచ్చింది. హుమాయూన్ మరణవార్త విన్నంతనే మహమ్మద్ ఆదిల్ షా మంత్రి హేము ఆగ్రా పై దాడి చేశాడు. మొగల్ గవర్నర్ ఉజ్‌బేగ్ ఎటువంటి పోటీ ఇవ్వకుండానే ఢిల్లీకి పారిపోయాడు. దానితో హేము ఆగ్రాను వశపరచుకున్నాడు. ఆ తరువాత ఢిల్లీ పైకి సైన్యాలను నడిపించాడు. మొగల్ గవర్నర్ తార్దిబేగ్  ఆఫ్ఘన్ సైన్యాలను ఎదుర్కోవడానికి ప్రయత్నం చేశాడు. కానీ, పరాజయం పాలయ్యాడు. ఈ విజయం అనంతరం హేము తన ప్రభువైన ఆదిల్ షాను ఎదిరించి, 'విక్రమాదిత్య' అనే బిరుదుతో ఢిల్లీ సింహాసనాన్ని అధిష్టించాడు.

ఇటువంటి గడ్డు పరిస్థితులలో అక్బర్ కు అండగా నిలిచింది బైరంఖాన్ హేముతో పోరాటానికి సిద్ధమై అక్బర్, బైరంఖాన్లు ఢిల్లీ పైకి కొద్ది సైన్యంతో తరలి వెళ్ళారు. ఈలోగా హేము తన అధికారాన్ని సుస్థిరపరచుకొన్నాడు. మొగలులను ఎదుర్కోడానికి లక్షమంది సైన్యంతో సిద్ధపడ్డాడు. ఇరుపక్షాలు చారిత్రాత్మక పానిపట్ మైదానంలో మోహరించాయి. మొదట హిము సైనిక పరిస్థితి మెరుగ్గా ఉంది. కానీ, అతడు యుద్ధభూమిలో క్షతగాత్రుడై స్పృహ తప్పి పడిపోయాడు. హిము మరణించాడని భావించిన అతడి సైన్యం ధైర్యం కోల్పోయి యుద్ధభూమి నుంచి పలాయనం చిత్తగించింది. తరువాత కొద్దిసేపటికే హేము మరణించాడు. విజయం అక్బరును వరించింది.

భారతదేశ చరిత్రలో రెండో పానిపట్ యుద్దానికి ప్రాముఖ్యం ఉంది. ఈ యుద్ధంతో ఆఫ్ఘన్లకు, మొగలులకు

చిరకాలంగా దేశ ఆధిపత్యానికి జరుగుతూ వస్తున్న పోరాటం అంతమైంది. అంతేగాక, మొగల్ సామ్రాజ్యానికి సుస్థిర పునాది పడిందని చెప్పవచ్చు.

## 13.6 బైరంఖాన్ సంరక్షకత్వం

బైరంఖాన్ పర్షియా దేశస్థుడు. హుమాయూన్ కు నమ్మినబంటు. మొగల్ చక్రవర్తులు కష్టాలపాలై ఉన్న సమయంలో వారికతడు అండగా నిలిచాడు. హుమాయూన్ పాలనా కాలంలో సర్వ సైన్యాధ్యక్షుడు, ప్రధాన మంత్రి విధులు నిర్వహించాడు. ఇతడి సంరక్షణలోనే అక్బర్ పెరిగి పెద్దవాడయ్యాడు. బైరంఖాన్ నాయకత్వంలోనే అక్బర్ రెండో పానిపట్ యుద్ధంలో విజయం సాధించాడు. ఢిల్లీ, ఆగ్రాలను ఆక్రమించాడు. పంజాబ్, గ్వాలియర్, అజ్మీర్, జాన్ పూర్ లను కూడా ఇతని అండదండలతోనే ఆక్రమించి మొగల్ రాజ్య విస్తరణ చేశాడు. బైరంఖాన్ పట్ల అక్బర్ ఎనలేని గౌరవం ప్రదర్శించి ప్రధానమంత్రిగా నియమించుకొన్నాడు. అక్బర్, బైరంఖాన్ ను 'ఖాన్ బాబా' అని ప్రేమతో పిలిచేవాడు.

దీంతో బైరంఖాన్ పట్ల ప్రభువర్గంలో ఈర్ష్య, ద్వేషాలు రగిలాయి. అంతేగాక బైరంఖాన్ కూడా అధికార దుర్వినియోగానికి పాల్పడ్డాడు. తన బంధువులను, అనుచరులను ఉన్నత పదవులలో నియమించాడు. బంధుప్రీతి, ఆశ్రిత పక్షపాతం ప్రదర్శించాడు. ఈ పరిస్థితుల్లో అక్బర్ తానే స్వయంగా రాజ్యపాలన చేయడానికి నిశ్చయించుకున్నాడు. అందువల్ల అక్బర్ 1560లో బైరంఖాన్ ను పదవి నుంచి తొలగించి, సర్వాధికారాలను కైవసం చేసుకున్నాడు. దీనితో ఆగ్రహించిన బైరంఖాన్ పంజాబ్ వెళ్ళి తిరుగుబాటు చేయటానికి విఫల ప్రయత్నం చేశాడు. అక్బర్, బైరంఖాన్ ను బంధించాడు. అక్బర్ అతడిని క్షమించి మక్కా యాత్రకు పంపించాడు. కానీ మార్గమధ్యంలో మొటారక్ అనే ఆఫ్ఘన్ చేతుల్లో బైరంఖాన్ 1560లో హత్యకు గురయ్యాడు. దీనితో అక్బర్ కు బైరంఖాన్ సంరక్షకత్వం అంతమైంది.

## 13.7 అక్బర్ దండయాత్రలు

అక్బర్ గొప్ప విజేత. భారతదేశాన్నంతా తన పాలనలోనికి తేవాలనే ఆశయం కలవాడు. అందువల్ల తన జీవితాంతం యుద్ధాలు చేస్తూ సామ్రాజ్య విస్తరణలో నిమగ్నమయ్యాడు. దేశం ముక్కలై ఉంటే పురోగతి కుంటుపడుతుందని, అందుకని దేశాన్ని సమైక్యం చేయాలనే భావంతో అక్బర్ మొగల్ సామ్రాజ్య విస్తరణకు పూనుకొన్నాడని కొందరు చరిత్రకారుల అభిప్రాయం.

## 13.8 మాళ్వా దండయాత్ర

బైరంఖాన్ సంరక్షకత్వం ముగిసిన తరవాత అక్బర్ సైనిక విజయ పరంపర మాళ్వా ఆక్రమణతో ప్రారంభమైంది. ఆఫ్ఘన్ జాతీయుడైన బాజ్ బహదూర్ మాళ్వా పాలకుడు. అక్బర్ మాళ్వా పై సైన్యాన్ని నడిపించాడు. బాజ్ బహదూర్ మాళ్వాను వదిలి పారిపోయాడు. మాళ్వాను మొగల్ సామ్రాజ్యంలో అక్బర్ విలీనం చేసి అక్కడ ఆదమ్ ఖాన్ ను గవర్నర్ నియమించాడు.

## 13.9 గోండ్వానా

గోండ్వానా మధ్యప్రదేశ్ లోని ఉత్తరభాగం. తన కుమారుడు వీరనారాయణ తరపున రాణి దుర్గావతి గోండ్వానాను పరిపాలిస్తున్నది. ఆమె గొప్ప ధైర్యశాలి, సమర్ధురాలు గొండ్వానాను ఆక్రమించదలచిన అక్బర్ 1564 లో అసఫ్ ఖాన్ నాయకత్వంలో సైన్యాన్ని అక్కడకు తరలించాడు. దుర్గావతి మొగలుల సైన్యాన్ని వీరోచితంగా ప్రతిఘటించింది. విజయావకాశాలు లేవని తెలుసుకొన్న దుర్గావతి ఆత్మాహుతి చేసుకుంది. వీరనారాయణ కూడా యుద్ధంలో మరణించాడు. గోండ్వానా మొగలుల వశమైంది.

## 13.10 రాజపుత్ర రాజ్యాలు

భారతదేశానికంతటికి సార్వభౌముడు కావాలని ఆశించిన అక్బరుకు రాజపుత్రులతో పోరు తప్పలేదు. కానీ తనతో చెలిమి కలిపినవారిని తన సామంతులుగా చేసుకున్నాడు. స్వాతంత్ర్యాన్ని కాపాడుకోదలచిన రాజపుత్రులతోనే అక్బర్ యుద్ధానికి సిద్ధపడ్డాడు.

అక్బర్ సార్వభౌమత్వాన్ని అంగీకరించక పోరాటానికి సిద్ధపడ్డవారిలో మేవాడ్ పాలిస్తున్న శిశోదియా వంశస్థులు ముఖ్యులు. అందువల్ల, మేవాడ్‌తో అక్బరుకు పోరాడటం తప్ప ప్రత్యామ్నాయం లేకుండా పోయింది. 1567 లో అక్బర్ మేవాడ్ రాజధాని చిత్తోడ్ పై దండెత్తాడు. మేవాడ్ పాలకుడు రాణా ఉదయసింహ చిత్తోడ్ రక్షణను రాజపుత్ర సేనాధిపతులైన జైమాల్, పట్టాలకు అప్పగించి ఆరావళి కొండల్లో తలదాచుకున్నాడు. జైమల్, పట్టాలు ధైర్యంతో మొగలులతో పోరాడి నాలుగు నెలలు దుర్గాన్ని మొగల్ సైన్యం నుంచి రక్షించగలిగారు. కానీ, చివరకు వారికి మొగలుల చేతుల్లో పరాజయం తప్పలేదు. అక్బర్ చిత్తోడ్ కోటలో ప్రవేశించి, పెద్ద సంఖ్యలో రాజపుత్రులను హతమార్చాడు.

అక్బర్ చిత్తోడ్‌ను ఆక్రమించినప్పటికీ, మేవాడ్ రాజ్యంలోని చాలా ప్రాంతాలు రాజపుత్రుల ఆధీనంలోనే ఉన్నాయి. ఉదయసింహ మరణానంతరం అతని కుమారుడు రాణా ప్రతాప్ సింహ 1572లో రాజయ్యాడు. రాజపుత్రుల స్వాతంత్ర్యాన్ని కాపాడతానని శపదం చేసి, 25 సంవత్సరాలు అక్బరుతో పోరు సల్పాడు. 1576 లో అక్బర్ హల్దీ ఘాట్ యుద్ధంలో రాణా ప్రతాప్ ను ఓడించాడు. అయినా, అక్బర్ కు లొంగక, అతడు స్వాతంత్ర్య యుద్ధం కొనసాగించాడు. ఇతడి తరువాత అతడి కుమారుడు అమరసింహ మొగలులతో పోరాటం కొనసాగించాడు.

చిత్తోడ్ పతీనానంతరం రణతంబోర్, రీవా, జోధ్ పూర్, బికనీర్ రాజులు అక్బరుకు లొంగిపోయి, మొగల్ సామ్రాజ్యంలో సామంతులయ్యారు.

## 13.11 గుజరాత్

అక్బర్ కాలంలో గుజరాత్ ఆర్థికంగా సుసంపన్నమైన రాజ్యం, దేశ విదేశ వాణిజ్యానికది ముఖ్యకేంద్రం. అరేబియా సముద్రతీరం లోని బ్రోచ్, కాంబె, సూరత్ లు విదేశీ వ్యాపారానికి ప్రధాన రేవు పట్టణాలు. మక్కా యాత్రకు కూడా గుజరాత్ నుంచే వెళ్ళాలి. గుజరాత్ పాలకుడు ముజఫర్ షా బలహీనుడు, అసమర్ధుడు. పేరుకు మాత్రమే అతడు పాలకుడు. అందువల్ల రాజ్యంలో అంతర్యుద్ధ పరిస్థితి ఏర్పడింది. దీన్ని అదనుగా

తీసుకొని అక్బర్ గుజరాత్ పైకి 1572లో సైన్యాన్ని పంపాడు. ముజఫర్ షా ఎటువంటి సైనిక చర్యతో నిమిత్తం లేకుండానే అక్బర్ కు లొంగిపోయాడు. గుజరాత్ మొగల్ సామ్రాజ్యంలో అంతర్భాగం అయింది. గుజరాత్ లో ఆర్థిక పరిస్థితిని మెరుగు పరచడానికి రాజా తోడర్‌మల్ ను అక్కడకు పంపించడం జరిగింది. గుజరాత్ ఆక్రమణ అక్బర్ కు ఎంతో ఆర్థిక లాభాన్ని కూడా సమకూర్చి పెట్టింది.

## 13.12 బీహార్, బెంగాల్, ఒరిస్సా

బీహార్ పాలకుడు సులేమాన్ మొగల్ సార్వభౌమాధికారాన్ని అంగీకరించాడు. కానీ, అతడి కుమారుడు దావూద్ ఖాన్ అక్బర్ ఆధిపత్యాన్ని ధిక్కరించి బెంగాల్, ఒరిస్సాలను ఆక్రమించి స్వాతంత్ర్యం ప్రకటించుకొన్నాడు. దీనితో, 1574లో మొగల్ సైన్యం బెంగాల్ పైకి నడిచింది. దావూద్ ఖాన్ పరాజయం చెంది 1575లో ఒరిస్సాకు పారిపోయాడు. దావూదును మొగల్ సైన్యం వెంటాడింది. రాజమహల్ వద్ద జరిగిన పోరాటంలో దావూద్ ఖాన్ మరణించాడు. బీహార్, బెంగాల్, ఒరిస్సాలు మొగల్ సామ్రాజ్యంలో కలిసిపోయాయి.

1585 లో కాబూల్, కాశ్మీర్, 1591లో సింధ్ తరవాత బెలూచిస్థాన్, కాందహార్లు మొగల్ సామ్రాజ్యంలో విలీనమయ్యాయి. వీటితో ఉత్తర భారతంలో ఆక్బర్ దిగ్విజయ యాత్ర ముగిసింది.

## 13.13 దక్షిణదేశ ఆక్రమణలు

ఉత్తర భారతదేశంలో తన అధికారాన్ని సుస్థిరం చేసుకొన్న అక్బర్, తన దృష్టిని దక్షిణ దేశం వైపు మరల్చాడు. పశ్చిమ కోస్తాలో సైనిక వ్యాపార స్థావరాలు ఏర్పాటు చేసుకొని దేశ రాజకీయాలలో జోక్యం చేసుకొంటున్న పోర్చుగీస్ వారి ఆటకట్టించడం, దేశం యావత్తు మొగల్ సామ్రాజ్యం కిందకు తీసుకొని రావడం అక్బర్ ధ్యేయం. దక్కన్ ఖాందేష్, అహ్మద్ నగర్, గోల్కొండ, బీజపూర్, బీదర్ అనే ఐదు ముస్లిం రాజ్యాలుగా ఏర్పడి, పరస్పర కలహాలతో మునిగి ఉన్నాయి. మొగల్ ఆధిపత్యాన్ని అంగీకరించవలసిందిగా అక్బర్ ఈ రాజ్యాలకు రాయబారాలు పంపాడు. ఒక ఖాందేష్ తప్ప మిగతా నాలుగు రాజ్యాలు ఆక్బర్ ప్రతిపాదనను తోసి పుచ్చాయి. దీంతో అక్బర్ ఈ రాజ్యాలతో యుద్ధం చేయవలసి వచ్చింది.

1593లో మురాద్ నాయకత్వంలో మొగల్ సైన్యాలు ఆహమ్మద్ నగర్ పై దాడి చేశాయి. అహమ్మద్ నగర్ సుల్తాన్ పసివాడైనందువల్ల అతడి మేనత్త చాంద్ బీబీ రాజ్యపాలన నిర్వహిస్తూ వచ్చింది. ఆమె నాయకత్వంలో అహ్మద్ నగర్ సైన్యాలు వీరోచితంగా మొగలులతో పోరాడాయి. కానీ ఫలితం లేకపోయింది. చివరకు మొగలులతో సంధికి అంగీకరించవలసి వచ్చింది. దాని ప్రకారం చాంద్ బీబీ బీరారును మొగలులకు స్వాధీనం చేయవలసి వచ్చింది. కానీ, ఈ ఒప్పందానికి అంగీకరించని సర్దారులు చాంద్ బీబీని హత్యచేసి మొగలులతో యుద్ధాన్ని కొనసాగించారు. అందువల్ల అక్బర్ స్వయంగా 1600లో ఆహమ్మద్ నగర్ పైకి తరలి వెళ్ళవలసి వచ్చింది. అక్బర్ అహమ్మద్ నగర్ పై విజయం సాధించి, కొంత భాగాన్ని మొగల్ సామ్రాజ్యంలో విలీనం చేశాడు.

ఖాందేష్ పాలకుడు ముబారక్ షా మొదట అక్బర్ తో సంధిచేసుకొని అతని సార్వభౌమత్వాన్ని అంగీకరించాడు. కానీ అతడి వారసులు అక్బర్ ను ధిక్కరించారు. దీనితో అక్బర్ 1599లో ఖాందేష్ పాలకుణ్ణి ఓడించి బుర్హాన్‌పూరు, అశీర్ ఘడ్ కోటను ఆక్రమించాడు. ఇదే అక్బర్ చివరి ఆక్రమణ. ఈ విజయ పరంపరకు చిహ్నంగా అక్బర్ తన రెండో రాజధానిగా ఎదిగిన ఫతేపూర్ సిక్రీలో బులంద్ దర్వాజాను నిర్మించాడు.

## 13.14 సామ్రాజ్య విస్తీర్ణం

ఈ విజయాల వల్ల అక్బర్ సామ్రాజ్యం వాయవ్యాన ఆఫ్ఘనిస్థాన్ నుంచి తూర్పున అస్సాం వరకు, ఉఉ ఉత్తరానకాశ్మీర్ నుంచి దక్షిణాన బీరార్ వరకు వ్యాపించింది. ఇంతటి విశాల సామ్రాజ్యం ఆనాటి ప్రపంచంలో మరెక్కడా నెలకొని ఉండలేదని చరిత్రకారుల అభిప్రాయం. అందుకనే అతడు 'ఘనత వహించిన అక్బర్' (Akbar the Great) అని చరిత్ర ప్రసిద్ధి చెందాడు.

## 13.15 అక్బర్ రాజపుత్ర విధానము

అక్బర్ కేవలం యుద్ధ వీరుడే గాక రాజకీయ దురంధరుడు కూడా. భారతదేశంలో తన అధికారం పటిష్టం కావాలంటే అన్ని వర్గాలు, ముఖ్యంగా రాజపుత్రుల సహకారం అవసరమని అక్బర్ గ్రహించాడు. ఆ కారణంగానే  రాజపుత్రుల పట్ల అతడు ఉదారభావాన్ని ప్రదర్శించాడు.

## 13.16 అక్బర్ రాజపుత్ర విధానాన్ని అనుసరించుటకు కారణాలు

అక్బర్ రాజపుత్రుల పట్ల ఉదారభావాన్ని ప్రదర్శించి వారి మైత్రిని స్నేహ సహకారాలను పొందేందుకు అనేక మార్గాలను అనుసరించడం జరిగింది అతడు రాజపుత్ర విధానాన్ని అనుసరించడానికి అనేక కారణాలు ప్రభావితం చేశాయి.

1. మొగల్ ఆ స్థానంలో ప్రముఖ పాత్ర వహించిన టర్కిష్, ఆఫ్ఘన్, పర్షియా, ఉజ్‌బేగ్ సైనికాధికారులు, రాష్ట్ర గవర్నర్లు ఉన్నత పదవులను అధిష్టించిన అనేక మంది ముస్లింలు అక్బర్ పట్ల శతృత్వం వహించి ఉన్నారు.
2. అక్బర్ సింహాసనాన్ని ఆక్రమించినప్పటినుండి ముస్లిం ప్రభు వర్గంలోని కొందరు అనేక కుట్రలు, కుతంత్రాలు పన్ని అతడిని అనేక ఇక్కట్లకు గురిచేయడం జరిగింది.
3. అక్బర్ సొంత సోదరులు సైతం అతడిపై కక్ష కట్టి అధికారంనుండి తొలగించేందుకు మొగల్ ఆస్థానంలోని అనేక మంది అధికారులతో చేతులు కలిపారు. అందువల్ల తన బంధువర్గంపై అక్బర్‌కు విశ్వాసం సన్నగిల్లింది.
4. భారతదేశ చరిత్రలో ప్రసిద్ధిచెందిన రాజపుత్రులు, మధ్యయుగాల్లో ఢిల్లీ సుల్తానులతో పోరాడి తమ స్వాతంత్ర్యాన్ని నిలబెట్టుకున్నారు.
5. రాజపుత్ర సంస్థానాలను ఆక్రమించకుండా భారతదేశంలో తన అధికారాన్ని సుస్థిరం చేసుకోవడం అసాధ్యమనికూడా అక్బర్ గ్రహించాడు.
6. అంతేకాకుండా రాజపుత్రుల ధైర్యసాహసాలు, శౌర్యం వారి పరాక్రమం, దేశభక్తి అక్బర్‌నెంతో ఆకట్టుకున్నాయి.
7. రాజపుత్రులు ఎంతటివీరులో అంతటి విశ్వాస పాత్రులు. అవసరమైతే తమ ప్రాణాలనైనా అర్పించి, తమ చక్రవర్తిని కాపాడగలిగిన సమర్థులు.
8. తన ధ్యేయమైన అఖిలభారత మొగల్ సామ్రాజ్య నిర్మాణంలో రాజపుత్రులు సహకారం ఎంతైనా అవసరమని అక్బర్ గుర్తించడం జరిగింది.

## 13.17 అక్బర్ రాజపుత్రులతో అనుసరించిన పద్ధతులు

అక్బర్ తన రాజపుత్ర విధానాన్ని అనుసరించడంలో రాజనీతిని ప్రదర్శించి సామ,దాన,బేద, దండోపాయాలను ఉపయోగించి రాజపుత్రులమైత్రిని సంపాదించాడు. వివాహ సంబంధాలు, ఉన్నత పదవులు, యుద్ధాలు వంటి పద్ధతులను అనుసరించి రాజపుత్రులను లోబరచుకున్నాడు.

## 13.18 వివాహ సంబంధాలు

అక్బర్ తనకు సహకరించిన రాజపుత్రులతో వైవాహిక సంబంధాలను ఏర్పరచుకున్నాడు. మొదట అంబర్ ప్రభువు రాజు బీహారీమల్‌పెద్దకుమార్తె జోధ్‌బాయిని 1562లో వివాహం చేసుకున్నాడు. ఈమె అనంతరం మొగల్ చరిత్రలో మర్యం–ఇ–జమానీగా ప్రాచుర్యం పొందింది. ఆచార్య బేనీ ప్రసాద్ అభిప్రాయపడినట్లు ఈ వివాహం భారతదేశ రాజకీయాలలో ఒక నూతన శకానికి ప్రత్యేకంగా నిలిచింది. ఆ తర్వాత బికనీర్, జైసల్మీర్ రాకుమార్తెలను వివాహం చేసుకున్నాడు. అక్బర్ కుమారుడు సలీంకు భగవాన్‌దాస్ కుమార్తెనిచ్చి వివాహం జరిపించాడు. అయితే ఇక్కడ ఒక విషయాన్ని ప్రస్తావించుకోవాలి. ఈ వివాహాలన్నీ ఏకపక్షమైనవే. అక్బర్ రాజపుత్ర కన్యలను వివాహాల ద్వారా తన అంత:పురానికి తెచ్చుకున్నాడేగాని, రాజపుత్రవీరులకు రాజప్రసాదంలోని స్త్రీలను ఇచ్చి వివాహం జరిపించలేదు.

## 13.18 ఉన్నత పదవులు

అక్బర్ రాజపుత్ర స్త్రీలను వివాహమాడడమేగాకుండా వారి పట్ల మైత్రిని, ప్రేమానుభావాలను కనపరచడం జరిగింది. అంతేగాక రాజపుత్రులను తమ కుటుంబ సభ్యులుగా ఆదరించి, వారిని తన ఆస్థానంలో ఉన్నత పదవులనిచ్చి గౌరవించాడు. వారిలో రాజా భగవాన్‌దాస్, రాజా మాన్‌సింగ్, రాజా తోడరమల్, రాజాబీర్బల్ ముఖ్యులు. వీరిని పౌర, సైనిక, పరిపాలనా పదువులలో నియమించి, గౌరవించాడు.

## 13.19 యుద్ధాలు

వైవాహిక సంబంధాల ద్వారా, ఉన్నత పదవుల ద్వారా లొంగని రాజ పుత్రలతో అక్బర్ యుద్ధం చేసి లొంగ దీసుకొనే ప్రయత్నం జరిగింది. అలాంటి వాటిలో మేవాడ్ ముఖ్యమైది. 1567లో అక్బర్ మేవాడ్ పాలకుడు రాజా ఉదయ్‌సింగ్ ను ఓడించి, చిత్తోడ్ ను ఆక్రమించాడు. ఉదయ్‌సింగ్ మరణానంతరం అతడి కుమారుడు రాణాప్రతాప్ సింగ్ అక్బర్‌కు లొంగక 25 సంవత్సరాలు విరోచితంగా పోరాటం చేయడం జరిగింది. రాణా ప్రతాప్‌సింగ్ 1576లో జరిగిన హల్దీఘాట్ యుద్ధంలో ఓడినప్పటికీ మేవాడ్ అక్బర్‌కు లొంగలేదు. రాణా ప్రతాప్ కుమారుడు రాణా అమర్‌సింగ్ సైతం మొగలులు అధికారాన్ని ధిక్కరించి, వారితో పోరాటాన్ని కొనసాగించాడు.

## 13.20 రాజపుత్ర విధానం ఫలితాలు

అక్బర్ రాజపుత్ర విధానం వల్ల అటు అక్బర్, ఇటు రాజపుత్రులు ఇరువురుకు అనేక ప్రయోజనాలు కలిగాయి.

దాదాపు మూడున్నర శతాబ్దాలపాటు ముస్లిం పాలకులతో నిరంతరం పోరాడిన రాజపుత్రులు అక్బర్

రాజపుత్ర విధానం ఫలితంగా మొగల్ సిహాసనాన్ని కాపాడటమేగాకుండా అక్బర్ సార్వభౌమాధికారాన్ని విస్తరింపజేయడంలో అనేక విధాలుగా తోడ్పడ్డారు. మొగల్ సామ్రాజ్యవిస్తరణలోనే గాకుండా పరిపాలనా నిర్వహణలో సైతం రాజపుత్రులు ప్రముఖ పాత్ర వహించడం జరిగింది. భారతదేశం నుండి మొగలులను తరిమివెయ్యాలని భావించిన రాజపుత్రులు, చివరికి మొగల్ సామ్రాజ్యపల్లకీలను మోసే బోయీలుగా మారడం జరిగింది. కనుకనే టాడ్ అనే చరిత్రకారుడు 'రాజపుత్రుల స్వాతంత్ర్యాన్ని అపహరించిన తొలి విజేత అక్బర్' అని పేర్కొన్నాడు.

రాజాభగవాన్ దాస్, రాజామాన్‌సింగ్, రాజాతోడర్‌మాల్ వంటి సమర్ధులైన రాజపుత్రుల సేవలకారణంగా మొగల్ సామ్రాజ్యం విస్తృతపరచబడి, సుభిక్షమైన పాలనకు ప్రవేశపెట్టేందుకు వీలుకలిగింది. రాజపుత్రుల సహకారం వల్లనే మొగల్ సామ్రాజ్యం ముందెన్నడూలేని ఆర్థిక అభ్యుదయాన్నికోధ్యమాన్ని చవిచూసింది. అలాగే రాజపుత్ర వీరులను బలవంతమైన రాజపుత్రులపైకి పంపించి, వారిని అణచివేయడం జరిగింది.

రాజపుత్రులు సైతం అటు సైనిక రంగంలోను, ఇటు పాలనాపరంగా ఉన్నత పదవులను పొంది, తమ శక్తి సామర్థ్యాలను, ధైర్య శౌర్యాలను ప్రదర్శించడానికి అక్బర్ రాజపుత్ర విధానం తోడ్పడింది. అలాకానట్లయితే రాజపుత్రులు తమ పరాక్రమాలను ప్రదర్శించేందుకు వీలు లేకుండా పోయేది. ప్రముఖ చరిత్రకారుడు ఆచార్య బేనీప్రసాద్ భావించినట్లు 'మధ్యయుగమున జన్మించిన గొప్ప సేనానుల, రాజనీతజ్ఞుల సేవలను నాలుగు తరాలపాటు మొగల్ సామ్రాట్టులకు ప్రసాదించినది అక్బర్ రాజపుత్ర విధానం' అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.

## 13.22 అక్బర్ మత విధానము

అక్బర్ అనుసరించిన మత విధానం అతడికి అంతర్జాతీయ ఖ్యాతిని తెచ్చిపెట్టింది. సంక్షేమ రాజ్యస్థాపనకు ప్రజల మధ్య ఐక్యత, మత సామరస్యం అత్యంత ఆవశ్యకమని అక్బర్ గట్టిగా విశ్వసించాడు. భారతదేశంలో మత సహనాన్ని పాటించి, దేశంలో వివిధ మతాలను అవలంభించేవారిని సమన్వయ పరచి భారత జాతి ఐక్యతకు కృషి చేయడం జరిగింది. ఆ కారణంగానే భారత దేశ ప్రధమ ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ 'భారత జాతీయతా పితామహుడు అక్బర్' అని అభివర్ణించాడు.

## 13.23 అక్బర్ మతవిధానాన్ని ప్రభావితం చేసిన అంశాలు

చిన్నతనం నుండి అక్బర్‌కు మతం పట్ల ఉదారభావాలు అలవడ్డాయి. అక్బర్ తల్లి హామిదాభాను బేగం షియా. తండ్రి హుమయూన్ సున్నీ. అతడికి విద్యాబుద్ధులు నేర్పిన గురువు అబ్దుల్ లతీఫ్ సూఫీ. అక్బర్ సంరక్షకుడైన భైరాంఖాన్ తిరిగి సున్నీ మతస్థుడు. వారంతా ఇస్లాం మతంలోని వివిధ శాఖలకు చెందిన వారు కావడంతో మత సహనం. ఉదారవాదం జన్మత: అక్బర్‌కు అబ్బాయి. ఇస్లాం మతంలోని వివిధశాఖల ప్రధాన సిద్ధాంతాలను ఆకళింపు చేసుకున్న అక్బర్ మత విషయాలలో ఉదారవాదిగా ఎదిగాడు.

అబ్దుల్ లతీఫ్ బోధించిన విశ్వశాంతి (Sul-i-Kulh) సిద్ధాంతం అక్బర్‌నెంతో ఆకట్టుకుంది. అక్బర్ అనుసరించిన ఉదారవాదం తన పరిపాలనా తొలినాళ్ళలో ప్రతిబింబించింది. 1562లో యుద్ధ ఖైదీలను బానిసలుగా

మార్చే విధానానికి పూర్తిగా స్వస్థి పలికాడు. 1563లో హిందూ యాత్రీకులపై విధించిన తీర్ధయాత్రల పన్నును తొలగించాడు. అలాగే 1564లో హిందువులు అసహ్యించుకొనే జిజియాపన్నును రద్దు పరచాడు. హిందూదేవాలయాల నిర్మాణంలో, వాటి పోషణ విషయంలో జోక్యాన్ని తొలగించాడు. అంతేగాక హిందూ సాంఘీక ఆచారాలపట్ల శ్రద్ధ కనబరచి వారిపట్ల ఔదార్యాన్ని ప్రదర్శించాడు. వీటితోపాటుగా రాజ్యం చేపట్టే నియామకాలలో ఎలాంటి వివక్ష ప్రదర్శించలేదు. హిందువులు సైతం ఉన్నత ఉద్యోగాలలో నియమించబడ్డారు. ఈ చర్యలవల్ల హిందువులు అక్బర్ పట్ల కృతజ్ఞతాభావాన్ని కలిగి ఉన్నారు.

## 13.24 ఇబాదత్‌ఖానా 1575

అక్బర్ బాల్యం నుండి మతం పట్ల, ఆధ్యాత్మిక విషయములపట్ల అమిత ఆసక్తిని ప్రదర్శించేవాడు. ఎలాంటి విద్యాభ్యాసం లేకపోయినా శృత పాండిత్యం ద్వారా జ్ఞానాన్ని సముపార్జన చేశాడు. సూఫీమత గురువు అబ్దుల్‌లతీఫ్, అతడి కుమారులు అబుల్‌ఫజల్, అబుల్ ఫైజీలు అక్బర్‌కు సన్నిహితులయ్యారు. వీరి స్నేహం అక్బర్ మత పరమైన ఆలోచనా విధానాన్ని ఎంతగానో ప్రభావితం చేసింది. దేవుడొక్కడే, సర్వమతాలసారం ఒక్కటే, మత సహనం మానవకళ్యాణానికి నాందివంటి సూఫీమత సిద్ధాంతాలు అక్బర్‌నెంతో ఆకర్షించాయి. ఆసిద్ధాంతాలను విశ్వసించిన అక్బర్ ఆచరణలో పెట్టాడు. అంతేగాక అన్ని మతాల సారాన్ని కూలంకషంగా తెలుకొనేందుకు అబుల్‌ఫజల్ సలహాపై తన రెండోరాజధానిగా ఎదిగిన ఫతేపూర్ సిక్రిలో 1575లో ఇబాదత్‌ఖానా అనే పూజా మందిరాన్ని (House of Worship) నిర్మించాడు. ప్రతిగురువారం ఇబాదత్‌ఖానాలో మతపరమైన చర్చలు జరిగేవి. మొదట్లో కేవలం ఇస్లాం మతానికి చెందిన మతగురువులు మాత్రమే ఆ చర్చలలో పాల్గొన్నారు. భిన్న తత్వాలకు చెందిన ఆ మత గురువుల మధ్య ఏకాభిప్రాయం కుదరక, ఆధ్యాత్మిక విషయముపై భిన్నమైన అభిప్రాయాలను వ్యక్తంచెయ్యడం జరిగింది. అంతేగాక అక్బర్ లేవెత్తిన ఆధ్యాత్మిక ప్రశ్నలకు సంతృప్తికరమైన సమాధానం లభించకపోవడంతో విసుగుచెంది అక్బర్, ఇతర మతాలకు చెందిన వారిని కూడా చర్చలకు ఆహ్వానించాడు. అందువల్ల హిందూ, జైన,బౌద్ధ, సిక్కు, క్రైస్తవ, జొరాష్ట్రియన్ మతాలకు చెందిన మతగురువులు, పండితులు కూడా ఇబాదత్‌ఖానాలో జరిగే మత తాత్విక చర్చల్లో పాల్గొన్నారు.

## 13.25 అమోఘత్వ ప్రకటన 1579

ఇబాదత్‌ఖానాలో జరిగిన తాత్విక చర్చలు అక్బర్‌లో అనేక మార్పులు తెచ్చాయి. ఇస్లాం మతంతోపాటు ఇతర మతాలకు చెందిన మతాచార్యులతో జరిపిన చర్యలవల్ల అక్బర్ ఆయా మతాలమూల సూత్రాలను, తత్వాలను క్షుణ్ణంగా అవగాహన చేసుకోవడానికి వీలుకలిగింది. తద్వారా సర్వమానవ సమానత్వమే మానవ శ్రేయస్సుకు మూలమని గ్రహించాడు. అన్ని మతాలలోను సత్యమున్నదని, అది ఇస్లాం మత గుత్త కాదని గ్రహించాడు. అబల్‌ఫజల్ సలహాపై 1579 జూన్‌లో ఫతేపూర్ సిక్రిలోని జామ మసీద్ ఇమామ్‌ను తొలగించి తానే కుత్బాను (Khutba) చదివాడు. అనంతరం సెప్టెంబర్ 2, 1579లో ఒక ప్రకటనను జారీచేశాడు. అదే అమోఘత్వ ప్రకటన. (Infallibility) ఈ ప్రకటనకు 1215నాటి ఇంగ్లండ్ మాగ్నాకార్టా (Magna carta) కు ఎంతటి ప్రధాన్యం ఉందో అంతటి ప్రముఖ్యం కలదని పండితుల అభిప్రాయం. ఈ ప్రకటనద్వారా అక్బర్ రాజ్యాధికారేగాక

మతాధికారిగా కూడా సర్వాధికారాలను పొందినట్లయ్యింది.

అమోఘుత్య ప్రకటన ద్వారా రాజ్యవ్యవహారాలలో ముస్లిం మతాధికారుల జోక్యాన్ని తొలగించాడు. అప్పటివరకు ఉలేమాలు అనుభవిస్తున్న అధికారాలన్నీ రద్దయ్యాయి. దీంతో ముస్లిం మాతాధికారులను చావుదెబ్బకొట్టినట్లయ్యింది. దాంతో అక్బర్ ఇస్లాం మతాన్ని త్యజించాడని వారు విమర్శించి, వ్యతిరేకతను ప్రదర్శించడం జరిగింది.

అన్నిమతాల సారాన్ని తెలుసుకున్న అక్బర్, ఆయా మతాల విశ్వాసాలను, సాంప్రదాయాలను పాటించడం ప్రారంభించాడు. హిందుమతంలోని కర్మ, పునర్జన్మ సిద్ధాంతాలపట్ల నమ్మకాన్ని వ్యక్తపరచాడు. అలాగే హిందూ పండుగలైన హెూలీ, దీపావళి, రక్షాబంధన్‌లను రాజప్రసాదంలో జరిపించాడు. జైనమత సిద్ధాంతల పట్ల ఆకర్షితుడై మాంసాహారాన్ని మాని వేటను, జంతుబలులను నిషేధించాడు. పార్శిమత ప్రభావంతో అగ్ని, కాంతి, సూర్యుడుని ఆరాధించడం, ప్రారంభించాడు ఆగ్రా, లాహెూర్‌లలో చర్చిల నిర్మాణానికి క్రైస్తవులకు అనుమతినిచ్చాడు.

## 13.26 దిన్-ఇ-ఇల్లాహి - (Din-I- Illahi)

ప్రతిమతం అంతిమ లక్ష్యం మానవాళి సంక్షేమమని ప్రకటించిన అక్బర్ సర్వ మతాల సారంతో 1582లో దిన్-ఇ-ఇల్లాహి అనే నూతన మతాన్ని ప్రతిపాదించాడు. దీనినే దివ్య ఏక ఆరాధన అంటారు. విశ్వమానవశాంతి (Sul-i-Kulh) అనే సూత్రం ఈ మత ప్రధాన లక్ష్యంగా పేర్కొన్నాడు. కొంతమంది చరిత్రకారుల దిన్-ఇ-ఇల్లాహిని ఒక మతంగాగాక జీవన విధానంగా పేర్కొన్నారు. ఈ నూతనమతానికి అబుల్‌ఫజల్ ప్రధానమతాధికారి.

## 13.27 మత సూత్రాలు

1. భగవంతుడొక్కడే
2. ప్రతివ్యక్తి ఋజువర్తనం కలిగి ఉండాలి
3. మాంసాహారాన్ని విసర్జించాలి
4. చక్రవర్తి రక్షణకై సర్వం త్యాగం చేయడానికి సంసిద్ధులై ఉండాలి
5. సూర్యుడు, అగ్నిని ఆరాధించాలి
6. ఒకరికొకరు అల్లాహ్ అక్బర్ అని సంబోధించుకోవాలి
7. ఈ మతాన్ని స్వీకరించిన వారి జన్మదిన వేడుకలకు ఆహ్వానించి, వారికి విందు ఏర్పాటుచెయ్యాలి

అక్బర్ అనుసరించిన ఉదారవాదం, మతసహనం దిన్-ఇ-ఇల్లాహిలో ప్రతిబింబించాయి. అక్బర్ స్థాపించిన ఈ నూతన మతంలో అతి కొద్దిమంది మాత్రమే చేరారు. తన నూతన మతాన్ని స్వీకరించమని అక్బర్ ఒకరినీ బలవంతం చెయ్యలేదు. అశోకుడి బౌద్ధమతంలా ప్రచారం చెయ్యలేదు. రాజు తలచుకొంటే అది రాజ్యమతమయ్యేది. కానీ మతాన్ని రాజకీయంతో ముడి వేయని లౌకికవాది అక్బర్. అందులోనే అతని గొప్పతనం ఇమిడి ఉంది. అక్బర్‌తో సహా మొత్తం 18 మంది మాత్రమే దిన్-ఇ-ఇల్లాహి మతాన్ని స్వీకరించారు. వారిలో అబుల్ ఫజల్, బీర్బల్, రాజా తోడర్‌నుల్ ముఖ్యులు. అక్బర్ మరణంతో అతడు ప్రతిపాదించిన నూతన మతం కూడా అంతరించింది.

అక్బర్ స్థాపించిన దిన్-ఇ-ఇల్లాహి మతంపై చరిత్రకారులు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చెయ్యడం జరిగింది.

కొంతమంది ఇది చక్రవర్తి మేధా సంపత్తికి నిదర్శనమని ప్రశంసించగా, మరికొంతమంది అక్బర్ మూర్ఖత్వానికి తార్కాణమని విమర్శించడం జరిగింది. ఇంకొందరు ఇది 'అక్బర్ రాజకీయావసరాలను పూర్తిగా నెరవేర్చిందని' ఆరోపించారు. స్మిత్ "దిన్-ఇల్లాహి అక్బర్ అజ్ఞానానికి పరాకాష్టయేగాక అది అతని విజ్ఞతను తెలిపేదికాదు" అని విమర్శించాడు.

నిజానికి దిన్-ఇ-ఇల్లాహి మత స్థాపనతో అక్బర్‌లోని రాజకీయ విజ్ఞత, మానవత్వం పరాకాష్టకు చేరాయని చెప్పవచ్చు. ప్రపంచంలోని అనేక రాజ్యాలలో పాలకులు నిరంతరం కలహించుకుంటూ ఘర్షణకు పాల్పడుతూ, హింసకు ఒడిగడుతున్న తరుణంలో అక్బర్ మతసహనం, మతసామరస్యం, మతసమన్వయం, మత స్వాతంత్ర్యం వంటి విభిన్న అంశాలద్వారా మొగల్ యుగంలో మానవాళి మధ్య సఖ్యతను పెంపొందించేందుకు కృషి చెయ్యడం ప్రశంసనీయం.

## 13.28 సారాంశము

1526లో బాబర్ స్థాపించిన మొగల్ రాజ్యాన్ని విస్తరింపజేసి, భారతదేశంలో మొగలుల సార్వభౌమాధికారాన్ని సుస్థిరం చేసిన ఘనత అక్బర్‌కే దక్కుతుంది. దాదాపు యాభై సంవత్సరాలపాటు భారతదేశానికి తిరుగులేని సార్వభౌముడుగా మొగల్ సామ్రాజ్యాన్ని పాలించాడు. రాజపుత్ర విధానం ద్వారా దేశంలో ధైర్యసాహసాలకు ప్రసిద్ధిగాంచిన రాజపుత్రులను లోబరచుకున్నాడు. అలాగే మత సహన విధానాన్ని పాటించి హిందువుల ఆదరాభిమానాలకు పాత్రుడయ్యాడు. వీటితోపాటుగా సమర్ధవంతమైన పరిపాలనా యంత్రాంగాన్ని నిర్మించి, క్రియాత్మకమైన సంస్కరణలు చేపట్టి ఘనత వహించిన అక్బర్ (Akbar the Great) అని పేరు గాంచాడు.

## 13.29 ప్రశ్నలు

1. అక్బర్ మొగల్ సామ్రాజ్య విస్తరణను పేర్కొనండి
2. అక్బర్ రాజపుత్ర విధానాన్ని తెలియజేయండి
3. అక్బర్ మత విధానంపై వ్యాఖ్యవ్రాయండి.

## జతపరచండి

| | | |
|---|---|---|
| 1.హల్దీఘాట్ యుద్ధం | (      ) | ఎ) 1556 |
| 2. దిన్-ఇ-ఇల్లాహి స్థాపన | (      ) | బి) 1576 |
| 3. రెండోపానిపట్ యుద్ధం | (      ) | సి) 1575 |
| 4. ఇబాదత్‌ఖానా | (      ) | డి) 1579 |
| 5. అమోఘుత్వ ప్రకటన | (      ) | ఇ) 1582 |

## ఖాళీలను పూరించండి

1. అక్బర్ స్థాపించిన నూతన మతం.............
2. అక్బర్ సంరక్షకుడు......................
3. అక్బర్‌తో పోరాడిన రాజపుత్రవీరుడు.....................
4. రెండోపానిపట్ యుద్ధంలో అక్బర్ ......................ను ఓడించాడు.
5. అక్బర్ జన్మించిన ప్రదేశం......................

## 13.30ఉపయుక్త గ్రంధాలు:


| | | |
|---|---|---|
| 1. Iswari Prasad | : | Medieval India |
| 2. Sharma S.R. | : | The Mughal Empire in India |
| 3. Sharma L.P. | : | The Mughal Empire |
| 4. Srivastsava A.L | : | Mughal Empire |


డా. డి. వెంకటేశ్వర రెడ్డి


MAP OF
AKBAR'S EMPIRE
English Miles
0 100 200 300 400
Kabul
Peshawar
Srinagar
R. Indus
KABUL
Kandahar
LAHORE
Lahore
Sirhind
Pipalpur
Panipat
MULTAN
R. Indus
DELHI
Delhi
NEPAL
R. Sanpo
AJMER
AGRA
OUDH
Ajmer
Sikri
Agra
(RAJPUTANA)
SIND
Umarcot
Chitor
Kalpi
Prayag
Patna
R. Ganges
Gaur
ALLAHABAD
BIHAR
BENGAL
R. Brahmaputra
MALWA
Ahmadabad
GUJARAT
Mandu
KHANDESH
Gondwana
ORISSA
Cuttack
BERAR
R. Godavari
AHMADNAGAR
GOLCONDA
BIJAPUR
R. Kistna
Vijayanagar
CARNATIC
ARABIAN SEA
BAY OF BENGAL
CEYLON
75°
80°
85°
90°

# పాఠము - 14

## జహంగీర్ - నూర్జహాన్

**14.0 పరిచయం**
**14.1 జహంగీర్ బాల్యము - సింహాసనము అధిష్టించుట**
**14.2 జహంగీర్ పాలనా సంస్కరణలు**
**14.3 ఖుస్రూ తిరుగుబాటు**
**14.4 జహంగీర్ సైనిక చర్యలు**
**14.5 ఐరోపావారితో జహంగీర్ సంబంధాలు**
**14.6 జహంగీర్ వ్యక్తిత్వం**
**14.7 నూర్జహాన్ - బాల్యము, జహంగీర్‌తో వివాహం**
**14.8 నూర్జహాన్ పాలన**
**14.9 సారాంశము**
**14.10 మాదిరి ప్రశ్నలు**
**14.11 ఉపయుక్త గ్రంథాలు**

### 14.0 పరిచయం

అక్బర్ జేష్ఠ కుమారుడైన జహంగీర్ గొప్ప మొఘల్ చక్రవర్తులలో ఒకరు. క్రీ.శ 1599-1603 సంవత్సరాల మధ్య కాలంలో యువరాజైన జహంగీర్ అక్బర్ చక్రవర్తి పై తిరుగుబాటు చేశాడు. అక్బర్ మరణానంతరం క్రీ.శ.1605 లో సింహాసనాన్ని అధిష్టించాడు. రాజ్యంలో సాధారణ సంక్షేమం కొరకు 12 శాసనాలను ప్రకటించి పాలనను కొనసాగించాడు. జహంగీర్ కుమారుడైన ఖుస్రూ తనపై తిరుగుబాటు చేయడంలో సిక్కుల గురువైన అర్జున్ సింగ్ పాత్ర ఉందని అతనికి మరణ శిక్షను విధించాడు. ఈ చర్యవలన సిక్కులతో వైరం తెచ్చుకొన్నాడు. (క్రీ.శ 1611 లో వితంతువైన మెహరున్నీసా ను జహంగీర్ వివాహం చేసుకొన్నాడు. వివాహం తరువాత ఆమె పేరును నూర్జహాన్ అని మార్పించాడు. జహంగీర్ క్రియాశీల రాజకీయాల నుంచి తప్పుకొని నూర్జహాన్ కు పరిపాలనా బాధ్యతలను అప్పజెప్పాడు. దీనితో సింహాసనం కొరకు వారసత్వ యుద్ధం ప్రారంభమైంది.

### 14.1 జహంగీర్ బాల్యము, సింహాసనమధిష్టించుట

ముస్లిం బోధకుడు, మత గురువు అయిన 'షేక్ సలీమ్ ఛిస్తీ' ఆశీర్వాదంతో అక్బర్ చక్రవర్తికి, హిందూ రాకుమార్తె హర్కా బాయి దంపతులకు క్రీశ 1569 లో జహంగీర్ జన్మించారు. జహంగీర్ అసలు పేరు సలీమ్. అక్బర్ గారాబంగా కుమారుని షేక్ బాబా' అని పిలిచేవాడు. గొప్ప పండితుల పర్యవేక్షణలో సలీమ్‌కు అరబ్బీ, పర్షియన్, తుర్కీ, హిందీ భాషల్లో, గణితం, భూగోళం, చరిత్ర, జీవ శాస్త్రాల్లో మంచి శిక్షణ ఇప్పించడం జరిగింది.

సంగీతం, చిత్రలేఖనం వంటి కళల్లో కూడా సలీమ్ మంచి ప్రావీణ్యం సంపాదించాడు. ఇతడు పారశీక భాషలో కవిత్వం చెప్పేవాడు.

రాజవిద్యలైన గుర్రపు స్వారీ, కత్తిసాము, ఫిరంగులు పేల్చడం, వంటి అంశాలలో శిక్షణ పొందాడు. కానీ సలీమ్ బాల్యం నుంచే కఠిన పరిపాలన విషయాలకంటే విలాస జీవితం పైనే మక్కువ ప్రదర్శించాడు. అక్బర్ సలీమ్ కు పరిపాలనలో మంచి శిక్షణ ఇప్పించి, 10,000 గుర్రాల మనసబ్ దార్ హోదా లో నియమించారు. యుద్ధతంత్రంలో అనుభవం గడించడానికి సలీమ్ ను అనేక దండయాత్రలు చేయుటకు అక్బర్ ప్రోత్సహించాడు. క్రీ.శ 1581 లో కాబుల్ దండయాత్రను సలీమ్ స్వయంగా పర్యవేక్షించాడు. అజ్మీర్, అలహాబాద్ లో గవర్నర్ గా పని చేసి పాలనా నైపుణ్యాలను సంపాదించాడు.

సలీమ్ దురలవాట్లకు గురై విశృంఖల జీవితాన్ని ప్రారంభించాడు. తన తండ్రి నే ధిక్కరించి క్రీ.శ. 1599–1603 మధ్య కాలంలో తిరుగుబాట్లు చేసాడు. క్రీ.శ 1602 లో బెంగాల్ గవర్నర్ గా ఉన్న జహంగీర్ అక్బర్ తరుపున రాయబారిగా వచ్చిన అక్బర్ సన్నిహితుడైన అబుల్ ఫజల్ ను హత్య చేయించాడు. దీనితో సలీమ్ పై –విరక్తి చెందిన అక్బర్ తన మనుమడైన ఖుస్రూ ను చక్రవర్తి గా ప్రకటించడానికి సిద్ధ పడ్డాడు. విధిలేని పరిస్థితుల్లో సలీం తన తండ్రికి లొంగి పోయాడు. అక్బర్ తన సహజ ఉదార స్వభావంతో కుమారుని క్షమించి, తన వారసుడుగా ప్రకటించాడు. అక్బర్ మరణానంతరం క్రీ.శ 1605 లో సలీమ్ "నూరుద్దీన్ మహమ్మద్ జహంగీర్ పాదుషా ఘాజీ అనే బిరుదుతో సింహాసన మధిష్టించాడు. నూరుద్దీన్ అంటే ఇస్లాం మతానికి వెలుగు' అనీ, జహంగీర్ అంటే 'ప్రపంచాన్ని జయించిన వాడు అని అర్థం. జహంగీర్ పట్టభిషేకోత్సవాలు ఎంతో ఘనంగా కొన్ని నెలలు పాటు జరిగాయి.

## 14.2 జహంగీర్ పాలనా సంస్కరణలు

సింహాసనం అధిష్టించిన వెంటనే జహంగీర్ ప్రజలకు ఉదారమైన, న్యాయబద్ధమైన పన్నెండు రాజశాసనాలను జారీ చేసాడు. వాటిలో, అంగ విచ్ఛేదనం వంటి కఠిన శిక్షలను రద్దుపరచడం, ప్రజలకు భారంగా వున్న టంఘా, మీర్ బహ్రాల వంటి పన్నులను రద్దు చేయడం, ప్రత్యేక దినాలలో జంతువధను నిషేదించడం జరిగింది. సరాయిలు, మసీదులు, ఆసుపత్రుల నిర్మాణం కూడా జరిగింది. ప్రజలకు సత్వర న్యాయం చేకూర్చేందుకు జహంగీర్ యమునా నది ఒడ్డున ఉన్న ఆగ్రా కోటలో న్యాయగంటను ఏర్పాటు చేసారు. ఏ పౌరుడైనా ఆ గంట మ్రోగించినచో రాజదర్శనానికి వీలు కలిగేది. ఈ సంస్కరణలు అక్బర్ అనుసరించిన ఉదారవాదాన్ని కొనసాగించాలనే ఆకాంక్షతో ఏర్పాటు చేసినా, ఆచరణలో ఇవి నిష్క్రియాత్మకంగా మిగిలిపోయాయి.

## 14.3 ఖుస్రూ తిరుగుబాటు

జహంగీర్ సింహాసనాన్ని అధిష్టించిన కొద్ది కాలానికే అతడి కుమారుడు ఖుస్రూ తిరుగుబాటు చేసాడు. ఖుస్రూ తల్లి మన్ బాయి జహంగీర్ కు మొదటి భార్య. ఖుస్రూ, అబుల్ ఫజల్ దగ్గర, శివదత్తుడనే హిందూ సిద్ధాంతి దగ్గర శిష్యుడిగా చేరి పాండిత్యంను సంపాదించాడు. ఇతడు వివేకము, సంస్కారం, విశాల భావాలను అలవర్చుకొని రాజ్యంలోని ప్రజలకు, అక్బర్ చక్రవర్తికి ప్రీతి పాత్రుడై ఉండేవాడు. అయితే జహంగీర్ కు తన

కుమారుడు ఖుస్రూపై అనేక అనుమానాలు, అపోహలు ఏర్పడ్డాయి. దీంతో ఖుస్రూ కదలికలపై గూఢచారులను సైతం నియమించాడు. అయినా ఖుస్రూ తన మేనమామ మాన్ సింగ్ ప్రోత్సాహంతో తండ్రి పై తిరుగు బాటును లేవదీసాడు. జహంగీర్ తన కుమారుడైన ఖుస్రూ తిరుగు బాటును అణచి, ఆగ్రా కోటలో బంధించాడు. కానీ ఆగ్రా కోట నుంచి తప్పించుకొని పంజాబు. పారిపోయి సిక్కు గురువు అర్జున్ సింగ్ సహాయం అర్థించాడు. అర్జున్ సింగ్ ఖుస్రూను ప్రోత్సహించి, జహంగీర్ పై తిరుగుబాటుకు ధన సహాయం అందించాడు. పన్నెండు వేల సైన్యాన్ని సమకూర్చుకొని ఖుస్రూ లాహోర్ పై దాడి చేసాడు. దీంతో జహంగీర్ స్వయంగా సైన్యానికి ఆధిపత్యం వహించి ఖుస్రూ ను ఓడించి, తిరిగి ఆగ్రా కోటలో కుమారుణ్ణి బంధించాడు. ఖుస్రూ కు సహాయం చేసిన సిక్కు గురువు అర్జున్ సింగ్ ను ఉరితీయించాడు. దీంతో సిక్కులకు, మొఘల్ కు మధ్య శత్రుత్వానికి బీజాలు పడ్డాయి. ఖుస్రూ ఆగ్రా కోటలో తన తమ్ముడైన యువరాజు ఖుర్రం ఆధీనంలో చేరగా, అతనిచే హత్య గావించ బడ్డాడు. ఈ హత్యలో నూర్జహాన్ పాత్ర కూడా వుంది.

## 14.4 జహంగీర్ సైనికచర్యలు

జహంగీర్ జరిపిన మొట్టమొదటి సైనిక దండయాత్ర మేవాడ్ ఆక్రమణ. మేవాడ్ పాలకుడు రాణా అమర సింహుడు జహంగీర్ సార్వభౌమత్వాన్ని ప్రశ్నించాడు. రాణా అమరసింహుడు తండ్రి ప్రసిద్ధి చెందిన మేవార్ రాజు రాణా ప్రతాప్. మొఘల్ సైన్యాలు మేవాడ్ను స్వాధీన పరచుకొనుటకు మొఘల్ సైన్యాలు పలుమార్లు దండయాత్రను జరిపాయి. కానీ అవి విఫలమయ్యాయి. చివరకు యువరాజు ఖుర్రం నాయకత్వంలో క్రీ.శ 1613 లో మేవాడ్ పై దండయాత్ర కొనసాగించగా, విజయం మొఘల్ సైన్యంకే వరించింది. మేవాడ్ రాజపుత్రులు విరోచితంగా పోరాటం చేసారు. కానీ నిత్యావసర వస్తువులు. అందకుండా మొఘల్ సైన్యం మేవాడ్ను దిగ్బంధం చేసింది. ఈ చర్యల వలన గత్యంతరం లేని అమరసింహుడును మొఘల్లతో సంధి కుదుర్చుకొన్నాడు. ఈ సంధి ప్రకారం మొఘల్ సార్వభౌమత్వాన్ని మేవాడ్ పాలకుడు, అమరసింహుడు అంగీకరించాడు. అయితే జహంగీర్ అమర్ సింహుడును మిక్కిలి గౌరవించి, తిరిగి మేవాడ్ ను అమర్ సింహుడుకు అప్పగించాడు. అమర్ సింహుడు కుమారుడు కరణ్ సింహుడు కు మొఘల్ సైన్యంలో ఉన్నత పదవి (మన్సబ్) ఇవ్వబడింది. అంతేకాక, రాణా అమర్ సింహుడు, కరణ్ సింహుల నిలవెత్తు విగ్రహాలను ఆగ్రాలోని దక్షిణ గవాక్షం క్రింద ప్రతిష్ఠించి, వారిని గౌరవించాడు. ఈ పరిణామాలతో మొఘల్, రాజపుత్రుల మధ్యగల చిరకాల వైరానికి తెరదించినట్లయింది. యువరాజు ఖుర్రం సాధించిన ఈ విజయాలతో తృప్తి పడ్డ జహంగీర్, అతడికి షాజహాన్ అనే బిరుదును ప్రదానం చేసాడు.

కాంగ్రా దుర్గ ఆక్రమణ జహంగీర్ సాధించిన మరొక సైనిక విజయం. తన తండ్రి అక్బర్ సహితం కాంగ్రా ను ఆక్రమించలేకపోయాడు. కాంగ్రా పంజాబులోని పర్వత శ్రేణుల మధ్య నిర్మించిన దుర్భేధ్యమైన దుర్గం. జహంగీర్ దానిపై జరిపిన తొలి దాడులు విఫలమయ్యాయి. కానీ షాజహాన్ క్రీ.శ.1620 లో కాంగ్రా ను ఆక్రమించగలిగాడు.

జహంగీర్ తన తండ్రి అక్బర్ మార్గంలో దక్కన్ రాజ్యాలను మొఘల్ సామ్రాజ్యంలో విలీనం చేయడానికి నిశ్చయించుకొన్నాడు. సమకాలీన దక్కన్ రాజకీయాలలో అహమ్మద్ నగర్ పెద్ద పాత్రను పోషిస్తుంది. అహమ్మద్

నగర్ రాజ్యపాలకుడు, మంత్రి అయిన మాలిక్ అంబర్ కు మంచి పాలనా దక్షుడు అనే పేరువున్నది. దక్కన్ లో మొఘల్ వైస్రాయ్ ఖాన్–ఎ–ఖానన్ బీజాపూర్, అహమ్మద్ నగర్, గోల్కొండ ల పైకి సైన్యాన్ని ఓడించాడు. కానీమాలిక్ అంబర్ మొఘల్ ల పై తన ప్రతిఘటనను మాత్రం ఆపలేదు.

ఖాన్– ఎ– ఖానన్ సాధించిన ఈ విజయాన్ని సుస్థిరం చేయడానికి జహంగీర్, రాకుమారుడైన ఖుర్రం నేతృత్వంలో పెద్ద సైన్యాన్ని దక్కన్ ప్రాంతానికి క్రీ.శ 1618 లో పంపించాడు. మొఘల్ సైన్యంతో ముప్పు తప్పదని గ్రహించిన అంబర్ లొంగిపోయాడు. యుద్ధం ముగిసి సంధి కుదిరిన తర్వాత జహంగీర్ దక్కనులో మొఘల్ సామ్రాజ్యాన్ని విస్తరించడానికి ప్రయత్నించలేదు.

జహంగీర్ సైనికంగా పరాజయాలను కూడా చవిచూసాడు. అక్బర్ కాలంలో కాందహార్‌ను మొఘల్ సైన్యం జయించినా, పర్షియా రాజు గుషీప్ అబ్బాస్ కాందహార్‌పై మెరుపు దాడి చేసి స్వాధీనపరుచుకొన్నాడు. కాందహార్ ను తిరిగి స్వాధీన పరచుకోవడానికి జహంగీర్ అనేక ప్రయత్నాలు చేసాడు. యువరాజు ఖుర్రం ను కాందహార్ ను పునరాక్రమించమని ఆజ్ఞాపించగా, అతను తండ్రి ఆజ్ఞలను పాటించలేదు. కారణం ఈ ఆక్రమణకు పంపడంలో కుట్ర ఉన్నదని, తాను రాజధానిలో లేని సమయంలో తన అల్లుడైన షహ్రియార్ ను సింహాసనం అధిష్టింప జేయాలని నూర్జహాన్ కుతంత్రం పన్నుతున్నదని ఖుర్రం భావించాడు. తత్ఫలితంగా కాందహార్ మొఘల్ సామ్రాజ్యం నుంచి విడిపోయింది.

## 14.5 ఐరోపా వారితో జహంగీర్ సంబంధాలు

మొదట జహంగీర్ పోర్చుగీసు వారితో సత్సంబంధాలు, పలుకుబడి వుండేవి. పోర్చుగీసువారి వక్ర బుద్ధి, సముద్రపు దొంగతనం వలన వారు జహంగీర్ అనుగ్రహాన్ని పోగొట్టు కొన్నారు.

ఇంగ్లీష్ వారు తొలిసారిగా జహంగీర్ కాలంలో మొఘల్ దర్బారులో కాలుపెట్టారు. ఇంగ్లాండ్ రాజు మొదటి జేమ్స్ వ్యాపార రాయితీలు కోరుతూ క్రీ.శ 1608 విలియం కెప్టెన్ హకిన్స్ ను జహంగీర్ వద్దకు రాయబారం పంపించాడు. కానీ అప్పటికే భారతదేశంలోకి అడుగుపెట్టిన పోర్చుగీసు వారి కుతంత్రాల వల్ల వ్యాపార రాయితీలు సంపాదించలేక పోయాడు. క్రీ.శ 1611 తిరిగి ఇంగ్లాండ్ రాజు మొదటి జేమ్స్, జహంగీర్ దర్బారుకు థామస్‌రో ను పంపించాడు. తన వాక్చాతుర్యంతో జహంగీర్‌ను మెప్పించి, సూరత్ లో ఇంగ్లీష్ వారి ఫ్యాక్టరీ నిర్మాణానికి థామస్ రో అనుమతి సంపాదించాడు. జహాంగీర్ పాలనా కాలాన్ని అప్పటి పరిస్థితులను విలియం హకిన్స్, ఫర్ థామస్ రో స్పష్టంగా వివరించారు.

## 14.6 జహంగీర్ వ్యక్తిత్వం

జహంగీర్ బహుముఖ ప్రజ్ఞాశాలి, మరియు పండితుడు. అలాగే గొప్ప కళా ప్రియుడు. అతనికి చరిత్ర, భూగోళశాస్త్రం, ప్రకృతిశాస్త్రం, చిత్రలేఖనం, వాస్తు శాస్త్రంలో మంచి ప్రావీణ్యం కలదు. "తుజకీ–ఇ జహంగీర్" అనే అతని స్వీయ జీవిత చరిత్ర, అతని పాలన గురించి, అద్భుతమైన అతని సజీవ వ్యక్తిత్వమును తెలియజేస్తుంది. ఈగ్రంథం ద్వారా జహంగీర్ పరస్పర విరుద్ధ భావాలతో కూడిన వ్యక్తిత్వం కలవాడని తెలుస్తుంది. జహంగీర్ సౌందర్యారాధకుడు. అతనికి తోటలంటే ఇష్టం. అతడు శ్రీ నగర్ వద్దగల 'షాలిమార్'', "నిషాత్' తోటలను

ఏర్పరచాడు. సికింద్ర వద్దగల అక్బర్ సమాధి, ఆగ్రా వద్దగల ఇతిమౌద్దౌలా సమాధి, లాహెూర్ లోని గొప్పమసీదు అతడు నిర్మించిన కట్టడాలలో చెప్పుకోదగ్గవి. మొఘల్ చరిత్రలో ఒక ప్రత్యేక స్థానాన్ని పొందిన జహంగీర్ క్రీ.శ 1617 లో లాహెూర్ – కాశ్మీర్ లకు మధ్యలో వున్న ''జారీరా' అనే చోట ఉబ్బసం వ్యాధికి గుర్తై, అనారోగ్యంతో మరణించాడు.

## 14.7 నూర్జహాన్ – బాల్యము, జహంగీర్ తో వివాహము

నూర్జహాన్ తొలి పేరు మెహరున్నీసా. ఆమె తండ్రి ఘియాస్ బేగ్, తల్లి ఆస్మత్ బేగం. ఘియాస్ బేగ్ పర్షియా దేశానికి చెందిన ఖొరసాన్ వాస్తవ్యుడు. ఉపాధి కోసం భారత దేశం వచ్చి అక్బర్ ఆస్థానంలో స్థానం సంపాదించి, కాబుల్ సుబాకు దివాన్ అయ్యాడు. మొహరున్నీసా సోదరుడు అసఫ్ ఖాన్ కూడా విద్యావంతుడు, సమర్థుడు. అతడు ఖాన్–ఎ– సమన్‌గా నియమితుడయ్యాడు. మెహరున్నీసా అందగత్తె. ఆమె రూప లావణ్యాలకు ముగ్ధుడైన సలీమ్, ఆమెను వివాహం చేసుకోవలెనని అభిప్రాయపడగా, తండ్రి అక్బర్ అంగీకరించక షేక్ ఆఫ్ఘన్ అనే ఇరానీతో వివాహం జరిపించి, ఆ దంపతులను దూరంగా వున్న బెంగాల్లోని బద్యాన్ కు పంపించాడని కొందరు చరిత్ర కారుల అభిప్రాయం. సలీమ్, జహంగీర్ గా సింహాసనం అధిష్టించిన తరువాత షేర్ ఆఫ్ఘన్‌ని వధించి, మెహరున్నీసాను తన రాజధానికి పిలిపించుకొని క్రీ.శ.1611 లో ఆమెను వివాహమాడాడు. ఆ వివాహకాలం నాటికి ఆమె వయస్సు ముప్పైమూడు సంవత్సరాలు. యుక్త వయస్సు వచ్చిన లాడ్లీ బేగం అనే కుమార్తె కూడా వుండేది. జహంగీర్ తో వివాహం తరువాత మెహరున్నీసా పేరును 'నూర్జహాన్" అని పిలువడమైనది. నూర్జహాన్ అనగా 'ప్రపంచ వెలుగు' అని అర్థం. నూర్జహాన్ గానే ఆమె మొఘల్ చరిత్రలో ప్రసిద్ధికెక్కింది.

## 14.8 నూర్జహాన్ పాలన

నూర్జహాన్ తో వివాహమైన తరువాత జహంగీర్ క్రియాశీల రాజకీయాల నుంచి తప్పుకొని ప్రభుత్వ పాలన ను ఆమెకు అప్పగించాడు. నూర్జహాన్ తన అధికారాన్ని పటిష్టం చేసుకోవడానికి అనేక చర్యలు తీసుకొంది. నాణేల మీద జహంగీర్ తో పాటు తన పేరును కూడా ముద్రించుకొంది. తన బంధువులకు, అశ్రితులకు ఉన్నత పదవులిచ్చి వారితో ఒక వర్గాన్ని ఏర్పరచుకొన్నది. ఈ వర్గాన్ని " నూర్జహాన్‌ఝుంటా' గా వ్యవహరిస్తారు. ఈ వర్గంలో మొదటివాడు, నూర్జహాన్ తండ్రి ఘియాస్ బేగ్. ఇతడు వజీర్ గా నియమితుడయ్యాడు. ఇతడు ఉన్నతోద్యోగుల్లో ప్రసిద్దుడు. ఇతనికి "ఇదమౌద్దౌలా" అనే బిరుదు ఉన్నది. ఈ వర్గ సభ్యులలో రెండవవాడు అసిఫ్ ఖాన్. ఇతడు నూర్జహాన్ సోదరుడు, గొప్ప ఆర్థికవేత్త, మేధావి, యోధుడు. నూర్జహాన్ చాకచక్యంతో ఆసఫ్ ఖాన్ కూతురు 'అర్జుమం బేగం' ను ఖుర్రం రాకుమారునికిచ్చి వివాహం జరిపించింది. అందువల్ల నూర్జహాన్ సోదరుడు అసిఫ్ ఖాన్ రాజకుటుంబంలో ప్రత్యేక స్థానాన్ని పొందాడు. నూర్జహాన్ ముఠాలో ప్రధాన సలహాదారు నూర్జహాన్ తల్లి అస్మత్ బేగం. రాజకీయ చతురత కలిగిన మహిళగా నూర్జహాన్‌ను సామరస్య ధోరణిలో వుంచేతల్లిగా ప్రత్యేక స్థానం సంపాదించు కొన్నది. నూర్జహాన్ ముఠాలోని మరో ముఖ్య వ్యక్తి ఖుర్రం యువరాజు. ఇతడు జహంగీర్ కుమారుడు, వీరుడు, యుక్తి, చాతుర్యం, యుద్ధ తంత్రంలో సాటిలేని వాడుగా కీర్తింపబడ్డాడు. ఖుర్రం సాయంతో శక్తిమంతులైన జాగీర్లను అదుపులో పెట్టాలని నూర్జహాన్ ఆశిస్తుంది.

మొదట్లో ఈ ముఠాలోని సభ్యులంతా ఏకాభిప్రాయంతో వ్యవహరించేవారు. కొంతకాలం తరువాత విభేదాలు ఏర్పడ్డాయి. ఈ వర్గముఠాలో యువరాజు ఖుర్రం ప్రాధాన్యతను తగ్గించడానికి జహంగీర్ మరో కుమారుడైన 'షహ్రియర్' ను చేర్చుకొని, నూర్జహాన్ కూతురు లాడ్లీ బేగం ను ఇచ్చి వివాహం జరిపించారు. జహంగీర్ అనంతరం షహ్రియార్‌ను సింహాసనం అధిష్టింప జేయడమే ఈ చర్యలోని నూర్జహాన్ ఆంతర్యం.

ఖుర్రంను కేంద్ర రాజకీయాల నుండి తప్పించి, కాందహార్‌కు పంపించడానికి నూర్జహాన్ ప్రయత్నించింది. ఇది ఖుర్రం తిరుగుబాటుకు దారి తీసింది. ఈ తిరుగుబాటును జహంగీర్ మహాబత్ ఖాన్ సహాయంతో అణిచి వేయడం జరిగింది. ఖుర్రంపై సాధించిన విజయం వలన మహాబత్ ఖాన్ కీర్తి ప్రతిష్టలు ఇనుమడించాయి. మహబత్ ఖాన్ పై నూర్జహాన్ అసూయ, ద్వేషాలను పెంచుకొని, ఇతన్ని దక్కను నుంచి బెంగాలు కు బదిలీ చేయించింది. ఇది పసిగట్టిన మహాబత్ ఖాన్ క్రీ.శ.1626 లో జహంగీర్ పై తిరుగుబాటు చేసి, జహంగీర్‌ను, నూర్జహాన్లను, బందీలుగా చేసి నిర్బంధించారు. మహాబత్ ఖాన్ సుమారు మూడు నెలలకు పైగా పరిపాలన చేసాడు. దీనినే 'శతదిన పాలన' అని అంటారు. కానీ నూర్జహాన్ మాయోపాయం తో ఖైదు నుంచి జహంగీర్ తో పాటు తప్పించుకొని బైటపడింది. దీనితో ధైర్యం చెదిరిన మహాబత్ ఖాన్ దక్కన్ కు పారిపోయి ఖుర్రం తో చేతులు కలిపాడు. వారసత్వ పోరులో ఖుర్రం శత్రువులందర్నీ ఓడించి, క్రీ.శ. 1628 లో జహంగీర్ మరణానంతరం షాజహాన్ అనే పేరుతో సింహాసనం అధిష్టించాడు. దీనితో నూర్జహాన్ రాజకీయాల నుంచి పూర్తిగా నిష్క్రమించింది. చివరి రోజుల్లో దైవచింతనలో గడిపి క్రీ.శ.1645 లో మరణించింది.

## 14.9 సారాంశము

జహంగీర్ తండ్రి అడుగుజాడల్లో అక్బర్‌లాగా విశాల హృదయంతో పరిపాలనను, మత విధానాన్ని అనుసరించాడు. ఆర్థికాభివృద్ధిని కాంక్షించి, వ్యాపార, వాణిజ్యాలను విస్తరించాలనే తలంపుతో ఐరోపా వారికి భారతదేశంలో వ్యాపార అనుమతిని ఇచ్చి ప్రోత్సాహకాలను అందించాడు. జహంగీర్ చిత్రలేఖనం విభిన్నమైన, లక్షణాలను కలిగివుండేది.

మొఘల్ కాలంలో నూర్జహాన్ చిరస్మణీయం. ఒక మహిళగా రాజకీయాల అవగాహన పాలనను కేంద్రీకరించడం గొప్ప విషయం. నూర్జహాన్ నిర్మించిన కట్టడాలలో తన తండ్రి అయిన ఇతిమౌద్దౌలా సమాధి భారతీయ వాస్తు, కళా రంగాలలో విశిష్ఠ ప్రాధాన్యతను పొందినది.

## 14.10 మాదిరి ప్రశ్నలకు సంక్షిప్త సమాధానములు వ్రాయుము?

1. ఖుస్రూ తిరుగుబాటును పేర్కొనుము?
2. నూర్జహాన్ ఝుంటా గురించి వ్రాయుము?
3. ఖుస్రూ తిరుగుబాటు
4. నూర్జహాన్ పాలనను విశదీకరించండి?

## III ఈక్రింది ఖాళీలను పూరింపుము ?

1.జహంగీర్ అసలు పేరు...............
2. జహంగీర్ .................. గ్రంథాన్ని రచించెను
3.జహంగీర్, మెహరున్నీసాకు ...................అనే బిరుదు ఇచ్చెను
4. జహంగీర్‌పై తిరుగుబాటు చేసిన దక్కన్ పాలకుడు...............
5. జహంగీర్ ఉరిశిక్ష విధించిన సిక్కు గురువు....................
6. నూర్జహాన్ ముఠాలో ప్రధాన సలహాదారు.......................
7. జహంగీర్ ఆస్థానాన్ని సందర్శించిన ఇంగ్లీష్ వర్తకుడు.....................

## IV బహుళైచ్ఛిక సమాధాన ప్రశ్నలు

1. జహంగీర్ జరిపిన మొదటి సైనికదాడి

A) మేవాడ్ B) గ్వాలియర్ C) లాహోర్ D) కాంగ్రా

2. క్రింది వారిలో జహంగీర్ కాలంనాటి మేవాడ్ పాలకుడు

A) మాలిక్ అంబర్ B) రాణా అమరసింహ
C) రాణా వీరప్రతాప్ D) రాజా విక్రమార్క

3.క్రిందివారిలో నూర్జహాన్ వర్గం కానివారు ఎవరు?

A) అసిఫ్‌ఖాన్ B) ఘియాస్‌బేగ్ C) ఖుర్రం D)మాలిక్ అంబర్

4. నూర్జహాన్ అనగా

A) దేశానికి వెలుగు B) ప్రపంచానికి వెలుగు
C) కోటకు వెలుగు D) కుటుంబానికి వెలుగు

**V. జతపరుచుము**

| | | |
|---|---|---|
| 1) ఖుర్రం | (   ) | A) మెహరున్నీసా |
| 2) నూర్జహాన్ | (   ) | B) షాజహాన్ |
| 3) సలీమ్ | (   ) | C) ఇస్లాం మతానికి వెలుగు |
| 4) నూరుద్దీన్ | (   ) | D) జహంగీర్ |
| 5) లాడ్లీబేగం | (   ) | E) షహ్రియార్ |

## 14.9 ఉపయుక్త గ్రంథాలు :


1. Srivatsava, A.L : Mughal Empire
2. ఝున్సీ లక్ష్మీ, పాటిబండ వైదేహి, అల్లాడి : భారతదేశ చరిత్ర, సంస్కృతి ద్వితీయ భాగం, తెలుగు అకాడమి ప్రచురణ
3. Beni Prasad : History of Jahangir
4. Majumdar, R.C. : Advanced History of India
5. Iswari Prasad : A Short History of Muslim rule in India


డా. జి. సురేంద్ర

**పాఠము - 14**

## షాజహాన్- మొఘల్ స్వర్ణయుగం


**15.0 పరిచయం**

**15.1 షాజహాన్ తొలి జీవిత విశేషాలు**

**15.2 సింహాసన మధిష్టించుట**

**15.3 షాజహాన్ పరిపాలన - దండయాత్రలు**

**15.4 షాజహాన్ పాలనా కాలం- మొఘల్ స్వర్ణయుగం.**

**15.5 సారాంశం**

**15.6 మాదిరి ప్రశ్నలు**

**15.7 ఉపయుక్త గ్రంథాలు**


## షాజహాన్- మొఘల్ స్వర్ణయుగము

### 15.0 పరిచయం

మొఘల్ వంశ చక్రవర్తులలో షాజహాన్ పాలించిన కాలానికి స్వర్ణయుగము అనిపేరు. ఈకాలంలో దేశం రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక రంగాలలో పురోభివృద్ధి సాధించింది. జహంగీర్ మరణానంతరం షాజహాన్ తన సోదరులను వధించి, క్రీ.శ. 1628 లో మొఘల్ సింహాసనాన్ని అధిష్టించాడు. ఇతడి అసలుపేరు ఖుర్రం. జహంగీర్ కాలంలో దక్కన్ రాష్ట్ర పాలకుడిగా ఉండి, పాలనానుభవం సంపాదించు కొన్నాడు. అనేక తిరుగుబాట్లను అణచివేసి మొఘల్ సామ్రాజ్యాన్ని సుస్థిరం చేసుకొన్నాడు. అయితే ఇతడు అనుసరించిన మధ్య ఆసియా విధానం వలన మొఘల్ సైనిక బలహీనత బయటపడింది. షాజహాన్ పాలనా కాలంలో మొఘల్ సామ్రాజ్యం సుభిక్షంగా ఉంది. సాహితీరంగంలో షాజహాన్ పాలనను ఇంగ్లాడ్ కు చెందిన ఎలిజబెత్ యుగంతో పోలుస్తారు. షాజహాన్ హిందూ-ముస్లిం. కవులను సమానంగా ఆదరించాడు. షాజహాన్ గొప్ప భవన నిర్మాత. ఈ విషయంలో ఇతడిపాలన కాలాన్ని రోమన్ చక్రవర్తి అగస్టస్ కాలంతో పోల్చవచ్చును. అయినా ఇతడి పాలనా కాలంలో దక్కన్, గుజరాత్‌లలో కరువు సంభవించి అనేక మంది ప్రజల ప్రాణాలను బలిగొంది. షాజహాన్ హిందువులపై అక్బర్ తొలగించిన యాతా పన్నును తిరిగి విధించాడు.

### 15.1 షాజహాన్ తొలి జీవిత విశేషాలు

జహంగీర్ మూడో కుమారుడైన యువరాజు "ఖుర్రం"క్రీ.శ 1592 లో లాహోర్ లో జన్మించాడు. ఇతని తల్లి ఉదయ్ సింగ్ సమార్తె అయిన జోద్ బాయి. ఈమెకు జగత్ గోసైన్, మన్మతీ అనే పేర్లు కూడా కలవు. ఖుర్రం జననం మొఘల్ చక్రవర్తి అయిన అక్బర్‌కు ఎంతో సంతోషాన్ని కలిగించిందనీ మనుమడికి 'ఖుర్రం' అని పేరు పెట్టారు. ఖుర్రం అనగా సంతోషం అని అర్థం. ఖుర్రం విద్యాభ్యాసమును అకరే స్వయంగా పర్యవేక్షించేవాడు.

భూగోళ శాస్త్రాన్ని వైద్యశాస్త్రాన్ని భాషా శాస్త్రాన్ని అభ్యసించాడు. మురాద్ జునానీ, రాజా శాలివాహన అనే వారి పర్యవేక్షణలో సైనిక శిక్షణను పొందాడు. షాజహాన్ విద్యాభ్యాసం చేసేరోజులలోనే సామ్రాజ్య వ్యవ్యవహారాలలో కూడా తర్ఫీదు పొందాడు.

క్రీ.శ 1622 లో జహంగీర్ 'ఖుర్రం' కు 'షాజహాన్' అను బిరుదును ప్రదానం చేసాడు. క్రీ.శ 1627 లో జహంగీర్ మరణించే నాటికి షాజహాన్ దక్కన్ సుబేదార్‌గా ఉన్నాడు.

## 15.2. సింహాసనమధిష్టించుట

జహరగీర్ మరణించే నాటికి అతని కుమారులు, ఖుర్రం, షహ్రియర్ సింహాసనంను అధిష్టించుటకు పోటీలో వున్నారు. వీరిలో షహ్రియర్ నూర్జహాన్ అల్లుడు. ఖుర్రం నూర్జహాన్ సోదరుడైన అసఫ్‌ఖాన్ కూతురు అర్జుమద్ బేగం ను వివాహమాడాడు. జహంగీర్ మరణించేనాటికి ఖుర్రం దక్కన్‌లో రాష్ట్రపాలకుడిగా వుండినాడు. షహ్రియార్‌లాహెూర్ లో తనకు తాను చక్రవర్తిగా ప్రకటించుకొన్నాడు. తన అల్లుడు రాజ్యా సింహాసనాన్ని అధిష్టించవలెనని భావించిన అసఫ్ జా దక్కన్‌కు ఒక వార్తాహరుణ్ణి పంపినాడు. చక్రవర్తిగా ప్రకటించుకొన్న షహ్రియార్ ను షాజహాన్ యుద్ధంలో ఓడించి, అంధుని చేసి చెరసాలలో బంధించాడు. క్రీ.శ1628 లో ఖుర్రం 'అబ్దుల్ ముజఫర్ షహబుద్దీన్ మహమ్మద్ సాహిభి ఖురాన్‌పాని షాజహాన్ పాద్‌షా ఘాజీ' అనే బిరుదుతో ఆగ్రాలో మొగల్ 'సింహాసనాన్ని అధిష్టించి, పట్టాభిషేకం చేసుకొని రాజ్యాధికారం స్వీకరించాడు. ఈ పట్టాభిషేకోత్సవాలకు గానూ కోటి అరవై లక్షల రూపాయిలు ధనం ఖర్చయ్యాయని ఆనాటి సమకాలీన గ్రంథాలు వెలిబుచ్చాయి. షాజహాన్ రాజ్యాధికారాన్ని స్వీకరించిన పిమ్మట నూర్జహాన్ తన రాజకీయ జీవితం ను ముగించుకొని దైవ ప్రార్ధనలతో తన శేష జీవితాన్ని షాజహాన్ ఇచ్చిన మనోవర్తి ద్వారా జీవించసాగింది.

## 15.3. షాజహాన్ పరిపాలన- దండయాత్రలు

షాజహాన్ పాలనాధికారాలు స్వీకరించిన వెంటనే తన మామగారైన అసఫ్ జాను వజీర్ గా నియమించాడు. ఇతని మున్‌సబ్‌ను 8,000 జాగీర్ 800 సవార్ కు పెంచాడు. అలాగే తన అనుచరుడైన మొహబ్బత్ ఖాన్ 7,000 జాత్, 7.000 సవార్ లకు మనసబ్‌దార్ గా చేసాడు. తనను వ్యతిరేకించిన వారందర్నీ తొలగించి, తనకు నమ్మకస్తులైన వారిని పాలనా అధిపతులుగా నియమించాడు.

షాజహాన్ పాలనా కాలంలో జరిగిన తిరుగుబాట్లలో ప్రధానమైంది ఖాన్ జహాన్ లోడి తిరుగుబాటు. ఇతడు దక్కన్ రాష్ట్ర పాలకుడు. ఖాన్ జహాన్ లోడిని అణచడానికి మహబత్ ఖాన్ ను పంపించాడు. ఖాన్ జహన్ లోడి అహ్మద్ నగర్ పాలకుడైన నిజాంషా తో చేతులు కలిపాడు. దాంతో షాజహాన్ స్వయంగా సైన్యాధిపత్యం వహించి ఖాన్ జహన్ ను కాలంజర్ వద్ద ఎదుర్కొని వధించాడు.

పోర్చుగీసువారు బెంగాల్ లోని హుగ్లీవద్ద తమ స్థావరాలను ఏర్పరుచుకొని వ్యాపారం చేస్తుండేవారు. దానితో తృప్తిపడక భారతీయులపై దురాగతాలకు పాల్పడేవారు. భారతీయులను బలవంతంగా తీసుకెళ్ళి విదేశాలలో బానిసలుగా విక్రయించడం మొదలుపెట్టారు. అంతేగాక బలవంతంగా మత మార్పిడికి దిగారు. ఒకసారి వారు పట్టపురాణి ముంతాజ్ మహల్ సహాయకురాళ్ళను బంధించారు. దాంతో షాజహాన్ బెంగాల్ గవర్నర్ ఖాసిం ఖాన్ నాయకత్వంలో సైన్యాన్ని పంపి పోర్చుగీస్ స్థానరాలను ముట్టడించాడు. పోర్చుగీస్ వారు క్షమాపణ కోరగా,

అతడు వారిని క్షమించి వదిలివేశాడు.

షాజహాన్ తన దృష్టిని దక్కన్ వ్యవహారాల వైపు మళ్ళించాడు. అహ్మద్‌నగర్ సుల్తానైన నిజాంషా, ఖాన్ జహన్ లోడికి సహాయం చేసాడని, ఆ కారణంగా అహమ్మద్ నగర్ పై యుద్ధం ప్రకటింపబడి దానిని మొఘల్ సామ్రాజ్యంలో విలీనం చేసారు. అహమ్మద్ నగర్ ను గెలిచిన తర్వాత షాజహాన్ తన దృష్టిని షియా ముస్లిం రాజ్యాలైన బీజాపూర్, గోల్కొండల వైపు మరల్చాడు. ఆరాజ్యాలను తన సార్వభౌమత్వాన్ని అంగీకరించి కప్పం చెల్లించవలసిందిగా ఆజ్ఞాపించాడు. గోల్కొండ లొంగిపోయి షాజహాన్‌కు కప్పం చెల్లించడానికి అంగీకరించింది. బీజాపూర్ పాలకుడు ఆదిల్షా మొఘల్ సార్వభౌమత్వానికి కప్పం చెల్లించుటకు అంగీకరించలేదు. దానితో మొఘల్ సేనలు బీజాపూర్ రాజ్యాన్ని కొల్లగొట్టాయి. క్రీ.శ. 1636 లో స్వయంగా షాజహాన్ బీజాపూర్ పై దండెత్తి అదిల్‌షా ను ఓడించాడు. తన కుమారుడైన ఔరంగజేబ్ ను దక్కన్‌లో మొఘల్ రాజు ప్రతినిధిగా నియమించాడు.

తన పూర్వీకులకు చెందిన మధ్య ఆసియాలోని బదాక్షన్ పర్వతప్రాంతం, హిందూకుష్ పర్వతాలకు, ఆక్సస్ నదికి మధ్యన ఉన్న బల్ఖ్ రాష్ట్రం మీద సంపూర్ణాధికారం వహించాలని తెవ్రమైన కోరిక షాజహాన్ కు వుండేది. అలాగే తన తండ్రి జహంగీర్ కోల్పోయిన కాందహార్ ను ఆక్రమించాలనే ఉద్దేశంతో, దానిపై దండయాత్రలు కొనసాగించాడు. కానీ షాజహాన్ కోరిక నెరవేరలేదు. కానీ ఈ దండయాత్రల వలన మొఘల్ సామ్రాజ్యం ఆర్థికంగా, సైనికపరంగా తీవ్రంగా నష్టపోయింది.

## 15.4 షాజహాన్ పాలనా కాలం – మొఘల్ స్వర్ణ యుగం

ఉత్తర భారతదేశంలో గుప్తుల స్వర్ణయుగం తర్వాత మొఘల్ పాలనను సాంస్కృతిక స్వర్ణయుగం గా పేర్కొనవచ్చును. షాజహాన్ పాలనాకాలంలో మొఘల్ సామ్రాజ్యం కొన్ని రంగాల్లో అత్యంత ఉచ్ఛదశకు చేరుకుంది. సాహిత్యం, లలిత కళలు విశేషంగా ప్రభావం చూపాయి. ప్రసిద్ధ చరిత్రకారులైన విలియం హంటర్, ఎల్ఫిన్‌స్టోన్, షాజహాన్ పాలనాకాలాన్ని స్వర్ణయుగంగా వర్ణించారు.

షాజహాన్ సమర్థుడైన పాలకుడు, దూరదృష్టి. కలిగిన రాజనీతిజ్ఞుడు. ఇతడు మన్సబ్ విధానంలోని లోపాలను సవరించాడు. ప్రభుత్వ ఆర్థిక వనరులను పెంచాడు. క్రీ.శ.1630–31 గుజరాత్, దక్కన్‌లలో క్షామం సంభవించిన మాట వాస్తవమే. షాజహాన్ క్షామ పరిస్థితిని ఎదుర్కొనేందుకు ఎన్నో పథకాలను చేపట్టాడు. రాజ్యంలో ఉచిత భోజనశాలలను ఏర్పాటు చేసి క్షామ పీడుతులను ఆదుకొన్నాడు. శాశ్వత కరువు నివారణ చర్యలు చేపట్టి అనేక మందికి పని కల్పించి, శిస్తులు మాఫీ చేసాడు. రాజ్యంలో అనేక నూతన పరిశ్రమలు ఏర్పాటు చేసి, వృత్తి నైపుణ్యకారులకు అందులో ఉపాధిని కల్పించాడు. యూరప్, ఆసియా దేశాలతో వాణిజ్యం, సంబంధాలవలన ఖజానాలో భవన నిర్మాణాలకు, సాహిత్య కళారంగాలకు సరిపడే ధనం నిల్వ ఉండేది.

సాహితీరంగంలో షాజహాన్ పాలనను ఇంగ్లండ్‌కు చెందిన ఎలిజబెత్ యుగంతో పోలుస్తారు అని ఇదివరకే పేర్కొన్నాము. షాజహాన్ పారశీక, హిందీ సంస్కృతాలలో, ప్రసిద్ధులైన అనేకమంది కవులను తన ఆస్థానంలో పోషించేవారు. సంస్కృతంలో 'రస గంగాధర' అనే అలంకారశాస్త్ర గ్రంథాన్ని, గంగానదినిస్తుతిస్తూ రాసిన 'గాంగాలహరి' అనే ప్రసిద్ధ కావ్యాలను రచించిన జగన్నాథుడు అనే దక్షిణ భారతదేశానికి చెందిన కవి కూడా షాజహాన్ ఆస్థానంలో వుండేవాడు. సంస్కృత పండితుడు అయిన కవీంద్ర ఆచార్య సరస్వతి,' మహాకవిరాయ్'

అనే బిరుదు సంపాదించుకొన్న సుందరదాస్, కూడా షాజహాన్ ఆదరణను పొందారు. షాజహాన్ పెద్దకుమారుడు దారాషికో పారశీక, సంస్కృత భాషల్లో గొప్ప పండితుడు. సంస్కృత భాషలో వున్న ఉపనిషత్తులు, భగవద్గీత, రామాయణాలను పారశీక భాషలోనికి అనువదింపజేసాడు. ఇతను రచించిన 'మహా సముద్ర సంగమం' హిందూ, ముస్లిం సంస్కృతుల సంగమంగా పేర్కొనబడింది. అబ్దుల్ హమీద్ లహరి, ఇనాయత్ ఖాన్లు షాజహాన్ ఆస్థాన చరిత్ర కారులు. జగన్నాథ్. జనార్ధన్ భట్టు షాజహాన్ ఆస్థాన గాయకులు.

షాజహాన్ గొప్ప భవన నిర్మాత. షాజహాన్ పాలనా కాలాన్ని రోమన్ చక్రవర్తి అగస్టస్ పాలనా కాలంతో పోల్చుతారు. ఆగ్రా, ఢిల్లీ, లాహెూర్ మరియు అనేక ప్రాంతాలలో దేదీప్యమైన కట్టడాలు సౌందర్యానికి, కళావైశిష్ట్యానికి నిదర్శనాలుగా నిలిచాయి. మొఘల్ రాజధాని ఆగ్రా కన్నా మెరుగైన రాజధాని అవసరమని భావించి "షాజహానాబాద్" అనే నూతన నగరాన్ని నిర్మించాడు. ఇది నేటి ఢిల్లీ అని చరిత్ర కారుల అభిప్రాయం. ఢిల్లీలోని ఎర్రకోట, అందులోని దివాన్–ఇ–ఆమ్, దివాన్ ఇ–ఖాన్ జామా మజిద్ ప్రధానమైనవి. ఆగ్రాలో యమునా నది ఒడ్డున తన పట్టమహిషి ముంతాజ్ బేగం సంస్మరణార్థం నిర్మించిన తాజ్‌మహల్ ప్రపంచ ప్రసిద్ధ కట్టణాలలో ఒకటిగా పరిగణింపబడింది. దాని నిర్మాణానికి ఇరవై రెండు సంవత్సరాలు పట్టింది. ఉస్తాద్ అహ్మద్ దీని నిర్మాణంలో – ప్రధాన భూమిక నిర్వహించిన వాస్తు శిల్పి.

షాజహాన్ కళాపిపాసకు మరో తార్కాణం మయూర సింహాసనం. దానిలో కోహినూర్ వజ్రం ప్రపంచ ఖ్యాతిని సంతరించుకొన్నది. మయూర సింహాసనం నిర్మించడానికి ఏడేండ్లు పట్టింది. ఇన్ని నిర్మాణాలతో పాటూ ఉద్యానవనాలు ను కూడా షాజహాన్ నిర్మించాడు. ఈ సాంస్కృతిక వైభవం వలన షాజహాన్ కాలాన్ని మొఘల్ స్వర్ణయుగంగా భావిస్తారు.

## ఔరంగజేబు

భారతదేశాన్ని సంపూర్ణంగా మొఘల్ సార్వభౌమాధికారం కిందకి తెచ్చిన ఏకైక మొఘల్ పాలకుడు ఔరంగజేబు. సుమారు అర్ధ శతాబ్దం పాటు పాలించిన ఇతని పాలన చారిత్రాత్మక ఘట్టంగా పేర్కొన్నారు. షాజహాన్ మరణించకమునుపే జరిగిన వారసత్వ యుద్ధంలో తన సోదరులను వధించి, తండ్రిని బందీ చేసి మొఘల్ రాజ్యాన్ని ఆక్రమించుకొన్నాడు. పసితనంలోనే. ప్రేమను, శ్రద్ధాసక్తులను ఔరంగజేబు పొందలేకపోయాడు. ఇతని పాలనలో జరిగిన తిరుగుబాట్లును నిరంకుశంగా అణచివేసి తనకు ఎదురులేని సార్వభౌమత్వాన్ని సంపాదించుకోగలిగాడు. ఇస్లాం మతసూత్రాలను తూచ తప్పకుండా అనుసరించాడు. ఇతను అనుసరించిన మతవిధానం, దక్కన్ విధానం వలన మొఘల్ సామాజ్యం క్షీణదశకు చేరుకొనింది. ఇతనిపాలనా కాలంలోని దండయాత్రలను ఉత్తరదేశ దండయాత్రలు, దక్షిణ దేశ దండయాత్రలు గా విభజించి అధ్యయనం చేయవచ్చును. ఎడతెగని యుద్ధాలు లో నిమగ్నం కావడం చేత పాలనా వ్యవహారాలలో జోక్యం చేసుకొనుటకు సమయం లేక పోయింది. దీనివలన వ్యవసాయం, ప్రజాసంక్షేమము అడుగంటింది. యుద్ధాల వలన రహదార్లు, పంటపొలాలు ధ్వసం కావడం వలన రాజ్యంలో దోపిడీలు, దొంగతనాలు అధికమయ్యాయి. దూర దృష్టి లోపించిన ఔరంగజేబు మతవిధానం, రాజపుత్ర విధానం, దక్కన్ విధానాల వలన మొఘల్ సామ్రాజ్యం కష్టాల్లో చిక్కుకొని అరాచకత్వంలో పడింది.

## వారసత్వ యుద్ధం – పట్టాభిషేకము

ఔరంగజేబు పూర్తిపేరు మొహిద్దీన్ మహమ్మద్ ఔరంగజేబు. క్రీ.శ 1618 లో ఉజ్జయిని దగ్గర లోని దోహద్ అనేచోట జన్మించాడు. బాల్యంలో సరి అయిన విద్యాభ్యాసం చేయలేకపోయినప్పటికీ మత శాస్త్రాన్ని ఖురాన్ ను కంఠస్థం చేసాడు. షాజహాన్ మూడవ కుమారుడైన ఔరంగజేబు తండ్రి పాలనా కాలంలోనే పాలనపై పట్టు బిగించాడు. ఇతని సోదరులలో పెద్దవాడు దారాషుకో ఆగ్రా లోనే తండ్రి దగ్గర, రెండవ సోదరుడు షుజా బెంగాల్లో, చిన్నవాడైన మురాద్ గుజరాత్‌లో, ఔరంగజేబు దక్కన్ పాలకుడుగా వుండేవారు. క్రీ.శ. 1657 లో షాజహాన్ ఆగ్రా లో తీవ్రంగా జబ్బుపడ్డాడు. తిరిగి కోలుకోడనే శంక రాజ్యంలో కలకలం ఏర్పడుతుంది. దీనితో సోదరులు మధ్య వార సత్వపోరు మొదలైంది. ఔరంగజేబు దారాషుకోను క్రీ.శ 1658 లో సమూఘర్ యుద్ధంలో ఓడించాడు. జూన్ 8న ఔరంగజేబు ఆగ్రాను ఆక్రమించాడు. తన తండ్రిని సింహాసనం నుంచి తొలగించి, అతనిని ఖైదు లో ఉంచాడు.

తర్వాత ఔరంగజేబు మురాదు తో ఒక ఒప్పందం కుదుర్చుకొన్నాడు. ఔరంగజేబ్, మురాద్ లు మొఘల్ సింహాసనం కోసం సంయుక్తంగా పోరాడి, విజయం సాధించిన తరువాత ఇద్దరు కలిసి రాజ్యాన్ని పంచుకోవాలనేని ఈ ఒప్పందం సారాంశం. ఔరంగజేబు మురాద్ ను తాగించి ఖైదు చేసాడు. తాగుబోతు రాజ్యానికి పనికి రాదని ప్రకటించి, గ్వాలియర్లో అతడిని ఉరి తీయించాడు. షుజాను అలహాబాద్ దగ్గర ఖాజ్వా అనేచోట ఓడించాడు. తరువాత షుజా ను కూడా ఇదేవిధంగా వంచించడంతో అతను అరకాన్ పారిపోయి అక్కడ దుర్మరణం పాలయ్యాడు.

బోలాన్ కనుమ దగ్గర పారి పోతున్న దారాషుకోను వెంబడించి పట్టుకొని చిరిగిన గుడ్డలు ధరింపజేసి, బక్క చిక్కిన ఏనుగు మీద ఢిల్లీపుర వీధులలో ఊరేగించారు. అతనిని "కాఫిర్' అని ప్రకటించి ఉరితీశారు. క్రీ.శ. 1659 సర్వరాజ లాంఛనాలతో, రెండవసారి పట్టాభిషేకం జరిపించుకొన్నాడు. 'అలంగీర్', ప్రపంచ విజేత అనే బిరుదుతో మొఘల్ రాజ్యపాలన చేశాడు.

## ఔరంగజేబు సైనిక చర్యలు

ఔరంగజేబు రాజ్యానికి వచ్చిన తరువాత మిక్కిలి సమర్థులైన సైన్యాధ్యక్షులను నియమించాడు. వీరిలో ఒకడైన మీర్ జుమ్లాను బెంగాల్ రాష్ట్ర పాలకునిగా నియమించాడు. మొఘల్ వారసత్య యుద్ధ సమయంలో కూచ్ బీహార్, అస్సాం పాలకులు మొఘల్‌లకు చెందిన కామరూప (అస్సాం) ను ఆక్రమించుకొన్నారు. మీర్ జుమ్లా తేలిగా కూచ్ బీహార్ ఆక్రమించాడు. అనంతరం అస్సాంకు చెందిన అహోంలను ఓడించి, వారి రాజధాని గుర్గామ్ మొఘల్ సామ్రాజ్యంలో కలిపివేశాడు, తరువాత మీర్‌జుమ్లా మరణించాడు. ఔరంగజేబు మేనమామ అయిన షాయిస్తాఖాన్‌ను బెంగాల్ గవర్నర్‌గా నియమించాడు. అతడు అరకావ్‌ను ఆక్రమించి, చిట్టగాంగ్ నుంచి పోర్చుగీసు వారిని తరిమివేసి ఆక్రమించుకొన్నాడు.

ఔరంగజేబు చక్రవర్తి అయిన తొలి రోజుల్లో వాయివ్య సరిహద్దులోని ఆఫ్ఘన్ జాతుల వారు అనేక తిరుగుబాట్లు నుంచి లేవనెత్తారు. మొగల్ సైన్యం క్రీ.శ. 1667 నుంచి క్రీ.శ. 1675 వరకు వీరి తిరుగుబాట్లను అణచివేస్తూనే కాలం గడపవలసి వచ్చింది. ఈ సైనిక ఫలితంగా మొఘుల్ సైన్యానికి ఎంతో నష్టం సంభవించింది. దీంతో ఔరంగజేబు స్వయంగా వాయివ్య సరిహద్దు చేరుకొని, తిరుగుబాటు దారులలో కొందరికి లంచాలు

ఇచ్చి, వారిలో విభేదాలు సృష్టించి చివరికి అక్కడ శాంతిని నెలకొల్పగలిగాడు. వాయవ్యసరిహద్దు తిరుగుబాట్లను అణచడానికి ఔరంగజేబు దక్కన్ నుంచి అనుభవజ్ఞులైన మొఘల్ సైనికాధికారులను ఉపసంహరించి, వాయివ్య సరిహద్దులలో నియమించ వలసి వచ్చింది. దీని ఫలితంగా –మహారాష్ట్రులు, రాజపుత్రులు మొఘల్‌లకు వ్యతిరేకంగా స్వాతంత్ర్య యుద్ధాలు చేసేందుకు అవకాశం ఏర్పడింది.

ఔరంగజేబు తన పాలనా కాలంలో, అధికభాగం యుద్ధాలతోనే గతపడం వలన పటిష్టమైన పాలనా యంత్రాంగాన్ని నిర్మించ లేకపోయాడు. ముస్లిం మతస్థులకు పన్నుల్లో ఇచ్చిన మినహాయింపు, నిరంతర యుద్ధాలు, దుర్భేధ్యమైన కోటలను ఆక్రమించడానికి చెల్లించే లంచాలు. క్రీ.శ 1668 నుండి క్రీ.శ 1700 వరకు ఔరంగజేబు పూర్తిగా దక్కన్ యుద్ధాల్లో మునిగి ఉండటం వలన సామ్రాజ్యం క్షీణించింది. ఔరంగజేబు వ్యక్తి గతంగా రాజభోగాలకు దూరంగా సామాన్య మానవుని లాగే జీవితం గడిపాడు. ఖురాన్ ప్రతులను వ్రాసి, టోపీలను కుట్టి, వీటి ద్వారా వచ్చిన ఆదాయంతో తన వ్యక్తిగత ఖర్చులు వాడుకునేవాడు. అందుకనే ఔరంగ జేబును 'అలంఘీర్ జిందాపీర్' అని పిలిచేవారు. అనగా జీవించి ఉన్న ఋషి అని అర్థం.. అయితే పరమతీ ద్వేషం, సంకుచిత మనస్తత్వం, తొందరపాటు తనం ఇతని ప్రధాన దుర్గుణాలు అయినా ఔరంగజేబు కాలంలో మొఘల్ సామ్రాజ్యం ఉత్తరాన కాశ్మీర్ నుండి. దక్షిణాన కన్యాకుమారి వరకు, పడమట కాబూల్ నుండి, తూర్పున చిట్టగాంగ్ వరకు విస్తరించి ఉండేది.

## 15.5 సారాంశం

షాజహాన్ జీవిత చివరి దశలో అంతర్యుద్ధాలతో, వారసుల అనైక్యత వలన విషాదంగా గడిచిపోయింది. క్రీ.శ 1659 నుంచి 1666 వరకు చెరసాల జీవితంతో నిండి పోయింది. శ్రీ.శ 1657 లో షాజహాన్ అస్వస్థుడైనాడు. పెద్ద కుమార్తె అయిన జహనారా తన తండ్రి షాజహాన్ ను క్రీ.శ. 1666 షాజహాన్ మరిణించేవరకు సేవ చేస్తూ గడిపింది. షాజహాన్ అంతిమ దశ ఎంత విచారకరంగా ఉన్నా, అతని పాలన మొఘల్ చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచి పోయింది. షాజహాన్ పాలనా కాలంలో భారతదేశంలో స్వర్ణయుగం నెలకొల్పబడింది. అతని ఆకాలంలో భవన నిర్మాణ రంగంలో కొత్త కొత్త సాంకేతిక మార్పులు వచ్చాయి. తాజ్‌మహల్, ఎర్రకోట వంటి చరిత్రలో నిలిచిపోయే భవవాలను అత్యంత వ్యయ ప్రయాసలతో నిర్మించారు. యుగ నిర్మాణకర్త అనే బిరుదు అందుకున్నాడు. ఇతని కాలంలో సంగీతం, సాహిత్యం వంటి లలిత కళలు తిరిగి ఊపిరి పోసుకొన్నాయి.

## 15.6 మాదిరి ప్రశ్నలు

**I. ఈ క్రింది ప్రశ్నలకు వ్యాసరూప సమాధానాలు వ్రాయుము**

1. షాజహాన్ బాల్యం, విద్యాభ్యాసం, పట్టాభిషేకం గురించి వివరించండి?
2. "షాజహాన్ పాలనాకాలం "స్వర్ణయుగం" అనేవాక్యాన్ని సమర్థిస్తూ ఒక వ్యాసం వ్రాయండి?
3. షాజహాన్ పరిపాలన మరియు దండయాత్రలను గురించి వివరించుము ?

**II. ఈ క్రింది ప్రశ్నలకు సంక్షిప్త సమాధాన వాఖ్యలను రాయండి?**

1. షాజహాన్ కాలంనాటి సాహితీ రంగంను గూర్చి వ్రాయుము?
2. షాజహాన్ దక్కన్ దండయాత్రను వివరించుము?
3. షాజహాన్ కాలం నాటి భవన నిర్మాణాలను వివరించుము?

**III. ఈ క్రింది ఖాళీలను పూరింపుము**

1. ఖుర్రం కు గల బిరుదు ..............................
2. షాజహాన్.................అనే నూతన రాజధానిని నిర్మించెను.
3. మయూర సింహాసనం నిర్మించుటకు ................... సంవత్సరాలు పట్టెను.
4. షాజహాన్ ఆస్థాన గాయకుడు .................
5. షాజహాన్ ఆస్థాన చరిత్రకారుడు....................
6. షాజహాన్ పాలనాకాలాన్ని ఇంగ్లడ్ కు చెందిన ........................తో పోలుస్తారు.
7. పోర్చుగీసువారిని అణచివేసిన బెంగాల్ గవర్నర్.....................

**IV. బహుళైచ్ఛిక సమాధాన ప్రశ్నలు**

1. షాజహాన్ పట్టాభిషేకం ఎప్పుడు జరిగింది

ఎ) క్రీ.శ. 1622 బి) క్రీ.శ. 1628

సి) క్రీ.శ.1620 డి) క్రీ.శ. 1618

2. ఖాన్‌జహాన్ లోడి తిరుగుబాటును అణచడానికి షాజహాన్ ఎవరిని నియమించెను.

ఎ) నిజాం షాహి బి) దారాహుకో

సి) మహబత్‌ఖాన్ డి) ఖాసింఖాన్

3. క్రిందివానిలో బీజాపూర్ పాలకుడు ఎవరు?

ఎ) చాంద్‌బీబీ బి) నిజాం షా

సి) మహ్మద్ షా డి) అదిల్ షా

4) గుజరాత్, దక్కన్‌లలో క్షామం సంభవించిన సంవత్సరం?

ఎ) 1621-22 బి) 1629-30

సి) 1630-31 డి) 1639-40

**V. జతపరుచుము**

| | | |
|---|---|---|
| 1. జగన్నాధుడు | ( ) | ఎ. మహాకవిరాయ్ |
| 2. దారాషికో | ( ) | బి. తాజ్‌మహల్ |
| 3. ఉస్తాద్ అహ్మద్ | ( ) | సి. చరిత్రకారుడు |
| 4. సుందరదాస్ | ( ) | డి. గంగాలహరి |
| 5. అబ్దుల్ హమీద్‌లహరి | ( ) | ఇ. మహాసముద్ర సంగమం |

## 15.7 ఉపయుక్త గ్రంథాలు :

1. Edwards & Garert : Mughal Rule in India
2. Majumdar, H.C. Roy Chaudhari & Datta : Advanced History of India
3. Sarma L.P. : The Mughals
4. Srivastava, A.L. : Mughal Empire
5. Sarkar, Jadhunath : History of Aurangazeb.
6. ఝాన్సీ లక్ష్మీ, పాటిబండ వైదేహి, అల్లాడి : భారతదేశ చరిత్ర, సంస్కృతి, ద్వితీయ భాగం

**డా. జి. సురేంద్ర**

**పాఠము - 16**

# మొఘలుల పరిపాలన విధానం

**16.0. పరిచయం**
**16.1 కేంద్ర ప్రభుత్వం**
**16.2 రాష్ట్ర ప్రభుత్వం**
**16.3. ప్రాంతీయ పాలన**
**16.4 భూమి శిస్తు**
**16.5. రైత్వారీ విధానం**
**16.6. మన్సబ్ దారీ విధానం**
**16.7 సారాంశం**
**16.8. ప్రశ్నలు**
**16.9 ఉపయుక్త గ్రంథాలు**

## మొఘలుల పరిపాలన విధానం

### 16.0 పరిచయం

మొఘల్ సామ్రాజ్యాన్ని భారతదేశంలో 1526లో స్థాపించిన బాబర్ కాలమంతా యుద్ధాలతో గడిచిపోయింది. హుమాయూన్ జీవితం మరియు పాలనాకాలం అంతా ఒడి దుడుకులతోనే ముగిసిపోయింది. మొఘల్ పరిపాలనా విధానాన్ని రూపొందించిన వాడు అక్బర్ చక్రవర్తి. అక్బర్‌కు పరిపాలనాకాలం జయప్రదంగా, సుదీర్ఘంగా సమృద్ధిగా వుండుటచే పరిపాలన విధానాన్ని రూపొందించే అవకాశం లభించింది. అక్బర్ దేశమంతటా ఒకేరకమైన పరిపాలన పద్ధతులను ప్రవేశ పెట్టి, యావత్‌భారత దేశంలో రాజకీయ ఐక్యతకు తోడ్పడ్డాడు.

మొఘల్ పరిపాలనా విధానం గురించి తెలుసుకోడానికి అనేక ఆధారాలున్నాయి. అబుల్ ఫజల్ రాసిన అయినీ అక్బరీ. జహంగీర్, షాజహాన్ల కాలంలో ప్రవేశపెట్టిన పరిపాలనా నియమాలు (దస్తూరీ- ఉల్- అమర్). ముతామీద్ ఖాన్ రాసిన ఇక్బాల్ నామా జహంగిరీ. అబ్దుల్ హమీద్ లాహిరీ రాసిన తుష్కు-ఇ- జహంగీరీ, నిజాముద్దీ రాసిన తబ్బాత్- ఎ- అక్బరి, బదౌనీ రాసిన ముంతఖాబ్- ఉల్ -తవారిక్ తో పాటు థామస్ రొ, బెర్నియర్, హాకిన్స్ మనూచి, టెర్రీ వంటి విదేశీయుల రచనలు ఎంతో ఉపయోగ పడుతున్నాయి. మొఘల్ పరిపాలనా విధానం ఢిల్లీ సల్తనత్ పరిపాలనా విధానాని కంటే చాలా మెరుగైంది. దాని కార్యకలాపాలు శాంతి భద్రతల రక్షణకు, పన్ను వసూళ్ళకు మాత్రమే పరిమితమైనవి కావు. వ్యాపారం, పరిశ్రమలు, నాణేలు, రహదారులు, వైద్యశాలలు, కళలు, విద్యా సారస్వతాలు మొదలైన విషయాలు పరిపాలన తో సంబంధముండేది.

అక్బర్ తరువాత మొఘల్ చక్రవర్తులు అందరూ అక్బర్ ప్రవేశపెట్టిన పరిపాలనా విధానాన్నే అనుసరించారు. ఔరంగజేబు కాలంలో అతని మత విధానం వలన, అధికారాన్ని కేంద్రకరించుకోవడం వలన, సామ్రాజ్య విస్తరణ

వలన పరిపాలన లోపభూయిష్టమైంది. లౌకిక, సైనిక, భూమిశిస్తు విధానాలలో అక్బరు ప్రవేశపెట్టిన సంస్కరణలు అతని సామర్థ్యానికి తార్కాణాలు. అయితే, అక్బర్ సంస్కరణలన్నింటిలోకీ భూమిశిస్తు విధానం చెప్పుకోదగినది. దీనికి మార్గదర్శకుడు షేర్షా. అదే విధంగా సైనిక పాలనలో కూడా అక్బర్ షేర్షా విధానాన్నే అనుసరించాడు.

## 16.1. కేంద్ర ప్రభుత్వం

మొఘల్ పాలనాకాలంలో చక్రవర్తి సర్వాధికారి. అతడు దైవాంశ సంభూతుడు అని భావించేవారు. పాదుషా అనే బిరుదుతో మొఘల్ చక్రవర్తులు పరిపాలన చేశారు. మొదట్లో మొఘల్ చక్రవర్తులు కొరాన్ సిద్ధాంతం ప్రకారం పరిపాలన చేశారు. చక్రవర్తులందరూ ఉలేమాలను అనుసరించి ఇస్లాం మతాధికారుల ఆదేశానుసారం పాలన సాగించారు. అక్బర్ మాత్రం సార్వత్రిక అధికారాలను సంతరించుకొని సార్వజనిక శాంతి ప్రాతిపదికన పరిపాలించాడు. అక్బర్ నిరపేక్ష పాలకుడు. అతని మాటే శాసనం. మొఘల్ చక్రవర్తి పాలనా యంత్రాంగానికి అధిపతి, సైన్యానికి సర్వసైన్యాధిపతి కూడా. పరిపాలనలో అతనికి మంత్రులు సహాయం చేసేవారు. సిద్ధాంతరీత్యా చక్రవర్తి అధికారాలు నిరవధికం అయినప్పటికీ అతని అధికారాలకు కొన్ని పరిమితులు ఉండేవి. చక్రవర్తి ఝరోకాదర్శన్ అంటే, ఆగ్రాగా కోటలో తూర్పు దిశలో ఉన్న ఒక బాల్కానీ నుంచి ప్రజలకు దర్శనమిచ్చేవాడు. రాజదర్శనాన్ని ప్రజలు. దైవ దర్శనంగా భావించేవారు. చక్రవర్తి పరిపాలనా వ్యవహారాలను దివాన్– ఇ– ఆమ్ సభలోనూ, విదేశీ రాయబారులతో చేసే సమావేశాలు దివాన్–ఇ– ఖాన్ లోనూ నిర్వహించేవాడు. రహస్య సమాలోచనలు గుసల్ ఖానా అనే ప్రత్యేక భవనంలో జరిపేవాడు. చక్రవర్తి జారీ చేసే ఆజ్ఞలను ఫర్మానాలు అనేవారు. అక్బర్ కాలంలో సామర్థ్యాన్ని బట్టి ప్రభుత్వ పదవులు ఇచ్చేవాడు. ప్రభుత్వ ఉద్యోగాలలో హిందువులకు, ముస్లిమ్‌లకు ప్రవేశముండేది. పరిపాలనా సౌలభ్యం కోసం పాలనా విషయాలను అనేక విభాగాలుగా చేసి వాటిని మంత్రుల ఆధీనంలో ఉంచారు. తొలుత మంత్రిసభ నలుగురికే పరిమితమై ఉండేది. అక్బర్ కాలంలో వీరి సంఖ్య 9 కి, ఔరంగ జేబు కాలంలో 11కి, కడపటి మొఘల్ ల కాలంలో 16 నుంచి 19 కి పెరిగింది. మంత్రులను నియమించే అధికారం, తొలగించే అధికారం చక్రవర్తిదే. చక్రవర్తికి పరిపాలనలో మంత్రులు సహాయం చేసేవారు. వారిలో ముఖ్యులు, ప్రధానమంత్రి (వకీల్), ఆర్థికమంత్రి) (వజీర్), యుద్ధ మంత్రి (మీర్ బక్షి), మతవ్యవహారాల మంత్రి (మీర్ సాదర్). న్యాయానికి అంతాచక్రవర్తే మూలాధారం. ప్రధానమైన ఫిర్యాదులలో అతడే సొంతంగా న్యాయ విచారణ చేసి తీర్పు ఇచ్చేవాడు.

**1. వకీలు (ప్రధాన మంత్రి):–** ప్రభుత్వ యంత్రాంగం ఇతని ఆధీనంలో వుంటుంది. అక్బర్ కాలంలో బైరాంఖాన్, షాజహాన్ కాలంలో సాదుల్లాఖాన్, అలంఖాన్ లు. ప్రముఖ వకీలుగా ప్రసిద్ధిపొందారు.

**2. వజీర్ (ఆర్థికమంత్రి):–** ఇతను సామ్రాజ్యంలో ఆర్థిక వ్యవహారాలను పరిశీలించేవాడు. భూమిశిస్తు, పన్నులు విధించడం, ఆదాయ వ్యయాలను పరిశీలించడం ఇతని ముఖ్య విధులు. ఖజానాపై పర్యవేక్షణ, రెవిన్యూ ఉద్యోగుల నియామకం రాష్ట్రాలలో దివాన్లపై అధికారాలు చెలాయించడం కూడా ఇతని బాధ్యతలు.

**3. మీర్ బక్షి (సామ్రాజ్య గూఢాచారి):–** సమాచార శాఖల అధిపతి. మన్సబ్ దారుల నియామకంలో గానీ, వారికి పదోన్నతి కల్పించడంలో గానీ పాదూషా కు మీర్ బక్షి సలహా ఇచ్చేవాడు.

**4. మీర్ సమీన్ (రాజాంతః పుర వ్యవహారాల శాఖామంత్రి):–** కేంద్ర ప్రభుత్వంలో మరో ముఖ్యమైన మంత్రి మీర్ సమీన్. ఇతను రాజాంతః పుర వ్యవహారాల శాఖామంత్రి అంతఃపుర రాణివాసపు స్త్రీల అవసరాలను

కనిపెడుతూ, వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా పర్యవేక్షిస్తు వుండేవాడు. పాదుషాకు అత్యంత విశ్వాసపాత్రుడైన వ్యక్తి మాత్రమే ఈ పదవిని పొందేవాడు.

**5. మీర్ సదన్:–** ఇక మత వ్యవహారాల శాఖకు అధిపతి మీర సదర్. ఇతను మత సంస్థలకిచ్చే దాన ధర్మాలు, ధార్మిక సంస్థల నిర్వహణ వంటి అంశాలు పర్యవేక్షిస్తాడు.

6.**ధరోగా – ఎ– తోవ్ ఖానా** అను మరో మంత్రి ఫిరంగిదళాలు, ఆయుధ గారాల అధిపతి. తుపాకులు, ఫిరంగులు తయారు చేసే కార్ఖానాలపై అజమాయిషీ చేసేవాడు. రాజభవనాలు, కోటలను రక్షించే బాధ్యత ఈయనపై వుండేది. ప్రభుత్వ ఉద్యోగులకు ఖజానా నుంచి జీతాలు చెల్లించేవారు. ఉద్యోగులను బదిలీ కూడా చేసేవారు.

## 16.2 రాష్ట్ర ప్రభుత్వం

మొఘల్ సామ్రాజ్యాన్ని పరిపాలనా సౌలభ్యం కొరకు కొన్ని రాష్ట్రాలుగా లేదా సుబాలుగా విభజించడం జరిగింది. అక్బర్ తన రాజ్యాన్ని 15 సుబాలుగా విభజించాడు. ప్రతి రాష్ట్రానికి గవర్నర్ అంటే సుబేదారు, దివాన్, బక్షి, సదర్, కాజీ వాఖియా, నవీస్ అనే అధికారులు ఉండేవారు. వీరిలో సుబేదారుని 'నాజిమ్' అని కూడా పిలిచేవారు. సాధారణంగా అతడు రాజు కుటుంబానికి చెందిన వ్యక్తి, లేదా ఉన్నత అమీర్ై ఉందేవాడు. కొన్ని సుబాలకు రాజ కుమారులను సుబేదార్లుగా నియమించేవారు. వ్యవసాయాన్ని అభివ ృద్ధి పరచడం, రైతుల సంక్షేమానికి క ృషి చేయడం, షేక్లు, కాజీలు వంటి మత పెద్దలను గౌరవించడం ఇతని విధులు. సుబేదార్లు తరచూ బదిలీలకు గురి అయ్యేవారు. దివాన్ భూమి శిస్తు, పరిపాలనా విషయాలు పర్యవేక్షించి. సుబేదారులకు సహాయపడేవాడు. అమీల్ భూమి శిస్తు వసూలు చేసేవాడు. రాష్ట్రంలో కోశాగారానికి అధికారి ఖోతే దార్. ఫౌజ్ దార్ రాష్ట్రంలో శాంతి భద్రతలు కాపాడే ఉద్యోగి. సదర్ అనే ఉద్యోగి శిస్తు మినహాయింపు గల ఇనాం భూములను, దేవాదాయ మత సంస్థలకు సంబంధించిన భూములను, ఆస్తులను తనిఖీ చేసేవాడు.

## 16.3 ప్రాంతీయ పాలన

మొఘల్ పరిపాలనా కాలంలో రాష్ట్రాలను సర్కార్లుగా, లేదా జిల్లాలుగా, సర్కార్ లను తిరిగి పరగణాలుగా లేదా మహల్గా లేదా తాలూకాలుగా విభజించారు. ఈ పరగణాలను కొన్ని గ్రామాలుగా విభజించారు. రాజ్యంలోని నగరాలలో నగరపాలన వుండేది. సర్కార్లు లేక జిల్లా విభాగంలో పాలనాధికారిగా ఫౌజ్ దార్ వ్యవహరించేవాడు. సర్కార్ స్థాయిలో ఇతనే సర్వోన్నత అధికారి. ఫౌజ్దారు కు సర్కారు పాలనలో అమల్ గుజార్, ఖజానాదారు, బతిక్చి మొదలగు ఉద్యోగులు సాయపడేవారు. ప్రతి సర్కార్ లేదా జిల్లా పరగణాలుగా లేక మహాళ్ళుగా లేక తాలూకాలు విభజించబడింది. పరగణా పాలనాధికారి షిక్ దార్. శాంతి భద్రతల పరిరక్షణ, న్యాయ రక్షణ షిక్దార్ విధులు. పరగణాయందు శిస్తు నిర్ణయించి వసూలు చేయు ఉద్యోగి అమీల్. వీరిద్దరూ కాక పోద్దార్, కానుంగో, మొదలగు ఉద్యోగులు కలరు. పరగణాలో ఉన్న గ్రామ నిర్వాహకులపై లేక భూములపై అజమాయిషీ చేయుట కానుంగో విధి. ఫోద్దార్ పరగణా యొక్క ఖజానా దారు. పాలనా వ్యవస్థలో చివరి అంశం గ్రామం. గ్రామ పంచాయితీలే గ్రామ పాలనను నిర్వహించేవి. గ్రామ పంచాయితీకి సాయంగా మకదన్, పట్వారీ అనే ఉ ఉద్యోగులు సాయపడెడివారు. గ్రామంలో శాంతిభద్రతలు కాపాడుట వీరి విధి. పంటపొలాలను గురించి, శిస్తు

వసూలు గురించి లెక్కలు తయారు చేయటం పట్వారీవిధి. మొఘల్ రాజ్యంలోని ప్రతి ముఖ్య నగర పాలనను ' కొత్వాల్' అను ఉద్యోగి నిర్వహించేవారు. పట్టణంలో న్యాయపాలన, శాంతి భద్రతల పరిశీలన, దొంగతనాలు జరగకుండా గస్తీ ఏర్పాట్లు చేయడం, జనాభా వివరాల సేకరణ, తూనికలు కొలతల పర్యవేక్షణ మొదలగు విధులను నిర్వర్తించేవాడు.

మొఘల్ ప్రభుత్వ విధానంలో సిద్ధాంత రీత్యా కేంద్రానికి సర్వాధికారాలు ఉండేవి. కానీ ఆచరణలో కేంద్రానికి దూరంగా ఉన్న రాష్ట్రాలలో సుబేదార్లు కేంద్రాధికారుల ఆదేశాలను పాటించేవారు కాదు. అనేక సందర్భాలలో స్వతంత్రంగా వ్యవహరించి కుట్రలు చేసేవారు.

## 16.4 భూమి శిస్తు

మొఘల్ కాలంలో రాజ్యానికి లభించే ఆదాయంలో భూమి శిస్తు ముఖ్యమైంది. అక్బర్ పాలనా కాలము నుండి భూమి శిస్తు విధానాన్ని సంస్కరించి అమలు చేసాడు. దీనికి అక్బర్ రెవిన్యూ మంత్రి అయిన తోడరమల్ సహాయపడ్డాడు. రాజ్యంలో గల భూమిని మూడు వర్గాలుగా విభజించడంజరిగింది. వాటిని ఖల్సా భూములని, జాగీర్ భూములని, మరియు సయూర్ గళ్ అనే భూములుగా విభజించారు. చక్రవర్తి ఆధీనంలో వుండి, సాగుచేయడానికి రైతులకు చక్రవర్తి కొన్ని భూములను ఇచ్చేవాడు. ఇటువంటి రకమైన భూములను ఖల్సా భూములు లేదా కిరీట భూములు అని అంటారు. చక్రవర్తికి రైతులకు మధ్య జరిగిన ఒప్పందం ప్రకారం పంట వలన లభించిన ఆదాయంను పంచుకొంటారు. రెండోరకమయిన జాగీర్ భూములు జాగీర్దారు యాజమాన్యంలో వుండేవి. ఈ భూములకు జాగీర్దారు అధిపతి. ప్రభుత్వానికి చేసే సేవలకుగానూ, లేదా ఇతర ఉద్యోగ నిర్వహణకుగానూ జాగీర్లు ఇవ్వడం జరిగేది. జాగీర్దార్లు ఈ భూములను తమ ఇష్ట ప్రకారం పన్ను నిర్ణయించి రైతులకు కౌలుకు ఇచ్చేవారు. సయూర్ గళ అనే మూడోరకమైన భూములను ఇనాం భూములు అని అంటారు. ముస్లిం మతాచార్యులకు, పండితులకు, పాఠశాలలకు, ధర్మసంస్థలకు ఇచ్చిన భూమిని సమూర్‌గళ్ అనేవారు.

మొఘలుల కాలంలో భూమిశిస్తు విధానం నాలుగు రకాలుగా వుండేది. అవి గల్లా బక్షి లేదా బటాయి పన్ను. నష్క్ పద్ధతి, జప్తు పద్ధతి మరియు దహ్‌సాల పద్ధతి. ఒటాయి అంటే పంచుకోవడం అని అర్థం. రైతు, భూమి యజమానుల మధ్య పంట ప్రత్యేక నిష్పత్తిలో పంచుకొనేవారు. ఈ పంపకం ధాన్య రూపంలో వుండేది. ఇది ప్రాచీన పద్ధతి. నష్క్ పద్ధతినే మకాయ లేదా కంకూల్ పద్ధతి అనేవారు. ఈ విధానంలో భూమి పరిమితి గానీ, పంటసారంతోగానీ నిమిత్తం లేకుండా రైతుకు జమీందారుకు మధ్య వాటాల విభజన జరిగేది. ఈ పద్ధతి వలన రైతులు ఎక్కువగా నష్టపోయేవారు. భూమిశిస్తు విధానంలో మూడో రకమైన జప్తు పద్ధతి ప్రకారం ప్రతిసంవత్సరం రైతు వేసిన పంటను బట్టి ప్రభుత్వం పంట వాటాను నిర్ణయించేవారు. దీనివల్ల ఆదాయం ఎంతో అధికార్లకు ముందే తెలిసేది. పంట ఎక్కువగా పండితే రైతులకు లాభం వచ్చేది. భూమి శిస్తులో దస్‌సాల పద్ధతిని తోడర్‌మల్ ఆధ్వర్యంలో ప్రవేశ పెట్టడం జరిగింది. ఈ పద్ధతిలో పదేళ్ళ సరాసరి పంటను, పది సంవత్సరాల ధరల ప్రమాణంగా తీసుకొని పన్నులు నిర్ణయించారు. కానీ ఈ పద్ధతిని కూడా తదుపరి తొలగించబడింది.

## 16.5 రైత్వారీ విధానం

ఈవిధానంలో రైతులు శిస్తును నేరుగా ప్రభుత్వ ఉద్యోగులైన అమీర్, పోద్దార్, కానుంగొ, పట్వారీ

మొదలగు వారికి చెల్లిస్తారు. ఈవిధంగా శిస్తు వసూలులో, ప్రభుత్వానికి, రైతులకు మధ్య ఎలాంటి మధ్యవర్తులుగానీ, దళారులు గానీ లేకపోవడం వలన ఈవిధానం రైత్వారీ విధానంగా ప్రసిద్ధి కెక్కింది. ఇంకనూ రైతులకు పట్టాలిచ్చి వారి వద్ద నుండి కబూలియత్‌లు తీసుకొనే సంప్రదాయం కలదు. అనావృష్టి, కరువు మొదలగు విపత్తులు సంభవించినప్పుడు శిస్తులను తగ్గించుట, వాయిదా వేయుట జరిగేది. రైతులకు తక్కువ వడ్డీరేటుతో సులభవాయిదాలపై చెల్లించు పద్ధతి మీద రుణాలిచ్చేవారు.

మొఘల్‌లులు అనుసరించిన భూమిశిస్తు విధానం చరిత్రకారుల ప్రశంసలు అందుకొంది. ఈ విధానాన్ని వి.ఎ. స్మిత్ ఎంతగానో ప్రశంసించాడు. ఈశ్వరీ ప్రసాద్ మొఘల్ భూమి శిస్తు విధానం బ్రిటీష్ వారి విధానం కంటే మేలైనదని అన్నాడు. భూమి శిస్తు శాశ్వతంగా నిర్ణయించడం వల్ల ప్రభుత్వానికి నికరాదాయం వచ్చేది, పన్ను చెల్లించిన రైతును భూమి నుంచి తొలగించే ఆచారం లేదు.

## 16.6 మన్సబ్ దారీ విధానం

మొఘల్‌లులు ప్రవేశపెట్టిన విధానాలలో మన్సబ్ దారీ విధానం ఆచరణాత్మకమైనది మన్సబ్ అనునది వ్యక్తిగత హోదా. ఇది సైనిక విధానాన్ని పోలి వుంటుంది. క్రీ.శ 1575 లో అక్బర్ సైనిక విధానంలో సంప్రదాయ పద్ధతులను పాటిస్తూనే మన్సబ్‌దారీ విధానంను ప్రవేశపెట్టాడు.

మన్సబ్ అనగా ఒక హోదా లేక శ్రేణి గల ఉద్యోగమని అర్థం. ఈ మన్సబ్ లను హోదాను పౌర అధికారులకు, ప్రభుత్వ వర్గానికి మరియు సైన్యాధికారులకు కూడా కలిపి ఇచ్చేవారు. చక్రవర్తికి అవసరమైనప్పుడు సైనిక తదితర సహాయం చేయటం మన్సబ్ దారి విధి. సైనిక వ్యవస్థలో అతిచిన్న విభాగం పదిమంది సైనికులతో కూడుకున్నది. మిక్కిలి పెద్ద విభాగం. పదివేల మంది సైనికులతో కూడివున్నది. పది మంచి పదివేల మంది సైనికులతో కూడిన దాదాపు 66 రకాలైన మన్సబ్ దారులు మొఘల్ సైన్యంలో ఉండేవారు. ప్రతి మన్సబ్ దార్ తన హోదాకు తగ్గట్టు అశ్వికులను, అశ్వములను పోషించాలి. దీనికి అయిన ఖర్చు చక్రవర్తి భరిస్తాడు. మన్సబ్ దారీ విధానం వంశపారంపర్యం కాదు. మన్సబ్ దారులకు అక్బర్ నగదు రూపేణా జీతాలు చెల్లించేవాడు. మొఘల్‌సైన్యానికి అశ్వికదళం ఆయువుపట్టులావుండేది.

అక్బర్ రెవిన్యూ, సైనిక సేవలను మిళితం చేసి జాట్, సవార్ హోదాను మున్సబ్ లకు ఇచ్చాడు. జాట్ అనునది రెవిన్యూ సేవను, సవార్ అనునది సైనిక సేవను తెలియ జేస్తుంది. మన్సబ్‌దార్‌లపై చక్రవర్తి సర్వాధికారి. వీరిని నియమించడం, బదిలీ చేయడం, తొలగించడం చక్రవర్తి చేసేవాడు. ఈమన్సబ్‌దారీ విధానంలోని తీవ్రలోపం ఏమంటే మన్సబ్‌దారులు నిర్ణీత సంఖ్యలో పోషించవలసిన అశ్వక దళాన్ని పోషించేవారు కాదు. కొందరు మన్సబ్ దారులు అవినీతి పరులయ్యారు. సైనిక విన్యాస పర్యవేక్షణ సమయాల్లో ఒకరి గుఱ్ఱాలను మరొకరు. చూపి ఖజానా నుంచి జీతం పొందేవారు. ఈ అక్రమాలను అరికట్టడం కోసం అక్బర్ దాగ్, చెహ్రా పద్ధతులను ప్రవేశపెట్టాడు. దాగ్ అంటే ముద్ర మచ్చ. చెహ్రా అంటే వ్యక్తి గుర్తింపు వివరాల పట్టిక.

మన్సబ్ దారీ విధానం వలన మొఘల్ చక్రవర్తులు లాభం పొందారు. మన్సబ్ దారులే సైనిక, పరి పాలనా విధులు కూడా నిర్వహించడం వలన అర్థికంగా ఖజానా పై భారం తగ్గింది. మన్సబ్ దారీ విధానం

సమర్థులైన పాదుషాల కాలంలో ఎటువంట లోపాలు లేకుండా వుండేది. బలహీనులు, అసమర్థులైన మొఘల్ వారసులు కాలంలో మన్సబ్ దారులు చక్రవర్తిపై తిరుగుబాట్లు చేసి మొఘల్ సామ్రాజ్య పతనానికి కారకులయ్యారు.

## 16.7 సారాంశం

సుమారు రెండు వందల సంవత్సరాల పాటు మొఘల్ సామ్రాజ్యం దేదీప్యమానంగా వెలుగొందేందుకు కారణం వారు సాధించిన విజయాలు, రాజ్యవిస్తరణ కాదు. అందుకు వారు ప్రవేశపెట్టిన పరిపాలనా విధానమే కారణం. పరిపాలనా విధానానికి నిర్మాత అక్బర్. బాబర్ మొదలు కొని షాజహాన్ వరకు ఉన్న మొఘల్ పాలకులందరూ ఉదారవిధానాన్ని అనుసరించారు. ఒక్క ఔరంగజేబు మాత్రం సంప్రదాయక విధానాన్ని అనుసరించాడు. ఔరంగజేబు తన పూర్వీకుల మాదిరి ఖలీఫాకు ప్రాముఖ్యత ఇవ్వలేదు. మొఘల్ పాలనలో సుల్తాన్ అత్యున్నత అధికారి. పరిపాలన ఆయన చుట్టూ కేంద్రీకృతమై ఉండేది. సుల్తాన్ చేత నియమితులైన మంత్రులు ఆయన ఆశీస్సులున్నంత వరకు పదవిలో కొనసాగుతూ సుల్తాన్‌కు పాలనలో సహకరించేవారు. పరిపాలనా సౌలభ్యం కోసం రాజ్యాన్ని వివిధ పరిపాలనా విభాగాలుగా విభజించారు. మొఘల్ సుల్తాన్ ప్రజలకు ఝరోకా–ఇ– దర్శన్ ద్వారా ప్రజలకు సత్వర న్యాయం, సంతోషం కలిగేది. మొఘల్ చక్ర వర్తులు పాలనలో అనుసరించిన విధానాలు రాజ్య అభివృద్ధికి తోడ్పడ్డాయి. రైత్వారీవిధానం, మన్సబ్‌దారీ విధానం ను అనుసరించి రాజ్యశ్రేయస్సుకు కృషి చేసారు.

## 16.8 మాదిరి ప్రశ్నలు

**I ఈ క్రింది ప్రశ్నలకు వ్యాసరూప సమాధానములు వ్రవాయుము.**

1. మొఘల్ పరిపాలనను గూర్చి వ్రాయుము?
2. మొఘల్ పరిపాలనా విధానంలో భూమిశిస్తు విధానాలను గురించి వ్రాయుము ?

**II ఈక్రింది ప్రశ్నలకు సంక్షిప్త సమాధానములు వ్రాయుము?**

1. మొఘల్ పాలనలో కేంద్ర ప్రభుత్వం గురించి వ్రాయుము?
2. రైత్వారీ విధానం ను పేర్కొనుము?
3. మన్సబ్ దారీ విధానం ను గూర్చి వాయుము?

**III ఈక్రింది ఖాళీలను పూరింపుము ?**

1. మొఘల్ చక్రవర్తులు......................అనే బిరుదుతో పరిపాలించారు
2. మొఘల్ చక్రవర్తి పరిపాలనా వ్యవహారాలను ..................అనే సభలోనూ, విదేశీరాయబారులతో చేసే సమావేశాలను...............లోనూ నిర్వహించేవాడు.
3. రాజాంత:పుర వ్యవహారాలశాఖా మంత్రిని ....................అని వ్యవహరిస్తారు
4. నగర పాలనను పర్యవేక్షించే పాలనాధికారిని...................అని అంటారు.
5. సాగు చేసుకొనుటకు చక్రవర్తి రైతులకిచ్చే భూములను................అని అంటారు
6. బటాయి అంటే ........................అని అర్థం
7. జాట్ అనునది.................సేవను, సవార్ అనునది.............సేవను తెలియజేస్తుంది
8. దాగ్ అనగా.......................అని అర్థం

**IV బహులైచ్ఛిక ప్రశ్నలు**

1. భూమిశిస్తులో దస్‌సాల పద్ధతిని ఎవరి ఆధ్వర్యంలో అక్బర్ ప్రవేశపెట్టారు.

A) మాన్‌సింగ్ B) రాజారాం C) తోదర్‌మల్ D) తాన్‌సేన్

2. ముస్లీం మతాచార్యులకు, పండితులకు, పాఠశాలలకు, ధర్మసంస్థలకు ఇచ్చిన భూములను ఏమనేవారు

A) ఖల్సాభూములు B) బంజర్ భూములు
C) జాగీర్ భూములు D) సయూర్‌గళ్ భూములు

3. పరగణా పాలనాధికారి ఎవరు?

A) పౌజ్‌దార్ B) షిక్‌దార్ C)కానుంగో D)పోద్దార్

4. అక్బర్ తన రాజ్యాన్ని ఎన్ని రాష్ట్రాలుగా విభజించారు.

A)22 B) 16 C) 15 D) 12

5. ఝరోకా–ఇ–దర్శన్ అనగా

A) మంత్రులతో సమావేశం B) ఉద్యోగులతో సమావేశం

C) విధేశరాయబారులతో సమావేశం D) ప్రజలతో సమావేశం

**V. జతపరుచుము**

| | | |
|---|---|---|
| 1) ప్రధానమంత్రి | ( ) | A) వజీర్ |
| 2) మతవ్యవహారాల శాఖా మంత్రి | ( ) | B) మీర్‌బక్షి |
| 3) రాజాంతపుర: వ్యవహారాల మంత్రి | ( ) | C) వకీల్ |
| 4) ఆర్థిక మంత్రి | ( ) | D) మీర్‌సాదర్ |
| 5) యుద్ధమంత్రి | ( ) | E) మీర్‌సమన్ |

| | | |
|---|---|---|
| 1) నగరపాలన | ( ) | A) ఫౌజ్‌దార్ |
| 2) రాష్ట్రపాలన | ( ) | B) షిక్‌దార్ |
| 3) సర్కారు పాలన | ( ) | C) కొత్వాల్ |
| 4) పరగణా | ( ) | D) సుబేదారు |
| 5) గ్రామపాలన | ( ) | E) మక్‌దన్, పట్వారీ |

**16.9 ఉపయుక్త గ్రంథాలు :**

1. Srivatsava, A.L : Mughal Empire
2. Edwards and Garret : Mughal rule in India
3. Qureshi, I.H. : Administration of the Mughal Empire
4. Sarma L.P. : Mughal rule in India
5. Tripathi, R.P. : Some Aspects of Mughal Administration
6. Majundar R.C (ed) : The Mughal Empire
7. Smith V.A : Akbar, The great Mughal
8. ఝన్సీ లక్ష్మీ, పాటిబండ వైదేహి, అల్లాడి : భారతదేశ చరిత్ర, సంస్కృతి ద్వితీయ భాగం, తెలుగు అకాడమి ప్రచురణ

**డా.జి. సురేంద్ర**

## పాఠము - 17

# మొఘల్ యుగం నాటి సాంఘిక, ఆర్థిక, సాంస్కృతిక పరిస్థితులు

**17.0 పరిచయం**
**17.1 సాంఘిక పరిస్థితులు**
**17.2 ఆర్థిక పరిస్థితులు**
**17.3 సాంస్కృతిక పరిస్థితులు**
**17.3.1 సాహిత్యము**
**17.3.2 వాస్తుకళ**
**17.3.3. లలిత కళలు**
**17.4 సారాంశం**
**17.5 మాదిరి ప్రశ్నలు**
**17.6 ఉపయుక్త గ్రంథాలు.**

### 17.0 పరిచయం

మొఘల్ కాలంలో సామాజిక వ్యవస్థ ఫ్యూడల్ సమాజంలా కనిపిస్తుంది. ఫ్యూడల్ సమాజ అవలక్షణాలన్నీ ఇందులో చోటు చేసుకొన్నాయి. మొఘల్ కాలంలో భారతదేశంలో వివిధ జాతులు వారు అనగా టర్కులు, ఉజ్బేగులు, పర్షియన్లు, భారతీయులు కలిసి సహజీవనం చేశారు మహమ్మదీయులలో స్వదేశీ, విదేశీ అనే భేదం ఉంది. విదేశీ మహ్మదీయులలో ఇరానీ, తురానీ, ఆఫ్ఘనీ, అరేబియన్, అబిసీనియన్ అనే జాతులుండగా, స్వదేశీ మహ్మదీయులను హిందుస్థానీయులనేవారు. ముస్లిం ప్రభువులు సుసంపన్నులై, విలాసవంతమైన జీవితం గడపగా, మిగిలిన వారు అతి నిరాడంబరంగా జీవించారు. నగరాల్లో నివసించే వారి, గ్రామాల్లో నివసించే వారి జీవన ప్రమాణాలలో ఎంతో వ్యత్యాసముంది. మొఘలుల భూమిశిస్తు విధానం వ్యవసాయానికి ఎక్కువ ప్రోత్సాహాన్నిచ్చింది. మొఘల్ పాలనలో పరిశ్రమలు అభివృద్ధి చెందాయి. దేశీయ, విదేశీయ వాణిజ్యాలు పోత్సాహాన్ని పొందాయి. ఆకాలంలోని ఆర్థికాభివృద్ధి వలన సంపన్న నగరాలు అభివృద్ధి చెందాయి, కానీ సామాన్య మానవునికి ఆర్థికాభివృద్ధి ప్రయోజనాలు అందలేదు. మొఘల్ కాలంలో ఆనాటి అధికార భాష అయిన పర్షియన్, ప్రాంతీయ భాషల్లో అనేక గ్రంథాలు వెలువడ్డాయి. కళలకు మొఘల్‌యుగం స్వర్ణయుగం. ఈ కాలం నాటి కళ, హిందు-మహ్మదీయ కళా పద్ధతులు సమ్మిళతం.

### 17.1. సాంఘిక పరిస్థితులు

మొఘల్ యుగం నాటి సాంఘిక పరిస్థితులను అర్థం చేసుకొనుటకు సమకాలీన యూరోపియన్ రచనలు, ముస్లిం యాత్రికుల రచనలు దేశీయభాషల్లోని స్వదేశీ రచనలు ఎంతో విలువైన సమాచారం ఇస్తున్నాయి.

మొఘల్ యుగం నాటి సామాజిక వ్యవస్థ ఫ్యూడల్ సమాజంలా కనిపిస్తుందని చరిత్ర కారులైన ఆర్ సి. మజుందార్, రామ్ చౌదరి, కె.కె దత్తాలు పేర్కొన్నారు. ఆనాటి సమాజంలో అత్యున్నత స్థానం పాలకునిది కాగా, సామంతులు, ప్రభువులు రెండవ స్థానం ఆక్రమించగా, తక్కువ సంఖ్యలో మధ్య తరగతి వర్గం మూడవ స్థానంలో కన్పిస్తారు. జీవన ప్రమాణంలో ఈ వర్గాల మధ్య తీవ్రమైన తేడా ఉంది. ఉన్నత వర్గాల వారి వేషధారణ, సామాన్య ప్రజల వేషధారణ మధ్య అసమానత్వం ఉండేది. ఉన్నత వర్గాలకు చెందిన ప్రభువులు, సామంతులు, ఉద్యోగులు విలాసవంతమైన భవనాలలో నివశిస్తే, గ్రామాల్లోని ప్రజలు, నగరాలలోని సామాన్య ప్రజలు చాలీచాలని గదులలో, మట్టితో నిర్మించబడిన ఇళ్ళల్లో నివశించేవారు.

సాధారణ ప్రజలు ధాన్యం, పప్పుదినుసులు, కూరగాయలతో భోజనం చేసేవారు. మాంసాహారం పండుగలు, ప్రాముఖ్యతగల దినములలో మాత్రం తినేవారు. భారతదేశంలోని అనేక ప్రాంతాల్లోను, గ్రామాల్లోనూ ఉమ్మడి కుటుంబ వ్యవస్థ వుండేది. సాధారణంగా పితృస్వామిక వ్యవస్థే కుటుంబాల్లో వుండేది. కుటుంబంలో కూతురు కన్నా కుమారునికే ప్రాముఖ్యత వుండేది. కుటుంబ ఆస్తిని కుమారులు మాత్రమే పంచుకొనేవారు. బాల్య వివాహాలు సర్వసాధారణం. హిందువుల్లోనూ, మహ్మదీయులలోనూ వరకట్న దురాచారం వుండేది. ప్రజలు, రాజ్యంలోని సంపన్నులు తమ తమ పవిత్ర పండుగలను శ్రద్ధా భక్తులతో జరుపుకొనేవారు. నగర, పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో నివశించే వారి జీవన ప్రమాణాల వ్యత్యాసాలు చాలా ఎక్కువగా వుండేవి. కులీనులైన మహ్మదీయ స్త్రీలు పరదా విధానం పాటించగా, రాజపుత్ర స్త్రీలు జౌహార్ విధానంను పాటించేవారు. ఉన్నత వర్గాలకు చెందిన స్త్రీలు సహగమన సంప్రదాయంను పాటించారు. అక్బర్ చక్రవర్తి బలవంతపు సహగమన సాంప్రదాయమును అదుపు చేయుటకు కొన్ని చర్యలు తీసుకొన్నాడు అయితే స్వచ్ఛంద సహగమనమును అడ్డుకోలేదు. స్త్రీ విద్యకు పోత్సాహమిస్తూ కొన్ని పాఠశాలలను స్థాపించాడు. రాజ్యంలో మత్తు పదార్థాల సేవనం సర్వసాధారణం. ఈ కాలంలోనే భారతదేశంలో పొగాకు వాడకం ప్రారంభమయింది. వేశ్యావృత్తికి ఆదరణ ఎక్కువగా వుండెది. మూఢ నమ్మకాలను, జ్యోతిష్యంను బాగా ఆచరించి, అభిమానించారు. మొఘల్ కాలంలో మేత (పశుగ్రాసం) విస్తారంగా లభించడంతో పశువులను ఎక్కువ సంఖ్యలో పెంచేవారు. దానిద్వారా పాలు, పాల పదార్థాలు అందరికీ అందుబాటులో ఉండేవి.

## 17.2 ఆర్థిక పరిస్థితులు

మొఘల్ కాలంలో జనాభాలో ఎక్కువ భాగం వ్యవసాయ మరియు వ్యవసాయాధారిత వృత్తిలో వుండేవారు. ఆ కాలంలో బార్లీ, గోధుమ, చెరకు, పప్పు ధానాలు, జొన్నలు, ప్రత్తి, నూనెగింజలు, నీలిమందు ముఖ్యమైన పంటలు. క్రీ.శ. 1604 లో యూరోపియన్ వర్తకులు పొగాకును భారతదేశంలో ప్రవేశపెట్టారు. అక్బర్ కాలం తర్వాత అమీర్ల, జమీందార్ల, రాష్ట్ర పాలకుల - నిరంకుశత్వం వలన, దుర్మార్గ స్వభావం వలన, సామాన్య మానవుడి జీవిత పరిస్థితులు నానాటికీ దిగజారిపోయాయి. కొన్ని రాష్ట్రాలలో రైతుల పరిస్థితి, రైతుకూలీల పరిస్థితి దయనీయంగా ఉన్నదని, వ్యవసాయం క్షీణించిందని షాజహాన్ కాలంలో భారతదేశాన్ని సందర్శించిన ఫ్రెంచ్ యాత్రికుడు బెర్నియర్ పేర్కొన్నాడు. గ్రామాల్లో ఆర్థిక అసమానతలు ఎక్కువగా ఉన్నాయి. సొంత పనిముట్లు, వ్యవసాయ సామగ్రి లేనివారు జమీందార్లు లేక అగ్రకులాల వారి భూముల్లో పనిచేసేవారు. అట్టడగు వర్గాల

వారు, భూమి లేని అంటరాని వారు నగరాలను పోషించడానికై శ్రమించేవారు. ఆ కాలంలో కరువు సర్వసాధారణం. మొఘల్ ప్రభుత్వంలో దేశ ఆర్థిక వనరుల అభివృద్ధి అసాధ్యమని బెర్నియర్ చెప్పాడు.

అయితే భూమి సాగుపై కొన్ని సామాజిక ఆంక్షలు, పరిమితులు వుండేవి. భారతదేశంలో ఆర్థిక వ్యవస్థ విస్తారంగా, వైవిధ్యభరితంగా ఉండేది. మొఘల్ పాలనలో పరిశ్రమలు అభివృద్ధి చెందాయి. పరిశ్రమలలో నేతపరిశ్రమకు అగ్రస్థానం ఇచ్చేవారు. ఆగ్రా, వారణాసి, పాట్నా, బుర్హాన్‌పూర్, బీదర్ మొదలగువి. వస్త్ర ఉత్పత్తి కేంద్రాలు వుండేవి. సోనార్‌గామ్, ఢాకాలలో పట్టు పరిశ్రమ, లాహోర్‌లో శాలువల పరిశ్రమ ప్రసిద్ధి చెందినవి. మొఘల్ కాలంలో దేశీయ, విదేశీయ వాణిజ్యాలు ప్రోత్సాహాన్ని పొందాయి.. దేశీయ వాణిజ్యం దేశంలోని వాణిజ్య కులాలు, విదేశీ వాణిజ్యం అరబ్బులు, పోర్చుగీస్ వారు, ఫ్రెంచ్, ఆంగ్లేయులు మొదలైన విదేశీయుల ఆధిపత్యంలో వుండేది. దేశంలోని వాణిజ్యం చాలా వరకు నదుల మీదు జరిగేది. అందుకుగానూ, అనేక చోట్ల నౌకానిర్మాణ కేంద్రాలు వుండేవి. వస్త్ర పరిశ్రమకు బెంగాల్ ప్రసిద్ధి చెందింది.. నీలిమందు, ప్రత్తి, క్యాలికోపట్టు, సురేకారం, ప్రధాన ఎగుమతి వస్తువులు కాగా వెండి, బంగారం, రాగి, సీసం, ద్రాక్షరసం, గుర్రాలు, అబిసీనియా దేశపు బానిసలు ముఖ్యమైన దిగుమతులుగా వుండేవి. వ్యవసాయ కూలీల మాదిరిగానే పారిశ్రామిక కార్మికులు కూడా తక్కువ వేతనాలతో కఠినమైన జీవన పరిస్థితులలో బాధ పడేవారు.

సంపన్నమైన ఆర్థిక పరిస్థితి ఉండినప్పటికీ –స్థానికంగా, దేశవ్యాప్తంగా కరువు కాటకాలు వచ్చి రైతులు, సామాన్య ప్రజలు నానా కష్టాలు పడ్డారు. జహంగీర్ పాలనా కాలంలో దేశంలో పేగువ్యాధి వచ్చి ప్రజలు తీవ్ర క్షోభలను ఎదుర్కొన్నారు. ఔరంగజేబు సుదీర్ఘ పాలనా కాలంలో ఆర్థిక పరిస్థితులు మరింత దిగజారి పోయి ఆర్థిక వ్యవస్థ చిన్నా భిన్నమైంది. ఔరంగజేబు తర్వాత వచ్చిన బలహీనులైన మొఘల్ చక్రవర్తుల కాలంలో పరిస్థితి మరింత దిగజారిపోయింది. డబ్బు కూడ గట్టడం కంటే ఖర్చు చేయడమే పాలకవర్గాల లక్షణంగా వుండేది.

## మత పరిస్థితులు

మొఘల్ చక్రవర్తులు మత విషయములో మధ్యే మార్గాన్ని అనుసరిచారు. వారు హిందువలను మతపరంగా హింసించక పోయినా, ఇస్లాం మత వ్యాప్తిని ప్రోత్సహించారు. బాబర్ మత విషయంలో గాఢమైన నమ్మకమున్నవాడు. అల్లా ఉనికిని, శక్తిని నమ్మాడు. హిందువులను 'కాఫిర్' లని సంభోదించి, వారిపై 'జిజియా పన్ను'ను విధించాడు..

మొఘల్ చక్రవర్తులు సున్నీ శాఖకు చెందిన ఇస్లాం మతస్థులు. హుమాయూన్ షియా శాఖకు చెందిన స్త్రీని వివాహమాడి ఆమె కుమారునికి వారసత్వపు హక్కునిచ్చాడు. షియా మతానికి చెందిన బైరాంఖాన్ కు ఉన్నత పదవులిచ్చాడు. అయినప్పటికీ బాబర్ హుమయూన్లకు మత సహన శక్తి పరిమితం. బాబర్ కాలంలో చందేరి, అయోధ్యలలోని దేవాలయాలు విధ్వంసమైనాయి. షేర్షా సున్నీ శాఖకు చెందిన మహ్మదీయుడు. అతను తన మతసిద్ధాంతాలను పాటించినాడు. ఆఫ్ఘన్, తురుష్క రాజుల మతవిధానాన్ని కొనసాగించాడు. హిందువుల పట్ల ద్వేషాన్ని కానీ, అసహనాన్ని కానీ చూపలేదు. ససారాంలో అతను నిర్మించిన మసీదులో హిందూ – మహ్మదీయ సమ్మిళిత శిల్పకళను చూడవచ్చును. అయితే జోద్‌పూర్ లోని దేవాలయాలను నాశనం చేసి మసీదులను నిర్మించాడు.

అక్బర్ కాలంలోని మత పరిస్థితులును పరిశీలిస్తే ఈ కాలంలో పరమత సహనం ను పాటించిన అక్బర్

ప్రజలకు పరిపూర్ణ మతస్వాతంత్ర్యం ను ఇచ్చాడు. హిందువులకు సమాన హక్కులను, మత స్వాతంత్ర్యాన్ని ఇచ్చిన మొట్టమొదటి ముస్లిం పాలకుడు అక్బర్. అక్బర్ హిందు ముస్లిం మత గురువులతో తాత్విక చర్చలు జరిపించి కొన్ని ఖచ్చితమైన అభిప్రాయాలు ఏర్పరుచు కొన్నాడు. సృష్టిలో ప్రాణి కోటి అంతా సమానమేనని, భగవంతుడు సర్వాంతర్యామియని, అతనికి నామ భేదమే కాని, రూప భేదం లేదని విశ్వసించాడు. అందువలన మతపరంగా ఎవరినీ హింసించరాదన్నాడు. యుద్ధంలో బందీలైన వారిని బలవంతంగా మత మార్పిడి చేయరాదని శాసించాడు. అక్బర్ కొన్నిదినములలో జంతువధను నిషేధించాడు. హిందూ శాస్త్రాభ్యాసం ను ప్రోతహిస్తూ, హిందూ తిరునాళ్ళు, ఉత్సవాలలో స్వయంగా పాల్గొనేవాడు. క్రీ.శ 1563 లో అక్బర్ హిందూ తీర్థయాత్రికుల మీద పన్ను రద్దు చేసాడు. క్రీ.శ 1564 లో జిజియా పన్నును రద్దు చేసాడు. జిజియా పన్ను అనగా "ఒక ముస్లిం రాజ్యంలో ముస్లిం కాని వారు తమ మతాన్ని అనుసరించడానికై విధించే పన్ను ను జిజియా" అని అంటారు. హిందూ పండుగలైన రాఖీ, దసరా, దీపావళి మొదలైన వాటిని తన దర్బారులో జరిపించేవాడు. తాను నిర్మించిన ఇబదత్ ఖానా' అను ప్రార్థనా మందిరంలోకి అన్ని మతాల వారికి ప్రవేశం కల్పించాడు. హిందూ, జైన, శిక్కు, పౌరశీక, క్రైస్తవ, జొరాష్ట్రియన్ మతాల ఆచార్యులు జరిపే చర్చలలో పాల్గొనే వాడు.

అక్బర్ రాజపుత్ర స్త్రీలను వివాహమాడి హిందువులకు సన్నిహితుడైనాడు. హిందువుల కర్మ, పునర్జన్మ సిద్ధాంతాలను విశ్వసించాడు. అక్బర్ 'హీరా విజయసూరి' అను జైన మతాచార్యుని భోదనలవలన మాంసభక్షణ, వేటను, జీవహింసను విడిచిపెట్టాడు. జొరాష్ట్రియన్ మతగురువైన దస్తూర్ జీ మహియార్ జీరాణా వలన ప్రభావితుడై అక్బర్ అగ్ని పూజకు ఉపక్రమించారు. సిక్కు గురువైన 'అమర్‌దాస్' ను గౌరవించి, సిక్కులకు అమృతసర్ వద్ద కొంతభూమిని దానంచేసాడు. అక్బర్ తన రాజ్యంలోని క్రైస్తవులకు ప్రార్ధనా మందిరాలను నిర్మించుకొనుటకు అనుమతి ఇచ్చాడు. సర్వమత సార మెరిగిన అక్బర్ క్రీ.శ.1579 లో అమోఘుత్వ ప్రకటన చేసాడు. దీనిని అనుసరించి రాజ్యంలోని వివిధ మతాధికారుల మధ్య అభిప్రాయ విభేదాలు ఏర్పడితే చక్రవర్తి అయిన అక్బర్ మధ్యవర్తిగా వ్యవహరించి తీర్పులను ప్రకటించేవాడు. ప్రపంచంలోని భిన్న మతాలు భగవంతుని చేరడానికి భిన్న మార్గాలని భావించి ప్రతి ఒక్క మతం నుండి ఒక్కొక్క సూత్రాన్ని గ్రహించి, వాటికి తన సొంత అభిప్రాయాలను జోడించి దీన్ ఇల్లాహి' అనుక్రొత్త మతాన్ని స్థాపించాడు. ప్రతి వ్యక్తిలో శాంతి, సహనాలను కల్గించడమే దీని ప్రధాన సిద్ధాంతం.

జహంగీర్ కూడా తండ్రి వలె మత సహనం కనబరిచినా క్రైస్తవుల బ్రహ్మచర్యాన్ని, వివాహం పట్ల అభిప్రాయాన్ని ఖండించాడు. హిందువుల దశావతరాలను దూషించి కాంగ్రాలోని జ్వాలాముఖ ఆలయాన్ని, పుష్కర్ వద్ద నున్న వరాహస్వామి దేవాలయాన్ని ధ్వంసం చేయించాడు. సిక్కుల గురువైన గురు అర్జున్ ను చంపించాడు. షాజహాన్ హిందువులు ముస్లింలను బానిసలుగా ఉంచుకోరాదని, ముస్లిం స్త్రీలను వివాహమాడరాదని శాసించాడు. బెనారస్ లోని 72 దేవాలయాలను, కాశ్మీర్, గుజరాత్, బుందేల్ ఖండ్ లలో అనేక దేవాలయాలను ధ్వంసం చేయించాడు. ఔరంగజేబు కాలంలో అక్బర్ ప్రవేశపెట్టిన మత సహన సిద్దాంతం రద్దయింది. ఇస్లాం మతేతురులపై – జిజియా, యాత్రాస్థల పన్నులను విధించాడు. భారతదేశం మొత్తాన్ని ఇస్లాం రాజ్యంగా మార్చవలెనని విఫల ప్రయత్నం చేశాడు. హిందూ దేవాలయాలను లెక్కకు మించి ధ్వంసం చేయించాడు. ఇస్లాం మతంలోని సున్నీ శాఖపై దృఢ విశ్వాసంతో షియా, బోహరాలను –ద్వేషించి, ముస్లింలకు సహితం దూరమైనాడు. ఔరంగ

జేబు ప్రదర్శించిన మత ద్వేషం వలన జాట్, సత్నామి, రాజపుత్ర, సిక్కు, మరాఠా, షియా మతస్థులు తిరుగుబాట్లు చేశారు. వీరిని అణుచుటకు తన జీవితమంతా శ్రమించాడు. చివరికి మొఘల్ సామ్రాజ్య పతనానికి కారకుడైనాడు.



**Red Fort**

## 17.3 సాంస్కృతిక పరిస్థితులు

**17.3.1. సాహిత్యము :** మొఘల్ చక్రవర్తుల కాలంలో మొదటి పాలకుడైన బాబర్ తుర్కీ భాష లో, పార్శీ భాషలో గొప్ప పండితుడు. హుమయూన్ కూడా కవిత్వాన్ని అభిమానించి గణిత, ఖగోళ, జ్యోతిష్య శాస్త్రాలను అభ్యసించాడు. అక్బర్ పరిపాలనా కాలం సారస్వతం, కళల అభివృద్ధికి ఎనలేని కృషిజరిగింది. సంక్రమమైన విద్యలేని అక్బర్ అనేక గ్రంథాలను సేకరించుకొని , సాహిత్య పరమైన చర్చలలో పాల్గొనేవాడు. అక్బర్ పరిపాలనా కాలంలో అబుల్ ఫజల్, నిజాముద్దీన్, బదౌనీ, అనేక చారిత్రక గ్రంథాలను రచించారు. అబుల్ ఫజల్ 'ఐనీ అక్బరీ' అనే గ్రంధమును రచించి, కవిరాజు అని కూడా పిలువబడ్డాడు. నిజాముద్దీన్ అహ్మద్ 'తబాకత్–ఇ–అక్బర్' అనే చరిత్ర గ్రంథాన్ని రచించాడు. బదౌనీ 'తారీఖుల్ బదౌనీ' అనే చారిత్ర గ్రంథాన్ని రచించాడు. అక్బర్ సూచనతో బాబర్ కుమార్తె అయిన గుల్ బదన్ బేగం 'హుమయూన్ నామా' ను రచించింది. అక్బర్ ప్రోత్సాహం వలన కొన్ని ముఖ్యమైన గొప్ప సంస్కృత రచనలు పార్శీ భాషలోకి అనువదింపబడ్డాయి. అక్బర్ ఆస్థానంలో హిందీ కవులైన గంగాకవి, తాన్ సేన్, కేశవదాస్ ముఖ్యమైన వారు. ఈ కాలంలో హిందీ కవులలో మిక్కిలి గొప్ప వాడు, 'రామచరిత మానస్ ' అనే పేరుతో హిందీ రామాయణాన్ని రచించిన తులసీదాస్. 'సూర్‌సాగర్' రచయితైన సూర్ దాస్, 'పద్మావతి" అను గ్రంథరచయిత జాయసీ నాటి కలవులలో చెప్పుకోదగ్గవారు..

జహంగీర్ పార్శీ భాషలో మంచి రచయిత. ఇతడు తన జీవిత స్మృతులను 'తుజక్ – ఇ – జహంగీర్'

అనే పేరిట రచించాడు. షాజహాన్ ఆస్థానంలో ఆనాడు పార్శీ, హిందీ, సంస్కృత భాషలలో ప్రసిద్ధులైన కవులు, పండితులు, వుండేవారు. వీరిలో సంస్కృతకవి, అలంకారికుడు, 'రసగంగాధర' మనే గొప్ప అలంకార శాస్త్రాన్ని రచించిన జగన్నాథుడుని పేర్కొనాలి. ఇతనే గంగానదిని స్తుతిస్తూ 'గంగాలహరీ' అనే కావ్యాన్ని రచించాడు. షాజహాన్ కుమారుడైన దారాషుకో పార్శీ పారశీక భాషలో మత, వేదాంత గ్రంథాలను రచించిన గొప్ప రచయిత. ఔరంగజేబు అరబ్బీ, పార్శీలలో గొప్పపండితుడు, అతనికి తుర్కీ, హిందీ భాషలలో పరిజ్ఞానం వుంది. ఖురాన్ కంఠస్థం చేశాడు. ఇస్లాం మత వేదాంతంలో, ధర్మశాస్త్రంలో ప్రవీణుడు. ఇతను కవిత్వాన్ని, సంగీతాన్ని, లలిత కళలను ద్వేషించిన పరిశుద్ధవాది. ఔరంగజేబు ఆస్థాన వాతావరణం, కళలకు అనుకూలమైంది కాదు.

మొఘల్ కాలంలో ప్రాంతీయ భాషలలో కూడా సాహిత్యం అభివృద్ధి చెందింది. మరాఠీలో ఏకనాథ్, తుకారాంలు భక్తి పూరితమైన కవిత్వాన్ని రూపొందించారు. సూఫీకవి అలోవాల్ హిందీలో వున్న 'పద్మావతి' అనే గ్రంధాన్ని బెంగాలీ భాషలోకి అనువదించాడు. అస్సామీ భాషలో శంకరదేవుడు భక్తి ఉద్యమాన్ని నడిపించి, అస్సామి సాహిత్యాన్ని ప్రారంభించాడు. మొఘల్ యుగంలో పర్షియన్ సాహిత్యమే కాకుండా అరబిక్, హిందీ, ఉర్దూ భాషా సాహిత్యాలు కూడా అభివృద్ధి చెందాయి. ఉర్దూ అనేపదం ఓర్దూ అనే టర్కీ పదం నుండి వచ్చింది. ఓర్దూ అంటే సైనిక శిబిరము. మొఘల్ చక్రవర్తులే కాకుండా, గుజరాత్, బీజాపూర్, గోల్కొండ, బీదర్ రాజులు కూడా ఉర్దూ సాహిత్యాన్ని పోషించారు.

## 17.3.2 వాస్తు కళ

మొఘల్ చక్రవర్తులు తమ నిర్మాణాలకు ఆధారమైన వాస్తు కళకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చారు. మొఘలులు స్వదేశీ, విదేశీ వాస్తు పద్ధతులను కలిపి నిర్మాణాలు చేశారని చరిత్రకారుల అభిప్రాయం. హిందూ, ముస్లిం రీతులు చక్కగా మేళవింపబడ్డాయి. మొఘలాయి వంశ స్థాపకుడైన బాబరు ఆగ్రా, సిక్రి, బయానా, ధోల్ పూర్, గ్వాలియర్ మొదలైన చోట్ల తటాకాలు నిర్మించాడని తెలుస్తున్నది. ఇతడు నిర్మించిన కట్టడాలు కొన్ని శిథిలమైపోగా, కొన్నింటినీ ఇప్పటికీ చూడవచ్చును. హుమాయూన్ "దిన్ పన్హ్" అనే భవనాన్ని నిర్మించగా షేర్షా కూలదోశాడని భావించడం జరిగింది. ఆఫ్ఘన్ పాలకుడైన షేర్షా మొఘల్‌లులకు రాజ్యపాలన విధానంలోనే కాక వాస్తు పద్ధతులలో కూడా మార్గదర్శకుడైనాడు. ఇతడు బీహార్ లో "ససారం" లో తన కోసం నిర్మించుకొన్న సమాధి భారతదేశంలోని ముస్లిం భవనాలలో మణిపూస లాంటిది. షేర్షా సామ్రాజ్య వైభవానికి హిందూ ముస్లిం సామరస్యానికి అది చిహ్నం.

అక్బర్ గొప్ప చక్రవర్తి రాజ్యపాలనా ధక్షుడే గాక, గొప్ప కళా పోషకుడు కూడా. అతని మత సామరస్య సిద్ధాంతాల ప్రభావం ఆనాటి వాస్తు రీతులలోనూ, అలంకరణ పద్ధతులలోనూ కనిపిస్తుంది. ఉదాహరణకు ఆగ్రా కోటలోని జహంగీర్ మహల్, ఫతేపూర్ సిక్రీలోని జోద్ బాయి ప్రసాదం, పంచమహల్, దివానీ ఆమ్, దివానీఖాస్ లను పేర్కొనవచ్చును. ఢిల్లీలోని హుమాయూన్ సమాధి అక్బర్ కాలం నాటి మరొక గొప్ప నిర్మాణం. జహంగీర్ కాలంలో ఆగ్రాకు సమీపంలోని సికింద్రా అనేచోట ఉన్న అక్బర్ సమాధి కొంత వరకు ప్రాచీన బౌద్ధ విహారాలను పోలి వుంటుంది. జహంగీర్ కాలంలో చిత్ర లేఖనానికి ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వబడింది. నూర్జహాన్ ఆగ్రాలో

ఇత్‌మద్- ఉద్దౌలా సమాధిని పాలరాయితో నిర్మించింది. పూర్తిగా పాలరాయితో నిర్మించిన మొట్టమొదటి మొఘలాయి కట్టడం ఇదే.



మొఘలుల వాస్తు శిల్పకళలు షాజహాన్ కాలంలో పరాకాష్ట నందుకొన్నాయి. షాజహాన్ నిర్మాణాలు ఆగ్రా, డిల్లీ, లాహోరు, కాబుల్, కాందహార్, అజ్మీర్, అహ్మదాబాద్, మొదలైన చోట్ల ఎక్కువగా ఉన్నాయి. ఇతడు ఆగ్రా, లాహోర్‌లలో అక్బర్ నిర్మించిన ఎర్ర ఇసుకరాయి కట్టడాలను కొన్నింటిని తొలగించి వాటి స్థానంలో తెల్ల చలువరాయి కట్టడాలను నిర్మించాడు. ఇతని కట్టడాలలో ఆగ్రా లో ఉన్న మోతీ మసీదు, తాజ్‌మహల్, ఢిల్లీలో ఉన్న ఎర్రకోట, జామే మసీదు చాలా ప్రసిద్ధమైనవి. షాజహాన్ కట్టడాలు సౌందర్యానికి, సామరస్యానికి సాటి లేనివి. ఆగ్రాలోని యమునా నదీ తీరాన గల తాజ్ మహల్ ప్రసిద్ధి చెందింది. ఈ చలువరాతి సమాధి, షాజహాన్ మిక్కిలిగా ప్రేమించిన ముంతాజ్ మహల్ జ్ఞాపకార్థం నిర్మింపబడింది. తాజ్‌మహల్ ఈ భూమికే అలంకారం. దీని రూప కల్పనకు లోదీల చతురస్ర సమాధులు, హుమాయూన్ సమాధి, నమూనాగా ఉండి ఉండవచ్చు. షాజహాన్ కూడా దీనిలోనే సమాధి చేయబడ్డాడు. భవన నిర్మాణంలో షాజహాన్ను రోమన్ చక్రవర్తి అగస్టస్ తో పోలుస్తారు. షాజహాన్ తరువాత రాజపోషణ లేక మొఘల్ వాస్తువు నిర్జీవమైంది. ఔరంగజేబు తన భార్య రబియావుద్ దౌరాని కోసం ఔరంగాబాద్‌లో ఒక సమాధిని నిర్మించాడు. 'బీబీకా మక్బారా' అనే ఈ కట్టడం చాలా సామాన్యంగా వుంది. మొఘలాయిల తుది కట్టడాలలో ముఖ్యమైనది క్రీ.శ. 1754లో నిర్మించిన సఫ్దర్ జంగ్ సమాధి ముఖ్యమైనది.

### 17.3.3 లలిత కళలు:

భారత దేశంలో ప్రాచీన కళ అయిన చిత్రలేఖనం అక్బర్ కాలం నుంచి ఒక కొత్త మలుపు తిరిగింది. ఇతను హిందూ చిత్ర కళాకారులను పర్షియన్ సాంకేతిక నైపుణ్యాన్ని నేర్చుకొని, పర్షియన్ చిత్రకళా రీతిని అనుసరించమని ప్రోత్సహించాడు. ఈ చిత్రకళ ఉన్నత ప్రమాణాలతో ఉన్న వర్ణ చిత్రాలతో సంపన్నమైనది. ఈ మొఘల్ సంప్రదాయం చేత – ప్రభావితమై రాజపుత్ర స్థానం తనదైన కంగ్రా, ఘర్వాల్ చిత్రకళా సంప్రదాయాలను రూపొందించింది. అక్బర్ ఆస్థానంలో 17 మంది హిందూ చిత్ర కళాకారులు వుండేవారు. అబ్దుస్ సమద్ గొప్ప చిత్ర కారుడు. ఇతనికి 'షిరీన్ కలమ్' లేదా 'మధుర లేఖిని' అనే బిరుదు ఉండేది. ఇతని శిష్యులలో దశవంత్ ప్రసిద్ధుడు. ఒక సేవకుని కుమారుడైన ఇతనిని అక్బర్ కనిపెట్టి ప్రోత్స హించారు. జహంగీర్ కు చిత్రలేఖనం

అంటే తఅత్యంత అభిమానం. ఇతని కాలంలో చిత్ర కళ పరాకాష్ఠనందుకొని, యదార్థమైన భారతీయ కళగా రూపొందింది. అబుల్ హసన్, ఉస్తాద్ మన్సూర్ నాడు ప్రఖ్యాతి వహించిన చిత్రకారులు. జహంగీర్ తరువాత చిత్రలేఖన కళ, క్రమంగా క్షీణించసాగింది.

బాబర్‌కు సంగీతంలో పరిజ్ఞానం కలదు. హుమాయూన్ క్రీ.శ. 1535లో మండూ పై దాడి చేసినప్పుడు అక్కడ వున్న బచ్చూ అనే గాయకుడిని తీసుకొచ్చి తన ఆస్థాన గాయకుడుగా నియమించుకొన్నాడు. అక్బర్ సంగీత కళలో ప్రావీణ్యుడు. ఈ కాలంలో తాన్‌సేన్ మిక్కిలి గొప్పవాడు. షాజహాన్ ఆస్థానాన్ని అలంకరించిన గొప్ప సంగీత విద్వాంసులలో జగన్నాథుడు. తాన్ సేన్ అల్లుడైన లాల్ ఖాన్ వుండేవారు. మొఘల్‌లు వాస్తుకళ, లలితకళలు తో పాటు 'అలంకార లేఖనకళ' అనగా రత్నాలు మొదలగు వానిని పొరిగే కళ అభివృద్ధి చెందాయి

## 17.4 సారాంశం :

మొఘులుల కాలంలో పాలక వర్గాల వారు విలాసవంతమైన జీవితం గడిపేవారు. మరోవైపు రైతులు, చేతివ ృత్తిదారులు, కార్మికులు ఆర్థిక భోగ భాగ్యాలకు నోచుకోకుండా వుండేవారు. గ్రామీణ సమాజం చాలా అసమానాలతో కూడి వున్నది. రాజులు ధనం రాళ్ళపాలు అనే నానుడి షాజహాన్ కాలంలో నిజమయింది. దివాన్-ఇ ఆమ్, దివాన్-ఇ-ఖాస్, ఎర్రకోట, మోతామసీద్, నెమలి సింహాసనం, వీటన్నింటి నీ మించిన తాజ్‌మహల్ కట్టకాల వల్ల మొఘల్ ఖజానా ఖాళీ అయింది. తోడర్‌మల్ తరువాత మొఘల్ భూమి శిస్తు విధానంలో మార్పులు వచ్చాయి. రైతుల మీద భరించలేని పన్నుల భారం పడింది.

మొఘులుల కాలంలో పారశీక భాషకు మంచి ప్రోత్సాహం లభించింది. తుర్కీ, పారశీక భాషల్లో బాబర్ మంచి పద్యరచన చేశాడు. హమాయూన్ కూడా మంచి సాహితీవేత్త, భారతదేశ చరిత్రలో అక్బర్‌కు సాంస్కృతికంగా గొప్ప పేరువుంది. అతడి ఆస్థానంలో చాలామంది రచయితలు సాహితీ సౌరభాలను నలుదిశలా వెదజల్లారు. మొఘల్‌చక్రవర్తులు గొప్ప భవన నిర్మాతలు. సాంప్రదాయ సంగీతానికి మొఘల్ సామ్రాట్ల ఆదరణ లభించింది.

## 17.5 మాదిరి ప్రశ్నలు

**I ఈ క్రింది ప్రశ్నలకు వ్యాసరూప సమాధానములు వ్రవాయుము.**

1. మొఘల్ యుగం కాలంనాటి సాంఘీక, ఆర్ధిక పరిస్దితులను వివరింపుము?
2. మొఘల్ యుగం కాలం నాటి సాంస్కృతిక పరిస్థితులను వివరించుము?
3. మొఘల్ యుగం నాటి భవన నిర్మాణాల పై ఒక వ్యాసం రాయండి?

**II ఈక్రింది ప్రశ్నలకు సంక్షిప్త సమాధానములు వ్రాయుము?**

1. మొఘల్ కాలంనాటి ఆర్ధిక పరిస్థితులను వివరించండి?
2. మొఘల్ కాలం నాటి సాంఘీక పరిస్థితులను వివరించండి?
3. మొఘల్ కాలంనాటి సాహిత్య పరిస్థితులను వ్రాయుము?
4. మొఘల్కాలంనాటి లలిత కళల గురించి వ్రాయండి?

**III ఈక్రింది ఖాళీలను పూరింపుము ?**

1. మొఘల్కాలంలోని కుటుంబవ్యవస్థ................స్వామిక వ్యవస్థ వుండేది
2. ...................సం॥లో యూరోపియన్ వర్తకులు భారతదేశంలో పొగాకును ప్రవేశపెట్టారు.
3. మొఘల్కాలంలో ......................పరిశ్రమకు పాలకులు అధిక ప్రాధాన్యత ఇచ్చారు
4. అబుల్ ఫజుల్.....................అనే గ్రంథమును రచించి ................ అనే బిరుదు పొందారు.
5. ఉర్దూ అనే పదం .................అనే టర్కీ పదం నుండి వచ్చింది
6. హుమాయున్ ...............................అనే భవనాన్ని నిర్మించాడు
7. ఆగ్రాలోని యమునానది ఒడ్డున గల నిర్మాణం పేరు......................
8. ఔరంగజేబు తన భార్య రబియాఉద్ దౌరని కోసం...............దగ్గర సమాధి నిర్మించాడు

**IV బహులైచ్ఛిక ప్రశ్నలు**

1. మొఘల్ కాలంలో ఈ క్రింది పట్టణం శాలువల పరిశ్రమకు ప్రసిద్ధి చెందినది

A) బెనారస్ B) లాహోర్ C) ఆగ్రా D) ఢిల్లీ

2. వస్త్రపరిశ్రమకు ఏ పట్టణం ప్రసిద్ది?

A) దౌలతాబాద్ B) ఔరంగాబాద్
C) అలహాబాద్ D) బెంగాల్

3. ఏ మొఘల్ చక్రవర్తి కాలంలో ప్లేగువ్యాది సంభవించింది

A) బాబర్ B) అక్బర్ C) జహంగీర్ D) ఔరంగజేబు

4. హిందీలో పద్మావతి గ్రంథ రచయిత

A) గంగాకవి B) తాన్సేన్ C) జాయసీ D) గుల్బదన్బేగం

5.ససారంలోని సమాధి ఎవరిది?

A) హుమాయున్ B) షేర్షా C) అక్బర్ D)జహంగీర్

6. అక్బర్ ఆస్థానంలోని చిత్రకారుల సంఖ్య?

A) 17 B) 27 C) 11 D)21

7. అక్బర్ ఆస్థానంలోని సంగీత విద్వాంసుడు?

A) బైరాంఖాన్ B) జగన్నాద్ C) తాన్‌సేన్ D) ఉస్తాద్

**V. జతపరుచుము**

| | | |
|---|---|---|
| 1) ఐనీ అక్బరీ | ( ) | A) గుల్‌బదన్ బేగం |
| 2) హుమాయున్ నామా | ( ) | B) జగన్నాధుడు |
| 3) రామచరితమానస్ | ( ) | C) అబుల్‌ఫజుల్ |
| 4) రసగంగాధర | ( ) | D) నిజాముద్దీన్ అహ్మద్ |
| 5) తబాకత్–ఇ–అక్బరీ | ( ) | E) తులసీదాస్ |

| | | |
|---|---|---|
| 6) హమాయూన్ | ( ) | A) తాజ్‌మహల్ |
| 7) అక్బర్ | ( ) | B) బీబీకామక్బారా |
| 8) నూర్జహాన్ | ( ) | C) ఫతేపూర్ సిక్రీ |
| 9) షాజహాన్ | ( ) | D) దీన్‌పన్హా |
| 10) ఔరంగజేబు | ( ) | E) ఇత్‌మద్–ఉద్దౌలా |

## 17.6 ఉపయుక్త గ్రంథాలు

1. Majumdar, R.C. & others : Advanced History of India
2. Spear, Perceival : History of India
3.Bipan Chandra : Modern India
4. Irwin william : Later Mughals
5. Satish Chandra : India in the 18th Century
6. Chopra : Some Aspects of Society and Culture during the Mughal Age
7. Karim : Society and Culture in Medieval India
8. Akbar Habib : The Agrarian system of Mughal India

**డా. జి. సురేంద్ర**

## పాఠము - 18

# మొగలు సామ్రాజ్యం - క్షీణత, పతనం

18.0 విషయక్రమం
18.1 లక్ష్యం
18.2 ఉపోద్ఘాతము
18.3 మొగల్ సామ్రాజ్య పతనానికి కారణాలు
18.4 ఔరంగజేబు బాధ్యత
18.5 మతవిధానము
18.6 పరిశుద్ధశాసనాలు
18.7 హిందువులపై ఆంక్షలు
18.8 జిజియా పన్ను
18.9 రాజపుత్ర విధానం
18.10 మహారాష్ట్రులు
18.11 తిరుగుబాట్లు - జాట్లు
18.12 సత్నామీలు
18.13 బుందేలుఖండ్
18.14 శిక్కుల తిరుగుబాటు
18.15 ఔరంగజేబు అనుమాన స్వభావం
18.16 బలహీనులైన వారసులు
18.17 సైనిక బలహీనత
18.18 రాజ్యవిస్తీర్ణం
18.19 నౌకాదళ నిర్లక్ష్యం
18.20 ఆర్థిక కారణాలు
18.21 వారసత్వ యుద్ధాలు
18.22 మున్సబ్‌దారీ విధానం
18.23 అవినీతి, ముఠాకక్షలు
18.24 విదేశీదండయాత్రలు
18.25 నాదిర్షా దండయాత్ర
18.26 అహ్మద్ షా అబ్దాలీ దాడులు
18.27 సర్దార్‌ల క్షీణత
18.28 ప్రాంతీయ శక్తుల విజృంభణ
18.29 స్వతంత్ర రాజ్యాల స్థాపన
18.30 ముగింపు
18.31 సారాంశము
18.32 ప్రశ్నలు
18.33 ఉపయుక్త గ్రంథాలు

## 18.1 లక్ష్యం

1526లో బాబర్ చే స్థాపించబడ్డ మొగల్ సామ్రాజ్యం అక్బర్ ఔరంగ జేబు పాలనా కాలాల నాటికి ఉచ్ఛ దశకు చేరుకుంది కానీ తర్వాత పతనం కావడం ప్రారంభమయ్యింది. అందుకు గల కారణాలను అధ్యయనం చేయడమే ఈ పాఠం ముఖ్య లక్ష్యం.

## 18.2 ఉపోద్ఘాతము

1526లో బాబర్ (1526–1530)చే స్థాపించబడ్డ మొగలు రాజ్యం హుమాయూన్ (1530–40 మరియు 1555–56) కాలంలో ఒడిదుడుకులు ఎదుర్కొని, అక్బరు (1556 –1605) కాలం నాటికి సామ్రాజ్యంగా అవతరించింది. ఔరంగజేబు కాలానికి భూపరంగా ఉచ్ఛస్థితికి చేరుకుంది. కానీ ఇదే కాలంలో మొగలు సామ్రాజ్య పతనానికి బీజాలు కూడా పడ్డాయి. మొగలు సామ్రాజ్య పతనం అకస్మాత్తుగా కానీ, అనుకోకుండా కానీ జరిగింది కాదు. ఏ సామ్రాజ్యమైనా భూపరంగా అపరిమితంగా పెరిగితే, దాని భారంగా అదే కూలుతుందనేది చారిత్రక సత్యం. దానికి మొగలు సామ్రాజ్యం అతీతమేమీ కాదు.

## 18.3 మొగల్ సామ్రాజ్య పతనానికి కారణాలు

మొగలు వ్యవస్థలో ఉన్న అనేక అంతర్గత వైరుధ్యాలు మొగలు సామ్రాజ్య పతనానికి, తద్వారా అది అంతరించడానికి కారణభూతం అయ్యాయని చెప్పక తప్పదు. మొగలు సామ్రాజ్య పతనానికి దోహదం ఎ చేసిన ముఖ్యమైన కారణాలను కింది విధంగా చర్చించవచ్చు.

## 18.4 ఔరంగజేబు బాధ్యత

దూరదృష్టి లోపించిన ఔరంగజేబు మత విధానం, రాజపుత్ర విధానం, దక్కన్ విధానాల వల్ల మొగలుల సామ్రాజ్యం కష్టాల్లో చిక్కుకుని అరాచకత్వంలో పడింది.

## 18.5 ఔరంగజేబు మత విధానం

మొగలు సామ్రాజ్య పతనానికి ప్రధాన కారణం ఔరంగజేబు అనుసరించిన మత విధానం. ఇతడు హిందువులపట్ల చూపిన వివక్షత, వారి విషయంలో అతడు ప్రవేశపెట్టిన మత విధానం మొగలు సామ్రాజ్య పతనానికి ప్రధాన కారణమైంది. అక్బరు దూరదృష్టితో అనుసరించిన పాత విధానానికి పూర్తిగా స్వస్తి పలికి, ప్రధానంగా విగ్రహారాధనకు ఆలవాలమైన భారతదేశాన్ని ముస్లిం రాజ్యంగా తీర్చిదిద్దడమే తన విధి విధాయకమని ఔరంగజేబు ప్రకటించాడు.

సింహాసనం అధిష్టించిన తొలిరోజుల్లో హిందువులపట్ల అతడు సహనం ప్రదర్శించడం జరిగింది. కానీ, రాజకీయ పరమైన కారణాలవల్ల ఆ తరవాత కొరాన్ శాసనాలను కఠినంగా అమలు జరపడానికి ఔరంగజేబు నడుంబిగించాడు. హిందూ దేశమైన (దార్–ఉల్–హర్బ్) భారతదేశాన్ని ఇస్లాం రాజ్యంగా (దార్–ఉల్–ఇస్లాం) మార్చడమే తన ధ్యేయంగా పెట్టుకున్నాడు.

## 18.6 పరిశుద్ధ శాసనాలు

సింహాసనం అధిష్టించిన కొద్దికాలానికే అతడు ముస్లిమ్ మతేతర సంప్రదాయాలను అరికట్టాలనే ఉద్దేశంతో 'పరిశుద్ధ శాసనాలను' అమలుపరిచాడు. హిందువుల చేతుల్లో పడి అపవిత్రమవుతుందనే భావంతో, నాణేలపై 'ఖలీమా'ను ముద్రించడం ఆపివేశాడు. పర్షియన్ పద్ధతి ప్రకారం జరుపుకొనే 'నౌరోజ్' పండుగ, తులాపురుష దానాలు నిషేధానికి గురయ్యాయి. సంగీతం, నృత్యం, కొరాన్ బోధనలకు వ్యతిరేకమని తలంచి, వాటినతడు మొగలు సామ్రాజ్యంలో నిషేధించాడు. ఝరోకా–ఇ–దర్శన్ ఆచారాన్ని నిలిపి వేయించాడు. దీనివల్ల పాలకుడికి తమ ఇబ్బందులను తెలిపే అవకాశం పాలితులకు లేకుండా పోయింది. ఆస్థాన ఉద్యోగులలో మూఢ విశ్వాసాలను పోగొట్టడానికి, పాదుషా పోషణ కింద ఉన్న జాతక సాముద్రిక శాస్త్రవేత్తలను, ఖగోళ శాస్త్రవేత్తలను బర్తరఫ్ చేశాడు. భోగలాలసతకు కారకులని సంగీత విద్వాంసులను, నాట్యగత్తెలను ఆస్థానం నుంచి బహిష్కరించాడు. మత్తు పదార్థాల వాడకం,ఆడంబరత్వంతో కూడిన వస్త్రధారణ నేరాలయ్యాయి. ఈ పరిశుద్ధ శాసనాలను కఠినంగా అమలు పరిచి పర్యవేక్షించేందుకు ఔరంగజేబు విస్తృతాధికారాలతో ఉద్యోగులను వినియోగించాడు.

## 18.7 హిందువులపై ఆంక్షలు

అంతేకాకుండా ఔరంగజేబు హిందువుల పై అనేక ఆర్థిక, సాంఘిక ఆంక్షలు ఎన్నిటినో విధించి, అమలు జరిపాడు. అక్బరు రద్దుచేసిన తీర్థయాత్రల పన్నును తిరిగి విధించాడు. హిందువులు తమ పండుగలైన దీపావళి, హోళీలను జరుపుకోరాదని ప్రభుత్వం శాసించింది. 1688లో హిందూ సంతలను, తిరునాళ్ళను నిషేధించడం జరిగింది. హిందువులపై అదనంగా 5% పన్ను భారం ఉండేది. ప్రభుత్వ ఉద్యోగాల నుంచి హిందువులను తొలగించడమైంది. అయితే హిందూ మతాన్ని వదిలి పెట్టి, ఇస్లాం మతాన్ని స్వీకరించిన వారికి ప్రభుత్వం అన్ని సౌకర్యాలను కల్పించింది.

## 18.8 జిజియా పన్ను

ఔరంగజేబు హిందువులపై 1679 ఏప్రిల్ లో జిజియాపన్నును విధించడం అతి అవమానకరమైంది. ఔరంగజేబు ప్రవేశపెట్టిన ఈ సంస్కరణలవల్ల అనేక అనర్థాలు జరిగాయి. అతడు అవలంబించిన హిందూ వ్యతిరేక వైఖరి మతపరమైందిగా పైకి కనిపించినా అది రాజకీయ పరమైందని. సర్వత్రా గ్రహించడం జరిగింది. దీంతో మొగల్ సామ్రాజ్యం అతలాకుతలమై విపత్కర పరిస్థితుల్లోకి నెట్టడమైంది. అందుకే విన్సెంట్ స్మిత్ అనే చరిత్రకారుడు "అక్బరు తెలివిగా హిందువుల అండతో మొగల్ సామ్రాజ్యాన్ని బలోపేతం చేస్తే, తెలివి తక్కువ పద్ధతులను అవలంబించి షాజహాన్ బలహీనపరిస్తే, అవధుల్లేని మూర్ఖత్వంతో ఔరంగజేబు మొగలు సామ్రాజ్య పతనానికి మార్గం సుగమం చేశాడనే" అభిప్రాయం వెలిబుచ్చాడు.

## 18.9 రాజపుత్రవిధానం

అక్బర్ కాలంలో మొగల్ సామ్రాజ్యాన్ని ఖడ్గం, కేడెం అయి కాపాడిన రాజపుత్రులు ఔరంగజేబు కాలం నాటికి, వారిపట్ల పూర్తి వ్యతిరేక విధానాన్ని కలిగి ఉన్నారు. 1675లో వీరు తిరుగుబాటు చేయడం జరిగింది.

పంజాబ్ సైన్యాధ్యక్షుడుగా ఉన్న మార్వార్ మహారాజు జశ్వంత్ సింగ్, 1678లో పంజాబులోని జమ్రుద్ లో మరణించాడు. అతడు మరణించిన కొద్దికాలానికే అతడి భార్యలు ఇద్దరు కుమారులకు జన్మనిచ్చారు. ఇరువురిలో ఒకరు మరణించగా రెండో కుమారుడైన అజిత్ సింగ్ ను అదుపులోకి తీసుకోమని ఔరంగజేబు ఆజ్ఞాపించాడు. అంతేకాకుండా అజిత్ సింగ్ ను ముస్లింగా పెంచాలని అతడు భావించాడు. అదీ కాకుండా 1679లో జిజియా పన్నును తిరిగి రాజపుత్రుల పై విధించడం జరిగింది. దీంతో రాజపుత్రులు, జశ్వంత్ సింగ్ మంత్రి కుమారుడైన దుర్గాదాస్ రాథోడ్ నాయకత్వంలో తిరుగుబాటు బావుటా ఎగురవేశారు. దుర్గాదాస్ 'రాథోడ్ పరాక్రమ పుష్పమని' చరిత్రకారుల ప్రశంసలందుకున్నాడు. వీరికి ఉదయపూర్ రాణా సహాయం లభించింది. రాజపుత్రులను 1679లో పుష్కర్, ఉదయపూర్ యుద్ధాలలో ఓడించి, వారి తిరుగుబాటును అణచివేసిన ఔరంగజేబు తన కుమారుడైన అక్బర్ రాకుమారుణ్ణి అక్కడ శాంతి భద్రతలను కాపాడటానికి నియమించాడు. కానీ, రాజపుత్రులు గెరిల్లా యుద్ధానికి దిగడంవల్ల అక్బర్ రాకుమారుడు ఏమీ సాధించలేకపోయాడు.

### అక్బర్ రాకుమారుడి తిరుగుబాటు

ఔరంగజేబు అనుసరించిన రాజపుత్ర విధానం అక్బరుకు సరిపడక అతడు రాజపుత్రులతో చేయి కలిపి, ఔరంగజేబు స్థానంలో తాను చక్రవర్తి కావడానికి పథకం సిద్ధం చేసుకున్నాడు. రాజపుత్రులు సహాయంతో అక్బర్ 1681లో ఔరంగజేబు పై యుద్ధానికి కూడా దిగాడు.

### ఔరంగజేబ్ దక్కన్ విధానం

మొగల్ సామ్రాజ్య పతనానికి ఔరంగజేబు అనుసరించిన దక్కన్ విధానం మరొక ముఖ్యకారణంగా చెప్పవచ్చు. ఔరంగజేబు దక్కన్ విధానం అతడి మత విధానంతో ముడిపడి ఉంది. షియా రాజ్యాలైన గోల్కొండ, బీజపూర్‌లను ఆక్రమించడం, హిందూధర్మ రక్షణ కోసం నడుంబిగించిన మహారాష్ట్రులను అణచివేయడం ఔరంగజేబు అనుసరించిన దక్కన్ విధానంలోని మౌలికాంశాలు. మరాఠీలకు బలాన్ని చేకూర్చే రాజ్యాలుగా బీజపూర్, గోల్కొండలను ఔరంగజేబు గుర్తించి, ఆ రెండు రాజ్యాలను మొగల్ సామ్రాజ్యంలో విలీనం చేసి మహారాష్ట్రుల బలాన్ని తగ్గించే ప్రయత్నం చేశాడు.

## 18.10 మహారాష్ట్రులు

బీజపూరు ను 1686లో, గోల్కొండను 1687లో మొగల్ సామ్రాజ్యంలో విలీనం చేసిన తరవాత ఔరంగజేబు మహారాష్ట్రులను అణచివేసే ప్రయత్నం చేశాడు. శివాజీ మరణానంతరం అతడి కుమారుడైన శంభాజీ పై యుద్ధం ప్రకటించాడు. యుద్ధంలో పట్టుబడ్డ శంభాజీని, ఔరంగజేబు ఆజ్ఞల మేరకు వధించడమైంది. శంభాజీ కుమారుడైన సాహూని కూడా బంధించడం జరిగింది. 1707లో ఔరంగజేబు మరణించేవరకు సాహూ బంధీగానే మొగలుల ఆధీనంలో ఉన్నాడు. మహారాష్ట్రులు ఔరంగజేబుకు వ్యతిరేకంగా మొదట రాజారాం నాయకత్వంలో తిరుగుబాటు చేశారు. రాజారాం మరణానంతరం అతడి సతీమణి తారాబాయి నేతృత్వంలో తిరుగుబాటు కొనసాగించారు. విన్సెంట్ స్మిత్ అన్నట్లు 'ఔరంగజేబు దక్కన్ విధానం అతడి కీర్తి ప్రతిష్టలకే కాకుండా అతని శరీరానికి కూడా సమాధి అయింది'.

## 18.11 తిరుగబాట్లు

ఔరంగజేబు మతవిధానంవల్ల మధురలోని జాట్లు, ఛత్రసాల్ నాయకత్వం కింద బుందేలులు, నార్నల్‌లో సత్నామీలు తిరుగుబాట్లు లేవదేశారు.

**జాట్లు**

ఔరంగజేబు మత విధానాన్ని మొదట ప్రతిఘటించినవారు జాట్లు. మొగలులు సాగించిన దురాగతాన్ని సహించలేక గోకుల్ దాస్ అనే వ్యవసాయదారుని నాయకత్వంలో తిరుగుబాటు చేసి, మొగలు ఫౌజ్ దార్ అబ్దుల్ నబీని చంపివేయడం జరిగింది. దీని పర్యవసానంగా మొగల్ సైన్యానికి, జాట్‌లకు మధ్య పోరు ప్రారంభమైంది. ఈ పోరులో గోకుల్ దాస్ మరణించాడు. అతని కుటుంబాన్ని బలవంతంగా ఇస్లామ్ మతంలోకి మార్చడమైంది. కానీ గోకుల్ దాస్ మరణం జాట్లను నిర్వీర్యం చేయలేకపోయింది.

జాట్లకు ప్లాటో వంటివాడని చరిత్రకారులు ప్రశంశించిన సూరజ్ మల్ నాయకత్వంలో వీరు మొగలు ప్రాంతాలపై దాడిచేసి, జాట్ అధికారాన్ని నెలకొల్పారు. జాట్ తిరుగుబాట్లవల్ల మొగల్ సామ్రాజ్యానికి అపార ధన, ప్రాణ నష్టం జరిగి, దాన్ని బలహీనపరిచింది.

## 18.12 సత్నామీలు

సత్నామీలు హిందువులలో ఒక తెగకు చెందినవారు. 1672లో ఒక ప్రభుత్వ అధికారి ఒక రైతును అవమానించినందువల్ల వీరు తిరుగుబాటు చేయడం జరిగింది.

## 18.13 బుందేల్ ఖండ్

బుందేల్ ఖండ్ పర్వతాలు, అరణ్యాలతో కూడిన ప్రాంతం. శివాజీ సాగించిన హిందూ మత ధర్మ రక్షణవల్ల ప్రేరేపితుడైన ఛత్రసాల్, బుందేల్ ఖండ్ లో స్వాతంత్ర్యం ప్రకటించి, ఔరంగజేబు పై సాయుధ సంఘర్షణ ప్రారంభించాడు.

## 18.14 సిక్కుల తిరుగుబాటు

'ఔరంగజేబు మతవిధానం వల్ల సిక్కులు కూడా అనేక బాధలకు గురయ్యారు. సిక్కుల తొమ్మిదో గురువు తేజ్ బహదూర్ (1670–75) ఔరంగజేబు హిందూ వ్యతిరేక విధానాన్ని ఖండించి, ప్రజలందరిని తిరుగుబాటుకు ప్రోత్సహించాడు. తేజ్ బహదూరు ను ఢిల్లీకి పిలిపించి అతడిని ఇస్లాం మతాన్ని స్వీకరించమని ఔరంగజేబు ఒత్తిడి చేశాడు. అందుకు అంగీకరించని తేజ్ బహదూర్ను ఐదురోజులు కఠిన హింసలకు గురిచేసి, 1675 డిసెంబరులో మరణశిక్ష విధించాడు.

గురుతేజ్ బహదూర్ మరణానంతరం అతడి కుమారుడు గోవింద్ సింగ్ (1675–1708) సిక్కుల పదోగురువయ్యాడు. తన తండ్రి మరణానికి కారకుడైన ఔరంగజేబు పై కసి తీర్చుకోవడానికి అతడు నిర్ణయించాడు. మొగలు, సిక్కుల మధ్య బహిరంగ యుద్ధం ప్రారంభమైంది. వారిని అణచివేయడంలో ఔరంగజేబు విఫలమయ్యాడు.

గోవింద్ సింగ్ ముక్తేశ్వర్ వద్ద మొగలులను ఓడించాడు. గోవింద్ సింగ్ అనంతరం అతని వారసుడైన బందానిని పట్టుకొని ఉరితీసినప్పటికీ, సిక్కులు ఆత్మస్థైర్యం వీడలేదు కదా, అది రోజు రోజుకు బలోపేతమై, పంజాబు నుంచి మొగలు పాలకులను తరమే పరిస్థితికి చేరింది. ఇదే మతపరమైన హింసాప్రవృత్తి కారణంగా శివాజీ నాయకత్వంలో మరాఠాలు మొగలులను ఎదిరించారు. హిందువులపట్ల మొగలులు ప్రదర్శించిన కఠిన వైఖరే మరాఠాలను మొగలులకు బద్ధశత్రువులుగా మార్చింది.

## 18.15 ఔరంగజేబు అనుమాన స్వభావం

ఔరంగజేబు అనుమాన స్వభావం గల వ్యక్తి. తన అమీర్లనుగానీ, సైన్యాధ్యకులనుగానీ, బంధువులను గానీ, చివరకు తన కుమారులను గానీ విశ్వసించేవాడు కాదు.  పర్యవసానంగా పరిపాలనా విషయంలో, రాజనీతిని ప్రదర్శించే విషయంలో అతడి కుమారులు సముచిత రీతిన తర్ఫీదు పొందలేకపోయారు. ఔరంగజేబు జీవితకాలంలో పరిపాలనా నిర్వహణ అదుపుతప్పిన తీరు అతని మరణానంతరం కూడా కొనసాగి అనిశ్చితి, గందరగోళ పరిస్థితికి దారితీసింది.

## 18.16 బలహీనులైన వారసులు

మొగలు సామ్రాజ్య పతనానికి దారితీసిన కారణాలలో ఔరంగజేబు తరవాత సింహాసనాన్ని అధిష్టించిన వారసులు అసమర్థులు కావడం ముఖ్యంగా చెప్పుకోవచ్చు. ఔరంగజేబు అనంతరం రాజ్యానికి వచ్చిన వారసులను 'కడపటి మొగలులు' అంటారు. వారు చాలా బలహీనులు. దురదృష్టవశాత్తు ఔరంగజేబు వారసులు వ్యసనాలకు బానిసలై విలాసాలలో మునిగి తేలుతూ సామ్రాజ్య పతనానికి కారణభూతులయ్యారు. మానసికంగా, శారీరకంగా, క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసం వీరిలో మచ్చుకైనా కన్పించకుండాపోయాయి.

## 18.17 సైనిక బలహీనత

మొగలుల సైనిక వ్యవస్థలోని లోపాలు మొగలు సామ్రాజ్య పతనానికి కారణాలయ్యాయి. అక్బర్ ప్రవేశపెట్టిన విధానం వల్ల పాదుషాకి సైనికులతో ప్రత్యక్ష సంబంధం చాలా వరకు తెగిపోయింది. మునసబ్ దారులనే సైనికులు తమ యజమానులుగా భావించి, వారికే విశ్వాసాన్ని ప్రకటించడం జరిగింది. వారు చక్రవర్తిపట్ల ఎలాంటి విధేయత ప్రదర్శించలేదు. ఈ లోపం ఔరంగజేబు పాలనానంతరం మరీ  కొట్టవచ్చినట్లు కనిపిస్తుంది.

మొగలు సైన్యం అనేక జాతుల సమ్మేళనం. అందువల్ల వారిలో ఐక్యత కొరవడింది. సైనికులు యుద్ధరంగానికి స్త్రీలతో పల్లకీలలో వెళ్ళేవారు. దీంతో సైనిక శిబిరాలు భోగలాలపాలకు నిలయాలయ్యాయి. స్త్రీలు, నాట్యగత్తెలతో నిండిన మొగలు సైనిక పటాలం యుద్ధ పాటవాన్ని, సైన్య గమనాన్ని మందగించేటట్లు చేసింది. మొగలుల సైనిక పద్ధతులు, యుద్ధతంత్రం, సైనిక సామగ్రి మారిన కాలానికి తగినట్లుగాలేవు. మధ్య ఆసియా యుద్ధాలలో ఇది బాగా తేలిపోయింది. పర్షియన్ల నుంచి మొగలు సైన్యం కాందహారు జయించలేకపోవడంతో మొగలుల సైనిక బలహీనత ప్రపంచానికి చాటినట్లయింది.

మొగలు సైన్యం ఆయుధాలు ఉపయోగించే పద్ధతి కూడా పాతపడిపోయింది. వారు ఎక్కువగా కవచాలను ధరించి, గుర్రాల మీద, నేల మీద ఉండి యుద్ధం చేసే సైనికులని పోషించేవారు.

## 18.18 రాజ్య విస్తీర్ణం

ఔరంగజేబు కాలంలో మొగలు సామ్రాజ్యం సువిశాలంగా విస్తరించింది. బీజపూర్, గోల్కొండ రాజ్యాలను సామ్రాజ్యంలో విలీనం చేయడంతో సామ్రాజ్య పరిధి విస్తరించి, అదుపు చేయడం మరింత కష్టంగా పరిణమించింది. రాజధానికి దూరంగా ఉన్న సంస్థానాలలో కొంతమంది తిరుగుబాటు చేసిన తీరు మొగల్ చక్రవర్తుల అసమర్ధ పరిపాలన తీరుకు సాక్ష్యంగా పేర్కొనవచ్చు.

## 18.19 నౌకాదళ నిర్లక్ష్యం

మొగలు చక్రవర్తులు నౌకాదళం ప్రాధాన్యాన్ని గుర్తించక నిర్లక్ష్యం చేయడం జరిగింది. మొగలులు నౌకాదళాన్ని నిర్మించుకోకపోవడం వారి పతనానికి కారణమైందని కొందరు చరిత్రకారుల అభిప్రాయం.మొగలు సామ్రాజ్యానికి సుదీర్ఘమైన తీర ప్రాంతం ఉన్నప్పటికీ నౌకాదళ ప్రాధాన్యతను గుర్తించి, దాన్ని నిర్మించుకొనే ప్రయత్నం చేయలేదు.

## 18.20 ఆర్థిక కారణాలు

మొగలు సామ్రాజ్య పతనానికి మరో ముఖ్య కారణం ప్రభుత్వ ఆర్థిక దుస్థితి. అక్బర్ దేశంలో పటిష్టమైన ఆర్థిక వ్యవస్థను ఏర్పాటు చేసి సామ్రాజ్య అభ్యున్నతికి పాటుపడ్డాడు. కానీ, అతడి వారసులు అదే విధానాన్ని కొనసాగించడంలో విఫలమయ్యారు. సామ్రాజ్య ఆర్థిక పటిష్టం దెబ్బతినడానికి కారణభూతుడైన మొదటి వ్యక్తి షాజహాన్. రాజులు డబ్బు రాళ్ళపాలు' అనే నానుడి షాజహాన్ పాలనా కాలంలో అక్షరాలా నిజమైంది. ఇతడి పరిపాలన కాలంలో అధిక వ్యయంతో కూడిన కట్టడాలను నిర్మించి అధిక మొత్తంలో ధనాన్ని ఖర్చుచేశాడు. మోతీ మసీదు, ఎర్రకోట, దివాన్-ఇ-ఆమ్, దివాన్-ఇ-ఖాస్, నెమలి సింహాసనం, వాటన్నిటిని మించి తాజ్ మహల్ నిర్మాణాలవల్ల మొగలు ఖజానా వట్టిపోయింది. అంతేకాకుండా షాజహాన్ భూమిశిస్తును పెంచాడు.

## 18.21 వారసత్వ యుద్ధాలు

మొగలులకు రాజ్య సంక్రమణ విషయంలో ఒక నిర్దిష్ట వారసత్వ విధానమంటూ లేదు. పెద్ద కొడుకే తండ్రి తరువాత రాజ్యానికి వారసుడనే కట్టుబాటు హిందూ ధర్మశాస్త్రాలలో ఉన్నంత నిర్దిష్టంగా ఇస్లాం మతంలో కానరాదు. యుక్త వయస్కుడైన కుమారుణ్ణి యువరాజుగా ప్రకటించి, సామ్రాజ్యాన్ని అప్పగించే ఆచారం కూడా లేకపోవడంవల్ల సామ్రాజ్యానికి ఎంతో అనర్థం జరిగింది. ఈ కారణంగా అన్ని ముస్లిం రాజ్యాలలో లాగానే మొగలు సామ్రాజ్యంలో కూడా అనేక వారసత్వ యుద్ధాలు జరిగాయి. చక్రవర్తి మరణించిన ప్రతిసారీ వారసుల మధ్య యుద్ధాలు జరిగి అపార ధన, ప్రాణ నష్టం సంభవించేది.

## 18.22 మన్సబ్‌దారీ విధానం

మొగలు సామ్రాజ్య పతనానికి మరో ముఖ్యకారణం మన్సబ్‌దారీ విధానం. అక్బర్ లో ప్రారంభమైన మన్సదారీ విధానమే రానురాను లోపభూయిష్టమైంది. ఇది ఔరంగజేలు పైనే కాకుండా అతడి వారసులపై కూడా

ప్రభావాన్ని చూపింది.

జాగీర్ కోసం అనేక మంది జాగీర్దారులు అనేక సంవత్సరాల ఎదురుచూడవలసిన అగత్యం దాపురించింది. జాగీర్లు చేతికి వచ్చినప్పటికీ, ఆభూముల నుంచి శిస్తు వసూలు చేయడం కష్టసాధ్యం అయ్యేది. అందువల్ల సైన్యంపై ఆధారపడ్డ మొగల్ పాలన పతనానికి దారితీసింది.

## 18.23 అవినీతి, ముఠాకక్షలు

చివరి మొగలుల పాలనా కాలంలో లంచాలు ఇవ్వడం ద్వారా ప్రభుత్వం నుంచి తమకు సానుకూలత లభించే విధంగా పరిస్థితి మారడంతో సామ్రాజ్యం పతనమైంది. బ్రిటిష్ వారు మొగలు సామ్రాజ్యాధినేతలకు క్రమం తప్పకుండా లంచాలు చెల్లించారు. ఉన్నత పదవులలో ఉన్నవారు సైతం లంచాలను నజరానాలుగా స్వీకరించారు. ముఠాకక్షల నుంచి మొగలు సామ్రాజ్యధినేతలు తమనుతాము రక్షించుకోవడం కోసం అసమర్థుల పైన ఆధారపడవలసి రావడంతో పరిస్థితి మరింత దిగజారింది.

## 18.24 విదేశీ దండయాత్రలు

విదేశీ దండయాత్రలు మొగలు సామ్రాజ్యాన్ని అనేక విధాలుగా కుంగదీశాయి.

## 18.25 నాదిర్షా దండయాత్ర

1739లో నాదిర్షా భారతదేశం పై దండెత్తి కోహినూర్ వజ్రం, మయూర సింహాసనంతోపాటు 15 కోట్ల రూపాయల ధనాన్ని, 300 ఏనుగులను, 10 వేల గుర్రాలను, అనేకమంది కవులను, ఎంతో విలువైన ధనరాశులను భారతదేశం నుంచి దోచుకుపోయాడు.

## 18.26 అహ్మద్ షా అబ్దాలీ దాడులు

నాదిర్షా తరువాత భారతదేశంపై అహ్మద్ షా అబ్దాలీ 1748 నుంచి 1767 సంవత్సరాల మధ్య ఏడుసార్లు దాడిచేయడం జరిగింది. అతడు లాహోర్, పంజాబులను ఆక్రమించి ఢిల్లీని దోచుకున్నాడు. ఇతడు కూడా భారతదేశం నుంచి కోట్ల రూపాయల ధనాన్ని దోచుకున్నాడు.

## 18.27 సర్దార్ల క్షీణత

సర్దార్లు మొగలు సామ్రాజ్యానికి మూలస్తంభాలు. వీరు శక్తి సామర్థ్యాలకు, త్యాగానికి పేరు. వేరువేరు జాతులకు చెందిన సర్దార్లు మొగలు సామ్రాజ్య పటిష్టతకు కృషి చేయడం జరిగింది. అలాంటి వారిలో భైరంఖాన్, అసఫ్ ఖాన్, మహబ్బత్ ఖాన్, సాదత్ ఖాలను ప్రముఖంగా చెప్పుకోవచ్చు. అలాంటి సర్దారులు అనంతర కాలంలో సామ్రాజ్యంలో కరువయ్యారు.

## 18.28 ప్రాంతీయ శక్తుల విజృంభణ

మొగలుల సామ్రాజ్య పతనానికి మరో ముఖ్య కారణం మరాఠాలు, పీష్వాల నాయకత్వంలో మరింత

బలోపేతం అవ్వడమే. పశ్చిమ, ఉత్తర భారతదేశంలో హిందూ సామ్రాజ్యాన్ని నెలకొల్పాలని వీరు చేసిన ప్రయత్నం ప్రముఖంగా పేర్కొనవచ్చు.

**ఆంగ్లేయుల విజృంభణ**

భారతదేశంలో యూరోపియన్లు, ముఖ్యంగా ఆంగ్లేయులు బలపడటం మొగలు సామ్రాజ్య పతనానికి కారణమైంది. వాస్తవానికి వ్యాపార నిమిత్తమై ఈస్ట్ ఇండియా కంపెనీ భారతదేశంలో నెలకొల్పినప్పటికీ, క్రమేణా వారు రాజకీయంగా ఎదిగి, 18వ శతాబ్దం నాటికి పూర్తిగా భారతదేశంలో తమ పరిధిని విస్తరింపజేశారు. 1757లో ప్లాసీ, 1764లో బక్సార్ యుద్ధాల్లో ఘనవిజయం సాధించడంతో బ్రిటీషువారికి ఎదురులేకుండాపోయింది.

## 18.29 స్వతంత్ర రాజ్యాల స్థాపన

బలహీనమైన కడపటి మొగలు చక్రవర్తుల అసమర్ధతను ఆసరాగా తీసుకొని అనేక రాజ్యాలు స్వాతంత్ర్యాన్ని ప్రకటించుకోవడం జరిగింది. వాటిలో బెంగాల్, ఔద్, దక్కన్, రోహిల్ ఖండ్ రాజ్యాలు ముఖ్యమైనవి.

ఈ విధంగా మొగల్ సామ్రాజ్యం నుంచి ఒక రాష్ట్రం తరవాత మరొక రాష్ట్రం చేజారింది. మొగలు సామ్రాజ్యం ఢిల్లీ, ఆగ్రా, పంజాబ్, ఆఫ్ఘనిస్థాన్లకే పరిమితం అయింది. వీటికి తోడు మహారాష్ట్రలో పీష్వాలు, పంజాబ్‌లో సిక్కులు తమ ఆధిపత్యాన్ని పెంచుకోవాలనే ప్రయత్నం చేయడం జరిగింది. ఈ పరిస్థితులలో మొగల్ పాలకుడు రెండో బహదూర్ షా 1857 లో జరిగిన తిరుగుబాటులో పాల్గొన్నాడనే కారణంగా అంగ్లేయులు అతడిని రంగూన్ జైలులో బందించడం జరిగింది. 1862లో బహదూర్ షా మరణంతో మొగల్ సామ్రాజ్యం అంతరించింది.

## 18.30 ముగింపు

ఈ విధంగా మొగలు సామ్రాజ్య పతనానికి గల కారణాలు అనేక విధాలుగా చెప్పడం జరిగింది. ఔరంగజేబు మత విధానం, ఆర్థిక, రాజకీయ పరమైన కారణాలు సామ్రాజ్యాన్ని అంతర్గతంగా దెబ్బతీయగా, ప్రాంతీయ శక్తుల విజ ృంభణ, విదేశీ శక్తుల ప్రాబల్యం బహిర్గతంగా మొగలు సామ్రాజ్య వ్యవస్థను కుదిపివేసి దాని పతనానికి దోహదం చేశాయని చెప్పక తప్పదు. ఔరంగజేబు పాలనా కాలంలో ప్రారంభమైన పతనదశ కొనసాగుతూ, బహదూర్ షా జాఫర్ కాలానికి మొగలు వంశమే అంతరించింది.

## 18.31 సారాంశము

1526లో జరిగిన మొదటి పానిపట్ యుద్ధంలో విజయం సాధించిన బాబర్ భారతదేశంలో మొగల్ రాజ్యాన్ని స్థాపించడం జరిగింది. అది అక్బర్ కాలం నాటికి సామ్రాజ్యంగా అవతరించింది. ఔరంగజేబ్ పాలనా కాలానికి అత్యంత విశాల సామ్ర్యా.ంగా ఎదిగిన మొగల్ సామ్రాజ్యం అనతి కాలంలోనే పతనం కావడం జరిగింది. ఔరంగజేబ్ అనుసరించిన మత విధానం, దక్కన్ విధానం, రాజపుత్ర విధానం తో పాటు అనేక ఇతర కారణాలు వల్ల మొదటి సామ్రాజ్యం అంతరించింది.

## 18.32 ప్రశ్నలు

1. మొగల్ సామ్రాజ్య పతనానికి ఔరంగాజేబు ఎంతవరకు బాధ్యుడు ?
2. మొగల్ సామ్రాజ్య పతనానికి కారణాలను విశ్లేషించండి.?

## ఖాళీలను పూరించండి

1. సిక్కులు తొమ్మిదో గురువు తేజ్ బహదూర్‌ను చంపించింది.........
2. సిక్కుల పదో గురువు................
3. నాదిర్‌షా భారతదేశంపై .............సంవత్సరంలో దాడిచేసాడు.
4. ఔరంగాజేబు మత విధానాన్ని మొదట ప్రతిఘటించినవారు.............
5. హిందూ ప్రజలపై జిజియా పన్నును ఔరంగజేబ్ ........సంవత్సరంలో తిరిగి విధించాడు.

## 18.33 ఉపయుక్త గ్రంథాలు


| | | |
|---|---|---|
| 1. Bamarjee A.C | : | A New History of Medieval India |
| 2. Duff James Grant | : | History of the Marathas |
| 3. Ranade M.G | : | Rise of the Maratha Power |
| 4. Saradesai G.S. | : | New History of the Maratas |
| 5. Sarkar J-N | : | Sivaji and his times |
| 6. Sherwani HK (Rd) | : | History of the Medieval Deccan |
| 7. Sriastsava A.L. | : | History of India. |


డా.డి. వెంకటేశ్వరరెడ్డి

## పాఠము - 19

# మహారాష్ట్రులు - శివాజీ

19.0 విషయ క్రమం

19.1 లక్ష్యం

19.2 ఉపోద్ఘాతము

19.3 మహారాష్ట్రుల విజృంభణకు కారణాలు

19.3.1 భౌగోళిక పరిస్థితులు

19.3.2 సాంఘీక - సాంస్కృతిక ఉద్యమాలు

19.3.3 భాష - సాహిత్యం

19.3.4 దక్కన్ సుల్తానుల పతనం

19.3.5 మొగలుల సామ్రాజ్యవాదం

19.3.6 మహారాష్ట్రుల విజృంభణ

19.4 శివాజీ (1627 - 1680)

19.5 ఉపోద్ఘాతము

19.6 శివాజీ బాల్యం - తల్లి జిజియాబాయి బోధనలు

19.7 దాదాజీ కొండదేవ్

19.8 సమర్ధరామదాసు

19.9 శివాజీ సాధించిన విజయాలు

19.10 బీజపూర్‌తో యుద్ధం

19.11 శివాజీ - మొగలులు

19.12 సూరత్ పై దాడి

19.13 పురంధర్ సంధి (1665)

19.14 మొగల్ ఆస్థాన సందర్శన (1666)

19.15 సూరత్ ముట్టడి

19.16 శివాజీ - పట్టాభిషేకం (1674 జూన్ 16)

19.17 గోల్కొండతో సంధి

19.18 కర్ణాటక దండయాత్ర

19.19 మరణం

19.20 సారాంశము

19.21 ప్రశ్నలు

19.22 ఉపయుక్త గ్రంథాలు

## 19.1 లక్ష్యం

దక్షిణ భారతదేశంలో 17వ శతాబ్ధంలో బలీయమైన శక్తిగా ఆవిర్భవించిన మహారాష్ట్రుల విజృంభణకు కారణాలను, శివాజీ నాయకత్వంలో వారు ఏకమైన విధానం మరియు శివాజీ స్వరాజ్య స్థాపన ఏవిధంగా చేశాడో వివరించడమే ఈ పాఠం ప్రధాన లక్ష్యం.

# మహారాష్ట్రులు : శివాజీ

## 19.2 ఉపోద్ఘాతము

17వ శతాబ్దంలో మరాఠాలు ఒక ప్రబలమైన శక్తిగా ఆవిర్భవించి, చరిత్ర పుటల్లో తమ స్థానాన్ని బలంగా నిలబెట్టుకున్నారు. మొగల్, దక్కన్ సుల్తానుల కింద చిన్న జాగీర్దారులుగా జీవితం ప్రారంభించిన మరాఠా సర్దారులు, వారి మత విధానానికి వ్యతిరేకంగా, తమ ప్రజలను సంఘటిత పరచి, తమ సామ్రాజ్యానికి తగిన పునాదులు ఏర్పరచుకున్నారు. వీరిలో ప్రముఖంగా పేర్కొనదగిన వ్యక్తి శివాజీ తండ్రి షాజిబోన్ స్లే, ఇతడు వేసిన పునాదులపై శివాజీ తన సామ్రాజ్యాన్ని నిర్మించాడు. ఈ పరిణామక్రమంలో మహారాష్ట్రులు మొగలులతో వైరాన్ని అనుసరించారు. తత్ఫలితంగా మొగల్ సామ్రాజ్య పతనానికి ఒక ముఖ్యమైన కారకులయ్యారు.

శివాజీ అనంతర కాలంలో మరాఠా ప్రాభవం కొడిగట్టినప్పటికీ, ప్రధానమంత్రులైన పీష్వాల సామర్థ్యం ఫలితంగా అత్యంత ఉచ్ఛదశకు ఎగబాకింది. అయితే ఈ విజృంభణకు మూడో పానిపట్టు యుద్ధం గొడ్డలి పెట్టు అయి, మరాఠాల ఐక్యతను దెబ్బకొట్టింది.

## 19.3 మహారాష్ట్రుల విజృంభణకు కారణాలు

మహారాష్ట్రుల విజృంభణకు అనేక కారణాలు దోహదపడ్డాయి.

### 19.3.1 భౌగోళిక పరిస్థితులు

మరాఠాల నివాస ప్రాంతం ప్రత్యేక లక్షణాలతో రూపుదిద్దుకుంది. దక్కన్ పీఠభూమి పశ్చిమతీరంలో ఉన్న త్రిభుజాకారం వారి నివాసం. తపతినది నుంచి వార్ధానది ఒడ్డున ఉన్న చందా వరకు మహారాష్ట్ర వ్యాపించి ఉంది. వింధ్య, సాత్పూరా పర్వతాలు, నర్మదా, తపతి నదులు వారి సహజ సరిహద్దులు. పశ్చిమ కనుమల్లోని సహ్యాద్రి పర్వత శ్రేణులు మహారాష్ట్రులకు పెట్టని కోటలు. దుర్భేద్యమైన కొండల నడుమ ఉండటంవల్ల ఈ ప్రాంతం బయటి నుంచి దాడిచేసే వారి నుంచి పూర్తిగా రక్షణ వలయంలో ఉంది. ఈ ప్రాంతం కొండలు, కోనలతో నిండి ఉన్నందువల్ల మహారాష్ట్రులు గెరిల్లా యుద్ధతంత్రాన్ని విజయవంతంగా చేపట్టగలిగేవారు. వారి పై దండెత్తిన వారికి మరాఠాలంటే వణుకు పుట్టించేవారు. మహారాష్ట్ర పర్వతాలతో నిండి ఉన్నందువల్ల వాతావరణం శీతలంగా ఉంటుంది. వర్షపాతం తక్కువ, భూములు సారవంతమైనవి కావు.

కొంకణ్ ప్రాంతం తప్ప మహారాష్ట్రలోని మిగిలిన ప్రాంతం వ్యవసాయానికి అనుకూలం కాదు. అందువల్ల మహారాష్ట్రులు కష్టించి పనిచేసి, పొట్ట పోసుకోడానికి అలవాటు పడ్డారు. ఉన్న కొద్దిపాటి భూమి పై వారు విపరీతమైన అభిమానాన్ని పెంచుకున్నారు. కుటుంబ పోషణార్థం మహిళలు సైతం పురుషులతో సమానంగా కష్టించి పనిచేసేవారు. ప్రకృతి శక్తులను ఎదిరించి నిలబడగలిగినందువల్ల వారు, స్వావలంబన, ధైర్యం, పట్టుదల,

నిరాడంబర జీవనవిధానం అలవరచుకున్నారు. ఇవే లక్షణాలు వారిలో లేకుండా ఉంటే వారు తప్పకుండా ఆకలి బాధలతో అలమటించేవారు. ఈ లక్షణాలే మహారాష్ట్రులలో మొగలులను ఎదుర్కోడానికి దోహదం చేశాయి.

## 19.3.2 సాంఘీక, సాంస్కృతిక ఉద్యమాలు

15,16 శతాబ్దాలలో మహారాష్ట్రలో సాంఘీక, సాంస్కృతిక సంచలనం భక్తి ఉద్యమం ద్వారా ఏర్పడింది. భగవంతుని దృష్టిలో మానవులందరూ సమానమేనని, ఎలాంటి తేడాలుండవని, ప్రబోధించిన ఈ ఉద్యమనాయకుల ఉపన్యాసాలు మహారాష్ట్రులను ఉగ్రూతలూగించాయి. ముఖ్యంగా ఉద్యమం వల్ల మరాఠాలలో మానవ ప్రేమ, భగవంతునిలో విశ్వాసం ఇనుమడించాయి. తుకారామ్, రామదాసు, ఏక్‌నాథ్, వామన పండితుల వంటి నాయకులు ఉద్యమాన్ని ఇతోధికంగా అభివృద్ధి చేశారు. పండరీపురం కేంద్రమైంది. పుట్టుక ఏ జాతి అయినా, వర్ణమైనా కావచ్చునని, హృదయ స్వచ్ఛీలత కలిగి ఉంటే వారంతా భగవంతుని పాత్రులు కావచ్చు అనే భక్తి ఉద్యమ నాయకుల ప్రభోదాలు మహారాష్ట్రులలో కనువిప్పు కలిగించాయి. ఉద్యమం వల్ల సాంప్రదాయికంగా వస్తున్న జాతి వైషమ్యాలు, కులపోరాటాలు, వర్గ వైషమ్యాలు చాలా వరకు మహారాష్ట్రులలో తొలగిపోయాయి. దాంతో ఉత్తేజితులై ఉద్యమంలో పాల్గొని, మహారాష్ట్రుల ఐక్యతకు నడుం బిగించి చరిత్రలో సువర్ణాధ్యాయం సృష్టించారు.

17వ శతాబ్దంలో శివాజీ మహారాష్ట్రులను ఏకం చేసేముందు వారిలో ఐకమత్యం ఏర్పడి తామందరూ ఏకజాతి వారమనే విశ్వాసం ఏర్పడి ఉంది. శివాజీ, సమర్ధరామదాసును తన ఆధ్యాత్మిక గురువుగా ఎంచుకున్నాడు.

రామదాసుకు మహారాష్ట్ర జన బాహుళ్యంలో బ్రహాండమైన గౌరవ ప్రతిష్టలున్నాయి. ఇతడు 'దాసబోధ' అనే గ్రంథం ద్వారా సమాజంలో పేరుకుపోయిన మూఢ విశ్వాసాల మీద సాంఘిక దురాచారాలు మీద విమర్శనాస్త్రాలను సంధించాడు. అంతేకాకుండా మరాఠి భాషను, మతాన్ని, జాతిని పునరుజ్జీవింపజేశాడు. 'మహారాష్ట్ర ధర్మం' అనే కొత్త సూత్రం ద్వారా మహారాష్ట్రులలో రాజకీయ ఐక్యత సాధించాలను శిష్యులకు బోధించాడు. అందువల్లనే రామదాసును మహారాష్ట్ర జాతి నిర్మాతలలో ఒకడిగా భావిస్తారు. వామదేవ్ మహ్మదీయుల ఏలుబడిలో మహారాష్ట్రులు అనుభవిస్తున్న కష్టాలను వర్ణించి, వాటి నుండి విముక్తులను చేయాలని నొక్కి చెప్పాడు. మహారాష్ట్రలో ప్రబలిన ఈ ఉద్యమాల వల్ల మూఢ విశ్వాసాల మీద, జాతి వైషమ్యాల మీద వర్గ విభేదాల మీద చావుదెబ్బ తీసినట్లయింది. అయితే ఈ ఉద్యమాలకు మరొక ప్రత్యేకత కూడా ఉంది. ఈ ఉద్యమాలకు అగ్రవర్ణాల కాకుండా నుంచి నిమ్న జాతులవారి నుంచి, సామాన్య వృత్తుల వారి నుంచి నాయకత్వం లభించింది. మహారాష్ట్రులలో సాధించిన సాంస్కృతిక పునరుజ్జీవనమే వారి రాజకీయ ఆవిష్కరణకు కారణమైందని జదునాథ్ సర్కార్ అభిప్రాయం.

## 19.3.3 భాష - సాహిత్యం

మరాఠీ సాహిత్యం, భాష ఈ రెండు మహారాష్ట్రుల ఐక్యసాధనలో తమవంతు పాత్రను పోషించాయి. మరాఠీ సాహిత్యం ప్రాచీన హిందూ సాంప్రదాయానికి చెందిన పురాణేతిహాసాల నుంచి తీసుకున్నటువంటి ఇతివృత్తాలతో రూపొందించడం జరిగింది. భక్తి ఉద్యమ ప్రవక్తలు మహారాష్ట్రులలోని అన్ని వర్గాల వారికి అర్థమయ్యే రీతిలో, మరాఠీ భాషలో తమ రచనలు కొనసాగించారు. తుకారాం, రామదాస్, వామన పండిట్ భక్తి గీతాలను పాడుకోనివారు లేరంటే అతిశయోక్తి కాదు. జదునాథ్ సర్కార్ 17వ శతాబ్దంలో సాహిత్యం, సాంస్కృతిక సేవల

వల్లనే శివాజీ రాజకీయంగా ఐకమత్యం పెంపొందించడంలో కృతకృత్యుడు కాగలిగాడని పేర్కొన్నాడు.

### 19.3.4 దక్కన్ సుల్తానుల పతనం

మహారాష్ట్రుల ఆవిష్కరణకు దక్కన్ సుల్తానుల పతనం కూడా దోహదం చేసింది. 1347లో అల్లాఉద్దీన్ హసన్ గంగూ బహమన్ షా స్థాపించిన బహమనీ రాజ్యం 15వ శతాబ్ధాంతానికి ఐదు స్వతంత్ర ముస్లిం రాజ్యాలుగా విడిపోయింది. దాంతో పరస్పర వైషమ్యాలతో, యుద్ధాలతో దక్కన్ సుల్తానులు బలహీనపడ్డారు. దక్కన్ రాజ్యాలలో మహారాష్ట్రులు దేశ్‌ముఖ్‌లుగా, దివాన్లుగా, మంత్రులుగా, జాగీర్దార్లుగా, సైనికాధికారులుగా అనేక పదవులు నిర్వహించారు. అందువల్ల మహారాష్ట్రులకు ఆ రాజ్యాల సైనిక బలాలు, బలహీనతలపై అవగాహన ఏర్పడింది. దాంతో వారు విజృంభించి శివాజీ నాయకత్వంలో స్వతంత్ర రాజ్యాన్ని స్థాపించుకోవడం జరిగింది.

దేవగిరిని పాలించిన యాదవుల పాలనా కాలంలో జరిగిన అల్లా ఉద్దీన్ ఖిల్జీ, మహ్మద్ బీన్ తుగ్లక్ దండయాత్రల ఫలితంగా దేవగిరి ఢిల్లీ సుల్తానత్ లో అంతర్భాగమైంది. ఫలితంగా మూడున్నర శతాబ్దాలపాటు ప్రాంతం మహ్మదీయుల ఏలుబడిలో ఉంది. ఈ కాలంలో ముస్లిమ్ పాలకులు కొంతమంది మహారాష్ట్రులను దేశ్‌ముఖ్‌లుగా నియమించుకొన్నారు. అయినా వీరికి రాజకీయంగా ఎలాంటి పలుకుబడిలేదు. కానీ, 15వ శతాబ్దం నుంచి మహారాష్ట్రుల పలుకుబడి పెరగసాగింది. బహమనీ రాజ్యపతనంతో దక్కన్‌లో మహ్మదీయుల ఈధిపత్యం తగ్గడం ప్రారంభమైంది. నూతనంగా ఏర్పడిన ఐదు స్వతంత్ర ముస్లిమ్ రాజ్యాలలో ఐకమత్యం, సహకారం కొరవడినందువలన స్థానికులైన మహారాష్ట్రులకు రాజకీయాల్లో కొంత స్థానం దక్కింది. ఆవిధంగా మహారాష్ట్రులను అహ్మద్ నగర్, బీజపూర్, గోల్కొండ రాజ్యాలలో ఉన్నత పదవులలో నియమించడమైంది.

గోల్కొండ రాజ్యంలో మురారిరావును మంత్రిగానూ, మదన్ పండితుడ్ని దివాన్ గానూ నియమించడం జరిగింది. నర్సీకాళీ, ఏసుపండిట్లు బీజపూర్ రాజ్యంలో ద్రష్టలుగా గణతికెక్కారు. అహ్మద్ నగర్ పాలకులు మరాఠీ బ్రాహ్మణులను దౌత్యవేత్తలుగా రాయబారులుగా నియమించుకొన్నారు. ముఖ్యంగా మాలిక్ అంబర్ కాలంలో అహ్మద్ నగర్ రాజ్యంలో అనేకమంది మహారాష్ట్రులను ఉన్నతోద్యోగాలలో నియమించడమైంది. వేలాది మంది ప్రజలు సైనికులుగా చేరారు. మొగలులతో పోరాడటానికి మహ్మదీయుల కంటే మహారాష్ట్రులే తగిన వారని అంబర్ గుర్తించి, వారిని ప్రోత్సహించాడు. వారికి గెరిల్లా యుద్ధతంత్రంలో శిక్షణ ఇప్పించాడు. తత్ఫలితంగా మహారాష్ట్రులు గొప్ప గెరిల్లా యుద్ధ వీరులుగా ప్రసిద్ధి చెందారు.

### 19.3.5 మొగలుల సామ్రాజ్యవాదం

మొగలు సామ్రాజ్యవాదం కూడా మహారాష్ట్రుల రాజకీయ జాగృతికి దోహదం చేసింది. మొగల్ చక్రవర్తులు హిందూ రాజ్యాలతో పాటుగా, ముస్లిమ్ రాజ్యాలపై కూడా దాడులకు సిద్ద పడ్డారు. దాంతో దక్కన్ సుల్తానులు కూడా మహారాష్ట్రులతో చేతులు కలిపారు. మహారాష్ట్రులకు ఈ పరిస్థితి. సదావకాశమైంది. ఔరంగజేబు సున్నీ సామ్రాజ్యవాదం దక్కన్ సుల్తానులను మహారాష్ట్రుల వద్దకు చేర్చింది.

### 19.3.6 మహారాష్ట్రుల విజృంభణ

మహారాష్ట్రులలో మొగలులపట్ల ద్వేషభావాలు రగులుతున్న సమయంలో శివాజీ జన్మించాడు. అహ్మద్ నగర్ రాజ్య పతనానంతరం భక్తి ఉద్యమంవల్ల ఉత్తేజితులైన మహారాష్ట్రులు సమర్ధవంతమైనరాజకీయ నాయకుడులేక

సంక్షోభానికి గురయ్యారు. మాలిక్ అంబర్ ప్రోత్సాహంతో మహారాష్ట్రులు రాజకీయ, సైనికరంగాల్లో సుశిక్షితులయ్యారు. ఫలితంగా వారిలో స్వాతంత్ర్య కాంక్ష రోజురోజుకు పెరగసాగింది. ఇలాంటి పరిస్థితులలో శివాజీ జన్మించడం మహారాష్ట్రుల అదృష్టంగా చెప్పవచ్చు. ప్రజలలో చెలరేగుతున్న భావాలను అర్థంచేసుకొని, వారిని మహ్మదీయ దాస్య శృంఖలాల నుంచి విముక్తి గావించి, స్వేచ్ఛా జీవులను చేయడానికి శివాజీ ఎంతో గణనీయమైన కృషి చేశాడు. శివాజీ కేవలం రాజకీయవేత్త మాత్రమే కాదు. అతడు మహారాష్ట్ర జాతిపిత. మహారాష్ట్ర సామ్రాజ్య నిర్మాత మాత్రమే కాదు, మహారాష్ట్ర జాతి నిర్మాత.

## 19.5 శివాజీ (1627–1680)

### ఉపోద్ఘాతం

మహారాష్ట్ర చరిత్రలోనే కాకుండా భారతదేశ చరిత్రలోనే శివాజీకి ప్రముఖస్థానం ఉంది. బాబరు మాదిరి వంశస్థాపకుడిగా, అక్బరు మాదిరి సామ్రాజ్య స్థాపకుడుగా, స్వాతంత్ర్యం వీరుడుగా, జాతిపితగా, దాస్యవిమోచకుడిగా, హిందూ ధర్మ రక్షకుడిగా శివాజీ ప్రఖ్యాతిగాంచాడు. శివాజీ స్థాపించిన రాజ్యం మొదట్లో చిన్నదే అయినా, క్రమేణా విస్తరించి దేశవ్యాప్తమైంది. మొగలాయిలను 'విజయవంతంగా ఎదుర్కొని శివాజీ మహారాష్ట్రులకు విశేష గౌరవాన్ని సంపాదించి పెట్టాడు. జదునాథ్ సర్కార్ అభిప్రాయం ప్రకారం "దక్కన్ రాజ్యాలలో పరమాణువుల మాదిరి చిన్నాభిన్నమై పోయిన మరాఠాలను కూడగట్టి, సమైక్య మహారాష్ట్ర జాతిగా రూపొందించిన మహోన్నతుడు శివాజీ. ఈ కార్యసాధనలో బలీయమైన మొగల్ పాదుషాల, బీజపూర్ సుల్తానుల, పోర్చుగీస్ వారిని ఎదుర్కొన్న అసహాయ శూరుడు శివాజీ. దేశ రాజకీయాల్లో మహారాష్ట్రుల ప్రాముఖ్యతకు నిదర్శనంగా ఆ కాలాన్ని మొగల్ – మరాఠా యుగంగా పిలుస్తారు.

## 19.6 శివాజీ బాల్యం – తల్లి జిజియాబాయి బోధనలు

శివాజీ 1627 ఏప్రిల్ 20న జున్నానగర్ సమీపంలోని శివనీర్ దుర్గంలో జన్మించాడు. అతడి తండ్రి పేరు షాజీ భోన్ స్లే తల్లి జిజియాబాయి. షాజీ భోన్ స్లే అహ్మద్ నగర్, బీజపూర్ రాజకీయాలలో కీలకమైన పాత్ర పోషించాడు. భోన్ స్లే మరో వివాహం చేసుకొని శివాజీని, అతని తల్లిని నిర్లక్ష్యం చేశాడు. అందువల్ల శివాజీ తల్లికి మరీ దగ్గరయ్యాడు. అతడు తన తల్లిని దేవతా స్వరూపిణిగా భావించాడు. జిజియాబాయి ప్రభావం శివాజీ పై మాటల్లో వర్ణించలేనిది. ఆమె భక్తితత్పరురాలు కావడంవల్ల, ఆ ప్రభావం శివాజీపై బలమైన ముద్రవేసింది. చిన్నతనంలో జిజియాబాయి, శివాజీకి రామాయణ, మహాభారత కథలను వినిపించి, అందులో హిందూమత వీరుల వీరోచిత గాథలను వర్ణించి చెప్పేది. జస్టిస్ రనడే, 'తల్లి నేర్పిన విద్యలతో, తనదైన శైలిలో ఒక గొప్ప వ్యక్తిగా, శక్తిగా రూపుదిద్దుకొని, తన జీవితాన్ని ఉన్నత పథంలో మలచుకొన్న వ్యక్తి శివాజీ' అని పేర్కొంటూ, శివాజీ ఆ స్థాయికి చేరుకోవడానికి, తల్లి ప్రబోధనలు ఎంతో ఉపకరించాయని" తెలిపాడు.

## 19.7 దాదాజీ కొండదేవ్

శివాజీ తల్లి తరువాత అతడి పై అత్యంత ప్రభావం చూపిన వ్యక్తి దాదాజీ కొండదేవ్. ఈయన శివాజీ

తండ్రి నేతృత్వంలో పూనాలో పనిచేసేవాడు. ఇతడు శివాజీ పైన ఎనలేని ప్రేమాభిమానాలు చూపేవాడు. దాదాజీ, శివాజీకి గుర్రం స్వారీ, యుద్ధ నైపుణ్యం వంటి అన్ని క్షాత్ర విద్యలు నేర్పించాడు. అంతేకాకుండా పరిపాలనా మెళకువలను కూడా నేర్పించాడు. తరువాత సమర్థరామదాసు, తుకారామ్ వీరు ఇరువురూ శివాజీ పై తమ ప్రభావం చూపారు. సమర్థరామదాసు, తన శిష్యుడైన శివాజీకి ప్రజలను ఎలా కన్న బిడ్డల మాదిరి చూసుకోవాలో, ప్రేమ, కరుణ, జాలి వంటి గుణాలు ఎలా కలిగి ఉండాలో, ఉపదేశం చేశాడు. తల్లి కంటే తన మాతృదేశం గొప్పదనే భావన ప్రభోదిస్తూ, అది స్వర్గంతో సమానమని, ఎల్లప్పుడూ నమ్మకం అనేది కలిగి ఉండాలనీ, అది లేనినాడు అంతా వ్యర్థమని, రామదాసు ప్రబోధించాడు.

## 19.8 శివాజీ సాధించిన విజయాలు

శివాజీ తన విజయపరంపరకు తన 19వ ఏట శ్రీకారం చుట్టాడు. 1646లో బీజాపూర్ సైనికాధికారి నుంచి తోరణ కోటను వశం చేసుకొన్నాడు. అక్కడ అతడికి అపార ధనరాశులు లభించాయి. ఆ తరవాత రాయ్ ఘడ్ కోటను వశం చేసికొని, దానిని పునర్ నిర్మించాడు. 1647లో దాదాజీ కొండదేవ్ మరణానంతరం తన తండ్రి నుంచి సంక్రమించే యావత్ ఆస్తిని వశం చేసుకొన్నాడు. ఆ తరవాత బారామతి, ఇందుపురలను నేరుగా తన ఏలుబడిలోకి తెచ్చుకున్నాడు. అనంతరం చకాన్, కొండాన దుర్గాలను వశం చేసుకున్నాడు. చకాన్, కొండానల ఆక్రమణ తరవాత శివాజీ తన దృష్టిని కొంకణ్ ప్రాంతం వైపు మరల్చాడు. థాణా జిల్లాలోని కళ్యాణ్ దుర్గం శివాజీ ఆధీనంలోకి వచ్చింది. అటు నుంచి దక్షిణ ప్రాంతం వైపున్న కొలాబా జిల్లా వైపు తన సేనలు నడిపాడు.

## 19.9 బీజపూర్ యుద్ధం

ఇది బీజపూర్ అధికారులకు వణుకు పుట్టించింది. ఏదో విధంగా, శివాజీని అదుపు చేయాలనే ఉద్దేశంతోనే వారు శివాజీ తండ్రి షాజీ బోన్ స్లే నేను ఖైదు చేయడం జరిగింది. దాంతో బీజపూర్‌పై దండెత్తాలనే కోరిక ఉన్నా, తన తండ్రి బీజపూర్ సైన్యం చేతిలో చిక్కుకొని ఉన్నందువల్ల, ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో అతడు తన దండయాత్రలకు కొంత కాలం విరామం ఇచ్చాడు. చివరకు శివాజీ తన సైనిక చర్యలను ఆపి, కొండాన దుర్గాన్ని బీజపూర్ సుల్తాన్ అదిల్షాకు అప్పగించి, తన తండ్రికి విముక్తి కల్పించాడు. 1649లో షాజీని జైలు నుంచి విముక్తి చేయడమైంది. తన తండ్రిని విడుదల చేసిన కారణంగా శివాజీ 1649 నుంచి 1655 వరకు ఆరు సంవత్సరాలపాటు యుద్ధాలు నిలిపివేశాడు. అయితే, ఈ ఆరు సంవత్సరాలలో అతడు తన సైన్యాన్ని మరింతగా పటిష్టం చేసుకోవడంలో నిమగ్నమయ్యాడు.

శివాజీ యుద్ధ చర్యలు 1656 జావళి ఆక్రమణతో తిరిగి ప్రారంభమయ్యాయి. ఇదే సమయంలో శివాజీ చరిత్ర ప్రసిద్ధిగాంచిన ప్రతాప్ కోటను నిర్మించాడు. అనంతరం కళ్యాణ్ సమీపంలోని పోర్చుగీసు స్థావరం డామన్‌ను కొల్లగొట్టి, అపార ధనరాశులను తనవశం చేసుకొన్నాడు.

## 19.10 బీజపూర్‌తో యుద్ధం

శివాజీ సాధించిన విజయాలు బీజపూర్ సుల్తాన్ ను కలవరపరిచాయి. దాంతో బీజపూర్ పాలకులు శివాజీతో పోరుచేయడానికి సన్నద్ధమయ్యారు. అఫ్జల్‌ఖాన్ నేతృత్వంలో భారీ సైన్యం, శివాజీ మీదకు నడిచింది.

"గుర్రం నుంచి దిగకుండానే శివాజీని ఇనుప సంకెళ్ళతో బంధించి బీజపూర్‌కు తరలిస్తాను" అని అఫ్జల్‌ఖాన్ బీజపూర్ దర్బారులో ప్రగల్భాలు పలికాడు. అఫ్జల్‌ఖాన్ 1659లో పండరీపురం చేరుకొని, విటో దేవాలయంలోని విగ్రహాలను ధ్వంసం చేశాడు. అనంతరం ప్రతాఫ్ ఘడ్ చేరి కృష్ణా జీ భాస్కర్ ని శివాజీ వద్దకు పంపాడు. మొదట సందేహపడినప్పటికీ, శివాజీ అఫ్జల్‌ఖాన్ ని కలుసుకునేందుకు నిర్ణయించుకున్నాడు. ఇరు వర్గాల వారు కలుసుకోడానికి అన్ని ఏర్పాట్లతో రంగం సిద్ధం చేయడం జరిగింది.

శివాజీ ఎంపిక చేసుకున్న సైన్యాన్ని ఆడవిలో ఉంచి, ఇనుప కవచం ధరించి అఫ్జల్‌ఖాన్ ను కలుసుకోడానికి వెళ్ళాడు. అతడు ముందు జాగ్రత్తగా చేతులకు పులిగోళ్ళను కూడా తగిలించుకున్నాడు. ఇద్దరు నేతలు మర్యాద పూర్వకంగా ఒకరినొకరు కౌగిలించుకొని తమ మనోభావాలను వ్యక్తీకరించుకోడానికి ఉద్యుక్తులైనప్పుడు, అఫ్జల్‌ఖాన్ తన కుయుక్తి ప్రదర్శించి శివాజీని తన బలమైన ఇనుప కౌగిలిలో బంధించి, తన కత్తితో పొడిచే ప్రయత్నం చేశాడు. శివాజీ అతికష్టం మీద అఫ్జల్‌ఖాన్ కౌగిలి నుంచి విడిపించుకొని, ఇరువురి మధ్య కత్తి యుద్ధం సాగింది. దొంగ దెబ్బ తీసేందుకు ప్రయత్నించిన అఫ్జల్‌ఖాన్ పై శివాజీ తన వాడి అయిన పులిగోళ్ళతో దాడిచేసి చంపేశాడు. అదే అదునుగా భావించిన మరాఠా 'సైన్యం, అఫ్జల్‌ఖాన్ సైన్యంపై పడి, నిర్దాక్షిణ్యంగా మట్టు పెట్టింది.

అనంతరం పనాలా, వసంతఘడ్, ఖేల్ నా, ఇతర కోటలను శివాజీ స్వాధీనం చేసుకున్నాడు. ఈ కోటలన్నిటిలో లభ్యమైన ధనరాశులతో శివాజీ 1660లో రాయఘడ్ కు చేరుకున్నాడు. అఫ్జల్‌ఖాన్ దాడి విఫలమవడంతో, శివాజీ వెనుదిరిగి చూడ కుండా తన విజయపరంపరను క ృష్ణా నదీ పరీవాహ ప్రదేశం వరకూ కొనసాగించాడు. ఆ తరువాత కూడా బీజపూర్ సంస్థానాధీశులు మరోమారు శివాజీ పై దండెత్తి పరాజయం పాలయ్యారు.

## 19.11 శివాజీ–మొగలులు

శివాజీ చివరకు మొగలు పాలకులను సైతం విడిచి పెట్టలేదు. మొగలుల ఆధీనంలో ఉన్న ప్రాంతాల పై కూడా అతడు దండయాత్రలు ప్రారంభించాడు. ఆనాటి మొగలు పాలకుడు ఔరంగజేబు శివాజీ దండయాత్రలను నివారించడానికి తన మేనమామ షయిస్తాఖాన్ ను దక్కన్ ప్రాంత గవర్నర్ గా నియమించాడు. షయిస్తఖాన్ శివాజీ సేనలను ఓడించి, కొన్ని ప్రాంతాలను వశం చేసికొన్నాడు. అయితే, శివాజీ సేనలు మొగలు సైనికులకు నరకం చూపిస్తుండటంతో, వారిని ఎలా ఎదుర్కోవాలో వ్యూహం రచించేందుకు షయిస్తఖాన్ వానాకాలంలో పూనాలో బసచేశాడు. ఆ ప్రదేశం శివాజీకి సుపరిచయం అయింది కావడంతో, శివాజీ తన వెంట కేవలం నాలుగు వందల మంది సైన్యాన్ని వెంటబెట్టుకొని, పూనా చేరి షయిస్తఖాన్ విడిది పై రాత్రి సమయంలో మెరుపుదాడి చేశాడు. షయిస్తఖాన్ కు పారిపోవడం తప్ప వేరే గత్యంతరం లేకపోయింది. శివాజీకి లభించిన విజయంవల్ల అతడి గౌరవం దశదిశల వ్యాపించింది.

## 19.12 సూరత్ పై దాడి

అనంతరం 1663లో శివాజీ సైన్యం పూనాను స్వాధీనం చేసుకొంది. 1664 జనవరి 10న శివాజీ సుశిక్షితులైన 4000 మంది సైన్యంతో, అత్యంత భాగ్యవంతమైన రేవు పట్టణం సూరత్ పై దాడి చేశాడు. సూరత్ రాష్ట్ర పాలకుడైన ఇనాయత్ ఖాన్ శివాజీతో సంప్రదింపులు జరపడానికి ఒక రాయబారిని పంపించడం జరిగింది.

రాయబారిని ఖైదు చేసి శివాజీ సూరత్ పట్టణాన్ని నాలుగు రోజులపాటు దోచుకున్నాడు. ఈ దాడిలో శివాజీకి కోటి రూపాయల ధనరాశులు లభ్యమయ్యాయి.

## 19.13 పురందర్ సంధి (1665)

ఔరంగజేబు, శివాజీని నిలువరించడానికి రాజా జైసింగ్ ని దక్కన్ ప్రాంత గవర్నర్ గా నియమించాడు. రాజా జైసింగ్ తన మేధస్సుతో శివాజీ రాజ్యాన్ని అన్ని వైపుల నుంచి ముట్టడించి, దిగ్బంధనంగావించాడు. విధిలేని స్థితిలో శివాజీ, రాజా జైసింగ్ తో సంధికుదుర్చుకొనేందుకు సిద్ధపడ్డాడు. 1665లో జరిగిన ఈ సంధిని 'పురందర్ సంధి'గా వ్యవహరిస్తారు.

ఈ ఒప్పందంలో శివాజీకి చెందిన 23 సంస్థానాలను మొగలు సామ్రాజ్యంలో విలీనం చేసేందుకు అంగీకరించాడు. శివాజీ కుమారుడు శంభూజీని మొగలుల మునసబ్ దారుగా నియమించడమైంది. సాలుకు నాలుగు లక్షల ఆదాయాన్నిచ్చే ప్రాంతాన్ని, తన ఆధీనంలో ఉన్న 23 కోటలను మొగలులకు స్వాధీనపరచడానికి, మొగలులకు అనుకూలుడుగా ఉండటానికి ఒప్పందం కుదుర్చుకున్నాడు. అదే విధంగా బీజపూరును జయించటానికి మొగల్ సైన్యానికి సాయం అందించేందుకు కూడా శివాజీ అంగీకరించాడు. అందుకు ప్రతిఫలంగా రాయఘడ్ కోటలోనూ, బీజాపూర్ లోనూ చౌత్, సర్దేశ్‌ముఖి పన్నులను వసూలు చేసుకొనే హక్కును శివాజీకి ఇవ్వడానికి ఔరంగజేబు అంగీకరించాడు.

## 19.14 మొగల్ ఆస్థాన సందర్శన : (1666)

రాజా జైసింగ్ దౌత్యం మేరకు శివాజీ, అతడి కుమారుడు శంభూజీ 1666 మే 9న ఆగ్రా కోటను దర్శించారు. శివాజీ ఆశించిన విధంగా అతడికి మొగల్ ఆస్థానంలో గౌరవ మర్యాదలు లభించలేదు.. దాంతో శివాజీ బహిరంగంగా మొగలుల పాదుషాను దూషించాడు. తద్వారా శివాజీ మొగలుల బంధి అయ్యాడు. అయినా అతడు తన ఆశలు కోల్పోలేదు. జబ్బుపడినట్లు నటించి శివాజీ, అతడి కుమారుడు శంభూజీ ఇరువురూ తప్పించుకున్నారు.

శివాజీతో మంతనాలు జరపడానికి అనాటికి మొగలులు సిద్ధంగా లేరు. వారు ఉత్తర భారతదేశంలో ఆఫ్ఘన్లతో యుద్ధాల్లో తనమునకలై ఉన్నారు. దాదాపు రెండు సంవత్సరాలు మొగలులు, మహారాష్ట్రుల మధ్య ఎలాంటి సైనిక చర్యలు జరగలేదు. శివాజీ పురందర్ సంధి షరతులకు కట్టుబడగా, దక్కన్ పాలకుడైన మౌజం రాకుమారుడు, జస్వంత్ సింగ్ ల సలహా మేరకు ఔరంగజేబు, శివాజీని రాజుగా గుర్తించాడు. శివాజీ కుమారుడు శంభూజీని 5000 పరగణాలు కలిగిన ప్రాంతానికి మన్సబ్దార్ గా కూడా నియమించడం జరిగింది. కానీ, ఈ శాంతి ఒప్పందం ఎంతో కాలం మనలేదు. 1670లో శివాజీకి, మొగలులకు మధ్య మరలా యుద్ధం ఆరంభమైంది. అనేక మంది సైనికులు మొగల్ సైన్యాన్ని వదలి, శివాజీ సైన్యంలో చేరారు. దీంతో శివాజీ అనేక కోటలను వశం చేసుకోవడానికి మార్గం సులభతరమైంది. 1670లో అనేక మంది శివాజీకి కప్పం చెల్లించేందుకు ఒడంబడిక చేసుకొని, ఆయా ప్రాంతాలను వారే పాలించుకోవడం జరిగింది.

## 19.15 సూరత్ ముట్టడి

1670లోనే శివాజీ మరోమారు సూరత్‌ను ముట్టడించి 66 లక్షల కప్పం పొందాడు. 1670 నుంచి 1674 వరకు మరాఠాలు ఎదురులేకుండా విజయపరంపర కొనసాగించారు. దీంతో దక్కన్లో మొగలుల ఆధిపత్యానికి గండిపడింది.

## 19.16 శివాజీ పట్టాభిషేకం (1674, జూన్ 16)

1674 నాటికి శివాజీ పెద్ద రాజ్యాన్ని జయించాడు. రాయ్‌ఘడ్ కోటను పునరుద్ధరించాడు. 1674 జూన్ 16న వైభవంగా శివాజీ పట్టాభిషేకం జరుపుకొన్నాడు. బెనారస్ కు చెందిన వేదపండితుడు గాగబట్ట ఆధ్వర్యంలో స్థానిక యూరోపియన్లు, వేలాది మంది తిలకిస్తుండగా శివాజీ పట్టాభిషేకం జరిపించుకున్నాడు. ఈ సందర్భంగా శివాజీ "ఛత్రపతి" అనే బిరుదును స్వీకరించడం జరిగింది. దీంతో మహారాష్ట్రలో ఒక నూతన శకం ప్రారంభమైంది.

## 19.17 గోల్కొండ సంధి

స్వయంగా శివాజీ గోల్కొండ రాజ్యానికి వెళ్ళి ఆ రాజ్య మంత్రులు అక్కన్న, మాదన్నలతో ఒక ఒప్పందాన్ని కుదుర్చుకున్నాడు. అనంతరం శివాజీ శ్రీశైలం, తిరుపతి, కాళహస్తిలను దర్శించి అప్పటికే అక్కడికి చేరుకున్న తన సైన్యాన్ని కలుసుకొని నెల్లూరు, జింజిలను స్వాధీనపరచుకున్నాడు.

## 19.18 కర్నాటక దండయాత్ర

పాండిచ్చేరి వద్ద ఉన్న ఫ్రెంచి వారితో స్నేహం చేసి, కర్నాటకలో అధిపతిగా ఉన్న షేర్ ఖాన్‌ను ఓడించి, తూర్పు కోస్తానంతా ఆక్రమించుకున్నాడు. అనంతరం తుంగభద్ర, కావేరి నదుల మధ్య ఉన్న ప్రాంతమంతా శివాజీ ఆధీనంలోకి వచ్చింది. శివాజీకి లభించిన విజయపరంపర తన సవతి తల్లి కుమారుడు వెంకోజీలో కలవరం కలిగించింది. దాంతో అతడు శివాజీ ఆధిపత్యాన్ని అంగీకరించాడు. అనంతరం పశ్చిమతీరంలోని కర్నాటక ప్రాంతాన్నంతా జయించి, తూర్పున బ్రోచ్ వరకు దాడులను కొనసాగించి, శివాజీ తిరిగి మహారాష్ట్ర చేరుకున్నాడు.

శివాజీ తన రాజ్యానికి 'స్వరాజ్య' అని నామధేయం చేశాడు. స్వరాజ్య ఉత్తరాన నేడు ధర్మపూర్ గా వ్యవహరిస్తున్న రామానగర్ నుంచి దక్షిణాన గంగావతి నది వరకు విస్తరించి ఉంది. పూనా జిల్లాలో అనేక ప్రాంతాలు, సతారా యావత్తూ, కొల్హాపూర్ లో చాలా భాగం, మైసూర్ లోని ఉత్తర, మధ్య, తూర్పు ప్రాంతాలు, నేటి ఆంధ్రప్రదేశ్ లోని చిత్తూరు జిల్లా తమిళనాడులోని అర్కాట్ జిల్లా స్వరాజ్యలో అంతర్భాగమయ్యాయి.

## 19.19 మరణం

శివాజీ తాను జయించిన స్వరాజ్యను ఆరు సంవత్సరాలపాటు పాలించి, తన 53వ ఏట 1680 ఏప్రిల్ 13న మరణించాడు. తన కడపటి రోజులలో శివాజీ తన కొడుకు శంభాజీ దుష్ప్రవర్తనవల్ల అశాంతి, ఆందోళనలతో జీవించాడు.

## 19.20 సారాంశము

17వ శతాబ్ధంలో దక్షిణభారతదేశంలో మాహారాష్ట్రులు బలీయమైన రాజకీయ శక్తిగా అవతరించడం జరిగింది. మరాఠాల రాజకీయ విజృంభణకు వారు నివసించిన ప్రాంతంలోని భౌగోళిక పరిస్థితులు, సాంఘిక, సాంస్కృతిక ఉద్యమాలు, వారి భాష –సాహిత్యం అతి ముఖ్యమైన కారణాలు. వీటితోపాటుగా దక్కన్ సుల్తానుల బలహీనత, శివాజీ నాయకత్వం ఇతర కారణాలుగా చెప్పవచ్చు. శివాజీ మహారాష్ట్రులనందరినీ ఏకంచేసి మహమ్మదీయుల సామ్రాజ్యాన్ని ఎదిరించి, స్వరాజ్యను స్థాపించగలిగాడు

## 19.21 ప్రశ్నలు

1. మహారాష్ట్రుల విజృంభణకు గల కారణాలను విశ్లేషించండి?
2. శివాజీ స్వరాజ్యం ఏవిధంగా స్థాపించగలిగాడు?
3. శివాజీ వ్యక్తిత్వాన్ని, అతడిపై ప్రభావం చూపిన అంశాలను పేర్కొనండి?

### జతపరచండి

| | | |
|---|---|---|
| **1.** 1627 | (   ) | ఎ. శివాజీ మరణం |
| 2. 1665 | (   ) | బి. శివాజీ జననం |
| 3. 1674 | (   ) | సి. శివాజీ మొగల్ ఆస్థాన సందర్శన |
| 4. 1680 | (   ) | డి. శివాజీ పట్టాభిషేకం |
| 5. 1666 | (   ) | ఇ. పురంధర్ సంధి |

### ఖాళీలను పూరించండి

1. శివాజీ తల్లి............................
2. శివాజీ తండ్రి...................................
3. శివాజీకి క్షత్రియ విద్యలు నేర్పించిన గురువు..........................
4. దాసబోధ గ్రంథ రచయిత........................
5. శివాజీ బిరుదు........................

## 19.22 ఉపయుక్త గ్రంథాలు


| | | |
|---|---|---|
| 1. Bamarjee A.C | : | A New History of Medieval India |
| 2. Duff James Grant | : | History of the Marathas |
| 3. Ranade M.G | : | Rise of the Maratha Power |
| 4. Saradesai G.S. | : | New History of the Maratas |
| 5. Sarkar J-N | : | Sivaji and his times |
| 6. Sherwani HK (Rd) | : | History of the Medieval Deccan |
| 7. Sriastsava A.L. | : | History of India. |


**డా. డి. వెంకటేశ్వర రెడ్డి**




Maratha Kingdom, Shivaji empire Map

**పాఠం - 20**

## శివాజీ పరిపాలన

**20.0 విషయక్రమం**

**20.1 లక్ష్యం**

**20.2 శివాజీ వారసులు**

**20.3 శివాజీ పరిపాలన**

**20.4 అష్టప్రధానులు**

**20.5 రాష్ట్ర, స్థానిక ప్రభుత్వాలు**

**20.6 రెవిన్యూ విధానం**

**20.7 సైనిక పాలన**

**20.8 మతవిధానం**

**20.9 ముగింపు**

**20.10 సారాంశము**

**20.11 ప్రశ్నలు**

**20.12 ఉపయుక్త గ్రంథాలు**

## 20.1 లక్ష్యం

శివాజీ పరిపాలనా విధానాన్ని వివరించడమే ఈ పాఠ్యం ముఖ్యలక్ష్యం.

### 20.2 శివాజీ వారసులు

శివాజీ తరువాత శంభూజీ (1680-89) రాజ్యానికి వచ్చాడు. శివాజీతో పాటు మొగల్ ఆస్థానాన్ని 1666లో సందర్శించాడు. ధైర్యసాహసాలు గలవాడు. కానీ విషయాసక్తుడై దుర్నీతితో వ్యవహరించేవాడు. అందువల్ల శివాజీ 1678లో శంభూజీని పలా కోటలో బంధించాడు. కానీ చెరసాల నుంచి తప్పించుకొని మొగల్ సేనాని......

### 20.3 శివాజీ పరిపాలన

శివాజీ (1627 -1680) సైన్యాలను నడిపించడంలోనూ, గెరిల్లా యుద్ధతంత్రంలోనూ, ఎంత ప్రతిభను ప్రదర్శించాడో అంతే ప్రతిభను పరిపాలకుడిగా కూడా ప్రదర్శించడం జరిగింది. సామ్రాజ్య సుస్థిరతకు, ప్రజాసంరక్షణకు పాలనాపాటవం ముఖ్యమని శివాజీ గ్రహించాడు. అందువల్ల షేర్షా, అక్బర్ మాదిరి సామ్రాజ్య విస్తరణతోపాటు శివాజీ సమర్థవంతమైన పరిపాలనా విధానాన్ని కూడా ప్రవేశపెట్టాడు. అందుకే 'ప్రపంచంలోని

ప్రతి యోధుని మాదిరి శివాజీ కూడా గొప్ప పరిపాలకుడని' రాలిన్సన్ అనే చరిత్రకారుడు. అభిప్రాయపడ్డాడు.

మధ్యయుగాల నాటి సాంప్రదాయానికి అనుగుణంగా శివాజీ నిరంకుశుడుగా వ్యవహరించాడు. కానీ, ప్రజల శ్రేయస్సును ద ృష్టిలో ఉంచుకొని వ్యవహరించినందువల్ల అతడి పరిపాలనా విధానాన్ని దిలావర్ తో చేతులు కలిపాడు. అయితే అనతి కాలంలోనే దిలావర్తో విభేదాలు ఏర్పడగా, పారిపోయి. మహారాష్ట్ర చేరాడు. తన కుమారునిలో ఎలాంటి మార్పు రానందువల్ల శివాజీ మనస్తాపం చెంది ఇతడిని తిరిగి చెరసాలలో బంధించాడు. తన కుమారులిద్దరిలో ఎవ్వరినీ తన వారసుడిగా ప్రకటించకుండా శివాజీ 1680లో మరణించాడు.

దీన్ని అవకాశంగా తీసుకొని శివాజీ రెండో భార్య పోర్యబాయి తన కుమారుడు రాజారామ్ ను రాజును చేయాలని ప్రయత్నాలను ప్రారంభించింది. కానీ శంభూజీ కారాగారం నుంచి తప్పించుకొని, సైన్యాన్ని సమకూర్చుకొని రాజధాని రాయ్ ఘడ్ ను స్వాధీనం చేసుకొని, రాజ్యాభిషిక్తుడయ్యాడు.అయితే శంభూజీ రాజ్యానికి వచ్చిన తరువాత విలాసపురుషుడయ్యాడు. రాజ్య వ్యవహారాలను అశ్రద్ధ చేశాడు. అంతేకాకుండా మొగల్ పాలకుడైన ఔరంగజేబును ఎదిరించి పారిపోయి వచ్చిన అతడి కుమారుడు అక్బర్ రాకుమారునికి ఆశ్రయమిచ్చి ఆదరించాడు. దీంతో ఔరంగజేబు కయ్యానికి కాలుదువ్వినట్లయింది. ఔరంగజేబు 1689లో శంభూజీ పై దండెత్తాడు. సంగమేశ్వం దగ్గర జాగిఉన్న శంభూజీని బంధించి చంపివేయడం జరిగింది. అనంతరం మొగల్ సైన్యం రాయ్ఘడ్ కోటను ముట్టడించింది. శంభూజీ కుమారుడు సాహు మొగలులకు బంధీలుగా చిక్కారు.

శంభూజీ మరణంతో మహారాష్ట్ర జాతీయ పోరాటం అంతం కాలేదు. మరాఠాలు వెంటనే తేరుకొని అతడి తమ్ముడైన రాజారామ్ (1689-1700) నాయకత్వంలో మొగలులకు వ్యతిరేకంగా జాతీయోద్యమాన్ని ప్రారంభించడం జరిగింది. రాజారామ్, శివాజీ రెండో కుమారుడు. శంభూజీ దుర్వర్తనుడైనందువల్ల తన కుమారుడు రాజారామ్ కు వారసత్వం హక్కు కోసం పోర్యాబాయి తగాదాకు దిగింది. కానీ శివాజీ మరణంతో ఆమె ప్రయత్నాలు కొనసాగలేదు. (శివాజీ అనంతరం శంభూజీ సింహాసనానికి వచ్చి వీరికి అన్ని సౌకర్యాలు కల్పించాడు. రాయ్ ఘడ్ పై దాడి సందరరేలో రాజారామ్, అతడి భార్య తారాబాయి జింజికి పారిపోయారు.) సాహు మొగలులకు బంధీగా చిక్కిన తరవాత రాజారామ్ రాజుగా ప్రకటించుకున్నాడు. అప్పటి నుంచి రాజారామ్. తారాబాయి ఇరువురూ ఔరంగజేబుకు కంటి మీద కునుకు లేకుండా చేశారు. దీంతో ఔరంగజేబు, జులికేర్ ఖాన్ నేత ృత్వంలో పెద్ద సైనిక పటాలాన్ని జింజి పైకి పంపాడు. కానీ ఏడాదిన్నరపాటు పోరాడినా జింజి కోటను మొగలు సైన్యం జయించలేక పోయింది. ఈలోగా రాజారామ్ కోట నుంచి తప్పించుకొని 1698-99 నాటికి మహారాష్ట్రకు చేరుకోవడం జరిగింది. కానీ అతడి భార్య తారాబాయి, మొగలులను ప్రతిఘటించి పోరాడింది. 1700లో ఔరంగజేబు తానే స్వయంగా బయలుదేరాడు. కానీ ఔరంగజేబు సతారా ముట్టడిలో ఉండగా రాజారామ్ ఖాందేష్, బీరార్, శ్రేయస్కర నియంతృత్వంగా భావించవచ్చు. చక్రవర్తి సర్వాధికారి, అతడి ఆజ్ఞ శాసనం. తన అధికారాన్ని ప్రకటిస్తూ తన పట్టాభిషేక సమయంలో "క్షత్రియకుల వతంస, సింహాసనాధీశ్వర, మహారాజ, చత్రపతి, శకకర్త" అనే బిరుదులు శివాజీ స్వీకరించాడు.

## 20.4 అష్ట ప్రధాన్లు

పరిపాలనలో తనకు సహకరించేందుకు శివాజీ ఎనిమిది మంది మంత్రులను నియమించుకున్నాడు. వారినే 'అష్టప్రధాన్' లు అని వ్యవహరిస్తారు. మధ్యయుగాల నాటి సాంప్రదాయం ప్రకారం వీరిని మంత్రులనడం కంటే సలహాదారులనడం ఉచితమవుతుంది. అష్టప్రధాన్‌ల నియామకం, బర్తరఫ్ అధికారం పూర్తిగా చత్రపతిదే.

అష్ట ప్రధాన్లు కింది విధులను నిర్వహించేవారు.

**1. పీష్వా:** ఇతడు ప్రధానమంత్రి. తన సహచర మంత్రుల మీద ఇతడికి పర్యవేక్షణాధికారం ఉంది. పీష్వాను ముఖ్యప్రధాన్ అని కూడా పిలిచేవారు. రాజకీయ, పాలనా వ్యవహారాలను, ప్రజాసంక్షేమాన్ని నిర్వహించేవాడు. ముఖ్యమైన అధికారుల పనిని పర్యవేక్షించి, పాలనా యంత్రాంగం ఎలాంటి ఒడుదుడుకులు లేకుండా చూడటం ఇతడి విధి. రాజపత్రాల మీద ఇతడి అధికార ముద్ర తప్పనిసరిగా ఉండేది.

**2. అమాత్య:** ఇతడు ఆర్థిక మంత్రి. అమాత్యను 'మజుందార్' అని కూడా పిలిచేవారు. రాజ్య రాబడి, వ్యయం ఇతడి పర్యవేక్షణ కింద ఉండేవి. ముఖ్యమైన ఆదాయ, వ్యయ పత్రాలన్నిటిపైన ఇతడి సంతకం ఉండేది.

**3. మంత్రి:** ఇతడు స్వదేశీ వ్యవహారాల మంత్రి. చత్రపతి కార్యక్రమాలు, కొలువు కూటంలో జరిగే ముఖ్య సంఘటనలు, విధి విధానాలు రాసి లిఖిత పూర్వకంగా భద్రపరచడం ఇతడి విధి. మంత్రిని 'వఖియ నావిస్' అని కూడా పిలిచేవారు.

**4. సచివ్ :** ఇతడు అంతరంగిక వ్యవహారాల మంత్రి, సచివ్ కు 'షురు- నావిస్' అనే పేరు కూడా ఉంది. రాజ ఉత్తరాలను, అధికార ప్రకటనలను సరిగా రాయించడం, రాజ ముద్రికను వేయడం ఇతడి విధులు. పరగణా, మహల్ పాలనా విభాగాల జమాఖర్చులను తనిఖీ చేయడం కూడా ఇతడి అధికార పరిధిలోనిదే.

**5. సుమంత్ :** ఇతడు విదేశీ వ్యవహారాలను పర్యవేక్షించే మంత్రి. విదేశీ రాజ్యాలతో సంబంధాలు, యుద్ధాలు, శాంతి ఒడంబడికలు సాగించి, సంబంధ బాంధవ్యాలు నెలకొల్పడం ఇతడి విధులు.

**6. సేనాపతి:** ఇతడు సైనికశాఖకు ఆధిపత్యం వహించేవాడు. సైనికుల నియామకం, క్రమశిక్షణ ఇతడి బాధ్యతలు. యుద్ధరంగంలో ఎక్కడెక్కడ, ఏయే సైన్యాలను నియోగించాలో ఇతడే నిర్ణయించేవాడు.

**7. పండిత్ రావ్:** ఇతడు మత విషయాలకు అధిపతి. ఇతడిని 'ధనాధ్యక్ష' అని కూడా వ్యవహరించేవారు. దాన ధర్మాలు, విద్యాపోషణ, ముఖ్య పండుగలు, మతపరమైన తిథులకు తేదీలు నిర్ణయించడం ఇతడి విధులు. మతపరమైన వివాదాలలో న్యాయాధీశుడుగా కూడా పండిత్ రావ్ వ్యవహరించేవాడు. మతసంస్థల రక్షణ, గోబ్రాహ్మణ రక్షణ, మత సూత్రాల ఆచరణ, రాజ్యంలో ప్రజలు నీతివంతమైన జీవితాన్ని సాగించేటట్లు చూడటం ఇతడి బాధ్యతల్లోకి వస్తాయి.

**8. న్యాయాధీశ్:** ఇతడు న్యాయశాఖ మంత్రి. చక్రవర్తి అనంతరం రాజ్యంలో న్యాయాదీశ్ ఉన్నత న్యాయాధిపతి.

పండిత రావ్, న్యాయాదీశ్ ఇరువురు తప్ప అష్ట ప్రధాన్‌లలో, మిగిలిన ఆరుగురు మంత్రులు అవసరకాలంలో సైనిక విధులను కూడా తప్పనిసరిగా నిర్వహించాలి. దీన్ని అష్టప్రధాన్ ప్రత్యేకతగా చెప్పవచ్చు. వీరి పదవీ కాలం చక్రవర్తి ఇష్టాయిష్టాల పై ఆధారపడి ఉండేది. వీరి సేవలకు ప్రతిఫలంగా భూములకు ప్రతిగా నెల జీతాలు శివాజీ నిర్ణయించాడు. ఈ పదవులు వంశపారంపర్యం కాదు.

## 20.5 రాష్ట్ర, స్థానిక ప్రభుత్వాలు

పరిపాలనా సౌలభ్యం కోసం శివాజీ తన స్వరాజ్యాన్ని నాలుగు ఉపరాజ్యాలుగా, (రాష్ట్రాలుగా) విభజించాడు. ప్రతి ఉపరాజ్యం ప్రాంతాలుగా, ప్రాంతాలు పరగణాల కింద, పరగణాలు తరఫ్‌గా, తరఫ్‌ను మోజాలుగా విభజించడం జరిగింది. ఉపరాజ్యానికి అధిపతి వైస్రాయ్ లేదా రాజప్రతినిధి. చక్రవర్తికి మాదిరిగా ఇతడికి కూడా ఎనిమిది మంది ముఖ్య ఉద్యోగులు పరిపాలనలో సహకరించేవారు. ముఖ్యదేశాధికారి ప్రాంత్ అధికారి. హవల్ దార్ తరఫ్ కు బాధ్యత వహించేవాడు.

పాలనా యంత్రాంగంలో గ్రామం కడపటి విభాగం. పటేల్, కులకర్ణి గ్రామాధికారులు, అనాదిగా వస్తున్న సాంప్రదాయాలను అనుసరించి గ్రామ పాలన జరిగేది.

## 20.6 రెవిన్యూ విధానం

'స్వరాజ్' విస్తీర్ణంలో చిన్నది. సహజంగా పర్వతమయం కావడంవల్ల ఆదాయ మార్గాలు తక్కువగా ఉండేవి. రెవిన్యూ విధానంలో శివాజీ చాలా వరకు తోడర్మల్, మాలిక్ అంబర్ విధానాన్నే అనుసరించడం జరిగింది. కధి అనే కొలతబద్దతో భూమిని సర్వే చేయించి, కొలిచిన భూమిని పట్టాల ద్వారా రైతులకు పంచి ఇచ్చాడు. పన్ను వేలంవేసే పద్ధతిని రద్దుచేశాడు. పండిన పంటలో 1/4 వంతు పన్నుగా విధించాడు. తరవాత అనేక చిల్లర పన్నులను రద్దు చేసి భూమి పన్నును 1/3 వంతుగా పెంచాడు. దీంతో ఉద్యోగులతో నిమిత్తం లేకుండా రైతు తానెంతశిస్తు ప్రభుత్వానికి చెల్లించాలో శాశ్వతంగా నిర్ణయమైంది. శిస్తు ధనరూపంలో గానీ, ధాన్యరూపంలో గాని చెల్లించడానికి రైతుకి వెసులుబాటును కల్పించడమైంది. వ్యవసాయాన్ని ఇతోధికంగా ప్రోత్సహించడం జరిగింది. రైతు తన ఫలసాయాన్ని తన ఇష్టం వచ్చినట్లు వినియోగించుకోవడానికి స్వేచ్ఛను ఇవ్వడం జరిగింది.

జమీందారీ విధానం రద్దయి రైత్వారీ విధానం అమల్లోకి వచ్చింది. పన్నులు వసూలు చేసే అధికారులకు జాగీర్లకు బదులు జీతాలను చెల్లించడం జరిగింది. కానీ, వారికి ఎలాంటి రాజకీయాధికారాలు లేకుండా చేసి శివాజీ జాగ్రత్త పడ్డాడు. అతివృష్టి,అనావృష్టి కాలాల్లో ప్రభుత్వం రైతులకు వాయిదా పద్ధతి పై రుణాలు మంజూరు చేసింది. విత్తనాలు, పశువుల పంపకం కూడా జరిగింది. అందువల్లనే "శివాజీ కాలంలో లెక్కలు ఎంతో జాగ్రత్తగా తయారు చేసేవారని, రైతులకు ఎలాంటి కష్టం కలగలేదని" కెనడీ అభిప్రాయపడగా, "శివాజీ పాలన సమర్థంగా నడిచిందని, ప్రజల అభివృద్ధికి అనుకూల వాతావరణం ఏర్పడిందని గ్రాంట్ డఫ్ పేర్కొన్నాడు.

స్వరాజ్ వెలుపల శివాజీ తాను నేరుగా పాలించని ప్రజల నుంచి "చౌత్", "సర్దేష్‌ముఖి" అనే పన్నులను వసూలు చేశాడు. మహారాష్ట్రుల దోపిడీ దండయాత్రలకు గురికాకుండా ఉండేందుకు కొన్ని ప్రాంతాల నుంచి వసూలు చేసే పన్ను 'చౌత్'. ఇది జిల్లా మొత్తం మీద అంచనా వేసిన ఆదాయంలో నాలుగోవంతు ఉంది. సర్దేష్ ముఖిని శివాజీ గౌరవార్థం చెల్లించడమైంది. ఈ పన్ను జిల్లా మొత్తం ఆదాయంలో పదోవంతు ఉండేది. చౌత్, సర్దేశముఖి పన్నులు శివాజీ అధికారం త్వరగా విస్తరించడానికి మంచి అవకాశాన్ని కలిగించాయి.

## 20.7 సైనిక పాలన

శివాజీ గొప్ప యోధుడు. సైనిక వ్యూహ రచనా చతురుడు. తన రాజ్యం శత్రు పరివేష్టితమై ఉన్నందువల్ల శివాజీ సైనిక పాలనకు ఎంతో ప్రాధాన్యం ఇవ్వవలసి వచ్చింది. యాదవ రామచంద్రుని' కాలంలో మహారాష్ట్రులకు స్థిర సైన్యం అంటూ ఏదీ లేదు. మాలిక్ అంబర్ కాలంలో వ్యవసాయ పనులు చేసుకొనే వారిని తత్కాలిక సైనికులుగా నియమించేవారు. అంతేకాకుండా బాణాలు వేయడం, బరిసెలు విసరడం తప్ప వీరికి తుపాకులు, ఫిరంగులు ఉపయోగించడంలో శిక్షణ లేదు. ఈ విధానం సరైంది కాదని భావించి శివాజీ దాన్ని రద్దు చేశాడు. సిద్ధ సైన్యాన్ని నెలకొల్పి వారికి సంవత్సరమంతా జీతాలిచ్చే పద్ధతిని శివాజీ మొట్ట మొదటిసారిగా ఏర్పాటు చేశాడు. విభిన్నమైన భౌగోళిక పరిస్థితులు కలిగిన మహారాష్ట్ర ప్రాంతంలో సైన్యం అత్యంత చురుకుగా సంచరించేలా చర్యలు చేపట్టాడు. గెరిల్లా యుద్ధంలో మహారాష్ట్ర సైనికులు సిద్ధహస్తులు. సైన్యం పరిరక్షణ బాధ్యతను తానే స్వయంగా పర్యవేక్షించేవాడు. సైన్యంలోని సైనికులు చూపే ప్రతిభాపాటవాలను బట్టి వారికి వివిధ హోదాలను కల్పించడమే కాకుండా, ఏడాది పొడవునా జీతాలు చెల్లించే ఏర్పాట్లు చేశాడు. సైన్యాధ్యకుని 'సేనాపతి' అని పిలిచేవారు. ఇతడు అష్టప్రధాన్లలో ఒకడు. కానీ యుద్ధ సమయంలో చక్రవర్తే స్వయంగా సైన్యాన్ని నడిపించేవాడు.

హిందువులు, ముస్లిమ్ లు అనే తారతమ్యం లేకుండా సామర్థ్యాన్ని బట్టి సైనికుల నియామకం జరిగింది. ధైర్యసాహసాలు, చొరవ ప్రదర్శించిన సైనికులకు శివాజీ ప్రత్యేక బహుమతులను ఏర్పాటుచేశాడు. సైనికుల నియామకంలో సామర్థ్యానికి ప్రాధాన్యం ఇవ్వడంవల్ల దేశం నలుమూలల నుంచి సమర్థులైన యువకులు వచ్చి శివాజీ సైన్యంలో చేరారు. శివాజీ సైన్యంలో 40 వేల అశ్వికదళం, లక్ష కాల్బలం, 1360 గజబలం. 3 వేల ఒంటెలు ఉండేవి. అంతేకాకుండా, శివాజికి రెండు వందల యుద్ధనౌకలు, ఎనభై ఫిరంగులు ఉండేవి. 1659 నాటికి శివాజీ నౌకాదళ ప్రాముఖ్యాన్ని గుర్తించాడు. 'కొలాబాలో' పటిష్టమైన నౌకాదళాన్ని ఏర్పాటు చేసుకొని అతడు దూరదృష్టిని ప్రదర్శించాడు. అందుకనే శ్రీవాత్సవ "మధ్యయుగంలో నౌకాదళ నిర్మాణావసరాన్ని గుర్తెరిగిన మొదటి భారతీయ పాలకుడు శివాజీ' అని ప్రశంసించాడు.

ప్రతి 25 మంది సైనికులకు ఒక నాయకుడు, ప్రతి ఐదు మంది నాయకులకు ఒక హవల్దార్, ప్రతి ఐదు మంది హవాల్ దార్లకు ఒక జువల్ దార్, ప్రతి పది మంది జువల్ దార్లకు ఒక హజారీ, ఐదుగురు హజారీల పై ఒక పాంచ్ హజారీ ఉండేవాడు. పాంచ్ హజారీ పై అధికారి సర్నోబత్–ఇలా విభిన్న రీతులలో సైనిక నియామకం జరిగింది. శివాజీ సైనిక విధానంలో కోటలు అత్యంత ప్రాధాన్యం సంతరించుకున్నాయి. కోటల రక్షణ కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడమైంది. శివాజీ 280 కోటలను నిర్మించి, వాటిలో సుశిక్షితులైన సైనికులను నియమించాడు. వీటి నిర్మాణంలో ఎంతో ధనాన్ని వెచ్చించాడు. ప్రతికోట 'హవల్దార్', 'సాబ్నిస్', 'సార్నొబత్' అనే ముగ్గురు సమాన హోదా కలిగిన అధికారుల అజమాయిషీలో ఉండేవి. శివాజీ సైనిక క్రమశిక్షణ విషయంలో అత్యంత శ్రద్ధ కనబరిచాడు. సైన్యం వెంట స్త్రీలను అనుమతించేవాడు కాదు. పరిచారికలు, నాట్యగత్తెలను యుద్ధరంగానికి తీసుకువెళ్ళడాన్ని నిషేధించాడు. సైన్యం వెంట తీసుకువెళ్ళే సామగ్రి పరిమితంగా ఉండేది. శత్రు రాజ్యాల పై దాడి చేసేటప్పుడు స్త్రీలను, పిల్లలను రక్షించాలని శివాజీ ఆదేశించాడు. ఎంతటి వారైనా చట్టాన్ని అతిక్రమించే ప్రయత్నం చేసినట్లయితే కఠినంగా శిక్షించేవాడు. యుద్ధంలో విజయం వరించినప్పుడు బ్రాహ్మణులకు భూరిదానాలు ఇచ్చేవాడు. యుద్ధంలో కొల్లగొట్టిన ధనరాశులను, విలువైన వస్తువులను, సైనికులు ప్రభుత్వ ఖజానాకు జమ

చేయవలసిందే. ఇంతటి క్రమ శిక్షణ కలిగి ఉన్నందువల్లే 17వ శతాబ్ది భారతదేశ సైనికచరిత్రలో మహారాష్ట్ర సైన్యం ఎంతో ప్రాధాన్యం సంతరించుకొంది

## 20.8 మత విధానం

శివాజీ సనాతన హిందూ ధర్మంలో విశ్వాసం కలవాడు. అయినప్పటికీ ఇతర మతాలపట్ల సహనం ప్రదర్శించేవాడు. అంతేకాకుండా స్వరాజ్ లోని ముస్లిమ్ లందరికీ మత స్వేచ్ఛను ప్రసాదించాడు. ముస్లిం పవిత్ర గ్రంధాలను, యాత్రా స్థలాలను గౌరవంగా చూశాడు. హిందూ దేవాలయాలకు ఏవిధంగా నిధులు సమకూర్చాడో, అదే విధంగా ముస్లిం పవిత్ర క్షేత్రాలకు నిధులు కేటాయించాడు. వాటికి భూములను, ఆస్తులను సమకూర్చాడు.

బాబాయాఖుత్కలూషి అనే ముస్లిమ్ సన్యాసి సమాధిపై దర్గాను నిర్మింపజేశాడు. యుద్ధసమయంలో ముస్లిమ్ ల పవిత్ర గ్రంథమైన కోరాన్ ప్రతులు సైన్యం చేతుల్లో పడితే, వాటిని తన ముస్లిమ్ సైనికులకు అందజేసేవారు. శివాజీ ముస్లిమ్ స్త్రీలపట్ల అమిత గౌరవాన్ని ప్రదర్శించాడు. బందీలుగా చిక్కిన ముస్లిం మహిళలను ఆదరణతో చూడాలని, ఆజ్ఞలు జారీ చేశాడు. తన ఆజ్ఞలను ధిక్కరించిన సైనికులను కఠినంగా శిక్షించాడు. శివాజీని అమితంగా ద్వేషించే ముస్లిమ్ చరిత్రకారుడు, ఖాఫీఖాన్ కూడా శివాజీ మత సహనాన్ని అమితంగా ప్రశంసించాడు. ప్రభుత్వోద్యోగాల్లో, సైనికుల నియామకాల్లో ముస్లిమ్ ల పట్ల శివాజీ ఎలాంటి వివక్షతా ప్రదర్శించలేదు.

## 20.9 ముగింపు

శివాజీ అత్యున్నతమైన అధికారం కలిగిన మేధావి. ఒక చిన్న జాగిర్దార్ కుమారుడైన ఇతడు 'ఛత్రపతి' స్థాయికి ఎదిగాడు. అనేక యుద్ధాలు చేసి మహారాష్ట్రులను ఒక జాతిగా రూపొందించాడు. మరాఠాల దృష్టిలో శివాజీ మానవాతీత శక్తులు కలిగిన మహామనిషి. పరిపాలనా సంబంధమైన ఎలాంటి క్లిష్ట సమస్యనైనా అర్ధం చేసుకోగల ప్రతిభాపాటవాలు కలిగిన వ్యక్తి. నిరక్షరాస్యుడైనా, గొప్ప దౌత్యవేత్త. హిందూ మతాభిమాని అయినా, ముస్లిం మతానికి చెందిన గొప్ప వ్యక్తులను సన్మానించి, సత్కరించాడు. ముస్లిం మతస్థుల మసీదుల నిర్మాణానికి సాయం అందించాడు.

బగ్లానాల పై దాడి చేసి, చౌత్, సర్దేశముఖి వసూలు చేశాడు. అయితే ఈ సంఘటన జరిగిన కొద్దికాలంలోనే 1700లో రాజారామ్ మృత్యువాతపడ్డాడు.

రాజారామ్ అకాల మరణం ఔరంగజేబులో కొత్త ఆశలు రేపింది. 1700లో అతడు సతారాను ఆక్రమించాడు. అదే సంవత్సరం సింహఘడ్ కోటను, అనంతరం ప్రముఖమైన ఇతర మహారాష్ట్ర దుర్గాలను ఒక్కొక్కటిగా పట్టుకున్నాడు. రాజారామ్ మరణం తరవాత అతడి భార్య తారాబాయి (1700-1707) మహారాష్ట్రులను కూడదీసుకొని మొగలాయిలకు వ్యతిరేకంగా పోరాటం సాగించింది. అయితే ఇదే సమయంలో మహారాష్ట్ర వారసత్వ విషయంలో వివాదాలేర్పడ్డాయి. శంభూజీ కుమారుడు సాహు: రాజారామ్, తారాబాయి కొడుకు మూడో శివాజీ:, రాజారామ్, రాజాబాయిల కుమారుడు రెండో శంభూజీ ఇలా మూడు వ్యతిరేక

వర్గాలేర్పడ్డాయి. ఈ వివాదాలను ఆసరాగా తీసుకొని మొగలు చక్రవర్తి మహారాష్ట్రులను అణచివేయాలని వ్యూహం పన్నాడు. కానీ మొగలు పాదుషా తీసుకొన్న ప్రతి చర్యను తారాబాయి వమ్ము చేయగలిగింది. ఇదే సమయంలో యుద్ధాలలో అలసిపోయిన ఔరంగజేబు 1707లో దక్కన్ లోనే మరణించాడు.

1707లో ఔరంగజేబు మరణానంతరం అతడి కుమారుడు బహదూర్ షా, జల్ఫీకర్ ఖాన్ సలహామేరకు సాహుని (1707-48) బంధ విముక్తుణ్ణి చేశాడు. సాహు విడుదలతో మహారాష్ట్రలో కలకలం చెలరేగుతుందని మొగలులు ఆశించడం జరిగింది. వారు ఆశించినట్లే మహారాష్ట్రులలో అంతర్యుద్ధం మొదలైంది. రాజ్యాధికారం కోసం తీవ్రమైన పోటీ ఏర్పడింది.

మహారాష్ట్రులకు తారాబాయి ఆమె కుటుంబం ఎంతో సేవ చేసినప్పటికీ, అనేక మంది నాయకులు సాహునే బలపరిచారు. ఈ అంతర్యుద్ధంలో తారాబాయి ఓడి కొల్హాపూర్ చేరి, స్వతంత్ర రాజ్యాన్ని అక్కడే ఏర్పరచుకొంది. బాలాజీ విశ్వనాథ్, సాహు విజయంలో కీలకపాత్ర పోషించాడు. అందుకు ప్రతిగా సాహు, బాలాజీ విశ్వనాథ్ ను వంశపారంపర్య హక్కులతో పీష్వాగా నియమించాడు. అప్పటి నుంచి మహారాష్ట్ర చరిత్రలో పీష్వాల యుగం ఆరంభమై, పీష్వాలే మహారాష్ట్రులకు నిజమైన పాలకులయ్యారు. శివాజీ వారసులు నామమాత్ర రాజులై 1818 వరకు పాలించారు. రాజవంశం సతారాను కేంద్రంగా చేసుకొని పాలించగా, పీష్వాలు పూనా నుంచి పాలన కొనసాగించారు.

## 20.10 సారాంశము :

శివాజీ కేవలం రాజ్యస్థాపకుడేకాదు. గొప్ప పరిపాలనా దక్షుడుకూడా ఇతడి పాలనతో హిందూధర్మ సూత్రాలు, న్యాయశాస్త్రాలు మిళితమై ఉన్నాయి. చక్రవర్తి సర్వాధికారి అయినప్పటికీ నిరంకుశుడు కాదు. అష్టప్రధానుల సహాయంతో ఎంతో మెరుగైన పాలనావిధానాన్ని శివాజీ అవలంభించడం జరిగింది. రైత్వారీ విధానం ప్రవేశపెట్టబడింది. మహారాష్ట్రలో తొలిసారిగా పెద్ద సైన్యం ఏర్పాటయ్యింది. శివాజీ సనాతన హిందూమతస్తుడైనప్పటికీ ఇతర మతాల పట్ల సహనభావం ప్రదర్శించడం జరిగింది.

## 20.11 ప్రశ్నలు :

1. శివాజీ పరిపాలనా విధానాన్ని వర్ణించండి
2. అష్టప్రదాన్‌లు
3. చౌత్, సర్దేశ్ ముఖి
4. శివాజీ మత విధానం

## ఖాళీలను పూరించండి

1. శివాజీ మంత్రిమండలికి ................................ అనిపేరు.
2. శివాజీ నౌకాదళ కేంద్ర స్థానం .........................
3. శివాజీ బిరుదు....................................
4. శివాజీ రాజ్యానికి ....................................అనిపేరు
5. శివాజీ రాజధాని..............................
6. శివాజీ కుమారుడు...........................

## 20.12 ఉపయుక్త గ్రంథాలు


| | | |
|---|---|---|
| 1. Bamarjee A.C | : | A New History of Medieval India |
| 2. Duff James Grant | : | History of the Marathas |
| 3. Ranade M.G | : | Rise of the Maratha Power |
| 4. Saradesai G.S. | : | New History of the Maratas |
| 5. Sarkar J-N | : | Sivaji and his times |
| 6. Sherwani HK (Rd) | : | History of the Medieval Deccan |
| 7. Sriastsava A.L. | : | History of India. |


డా. డి. వెంకటేశ్వర రెడ్డి

# భారత దేశంలో ఆంగ్లేయ అధికార స్థాపన

క్రీ.శ. 1453 సంవత్సరంలో జరిగిన క్రూసేడ్ యుద్ధాలలో ఆటోమన్ టర్కుల రాజు రెండో మహమ్మద్, బైజాంటైన్ చక్రవర్తి 11వ కానిస్టాంటిన్ ను ఓడించాడు. దీనితో కానిస్టాంటినోపుల్ ఆటోమన్ టర్కుల వశం అయింది. వారు భూ మార్గాన్ని మూసివేశారు. దీనితో ఐరోపా భారతదేశాల మధ్య భూమార్గం ద్వారా జరుగుతూ వున్న వ్యాపారం నిలిచిపోయింది. ఫలితంగా భారతదేశంలోని సుగంధద్రవ్యాలు వంటి వస్తువులు లభించక ఐరోపా వాసులలో ఆందోళన ప్రారంభమైంది. ఇలాంటి స్థితిలో భారతదేశానికి సముద్ర మార్గాన్ని కనుగొనే ప్రయత్నాన్ని ఐరోపావాసులు ప్రారంభించారు. పోర్చుగల్ నావికుడు అయిన వాస్కోడగామా క్రీ.శ. 1498లో భారత దేశానికి సముద్ర మార్గం కనుగొన్నాడు. దీనితో ఐరోపా ఖండానికి చెందిన పోర్చుగీసు, డచ్చి, ఆంగ్లేయ, ఫ్రెంచి వర్తకులు భారత దేశానికి వర్తకం కోసం వచ్చి, వర్తక స్థావరాలను ఏర్పాటు చేసుకున్నారు. వారిలో ఆంగ్లేయులు, ఫ్రెంచి వారు స్థానిక రాజకీయాలలో జోక్యం చేసుకుని రాజకీయ అధికారాన్ని సంపాదించే ప్రయత్నం చేసారు. చివరకు ఆంగ్లేయులు బెంగాల్, బీహార్, ఒరిస్సాలతో పాటు ఉత్తర సర్కారులపై ఆధిపత్యాన్ని సంపాదించారు.

**ఈ ఖండంలో ప్రధానంగా మూడు పాఠ్య భాగాలు వున్నాయి.**

పాఠం 21: భారత దేశానికి ఐరోపా వాసుల రాక

పాఠం 22: ఆంగ్లో ఫ్రెంచి సంఘర్షణ – కర్ణాటక యుద్ధాలు

పాఠం 23: బెంగాల్ లో ఆంగ్లేయ అధికార స్థాపన

## పాఠం: 21

# భారత దేశానికి ఐరోపా వాసుల రాక

21.0 లక్ష్యాలు
21.1 పరిచయం
1.2 పోర్చుగీసువారు
21.3 డచ్చి వారు
21.4 ఆంగ్లేయులు
21.6 సారాంశం
21.7 పరీక్ష నమూనా ప్రశ్నలు
21.7.1 ఐదు మార్కుల ప్రశ్నలు.
21.7.2 పది మార్కుల ప్రశ్నలు
21.7.2 ఒక్క మార్కు ప్రశ్నలు.
21.8 ఉపయుక్త గ్రంథాలు.

### 21.0 లక్ష్యాలు

ఈ పాఠ్య భాగాన్ని చదివిన తర్వాత భారతదేశానికి సముద్ర మార్గం కనుగొనడం, భారతదేశానికి ఐరోపా ఖండానికి చెందిన పోర్చుగీసు, డచ్చి, ఆంగ్ల, ఫ్రెంచి వారు వ్యాపారం కోసం రావడం, వారు భారతదేశంలో ఏర్పాటు చేసుకున్న వర్తక స్థావరాలను గురించి తెలుసుకోగలుగుతారు.

### 21.1 పరిచయం

భారతదేశానికి ప్రాచీన కాలం నుంచి పాశ్చాత్య దేశాలతో వ్యాపార సంబంధాలు ఉండేవి. క్రీ.శ. ఏడవ శతాబ్దం ప్రారంభం నుంచి సముద్ర వ్యాపారం అరబ్బుల స్వాధీనంలో జరుగుతూ ఉండేది. వారు హిందూమహాసముద్రం, ఎర్ర సముద్రాల పై ఆధిపత్యాన్ని కొనసాగించారు. వారు మన దేశంలోని సరుకులను కొని పాశ్చాత్య దేశాలకు రవాణా చేసి లాభాలు గడించేవారు. ఈ స్థితిలో అరబ్బులతో సంబంధం లేకుండా భారతదేశంతో సరాసరి వ్యాపార సంబంధాలు కొనసాగించడానికి పాశ్చాత్య దేశాలు ప్రయత్నాలను ప్రారంభించాయి. పాశ్చాత్య వ్యాపారం భూమార్గం ద్వారా కానిస్టాంటినోపుల్ ద్వారా జరుగుతూ ఉండేది. క్రీ.శ. 1453 సంవత్సరంలో జరిగిన క్రూసేడ్ యుద్ధాలలో ఆటోమన్ టర్కుల రాజు రెండో మహమ్మద్, బైజాంటైన్ చక్రవర్తి 11వ కానీస్టాంటిన్ ను ఓడించాడు. దీనితో కానిస్టాంటినోపుల్ ఆటోమన్ టర్కుల వశం

అయింది. వారు భూ మార్గాన్ని మూసివేశారు. దీనితో ఐరోపా భారతదేశాల మధ్య భూమార్గం ద్వారా జరుగుతూ వున్న వ్యాపారం నిలిచిపోయింది. ఫలితంగా భారతదేశంలోని సుగంధద్రవ్యాలు వంటి వస్తువులు లభించక ఐరోపా వాసులలో ఆందోళన ప్రారంభమైంది. ఇలాంటి స్థితిలో భారతదేశానికి సముద్ర మార్గాన్ని కనుగొనే ప్రయత్నాన్ని ఐరోపావాసులు ప్రారంభించారు. సముద్ర మార్గం కనుగొనడానికి సాహసవంతమైన నావికులను ఐరోపా పాలకులు ప్రోత్సహించారు.

## 21.2 పోర్చుగీసువారు:

మిగతా ఐరోపా దేశాల కంటే పోర్చుగల్ భారతదేశానికి సముద్ర మార్గం కనుగొనడంలో కొంత ముందంజ వేసింది. పోర్చుగల్ రాజు హెన్రీ ఒక ప్రత్యేకమైన నావికా శిక్షణా కళాశాలను నెలకొల్పి నావికులకు శిక్షణ ఇప్పించాడు. పోర్చుగల్ పాలకుడు రెండో జాన్ ప్రోత్సాహంతో బార్తలోమియోడయజ్ క్రీ.శ. 1487 లో భారతదేశానికి సముద్ర మార్గాన్ని కనుగొనేందుకు ప్రయత్నం చేసి, ఆఫ్రికా దక్షిణ అగ్రభాగం వరకూ చేరాడు. అక్కడ తుఫానులు అధికంగా ఉండడంతో దానికి “తుఫానుల అగ్రము” అని పేరుపెట్టాడు. అయితే అది తర్వాత భారతదేశానికి మార్గం కనుగొనడంలో కీలకం కావడం వల్ల దానికి “కేప్ ఆఫ్ గుడ్ హోప్” అనే పేరు ఏర్పడింది.

క్రీ.శ. 1497వ సంవత్సరంలో పోర్చుగల్ రాజు సహాయంతో వాస్కోడగామా బయలుదేరి కేప్ ఆఫ్ గుడ్ హోప్ మీదుగా 1498 వ సంవత్సరం మే 27వ తేదీన భారతదేశంలోని పశ్చిమ తీరాన గల కాలికట్ రేవుకు చేరాడు. అప్పటికి కాలికట్ ప్రాంతాన్ని జమోరిన్ అనే రాజు పరిపాలించేవాడు. జమోరిన్ వాస్కోడగామాకు స్వాగతం పలికి వర్తక కేంద్రాన్ని ఏర్పాటు చేసుకునేందుకు అనుమతించాడు. ఈ రకంగా వర్తకం కోసం భారతదేశానికి వచ్చి వర్తక స్థావరాన్ని ఏర్పాటు చేసుకున్న మొదటి విదేశీ దేశంగా పోర్చుగల్ చరిత్రలో నిలిచిపోవడంతో పాటు భారతదేశానికి సముద్రమార్గం కనుగొన్న దేశంగా పేరుపొందింది. క్రీ.శ. 1499లో వాస్కోడాగామా అపార ధనరాసులతో పోర్చుగల్ తిరిగి వెళ్ళిపోయాడు. వాస్కోడగామా తర్వాత కాబ్రాల్ కాలికట్ చేరాడు. అయితే కాబ్రాల్ పెద్దగా ఏమీ సాధించలేదు. రెండవసారి క్రీ.శ. 1502వ సంవత్సరంలో వాస్కోడాగామా భారతదేశానికి వచ్చి జమోరిన్ తో చర్చలు జరిపాడు. అరబ్ వర్తకులు పశ్చిమ తీరంలో వర్తకం చేయనివ్వవద్దని కోరాడు. జమోరిన్ అందుకు అంగీకరించక పోవడంతో అతనిపై దాడి చేసాడు. పోర్చుగీసు వారు కాలికట్ పట్టణంలో కాల్పులు జరిపారు. ఓటమి పాలైన జమోరిన్ వాస్కోడాగామా షరతులకు అంగీకరించాడు. కాలికట్ లో వాస్కోడగామా పోర్చుగల్ వారికోసం కోటను నిర్మించాడు. కాలికట్, కొచ్చిన్, క్రాంగనూర్ లలో వాస్కోడగామా పోర్చుగీసువారి వర్తక స్థావరాలను ఏర్పాటు చేశాడు.

ఆల్పెనో **డి ఆల్మీడా (క్రీ.శ.1505 ఉ 1509)**

క్రీ.శ.1505 వ సంవత్సరంలో భారతదేశంలో తమ వర్తక స్థావరాలను పరిరక్షించుకోవడానికి వర్తకాన్ని అభివృద్ధి చేయడానికి పోర్చుగల్ భారతదేశంలో ఆల్పెనో డి ఆల్మీడాను గవర్నర్ గా నియమించింది. 1500 మంది సైనికులతో పశ్చిమ తీరంలో అడుగుపెట్టిన ఆల్మీడా కొచ్చిన్ లో వర్తక స్థావరాన్ని బలోపేతం చేయడంతోపాటు కన్ననూర్ వద్ద ఈ కోటను నిర్మించాడు. సముద్రం మీద తమ అధికారాన్ని స్థాపిస్తే భూమి మీద తమ అధికారం నెలకొంటుందని భావించిన ఆల్మీడా నౌకాదళ అభివృద్ధికి కృషి చేశాడు. ఈ విధానానికి 'నీలినీటివిధానం" (బ్లూ వాటర్ పాలసీ) అని పేరు.

ఆల్పెనో **డీ అల్బూకర్క్(క్రీ.శ. 1509 – 1515)**

ఆల్పెనో డి ఆల్మీడా తర్వాత ఆల్పెనో డి అల్బూకర్క్ పోర్చుగీసు గవర్నర్ గా నియమింపబడ్డాడు. ఈయన విజయనగర చక్రవర్తి శ్రీ కృష్ణదేవ రాయలతో సన్నిహిత సంబంధాలను ఏర్పాటు చేసుకొని, క్రీ.శ. 1510 వ సంవత్సరంలో బీజాపూర్ సుల్తాన్ యూసప్ అదిల్ షా సైన్యాలను ఓడించి, గోవాను ఆక్రమించాడు. పోర్చుగీసు యంత్రాంగానికి గోవాను బలోపేతమైన స్థావరంగా తీర్చిదిద్దాడు. నీలినీటి విధానానికి స్వస్తి పలికి, వర్తక స్థావరాలను ఏర్పాటు చేసేందుకు కృషి చేశాడు. పోర్చుగల్ పురుషులు భారతీయ స్త్రీలను వివాహం చేసుకొని, పోర్చుగల్ సంతతిని పెంచే విధానాన్ని ప్రోత్సహించిన అల్బూకర్క్ భారతదేశంలో పోర్చుగల్ వ్యాపార అభివృద్ధికి విశేషంగా కృషి చేశాడు.

పోర్చుగీసు వారు కేరళ లోని వర్తక స్థావరాలతోపాటు డయ్యూ, బేసిన్, డామన్, నాగపట్నం, శాంతోమ్, చిట్టగాంగ్, హుగ్లీ మొదలైన చోట్ల వర్తక స్థావరాలు ఏర్పరచుకున్నారు.

దక్షిణ అమెరికాలో బ్రెజిల్ రాజ్యాన్ని స్థాపించి దానిపైన ఆసక్తి చూపడం, పోర్చుగల్ దేశ జనాభా తక్కువ కావడం, అల్బూకర్క్ వారసుల అసమర్థత, మొగల్ చక్రవర్తులు బలమైన రాజకీయ శక్తిగా అవతరించడం, క్రీ.శ.1580లో పోర్చుగల్ స్పెయిన్ దేశంలో విలీనం కావడం, ఆంగ్ల కంపెనీ ప్రవేశించడం వంటి కారణాల వల్ల పోర్చుగల్ వారు భారతదేశంలో పోర్చుగీసు వారి కార్యకలాపాలకు అవరోధం ఏర్పడింది. క్రమంగా వీరి ఆధిపత్యం భారతదేశంలో క్షీణించింది.

## 21.3 డచ్చి వారు

క్రీ.శ. 16వ శతాబ్దంలో భారతదేశానికి వ్యాపారం కోసం వచ్చిన రెండవ ఐరోపా దేశస్తులు డచ్చివారు. వీరు హాలెండ్ దేశానికి చెందినటువంటి వారు. డచ్చి వారు క్రీ.శ. 1595, 1597, 1598

లలో భారతదేశాన్ని సందర్శించారు. క్రీ.శ. 1602 వ సంవత్సరంలో డచ్ఇండియా కంపెనీ అనే వర్తక సంఘం స్థాపించబడి భారతదేశానికి వ్యాపారం కోసం వచ్చారు. వీరు క్రీ.శ. 1605లో మచిలీపట్నం, క్రీ.శ.1610లో పులికాట్. క్రీ.శ.1616 లో సూరత్, క్రీ.శ. 1641లో భీమునిపట్నం. క్రీ.శ. 1653 లో చిన్సూరా లతోపాటు కాసింబజార్, నాగపట్నం, కొచ్చిన్ వంటి చోట్ల వర్తక స్థావరాలను ఏర్పాటు చేసుకున్నారు. కాగా ఐరోపాలో ఇంగ్లాండ్ డచ్ వారి మధ్య శతృత్వం వుండడం, ఐరోపాలో ఇంగ్లాండ్, ఫ్రాన్స్ లతో డచ్ వారు యుద్ధాల్లో నిమగ్నమై వుండడం వల్ల డచ్ వారి ఆర్థిక పరిస్థితి దెబ్బతినడంతో పాటు డచ్ వర్తక సంఘం ఉద్యోగుల్లో అవినీతి వంటి కారణాల వల్లనూ, భారతదేశానికి ఇంగ్లీష్ ఇండియా కంపెనీ రావడంవల్లనూ డచ్ వారి ప్రాబల్యం భారతదేశంలో అంతరించింది.

## 21.4 ఆంగ్లేయులు:

వ్యాపారం కోసం భారతదేశానికి వచ్చిన మూడవ దేశం ఇంగ్లాండ్ దేశం. కొంతమంది లండన్ వర్తకులు ఒక సంఘంగా ఏర్పడి తూర్పు దేశాలతో వ్యాపారం చేసేందుకు అనుమతి ఇవ్వాల్సిందిగా బ్రిటీష్ రాణిని కోరారు. క్రీ.శ. 1600 సంవత్సరం డిసెంబర్ 31 వ తేదీన అప్పటి బ్రిటిష్ రాణి ఎలిజబెత్ అనుమతిని ఇవ్వడంతో బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ ఏర్పడింది. ఇది పూర్తిగా ప్రైవేట్ సంస్థ. దీని పరిపాలనకు ఒక గవర్నర్ ను నియమించారు. గవర్నర్ కు సహాయంగా 24 మంది సభ్యులతో కూడిన కమిటీ ఏర్పాటైంది. ఈ సభ్యులు వాటాదారుల నుంచి ఎన్నుకోబడ్డారు.

అయితే దీని కంటే ముందే క్రీ.శ.1579లో థామస్ స్టీఫెన్ అనే బ్రిటిష్ జాతీయుడు మన దేశానికి వచ్చి సాల్సెట్టి లో మత ప్రచారకుడుగా పనిచేశాడు. క్రీ.శ. 1583లో రాల్స్ షీట్స్, జేమ్స్ న్యూ టెర్రీ, విలియం లీడ్స్ అనే ముగ్గురు బ్రిటిష్ వ్యాపారులు భారతదేశాన్ని సందర్శించారు. వీరు తమ రచనల్లో భారతదేశంలో తాము చూసిన విషయాలను వివరించారు. వీరి ద్వారా భారత దేశంతో వ్యాపారం లాభసాటిగా సాగుతుందని గ్రహించిన ఆంగ్లేయులు కంపెనీని స్థాపించుకుని భారతదేశానికి వచ్చారు.

ఆంగ్లేయులు మొదటిసారిగా క్రీ.శ. 1608 వ సంవత్సరంలో సూరత్ లో అడుగుపెట్టారు. ఇంగ్లీష్ కమాండర్ కెప్టెన్ హాకిన్స్ మొగల్ చక్రవర్తి జహంగీర్ దర్బారును సందర్శించారు. ఆంగ్లేయులకు సూరత్ లో వర్తక స్థావరాన్ని ఏర్పాటు చేసుకోవడానికి జహంగీర్ అనుమతినిచ్చాడు. అయితే పోర్చుగీసు వారి ఒత్తిడివల్ల ఉపసంహరించుకున్నాడు. దీనితో ఆంగ్లేయులు సూరత్ లో వర్తక స్థావరాన్ని ఏర్పాటు చేసుకోలేకపోయారు. అయితే రెండవ జేమ్స్ రాజు సర్ థామస్ రో నాయకత్వంలో రాయబారాన్ని పంపాడు. ఈ రాయబారం వల్ల జహంగీర్ అనుమతిని ఇవ్వడంతో క్రీ.శ.1615 లో ఆంగ్లేయులు సూరత్ లో వర్తక స్థావారాన్ని ఏర్పాటు చేసుకున్నారు. తర్వాత క్రీ.శ.1622 నాటికి సూరత్ లో బ్రిటిష్ వారు వర్తక స్థావరంను పటిష్టం చేసుకున్నారు. అయితే మొదటి సారి సూరత్ లో వర్తక స్థావరాన్ని ఏర్పాటు చేసుకోలేక పాయిన

ఆంగ్లేయులు కెప్టెన్ హిప్పన్ నాయకత్వంలో గ్లోబ్ అనే నౌక క్రీ.శ.1611 సంవత్సరం జనవరిలో మచిలీపట్నం చేరుకుంది. అప్పుడు గోల్కొండను పరిపాలిస్తున్న కుతుబ్ షా నవాబుతో కంపెనీ సంప్రదింపులు జరిపింది. గోల్కొండ నవాబు అంగీకరించడంతో క్రీ.శ. 1612 వ సంవత్సరంలో మచిలీపట్నం దగ్గర వర్తక స్థావరం స్థాపించారు. దక్షిణ భారతదేశంలోని మచిలీపట్నంలో డచ్చి వారి పోటీ అధికంగా ఉండటం వల్ల మచిలీపట్నం ఆంగ్లేయులకు లాభసాటిగా లేకపోయింది. దీనితో వారు మరో కేంద్రం కోసం ప్రయత్నం చేశారు. ఇలాంటి స్థితిలో మచిలీపట్నం కౌన్సిల్ లో సభ్యుడైన ఫ్రాన్సిస్ డే ప్రస్తుత మద్రాస్ ప్రాంతాన్ని ఎంపిక చేశాడు. ఆ ప్రాంతమే ప్రస్తుత చెన్నై ప్రాంతం. క్రీ.శ.1639 వ సంవత్సరంలో చంద్రగిరి పాలకులైన దామెర్ల సోదరుల నుంచి కంపెనీ అధికారులు ఆ ప్రాంతాన్ని కొనుగోలు చేసి అక్కడ వర్తక స్థావరం ఏర్పాటు చేయడంతో పాటు అక్కడ ఒక కోట నిర్మించారు. ఆ ప్రాంతానికి దామెర్ల సోదరుల తండ్రి అయిన చెన్నప్ప పేరుమీద చెన్నపట్నం అనే పేరు ఏర్పడింది. తర్వాత అది మద్రాస్ అయింది. మద్రాస్ లో ఆంగ్లేయులు నిర్మించిన కోటకు సెయింట్ జార్జ్ కోట అని పేరు. తర్వాత క్రీ.శ.1652 లో మద్రాసు ఒక రాష్ట్ర స్థాయికి చేరింది. క్రీ.శ. 1633 లో బాలాసోర్, హరిహర పూర్ లలో వ్యాపార కేంద్రాలను స్థాపించుకున్నారు. క్రీ.శ. 1651 లో హుగ్లీలో వర్తక కేంద్రాన్ని ఏర్పాటు చేసుకున్నారు. తర్వాత హుగ్లీ నదీ తీరంలో కలకత్తా నగరాన్ని నిర్మించారు. అక్కడ ఫోర్ట్ విలియం అనే కోట నిర్మించబడింది. కలకత్తా అనతి కాలంలోనే పెద్ద వ్యాపార కేంద్రంగా, పాలనా కేంద్రంగా అభివృద్ధి చెందింది.

సూరత్ తరచూ మహారాష్ట్ర దండయాత్రలకు గురవుతూ ఉండడంతో మరో కేంద్రాన్ని వెతికే ప్రయత్నం చేశారు. క్రీ.శ. 1667 వ సంవత్సరంలో ప్రస్తుత బొంబాయిని బ్రిటిష్ కంపెనీ తమ రాజైన రెండవ చార్లెస్ నుంచి కౌలుకు తీసుకుంది. పోర్చుగీసు రాకుమార్తె క్యాథరిన్‌ను వివాహమాడి బొంబాయి ప్రాంతాన్ని రెండవ చార్లెస్ కానుకగా పొందాడు. సూరత్ బ్రిటిష్ స్థావరం లోని అధికారి అక్సన్ డన్ శ్రద్ధతో బొంబాయిని అభివృద్ధి పరిచాడు. కొద్దికాలంలోనే బొంబాయి పశ్చిమ తీరంలోని అతి ప్రధాన వర్తక కేంద్రంగా అభివృద్ధి చెందింది. తర్వాత దానిని రాష్ట్రంగా రూపొందించారు. ఈ ప్రధాన కేంద్రాలతో పాటు బ్రిటిష్ వారికి విశాఖపట్నం, పులికాట్ మొదలైనచోట్ల వర్తక స్థావరాలు ఏర్పాటు చేయబడ్డాయి.

## 21.5 ఫ్రెంచివారు

భారతదేశానికి చివరిగా వచ్చిన ఐరోపా వారు ఫ్రెంచివారు. క్రీ.శ. 1611 వ సంవత్సరంలో ఫ్రాన్స్ రాజైన 11వ లూయీ వ్యాపార సంఘాన్ని స్థాపింప చేశాడు. అయితే అది విజయవంతం కాలేదు. క్రీ.శ. 1664 వ సంవత్సరం లో 14వ లూయీ మంత్రి అయిన కాల్బర్ట్ ఫ్రెంచి వర్తక సంఘాన్ని స్థాపించాడు.. క్రీ.శ. 1667 లో ఫ్రెంచి తూర్పు ఇండియా వర్తక సంఘం ఫ్రాన్సిస్ కారాన్ నాయకత్వంలో భారతదేశానికి వచ్చి సూరత్ లో వర్తక స్థావరం ఏర్పాటు చేసింది. ఆ తర్వాత మచిలీపట్నంలో స్థావరాన్ని ఏర్పాటు చేసి

గోల్కొండ నవాబు నుంచి వస్తువుల ఎగుమతి, దిగుమతులపై పన్ను మినహాయింపు కూడా ఫ్రెంచి కంపెనీ పొందింది. క్రీ.శ. 1672 లో మార్టిన్ ఫ్రెంచి స్థావరాలకు డైరెక్టర్ జనరల్ గా నియమించబడ్డాడు. భారతదేశంలో ఫ్రెంచి అధికార స్థాపనకు మార్టిన్ మూలపురుషుడు. మార్టిన్ ఆర్కాటు నవాబు నుంచి కడలూరుకు సమీపంలో కొంత ప్రాంతాన్ని పొందాడు. అక్కడ ఒక పట్టణాన్ని నిర్మించాడు. అదే పుదుచ్చేరి. తర్వాత అది పాండిచ్చేరి గా ప్రసిద్ధి చెందింది. పాండిచ్చేరి ఫ్రెంచి వారి ప్రధాన స్థావరం అయింది.

ఫ్రెంచివారు చంద్ర నగర్, బాలాసోర్, కాసిం బజార్, మహి, కరైకల్, యానాంలలో వర్తక స్థావరాలను ఏర్పాటు చేసుకున్నారు. క్రీ.శ. 1742 లో డూప్లే ఫ్రెంచి గవర్నర్ గా నియమింపబడే నాటికి ఫ్రెంచి తూర్పు ఇండియా వర్తక సంఘం దండయాత్రలు, రాజ్య ఆక్రమణ ఘట్టానికి చేరుకుంది. దీనితో బ్రిటిష్ తూర్పు ఇండియా సంఘంతో ఘర్షణ తప్పనిసరి అయిన పరిస్థితి ఏర్పడింది.

## 21.6 సారాంశం

1498 వ సంవత్సరం లో పోర్చుగల్ దేశానికి చెందిన వాస్కో డా గామా భారతదేశానికి సముద్రమార్గాన్ని కనుగొన్నాడు. ఇది భారతదేశ చరిత్ర గతిని మార్చి వేసింది. భారతదేశానికి సముద్రమార్గాన్ని కనుక్కొన్న పోర్చుగల్ దేశస్తులు, భారతదేశంలో మొట్టమొదట వర్తక స్థావరాలను ఏర్పాటు చేసుకున్నారు. వారి ప్రధాన స్థావరం గోవా. తర్వాత వచ్చిన డచ్చి వారు బెంగాల్ లోని చిన్సూరా లో ప్రధాన వర్తక స్థావరాన్ని ఏర్పాటు చేసుకున్నారు. క్రీ.శ. 1600 సంవత్సరం డిసెంబర్ 31వ తేదీన ఆంగ్ల వర్తకులు బ్రిటిష్ ఈస్టిండియా కంపెనీ అనే వర్తక సంఘాన్ని ఏర్పాటు చేసుకున్నారు. భారతదేశానికి వచ్చి అనేక వర్తక స్థావరాలను ఏర్పాటు చేసుకున్నారు. సూరత్, మచిలీపట్నం, మద్రాసు, కలకత్తా, బొంబాయి లలో వారి ప్రధాన స్థావరాలు ఉన్నాయి. భారతదేశానికి చివరిగా వచ్చిన ఐరోపా దేశం ఫ్రాన్స్ దేశం. వీరు భారతదేశానికి వచ్చి భారత దేశంలోని అనేక ప్రాంతాలలో వర్తక స్థావరాలను ఏర్పాటు చేసుకున్నారు. భారతదేశంలో వారి ప్రధాన కేంద్రం పాండిచ్చేరి.

## 21.7 పరీక్ష నమూనా ప్రశ్నలు

### 21.7.1 ఐదు మార్కుల ప్రశ్నలు

1. భారతదేశానికి సముద్ర మార్గం కనుగొనడానికి కారణాలు వివరించండి.
2. అల్బెనో డి ఆల్బ్యూకర్క్.

### 21.7.2 పది మార్కుల ప్రశ్నలు

1. భారతదేశంలో పోర్చుగీసు వారి కార్యకలాపాలను గురించి వివరించండి.
2. భారతదేశంలో బ్రిటీష్ ఈస్ట్ ఇండియా కంపెనీ స్థాపన, దాని స్థావరాలను గురించి రాయండి.

### 21.7.2 ఒక్క మార్కు ప్రశ్నలు

1. భారతదేశానికి సముద్ర మార్గం కనుగొన్నది ఎవరు?
2. కాలికట్ రాజు ఎవరు?
3. పోర్చుగీసు వారి ప్రధాన వర్తక స్థావరం ఏది?
4. నీలి నీటి విధానం ప్రవేశ పెట్టిన పోర్చుగీసు గవర్నర్ ఎవరు?
5. డచ్చి వారి ప్రధాన స్థావరం ఎక్కడ వుంది?
6. ఇంగ్లీష్ ఈస్ట్ ఇండియా కంపనీ ఏ సంవత్సరం లో స్థాపింప బడింది?
7. ఆంగ్లేయులు మద్రాస్ లో నిర్మించిన కోట పేరు ఏమిట?
8. ఫ్రెంచి వారి ప్రధాన స్థావరం ఎక్కడ వుంది?

### 1.8 ఉపయుక్త గ్రంధాలు..


| | | |
|---|---|---|
| 1. Bipin Chandra | : | Modern India |
| 2. Dodwll, H.H. | : | Cambridge History of India Vol.V |
| 3. Mukharjee, Ramakrishna | : | The Rise and fall of East India Company |
| 4. Sen S.P. | : | The French in India |
| 5. Telugu Academy. | : | Bhaaratha Desha charitra samskruti (Telugu) |


డా. ఐ . ఎల్. ఎన్ . చంద్రశేఖరరావు

**పాఠం : 22**

## ఆంగ్లో ఫ్రెంచి సంఘర్షణ - కర్ణాటక యుద్ధాలు

22.0 లక్ష్యాలు
22.1 పరిచయం
22.2 మొదటి కర్ణాటక యుద్ధం (క్రీ.శ. 1744 క్రీ.శ. 1748)
22.3 రెండవ కర్ణాటక యుద్ధం (క్రీ.శ. 1749 క్రీ.శ. 1754)
22.4 మూడవ కర్ణాటక యుద్ధం (క్రీ.శ. 1756- క్రీ.శ. 1763)
22.5 సారాంశం
22.6 పరీక్ష నమూనా ప్రశ్నలు
22.6.1 ఐదు మార్కుల ప్రశ్నలు.
22.6.2 పది మార్కుల ప్రశ్నలు
22.6.2 ఒక్క మార్కు ప్రశ్నలు.
22.7 ఉపయుక్త గ్రంథాలు

### 22.0 లక్ష్యాలు

ఈ పాఠ్య భాగాన్ని చదివిన తర్వాత భారతదేశానికి వచ్చిన ఐరోపా దేశాలలో ఇంగ్లాండ్, ఫ్రాన్స్ దేశాలు కేవలం వ్యాపారం పైనే కాక రాజకీయ అధికార స్థాపనపై కూడా దృష్టి పెట్టిన వారి మధ్య జరిగిన ఘర్షణ, ఈ సందర్భంగా జరిగిన మూడు కర్ణాటక యుద్ధాలను గురించి తెలుసుకోగలుగుతారు.

### 2.1 పరిచయం

భారతదేశానికి వ్యాపారం కోసం వచ్చిన ఐరోపా దేశాల వారు భారతదేశంలో వివిధ ప్రాంతాలలో వర్తక కేంద్రాలు ఏర్పాటు చేసుకొని వర్తకాన్ని అభివృద్ధి చేసుకుని లాభాలు గడించారు. అందులో భాగంగా వారు ఒకరితో ఒకరు పోటీపడి వాణిజ్య గుత్తాధికారాన్ని సాధించేందుకు ప్రయత్నించారు. అందుకోసం ఒకరితో ఒకరు తగాదాలు పడడం కూడా ప్రారంభించారు. ప్రధానంగా భారతదేశానికి వచ్చిన ఐరోపా దేశాలలో ఇంగ్లాండ్, ఫ్రాన్స్ దేశాలు కేవలం వ్యాపారం పైనే కాక రాజకీయ అధికార స్థాపనపై కూడా ద ృష్టి పెట్టాయి. ఫలితంగా వారి మధ్య ఘర్షణ జరిగింది. కాగా క్రీ.శ. 1707 వ సంవత్సరంలో మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు మరణించడంతో మొఘల్ సామ్రాజ్య క్షీణదశ ప్రారంభమైంది. ఉత్తర భారతదేశంతో పాటు దక్షిణ భారతదేశంలో కూడా స్థానిక పాలకులు, సుబేదార్లు స్వాతంత్ర్యాన్ని ప్రకటించుకోవడం

ప్రారంభించారు. అందులో భాగంగా క్రీ.శ 1724 వ సంవత్సరంలో దక్కన్ సుబేదారు అయిన నిజాం ఉల్ ముల్క్ స్వాతంత్రాన్ని ప్రకటించుకొని అసఫ్ జాహీ రాజ్యాన్ని స్థాపించాడు. ఇందులో భాగంగా ఉన్న కర్ణాటక సర్కారు ప్రాంతంలో మద్రాసును కేంద్రంగా చేసుకుని ఆంగ్లేయులు, పాండిచ్చేరి కేంద్రంగా చేసుకుని ఫ్రెంచివారు వ్యాపారాన్ని నిర్వహిస్తూ ఉన్నారు. వారి మధ్య వ్యాపార, రాజకీయ పోటీ దక్కన్ లో యుద్ధాలకు కారణమైంది. ఈ రెండు కంపెనీల మధ్య ఆధిపత్యం కోసం మూడు యుద్ధాలు జరిగాయి. వీటికి ఆంగ్లోఫ్రెంచి సంఘర్షణ లేదా కర్ణాటక యుద్ధాలు అని పేరు.

## 22.2 మొదటి కర్ణాటక యుద్ధం (క్రీ.శ. 1744- క్రీ.శ. 1748) :

మొదటి కర్ణాటక యుద్ధం జరగడానికి ఐరోపా లో జరిగిన సంఘటనలే ప్రధానకారణం. క్రీ.శ. 1740 వ సంవత్సరం మార్చినెలలో ఐరోపా ఖండంలో ఆస్ట్రియా వారసత్వ యుద్ధం ప్రారంభమైంది. ఈ యుద్ధంలో ఇంగ్లాండ్ ఫ్రాన్స్ దేశాలు వ్యతిరేక పక్షాలుగా పాల్గొన్నాయి. తమ మాతృదేశాలు యుద్ధంలో పాల్గొనడంతో కర్ణాటక సర్కారులోని ఆంగ్లేయ, ఫ్రెంచి కంపెనీల మధ్య ఘర్షణ వాతావరణం ఏర్పడింది. ఇలాంటి స్థితిలో బ్రిటిష్ నౌకాదళం బార్నెట్ నాయకత్వంలో కోస్తా ప్రాంతానికి చేరుకుంది. దీనితో భయాందోళనలకులోనైన ఫ్రెంచి గవర్నర్ డూప్లే కర్ణాటక నవాబైన అన్వరుద్దీన్ ను కలిసి సాధారణ పరిస్థితులు నెలకొల్పాలని, రక్షణ కల్పించాలని కోరాడు. డూప్లే కోరికను మన్నించిన అన్వరుద్దీన్ తన సర్కారు ప్రాంతంలో విదేశీయులు ఎవరు కూడా యుద్ధాలు చేయరాదు అని ప్రకటించడంతో పాటు నౌకా దళాన్ని వెనక్కి పంపించవలసిందిగా ఆంగ్లేయులను ఆదేశించాడు. ఆంగ్లేయులు నౌకాదళం తిప్పి పంపారు. అయితే ఈ లోగా మారిషస్ నుంచి అదనపు బలగాలు రావడంతో ఫ్రెంచి గవర్నర్ అయిన డూప్లే మద్రాసులోని ఆంగ్లేయ స్థావరంపై దాడి చేసి మద్రాసును ఆక్రమించాడు. ఆంగ్లేయులు ఈ విషయాన్ని అన్వరుద్దీన్ దృష్టికి తీసుకు పోవడంతో అన్వరుద్దీన్ మద్రాసును తనకు స్వాధీనం చేయమని డూప్లే ను ఆదేశించాడు.

అందుకు డూప్లే అంగీకరించకపోవడంతో ఫ్రెంచి వారిపై చర్యకు అన్వరుద్దీన్ సిద్ధమయ్యాడు. ఈ సందర్భంగా ఫ్రెంచి వారికి, అన్వరుద్దీన్ కు మధ్య అడయారు సమీపంలో శాంథోమ్ వద్ద యుద్ధం జరిగింది.కెప్టెన్ పారడైస్ అనే సేనాని నాయకత్వంలోని ఫ్రెంచి సైన్యం నవాబు సేనలను ఎదుర్కొంది. ఫ్రెంచి సైనికులు సంఖ్యాపరంగా తక్కువగా ఉన్నా సుశిక్షితులైన వారు కావడంతో క్రమశిక్షణ లేని నవాబు సైన్యాన్ని అతి సునాయాసంగా ఓడించ కలిగింది. ఈ యుద్ధం చిన్నదయినా భారతీయ పాలకుల సైనిక బలహీనతను బయటపెట్టి, విదేశీయులకు భారతదేశంలో రాజకీయ ఆధిపత్యం సంపాదించడం సులభం అనే భావాన్ని కలిగించి, సుదూర ఫలితాలకు కారణమైంది. దీనితో ఫ్రెంచి కంపెనీకి తన బల ఆధిక్యత పై విశ్వాసం పెరిగి అప్పటి నుంచి భారతీయ పాలకుల మధ్య జరిగే ప్రతి చిన్న యుద్ధంలోనూ ఫ్రెంచి వారు జోక్యం చేసుకోవడం ప్రారంభించారు.

మద్రాసు ఫ్రెంచి వారి ఆధీనంలోనే కొనసాగింది. క్రీ.శ. 1748లో ఐరోపా ఖండంలో ఆస్ట్రియా వారసత్వం ముగిసింది. ఎక్స్ లా షాపెల్ సంధి జరిగింది. ఈ సంధి ప్రకారం యధాతథ స్థితి ఒప్పందం జరగడంతో మద్రాసు తిరిగి ఆంగ్లేయులకు లభించింది.

## 22.3 రెండవ కర్ణాటక యుద్ధం (క్రీ.శ. 1749– క్రీ.శ. 1754)

రెండవ కర్ణాటక యుద్ధానికి స్థానిక రాజకీయాలే కారణం. క్రీ.శ. 1748లో హైదరాబాద్ నిజాం నిజాం ఉల్ ముల్క్ మరణించడంతో నిజాం సింహాసనం కోసం నిజాం ఉల్ ముల్క్ కుమారుడు నాజర్ జంగ్, మనమడు (కూతురి కుమారుడు) ముజఫర్ జంగ్ ల మధ్య వారసత్వ తగాదా ప్రారంభమైంది. అదే సమయంలో కర్ణాటక నవాబు పదవి తనకు లభించాలని చందా సాహెబ్, అన్వరుద్దీన్ కు పోటీగా వచ్చి నిలిచాడు. దీనితో కర్ణాటక నవాబు పదవి కోసం కూడా తగాదా ప్రారంభమైంది. ఈ సంఘర్షణలో ఫ్రెంచి, ఆంగ్లేయుల కంపెనీలు జోక్యం చేసుకున్నాయి. ఫ్రెంచి గవర్నర్ డూప్లే నిజాం పదవికి ముజఫర్ జంగ్ ను, కర్ణాటక నవాబు పదవికి చందా సాహెబ్ ను సమర్థించగా, ఆంగ్లేయులు నిజాం పదవికి నాజర్ జంగ్ ను కర్ణాటక నవాబు పదవికి అక్బరుద్దీన్ ను సమర్థించారు.

ముజఫర్ జంగ్ ఫ్రెంచి వారి సహకారంతో అన్వరుద్దీన్ పై దాడి చేసి క్రీ.శ. 1749 లో ఆర్కాట్ సమీపంలో ఉన్న అంబూర్ వద్ద జరిగిన యుద్ధంలో అన్వరుద్దీన్ ను ఓడించి, వధించాడు. దీనితో అన్వరుద్దీన్ కుమారుడైన మహమ్మద్ అలీ ఆర్కాట్ వదిలి తిరుచనాపల్లికి వెళ్లి రక్షణ పొందాడు. డూప్లే ఆర్కాట్ ను స్వాధీనం చేసుకుని ముజఫర్ జంగ్ ను దక్కన్ ను సుబేదార్ గా ప్రకటించాడు. చందా సాహెబ్ కర్ణాటక నవాబు పదవిని అధిష్టించాడు. దీనితో కర్ణాటక సర్కారు దాదాపు మొత్తం ఫ్రెంచి వారి స్వాధీనం కాగా దివి, మచిలీపట్నంలను ముజఫర్ జంగ్ ఫ్రెంచి వారికి ఇచ్చివేసాడు.

ఈ సమయంలో నాజర్ జంగ్ క్రీ.శ. 1751 సంవత్సరంలో పదివేల మంది మరాఠా సైనికులు, 600 మంది ఆంగ్ల సైనికులతో ఆర్కాట్ ను ముట్టడించాడు. ఈ ముట్టడి లో ఓడిపోయిన చందా సాహెబ్ పాండిచ్చేరికి పారిపోయాడు. అయితే నాజర్ జంగ్ లా టీష్ అనే ఫ్రెంచ్ సేనాధిపతి నేతృత్వంలో జరిగిన ఆకస్మిక దాడిలో మరణించాడు. దీంతో డూప్లే ముజఫర్ జంగ్ దక్కన్ సుబేదారుగా ప్రకటించాడు. పాండిచ్చేరిలో దక్కన్ సుబేదారుగా పట్టాభిషేకం చేసుకున్న ముజఫర్ జంగ్, ఫ్రెంచి వారికి కృష్ణానది దక్షిణాన ఉన్న ప్రాంతాలపై హక్కును కలిగించాడు. అనంతరం ముజఫర్ జంగ్ పాండిచ్చేరి నుంచి బయలుదేరి హైదరాబాదుకు పయనమయ్యాడు. క్రీ.శ.1751 లో హైదరాబాద్ వెళ్తున్న ముజఫర్ జంగ్ ను కడప, కర్నూలు నవాబులు కడపజిల్లా రాయచోటి, లక్కిరెడ్డిపల్లె సమీపంలో హత్య చేశారు.

దీనితో ఫ్రెంచి అధికారి బుస్సీ ముజఫర్ జంగ్ సోదరుడైన సలాబత్ జంగ్ ను హైదరాబాద్

సుబేదార్ గా ప్రకటించాడు. బుస్సీ హైదరాబాద్ చేరి సలాబత్ జంగ్ కు రక్షణగా నిలిచాడు. సలాబత్ జంగ్ నిజాంపట్నం, కొండవీడు, నరసాపూర్ మొదలైనటువంటి ప్రాంతాలను ఫ్రెంచి వారికి స్వాధీనం చేశాడు. బుస్సీ క్రీ.శ. 1751 నుండి క్రీ.శ.1758 వరకు హైదరాబాదు లోనే ఉండి తన పదవిని సుస్థిరం చేసుకోవడంలో సలాబత్ జంగ్ కు సహాయపడ్డాడు. ప్రతిఫలంగా క్రీ.శ. 1752లో కొండవీడు సర్కారు ను సలాబత్ జంగ్ ఫ్రెంచి వారికి ఇచ్చివేసాడు. హైదరాబాదులో ఉన్న ఫ్రెంచి సైన్యానికి నెలకు రెండు లక్షల రూపాయల ఖర్చును భరించేందుకు సలాబత్ జంగ్ ఒప్పుకొన్నాడు. ఈ ఒప్పందం ప్రకారం గంజాం నుండి గుంటూరు వరకు గల తీరాంధ్ర ప్రాంతాన్ని ఫ్రెంచివారి ఆధీనంలో ఉంచాడు. దీనితో శ్రీకాకుళం, రాజమండ్రి, ఏలూరు, ముస్తఫా నగర్ సర్కారులు ఫ్రెంచి వారు స్వాధీనంలోకి వచ్చాయి.

ఈ విధంగా రెండవ కర్ణాటక యుద్ధం ముగిసే సమయానికి ఉత్తర సర్కారులలో ఫ్రెంచ్ వారి ప్రాబల్యం నెలకొంది.

## 22.4 మూడవ కర్ణాటక యుద్ధం (క్రీ.శ. 1756- క్రీ.శ. 1763)

దక్షిణ భారతదేశంలో ఆంగ్ల - ఫ్రెంచి కంపెనీల మధ్య కర్ణాటక ప్రాంతంపై ఆధిపత్యం కోసం జరిగిన యుద్ధాలలో చివరిది మూడవ కర్ణాటక యుద్ధం. దీనికి కూడా ఐరోపా రాజకీయాలే కారణమయ్యాయి. క్రీ.శ. 1756 వ సంవత్సరం లో ఐరోపా ఖండంలో సప్త సంవత్సర సంగ్రామం ప్రారంభమైంది. ఈ యుద్ధంలో ఇంగ్లాండ్- ఫ్రాన్స్ దేశాలు శత్రు పక్షాలుగా నిలిచాయి. దీనితో భారతదేశంలోని ఆంగ్ల, ఫ్రెంచి వర్తక సంఘాల మధ్య ఘర్షణ ప్రారంభం అయింది.

భారతదేశంలో బ్రిటిష్ వారి ప్రాబల్యాన్ని అంతమొందించే ద ృఢనిశ్చయంతో ఫ్రెంచి ప్రభుత్వం కౌంట్ డి లాలి నాయకత్వంలో క్రీ.శ. 1757 వ సంవత్సరం ఏప్రిల్ నెలలో ఫ్రెంచి నౌకాదళం భారత దేశానికి పంపింది. కౌంట్ డీ లాలీ క్రీ.శ.1758 లో భారతదేశానికి చేరుకొని మొట్టమొదట ఆంగ్ల స్థావరమైన కడలూరు పై దాడి చేసి వారి నుంచి ఫోర్ట్ డేవిడ్ ను స్వాధీనం చేసుకున్నాడు. తర్వాత తంజావూరు ను ఆక్రమించు కునేందుకు ప్రయత్నించాడు. కానీ సాధ్యం కాలేదు. అనంతరం కౌంట్ డీ లాలీ ఆంగ్ల స్థావరమైన మద్రాసును స్వాధీనం చేసుకునేందుకు సిద్ధమయ్యాడు. అందుకోసం హైదరాబాదులో ఉన్న బుస్సీ ని తనకు సహాయం గా రమ్మని ఆదేశించాడు. అయితే బుస్సీ తాను హైదరాబాదు వదిలితే జరిగే పరిణామాలను వివరించే ప్రయత్నం చేశాడు. కానీ లాలీ అంగీకరించకపోవడంతో బుస్సీ హైదరాబాదులో వదిలి బయలుదేరాడు.

దీనితో అవకాశం కోసం ఎదురు చూస్తున్న ఆంగ్ల అధికారి అయిన రాబర్ట్ క్లైవ్, కల్నల్ ఫోర్డ్

నాయకత్వంలో ఆంగ్ల సైన్యాన్ని ఉత్తర సర్కారులు వైపు పంపాడు. కల్నల్ ఫోర్డ్ క్రీ.శ. 1759 ఏప్రిల్ 8 వ తేదిన మచిలీపట్నం ను ఆక్రమించాడు. అనంతరం క్రీ.శ. 1759 డిసెంబర్ 7 వ తేదిన చందుర్తి యుద్ధంలో ఫ్రెంచి సేనలను ఓడించాడు. ఈ యుద్ధం వల్ల ఫ్రెంచి వారు కోస్తా ప్రాంతంలో ఆధిపత్యాన్ని కోల్పోయారు. క్రీ.శ. 16వ తేదీన వందవాసి వద్ద జరిగిన యుద్ధంలో ఆంగ్ల సేనాధిపతి సర్ ఐర్ కూట్ చేతిలో ఫ్రెంచి అధికారులు కౌంట్ డి లాలి, బుస్సీ లు ఓడిపోయారు. క్రీ.శ. 1761 నాటికి కౌంట్ డీ లాలి ఆంగ్లేయులకు లొంగిపోయాడు. ఫ్రెంచి వారి ఓటమిని గమనించిన సలాబత్ జంగ్ ఆంగ్లేయులతో సంధి చేసుకుని వారికి ఉత్తర సర్కారులను ఇచ్చివేశాడు.

మూడవ కర్ణాటక యుద్ధం ముగిసే సమయానికి భారతదేశంలో ఫ్రెంచి వారి ప్రాబల్యం క్షీణించింది. కాగా క్రీ.శ. 1763 వ సంవత్సరంలో ఐదు రూపాల్లో సప్త వర్ష సంగ్రామం ముగిసింది. పారిస్ సంధి జరిగింది. ఈ సంధి ప్రకారం పాండిచ్చేరిని ఫ్రెంచి వారికి ఆంగ్లేయులు అప్పగించారు. అన్వరుద్దీన్ కుమారుడు మహమ్మద్ అలీ ఆంగ్లేయుల సహాయంతో ఆర్కాట్ నవాబ్ అయ్యాడు. హైదరాబాదులో సలాబత్ జంగ్ సంరక్షణ భారాన్ని ఆంగ్లేయులు స్వీకరించి ఉత్తర సర్కారులు పై తమ ప్రాబల్యాన్ని ఏర్పరుచుకున్నారు.

ఈ విధంగా మూడవ కర్ణాటక యుద్ధం ముగిసే సరికి దక్షిణభారతదేశంలో ఫ్రెంచి ప్రాబల్యం అంతరించి ఆంగ్లేయుల ప్రాబల్యం ఏర్పడింది. ఉత్తర సర్కారులు ఆంగ్లేయుల స్వాధీనం అయ్యాయి.

ఫ్రెంచి అధికారుల మధ్య సమన్వయం లోపించడం, ఫ్రెంచి కంపెనీ ప్రభుత్వ కంపెనీ కనుక నిర్ణయాలు తీసుకోవడంలో జాప్యం వంటివి ఫ్రెంచి వారు ఓడిపోవడానికి కారణం కాగా, ఆంగ్లేయుల నౌకాదళం, ఆర్థిక ఔన్నత్యం, సమర్థవంతులైన అధికారులు ఉండడం ఆంగ్లేయ విజయానికి ప్రధానమైన కారణంగా చెప్పవచ్చు.

## 2.5 సారాంశం

భారతదేశానికి వ్యాపారం కోసం వచ్చిన ఐరోపా వారిలో ఆంగ్ల – ఫ్రెంచి కంపెనీల మధ్య ఉన్న వైరం తో దక్షిణ భారతదేశంలో వారు మూడు కర్ణాటక యుద్ధాలలో పాల్గొన్నారు. స్థానిక పాలకుల అనైక్యత, అసమర్థత వారు రాజకీయాల్లో జోక్యం చేసుకోవడానికి ప్రధాన కారణమైంది. మొదటి రెండు కర్ణాటక యుద్ధాలు ముగిసేసరికి ఫ్రెంచి వారి ప్రాబల్యం నెలకొన్నా, మూడవ కర్ణాటక యుద్ధం ముగిసే సమయానికి ఆంగ్లేయులది పైచేయి అయింది.

## 22.6 పరీక్ష నమూనా ప్రశ్నలు

### 22.6.1 ఐదు మార్కుల ప్రశ్నలు

1. శాంతోమ్ యుద్ధం గురించి వివరించండి.
2. రెండవ కర్ణాటక యుద్ధానికి కారణమైన స్థానిక రాజకీయాలను గురించి వివరించండి.
3. ఆంగ్లోఫ్రెంచి ఘర్షణలో ఆంగ్లేయులు విజయం సాధించడానికి కారణాలు వివరించండి.

### 22.6.2 పది మార్కుల ప్రశ్నలు

1. దక్షిణ భారత దేశంలో అధికారం కోసం ఆంగ్లేయులు, ఫ్రెంచి వారి మధ్య జరిగిన సంఘర్షణను ఉత్తర సర్కారులలోఆంగ్లేయ అధికారం ఏ విధంగా ఏర్పడిందో వివరించండి.

### 22.6.2 ఒక్క మార్కు ప్రశ్నలు

1. మొదటి కర్ణాటక యుద్ధ సమయంలో కర్ణాటక నవాబ్ ఎవరు?
2. మొదటి కర్ణాటక యుద్ధంలో పాల్గొన్న ఫ్రెంచి గవర్నర్ ఎవరు?
3. మొదటి కర్ణాటక యుద్ధానికి కారణమైన ఐరోపాలో ప్రారంభమైన యుద్ధం ఏది?
4. రెండవ కర్ణాటక యుద్ధ సమయంలో ఆంగ్లేయులు హైదరాబాద్ నిజంగా ఎవరికి మద్దత ఇచ్చారు?
5. రెండవ కర్ణాటక యుద్ధం ముగిసే సమయానికి ఉత్తర సర్కారులపై ఎవరికి అధికారం లభించింది?
6. మూడవ కర్ణాటక యుద్ధానికి కారణమైన ఐరోపా యుద్ధం ఏది?
7. మూడవ కర్ణాటక యుద్ధంలో పాల్గొన్న ఫ్రెంచి అధికారి ఎవరు?
8. చందుర్తి యుద్ధం ఎప్పుడు జరిగింది?
9. వందవాసి యుద్ధం ఏ సంవత్సరంలో జరిగింది?

## 22.7 ఉపయుక్త గ్రంధాలు


| | | |
|---|---|---|
| 1. Bipin Chandra | : | Modern India |
| 2. Dodwill, H.H. | : | Cambridge History of India Vol.V |
| 3. Mukharjee, Ramakrishna | : | The Rise and fall of East India Company |
| 4. Sen S.P. | : | The French India |
| 5. Telugu Academy (Telugu) | : | Bhaaratha Desha charitra samskruti |


**డా. ఐ . ఎల్ . ఎన్ . చంద్రశేఖరరావు**

## పాఠం 23

# బెంగాల్ లో ఆంగ్లేయ అధికార స్థాపన

**23.0 లక్ష్యాలు**
**23.1 పరిచయం**
**23.2 ప్లాసీ యుద్ధం (క్రీ.శ. 1757 జూన్ 23)**
**23.2.1 చీకటిగది వృత్తాంతము (క్రీ.శ. 1756 జూన్ 20)**
**23.2.2 ప్లాసీయుద్ధ ఫలితాలు**
**23.3 బక్సార్ యుద్ధం (క్రీ.శ. 1764 అక్టోబర్ 22)**
**23.3.1 అలహాబాద్ సంధి (క్రీ.శ. 1765 ఆగస్టు 16)**
**23.3.2 బక్సార్ యుద్ధ ఫలితాలు**
**23. సారాంశం**
**23.5 పరీక్ష నమూనా ప్రశ్నలు.**
**23.5.1 ఐదు మార్కుల ప్రశ్నలు.**
**23.5.2 పది మార్కుల ప్రశ్నలు**
**23.5.3 ఒక్క మార్కు ప్రశ్నలు**
**23.6 ఉపయుక్త గ్రంథాలు**

## 23.0 లక్ష్యాలు

ఈ పాఠ్య భాగాన్ని చదివిన తర్వాత బెంగాల్ లో ఆంగ్లేయ అధికార స్థాపన కోసం ఆంగ్లేయులు అనుసరించిన విధానాలు, స్వప్రయోజనాల కోసం ఆంగ్లేయులు ప్లాసీ యుద్ధం ముందు చేసిన కుట్రలు, ప్లాసీ, బక్సార్ యుద్ధాలు, ఆ యుద్ధాల అనంతరం బెంగాల్ లో దివానీ అధికారాలను ఆంగ్లేయులు ఏ విధంగా సంపాదించినది తెలుసుకోగలుగుతారు.

## 23.1 పరిచయం

మొగల్ చక్రవర్తి షాజహాన్ భారతదేశాన్ని పరిపాలిస్తున్న సమయంలో ఇంగ్లీష్ ఇండియా కంపెనీ బెంగాల్లో హుగ్లీ, కాసిం బజార్, బెంగాల్ సుభాలో అంతర్భాగమైన ఒరిస్సాలోని బాలాసోర్, హరిహరపురం లలో వర్తక స్థావరాలను ఏర్పాటు చేసుకొంది. క్రీ.శ. 1651 లో సంవత్సరానికి మూడు వేల రూపాయలు మొగల్ చక్రవర్తికి చెల్లించడానికి, దీనికి బదులుగా రహదారి పన్నులు లేకుండా వర్తకం చేసుకోవడానికి

అనుమతి పొందారు. ఔరంగజేబు పరిపాలనా కాలంలో క్రీ.శ. 1672 లో బెంగాల్ గవర్నర్ అయిన షాయిస్థాఖాన్ దిగుమతి పన్ను ఆంగ్లేయుల నుంచి వసూలు చేశాడు. వారు చెల్లించడానికి నిరాకరించగా ఆంగ్లేయులను నిర్బంధించాడు. దీనితో ఆంగ్లేయులు బెంగాల్ లో విధ్వంసం సృష్టించారు. మొగల్ చక్రవర్తి ఔరంగజేబు బెంగాల్ లోని ఆంగ్లేయుల చర్యలను తీవ్రంగా పరిగణించి కఠిన చర్యలు చేపట్టాడు. వారి వ్యాపారాన్ని పూర్తిగా స్థంభింప చేశాడు. దీనితో భయాందోళనలకు లోనైన ఆంగ్లేయులు ఔరంగజేబు ను కలిసి క్షమాపణ అడిగి సంధి చేసుకున్నారు. వారి వ్యాపార హక్కులను ఔరంగజేబు గుర్తించాడు. కలకత్తాలో ఆంగ్లేయులు ఫోర్ట్ విలియం కోటను నిర్మించుకున్నారు.

ఔరంగజేబు మరణానంతరం ఆయన వారసులు బలహీనులు కావడాన్ని గుర్తించిన ఆంగ్లేయులు బెంగాల్ లో స్వతంత్రంగా వ్యవహరించ సాగారు. ఈ సమయంలో బెంగాల్ లో తమ అధికారాన్ని ఏర్పాటు చేసుకునేందుకు ఆంగ్లేయులు ప్రయత్నించారు. ఈ సందర్భంగా రెండు యుద్ధాలు జరిగాయి.

## 23.2 ప్లాసీ యుద్ధం (క్రీ.శ. 1757 జూన్ 23)

క్రీ.శ. 1740 నుంచి 1756 వరకు బెంగాల్ నవాబు గా ఉన్న ఆలీవర్ధన్ ఖాన్ 1756లో మరణించడంతో సిరాజ్ ఉద్దౌల బెంగాల్ నవాబు అయ్యాడు. సిరాజ్ ఉద్దౌల ఆలీవర్ధన్ ఖాన్ మూడవ కుమార్తె కుమారుడు. సిరాజ్ ఉద్దౌలబెంగాల్ సింహాసనాన్ని అధిష్టించడాన్ని ఆలీవర్ధన్ ఖాన్ అల్లుళ్ళు ఢాకా రాణి గస్తీ బేగం వంటి వారు వ్యతిరేకించారు.

బెంగాల్ నవాబు అయ్యేనాటికి సిరాజ్ ఉద్దౌల 23 సంవత్సరాల యువకుడు. స్వేచ్ఛా పిపాసి అయిన సిరాజ్ ఉద్దౌల ఆంగ్లేయుల కార్యకలాపాలను నిలుపుచేయాలనే ప్రయత్నం చేశాడు. ఈ సమయంలో ఆంగ్లేయులు కలకత్తాలో సైన్యాలను సమకూర్చుకుంటూ ఫోర్ట్ విలియం లో యుద్ధ సామాగ్రిని అధికంగా నిల్వచేయడం ప్రారంభించారు. దీనికితోడు సిరాజ్ ఉద్దౌల శత్రువైన అమీన్ చంద్ అనే వర్తకునికి, గస్తీబేగం సలహాదారుని కుమారుడైన కృష్ణదాస్ కు ఆంగ్లేయులు కలకత్తాలో ఆశ్రయం కల్పించారు. ఇది సిరాజ్ కు కోపకారణమైంది.

దీనితో సిరాజ్ ఉద్దౌల క్రీ.శ. 1756 సంవత్సరం జూన్ నెల 4వ తేదీన ఆంగ్లేయ స్థావరమైన కాసింబజార్ పైన దాడి చేశాడు. అనంతరం జూన్ 16వ తేదీన కలకత్తా పై దాడి చేసి కలకత్తాను స్వాధీనం చేసుకున్నాడు. ఆంగ్లేయులు సిరాజ్ ఉద్దౌల చేతిలో ఓటమి పాలయ్యారు.

### 23.2.1 చీకటిగది వృత్తాంతము (క్రీ.శ. 1756 జూన్ 20)

సిరాజ్ ఉద్దౌల కలకత్తా మీద దాడి చేసినప్పుడు బందీలుగా చిక్కిన 146 మంది బ్రిటిష్ వారిని కలకత్తా విలియం కోటలోని ఒక చిన్న చీకటి గదిలో బంధించాడనీ, అందులో 123 మంది మరణించగా కేవలం 23 మంది మాత్రమే బతికినట్టు బ్రిటిష్ సైనికులలో ఒకరైన, ఈ గదిలో బందింపబడి బయట పడిన హాల్ వెల్ అనే ఆంగ్ల సైనికుడు ప్రకటించాడు. ఇందులో ఒక మహిళ కూడా ఉన్నట్లు హాల్ వెల్

పేర్కొన్నాడు. ఈ సంఘటనకే "చీకటిగది వృత్తాంతము" అని పేరు. అయితే సిరాజ్ ఉద్దౌల ఎవరిని చీకటిగదిలో బంధించలేదని, కేవలం సిరాజ్ ఉద్దౌలను అప్రతిష్ట పాలు చేయడానికే చీకటిగది వృత్తాంతాన్ని హాల్ వెల్ సృష్టించాడని ఆధునిక చరిత్రకారులు అభిప్రాయపడ్డారు

కలకత్తాను స్వాధీనం చేసుకున్న సిరాజ్ ఉద్దౌల దానికి అలీనగర్ అని పేరు పెట్టి కలకత్తాకు మాణిక్ చంద్ అనే పాలకుడిని నియమించాడు. 1756 జూన్ నుంచి ఆగస్టు మధ్యలో సిరాజ్ ఉద్దౌల అనేక విజయాలను సాధించాడు. ఆంగ్లేయులు మాణిక్ చంద్ కు లంచం ఇవ్వడం ద్వారా కలకత్తాను తిరిగి ఆక్రమించుకున్నారు. మాణిక్ చంద్ నమ్మకద్రోహం చేశాడు. రాబర్ట్ క్లైవ్, వాట్సన్ నేతృత్వంలో బెంగాల్ లో ప్రవేశించిన ఆంగ్ల సైన్యం క్రీ.శ. 1757 జనవరి రెండవ తేదీన కలకత్తాను పునరాక్రమించాయి. హుగ్లీ కూడా దాడికి గురైంది. చివరకు సిరాజ్ ఉద్దౌల ఆంగ్లేయులతో ఆలీనగర్ సంధిని క్రీ.శ. 1757 ఫిబ్రవరి 9న చేసుకొన్నాడు. అంతవరకు వారి ఆధీనంలో ఉన్న ప్రాంతాలన్నింటిపైనా వారికి హక్కులు కల్పించాడు. క్రీ.శ. 1757 మార్చినాటికి ఆలీనగర్ సంధిని ఉల్లంఘించి రాబర్ట్ క్లైవ్ ఫ్రెంచి వర్తక స్థావరం చంద్ర నగర్ ను ముట్టడించాడు. ఈ ముట్టడిలో ఓడిపోయిన ఫ్రెంచి వారికి సిరాజ్ ఉద్దౌలఆశ్రయాన్ని కల్పించాడు. ఇది ఆంగ్ల అధికారులకు తీవ్రమైన ఆగ్రహం కలిగించింది. ఏవిధంగానైనా కఠినంగా శిక్షించాలి అనుకున్న ఆంగ్లేయ అధికారులు క్లైవ్ సూచన మేరకు యుద్ధానికి సిద్ధమయ్యారు. ఇలాంటి స్థితిలో ప్లాసీ యుద్ధం జరిగింది. ఆంగ్లేయులు సిరాజ్ ఉద్దౌల సైనిక అధికారి అయిన మీర్ జాఫర్ తో అమీన్ చంద్ అనే వడ్డీ వ్యాపార సహాయంతో రహస్య సంధిని కుదుర్చుకున్నారు. మీర్ జాఫర్ యుద్ధంలో సిరాజ్ ఉద్దాలకు వ్యతిరేకంగా, ఆంగ్లేయులకు అనుకూలంగా వ్యవహరించేటట్లు, యుద్ధానంతరం మీర్ జాఫర్ ను బెంగాల్ నవాబు ను చేయడానికి ఆంగ్లేయులు అంగీకరించారు. ఆంగ్లేయులకు వర్తక సౌకర్యాలను కల్పించడానికి మీర్ జాఫర్ అంగీకరించాడు. ఈ ఒప్పందాన్ని కుదిర్చినందుకు కృషి చేసిన వడ్డీ వ్యాపారి అమీన్ చంద్ కు ఖజానా లోని ధనంలో ఐదు శాతం ఇవ్వడానికి రాబర్ట్ క్లైవ్ అంగీకరించాడు. అయితే యుద్ధానంతరం అమీన్ చంద్ కు సొమ్ము చెల్లించకుండా రాబర్ట్ క్లైవ్ మోసం చేశాడు.

ఈ విధంగా ఒప్పందం చేసుకున్న రాబర్ట్ క్లైవ్ సైన్యం తో బెంగాల్ ముఖ్యపట్టణమైన ముర్షీదాబాద్ వైపు బయలుదేరాడు. ఈ సైన్యాన్ని సిరాజ్ ఉద్దౌల ప్లాసీ వద్ద ఎదుర్కొన్నాడు. ప్లాసీ ప్రస్తుత పశ్చిమబెంగాల్ లోని నాదియా జిల్లాలో గల భగీరథి నది పక్కన గల గ్రామం. ప్లాసీ వద్ద క్రీ.శ. 1757. జూన్ 23వ తేదీన జరిగిన యుద్ధంలో సిరాజ్ ఉద్దౌల సైనిక అధికారి అయిన మీర్ జాఫర్ ఆంగ్లేయులకు సహాయపడడం వల్ల సిరాజ్ ఉద్దౌల ఒంటరిగానే యుద్ధం చేసి చివరకు ఓటమి పాలయ్యాడు. సిరాజ్ ఉద్దౌల యుద్ధభూమి నుంచి పారిపోయాడు. అయితే మీర్ జాఫర్ సైనికులు సిరాజ్ ఉద్దౌలను నిర్బంధించగా క్రీ.శ. 1757 జూన్ 28వ తేదీన సిరాజ్ ఉద్దౌలను మీర్ జాఫర్ కుమారుడు మీరాన్ వధించాడు. యుద్ధభూమిలోనే ఆంగ్లేయులచే మీర్ జాఫర్ బెంగాల్ నవాబు గా ప్రకటింపబడి పదవిని చేపట్టాడు.

## 23.2.2 ప్లాసీయుద్ధ ఫలితాలు

భారతదేశంలో బ్రిటీష్ సామ్రాజ్య స్థాపనకు పునాది వేసిన ప్లాసీయుద్ధం అనేక ఫలితాలకు కారణమైంది.

1. ఇంగ్లీష్ ఈస్ట్ ఇండియా కంపెనీ రాజకీయ శక్తిగా రూపొందడానికి ఈ యుద్ధం దోహదం చేసింది.
2. ప్లాసీ యుద్ధానంతరం బెంగాల్ లోనూ తర్వాత భారతదేశంలోనూ సర్వాధిపత్యం చలాయించేందుకు ఆంగ్లేయులకు మార్గం ఏర్పడింది.
3. ఆంగ్లేయులు బెంగాల్ ఆర్థిక వనరులను తాము రాజకీయ, ఆర్థిక ప్రయోజనాలకు పొందేందుకు ఉ ఉపయోగించుకున్నారు.
4. ఈ ఆర్థిక వనరుల సహాయంతో ఆంగ్లేయులు పెద్ద సైన్యాన్ని ఏర్పాటు చేసుకున్నారు.
5. ఆంగ్లేయులకు యుద్ధ నష్టపరిహారంగా 177 లక్షల రూపాయలు, కలకత్తా సమీపంలోని 24 పరగణాలు లభించాయి.
6. క్రీ.శ. 1757లో కంపెనీ కలకత్తాలో టంకశాలను తెరిచింది.

## 23.3 బక్సార్ యుద్ధం (క్రీ.శ. 1764 అక్టోబర్ 22)

ప్లాసీయుద్ధ విజయంతో బెంగాల్ లో ఆంగ్లేయుల అధిపత్యం ఏర్పడినప్పటికీ, బెంగాల్ సంపూర్ణంగా వారి ఆధీనంలోకి రాలేదు. ఇది బక్సార్ యుద్ధంతో సాధ్యమైంది.

క్రీ.శ. 1757 లో బెంగాల్ నవాబ్ అయిన మీర్ జాఫర్, కంపెనీ అధికారుల మధ్య జరిగిన షరతుల ఆచరణ విషయంలో ఆంగ్లేయులకు, మీర్ జాఫర్ కు మధ్య విభేదాలు ఏర్పడ్డాయి. దీనికితోడు ఆర్థికపరంగా మీర్ జాఫర్ దివాలా తీశాడు. ఆంగ్లేయులు జోక్యం ప్రతి విషయంలోనూ అధికమైంది. మీర్ జాఫర్ కంపెనీ విధించిన మొత్తాన్ని సక్రమంగా చెల్లించలేక పోయాడు. ఇదే సమయంలో బెంగాల్ గవర్నర్ గా పనిచేసిన రాబర్ట్ క్లైవ్ 1760 లో స్వదేశం తిరిగివెళ్ళాడు. ఆయన స్థానంలో వాన్ సిట్టార్ట్ బెంగాల్ గవర్నర్ అయ్యాడు. వాన్ సిట్టార్ట్ మీర్ జాఫర్ ను బెంగాల్ నవాబ్ పదవి నుంచి తొలగించి అతని అల్లుడు అయిన మీర్ ఖాసిం ను బెంగాల్ నవాబుగా నియమించాడు. దీనితో సంతోషించిన మీర్ ఖాసిం బ్రిటిష్ వారికి బుర్ద్వాన్, మిడ్నాపూర్, చిట్టగాంగ్ మూడు జిల్లాలను ఇచ్చివేసాడు.

అయితే మీరు ఖాసిం విద్యావంతుడు. ఆర్థిక విషయాల పట్ల అవగాహన కలిగినటువంటి వ్యక్తి రాజ్య ఆదాయాలు అభివృద్ధి పరిచడంతోపాటు రాజ్యాన్ని మెరుగుపరచాలని భావించాడు. రాజధానిని ముర్షీదాబాద్ నుంచి మాంఘీర్ కు మార్చి ఆంగ్లేయులకు దూరంగా ఉండదలిచాడు. క్రమంగా ఆంగ్లేయులకు గల వ్యాపార సదుపాయాలను కూడా రద్దు చేశాడు. ఇది ఆంగ్లేయులకు కోప కారణమైంది. తమ ఇష్టానుసారం

మీర్ ఖాసిం వ్యవహరించకపోవడంతో ఆంగ్లేయులు క్రీ.శ.1763 లో మీర్ ఖాసిం ను బెంగాల్ నవాబు పదవి నుంచి తొలగించి, ఆయన స్థానంలో మీర్ జాఫర్ ను బెంగాల్ నవాబు గా నియమించారు. దీనితో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా మీర్ ఖాసిం స్వదేశీ రాజులతో ఒక కూటమిని ఏర్పాటు చేశాడు. ఈ కూటమిలో మొగల్ చక్రవర్తి షా ఆలం, అయోధ్య నవాబ్ ఘూజీ ఉద్దౌల వున్నారు. ఆంగ్లేయులకు ఈ కూటమికి మధ్య జరిగిన యుద్ధమే బక్సార్ యుద్ధము.

క్రీ.శ. 1764 అక్టోబర్ 22వ తేదీన జరిగిన బక్సార్ యుద్ధంలో కూటమి సేనలు ఆంగ్లేయుల చేతిలో ఓడిపోయాయి. మీర్ ఖాసిం యుద్ధభూమి నుంచి రోహిల్ ఖండ్ కు పారిపోయాడు. మొగల్ సుల్తాన్ షా ఆలం ఆంగ్లేయులతో సంధి చేసుకున్నాడు.

## 23.3.1 అలహాబాద్ సంధి (క్రీ.శ. 1765 ఆగస్టు 16)

మొగల్ చక్రవర్తి రెండవ షా ఆలం బ్రిటిష్ వారితో చేసుకున్న సంధి అలహాబాద్ సంధి. 1765 లో బెంగాల్ కు రెండవసారి గవర్నర్ గా నియమింపబడిన రాబర్ట్ క్లైవ్ కు బక్సార్ యుద్ధంలో ఓడిపోయిన ఘూజీ ఉద్దౌల రెండవ పాతలం ల మధ్య అలహాబాద్ సంధి జరిగింది. ఈ సంధి ప్రకారం–

1. అయోధ్య నవాబుగా ఘూజి ఉద్దౌల కొనసాగడానికి, బ్రిటిష్ వారికి 50 లక్షల రూపాయలు ఇచ్చాడు.
2. మొగల్ చక్రవర్తి రెండవ షా ఆలం ఒరిస్సా, బెంగాల్ మరియు బీహార్లలో దివానీ హక్కులను అంటే భూమిశిస్తు వసూలు చేసుకునే హక్కులను ఆంగ్లేయులకు ఇచ్చాడు.
3. బెంగాల్ లో ద్వంద్వ ప్రభుత్వం ఏర్పడింది. అంటే శాంతిభద్రతల రక్షణ అధికారం బెంగాల్ నవాబుకు, దివానీ హక్కులు ఆంగ్లేయులకు ఇవ్వబడ్డాయి.
4. బెంగాల్ నవాబు గా నజీం ఉద్దౌల నియమింపబడ్డాడు.
5. ఉత్తర సర్కారు జిల్లాలపై ఆంగ్లేయుల అధికారం గుర్తింపబడింది.

## 3.3.2 బక్సార్ యుద్ధ ఫలితాలు

1. బక్సార్ యుద్ధం వల్ల భారత దేశంలో రెండు బలమైన శక్తులైన బెంగాల్, అవుద్ దళాలపై ఆంగ్లేయుల ఆధిపత్యం స్థిరపడింది.
2. ఈ యుద్ధం బెంగాల్, బీహార్, ఒరిస్సా లలో ఆంగ్లేయుల ఆధిపత్యాన్ని సుస్థిరం చేసింది.
3. క్రీ.శ. 1765 లో మీర్ జాఫర్ చనిపోగా, అతని స్థానంలో ఆయన రెండో కుమారుడైన నజీం ఉద్దౌల ను బెంగాల్ నవాబ్ గా ఆంగ్ల కంపెనీ చేసి అతనితో ఒక ఒప్పందం కుదుర్చుకున్నారు. ఆ ఒప్పందం ప్రకారం తన సైన్యం లో అధిక భాగాన్ని తగ్గించి వేయాలి. బెంగాల్ ను కంపెనీ నియమించే డిప్యూటీ సుబేదార్ అధికారం కిందికి తీసుకురావాల్సి ఉంటుంది. కంపెనీ అనుమతి లేకుండా అతనిని తొలగించే

అధికారం నవాబుకు లేదు.

4, అవుద్ నవాబు నష్టపరిహారం కింద ఆంగ్లేయులకు 50 లక్షల రూపాయలు చెల్లించాల్సి వచ్చింది. ఈ విధంగా క్రీ.శ. 1757 – 65 మధ్యకాలంలో బెంగాల్, బీహార్, ఒరిస్సా లలో ఆంగ్లేయులు అధికారాన్ని సాధించారు. రెవెన్యూ అధికారాలు ఆంగ్లేయ కంపెనీ స్వాధీనం అయ్యాయి. ప్లాసీ, బక్సార్ యుద్ధాలు భారతదేశంలో బ్రిటీష్ సామ్రాజ్య స్థాపనకు గట్టి పునాదులు వేశాయి.

## 23.4 సారాంశం

బెంగాల్ లో అధికార స్థాపన కోసం ప్రయత్నించిన ఆంగ్లేయులు రెండు యుద్ధాలను చేశారు. క్రీ.శ.1757లో జరిగిన ప్లాసీ, క్రీ.శ. 1764 లో జరిగిన బక్సార్ యుద్ధం లోనూ ఆంగ్లేయ కంపెనీ విజయం సాధించింది. ఫలితంగా భారత దేశంలోని బెంగాల్, బీహార్, ఒరిస్సా ప్రాంతాలపై ఆంగ్లేయ అధికారం ఏర్పడింది.అంతేకాకుండా బక్సార్ యుద్ధం అనంతరం జరిగిన అలహాబాద్ సంధి ప్రకారం బెంగాల్ లో ద్వంద్వ ప్రభుత్వం ఏర్పడింది.

## 23.5 పరీక్ష నమూనా ప్రశ్నలు

### 23.5.1 ఐదు మార్కుల ప్రశ్నలు

1. ఆంగ్లేయుల పై బెంగాల్ నవాబ్ సిరాజ్ ఉద్దౌల తీసుకున్న చర్యలను వివరించండి.
2. కలకత్తా చీకటి గది వృత్తాంతాన్ని వివరించండి.
3. అలహాబాద్ సంధి ప్రధాన అంశాలు ఏవి.

### 23.5.2 పది మార్కుల ప్రశ్నలు

1. ప్లాసీ యుద్ధ కారణాలు, ఫలితాలు రాయండి.
2. బెంగాల్ లో ఆంగ్లేయ అధికారం ఏ విధంగా ఏర్పడిందో వివరించండి.

### 23.5.3 ఒక్క మార్కు ప్రశ్నలు.

1. ప్లాసీ యుద్ధం లో పాల్గొన్న బ్రిటిష్ గవర్నర్ ఎవరు?
2. ప్లాసీ యుద్ధం నాటి బెంగాల్ నవాబ్ ఎవరు?
3. ప్లాసీ యుద్ధం ఎప్పుడు జరిగింది?
4. ప్లాసీ యుద్ధం తర్వాత బెంగాల్ నవాబ్ ఎవరు అయ్యారు?
5. బక్సార్ యుద్ధం ఏ సంవత్సరంలో జరిగింది?
6. బక్సార్ యుద్ధంలో పాల్గొన్న మొగల్ సుల్తాన్ ఎవరు?
7. బక్సార్ యుద్ధం అనంతరం జరిగిన సంధి ఏది?
8. చీకటి గది వృత్తాంతం ఎప్పుడు జరిగింది?

## 23.6 ఉపయుక్త గ్రంథాలు


| | | |
|---|---|---|
| 1. Bipin Chandra | : | Modern India |
| 2. Dodwill, H.H. | : | Cambridge History of India Vol.V |
| 3. Mukharjee, Ramakrishna | : | The Rise and fall of East India Company |
| 4. Sen S.P. | : | The French in India |
| 5. Telugu Academy | : | Bhaaratha Desha charitra samskruti (Telugu) |


డాక్టర్ ఐ.ఎల్.ఎన్. చంద్రశేఖరరావు